॥ పూర్ణ పరమాత్మనే నమ: ॥

# జీవించు మార్గము

## (Way of Living)

లేఖకుడు :- సంత్ రామ్‌పాల్‌దాస్
శిష్యుడు
స్వామి రామదేవానంద్ జీ మహారాజ్

జీవమే మన జాతి, మనది మానవ ధర్మం.
హిందూ, ముస్లిమ్, సిక్కు, ఇసాయి, లేదు మరొక ధర్మం.

## తప్పకుండా చూడండి

సంత రామపాల్‌జీ మహారాజ్‌గారి మంగళ ప్రవచనాలు

నేపాల్ వన్ ఉదయం 6:00 నుండి...

శ్రద్ధ టి.వి లో మధ్యాహ్నం 2:00 నుండి..

సారథీ టీ.వి లో 6:30 నుండి...

సాధన టి.వి లో 7:30 నుండి...

ఈశ్వర్ టి.వి లో 8:30 నుండి...

ప్రకాశకులు:- ప్రచార ప్రసార సమితి మరియు సర్వ భక్త సమూహం
సత్‌లోక్ ఆశ్రమము, హిసార్-టోహానా రోడ్, బర్‌వాలా,
జిల్లా- హిసార్ (హరియాణా), భారత్.

**ధర: 20 రూపాయలు**

**ముద్రణ:- కబీర్ ప్రింటర్స్**

**సి-117, సెక్టర్-3, బవానా ఇండస్ట్రియల్ ఎరియా, జైపూర్**

---

**సంప్రదించగలరు :- 08222880541, 08222880542, 08222880543, 08222880544, 08222880545**

---

Visit us at: www.jagatgururampalji.org
e-mail: jagatgururampalji@yahoo.com

## విషయసూచిక


| క్ర.స. | అధ్యాయములు | పేజి.సంఖ్య |
|---|---|---|
| 1. | భూమిక | I-II |
| 2. | ఒక్క మాట.. | 1 |
| 3. | మానవ జీవనం యొక్క సాధారణ భావన | 4 |
| 4. | కథా: మార్కండేయ ఋషి మరియు అప్సర యొక్క సంవాదము | 13 |
| 5. | నేడు సోదరునికి విశ్రాంతి ఉంది | 18 |
| 6. | భక్తి చేయకపోవడం వలన కలుగు హాని యొక్క మిగతా వివరణ | 22 |
| 7. | భక్తి చేయకపోవడం వలన చాలా దు:ఖం కలుగుతుంది | 26 |
| 8. | భక్తి మార్గముపై ప్రయాణము (యాత్రా) | 27 |
| 9. | వివాహం ఏవిధంగా చేసుకోవాలి | 27 |
| 10. | ప్రేమ ప్రసంగం ఎలా ఉంటుంది? | 29 |
| 11. | భగవాన్ శివుడు తన భార్యని త్యాగం చేయుట | 30 |
| 12. | కృతఘ్నుత పుత్రులు | 33 |
| 13. | సంతానంలేనివారు! జాగ్రత్త | 34 |
| 14. | పెళ్లిలో జ్ఞానహీనులే నృత్యము చేస్తారు | 34 |
| 15. | సంత్‌ల శిక్షణ | 35 |
| 16. | వివాహం తరువాతి యాత్రా | 37 |
| 17. | విశేషమైన ఆలోచన | 41 |
| 18. | నైతికతకలవారి కథ | 43 |
| 19. | మంచి స్నేహం యొక్క ప్రభావం మరియు ప్రభువు యొక్క విశ్వాసం | 44 |
| 20. | కబీర్ పరమేశ్వరుల ద్వారా కాశీ నగరంలో భోజన-భండారా ఇచ్చుట | 47 |
| | ● ఇంకో అద్భుతం ఆ భండారాలో జరిగింది | 50 |
| 21. | హర్‌లాల్ జాట్ యొక్క కథ | 52 |
| 22. | తంబాకు(పొగ) సేవించుట మహాపాపమైనది | 55 |
| 23. | తంబాకు ఉత్పత్తి కథ | 56 |
| 24. | పొగాకు (తంబాకు) విషయంలో వేరే విచారములు | 59 |
| 25. | పొగాకుని గాడిదలు-గుర్రాలు కూడ ద్వేషిస్తాయి | 61 |
| 26. | మత్తు చేస్తుంది చిత్తు | 62 |
| 27. | తల్లి-తండ్రుల సేవా మరియు ఆదరించుంటయే పరమ కర్తవ్యం | 67 |
| 28. | తండ్రి పిల్లల ప్రతి సంభవమైన తప్పును క్షమిస్తాడు | 68 |
| 29. | సత్సంగం వలన ఇంటి కలహాలు సమాప్తం అవుతాయి | 74 |
| 30. | పుహలో భాయి యొక్క సలహా | 76 |
| 31. | వర్తమానంలోని కొన్ని సత్యమైన కథలు | 85 |

- భక్త సురేష్‌దాస్‌గారి వెలసీపోయిన కుటుంబాన్ని నిలబెట్టుట 85
- సత్సంగం వినక పోవడంవలన సర్వనాశనం అయింది 87
- సత్సంగంలోకి వెళ్లడం వలన పెద్ద ఆపదలు తొలిగిపోతాయి 88
- మీరాబాయినీ విషంతో చంపాలనీ వ్యర్థమైన ప్రయత్నం 91
- మీరాకు సంత్‌గురు శరణు లభించింది 91
- దొంగ ఎన్నటికీ ధనవంతుడు కాలేడు 99
- సంసారంలోని ఛీం-ఛూంలోనే భక్తి చేయవలిసి ఉంటుంది 102
- చౌదరీ జీతా జాట్‌గారికి జ్ఞానం అగుట 104
- వేశ్యా యొక్క ఉద్ధరణ 107
- రంకా-బంకాగారి యొక్క కథ 110
- కబీర్‌గారి ద్వారా శిష్యుల పరీక్ష తీసుకొనుట 112
- గాయపడిన ఏనుగుద్వారా కబీర్ పరమేశ్వరులని చంపు కుచేష్ట 120

32. దీక్షా తరువాత 122
33. పరమాత్మకీ సాధ్యం కానిది ఏదియు లేదు 122
34. ఒకరు ఋణం తీసుకొను ఒకరు తీర్చుకొను దూతలు 127
35. చెప్పుట మరియు చేయడంలోని అంతరం (భేదం) 129
36. సత్సంగం వలన లభించింది భక్తి మార్గము 130
37. కథ ప్రసంగకర్తా మనీరామ్ పండితులు చేసిన కర్మ 138
38. రాజా పరీక్షిత్‌గారి ఉద్ధరణ 140
39. పండిత్ యొక్క పరిభాషా (అర్థం) 142
40. సుధామగారు పండితులుండిరి 143
41. అధ్యాయం అనురాగ సాగర్ యొక్క సారాంశము 144

- భక్తుడి స్వభావము ఏలా ఉండాలి? 150
- మనస్సు ఎలాంటి పాపం-పుణ్యం చేయిస్తుంది 155
- భక్తుడి 16 గుణములు (ఆభుషణాలు) 156
- కాల్ యొక్క జీవుడు సత్‌గురువు జ్ఞానమును అంగీకరించదు 158
- హంస (భక్తుడి) లక్షణం 159
- జ్ఞాని అనగా సత్సంగీ యొక్క లక్షణాలు 159
- భక్తుదు పరమార్థిగా ఉండాలి 160

42. దీక్ష తీసుకొని నామ స్మరణ చేయుట తప్పనిసరియైనది 162

- దశ మూకామీ రేఖతా 165
- భక్తులు జతి మరియు సతిగా ఉండవలెను 167

43. అధ్యాయం గరుడ బోధ్ యొక్క సారాంశము 175
44. అధ్యాయం హనుమాన్ బోధ్ యొక్క సారాంశము 191

45. మనము కాల్ వలలో ఎలా చిక్కితిమి? 203
46. కబీర్ పరమేశ్వరుగారి కాల్‌తో సంభాషణ 203
● కాల్ నిరంజన్‌ద్వారా కబీర్‌గారిచే మూడు యుగాలలో తక్కువ జీవులని తీసుకుపోవు వచనం తీసుకొనుట 206
47. పదమూడు బండ్ల కాగితాలు వ్రాయుట 213
48. కలియుగం వర్తమానంలో ఎంత గడిచింది 217
49. గురువు లేకుండా మోక్షం అవదు 218
50. పూర్ణ గురువు యొక్క వచన శక్తి ద్వారా భక్తి అవుతుంది 220
51. వాసుదేవుడి పరిభాషా 228
52. "భక్తి ఏ ప్రభువుది చేయాలి" గీతా ప్రకారం 234
53. పూజ మరియు సాధనలో భేదము 248
54. ఋషి దుర్వాసాగారు చేసిన పని 254
55. సృష్టి రచన 262
● ఆత్మలు కాల్ వలలోకి ఏలా చిక్కాయి? 265
● శ్రీ బ్రహ్మా, విష్ణు, శివుల జననం 269
● మూడు గుణాలు ఏమిటి? ప్రమాణ సహితంగా 270
● బ్రహ్మ (కాల్) అవ్యక్తంగా ఉందు ప్రతిజ్ఞ 271
● తన తండ్రి (కాల్)ని పొందుటకు బ్రహ్మ చేయు ప్రయత్నం 273
● మాతా (దుర్గా) ద్వారా బ్రహ్మకి శాపం కలగడం 274
● విష్ణు తన తండ్రి (కాల్) ప్రాప్తికోసం చేయు ప్రస్థానం మరియు మాత యొక్క ఆశీర్వాదం 275
● పరబ్రహ్మ యొక్క ఏడు సంఖ బ్రహ్మండాల స్థాపన 281
● పవిత్ర అథర్వణవేదంలో సృష్టి రచనా యొక్క ప్రమాణం 283
● పవిత్ర ఋగ్వేదంలో సృష్టి రచనా యొక్క ప్రమాణం 288
● పవిత్ర శ్రీమద్ దేవి మహాపురాణంలో సృష్టి రచనా ప్రమాణం 292
● పవిత్ర శివ మహాపురాణంలో సృష్టి రచనా ప్రమాణం 294
● పవిత్ర శ్రీమద్ భగవత్‌గీతా యందు సృష్టి రచనా ప్రమాణం 295
● పవిత్ర బైబిల్ మరియు పవిత్ర ఖురాన్ షరీఫ్‌లో సృష్టి రచనా ప్రమాణం 297
● పూజ్య కబీర్ పరమేశ్వరుడి (కవీర్దేవ్) అమృతవాణియందు సృష్టి రచనా ప్రమాణం 299
● ఆదరణీయ గరీబదాస్ సాహెబ్‌గారి అమృతవాణి యందు సృష్టి రచనా ప్రమాణం 301
● ఆదరణీయ నానక్ సాహెబ్‌గారి వాణి యందు సృష్టి రచనా సంకేతం 307
● అన్య (వేరే) సంత్‌ల ద్వారా సృష్టి రచనా యొక్క కల్పిత కథలు 310
56. భక్తి మర్యాద 312
● నామం (దీక్షా) తీసుకును వ్యక్తులు తెలుసుకోవల్సిన అవశ్యక విషయాలు 312
● కర్మకాండ విషయంలో సత్యకథ 319

57. శాస్త్రానుకూలమైన భక్తి వలన భక్తులకు అయిన లాభాలు 323
- వెలిసిపోయిన (అనారోగ్య) కుటుంబం మరల మంచిగా అయ్యింది 323
- కిడ్నీలని మంచిగా చేయుట మరియు రాక్షసుడిని మనిషిగా చేయుట 325
- భూతములు మరియు రోగములు బాదపెట్టు కుటుంబంను బాగుపరుచుట 327
- భక్త సతీష్ యొక్క ఆత్మకథ 328
- భక్తమతి తారా కట్టాపై హద్దులేని కృప అయ్యింది 330
- గురు కృప యొక్క మహిమ 330
- 11000 వోల్టేజికల తీగ నుండి విడిపించుట 332
- సోదరి ఈశవంతి యొక్క బాధతో నిండిన ఆత్మకథ 334
- భక్త దీపక్‌దాస్ కుటుంబం యొక్క ఆత్మకథ 337

# భూమిక

'జీవించు మార్గము' పుస్తకము ప్రతి ఇంట్లో ఉంచుకొనుటకు యోగ్యమైనది. దీనిని చదవడం మరియు అమలుపరచడం వలన లోకంలో మరియు పరలోకంలో రెండింటిలోను సుఖ-సంతోషాలతో ఉంటారు. పాపాల నుండి కాపాడబడుతారు, ఇంట్లోని కలహాలు అంతమవుతాయి, కొడుకు-కోడలు తమ తల్లి-తండ్రులకీ విశేషమైన సేవ చేయగలుగుతారు. ఇంట్లో పరమాత్మా యొక్క నివాసం ఉంటుంది. భూత-ప్రేతాలు, పితరులు-భౌరవ-బేతాళు వంటి ఆత్మలు ఆ కుటుంబం చుట్టూప్రక్కలకి కూడ రావు. దేవతలు ఆ భక్తుడి కుటుంబానికి రక్షణగా ఉంటారు. ఎవరైతే ఈ పుస్తకము చదివి, దీక్షా తీసుకొని, మర్యాదలో ఉంటూ సాధన చేస్తారో, ఆ భక్తుడికి అకాల మృత్యువు రాదు.

ఈ పుస్తకమును చదవడం వలన వెలిసిపోయిన(నాశనం అయిన) కుటుంబాలు తిరిగి మంచిగా అవుతాయి. ఏ కుటుంబంలో ఈ పుస్తకము ఉంటుందో, దీనిని చదువుతారో, వారి మత్తు బానిసత్వం తనకుతానుగా వదిలిపోతుంది. ఎందుకంటే ఇందులోని ప్రమాణాలు ఆత్మను స్పృశిస్తాయి. మద్యం, పొగాకు, మరియు మిగతా మత్తు యెడల తిరస్కారభావం కలుగుతుంది. వీటి పేర్లు చెప్పగానే ఆత్మ కంపిస్తుంది. కుటుంబం మొత్తం సుఖమైన జీవనాన్ని జీవిస్తుంది. జీవన ప్రయాణం తేలికవుతుంది ఎందుకంటే జీవించు మార్గము శు భ్రముగా అవుతుంది.

ఈ పుస్తకములో పూర్ణ పరమాత్మా ఎవరు? ఆయన పేరు ఏమిటి? ఆయన భక్తి ఎటువంటిది? అన్ని విషయాల గురించి తెలుస్తుంది. మానవ జీవనం సఫలం అవుతుంది. కుటుంబంలో ఎటువంటి చెడు ఉండదు. పరమాత్మ కృప ఎల్లప్పుడు ఉంటుంది. జీవించు మార్గం ఉత్తమమైనది లభించడం వలన యాత్రా తేలికవుతుంది. ఎవరైతే ఈ పుస్తకమును ఇంటి యందు ఉంచుకొనరో, అతను జీవించు మార్గము ఉత్తమమైనది లభించకపోవడం వలన సంసార రూపి వనంలో తిరిగి-తిరిగి అమూల్యమైన జీవనాన్ని నష్టపర్చుకుంటాడు. పరమాత్మా ఇంట్లోకి వెళ్లాకా పశ్చాత్తాపం కంటే వేరేది చెయ్యి తగలదు. ఆ సమయంలో మీరు తెలుసుకుంటారు జీవించు మార్గము సరియైనది లభించకపోవడం వలన జీవితం వ్యర్థమైనది అని. తరువాత మీరు పరమాత్మని వెడుకుంటారు హే ప్రభూ! ఒక మానవ జీవనాన్ని మరల ప్రసాదించండి. నేను సత్యమైన మనస్సుతో సత్ భక్తి చేస్తాను. జీవనం యొక్క సత్యమైన మార్గమును తెలుసుకోవడానికి సత్సంగానికి వెళ్తాను. జీవితాంతం భక్తి చేస్తాను. నా కళ్యాణం చేయించుకుంటాను. ఆ పరమాత్మా యొక్క దర్బారులో(కార్యాలయంలో) మీ పూర్వ జన్మల సినిమా చూపించబడుతుంది. దానిలో మీరు ప్రతిసారి, ఎప్పుడైతే మానవ జీవనం ప్రాప్తించబడినదో, అప్పుడు మీరు ఇదే మాట అన్నట్టు ఉంటుంది, ఒక మానవ జీవనాన్ని మరల ప్రసాదించండి, ఎప్పుడు చెడు చేయను. జీవితాంతం భక్తి చేస్తాను. ఇంటి కార్యములకై కూడ చేస్తాను. పూర్ణ సత్గురు నుండి దీక్షా తీసుకొని కళ్యాణం చేయించుకుంటాను. ఏ తప్పుఐతే ఈ మానవ జీవనంలో జరిగిందో,

దానిని తిరిగి చేయను.

తరువాత పరమాత్మా అంటారు నిన్ను నీవు మూర్ఖుడిగా తయారుచేసుకొని, జీవనాన్ని నష్టపర్చుకొని, పాపాల బండి నింపుకొని నిలబడి వున్నావు, నన్ను కూడ మూర్ఖున్ని చేద్దామనుకుంటున్నావా! నడువు నరకంలోకి. మరల 84 లక్షల రకాల ప్రాణుల శరీర చక్రంలోకి. మరల ఎప్పుడైన మానవ( స్త్రీ-పురుష) శరీరం దొరికితే, సావధానంగా(జాగరుకతతో) సంత్‌ల యొక్క సత్సంగాలు విను మరియు నీ కళ్యాణం చేయించుకో.

పాఠకులకు నివేదన ఏమిటంటే ఈ పవిత్ర పుస్తకమును చదవడం వలన మీ నూటొక్క (101) తరాలు ఈ లోకం మరియు పరలోకంలో సుఖంగా ఉంటారు. దీనిని పరమాత్మా యొక్క ఆదేశంగా భావించి కుటుంబం మొత్తం చదవండి. ఒక్కరు చదవండి, మిగతావారు వినండి లేదా ఒకటి కంటే ఎక్కువ పుస్తకంలు తీసుకొని వేరు-వేరుగా ప్రతిరోజు చదవండి. ఇందులో రాయబడిన ప్రతి విషయం సత్యము అని భావించండి. పరిహాసముగా తీసుకోకండి. ఇది ఎవరో కథలు రాసేవారు రాసినది కాదు, ఇది పరమేశ్వరుడి సేవకుడైన రామ్‌పాల్ దాస్ ద్వారా హృదయంతో మానవ కళ్యాణార్థ ఉద్దేశ్యంతో లిఖించబడినది. లాభమును పొందండి.

॥ సత్ సాహెబ్ ॥

లేఖకుడు
దాసన్ దాస్ రామ్‌పాల్ దాస్
పుత్ర/శిష్య స్వామి రామ్‌దేవానంద్ గారు
సత్‌లోక ఆశ్రమం, బర్‌వాలా
జి॥ హిసార్, హరియాణా (భారత్)

# ఒక్క మాట....

ప్రాణి యొక్క జీవన ప్రయాణం అనేది జన్మ నుండి ప్రారంభమవుతుంది. దాని గమ్యం నిర్ధారించబడి ఉంటుంది. ఇక్కడ ఈ పవిత్ర పుస్తకంలో మానవ జీవన ప్రయాణ మార్గం గురించి వివరణలతో (విస్తారంతో) కూడిన వర్ణన కలదు. మనిషి (స్త్రీ/పురుషుడు)అంతిమ గమ్యం మోక్షంను పొందడమే. అతని మార్గంలో పాపం మరియు పుణ్యం అను కర్మల బొందలు(రంధ్రాలు) మరియు ముళ్లులు(ముండ్లు) కలవు. మీకు ఆశ్చర్యం కలగవచ్చు పాప కర్మలు బాధలను కలిగిస్తాయి. పుణ్య కర్మలైతే సుఖవంతమైనవి. అలాంటప్పుడు వీటిని బొందలు/ముళ్లులు/ అడ్డంకులు అనడం సరియైనది కాదు.

దీని గురించి సంక్షిప్త వర్ణన :-

<u>పాపం రూపంలోని అడ్డంకులు:-</u> మానవ జీవితం శాస్త్రవిధి అనుసారంగా పరమాత్మా సాధన చేసి మోక్షంను పొందడం కోసం ప్రాప్తించబడినది. పాప కర్మల కష్టం భక్తి యందు బాధలను కలిగిస్తుంది. ఉదహరణకు పాప కర్మల వలన శరీరంలో రోగం కలగడం, పశువులు, ధనంలో మరియు పంటల యందు హాని కలగడం, ఋణం పెరగడం, ఋణగ్రస్త వ్యక్తి దినం మొత్తం చింతలో ఉంటాడు. అతను భక్తి చేయలేకపోతాడు. పూర్ణ సత్‌గురు నుండి దీక్షా తీసుకున్న తరువాత పరమేశ్వరుడు ఆ భక్తుడి పై కష్టాలను అంతం చేస్తాడు. అప్పుడు భక్తుడు తన భక్తిని మిక్కిలి శ్రద్ధతో చేయడం చేస్తాడు. పరమాత్మా యందు విశ్వాసం పెరుగుతుంది, దృడమవుతాడు. కానీ భక్తుడు కి పరమాత్మా యెడల పూర్తి సమర్పణగా ఉండాలి. ఎలాఐతే పతివ్రత స్త్రీ తన భర్త కాకుండా వేరే ఏ పురుషుడిని, ఎంత అందంగా ఉన్నా, కామపూర్తి(Sexual satisfaction) కోసం కలలో కూడ కోరుకోదు. ఆమె భర్త తన భార్యకి సాధ్యమగు ప్రయత్నంలు చేసి అన్ని సౌకర్యాలు కల్పిస్తాడు. విశేషమైన ప్రేమతో చూసుకుంటాడు. ఈ విధంగానే దీక్ష తీసుకున్న తరువాత ఆత్మ యొక్క సంయోగం పరమాత్మాతో అవుతుంది. గురువుగారు ఆత్మ యొక్క వివాహం పరమాత్మాతో చేయిస్తారు. ఒకవేళ మానవ శరీరంను ధరించిన ఆత్మ తన భర్తయైన పరమేశ్వరుడి యెడల పతివ్రతలాగా సమర్పిత భావంతో ఉంటుందో అనగా పూర్ణ పరమాత్మా కాకుండా వేరే దేవి-దేవతల నుండి తమ కోరికలను పూర్తి చేసుకుందాం అని అనుకోదో, అట్టి ఆత్మ యొక్క భర్తయైన పరమేశ్వరుడు ఆ ఆత్మ జీవన మార్గంలోని బాధలను కలిగించు అన్ని పాప కర్మల రూపి అడ్డంకులను/ముండ్లని తొలిగిస్తాడు. ఆ ఆత్మ యొక్క జీవించు మార్గము సులభమై మరియు బాధారహితముగా ఉంటుంది. దానికి తన గమ్యం సులభముగా లభిస్తుంది. అట్టి ఆత్మ కోసం పరమాత్మా ఏమి చేస్తారు? దాని గురించి సంత్ గరీబదాస్‌గారు పరమేశ్వర్ కబీర్‌గారి నుండి ప్రాప్తించిన జ్ఞానంను ఈ విధంగా చెప్పినారు:-

గరీబ్, పతివ్రతా జమిం పర్, జ్యోం-జ్యోం ధరి హై పాంవై ।
సమర్థ ఝూడు దేత హై, నా కాంటా లగ జావై ॥

**కబీర్ పరమేశ్వర్ గారు చెప్పినారు ఏమనంటే:-**

కబీర్, సాధక కే లక్షణ కహూం, రహై జ్యో పతివ్రతా నారీ ।
కహ కబీర్ పరమాత్మా కో, లగై ఆత్మా ప్యారీ ॥
పతివ్రతా కే భక్తి పథ్ కో, ఆప్ సాఫ్ కరే కరతార్ ।

ఆన్ ఉపాసనా త్యాగ దే, సో పతివ్రతా పార్ ॥

**భక్తి చేయడం వలన పాపములు తొలిగిపోతాయి, ఏవైతే భక్తి మార్గములో అడ్డంకులుగా అవుతాయి.**

కబీర్, జబ్ హి సత్యనామ హృదయ ధరో, భయో పాప కో నాశ్ ।
జైసే చింగారీ అగ్ని కీ, పడై పురానే ఘాస్ ॥

**ఇందువలన పూర్ణ గురువు నుండి దీక్షా తీసుకుని ప్రతి ఒక్క స్త్రీ-పురుషుడు, బాలురు(3 సం॥ నిండినవారు), వృద్ధులు-యువకులు భక్తి తప్పకుండా చేయాలి.**

❑ **<u>పుణ్యం కూడ భక్తి మార్గములో బాధలను కలిగిస్తుంది:-</u>**

**పూర్వ జన్మలోని పుణ్యం వలన ఇంట్లో ధనం ఉంటుంది. అన్ని సౌకర్యాలు ఉంటాయి. ఒకరికి రాజు పదివి ప్రాప్తించబడుతుంది. అది భక్తి యందు బాధలను కలిగిస్తుంది. ఆ సుఖం అతన్ని పరమాత్మ నుండి ఎన్నో కిలోమీటర్ల దూరం చేస్తుంది. ఇలాంటి సుఖం కూడ జీవన మార్గంలో అడ్డంకిని కలిగిస్తుంది. పరమాత్మా ప్రాప్తి అను గమ్యంను దూరం చేస్తుంది.**

కబీర్, సుఖ కే మాథే పథ్థర్ పడో, నామ హృదయ్ సే జావై ।
బలిహారి వా దుఖ కే, జో పల్-పల్ నామ రటావై ॥

**ఒక ధని లేదా రాజపదవి ప్రాప్త వ్యక్తికి పరమాత్మా కథలు(జ్ఞానం) వినిపించడానికి ప్రయత్నం చేయండి. అవి అతనికి అసలు రుచించవు(నచ్చవు). మరోవైపు పాప కర్మల వలన బాధలను అనుభవించు వ్యక్తితో పరమాత్మా గురించి చర్చించండి, అతనికి చెప్పండి పరమాత్మా అన్ని కష్టములను దూరం చేస్తాడు. మీరు పరమాత్మా భక్తి చేస్తుఉండండి. చూడండి, మన ఊరిలోని ఫలానా వ్యక్తి ఆ సంత్ నుండి దీక్ష తీసుకుని సుఖి అయినాడు . అతను కూడ మీలాగే కష్టాలలో ఉండెవాడు. అప్పుడు ఆ దు:ఖిత వ్యక్తి భక్తి చేయడం ఆరంభిస్తాడు. అతని కోసం ఆ దు:ఖం వరం అయింది. ఎవరైతే సుఖంగా ఉన్నారో, వారికి ఎలా చెప్పాలి? ఎలా అర్థం చేయించాలి? అతని వద్దనైతే పుణ్యం యొక్క వెన్ననే ఉంది. ఆ ధని వ్యక్తి తన పుణ్యంను తిని-ఖర్చు చేసి ఖాళీ అయి మరియు పాపాల బండి నింపుకొని మృత్యువు తరువాత పరమాత్మా ప్రాంగణంలోకి ముఖం వ్రేలాడదీసుకొని భయభీతుడై వెళ్తాడు, కుక్క-గాడిదలు, పందుల జన్మ పొందుతాడు. దీనికి వ్యతిరేకంగా దు:ఖి-ధనంలేని వ్యక్తి పరమాత్మా భక్తి చేసి దాన-ధర్మాలు చేసి వర్తమాన జీవనంలోనే సుఖి అవుతాడు. పాపకర్మల నుండి కాపాడబడి పుణ్యంతో బండి నింపుకొని భక్తి ధనంతో ధనవంతుడై పరమాత్మా ప్రాంగణంలోకి నిర్భయస్తుడై వెళ్తాడు. పరమాత్మా అతనిని ఆలింగనం చేసుకుంటాడు హత్తుకుంటాడు. ఆ భక్తుడికీ మోక్షంను ఇచ్చి ఎల్లప్పుడు సుఖంగా ఉండేట్లు చేస్తాడు.**

**ఒకవేళ ధనవంతుడు-రాజ్య పదవి ప్రాప్త వ్యక్తి కూడ భక్తి చేసినట్లయితే అతని కార్యములన్నియు నెరవేరుతాయి. మోక్షం పొందుటలో ఎటువంటి అడ్డంకి ఉండదు.**

**<u>ప్రశ్న:-</u> ఒక సజ్జన పురుషుడు అంటాడు- నేను ఎలాంటి మత్తు పదార్థాలు సేవించను, అన్ని చెడుల నుండి దూరంగా ఉన్నాను.ఇతరుల స్త్రి లను తన అక్కా-చెల్లెల్లుగా భావిస్తాను. ఎలాంటి పాపం చేయను. నాకు భక్తి యొక్క ఆవశ్యకత లేదు. సత్సంగంలోకి చెడు కర్మలు చేసేవారు, చెడ్డ పేరుగలవారు వెళ్లుటను నేను చూశాను.**

**<u>సమాధానం:-</u> రెండు ఎకరాల భూమి ఉందనుకుందాం. అందులో ఒక ఎకరం భూమిని దుక్కిదున్ని మంచిగా చేసి ఉంచారు అనగా చిన్న చిన్న చెట్లు, చెత్త తీసివేసి, ట్రాక్టరుతో చదును**

చేసి, మంచిగా చేసి ఉంచినారు మరియు అందులో విత్తనం విత్తలేదు అనుకుందాం.

రెండవ ఎకరం భూమిలో అన్ని చెట్లు ఉండి, ముళ్ల పొదలు ఉండి, గడ్డి ఉందనుకుందాం. అప్పుడు రెండు వ్యర్థమైనవే. ఒకవేళ రెండవ ఎకరం భూమిని ఎవరైన శుభ్రపరిచి అందులో గోధుమలు వేసినారు మరియు మొదటి ఎకరంలో ఏమి వేయలేదు. అలాంటప్పుడు రెండవది, మొదటి(ఏదైతే శుభ్రంచేసి ఉండి, విత్తనం వేయలేదో) దాని కంటే ఎన్నో రెట్లు ఉపయోగకరమైనది(మంచిది).

ఇందువలన ఒకవేళ మీరు వికారాలు–చెడు రహితులై ఉంటే మీకు భక్తి బీజంను నాటాల్సి ఉంటుంది, అప్పుడు మీ శరీరంరూపి భూమికి లాభం అవుతుంది.

ఎవరైతే చెడు చేస్తుండేవారో, వారికి జ్ఞానం అయింది మరియు చెడును త్యాగం చేసి భక్తి చేస్తారో వారు వారి జీవించు మార్గమును మార్చుకున్నారు, శుభ్రపర్చుకున్నారు. గమ్యం దగ్గరకు చేరువైనది.

ఒక వేశ్య కబీర్ పరమాత్మా యొక్క సత్సంగం విన్నది మరియు తన మార్గమును మార్చుకున్నది. మరియు నామ దీక్షా తీసుకుని సత్సంగానికి వెళ్తు ఉండింది. ఆ నగరంలోని ప్రజలకి ఇది మంచిగా అనిపించలేదు. కబీర్ గారి సత్సంగంలోకి చెడ్డ ఆడవాళ్లు వెళ్తారు అని ముచ్చట్లు పెట్టుకొనిరి. వీరు మంచి సంత్ కాదు, అందరు ఇలాంటి వారే ఈయన సత్సంగానికి వెళ్తారు. మన అక్కా–చెల్లెల్ని అక్కడికి వెళ్లనివ్వకూడదు. ఇటువంటి విచారాలని ప్రజల నుండి విని కొందరు భక్తులు కూడ ఊరిలోనివారిలాగానే మాట్లాడసాగిరి. అప్పుడు కబీర్ పరమేశ్వర్‌గారు అన్నారు ఏమనంటే:–

కుష్టి హెూ సంత్ బందగీ కిజియే ।
జే హెూ వైశ్యా కో ప్రభు విశ్వాస్, చరణ చిత్ దిజియే ॥

భావార్థం:– ఒకవేళ ఏదేని భక్తుడికి కుష్ఠు రోగం ఉంది మరియు అతను భక్తి చేయడం ఆరంభించినట్లయితే అతనిని మిగత భక్త సమాజం ద్వేషించవద్దు. మిగత భక్తులకి ఎలాఐతే ప్రణామం(దండం/నమస్తే) చేస్తారో అలానే అతనికి చేయ్యండి. అతనిని ఆదరించాలి. అతని ఆత్మవిశ్వాసాన్ని పెంచాలి. భక్తి చేయడం వలన అతని జీవితం సఫలం అవుతుంది. రోగం కూడ నయం అవుతుంది. ఇదేవిధంగా ఎవరైన వైశ్య బిడ్డ–చెల్లెలికి భక్తి చేయ్యాలి అని, సత్సంగానికి వెళ్లాలి అని ప్రేరణ కలిగింది అంటే పరమాత్మాపై విశ్వాసం అయిందనంట్లు. ఆమె సత్సంగం విన్నట్లయితే చెడ్డతనం కూడ విడిచిపోతుంది ఆమె కళ్యాణం జరుగుతుంది. సమాజం నుండి చెడు వెళ్లిపోతుంది. ఒకవేళ ఆమె సత్సంగానికి రాకుండా, ఆమెకి తన పాపకర్మల పశ్చాత్తాపం ఎలా అవుతుంది? ఎలాఅంటే మైల/మురికితో ఉన్న వస్త్రం నీళ్లు మరియు సబ్బు దగ్గరకు రాకుండా ఎలా శుభ్రపడుతుంది? ఇందువలన ఇటువంటి చెడుపేరు గల స్త్రీ కూడ భక్తి చేసినట్లయితే ఆమెని కూడ విశేషమైన ఆదరణతో పిలవండి. అందువలన ఆమెకు సత్సంగంలోకి రావడానికి ఎలాంటి అనుమానం కలగదు. ఒకవేళ ఆమెను ఆపినట్లయితే మీరు పాపంలో భాగస్తులౌతారు. ఈ పూర్తి కథని ఇదే పుస్తకం “జీవించు మార్గము”లో పేజి **106**లో చదండి. ఆ అధ్యాయం పేరు వచ్చి “కబీర్ ద్వారా శిష్యుల పరీక్ష”.

శ్రీమద్ భగవత్‌గీత **9**వ అధ్యాయంలో శ్లోకం **30** లో కూడ ప్రమాణం ఉంది. రాసి ఉంది–ఎవరైన పెద్ద దుర్మార్గపు వ్యక్తి ఉండిన, ఒకవేళ అతను విశ్వాసంతో పరమాత్మా భక్తి

చేయనారంభిస్తే అతన్ని మహాత్మునితో సమానంగా భావించండి. అతను సంత్‌ల విచారాలు/ భావాలు విని బాగుపడుతాడు మరియు తన కళ్యాణం చేయించుకుంటాడు. ఇందువలన మానవ శరీరధారి ప్రాణికి పరమాత్మా భక్తి మరియు శుభ కర్మలు, దాన-ధర్మాదులు గురువుగారి శరణులోకి వెళ్లి తప్పకుండా చేయవల్సి ఉంటుంది. పూజ్య కబీర్ పరమేశ్వరులు అంటారు:-

కబీర్, మానుష జన్మ దుర్లభ్ హై, మిలే న బారం-బార్ ।
తరవర్ జో పత్తా టుట్ గిరే, బహుర్ న లాగే డార్ ॥

భావార్థం: కబీర్ పరమాత్మా అర్థం చేయిస్తున్నారు ఏమనంటే హే మానవ శరీరంను ధరించిన ప్రాణి! ఈ మానవ జన్మ (స్త్రీ/పురుషుడు) చాలా కఠినంగా యుగాలు గడిచిన తరువాత ప్రాప్తిస్తుంది. ఇది ప్రతిసారి లభించదు. ఈ శరీరం ఉండగానే శుభ కర్మలు మరియు పరమాత్మ భక్తి చేయ్, లేదంటే ఈ శరీరం అంతమైతే నీవు మరల ఈ స్థితి అనగా మానవ శరీరంను పొందలేవు. ఎలాఅంటే చెట్టు నుండి ఆకు రాలిన తరువాత అదే కొమ్మపై తిరిగి మొలకెత్తదు.

ఇందువలన ఈ మానవ శరీరం పొందిన అవకాశంను వ్యర్థ పర్చుకోకు.

కబీర్‌గారు మరల అంటారు:-

కబీర్, మానుష జన్మ పాయ్ కర్, నహీ రటైం హరి నామ్ ।
జైసే కుంఆ జల బీనా, బనవాయా క్యా కామ్ ॥

భావార్థం:- మానవ జీవనంలో ఒకవేళ భక్తి చేయనట్లయితే ఆ జీవనం ఎలాంటిదంటే ఎలాఐతే అందమైన బావిని తయారుచేసి ఉంచినారు. కానీ అందులో జలం లేదు లేదా జలం ఉంది కానీ అది ఉప్పు నీరు(తాగడానికి యోగ్యమైనది కాదు), అలాంటప్పుడు పేరుకే అది బావి, కానీ లక్షణాలు మాత్రము బావివి కావు. ఈ విధంగానే మనిషి భక్తి చేయనట్లయితే అతనిని మనిషి అంటారు, కానీ మనిషి గుణాలు మాత్రము లేవు అని అర్థం.

పూర్వ జన్మలో చేసిన శుభ-అశుభ కర్మలు మరియు భక్తి వలన ఎవరైన ఆరోగ్యంగా ఉంటారు. అతను ఆకస్మాత్తుగా రోగి అవుతాడు మరియు వైద్యం కోసం లక్షల రూపాయలు ఖర్చు చేసి, చనిపోతాడు. ఇంకొకరు జన్మలో రోగిగా ఉంటాడు, జీవితాంతం కష్టం అనుభవించి చనిపోతాడు. ఒకరు పేదవాడిగా, ఒకరు ధనవంతుడిగా జన్మిస్తారు. ఒకరికి పిల్లలు(సంతానం) ఉంటారు, ఇంకొకరికి సంతానము కలగదు. ఒకరికి ఆడపిల్లల సంతానమే ఉంటుంది, కోరుకున్న కూడ పిల్లవాడు పుట్టడు. ఇదంతా పూర్వ జన్మల ఫలం మానవుడు అనుభవిస్తాడు. ఎప్పటివరకైతే తిరిగి భక్తిని ప్రారంభించడో అప్పటివరకు పూర్వపు సంస్కారములే ప్రాణికి ప్రాప్తిస్తాయి. ఏ సమయంలోనైతే పూర్ణ సతగురువు నుండి దీక్ష తీసుకుని మర్యాదతో భక్తి చేస్తాడో, శుభ సంస్కారముల వృద్ధి అవడం వలన దు:ఖ సమయం అంతమై సుఖంలోకి మార్పు చెందడం ఆరంభమవుతుంది.

## " మానవ జీవనం యొక్క సాధారణ భావన "

ఎప్పటివరకు యథార్థ ఆధ్యాత్మిక జ్ఞానం కలుగదో అప్పటివరకు జనులకు సాధారణ భావన(అవగాహన/గమ్యం) ఉంటుంది అది ఏమటంటే:

**1.** పెద్దవారై, చదువుకొని, ఉద్యోగం చేసి, పెళ్లిచేసుకొని కుటుంబాన్ని పోషించాలి. పిల్లలను ఉన్నత చదువులు చదివించాలి. మరల వారికి ఉద్యోగం లభించాలి. వారికి వివాహం చేయాలి. పరమాత్మా వారికి సంతానం ఇవ్వాలి. అప్పుడు మన కర్తవ్యం పూర్తి అయిన్నట్టు.

పలుమార్లు ఊరిలోని లేదా సమీప గ్రామంలోని వృద్ధులు ఒక చోట కలిసినపుడు క్షేమ సమాచారంలు పంచుకొనగా ఒకరంటారు పరమాత్మా దయతో ఇద్దరు మగపిల్లలు మరియు ఇద్దరు ఆడపిల్లలు కలిగారు. చాలా కష్టపడి వారిని పెంచి పోషించాను, చదివించాను మరియు పెళ్లి చేసాను. అందిరికీ పిల్లలు ఉన్నారు. నా కార్యము పూర్తి అయింది. **75** సం॥ వాడిని అయ్యాను. ఇక మరణించిన సరే, నా జీవనం సఫలం అయింది. వంశం ముందుకు నడుస్తున్నది, సంసారంలో పేరు ఉంటుంది.

వివేచన/ఆలోచన:- పై ప్రసంగంలో ఎదైతే ప్రాప్తించబడినదో, అది అంతకు పూర్వం నిర్ధారిచబడిన సంస్కారమే ప్రాప్తించబడినది, కొత్తదేమి లభించలేదు.

ఒక వ్యక్తి వివాహం జరిగినది. సంతానం అమ్మాయి అయింది. మానవ సమాజం యొక్క సాధారణ అవగాహన/భావన ఉండింది ఏమిటంటే పుత్రుడు లేకుంటే అతని వంశం నడవదు. (కానీ ఆధ్యాత్మిక జ్ఞాన దృష్టిలో పుత్రుడు-పుత్రికలో ఏమియు భేదము లేదు అని భావించబడుతుంది) ఆశ కలిగింది రెండన సంతానం మగసంతానం కలుగవచ్చు అని. రెండవ సంతానం అమ్మాయి అయింది. మరల ఆశ కలిగింది దేవుడు మూడవసారి పుత్రుడిస్తాడని. కానీ మూడవసారి కూడ అమ్మాయియే పుట్టింది. ఈ విధంగా మొత్తం ఐదుగురు అమ్మాయిలు అయ్యిరి. పుత్రుడు కలుగలేదు. ఈ ఉదహరణలో స్పష్టమతున్నది ఏమిటంటే మానవుడు కోరుకున్నది జరగలేదు, చేసినది జరుగలేదు. జరిగనదంతా, సంస్కారవశంతోనే జరిగినది. ఇది పరమేశ్వరుడి విధానము. మానవ శరీర ప్రాప్త ప్రాణి వర్తమాన జన్మలో పూర్ణ సంత్‌నుండి దీక్ష తీసుకొని భక్తి చేయాలి మరియు పుణ్యం-దానము, ధర్మము మరియు శుభ కర్మలు తప్పకుండా చేయాలి, లేదంటే పూర్వ జన్మలోని పుణ్యమును మానవ జీవనంలో తిని-ఖర్చు చేసుకొని పరమాత్మా దర్బారులో వెళ్ళదవు. మరల పశు మొదలగు జీవనాల్ని అనుభవించాల్సి ఉంటుంది.

ఒక రైతు తన పొలంలో గోధుమలు, సెనగలు మొదలగునవి నాటుతాడు. తరువాత వాటిని జాగ్రత్తగా పెంచి, పంటను పండించి, ఇంటికి తెచ్చుకొని గుమ్మిలో దాచిపెట్టుకుంటాడు. ఒకవేళ అతను మరల విత్తనాలు నాటి, పంట వేయలేదు మరియు పోయిన సంవత్సరంలో పండించిన గోధుమలు-సెనగలు తింటూ ఖర్చు చేస్తుంటే వర్తమానంలో అయితే అతనికి ఎలాంటి లోటు/ఆపత్తి రాదు. ఎందుకంటే పాత సంవత్సరంలోని పంట గుమ్మిలో నిండుగా ఉంది. కానీ ఒక రోజు ఆ పూర్వపు దాచుకున్న అన్నం సమాప్తం అవుతుంది మరియు ఆ రైతు కుటుంబం అదుక్కోవలిన స్థితికి వస్తుంది. సరిగ్గా ఈ విధముగానే మానవ శరీరంలో ఏదైతే ప్రాప్తించబడుచున్నదో, అది పూర్వపు జన్మలలో సంగ్రహించుకున్నదే. ఒకవేళ వర్తమానంలో శుభ కర్మలు మరియు భక్తి చేయనట్లయితే, భవిష్యత్తులో జీవితం నరకం అవుతుంది.

ఆధ్యాత్మిక జ్ఞానం అయిన తరువాత మానవుడు బుద్ధిమంతుడై రైతు మాదిరి ప్రతి సంవత్సరము ప్రత్యేక మాసంలో దాన-ధర్మములు, స్మరణ రూపి పంటను వేస్తాడు మరియు తన ఇంటిలో దాచిపెట్టుకొని తింటాడు మరియు కొంత అమ్మి తన ఖర్చులు నడిపించుకుంటాడు. అనగా పూర్ణ గురువు నుండి దీక్షను తీసుకుని వారు చెప్పినట్టు సాధన మరియు దాన-ధర్మాదులు ప్రతి సమాగమంలో చేసి భక్తి ధనమును సంగ్రహిస్తాడు. ఇందుకోసమే పరమ సంత్ మానవుడికీ జీవించు మార్గమును చెబుతాడు. ఆ మార్గపు ఆధారమైన సత్య ఆధ్యాత్మిక జ్ఞానం అన్ని గ్రంథాలనుండి ప్రమాణీకరించబడి ఉంటుంది.

పైన తెలిపిన ప్రసంగంలో ఒక వృద్ధుడు చెప్పినారు ఏమనంటే సంతానంను పెంచి పోషించి వివాహము చేసితిని. నా మానవ జీవన కార్యము పూర్తి అయినది. నా జీవనం సఫలం అయినది. ఇక బేషరుతుగా మృత్యువు రావాలి. విచారించదగిన విషయం ఏమిటంటే ఆ వృద్ధుడు పూర్వపు జన్మలలో కూడబెట్టుకున్నదానినే ఖర్చు చేసినాడు, భవిష్యత్తుకోసం ఏమియు చేయలేదు. అందువలన ఆ వ్యక్తి మానవ జీవితం వ్యర్థం అయింది.

కబీర్‌గారు అనిరి:–

క్యా మాంగు కుఛ్ థిర్ న రహాయి। దేఖత్ నైన్ చలా జగ జాయి ॥
ఎక్ లఖ్ పుత సవా లఖ్ నాతి। ఉస్ రావణ కై దివా న బాతి ॥

భావార్థం:– ఒకవేళ ఒక మనిషి ఒక పుత్రుడితోనే వంశమును/వారసత్వంను ఎల్లపుడు ఉంచుకోవాలి అని అనుకుంటే అది అతని తప్పు అవుతుంది. ఎలాఅంటే శ్రీలంకా రాజైన రావణాసురుడికి ఒక లక్ష పుత్రులుండిరి మరియు లక్షా పావు మనుమలు ఉండిరి. వర్తమానంలో అతని వంశంలో ఇంటిలో దీపం వెలిగించదానికి ఎవరు కూడ లేరు. అంతా నాశనం అయిపోయింది. ఇందువలనే హే మానవుడా! పరమాత్మాని ఏమి ఇమ్మని అడుగుతావు, శాశ్వతము కానీవాటిని. ఆధ్యాత్మిక జ్ఞానము లేమి వలన ఇటువంటి ప్రేరణ కలుగుతుంది. పరమాత్మా మీకు మీ సంస్కారమును ఇస్తాడు. మీరు చేసినది ఏదియు జరగడంలేదు. పై ప్రసంగంలో ఆ వృద్ధుడు చెప్పనట్టు పుత్రులు ఉంటేనే వంశం వృద్ధిచెందుతుంది, సంసారంలో పేరు ఉంటుంది అని అంగీకరిద్దాం. ఒక గ్రామం ప్రారంభంలో నలుగురు లేదా ఐదుగురు వ్యక్తులు ఉండిరి. వారి వారసత్వపు వేల కుటుంబాలు అయినవి. వారి వంశము నడుస్తున్నది. వారి పేరు కూడ సంసారంలో నడుస్తున్నది. కానీ శాస్త్రోక్తవిధానంతో భక్తి చేయకపోవడం వలన పరమాత్మా యొక్క విధానానుసారం ఆ వ్యక్తి ఎక్కడో ఒక చోట పుట్టి గాడిదై కష్టపడుతుంటాడు. అక్కడ గాడిదల వంశంను వృద్ధి చేసి తరువాత కుక్క జన్మను పొంది అక్కడ ఆ వంశంను వృద్ధి చేసి మిగత ప్రాణుల శరీరంలను పొంది అసంఖ్య జన్మలు కష్టపడుతాడు. భావార్థము ఏమిటంటే మానవ జీవనాన్ని పొందిన ప్రాణి సాంసారిక కర్తవ్య కర్మలు చేస్తు–చేస్తునే ఆత్మ కళ్యాణం యొక్క పనులు కూడ చేయాలి. దానివలన కుటుంబంలో పూర్వపు పాపం వలన కలుగు చెడు కూడ తొలిగిపోతుంది, కుటుంబం సంతోషంతో ఉంటుంది. శుభ–అశుభ రెండు కర్మల ఫలములను అనుభవించడం వలన ఒకసారి సుఖం మరియు ఒకసారి దు:ఖపు తుఫానులను ఎదుర్కోవలిసి ఉంటుంది.

ఒక సమయంలో ఈ దాసుడు(లేఖకుడు) ఒక గ్రామంలో మూడు రోజుల సత్సంగం–పాఠ్ చేస్తుండినాడు. ఆ కుటుంబం వాళ్ల బంధువు ఒక నాలుగు సంవత్సరాల బాలుడిని తీసుకొని వచ్చినాడు. చర్చించుచుండగా అతను చెప్పినాడు ఏమనంటే నాకు నలుగురు పుత్రులు, ఇద్దరు అమ్మాయిలు సంతానం కలరు. అందరి వివాహం చేసితిని. నాలాగా సుఖమైన వ్యక్తి మా ఊరిలోనే బహుశా ఉండదు. తరువాత ఎలాంటి స్థితి వచ్చిందంటే రెండు సంవత్సరాలలో ఇల్లు గుల్ల (నాశనం) అయిపోయింది. ఇద్దరు కొడుకులు మోటరు సైకిల్‌పై అత్తగారి ఇంటికి వెళ్లుచుండిరి, ప్రమాదం జరిగి భగవంతుని ఇంటికి వెళ్ళిరి. వారి భార్యలను వేరే ఊరివారికి రెండవ వివాహం ఇచ్చిరి. ఒక సంవత్సరం తరువాత ఒక పుత్రుడిని పొలంలో రాత్రి నీళ్లు పెట్టదానికి పోతే పాము కాటేసింది, చనిపోయాడు. నాల్గవవాడు ఈ దు:ఖంతో హృదయరోగంతో చనిపోయాడు. కోడల్లు కూడ వెళ్లిపోయిరి. భార్య యొక్క మానసికస్థితి కూడ దెబ్బతిన్నది. ఈ చిన్నపిల్లాడు నా పెద్దకూతురు

కొడుకు వీడి సహాయంతో నా దినాలు వెల్లదిస్తున్నాను. కూతురినీ ఇంటిపై ఉంచుకున్నాను. ప్రియ పాఠకులుతో నివేదన ఏమిటంటే వివేకంతో కార్యమును ఎంచుకోండి మరియు మానవ జీవనం యొక్క సత్యమైన మార్గమును పట్టుకోండి, భక్తి తప్పకుండా చేయండి.

సంతానం కలగడం, కలగకపోవడం అనేది మీ పూర్వపు కర్మల ఫలమే. ఒకవేళ సంతానంకు ధర్మ-కర్మల జ్ఞానం లేనట్లయితే, వారు ఎంత నైతికగలవారైన, ఎప్పుడోసారి తప్పు చేస్తారు. అదంతా పాపకర్మల వలన చేస్తారు. ఒక వ్యక్తి చెబుతాడు ఏమనంటే నా మామ నాలుగు ఎకరాల రైతుగా ఉండెవారు. ఆయన చాలా శ్రమపడి మొత్తం పదహారు ఎకరాలు సంపాదించాడు. అనగా **12**ఎకరాల భూమి సంపాదించుకున్నాడు. నలుగురు కొడుకులుండిరి మరియు ఒక కూతురుండింది. అందరి పెళ్లిల్లు చేసినాడు. అరవై సంవత్సరాల వయస్సులో మా మామగారికి పక్షవాతం వచ్చినది. నలుగురు కొడుకులు వేరు వేరుగా ఉండిరి.

కొన్నిరోజులు పెద్ద కొడుకు దగ్గర ఉండినాడు, కానీ ఆరు నెలల్లోనే బట్టల నుండి వాసన రావడం ఆరంభమయింది. తరువాత మూడవ కొడుకు ఇంటిలో ఉండినాడు, కొన్ని రోజుల తరువాత అతను చేతులు ఎత్తేశాడు. ఈ విధంగా నలుగురు కొడుకులు సేవ చేయుటకు చిరాకుపడిరి. గ్రామపంచాయతీ వాళ్లు మా మామకి సేవచేయాలనే ఉద్దేశ్యంతో ఏ కొడుకైతే సేవ చేస్తాడో అతనికి రెండు ఏకరాల భూమి అధికంగా ఇస్తాము అని తీర్మాణము చేసిరి. దీనికి చిన్నకొడుకు ఒప్పుకున్నాడు. ఆరు నెలల తరువాత ఇది నావలన కాదు అని ప్రక్కకు జరిగినాడు. బంధువులంతా ఏకమైరి. అందరిని అన్ని రకాలుగా నచ్చజెప్పిరి. కానీ ఏవరు సేవచేయడానికి ముందుకు రాలేదు. ఇంకా ఆ భక్తుడు చెప్పినాడు ఏమనంటే మా మామ మాట్లాడకపోతుండెను. ఆయన చిన్న మనుమడు ఎదుటకు వస్తే మెడతో సంకేతం చేసేవాడు. తన దగ్గరకు రమ్మని, ముద్దాడడానికి. ఇదే తప్పు చేస్తుంటిమి. కొడుకులైతే ఆనందం అనుభవించారు, ఇక మనుమల్ల వంతు ఉండింది. ఆ రెండు ఎకరాలను కౌలుకిచ్చి, పనివాడిని పెట్టిరి, దుర్గతితో చనిపోయాడు.

ఆలోచన చేయండి ఇటువంటి శ్రమజీవి వ్యక్తికీ భక్తి మరియు ధర్మం లేకుండా మానవ జీవనం నరకం అవుతుంది అని జ్ఞానం ఉంటే, ఆ వ్యక్తి శ్రమతో పాటు భక్తి చేసేవాడు మరియు ఇలాంటి దుస్థితిని పొందేవాడు కాదు. పిల్లలు కూడ సేవచేసేవారు. సత్సంగంలో ఇదే బోధించబడుతుంది. సత్సంగం వచ్చేవారికి/శ్రద్ధాలులకు దయా-ధర్మం యొక్క పాఠం చెప్పబడుతుంది. ఆశ్రమంలో సత్సంగం జరిగినపుడు వృద్ధులు, రోగులు, అంగవైకల్యంకలవారు, చిన్నపిల్లలతోపాటు తల్లులు, సోదరిమణులు, ఆడబిడ్డలు వస్తారు. ఆశ్రమంలో పాత భక్తులకు (స్త్రీ-పురుషులు) పని ఇవ్వబడుతుంది. వాళ్లు వచ్చునటువంటి వృద్ధుల, రోగుల మరియు స్వమంగా సహాయం చేసుకోలేనివారికి సేవ చేస్తారు. వారికి స్నానం చేయిస్తారు. వారి బట్టలు ఉతుకుతారు. భోజనాలయం నుండి భోజన ప్రసాదం తీసుకువచ్చి పంక్తిలో కూర్చున్న వారికి తినిపిస్తారు. ఛాయ్-పాలు కూడ కూర్చున్న వారికి తెచ్చి ఇస్తారు. ఆలోచన చేయండి ఏ పిల్ల-పిల్లవాళ్లు (సత్సంగానికి వచ్చెవారు), సోదరిమణులు, తల్లులు మరియు సోదర భక్తులు సత్సంగంలోకి వచ్చు ఎవరికో సేవ చేస్తారు అలాంటప్పుడు వారు వారి ఇంటిలోని తమ తల్లి-తండ్రులు, అన్నా-చెల్లెల్లు, అత్త-మామలకి అదే భావనతో సేవ చేస్తారు. ఎందుకంటే అది వారి సహజ స్వభావంగా మారుతుంది. వారి హృదయంలో దయా నిండి ఉంటుంది. వారికి పరమాత్మా

యొక్క విధానం చాలా బాగా గుర్తుంటుంది. పైన ప్రసంగంలో చెప్పుకున్నట్లు ఒక శ్రమజీవ రైతుకు పక్షవాతం వచ్చుట మరియు పుత్రులు సరిగ్గా చూసుకోకపోవుట జరిగింది. ఒకవేళ ఆ పుత్రులు మరియు కోడల్లు సత్సంగంలోకి వెళ్లినట్లయితే వారు వారి తండ్రికి చక్కగా సేవ చేసేవారు. ఒకవేళ ఆ రైతు పరమాత్మా భక్తి చేసి ఉంటే అతని శరీరం ఆరోగ్యంగా ఉండేది మరియు భక్తి చేయడం వలన భజన యొక్క తేజస్సుచే ప్రభావితులై కుటుంబం తనకు తానుగా ఆదరించేవారు. ఉదహరణగా చూస్తే సాధు-సంత్‌లు భక్తి చేస్తారు, దానివలనే ఊరికిఊరే వారి సేవా సత్కారం చేస్తుంది. ఈ విధంగానే భక్తి చేయడం వలనే పరమాత్మా శక్తి తనకు తానుగా ఇతరులను ప్రేరెపించి భక్తులకు అనుకూలమైన పరిస్థితులను కలిగిస్తుంది. ఇందువలనే భక్తిచేయదానికి ప్రేరణని సంత్‌జనులు ఇస్తారు. సత్సంగం వలన జీవించు మార్గము మంచిగా తయారు అవుతుంది.

కబీర్ పరమేశ్వరులు మరల చెప్పినారు ఏమనంటే:-

కబీర్, కాయా తేరి హై నహి, మాయా కంహా సే హెూయ్ ।
భక్తి కర దిల్ పాక్ సే, జీవన్ హై దిన్ దోయ్ ॥
బిన్ ఉపదేశ అచమ్భ హై, క్యోం జివత్ హై ప్రాణ్ ।
భక్తి బినా కంహా ఠౌర్ హై, యే నర నాంహి పాషాణ్ ॥

భావార్థం:- పరమాత్మా కబీర్‌గారు అనుచున్నారు ఏమనంటే హే అమాయకపు మానవుడా! నాకు ఆశ్చర్యముగా ఉంది. గురువు నుండి దీక్షా తీసుకొనకా ఏ ఆశను తీసుకుని జీవించి ఉన్నావు. ఈ శరీరం నీది కాదు. దీనిని త్యాగం చేసి పోతావు. అటువంటప్పుడు సంపద నీది ఎలా అవుతుంది?

భక్తి లేకుండా జీవుడికి ఎక్కడ కూడ నివాసం లేదు అను వివేకం ఎవరికైతే లేదో వారు నరులు అనగా మానవులు కారు, వాళ్లు రాళ్లు మాత్రమే. వారి బుద్ధిపై రాళ్లు పడి ఉన్నవి. కబీర్‌గారు మరల చెప్పినారు ఏమనంటే:- బేగార్ కీ పరిభాషా:

అగమ్ నిగమ్ కో ఖోజ్ లే, బుద్ధి వివేక విచార్ ।
ఉదయ్-అస్త కా రాజ్ మిలే, తో బిన నామ్ బేగార్ ॥

భావార్థం:- పాత కాలంలో పోలీస్ స్టేషన్‌లలో జీపు-కారు వంటివి ఉండేవి కావు. ఎప్పుడైతే పోలీసులకి (రైడ్) ఎవరినైన పట్టుకోవాలంటే ఎదైన ప్రవేటు త్రి వీలర్ లేదా ఫోర్ వీలర్ ఉన్నవాళ్లని బలవంతంగా దొరకపట్టుకునేవారు మరియు అతని బండిలో కూర్చుని ఎక్కడికిపడితే అక్కడికి తీసుకునిపోయేవారు. డ్రైవరు కూడ ఆ బండి అతనే ఉండేవాడు మరియు పెట్రోలు-డీజిలు కూడ అతను తన జేబునుండి వేసేవాడు. ఆ రోజు కైకిలి/పదతలు కూడ పడేది కాదు. పోలీసులు అతన్ని పూర్తి దినం ఇటు-అటు తింపుతూ ఉండేవారు. సామాన్య వ్యక్తిఐతే ఆలోచించేవాడు ఏమనంటే ఈ త్రి వీలర్ నడిపెవాడు ఈ రోజు బాగా సంపాదిస్తున్నాడు అని. దినం మొత్తం నడిపించాడు, కానీ అతని మనసుకు మాత్రమే తెలుసు అతనిపై ఆ రోజు ఏమి జరిగినది. ఇట్లే రాజులు ఈ జన్మలో భక్తి చేయకుండా కేవలం రాజ్య వ్యవస్థని సజావుగా నడపడంకోసం జీవితాన్ని సమాప్తం చేసుకుంటున్నారు వారైతే వట్టిదే చేసి పోతున్నారు. పూర్వపు జన్మలోని ధర్మ-కర్మ వలన రాజు అవుతాడు. వర్తమాన జన్మలో ఆ పుణ్యంను తిని-ఖర్చు చేస్తుంటాడు. ప్రజలకైతే అనిపిస్తుంది రాజు చాలా సుఖభోగాలు అనుభవిస్తున్నాడని. ఆధ్యాత్మిక దృష్టిలో అతను వట్టిదే

**చేస్తున్నట్లు. భక్తి సంపాదన చేస్తలేదు. ఒకవేళ వ్యక్తి పూర్ణ గురుద్వారా దీక్షా తీసుకుని భక్తి చేయ్యడో అతనికి ఉదయ-అస్తమయ అనగా భూమి మొత్తం రాజ్యంగా లభించినా కూడ అతను ఆ త్రీ వీలర్‌వాడి మాదిరిగా వ్యర్థమైన కార్యమే చేస్తున్నట్లు. వాడికీ ఎలాంటి లాభం అవదు. ఇందువలన రాజు ఐన ప్రజలైన, ధనవంతుడైన లేదా నిర్ధనుడైన, అందరూ భక్తి చేయవలిసిందే. దానివలన వారి భవిష్యత్తు ఉజ్వలంగా(వెలుగుతో నిండి) ఉంటుంది.**

**పరమాత్మా కబీర్‌గారు తన శిష్యుడైన సంత్ గరీబ్‌దాస్‌గారికి తత్వజ్ఞానంను తెలిపిరి. అది ఈవిధంగా ఉంది:- (రాగ ఆసావరి శబ్ద నం. 1)**

మన్ తు చలి రే సుఖ కే సాగర్, జంహా శబ్ద సింధు రత్నాగర్ । (టేక్)
కోటి జన్మ తోహే మరతా హెూగే, కుఛ నహి హాథ్ లగా రే ।
కుకర్-సుకర్ ఖర్ భయా బౌరే, కౌఆ హంస్ బుగా రే ॥(1)
కోటి జన్మ తు రాజా కిన్హా, మిటి న మన కీ ఆశా ।
భిక్షుక్ హెూకర్ దర్-దర్ హాండ్యా, మిల్యా న నిర్గుణ రాసా ॥(2)
ఇంద్ర కుబేర్ ఈశ్ కీ పదవి, బ్రహ్మా, కరుణ ధర్మరాయ్ ।
విష్ణునాథ్ కే పుకు కుం జాకర్, బహుర్ అపురా ఆయా ॥(3)
అసంఖ్య జన్మ తోహే మరతే హెూగే, జీవిత్ క్యుం నా మరై రే ।
ద్వాదశ మధ్య మహల్ మఠ్ బౌరే, బహుర్ న దేహ్ ధరై రే ॥(4)
దోజఖ్ బహిశ్త సభి తై దేఖే, రాజ్-పాఠ్ కే రసియా ।
తీన్ లోక సే తృప్త నాంహి, యహ్ మన్ భోగి ఖసీయా ॥(5)
సతగురు మిలై తో ఇచ్చా మేటైం, పద మిల్ పదై సమానా ।
చల్ హంసా ఉస్ లోక్ పఠాంఊ, జో ఆది అమర్ అస్థానా ॥(6)
చార్ ముక్తి జహాం చమ్పి కరతీ, మాయా హెూ రహి దాసీ ।
దాస్ గరీబ అభయ్ పద్ పరసై, మిలై రామ అవినాశి ॥(7)

**సూక్ష్మవేదం వాణి యొక్క భావార్థం:-**

**వాణి యొక్క సరళార్థం:- ఆత్మ మరియు మనస్సుని పాత్రలుగా చేసి సంత్ గరీబ్‌దాస్‌గారు సంసారంలోని మానవుడికి తెలియచేసినారు, అనినారు ఏమనంటే " ఈ సంసారం దు:ఖములకు నిలయం. దీనికంటే వేరుగా వేరొక సంసారం ఉంది. అక్కడ ఎలాంటి దు:ఖం లేదు. ఆ స్థానము(సనాతన పరమ ధామం= సత్యలోకము)ఉంది మరియు అక్కడి ప్రభువు(అవినాశి పరమేశ్వరుడు) సర్వసుఖముల సాగరుడు.**

**సుఖ సాగర్ అనగా అమర(మరణంలేని)పరమాత్మా మరియు అమర లోకము యొక్క రాజధాని**

**సంక్షిప్త పరిభాషా చెప్పబడినది:-**

శంఖో లహర్ మేహర్ కీ ఊపజైం, కహర్ నహి జహా కోయి ।
దాస్ గరీబ్ అచల్ అవినాశి, సుఖ కా సాగర్ సోయి ॥

**భావార్థం:- ఏ సమయంలో నేను(లేఖకుడు) ఒంటరిగా ఉంటానో, అప్పుడప్పుడు ఎలాంటి ఉప్పెన నాలోపల ఉద్భవిస్తుంటే, ఆ సమయంలో అందరూ నావాళ్లుగా అనిపిస్తారు. ఎవరైన నాకు ఎంత కష్టం ఇచ్చియున్నా, వారి యెడల నాకు ద్వేష భావన కలగదు. అందరిపై దయాభావన**

కలుగుతుంది. ఈ స్థితి కొన్ని నిమిషాలే ఉంటుంది. దానిని దయా తరంగం(మెహర్ కీ లహర్) అంటారు. సతలోకం అనగా సనాతన పరమ ధామంలోకి వెళ్లిన తరువాత ప్రతిఒక్క ప్రాణికి ఇంత ఆనందం కలుగుతుంది. అక్కడ ఇటువంటి అసంఖ్య తరంగాలు ఆత్మయందు ఉద్భవిస్తుంటాయి. ఎప్పుడైతే ఆ తరంగం నానుండి వేరవుతుందో అప్పుడు అదే దు:ఖమయ స్థితి ప్రారంభమవుతుంది. అతను ఇలా ఎందుకు అన్నాడు? ఆ వ్యక్తి మంచివాడు కాదు, ఆ హాని జరిగింది, ఇది జరిగినది, అది జరిగినది. ఇది దు:ఖాల(కహర్ కీ లహర్) తరంగం అనబడుతుంది.

ఆ సతలోకంలో అసంఖ్య తరంగాలు దయ(గుణం కలవి)వి ఉద్భవిస్తాయి, అక్కడ ఎలాంటి భయంకర దు:ఖం లేదు. వాస్తవానికి సతలోకంలో ఎలాంటి దు:ఖం లేదు. కహర్ అనగా భయంకర దు:ఖం అని అర్థం. ఉదహరణకీ ఒక గ్రామంలో పంచాయతీ నడుస్తున్నపుడు విరోధిలు/వ్యతిరేకులు రెండవ పక్షపు కుటుంబంలోని ముగ్గురు సభ్యులని హత్యచేయడం, ఎక్కడో భూకంపం వలన వేల మంది చనిపోవడం, దానిని అంటారు కొండంతా దు:ఖం పడింది లేదా భయంకర దు:ఖం అని. పై లిఖిత వాణిలో సుఖ సాగర్ యొక్క పరిభాషా సంక్షిప్తముగా చెప్పబడినది ఏమనంటే ఆ అమర లోకం అచంచల అవినాశి అనగా ఎప్పటికి కదలని అనగా ధ్వంసం కాదు మరియు అక్కడ ఉండునటువంటి పరమేశ్వరుడు అవినాశి అనగా నాశనం లేనివారు. ఆ స్థానం మరియు పరమేశ్వరుడు సుఖంతో కూడిన సముద్రంలాంటి వారు. ఎలాఐతే సముద్రపు ఓడరేవు ఒడ్డునుండి 100 లేదా 200 కి.మీ. దూరం వెళ్లిపోతే ఓడలోని యాత్రికులకీ జలం అనగా సముద్రం కాకుండా వేరేది ఏది కనిపించదు. అన్ని వైపుల జలమే కనబడుతుంది. ఈ విధముగనే సతలోక(సత్యలోకం)లో సుఖం కాకుండా వేరేది కనిపించదు అనగా అక్కడ ఎలాంటి దు:ఖం లేదు.

ఇప్పుడు ముందుగా గల వాణి యొక్క సరళార్థంను చూద్దాం:-

మన్ తు చల్ రే సుఖ కే సాగర్, జహా శబ్ద సింధు రత్నాగర్ ॥ (టేక్)
కోటి జన్మ తోహే భ్రమత్ హెూగే, కుఛ నహి హాథ్ లగా రే ।
కుకర్ శుకర్ ఖర్ భయా బౌరే, కౌఆ హంస బుగా రే ॥

భావార్థం:- పరమేశ్వర్ కబీర్‌గారు తన మంచి ఆత్మయైన సంత్ గరీబదాస్‌గారికి సూక్ష్మవేదంను తెలియజేసిరి, దానిని సంత్ గరీబదాస్‌గారు(ఊరు-ఛూదానీ, జిల్లా-ఇజ్జర్, హరియాణా-రాష్ట్రం) ఆత్మ మరియు మనస్సుని పాత్రలుగా చేసి విశ్వంలోని మానవుడికి కాల్(బ్రహ్మ) యొక్క లోకంలోని కష్టం మరియు సతలోకంలోని సుఖము చెప్పి ఆ పరమధామంను చేరుకొను సత్య సాధనా ఏదైతే శాస్త్రోక్తమైనది, చేయుటకు ప్రేరణని ఇచ్చిరి. మన తు చల్ రే సుఖ కే సాగర్ అనగా సనాతన పరమధామంకు పదా అక్కడ శబ్ద నష్టం అవదు. ఇందువలన శబ్దం యొక్క అర్థం అవినాశితనంతో(నాశనంలేనిదిగా) ఉంది ఏమనంటే ఆ స్థానం అమరత్వం యొక్క సింధువు అనగా సాగరం మరియు మోక్ష రూపి రత్నాల భాండాగారము అనగా గని. ఈ కాల్ లోకంలో మీరు భక్తి కూడ చేసినారు, కానీ శాస్త్రానుకూలమైన సాధన చెప్పు తత్వదర్శి సంత్ లభించకపోవడం వలన మీరు కోట్లకొలది జన్మల నుండి తిరుగుతు ఉన్నారు. కోట్లు-అరబ్బుల ధనం సంగ్రహించుటలో పూర్తి జీవనాన్ని గడిపేస్తారు, తరువాత మృత్యువు అయిపోతుంది. ఆ సంగ్రహించిన ధనం, ఏదైతే మీ పూర్వ సంస్కారముల నుండి ప్రాప్తించబడినదో, దానిని వదిలిపెట్టి సంసారం నుండి వెళ్లిపోతారు. ఆ ధనమును సంగ్రహించుటలో ఏ పాపములైతే చేసినారో, అవి మీ వెంట వస్తాయి. మీరు ఆ మానవ జీవనంలో తత్వదర్శి సంత్ నుండి దీక్షా తీసుకొని శాస్త్రానుకూలమైన భక్తి

చేయలేదు. అందువలనే మీకు ఏమియు చేతికి అందలేదు. పూర్వ పుణ్యములకీ బదులుగా ధనం తీసుకున్నారు. ఆ ధనం ఇక్కడే ఉండిపోయింది. మీకు ఏమియు లభించలేదు. మీకు లభించింది ధన సంగ్రహణ మరియు భక్తి శాస్త్రానుకకూలంగా చేయకపోవడం వలన కలిగిన పాపం.

ఆ కారణంచే మీరు కుకర్=కుక్క, ఖర్=గాడిద, సూకర్=పంది, కౌఆ= కాకి, హంస= ఒక పక్షి ఏదైతే కేవలం సరోవరంలోని ముత్యాలు తింటుంది. బుగా= కొంగ పక్షి మొదలగు యోనిలని(జన్మలు) పొంది కష్టాలని అనుభవిస్తారు.

కోటి జన్మ తు రాజా కిన్హా, మిటి న మన్ కీ ఆశా ।
భిక్షుక్ హెూకర్ దర్-దర్ హాండ్యా, మిలా న నిర్గుణ రాసా ॥

సరళార్థము:- హే మానవుడా! నీవు కాల్(బ్రహ్మ) యొక్క కఠినాతి కఠినమైన సాధనలు చేసితివి. ఇల్లు వదిలేసి అడవిలో నివాసం ఉంటివి, తరువాత గ్రామం మరియు నగరంలోని ఇంటి-ఇంటి ద్వారములపై హాండ్యా అనగా తిరిగితివి. భిక్షని పొందదానికి సాధనచేయు సాధకుడు అడివి నుండి దగ్గరగాగల గ్రామం లేదా నగరానికి వెళ్తాడు. ఒక ఇంటి నుండి పూర్తి భిక్ష లభించకపోతే మిగత ఇండ్లనుండి భోజనం తీసుకుని అడవికి వెళ్లిపోతాడు. ఒక్కొక్కసారి అయితే సాధకుడు ఒక రోజు భిక్ష తెచ్చుకుంటారు, దానితో రెండు-మూడు రోజులు వెళ్లదీసుకుంటారు. రొట్టెలని తేలికైన బట్టలో అది రుమాలులాగా ఉంటుంది. రుమాలులో ఉంచి చెట్టు యొక్క కొమ్మ చివరి అంచులకి కడతారు. ఆ రొట్టెలు ఎండిపోతాయి. వాటిని నీళ్లలో నానబెట్టి మెత్తగా చేసి తినేవారు. వారు భిక్ష అడుక్కోవడానికి ఏ సమయం ఐతే వ్యర్థం అయ్యేదో దానిని పొదుపు చేసి ఆ సమయాన్ని కాల్ (బ్రహ్మ) యొక్క సాధనలో ఉపయోగించేవారు. భావార్థం ఏమిటంటే జన్మ-మరణం నుండి విముక్తిని పొందడం కోసం అనగా పూర్ణ మోక్ష ప్రాప్తికోసం వేదాలలో వర్ణిత విధానం మరియు లోకవేదంతో ఘోరమైన తపస్సు చేసేవారు. వారికి తత్వదర్శి సంత్ లభించకపోవడం వలన నిర్గుణ రాసా అనగా గుప్త జ్ఞానం అనగా తత్వజ్ఞానం లభించలేదు. ఎందుకంటే యజుర్వేదం అధ్యాయం 40 మంత్రం 10లో మరియు నాలుగు వేదాల సారాంశ రూపం శ్రీమద్ భగవత్‌గీత అధ్యాయం 4 శ్లోకం 32 మరియు 34లో చెప్పబడినది ఏమనంటే యజ్ఞాలు అనగా ధార్మిక అనుష్టానముల(కార్యములు) విస్తృత జ్ఞానంను స్వయంగా సచ్చిదానంద ఘన బ్రహ్మ అనగా పరమ అక్షర బ్రహ్మ తన ముఖ కమలం నుండి చెప్పి వినిపిస్తారో, అదియే తత్వజ్ఞానం అనగా సూక్ష్మవేదం. గీతా జ్ఞానధాతా బ్రహ్మ అంటున్నాడు ఆ తత్వజ్ఞానంను నీవు తత్వజ్ఞానుల వద్దకు వెళ్లి తెలుసుకో. వారికి దండవత్(సాష్టాంగ) ప్రణామం చేయడం వలన వినమ్రతతో ప్రశ్నలు అడగడం వలన పరమాత్మా తత్వంను బాగుగా తెలిసిన తత్వదర్శి సంత్ నీకు తత్వజ్ఞానంను ఉపదేశం చేస్తారు. దీని వలన సిద్ధించినదేమిటంటే తత్వజ్ఞానం వేదాలలో లేదు మరియు గీతలోను లేదు. ఒకవేళ ఉంటే ఇంకొక అధ్యాయం చెప్పేవారు. అనేవారు తత్వజ్ఞానంను ఈ అధ్యాయంలో చదవండి అని. సంత్ గరీబదాస్‌గారు మనసు నేపంతో మానవ శరీరధారి ప్రాణులకి వివరించారు ఏమనంటే ఆ నిర్గుణ రాసా అనగా తత్వజ్ఞానము లభించకపోవడం వలన కాల్ బ్రహ్మ సాధన చేసి మీరు కోట్లకొలది జన్మలలో రాజు అయితిరి. అయిన కూడ మనస్సు కోరిక(ఇచ్చా) సమాప్తం కాలేదు ఎందుకంటే రాజు ఆలోచిస్తాడు ఏమనంటే స్వర్గంలో సుఖం కలదు, ఈ రాజరీకంలో ఎటువంటి సుఖం-సంతోషం లేదు, శాంతి లేదు.

<u>నిర్గుణ రాసా యొక్క భావార్థము:-</u> నిర్గుణ యొక్క అర్థం ఏమిటంటే ఆ వస్తువు ఉంది

కానీ దాని లాభము లభించడం లేదు. వృక్షం యొక్క బీజంలో ఫలం మరియు వృక్షం నిర్గుణ రూపంలో ఉంది, ఆ బీజంను(విత్తనాన్ని) మట్టిలో నాటి, పోషణ చేసి ఆ సరగుణ వస్తువు(వృక్షం, ఫలములు) పొందడం జరుగుతుంది. ఈ జ్ఞానం లేకపోవడం వలన కేవలం మామిడి ఫలం మరియు నీడతో వంచితులై ఉంటారు. రాసా= ఆటంకం అనగా చిక్కులతో కూడిన కార్యము. సూక్ష్మవేదంలో పరమేశ్వర్ కబీర్‌గారు అంటారు:-

నౌ మన్ (**360** కి.గ్రా) సూత్ = దారము

కబీర్, నౌ మన్ సూత్ ఉలఝియా, ఋషి రహే ఝఖ్ మార్ ।
సతగురు ఐసా సులఝా దే, ఉలఝే న దుజీ బార్ ॥

సరలార్థము:- పరమేశ్వర్ కబీర్‌గారు అంటారు ఏమనంటే ఆధ్యాత్మ జ్ఞాన రూపి **360** కి.గ్రాల కచ్చా దారం చిక్కులు పడి ఉంది. ఒక కి.గ్రా. చిక్కులు పడిన దారంను సరిగ్గా చేయడంలో ఒక రోజు కంటే ఎక్కువ సమయం నేయువాళ్లకి పడుతుండెను. ఒకవేళ చిక్కులు సరిచేస్తున్నపుడు దారం తెగినట్లయితే నేయు బట్టలో ముడి పడుతుండెను. ముడులున్న బట్టను ఎవరు తీసుకునేవారు కాదు. ఇందువలనే పరమేశ్వర్ కబీర్ నేయువారులు బట్టలు నేయవారి సరియైన ఉదహరణని చెప్పి వివరించినారు ఏమనంటే అధికంగా చిక్కులు పడిన దారంను ఎవరు సరిచేసేవారు కాదు. ఆధ్యాత్మిక జ్ఞానం ఆ తొమ్మిది మనుల (**360** కి.గ్రా.) చిక్కులుపడిన దారంతో సమానంగా ఉండింది దానిని సతగురు అనగా తత్వదర్శి సంత్ ఏలా సరిచేస్తారంటే అది ఇక మరల చిక్కులు పడదు. సరిచేయని ఆధ్యాత్మిక జ్ఞాన ఆధారంతో అనగా లోకవేదం అనుసారంగా సాధన చేసి స్వర్గం-నరకం, ఎనభైనాలుగు లక్షల విధాలుగా గల ప్రాణుల జీవనం, భూమిపై ఎదో భాగం యొక్క రాజ్యం, స్వర్గం యొక్క రాజ్యం పొందినారు, తిరగి మరల జనన-మరణ చక్రంలో పడి కష్టాలపై కష్టాలని అనుభవించారు. కానీ కాల్ బ్రహ్మ యొక్క వేదాలలో వర్ణిత విధానానుసారం సాధనచేయడం వలన ఆ పరమశాంతి మరియు సనాతన పరమధామం పొందలేకపోయిరి, ఏదైతే గీత అధ్యాయం **18** శ్లోకం **63**లో చెప్పబడినది మరియు పరమేశ్వరుడి ఆ పరమపదము లభించలేదు, ఎక్కడికైతే వెళ్లిన పిదప సాధకుడు తిరిగి సంసారంలోకి ఎన్నటికి రారు, దాని గురించి గీతా అధ్యాయం **15** శ్లోకం **4**లో చెప్పబడినది. కాల్ బ్రహ్మ సాధన చేయడం వలన కింది లాభాలు అవుతుంటాయి.

వాణి నం. **3** :- ఇన్ద్ర-కుబేర, ఈశ్ కి పదవి, బ్రహ్మా వరుణ ధర్మరాయా ।
విష్ణునాథ్ కే పుర్ కుం జాకర్, బహుర్ అపురా ఆయా ॥

సరళార్థము:- కాల్ బ్రహ్మ యొక్క సాధన చేసి సాధకుడు ఇంద్రుడి పదవిని కూడ పొందుతాడు. ఇంద్ర అనేది స్వర్గం యొక్క రాజు పదవి పేరు. దీనిని దేవరాజ్ అనగా దేవతల రాజు మరియు సూరపతి అని కూడ అంటారు. ఈయన వర్షం (అను శాఖ/మంత్రాలయం)ను కూడ తన ఆధీనంలో ఉంచుకుంటాడు.

ప్రశ్న:- ఇంద్రుడి పదవి ఏలా ప్రాప్తించబడుతుంది?

సమాధానం:- అధికమైన తపస్సు చేయడంవలన మరియు వంద మనుల(నాలుగు వేల కి.గ్రాల ఆవు లేదా బర్రె నెయ్యిని ప్రయోగించి ధర్మయజ్ఞం చేయడం వలన ఒక ధర్మయజ్ఞం సంపన్నమవుతుంది. ఇటువంటి వంద ధర్మయజ్ఞాలు నిర్విఘ్నంగా చేయడం వలన ఇంద్ర పదవి సాధకుడికి ప్రాప్తిస్తుంది. తపం లేదా యజ్ఞం చేస్తున్నపుడు యజ్ఞ లేదా తపస్సు మరాదృకి

విఘ్నం కలిగినట్లయితే మళ్లీ కొత్తగా యజ్ఞం లేదా తపస్సు చేయవలిసి ఉంటుంది. ఈ విధంగా ఇంద్రపదవి ప్రాప్తించబడుతుంది.

ప్రశ్న:- ఇంద్రుడి పదవి కాలం ఎంత? మృత్యువు అనంతరం ఇంద్ర పదవిని విడిచిపెట్టి ప్రాణి ఏ యోనిని పొందుతాడు?

సమాధానం:- ఇంద్రుడు స్వర్గం యొక్క రాజు అనే పదవిపై **72** చౌకడి అనగా **72** చతుర్యుగం వరకు ఉంటాడు. ఒక చతుర్యుగంలో సత్యయుగం+త్రేతాయుగం+ద్వాపరయుగం మరియు కలియుగం యొక్క సమయం ఉంటుంది. అనగా **1728000+1296000+864000+432000** క్రమంలో సత్యయుగం+ త్రేతాయుగం+ ద్వాపరయుగం + కలియుగ సమయం అనగా **43** లక్షల **20**వేల సంవత్సరాల సమయం ఒక చతుర్యుగంలో ఉంటుంది. ఇటువంటి **72** చతుర్యుగముల వరకు ఆ సాధకుడు ఇంద్ర పదవిపై స్వర్గం యొక్క రాజు సుఖంను అనుభవిస్తాడు. ఒక కల్పం అనగా బ్రహ్మ యొక్క ఒక దినంలో (అది **1008** చతుర్యుగములతో సమానం) **14** జీవులు ఇంద్ర పదవిపై ఉండి వారుచేసుకున్న పుణ్య కర్మలని అనుభవిస్తారు. ఇంద్ర పదవిని అనుభవించిన ఆ ప్రాణులు గాడిదల జీవనాన్ని పొందుతారు.

## కథా:- " మార్కండేయ ఋషి మరియు అప్సర యొక్క సంవాదము"

ఒక సమయంలో బంగాల ఖాతం తీరంలో మార్కండేయ ఋషిగారు తపస్సు చేస్తుండిరి. ఇంద్ర పదవిని ఏలుచున్న ఆత్మకి ఒక షరతు ఉంటుంది ఏమనంటే ఒకవేళ అతని శాసనకాలంలో అనగా **72**చతుర్యుగాల కాలంలో పృథ్విపై ఎవరైన వ్యక్తి ఇంద్ర పదవి ప్రాప్తికోసం యోగ్యమైన తపస్సు లేదా ధర్మయజ్ఞం చేస్తాడో మరియు అట్టి సాధకుడి క్రియ ఎలాంటి అడ్డంకి లేకుండా సఫలీకృతమైతే ఆ సాధకుడికి ఇంద్ర పదవి ఇవ్వవలిసి ఉంటుంది మరియు వర్తమానంలోని ఇంద్రుడి నుండి ఆ పదవి లాగివేయబడుతుంది. ఇందువలన ఇంద్రుడు తన శాసన కాలంలో ఏ సాధకుడి తపస్సు లేదా యజ్ఞంను సఫలం కాకుండా చేస్తుంటాడు. సాధకుడి సాధనని భంగపరుస్తాడు, దానికోసం ఏమైనా చేస్తాడు.

ఇంద్రుడికి అతని దూతల వలన తెలుస్తుంది బంగాల ఖాతం తీరంలో మార్కండేయ ఋషి తపస్సు చేస్తున్నారని. ఇంద్రుడు మార్కండేయ ఋషి తపస్సును భంగ పరచదానికి ఊర్వశి (ఇంద్రుడి భార్య)ని పంపిస్తాడు. సర్వ శృంగారములు(అలంకారములు) చేసుకుని దేవపరి మార్కండేయ ఋషి ఎదుట పాడుచూ నృత్యం చేయసాగింది. తనకు గల సిద్ధులతో ఆ స్థానంపై వసంత ఋతువు మాదిరి వాతావరణంను తయారు చేసింది. మార్కండేయ ఋషి ఎలాంటి ఉత్సాహంను చూపించలేదు. ఊర్వశి తన నడుమునకు కట్టిన నాడాని విడదీస్తుంది, వస్త్రం లేకుండా ఉంటుంది. అప్పుడు ఋషిగారు అంటారు హే కూమారి! హే సోదరి! హే మాతా! నీవు ఇదేమి చేయుచుంటివి? నీవు ఇక్కడికి ఈ దట్టమైన అడవిలోకి ఒంటరిగా ఎందుకోసం వచ్చితివి? ఊర్వశి అంటుంది ఋషివర్యా! నా రూపంను చూసి ఈ అరణ్య ఖండంలోని సర్వసాధకులు తమ సమతౌల్యమును కోల్పోయిరి. కానీ మీరు చెక్కుచెదరలేదు. మీ సమాధి ఎక్కడ ఉండిందో తెలియలేదు? కృపతో మీరు నాతోపాటు ఇంద్రలోకంలోకి నడవండి, లేదంటే నాకు శిక్ష పడుతుంది, ఎందుకంటే నేను ఓడిపోతిని. మార్కండేయ ఋషి అంటారు నా సమాధి బ్రహ్మలోకంకి వెళ్లి ఉ

ఁడింది, అక్కడ నేను ఊర్వశుల నృత్యంను చూచుచుంటిని, వారు చాలా అందంగా ఉండిరి. నీవంటి ఏడు-ఏడు పనిమనుషులు వారికి ఉండిరి. ఇందువలన నేను నీవైపు ఏమి చూసేదను, నీపై ఏమి ఆసక్తిని చూపేదను? ఒకవేళ నీకంటే ఎవరైన అందంగా ఉంటే ఆమెను తీసుకురా. అప్పుడు దేవపరి అంటుంది ఇంద్రుడి పట్టపురాణిని. నా కంటే అందమైన స్త్రీ స్వర్గంలో లేనే లేదు.

అప్పుడు ఋషిగారు అడుగుతారు ఇంద్రుడి మృత్యువు అవుతుంది, అప్పుడు నీవు ఏమి చేసేదవు?అని. ఊర్వశి అంటుంది నేను పద్నాలుగు ఇంద్రులని అనుభవిస్తాను. భావార్థం ఏమిటంటే శ్రీ బ్రహ్మగారి ఒక రోజులో **1008** చతుర్యుగాలు ఉంటాయి. అందులో **72-72** చతుర్యుగాల శాసనకాలంను పూర్తిచేసి **14** ఇంద్రులు మృత్యువును పొందుతారు. ఇంద్రుడి పట్టపురాణి అను ఆత్మ ఏ మానవజన్మలో ఎంతో అధికమైన పుణ్యం చేసి ఉంటుంది. ఆ కారణంచేత ఆ ఆత్మ **14** ఇంద్రుల పట్టపురాణిగా ఉండి స్వర్గ సుఖం మరియు పురుష సుఖంను అనుభవిస్తుంది.

మార్కండేయ ఋషి అడుగుతారు ఆ **14** ఇంద్రులు కూడ మరణిస్తారు, అప్పుడు నీవు ఏమి చేసెదవు? ఊర్వశి అంటుంది తరువాత నేను మృతలోకం(పృథ్వీలోకంను మనుష్యలోకం అనగా మర్త్య: లోకం అని అంటారు)లో గాడిదనవుతాను మరియు ఎంత మంది ఇంద్రులు నా భర్తలైనారో, వారు కూడ భూమిపై గాడిద యోనిలు పొందుతారు.

మార్కండేయ ఋషి అంటారు ఏమనంటే మరి నన్ను అలాంటి లోకంలోకి ఎందుకు తీసుకెళ్లుచుంటివి, అక్కడి రాజు గాడిద అవుతాడు మరియు రాణి ఆడగాడిద యోనిని ప్రాప్తించుకుంటుంది? ఊర్వశి అంటుంది నా గౌరవాన్ని నిలుపుకోవడం కోసం, లేదంటే వారు నేను ఓడిపోయి వచ్చానని అంటారు.

మార్కండేయ ఋషి అంటారు గాడిదలకీ ఎలాంటి గౌరవం? నీవు వర్తమానంలోను గాడిదవే ఎందుకంటే నీవు పద్నాలుగు ఇంద్రులని అనుభవిస్తావు మరియు మృత్యువు అనంతరం గాడిదనౌతానని నీవే అంగీకరిస్తున్నావు. గాడిదకీ ఎలాంటి గౌరవం? ఇంతలో అక్కడికి ఇంద్రుడు వస్తాడు. విధానానుసారంగా తన ఇంద్ర రాజ్యంను మార్కండేయ ఋషికి అప్పజెప్పడానికి. ఇంద్రుడు అంటాడు ఋషిగారు! నేను ఓడిపోతిని మరియు మీరు గెలిచితిరి. మీరు ఇంద్ర పదవిని స్వీకరించండి. ఋషి అంటారు అరె-అరె ఇంద్రుడా! ఇంద్ర పదవితో నాకు ఏమి పని? నాకు అది కాకి రెట్టతో సమానము. మార్కండేయ ఋషి ఇంద్రుడితో మరల అంటారు నీవు నేను చెప్పినట్లు సాధన చేయ్, నిన్ను బ్రహ్మలోకంకు తీసుకువెళ్తాను. ఈ ఇంద్రరాజ్యంను విడిచిపెట్టు. ఇంద్రుడంటాడు హే ఋషి! ఇప్పుడైతే నన్ను సుఖములని అనుభవించనివ్వండి(ఎంజాయ్ చేయనివ్వండి). మరల ఎప్పుడైన చూస్తాను.

పాఠకజనులారా! విచారం చేయండి:- ఇంద్రుడికీ తెలుసు చనిపోయాకా గాడిద జీవనం లభిస్తుందని, అయినకూడ క్షణిక సుఖంను త్యాగం చేయాలనుకోవడం లేదు. అంటున్నాడు మరల ఎప్పుడైనా చూస్తాను అని. మరల ఎప్పుడు చూస్తాడు? గాడిద అయినా తరువాతనైతే కుమ్మరివాడు చూస్తాడు. ఎంత బరువు వీపుపై మోపించాలి? ఎక్కడ ఒక్కట్టివ్వాలి? సరిగ్గా ఈ విధంగానే భూమిపై ఒకరు చిన్న భూభాగానికి ప్రధానమంత్రి, మంత్రి, ముఖ్యమంత్రి లేదా రాజ్యపు మంత్రియై ఉన్నారు లేదా ఎదైన పదవిపై అధికారియై లేదా ఉద్యోగియై ఉన్నారు లేదా ధనవంతుడై. వారికి చెప్పినట్లయితే ఏమనంటే మీరు భక్తి చేయండి లేదంటే గాడిదలౌతారు. వారు అయితే బాధపడుతారు.

అంటారు మేము ఎందుకు అవుతాము గాడిదలం? మరల అట్లా అనకండి. కొందరు సభ్యతతో ఉంటారు, వారంటారు ఏమనంటే ఏవరు చూసినారు, గాడిదలైనట్లు? మరల వారికి చెబితే ఇదంతా సంత్ మరియు గ్రంథాలు చెప్పుచున్నవని. వారంటారు చూద్దాంలేండి అని.

వారితో నివేదన ఏమిటంటే మృత్యువు తరువాత గాడిద అయినాకా మీరు ఏమి చూస్తారు, తర్వాతైతే కుమ్మరివాడు చూసుకుంటాడు మీతో ఎలాంటి పనులు చేయించాలో? చూడాలి అనుకుంటే వర్తమానంలో చూడు. చెడును త్యాగంచేసి శాస్త్రానుకూలంగా సాధన చేయ్యండి, అది వర్తమానంలో విశ్వంలో కేవలం నా (రామపాల్‌దాస్‌గారు) వద్ద ఉంది. రండి! గ్రహించండి మరియు మీ జీవుడి కళ్యాణం చేయించుకోండి.

పై లిఖిత వాణి సంఖ్య **3**లో చెప్పబడినది ఏమిటంటే ఇంద్ర-కుబేర మరియు ఈసా పదవి పొందినవారు మరియు బ్రహ్మాజీ పదవి మరియు వరుణ, ధర్మరాయ పదవి పొంది మరియు విష్ణులోకంను పొంది దేవ పదవిని ప్రాప్తించుకున్న కూడ తిరిగి జనన-మరణ చక్రంలోనే ఉంటారు.

స్వర్గలోకంలో **33**కోట్ల దేవ పదవులు కలవు. ఎట్లయితే భారతదేశ పార్లమెంటులో **540** ఎం.పి. పదవులు కలవు. వ్యక్తులు మారుతుంటారు. ఆ ఎన్నుకోనబడినవారి నుండియే ప్రధానమంత్రి మరియు వివిధ కేంద్రమంత్రులు మొదలగు వారు ఎన్నుకొబడుతారు.

ఈవిధంగానే ఆ **33**కోట్ల దేవిదేవతల నుండియే కుబేర పదవి అనగా ధన దేవతా పదవి పొందుతారు,ఎట్లయితే ఆర్థికమంత్రి ఉంటాడు. ఈసా పదవి అనగా ప్రభు పదవి. అది లోకవేదంలో మొత్తం మూడుగా భావింపబడినవి. అవి:- **1.** శ్రీ బ్రహ్మ గారు, **2.** శ్రీ విష్ణువు గారు, **3.** శ్రీ శివుడు గారు.

వరుణదేవుడు జలము యొక్క దేవత. ధర్మరాయడు ముఖ్య న్యాయాధీశుడు. ఆయన అందరి జీవుల కర్మలకీ ఫలమునిస్తాడు, ఆయన్ని ధర్మరాజు అని కూడ అంటారు. వీరంతా కాల్ బ్రహ్మ యొక్క సాధనచేసి పదవులని పొందుతారు.పుణ్యం క్షీణించిన(సమాప్తం) పిదప సర్వదేవత పదవులనుండి ముక్తిచెంది పశు-పక్షుల మొదలగు **84** లక్షల విధాలుగాఉండు యోనిలయందు వేయబడుతారు. మరల కొత్త బ్రహ్మగారు, కొత్త విష్ణువుగారు మరియు కొత్త శివుడుగారు ఈ పదవులపై విరాజితులౌతారు.

ఈ దేవతలందరూ పుడుతుంటారు చనిపోతుంటారు. వీరు అవినాశులు కారు అనగా నాశనం కలవారు. వీరి స్థితి మీకు "సృష్టిరచనా" అధ్యాయంలో ఈదే పుస్తకంలో స్పష్టమవుతుంది వీరు ఎంతటి ప్రభువులు? ఎవరి పుత్రులు? మరియు వీరి తల్లి ఎవరు?

మిగతా ప్రమాణాలు:- శ్రీదేవి మహాపురాణం (సచిత్ర మోటా టైప్ కేవలం హింది, గీతా ప్రెస్ గోరఖపూర్ ద్వారా ప్రచురిత) మూడవ స్కందం పేజి సంఖ్య **123** పై రాసి ఉంది ఏమనంటే మీరు శుద్ధ స్వరూపురాలు, మీ నుండె ఈ సంసారమంతయు ఉద్భవించి భాషిల్లుచున్నది. నేను(విష్ణువు), బ్రహ్మ మరియు శంకర్ మీ కృపతోనే విధ్యామానులై ఉంటిమి. మా ఆవిర్భావము(జన్మ) మరియు తిరోభావము(మృత్యువు) అవుతుంటుంది. మేము నిత్యులము(నాశనం లేని) కాము. మీరే ప్రకృతి దేవి.

శంకర్ భగవానులు అంటారు దేవి! భగవాన్ విష్ణువు తరువాత ఉత్పన్నం అగు బ్రహ్మ మీనుండి ఉత్పన్న అయినపుడు నేను తమోగుణ లీలా చేయు శంకరుడను నీ సంతానం కాదా

అనగా నన్ను కూడ ఉత్పన్న చేయువారు మీరే. మేము కేవలం నియమిత కర్మలే చేయగలము అనగా ఎవరి భాగ్యంలో ఏమి రాసి ఉందో, మేము వాటినే ప్రసాదించగలము. ఎక్కువ చేయలేము, తక్కువ చేయలేము.

పాఠకజనులారా! ఈ శ్రీ దేవిపురాణం నుండి స్పష్టమవుతున్నది శ్రీ బ్రహ్మాగారు,శ్రీవిష్ణువుగారు మరియు శ్రీ శంకరులు నాశనం కలవారు. వీరి తల్లి యొక్క నామం శ్రీ దేవి దుర్గా. అధిక సమాచారం "సృష్టిరచనా" అధ్యాయం నుండి గ్రహిస్తారు. ఆ అధ్యాయం ఇదే పుస్తకం చివరిలో ఇవ్వబడినది. వీరు ప్రధానమైన దేవతలు. వేరే వీరికంటే ఒక స్థాయి దేవతలు ఉన్నారు. వీరంతా జన్మిస్తారు-మరణిస్తుంటారు. అవినాశి రాముడు లేడు, అవినాశి పరమాత్మా లేడు.

శ్రీమద్ భగవత్ గీతా అధ్యాయం **10** శ్లోకం **2** లో రాసి ఉంది ఏమనంటే గీతా జ్ఞానధాతా బ్రహ్మ అంటున్నాడు "నా ఉత్పత్తి దేవతలకు తెలియదు మరియు మహర్షిజనులకు తెలియదు. ఎందుకంటే వీరందరి ఆది కారణంను నేనే అనగా వీరంతా నానుండే ఉత్పన్నం అయినారు".

గీతా అధ్యాయం **4** శ్లోకం **5**లో గీతా జ్ఞానధాతా కాల్ అంటున్నాడు హే అర్జున్! నీవి మరియు నావి అనేక జన్మలు అయి ఉన్నవి, నీకు తెలియదు. నాకు తెలుసు. గీతా అధ్యాయం **2** శ్లోకం **12**లో స్పష్టంగా ఉంది ఏమనంటే నీవు-నేను మరియు సమస్త రాజులు-సేనా అంతకు ముందు కూడ జన్మించితిమి, ఇక ముందు కూడ జన్మిస్తాము.

గీత అధ్యాయం **14** శ్లోకం **3**లో గీతా జ్ఞానధాతా అంటారు హే అర్జున్! నా ప్రకృతి అనగా దుర్గా అయితే గర్భమును ధరిస్తుంది, నేను ఆమె గర్భంలో బీజంను స్థాపింపచేస్తాను. దాని వలన సర్వప్రాణుల ఉత్పత్తి అవుతుంది.

గీత అధ్యాయం **14** శ్లోకం **4**లో గీతా జ్ఞానధాతా అంటారు హే అర్జున్! వివిధ రకాలైన అన్ని యోనిలయందు ఎన్ని శరీరధారి మూర్తిలు ఉత్పన్నం అవుతాయో(మహత్) ప్రకృతి వారందరి గర్భంను ధరించు మాతా. (అహమ్ బ్రహ్మ) బ్రహ్మనైన నేను బీజంను స్థాపితంచేయు అందరి తండ్రిని.

గీతా అధ్యాయం **14** శ్లోకం **5**:- గీత జ్ఞానధాతా స్పష్టం చేస్తున్నారు హే అర్జున్! సత్వగుణ శ్రీ విష్ణువుగారు, రజోగుణ శ్రీ బ్రహ్మాగారు మరియు తమోగుణ శ్రీ శివుడుగారు, ఈ ప్రకృతి అనగా దుర్గాదేవి నుండి ఉత్పన్నం అయిన ముగ్గురు దేవతలు అనగా మూడు గుణములు అవినాశి జీవాత్మని కర్మల అనుసారంగా శరీరంలో బంధిస్తారు.

పైన తెలిపిన ప్రమాణాలతో స్పష్టం అవుతున్నది ఏమిటంటే తెలపబడిన దేవతలు నాశనం కలవారు మరియు కాల్ బ్రహ్మ యొక్క సంతానము.

ప్రసంగం నడుస్తున్నది వాణి సంఖ్య **3** యొక్క సరళార్థము :-

ఇంద్ర, కుబేర, ఈశ్ అనగా బ్రహ్మా, విష్ణువు, శివుడు వరకు పదవి పొంది వరుణ, ధర్మరాయ పదవి మరియు శ్రీ విష్ణునాథుడి లోకంను పొంది కూడ జన్మ-మరణ చక్రంలోనే ఉంటారు.

మార్కండేయ ఋషి బ్రహ్మ సాధన చేస్తుండిరి. దానినే సర్వోత్తమమైనదిగా భావిస్తుండిరి. ఇందువలనే ఇంద్రుడిని అనుచుండిరి రా! నీకు బ్రహ్మ సాధన యొక్క జ్ఞానం చేయిస్తాను. బ్రహ్మ

లోకంతో పోల్చుకుంటే స్వర్గం యొక్క రాజ్యం అన్ని వేసి తయారైన ఖీరుతో పోల్చుకుంటే కాకి రెట్టతో సమానం.

పాఠకజనులారా! శ్రీ చుణక ఋషి, శ్రీ దుర్వాసా ఋషి మరియు కపిల ముని, వీరు బ్రహ్మ సాధన చేసిరి,వీరి సాధనని గీతా జ్ఞానధాతా గీతా అధ్యాయం **7** శ్లోకం **18**లో అనుత్తమమైనది(ఉత్తమంకానిది) అనగా వ్యర్థమైనదిగా చెప్పినారు. ఆ శ్రేణి సాధనే మార్కండేయ ఋషిగారిది. దానినే అతి ఉత్తమమైనదిగా భావించి చేస్తుండిరి మరియు ఇంద్రుడికి కూడ సలహా ఇచ్చుచుండిరి బ్రహ్మ సాధన చేయమని.

సూక్ష్మవేదంలో చెప్పబడినది ఏమనంటే:-

ఔరోం పంథ్ బతావహి, ఆప్ న జానే రాహ్ ॥1

మోతి ముక్తా దర్శత్ నాంహి, యహ్ జబ్ హై సబ్ అన్ధ రే ।

దిఖత్ కే తో నైన చిసమ్ హై, ఫిరా మోతియా బిన్ద రే ॥2

వేద పడే పర భేద నా జానే, బాంచే పురాణ అఠారా ।

పత్థర్ కీ పూజా కరేం, భులే సిరజనహారా ॥3

వాణి సంఖ్య **1** భావార్థం:- వేరేవారికి మార్గదర్శనం చేస్తారు, స్వయం భక్తిమార్గ జ్ఞానం ఉండదు.

వాణి సంఖ్య **2** భావార్థం:- తత్త్వదర్శి సంత్ లేకపోవడం వలన మోతి ముక్తా అనగా మోక్షరూపి రత్నం అనగా మోక్ష మంత్రం కనిపించదు. ఈ సర్వ సంసారము ఆధ్యాత్మిక జ్ఞాన నేత్రహీనమై గుడ్డిగా ఉంది. ఎవరికైన మోతీబిందు అను నేత్రరోగము ఉంటే ఆ వ్యక్తి కళ్లు బాగానే ఉన్నట్లు కనిపిస్తాయి, కానీ ఆ రోగగ్రస్త వ్యక్తికి ఏమియు కనిపించదు. ఈ ఉదహరణ ఇచ్చి చెప్పుచుండిరి ఏమనంటే కొంతమంది సంస్కృతం భాషా మాట్లాడుతారు. మహావిద్వానులుగా అనిపిస్తారు, కానీ సత్గ్రంథాలలోని నిగూడమైన రహస్యముల్ని తెలుసుకోరు. వీరికి అజ్ఞానరూపి మోతీయాబిందు అయినట్లు.

వాణి సంఖ్య **3** భావార్థము:- వేదాలని చదివి కంఠస్థం చేయువారు వేదాలలోని గూడ రహస్యములని తెలుసుకొనకా వాటికి విరుద్ధమైన సాధన చేస్తారు-చేయిస్తారు. వేదాలలో బండతో చేయబడిన మూర్తి పూజ గురించి ఎక్కడ చెప్పబడలేదు. ఆ వేదాలని చదివిన విద్వానులు అనేబడేవారు రాయిపూజా చేస్తారు మరియు చేయిస్తారు. వేదాలలో చెప్పబడిన భగవంతుడిని మరపింపచేసినారు.

శ్రీమద్ భగవత్ గీత అధ్యాయం **4** శ్లోకం **25** నుండి **29** వరకు చెప్పినారు ఏమనంటే ఏ సాధకుడైన ఎటువంటి సాధన చేసిన, దానిని ఉత్తమమైనదిగా భావించే చేస్తుంటారు. సర్వ సాధకులు తమ-తమ భక్తిని పాపనాశనం చేసేదానిగా భావిస్తారు.

గీతా అధ్యాయం **4** శ్లోకం **32**లో స్పష్టం చేసినారు ఏమనంటే యజ్ఞంలు అనగా ధార్మిక అనుష్టానంల జ్ఞానంను స్వయం సచ్చిదానంద ఘన బ్రహ్మ తన ముఖ కమలం నుండి చెప్పిన వాణిలో విస్తారంగా చెప్పినారు, అది తత్వజ్ఞానము. దానిని తెలుసుకుని సాధకుడు సర్వ పాపములనుండి ముక్తిని పొందుతాడు.

గీత అధ్యాయం **4** శ్లోకం **34**లో స్పష్టం చేసినారు ఏమనంటే ఆ తత్వజ్ఞానం తత్వదర్శి సంత్‌కీ తెలుసు. వారికి దండవత్(సాష్టాంగం) ప్రణామం చేసి, వినమ్రతతో ప్రశ్నలడిగిన, ఆ తత్వజ్ఞానంను తెలిసిన జ్ఞాని మహాత్మా నీకు తత్వజ్ఞానంను ఉపదేశిస్తారు.

ఆ తత్వజ్ఞానం, దేనినైతే పై వాణిలో నిర్గుణ రాసా అనినారో, అది లభించకపోవడం వలన సర్వ సాధకులు జన్మ-మరణ చక్రంలోనే ఉండిపోయినారు.

మార్కండేయ ఋషి బ్రహ్మా సాధన చేస్తుండిరి. శ్రీమద్ భగవత్ గీతా అధ్యాయం **8** శ్లోకం **16**లో చెప్పినారు బ్రహ్మాలోకంలో వెళ్లిన సాధకులు కూడ మరల-మరల జనన-మరణ చక్రంలోనే ఉంటారు.

**పూర్వపు వాణి సంఖ్య 4 :-** అసంఖ జన్మ తోహే మరతా హెూగే, జీవిత్ క్యోం న మరై రే ।
ద్వాదశ మధ్య మహల్ మఠ్ బోరే, బహుర్ న దేహ ధరై రే ॥4

సరళార్థము:- హే మానవుడా! నీవు లెక్కించవీలుకానన్ని సార్లు(అసంఖ) జన్మించి మరియు మరణించి ఉన్నావు. సత్య సాధనా చేయ్ మరియు జీవించి మరణించు. జీవించి మరణించు తాత్పర్యం ఏమిటంటే భక్తుడికి జ్ఞానం అవుతుంది ఏమనంటే ఈ సంసారంలోని ప్రతిఒక్క వస్తువు అశాశ్వతమైనదని. ఈ శరీరం కూడ శాశ్వతమైనది కాదు. జన్మ-మృత్యువు యొక్క చట్రం కూడ భయంకరమైనది. ఈ సంసారంలో దు:ఖం కాకుండా వేరేమి లేదు. మానవ శరీరంను పొంది మోక్షంను పొందలేకపోతే పశువులాంటి జీవనాన్ని జీవించినట్టే. ఎలాఐతే గీతా అధ్యాయం **7** శ్లోకం **29**లో చెప్పబడినది ఏమనంటే ఏ సాధకుడైతే కేవలం జరా అనగా వృద్ధస్థితిలోని కష్టములు మరియు మరణ దు:ఖంతోనే ముక్తి కోసం సాధనచేస్తారో, వారు తత్ బ్రహ్మని మరియు సంపూర్ణ ఆధ్యాత్మికతని మరియు కర్మలని తెలిసినవారు.

ఈవిధముగా తత్వజ్ఞానమును అయిన తరువాత మానవుడికి అనవసరమైన వస్తువుల యెడల కోరిక కలగదు, పొగాకు, మద్యం-మాంసం సేవించడు. పాడడం-నృత్యం చేయడం మూర్ఖుల పనిగా అనిపిస్తుంది. ఎలా భోజనం లభిస్తే, అందులోనే సంతృప్తిగా ఉంటాడు.

ఆత్మ కళ్యాణం చేయడం కోసం సాధకుడు విచారం చేస్తాడు ఏమనంటే ఒకవేళ నేను సత్సంగంకు వెళ్లకపోతే గురువుగారి దర్శనం చేయలేకపోతాను. సత్సంగం విచారములు వినకపోవడంచే మనస్సు మరల వికారములు చేస్తుంటుంది. ఆ సాధకుడు సర్వ కార్యములని విడిచిపెట్టి సత్సంగం వినడానికి బయలుదేరుతాడు. అతను ఆలోచన చేస్తాడు ఏమనంటే మేము ప్రతిదినం వింటాము మరియు చూస్తాము చిన్న-చిన్న పిల్లలను వదిలేసి తండ్రి సంసారంనుండి వెళ్లిపోతాడు, చనిపోతాడు. పెద్ద-పెద్ద ధనవంతులు దుర్ఘటనలో చనిపోతారు. సర్వ సంపదని, ఎదైతే జీవితాంతం జమచేసింది, విడిచిపెట్టి వెళ్లిపోతారు, మరల ఆ సంపదని కాపాడుకోవడానికి రారు. మృత్యువుకు ముందు ఒక రోజు కూడ కార్యమును విడిచిపెట్టడానికి హృదయముకు అనిపించేది కాదు, ఇప్పుడు శాశ్వతముగా కార్యము వదిలేశాడు.

## " నేడు సోదరునికి విశ్రాంతి ఉంది"

ఒక భక్తుడు సత్సంగానికి వెళ్లుచుండెను. దీక్షా తీసుకున్నాడు, జ్ఞానము విన్నాడు మరియు భక్తి చేయసాగాడు. తన మిత్రునితో సత్సంగంకు వెళ్లడానికి మరియు భక్తి చేయడం కోసం ప్రార్థన చేసినాడు. కానీ మిత్రుడు అంగీకరించలేదు. అనేవాడు పని వలన విరామం (ఖాళీ సమయం) దొరకడంలేదు అని. చిన్న-చిన్న పిల్లలున్నారు. వారిని ఆలన-పాలన -పోషణ చేయాలి. పని విడిచిపెట్టి సత్సంగంకు వెళ్లితే వ్యాపారం మొత్తం మందగిస్తుంది.

ఆ సత్సంగం వెళ్లు భక్తుడు ఎప్పుడు సత్సంగంకు వెళ్లిన రమ్మని తన మిత్రుడిని అడిగిన, అతను పనిలో విరామం లేదనేవాడు. ఒక సంవత్సరం తరువాత మిత్రుడు మరణిస్తాడు. అతని

శవాన్ని తీసుకుని కులస్థులు మరియు నగరవాసులు నడచిరి, తోడుగా నగరం-గల్లీలోని వేల మంది కూడ వెనుక-వెనుక నడిచిరి. అందరూ అనుచుండిరి " రామ నామమే నిజం, సత్యం మాట్లాడుటే పరమం".

భక్తుడు అనేవాడు రామ నామమే సత్యమైనది, కానీ నేడు సోదరునికి విరామం ఉంది. నగరవాసులు అనుచుండిరి సత్యం మాట్లాడుటే పరమం, భక్తుడు అనుచుండేను సోదరునికి నేడు విరామం ఉంది. మిగతా వ్యక్తులు ఆ భక్తుడిని అనిరి ఏమనంటే అట్లా అనవద్దని, ఇంటివారు వింటే తప్పుగా అనుకుంటారు. భక్తుడు అనినాడు నేను ఇలానే అంటాను. నేను ఈ మూర్ఖుడిని చేతులు జోడించి ప్రార్థన చేసితిని సత్సంగంకు రమ్మని, కొంచెం భక్తి చేసుకోమ్మని. అనేవాడు ఇప్పుడు విరామం అనగా ఖాళీ సమయం లేదు అని. నేడు ఇతనికి శాశ్వతముగా విరామం ఉంది. చిన్న-చిన్న పిల్లలని కూడ వదిలివెళ్లాడు, వారి పాలనా-పోషణ సాకుతో పరమాత్మాకీ దూరంగా ఉండినాడు. భక్తి చేసితే ఖాళీ చేతితో వెళ్లేవాడు కాదు. కొంత భక్తి ధనమును తీసుకొని వెళ్లేవాడు. పిల్లల పాలన-పోషణైతే పరమాత్మా చేస్తాడు. భక్తి చేయడం వలన సాధకుడి ఆయువు కూడ పరమాత్మా పెంచుతాడు. భక్తజనులు ఇటువంటి విచారములు/ఆలోచనలు చేసి భక్తి చేస్తారు, కార్యములని వదిలేసి సత్సంగం వినడానికి వెళ్తారు.

భక్తులు విచారం చేస్తారు ఏమనంటే పరమాత్మా చేయుగాక, మా మృత్యువు జరగకుండా. తరువాత మా కార్యములు ఏవరు చేసెదరు? మేము మా మృత్యువు జరిగినట్టే భావిస్తాము. మేము మూడు రోజుల కోసం చనిపోయాం, అనుకుని/ ఈ ఆలోచన చేసి సత్సంగానికి నడవాలి, తనని మృతుడిగా భావించాలి మరియు సత్సంగానికి వెళ్లిపోవాలి. వాస్తవానికి పరమాత్మా భక్తుల కార్యములు చెడగొట్టబడవు, అయిన మనము అనుకుంటాము ఏమనంటే మా అఉపస్థితిలో/ హాజరుకాకపోవుటచే కొంత కార్యము చెడిపోయి ఉంటే మూడు రోజుల తరువాత మరల వెళ్లి సరిచేసుకుందాం అని.

ఒకవేళ వాస్తవంలో టికెట్ చింపబడితే అనగా మృత్యువు సంభవిస్తే శాశ్వతముగా కార్యము చెడిపోయినట్టు. మరల ఎన్నటికి సరిచేయడానికి రాలేము. ఈ స్థితిని జీవించి మరణించుట అంటారు.

మిగిలిన వాణి సరళార్థము:-

ద్వాదశ మధ్య మహల్ మఠ్ బౌరే, బహుర్ న దేహి ధరై రే ।

సరళార్థము:- శ్రీమద్ భగవత్‌గీతా అధ్యాయం 15 శ్లోకం 4లో చెప్పబడినది ఏమిటంటే తత్వజ్ఞాన పొందిన తరువాత పరమేశ్వరుడి ఆ పరమపదం గురించి వెదకాలి, ఎక్కడికైతే వెళ్లిన పిదప సాధకుడు తిరిగి మరల సంసారంలోకి ఎన్నటికి రారు అనగా వారి పున:జన్మ అవదు. వారు తిరిగి దేహంను ధరించరు. సూక్ష్మవేదం యొక్క ఈ వాణి ఇదే స్పష్టం చేస్తున్నది ఏమిటంటే ఆ పరమధామము ద్వాదశ అనగా 12వ ద్వారమును దాటిన తరువాతనే (ఆ పరమధామంకు) వెళ్లగలుగుతాము. ఇప్పటివరకు సర్వ ఋషి-మహర్షులు, సంత్, మండలేశ్వరులు కేవలం 10 ద్వారములని చెప్పినారు. కానీ పరమేశ్వర్ కబీర్‌గారు తన స్థానంను ప్రాపింపచేసుకును సత్యమార్గము, సత్యసాధనను స్వయంగా చెప్పినారు. వారు 12 ద్వారము చెప్పినారు. దీనివలన కూడ స్పష్టం అగుచున్నది ఏమిటంటే నేటివరకు (సం॥ 2012 వరకు) పూర్వము గల సర్వ ఋషులు, సంత్‌లు, పంథ్(మార్గముల)ల భక్తి కాల్‌బ్రహ్మ వరకు మాత్రమే ఉండింది. దానివలననే

జన్మ-మృత్యువు చ[క్రం నడుస్తుండింది.

వాణి సంఖ్య 5:- దోజఖ బహిశ్త సభి తై దేఖే, రాజపాట్ కే రసియా ।
తీన్ లోక్ సే తృప్త నాహి, యహ్ మన్ భోగి ఖసియా ॥

సరళార్థము:- తత్వజ్ఞానము లేమివలన పూర్ణమోక్షమార్గము లభించని కారణంచే కొన్నిసార్లు దోజఖ్ అనగా నరకంలోకి వెళ్లిరి, కొన్నిసార్లు బహిశ్త అనగా స్వర్గంకు వెళ్లిరి, కొన్నిసార్లు రాజులై ఆనందం పొందిరి. ఒకవేళ ఈ మానవుడికి మూడు లోకంల రాజ్యము ఇచ్చినకూడ తృప్తి కలగదు.

ఉదహారణ:- ఒకవేళ ఎవరైన [గ్రామ సర్పంచ్ అయినట్లయితే అతను అనుకుంటాడు ఎం.ఎల్.ఎ. అయితే మస్తుంటుంది అని. ఎం.ఎల్.ఎ అనుకుంటాడు మం[త్రి అయితే ఆ విషయమే వేరుగా ఉంటుంది. మం[త్రి అయి ఆశిస్తాడు ముఖ్యమం[త్రినైతే మొత్తాన్ని నేనే శాసిస్తాను. ఆనందమే ఆనందము. అన్ని [ప్రాంతాలపై నా మాట నడుస్తుంది. ముఖ్యమం[త్రి అయినాకా బలమైన కోరిక ఏర్పడుతుంది [ప్రధానమం[త్రి అయితే జీవనం సార్థకమవుతుంది అని. అప్పటివరకు జీవన లీలా సమాప్తము అవుతుంది. తరువాత గాడిదై కుమ్మరి దెబ్బలు తింటు ఉంటాడు. ఇందువలనే తత్వజ్ఞానములో వివరించబడినది ఏమిటంటే కాల్[బహ్మ్ ద్వారా తయారుచేయబడిన స్వర్గం-నరకం మరియు రాజపదవి [ప్రాప్తి అను మోసాలలో పూర్తిజీవనాన్ని వ్యర్థం చేసుకున్నారు. ఎక్కడ సంతోషం అవలేదు, ఈ మనస్సు చెక్క (నపుంసకుడు) లాంటిది.

ఒక అ[బహమ్ సుల్తాన్ అధమ పేరుగల బలఖ నగరానికి రాజు ఉండేవాడు. అతను పూర్వజన్మలో మంచి భక్తుడిగా ఉండేను. కానీ వర్తమానంలో ఐశ్వర్యంలో, ఆనందంలో మునిగి పరమాత్మాని మరచి ఉండినాడు. రాజు అనే గర్వంలో మరియు రాజ[ప్రాకారాల ఆనందంలో కూర్చుండి ఉండినారు. ఒకరోజు పరమాత్మా సత్యలోకం నుండి వచ్చి ఒక యా[త్రికుడి రూపంను ధరించి రాజమహల్‌లోకి వెళ్లిరి మరియు అనిరి హే సరాయవాలె! ఒక గది కిరాయికి ఇవ్వు, డబ్బులు ఎంతో చెప్పు, రా[త్రి గడపాలి. రాజు అంటాడు హే అమాయకపు యా[త్రికుడా! నీకు ఇది ధర్మశాల(సరాయ)లాగా కనిపిస్తోందా. నేను రాజును ఇది నా రాజమహల్. యా[త్రికుడి రూపంలోని పరమాత్మా అడుగుతాడు మీకంటే పూర్వము ఈ మహల్‌లో ఏవరుండెవారు? రాజు అనినాడు మా తం[డిగారు, తాత-ముత్తాతలు ఉండెవారు. యా[త్రి పరమాత్మా అడుగుతారు మరి మీరు ఎన్ని రోజులు ఉంటారు ఈ రాజమహలులో? రాజు అంటాడు ఎదో ఒక రోజు నేను కూడ వెళ్లిపోతాను వీటిని వదిలేసి. పరమేశ్వరులు అనిరి అటులైనచో ఇది ధర్మశాల కాకుండా మరేమిటి? ఇది ధర్మశాలేయే. ఎలాఐతే మీ తం[డి, తాత-ముత్తాతలు వెళ్లిపోయినారో, అలానే నీవు వెళ్లిపోతావు. అందువలనే నేను ఈ మహల్ని ధర్మశాల అనినాను. రాజుకు వాస్తవిక జ్ఞానము అవగతమైనది. సంసారంపై కోరికని త్యాగముచేసి ఆత్మ-కళ్యాణం చేయించుకున్నాడు. ఎల్లప్పుడు ఉండు సుఖము మరియు అమర జీవన [ప్రాప్తి కోసం దీక్షా తీసుకున్నాడు మరియు జీవితాంతం భక్తి చేసినాడు, తన మానవ జీవనాన్ని సఫలం చేసుకున్నాడు.

వాణి సంఖ్య 6:- సతగురు మిలైం తో ఇఛ్చా మేటైం, పద మిల్ పదే సమానా ।
చల్ హంసా ఉస్ లోక్ పఠాంఊ, జో ఆది అమర్ అస్థానా ॥

సరళార్థము:- ఒకవేళ తత్వదర్శి సంత్ సతగురు లభించినట్లయితే తత్వజ్ఞానం చెప్పి కాల్ లోకం యొక్క అన్ని వస్తువుల నుండి మరియు పదవుల నుండి కోరికను అంతమొందించి

"పర్ మిలే పదే సమానా" ఇందులో ఒక 'పద్' యొక్క అర్థం పద్ధతి అనగా శాస్త్రవిధానుసారమైన సాధనా. రెండవ 'పద్' యొక్క అర్థం 'పరమ పదం' అనగా 'పదవి'. సతగురు శాస్త్రవిధానుసారంగా పద్ధతిని బోధించి పరమేశ్వరుడి ఆ పరమపదంను ప్రాప్తింపచేస్తాడు, ఎక్కడికైతే వెళ్లిన తరువాత సాధకుడు తిరిగి మరల సంసారంలోకి ఎన్నటికి రారు. హే భక్తుడా! నడువు నిన్ను ఆ లోకంలోకి పంపిస్తాను, ఏదైతే అది అమర స్థానము అనగా గీతా అధ్యాయం **18** శ్లోకం **62**లో వర్ణించిన సనాతన పరమధామం ఉంది, అక్కడ పరమశాంతి ఉంది.

**వాణి సంఖ్యా 7:-** చార్ ముక్తి జహాం చమ్పి కరతీ, మాయా హెూ రహి దాసీ ।
దాస్ గరీబ్ అభయ పద పరసై, మిలే రామ అవినాశి ॥

**సరళార్థము:-** ఆ సనాతన పరమధామంలో పరమశాన్తి మరియు ఆధ్మాత్మిక సుఖం కలదు. కాల్ బ్రహ్మా లోకంలో నాలుగు ముక్తిలు భావింపబడుతాయి. వాటిని పొందిన సాధకుడు తనను ధన్యుడిగా భావిస్తాడు. కానీ అవి శాశ్వతమైనవి కావు. కొంత కాలం పిదప పుణ్యం సమాప్తం అవగానే మరల **84** లక్షల యోనిలయందు కష్టములను అనుభవిస్తాడు. కానీ సత్యలోకంలో నాలుగు ముక్తి వలన అగు సుఖం ఎలప్పుడు ఉంటుంది. మాయా మీ యొక్క పనిమనిషై ఉంటుంది.

సంత్ గరీబదాస్‌గారు చెప్పియున్నారు ఏమనంటే అమర లోకంలోకి వెళ్లిన పిదప ప్రాణులు నిర్భయులుగా ఉంటారు మరియు ఆ సనాతన పరమధామంలో ఆ అవినాశి రాముడు అనగా పరమేశ్వరుడు లభిస్తాడు. ఇందువలనే పూర్ణ మోక్షం కోసం శాస్త్రానుకూలమైన భక్తి చేయాలి, దానివలన ఆ భగవానుడి వరకు వెళ్లవచ్చు.

పై వాణి మరియు పూర్వలిఖిత వాణుల వలన స్పష్టం అయింది ఏమిటంటే శ్రీబ్రహ్మాగారు, శ్రీవిష్ణువుగారు మరియు శ్రీ శివుడుగారు మరియు వీరి తండ్రి కాల్ బ్రహ్మా అనగా క్షర పురుషుడు మరియు అక్షర పురుషుడు అందరూ ప్రభవులు నాశనం కలవారే. కేవలం పరమ అక్షర బ్రహ్మాయే అవినాశి రాముడు అనగా ప్రభువు. ఈ పరమేశ్వరుడి భక్తి వలననే పరమశాంతి మరియు సనాతన పరమధామం అనగా పూర్ణ మోక్షంను పొందుతారు, అక్కడ నాలుగు ముక్తుల వలన లభించు సుఖం ఎల్లప్పుడు ఉంటుంది. మాయా అనగా సర్వ సుఖ-సౌకర్యాలు సాధకుడికి పనిమనిషిలాగా ఎల్లప్పుడు అందుబాటులో ఉంటాయి. సూక్ష్మవేదంలో చెప్పబడి ఉంది:-

కబీర్, మాయా దాసీ సంత్ కీ, ఉభయ్ దే ఆశిష్ ।
విలసీ ఔర్ లాతోం ఛడీ, సుమర్-సుమర్ జగదీశ్ ॥

**భావార్థము:-** అన్ని సుఖ సౌకర్యాలు ధనంతో లభిస్తాయి. ఆ ధనము శాస్త్రవిధి అనుసారంగా భక్తి చేయు సంత్-భక్తుడి భక్తి యొక్క స్వతాహాగా అగు, దానిని పొందడం మన ఉద్దేశ్యం కాదు, అయిన కూడ అది తప్పక ప్రాప్తించబడుతుంది. బై ప్రొడెక్ట అవుతుంది. ఎలాఅంటే ఎవరైన గోధుమ పంట వేసినారు. వారి ఉద్దేశ్యము గోధుమలని పొందడమే. కానీ గడ్డి కూడ తప్పకుండా లభిస్తుంది. పశువుగ్రాసం, పొట్టు గోధుమల బై ప్రొడక్ట్ అవుతాయి. ఈ విధంగా సత్యసాధన చేయువానికి తనకు తానుగా ధన మాయ లభిస్తుంది. సాధకుడు దానిని అనుభవిస్తాడు, అది చరణములలో పడి ఉంటుంది అనగా ధనలేమి ఉండదు. ఇంకా అవసరం కంటే అధికముగా ప్రాప్తించబడుతుంది. పరమేశ్వరుడి భక్తిచేసి మాయ యొక్క ఆనందంను భక్తుడు, సంత్ పొందుతారు మరియు పూర్ణ మోక్షంను కూడ పొందుతారు.

ఆ ప్రసంగంను ముందుకు నడుపుదాం ఏమనంటే మానవ శరీర ప్రాప్త ప్రాణికి తమ ఉ

ద్దేశ్యంను గుర్తుకు ఉంచుకోవలిసి ఉంటుంది. భక్తి చేసి తమ కళ్యాణం చేయించుకోవలిసి ఉంటుంది. సూక్ష్మవేదంలో రాసి ఉంది:- (రాగ ఆసావరి శబ్ద సంఖ్య **71**)

యహ్ సౌధా ఫిర్ నాహిం సన్తో, యహ్ సౌధా ఫిర్ నాహిం ।
లోహే జైసా తావ్ జాత్ హై, కాయా దేహ్ సరాహి ॥
తీన్ లోక్ ఔర్ భువన్ చతుర్దశ్, సబ జగ సౌదే ఆహిం ।
దుగనే-తిగునే కియే చౌగునే, కిన్హుం ముల్ గవాహిం ॥

భావార్థము:- ఇద్దరు వ్యాపారులు దూరంగా గల నగరానికి వ్యాపారం చేయడానికి పోయిరి మరియు **5-5** లక్షల రూపాయల మూలధనమును తీసుకుని పోయిరి. ఒకరు తన ధనమును సరిగా సదుపయోగం చేసినాడు. ధర్మశాల లేదా హొటల్‌లో కిరాయికీ గది తీసుకున్నాడు. సామాను కొన్నాడు మరియ ఎక్కువ ధరకి అమ్మినాడు. దానివలన ఇంకా **20**లక్షల రూపాయలు అధికంగా సంపాదించాడు. రెండు సంవత్సరాల తరువాత తిరిగి తన ఇంటికి వచ్చినాడు. అంతట ప్రశంసించినారు మరియు ధనవంతుడైనాడు.

రెండవవాడు కూడ హొటల్ లేదా ధర్మశాలలో గదిని కిరాయికీ తీసుకున్నాడు. మద్యం త్రాగనారంభించాడు, వేశ్యలు చేసే నృత్యం చూసేవాడు, తినడం మరియు పడుకునేవాడు. అతను తన మూలరాశి **5** లక్షల రూపాయలని కూడ నష్టంచేసుకున్నాడు, తిరిగి ఇంటికి వచ్చుసరికి అప్పులపాలైనాడు. ఎవరినుండి అయితే **5**లక్షలు తీసుకెళ్లాడో, అతను డబ్బును అడిగినాడు. ఇవ్వకుంటే అతన్ని తన పాలేరుగా పెట్టుకున్నాడు, దానిచే తన **5**లక్షలని వసూలుచేసుకున్నాడు. పై లిఖిత వాణి తాత్పర్యం ఏమిటంటే మూడు లోకాల(స్వర్గ లోకం, పాతాళలోకం మరియు పృథ్వీలోకం) లో ఎందరు ప్రాణులున్నారో, వారందరూ తమ రామ-నామం యొక్క సంపాదన చేయడానికి వచ్చినారు. ఒకరైతే రెండు రెట్లు, మూడు రెట్లు, నాలుగు రెట్లు ధనమును సంపాదించుకున్నారు అనగా పూర్ణ సంత్ ద్వారా దీక్షా తీసుకుని మనుష్య జీవన శ్వాసల రాశి, ఎదైతే మూలధనమో, దానిని సత్యభక్తి చేసి పెంచుకొన్నారు. మిగతా వ్యక్తులు, ఎవరైతే భక్తి చేయలేదు, శాస్త్రవిధానంను త్యాగంచేసి మనస్సుకు నచ్చినట్లు ఆచరణ చేసినారు లేదా అనధికారి(అధికారం లేని) గురువు ద్వారా దీక్షా తీసుకుని భక్తి చేసినారు, వారికి ఎటువంటి లాభము లభించలేదు. (దీని ప్రమాణం పవిత్ర గీతా అధ్యాయం **16** శ్లోకం **23-24**లో ఉంది). ఈ కారణంచేత అతను కూడ తన మనుష్య జీవనపు శ్వాసరూపి మూలధనమును సత్యభక్తి చేయకా నష్టపరుచుకున్నాడు.

## ★ భక్తి చేయకపోవడం వలన కలుగు హాని యొక్క మిగతా వివరణ:- (శబ్ద నం :- 71 కా శేష్)

యహ్ దమ్ టుటై పిణ్డా, ఫుటై, హొ లేఖా దరగాహ్ మాంహి ।
ఉస్ దరగాహ్ మేం మార్ పడైగీ, జమ పకడేంగే బాంహి ॥
నర-నారయణ దేహి పాయ్ కర్, ఫేర చౌరాసీ జాంహి ।
ఉస్ దీన్ కీ మోహే దరనీ లాగే, లజ్జా రహ్ కే నాంహి ॥
జా సతగురు కీ మైం బలిహారి, జో జామణ్ మరణ్ మిటాంహి ।
కుల పరివార్ తేరా కుటుంబ కబీలా, మసలిత్ ఎక్ ఠహరాంహి ॥

బాంధ్ పీంజరీ ఆగ్రై ధర్ లీయా, మరఘట్ కుం లే జాంహి ।
అగ్ని లగా దియా జబ్ లమ్బా, ఫుంక్ దియా ఉస్ ఠాంహి ।7
పురాణ ఉఠా ఫిర్ పణ్డిత్ ఆయే, పీఛే గరుడ్ పడాంహి ॥

భావార్థము:- యహ్ ధమ్ అనగా శ్వాసలు ఏ రోజు సమాప్త అవుతాయో. ఆ రోజునే ఈ శరీర రూపి పిండం వదిలిపోతుంది. తరువాత పరమాత్మా దర్బారులో పాప-పుణ్యముల లెక్క చూడబడుతుంది. భక్తి చేయనివారిని లేదా శాస్త్రవిరుద్ధ భక్తి చేయువారిని యమదూతలు భుజములు పట్టుకొని తీసుకెళ్తారు, కావాలంటే అతను ఏ దేశపు రాజైనా కూడ కావచ్చు, అతనిని దండిస్తారు. సంత్ గరీబదాస్ గారికి పరమేశ్వర్ కబీర్గారు లభించి ఉండిరి. వారి ఆత్మని పైకి తీసుకుని పోయి ఉండిరి. అన్ని బ్రహ్మాండాలని చూపించి సంపూర్ణ ఆధ్యాత్మిక జ్ఞానం వివరించి తిరిగి శరీరంలో విడిచిపెట్టిరి. సంత్ గరీబదాస్ గారి కళ్లతో చూసిన స్థితిని వ్యక్తపర్చుచుంటిరి ఏమనంటే:- హే మానవుడా! నీకు నరుడి శరీరం లభించినది అది నారాయణ్ అనగా పరమాత్మా శరీరం లాంటిది అనగా వారి స్వరూప తుల్యమైనది. మిగతా ప్రాణులకి ఈ సుందర శరీరం లభించలేదు. ఇది లభించిన తరువాత ప్రాణికి జీవితాంతం భగవంతుని భక్తి చేయాలి. ఇటువంటి పరమాత్మా స్వరూపి శరీరం పొంది సత్యభక్తి చేయకపోవడం వలన మరల 84లక్షల చక్రంలోకి వెళ్లిపోవుచున్నాడు, ధీక్కరిస్తున్న నీ మానవ జీవనాన్ని! నాకైతే ఆ రోజు యొక్క చింతా వెంబడిస్తుంది, భయం వేస్తుంది ఎందుకంటే ఎక్కడ భక్తి తక్కువ అవుతుందో మరియు ఆ పరమాత్మా దర్బారులో తెలియదు గౌరవం(ఇజ్జత్) ఉంటుందో ఉండదో అని. నేనైతే భక్తి చేస్తు-చేస్తు కూడ భయపడుతాను ఎందుకంటే ఎక్కడ భక్తి తక్కువ ఉండిపోతుందో అని. మీరైతే భక్తి చేయనేచేయరు. ఒకవేళ చేస్తే శాస్త్రవిరుద్ధంగా చేసుంటిరి. మీదైతే చెడ్డ స్థితి అవుతుంది మరియు నేనైతే సలహా ఇస్తాను ఏమనంగే ఇలాంటి సతగురువును ఎంచుకోండి ఎవరైతే జనన-మరణ దీర్ఘరోగమును అంతంచేయగలడు, సమాప్తం చేయగలడు. ఎవరైతే సత్యభక్తి చేయరో, మృత్యువు తరువాత వారి పరిస్థితి ఏమిటి? చుట్టుప్రక్కల కులస్థులు ఒక్కటవుతారు. తరువాత అందరిది ఒకటే మాట ఉంటుంది ఏమనంటే ఇతన్ని త్వరగా లేపండి. (ఎత్తుకొని శ్మశానవాటికకి తీసుకెళ్లి, కట్టెలు పెర్చిన చీతిపై పడుకొబెట్టి, నిప్పంటించి కాల్చివేస్తారు. జేబులో ఏదైనా ఉంటే, దానిని తీసేసుకుంటారు. తరువాత శాస్త్రవిధిని త్యాగంచేసి మనస్సుకు నచ్చిన ఆచరణ చేయు మరియు చేయించు ఆ సంసారంనుండి వెళ్లిపోయిన జీవుడి కళ్యాణం కోసం గురు గరుడ పురాణం కథ(పాఠ్ చేయిస్తారు) చెప్పిస్తారు రాత్రి నుండి పొద్దుపొడిచేవరకు.

తత్వజ్ఞానం (సూక్ష్మవేదం)లో చెప్పబడినది ఏమిటంటే తన మానవ జీవనం పూర్తి చేసి జీవుడు వెళ్లిపోయినాడు. పరమాత్మా దర్బారులో లెక్క చూడబడుతుంది. అతను కర్మానుసారంగా గాడిద-కుక్కలు అగు వరుసలో నిలబడి ఉంటాడు. మృత్యువు తరువాత గరుడ పురాణం కథ చెప్పిస్తే అతనికి ఏమి పనికి వస్తుంది? ఇది వ్యర్థమైన శాస్త్రవిరుద్ధ కార్యక్రమము. ఆ ప్రాణి మానవ శరీరం ఉండగానే అతనికి భగవానుడి సంవిధాన జ్ఞానంను వివరించవలిసి ఉండెది. దానివలన అతనికి మంచి-చెడు యొక్క జ్ఞానం అయ్యేది మరియు అతను తన మానవ జీవనాన్ని సఫలం చేసుకునేవాడు.

ప్రేత్ శిలా పర జాయ్ విరాజే, ఫిర్ పితరోం పిణ్డ భరాంహి ।
బహుర్ శ్రాద్ధ ఖాన్ కుం ఆయా, కాగ్ భయే కలి మాంహి ॥

భావార్థం:- భావార్థం ఏమిటంటే మృత్యువు తరువాత ఆ జీవుడి కళ్యాణం అనగా గతి చేయడం కోసం చేయబడు శాస్త్రవిరుద్ధ క్రియలు వ్యర్థమైనవి. ఎలాఐతే గరుడ పురాణం కథ చెప్పించడం, ఆ మరణించిన అతని గతి అనగా మోక్షం కోసం. తరువాత అస్థికలని గంగానదిలో ప్రవహింపచేయుట, అతని గతి(మోక్షం) కోసం. తరువాత 13వ రోజు లేదా 17వ రోజున హవనం లేదా భండారా(భోజనాలు పెట్టడం) చేయడం, అతని మోక్షం కోసం. మొదట ప్రత్యేకంగా నెల పెట్టి ఒక సంవత్సరం వరకు నెల పెట్టుట చేసేవారు, అతని మోక్షం కోసం. తరువాత ఆరు నెలల క్రియా చేసేవారు, అతని మోక్షం కోసం. తరువాత సంవత్సరీకం చేసేవారు, అతని మోక్షం కోసం. తరువాత అతని పిండోదక క్రియాచేస్తారు, అతని మోక్షం కోసం శ్రాద్ధం తీస్తారు అనగా శ్రాద్ధ క్రియా చేస్తారు, శ్రాద్ధం పెట్టు రోజున పురోహితుడు స్వయంగా భోజనం తయారుచేస్తాడు మరియు అంటాడు ఏమనంటే కొంత భోజనాన్ని మేడపై ఉంచమంటాడు, ఎందుకంటే మీ తండ్రి కాకి అయిఉండోచ్చు. ఎప్పుడైతే కాకి తింటుందో అంటారు ఏమనంటే నీ తండ్రి లేదా తల్లి మొదలగు ఏవరైతే చనిపోయినారో వారి నిమిత్తం ఈ సర్వ క్రియలు చేయబడినవి మరియు ఈ శాద్ధం తీయబడినది. అతను కాకి అయినాడు, ఇతని శ్రాద్ధం సఫలం అయినది. ఈ పై వివరణవలన స్పష్టం అయినది ఏమిటంటే ఆ వ్యక్తి, ఎవరికోసం అయితే పై క్రియాకర్మలు చేయబడినవో, అతను కాకి అయి ఉండినాడు.

శాద్ధం పెట్టించు పురోహితులు అంటారు ఏమనంటే శాద్ధం పెట్టుట వలన ఆ జీవుడు ఒక సంవత్సరం వరకు తృప్తిచెందుతాడు. తరువాత ఒక సంవత్సరంలో మరల శాద్ధం పెట్టాలి అని.

ఆలోచన చేయండి:- జీవించియున్నపుడు వ్యక్తి రోజులో మూడు సార్లు తింటుండేవాడు. ఇప్పుడు ఒక రోజు భోజనం చేసి ఒక సంవత్సరం వరకు ఎలా తృప్తి చెందగలుగుతాడు? ఒకవేళ ప్రతిరోజు మేడపై భోజనం ఉంచినట్లయితే ఆ కాకి ప్రతిరోజు భోజనం చేయగలదు.

రెండవ విషయం:- మృత్యువు తరువాత చేయబడిన అన్ని క్రియలు మోక్షం కలగాలి అను ఉద్దేశ్యంతో చేయబడి ఉండెను. ఆ జ్ఞానహీన గురువులు చివరిలో కాకి చేసి వదిలేసినారు. అతను ప్రేతశిలపై ప్రేతపు యోనిని అనుభవిస్తు ఉండినాడు. ఇంకొవైపు గురువు మరియు కాకి ఆనందంగా భోజనం చేస్తున్నారు. పిండం పెట్టుట యొక్క లాభము చెప్పినారు ఏమనంటే ప్రేతపు యోని వదిలివేయబడుతుంది. అనుకుందాం ప్రేతపు యోని వదిలిపోతుందని. తరువాత అతను గాడిద లేదా ఎద్దు అయినట్లయితే ఏమి గతి(మోక్షం) చేయించినట్లు?

నర్ సే ఫిర్ పశువా, కిజై, గధా, బైల్ బనాయి ।
ఛప్పన్ భోగ కహాం మన్ బౌరే, కంహి కురడి చరనే జాయి ॥

భావార్థం:- మనుష్య జీవనంలో మనం ఎన్ని మంచి అనగా 56 రకాల భోజనాల్ని తింటాము. భక్తి చేయకపోవడం వలన లేదా శాస్త్రవిరుద్ధ సాధన చేయడం వలన గాడిద అవుతాడు, తరువాత ఈ 56రకాల భోజనాలు ఎక్కడ లభిస్తాయి, ఎక్కడో గట్టుకు పొట్ట నింపుకోవడానికి గడ్డి తినడానికి వెళ్తాడు. ఈ విధంగా ఎద్దు మొదలగు పశువుల యోనిలయందు కష్టం పై కష్టంను అనుభవిస్తాడు.

జై సతగురు కీ సంగత్ కరతే, సకల్ కర్మ కటి జాయి ।
అమర్ పూరి పర ఆసన్ హెూతే, జహాం ధుప న ఛాంయి ॥

భావార్థం:- సంత్ గరీబదాస్‌గారు పరమేశ్వర్ కబీర్‌గారి నుండి పొందిన సూక్ష్మవేదం ఇంకా

చెప్పుచుండిరి ఏమనంటే ఒకవేళ సతగురువు (తత్వదర్శి సంత్) శరణులోకి వెళ్లి దీక్ష తీసుకున్నట్లయితే పైన తెలిపిన అన్ని కర్మల కష్టాలు తొలిగిపోయేవి అనగా ప్రేతం అవడం, గాడిద అవడం, ఎద్దు అవడం జరిగేది కాదు. అమరపూరి పై ఆసనం ఉండేది అనగా గీతా అధ్యాయం **18** శ్లోకం **62** మరియు అధ్యాయం **15** శ్లోకం **4**లో వర్ణిత సనాతనధామం ప్రాప్తించబడేది, పరమ శాంతి ప్రాప్తించబడెది. మరల ఎన్నటికి తిరిగి సంసారంలోకి రారు అనగా జనన-మరణం అను కష్టంతోకూడన చక్రం ఎల్లప్పటికి సమాప్తం అయ్యేది. ఆ అమరలోకం(సత్యలోకం)లో ఎండ-నీడ లేదు అనగా ఎలాఐతే ఎండ దు:ఖమునిచ్చునో అప్పుడు నీడ అవసరం వచ్చును. ఆ సత్యలోకంలో కేవలం సుఖమే ఉంది, దు:ఖం లేదు.

సురత్ నిరత్ మన్ పవన్ పయానా, శబ్దై శబ్ద సమాయి ।
గరీబ్ దాస్ గలతాన్ మహల్ మేం, మిలే కబీర్ గోసాంయి ॥

భావార్థం:- సంత్ గరీబదాస్‌గారు అంటారు నాకు కబీర్ పరమేశ్వరులు లభించినారు. నాకు సురతి-నిరతి, మనస్సు మరియు శ్వాసపై ధ్యానంను ఉంచి నామ స్మరణ చేయు విధానము చెప్పిరి. ఆ సాధనతో సతలోకంలో అగునటువంటి శబ్ద ధ్వనిని పట్టుకొని సతలోకానికి వెళ్లిపోతిని. అందువలన సత్యలోకం(శాశ్వత స్థానం)లో నా భవనంలో ఆనందంగా ఉంటాను ఎందుకంటే సత్యసాధన ఎదైతే పరమేశ్వర్ కబీర్‌గారు సంత్ గరీబదాస్‌గారి చెప్పియుండిరి మరియు ఆ స్థానం (సత్యలోకం) ను గరీబదాస్‌గారు పరమేశ్వరుడితో పాటు వెళ్లి చూసి వచ్చియుండిరి. అందువలనే విశ్వాసంతో అనిరి ఏమనంటే నేను ఏదైతే శాస్త్రానుకూలమైన సాధన చేయుచుంటినో, అది పరమాత్మా చెప్పియున్నారు. ఆ శబ్దం అనగా నామ జపం చేయడం వలన నేను తప్పకుండా పూర్ణ మోక్షంను పొందెదను, ఇందులో ఎలాంటి సంశయం(అనుమానం) లేదు. దానిచే నేను (గరీబదాస్) సత్యలోకంలోని నా మహల్(విశాలమైన భవనం)లోకి వెళ్లెదను, అందుచే నిశ్చింతగా మరియు ఆనందంతో(భవనం ప్రాప్తిస్తుందను ఆనందంలో) ఉన్నాను ఎందుకంటే నాకు పూర్ణ గురువు స్వయంగా పరమాత్మా కబీర్ గారు తన లోకం నుండి వచ్చి కలిసి ఉన్నారు.

గరీబ్, అజబ్ నగర మేం లే గయే, హమకో సతగురు ఆన్ ।
ఝిలకే బిమ్బ అగాధ్ గతి, సుతే చాదర్ తాన్ ॥

భావార్థము:- గరీబదాస్‌గారు చెప్పినారు ఏమనంటే సతగురు అనగా స్వయం పరమేశ్వర్ కబీర్‌గారు తన నిజ ధామం సత్యలోకం నుండి వచ్చి నన్ను తనతోపాటు తీసుకెళ్లి అజబ్ అనగా అద్భుతమైన నగరంలోకి అనగా సత్యలోకంలోని నగరంలోకి తీసుకెళ్లిరి. ఆ స్థానంను కళ్లతో చూసి నేను పరమాత్మా చెప్పిన భక్తి మార్గముపై నడుస్తుంటిని. సత్యనామం, సారనామం యొక్క సాధన చేయుచుంటిని. ఇందువలనే చద్దర్ నిండుగా కప్పుకుని పడుకుంటున్నాను అనగా నా మోక్షంలో ఎలాంటి సందేహం లేదు.

చద్దర్ కప్పుకొని పడుకొనుట= నిశ్చింతగా ఉండడం. ఎవరికైన చేయవలిసిన కార్యము శేషం లేకుండినా మరియు చద్దర్ (గొంగలి) కప్పుకొని పడుకున్నట్లయితే ఊరిలో అంటారు ఏమనంటే మంచిగా చద్దర్ కప్పుకొని పన్నాడు. ఏమి పనిపాట లేదు? ఈవిధంగానే గరీబదాస్‌గారు అనినారు ఏమనంటే ఇప్పుడు పెద్ద-పెద్ద భవనాలు కట్టడం వ్యర్థముగా అనిపిస్తుంది. ఇప్పుడైతే ఆ సత్యలోకానికి పోదాం, అక్కడ కట్టబడిన విశాలమైన భవనాలు కలవు, వేటినైతే మనము విడిచి తప్పు చేసి ఈ కాల్ యొక్క మృత్యులోకంలోకి వచ్చియుంటిమి. ఇప్పుడు సమయం

వచ్చినది. సత్యభక్తి లభించినది మరియు తత్వజ్ఞానము లభించినది.

సజ్జనులారా! ఆ సత్యభక్తి వర్తమానంలో నా (రామపాల్‌దాస్‌గారు) వద్ద ఉంది. దానివలన ఈ దు:ఖానికి నిలయమైన సంసారంను దాటి ఆ పరమశాంతి మరియు శాశ్వత స్థానం(సనాతనధామం) పొందెదరు, దేనిగురించి ఐతే గీతా అధ్యాయం 18 శ్లోకం 62లో చెప్పబడినది మరియు గీతా అధ్యాయం 15 శ్లోకం 4లో చెప్పబడినది ఏమనంటే తత్వదర్శి సంత్‌ద్వారా తత్వజ్ఞానంను పొంది, ఆ తత్వజ్ఞానంతో అజ్ఞానంను నాశనం చేసుకొని, దానితరువాత పరమేశ్వరుడి ఆ పరమపదంను వెదకాలి, ఎక్కడికైతే వెళ్లిన తరువాత సాధకులు తిరిగి మరల సంసారంలోకి ఎన్నటికి రారు.

## "భక్తి చేయకపోవడం వలన చాలా దు:ఖం కలుగుతుంది"

సూక్ష్మవేదంలో చెప్పబడినది:-

యహ్ సంసార్ సమఝుదా నాంహి, కంహదా శామ్ దుపహరే నుం ।
గరీబదాస్ యహ్ వక్త జాత్ హై, రోవోగే ఇస్ పహరే నుం ॥

భావార్థం:- ఆధ్యాత్మిక జ్ఞాన లేమిలో పరమాత్మా యొక్క విధానంను తెలియనివాడై(అపరిచితుడై) ఈ ప్రాణి ఈ దు:ఖపు నిలయపు సంసారంలో మహా కష్టాన్ని అనుభవిస్తున్నాడు మరియు దీనిని సుఖపు స్థానముగా భావిస్తున్నాడు.

ఏలాఅంటే ఒక వ్యక్తి జూన్ నెలలో, దినంలోని మధ్యాహ్నం 12 లేదా 1 గంటలకీ, హరియాణ ప్రాంతంలో, మద్యం సేవించి మండుచున్న ఎండలో కిందపడి ఉన్నాడు, చెమటతో ఉన్నాడు, ఇసుక శరీరానికి అంటి ఉంది. వేరే వ్యక్తి అతనితో అంటాడు సోదరా! లే, నిన్ను చెట్టు కింద కూర్చుండబెడతాను, నువ్వు ఇక్కడ వేడిలో మండుచున్నావు. త్రాగుబోతు అంటాడు ఏమనంటే నేను పక్కా మంచిగానే ఉన్నాను, ఆనందంగా అనిపిస్తోంది, ఎలాంటి కష్టం లేదు.

★ ఒక వ్యక్తి ఎదో కారణంచే కోర్టుకు పోయినాడు. అక్కడ అతని బంధువు కలిసినాడు. ఒకరినొకరు క్షేమ సమాచారం అడిగిరి, ఇద్దరు అనిరి, అంతా మంచిదే, మంచిగానే ఉంది.

★ ఒక వ్యక్తి యొక్క ఒక్కగానొక్క కూమారుడు అనారోగ్యంగా ఉండెను. అతనిని ఐ.సి.యు.లో భర్తి చేసి ఉంచిరి.అబ్బాయి బతికే అవకాశం తక్కువగా ఉండెను. ఇలాంటి స్థితిలో తల్లి-తండ్రుల దశ ఎలా ఉంటుందో తేలికగా అర్థమవుతుంది. బంధువులు కలిసారు మరియు అడిగారు అబ్బాయి ఎలా ఉన్నాడు?అని. తండ్రి అనినాడు బతుకుతాడు అనే భరోసా లేదు, మరల అడిగాడు ఇంకా అంతా క్షేమమేగా అని, తండ్రి అంటాడు అంత మంచిదే అని.

ఆలోచన చేయండి: మద్యం మత్తులో తీవ్రమైన ఎండలో తాపంను అనుభవించుచుండేను, అయినాకూడ అంటుండేను ఆనందంగా ఉన్నానని.

★ కోర్టులో కలుసుకున్న ఇద్దరు బంధువులు అనుకునుచుండిరి అంత మంచిదే అని. ఆలోచన చేయండి ఏ వ్యక్తి అయితే కోర్టుమెట్లు ఎక్కినాడో అతడికీ కలలో కూడ సుఖం ఉండదు. అయినాకూడ ఇద్దరు అనుకునుచుండిరి మంచిగా, ఆనందంగా ఉన్నామని.

★ ఒక్క వ్యక్తి ఒక్కగానొక్క కూమారుడు మృత్యువు శయ్యపై ఉంటే, తండ్రికి ఆనందం ఎక్కడిది? ఇందువలే సూక్ష్మవేదంలో చెప్పబడినది ఈ దు:ఖమయమైన సంసారంలో ఈ ప్రాణి మహాకష్టంను సుఖంగా భావించుచున్నాడు.

యహ్ సంసార్ సమఝుదా నాంహి, కంహదా శామ్ దుపహరే నుం ।
గరీబదాస్ యహ్ వక్త జాత్ హై, రోవోగే ఇస్ పహరే నుం ॥

భావార్థం:- సంత్ గరీబదాస్‌గారు తెలియజేయుచుండిరి ఏమనంటే మనుష్య జన్మని పొంది ఏ వ్యక్తి ఐతే భక్తి చేయడో, అతడు కుక్క, గాడిద మొదలగు యోనిలయందు కష్టంను అనుభవిస్తాడు. కుక్క రాత్రిలో ఆకాశంవైపు ముఖంచేసి ఏడుస్తుంది. ఇందువలనే గరీబదాస్ చెప్పుచుండిరి ఏమనంటే ఈ మానవ శరీరపు సమయం ఒక్కసారి చేజారిపోయిందో మరియు భక్తి చేయలేదో ఈ సమయాన్ని (ఇస్ పహరే) గుర్తుచేసుకుని/గుర్తుకుతెచ్చుకొని ఏడుస్తూ ఉండెదరు.

## " భక్తి మార్గముపై ప్రయాణము(యాత్రా)"

ఎప్పటివరకైతే ఆధ్యాత్మిక జ్ఞానంలేదో, అప్పటివరకు జీవుడు మాయ యొక్క మత్తులో తన ఉద్దేశ్యంను మరిచి ఉండేను మరియు ఎలాఐతే పైన చెప్పినట్టు ఏమనంటే మద్యపు మత్తులో జేష్ఠ మాసపు ఎండాకాలపు రోజులో మధ్యాహ్న సమయంలో ఎండలో పడిఉండి, చెమట మరియు ఇసుకతో పూసుకుని ఉండి కూడ అనుచుండెను ఆనందంగా ఉందని. కానీ మత్తు దిగిన తరువాత అతనికి తెలుస్తుంది ఏమనంటే తను అడివిలో పడిఉన్నాడని, ఇల్లు ఇంకా చాలా దూరం ఉందని.

కబీర్‌గారు చెప్పియున్నారు ఏమనంటే:-

కబీర్, యహ్ మాయా అటపటీ, సబ్ ఘట్ ఆన్ అడీ ।
కిస్-కిస్ కో సమజాంవు, యా కుఐ భాంగ్ పడీ ॥

భావార్థం:- ఆధ్యాత్మ జ్ఞానరూపి ఔషధి సేవనం చేయడం వలన జీవుడి మత్తు దిగిపోతుంది. తరువాత అతను భక్తి మార్గముపై ప్రయాణిస్తాడు ఎందుకంటే అతడు పరమాత్మను చేరవల్సి ఉంటుంది. ఆయనే అతడి తండ్రి మరియు ఆ సతలోకమే జీవుడి సొంత ఇల్లు.

యాత్రకీ వెళ్లు వ్యక్తి సామాను మొత్తంను ఎత్తుకొని నడువలేడు. కేవలం అవసరమైన సామాను తీసుకొని యాత్రకీ వెళ్తాడు. ఈ విధంగానే భక్తి యొక్క యాత్రలో మనకి తేలికై నడవాల్సి ఉంటుంది. అప్పుడు గమ్యంను చేరుకోగలము. భక్తి రూపి మార్గముపై నడవడానికి మనకి మానసిక శాంతి తప్పకుండా ఉండాలి. మానసిక అశాంతి యొక్క కారణాలు తమ లోకఆచారాలు మరియు మత్తు, కీర్తి-ప్రతిష్టలు, లోకానికి చూపాలి, ఈ భారములు వ్యర్థమైనవి. ఇంకా పెద్ద భవనాలు-పెద్ద కార్లు, సింగారించుకునుట, ఎక్కువ ధరలుకల బంగారు ఆభరణాలు సంగ్రహించుట, వివాహంలో కట్నం ఇచ్చుట-తీసుకొనుట, బ్యాండ్-బాజా, డిజే, సాగద్రోలునపుడు పూర్తి కుటుంబం సిగ్గువదిలి డాన్స్ చేయుట, చనిపోయినపుడు డబ్బులు పెట్టుట, పిల్లవాడి జన్మదినం జరుపుకొనుట, ఆనంద సమయంలో టపాసులు పేల్చుట, అనవసరమైన ఖర్చుపెట్టుట, మొదలగునవి జీవన భక్తి యాత్రలో అడ్డుగా ఉన్నందున వీటిని త్యాగం చేయవలిసి ఉంటుంది.

## " వివాహం ఏవిధంగా చేసుకోవాలి "

ఎలాఐతే శ్రీదేవి దుర్గా తన ముగ్గురు పుత్రుల (శ్రీ బ్రహ్మాగారు, శ్రీ విష్ణుగారు, శ్రీ శివగారు) వివాహం చేసినది, ఈ పుస్తకంలో ముందు చదువుతారు. నా (లేఖకుడి) అనుయాయులు(పరమాత్మా భక్తిచేయువారు) అలానే చేస్తారు. 17 నిమిషాల అసూర నికందన రమైణి ఉంది. ఏడు అడుగులు నడిపించేటప్పుడు దానిని అనడం జరుగుతుంది, ఏదైతే కోట్ల గాయత్రి మంత్రం(ఓం భూర్భువ:......) కంటే ఉత్తమం మరియు లాభదాయకమైనది.

అందులో(రమైణి) విశ్వంలోని సర్వ దేవి-దేవతల మరియు పూర్ణ పరమాత్మ యొక్క ఆహ్వానం మరియు స్తుతి-ప్రార్థన ఉంది. అందుచే సర్వ శక్తులు ఆ వివాహం చేసుకును జంటని ఎల్లవేళలా రక్షిస్తాయి మరియు సహాయం చేస్తాయి. దీనివలన అమ్మాయి కాపాడబడుతుంది. జీవించుటకు సుగుమ మార్గము ఏర్పడుతుంది.

*వర్తమానంలో వివాహంలోఆచరించు ఆచారాల త్యాగం:*

వివాహంలో వ్యర్థపు ఖర్చుని త్యాగం చేయాలి. ఎలాంటివంటే అమ్మాయికీ పెళ్లిలో పెద్ద బరాతు(బ్యండ్) పెట్టుట, కట్నం ఇచ్చుట, ఇవి వ్యర్థపు ఆచారాలు. అందుచేతనే అమ్మాయి కుటుంబానికీ భారముగా భావించబడుచున్నది మరియు ఆమెను గర్భంలోనే చంపివేయు పనులు నడుస్తున్నవి, అవి తల్లి-తండ్రులను మహాపాపంలో పడవేస్తున్నవి. అమ్మాయి దేవి స్వరూపమైనది. మన చెడుఆచారాలన్నియు అమ్మాయిని శత్రువుగా తయారుచేసినవి. శ్రీదేవిపురాణం మూడవ స్కంధంలో ప్రమాణం ఉంది ఏమనంటే ఈ బ్రహ్మాండం ప్రారంభంలో ముగ్గురు దేవతల (శ్రీ బ్రహ్మగారు, శ్రీవిష్ణుగారు మరియు శ్రీశివగారు) పెళ్లి వారి తల్లి శ్రీ దుర్గా చేసినదో, ఆ సమయంలో బరాతు లేదు, కట్నకానుకలు లేవు. ఎలాంటి విందు భోజనం లేకుండెను. డిజే బాజా లేకుండేను. ఎలాంటి నృత్యం చేయలేదు. శ్రీదుర్గాదేవి తన పెద్దకొడుకు బ్రహ్మగారితో అంటుంది ఏమనంటే హే బ్రహ్మ! ఈ సావిత్రి పేరుగల అమ్మాయి నీకు భార్య రూపంలో ఇవ్వబడుచున్నది. ఈమెను తీసుకువెళ్లు మరియు నీ ఇంటిని నిర్మించుకో. ఈవిధంగానే తన నడిపి కొడుకు శ్రీ విష్ణువుకీ శ్రీ లక్ష్మీని మరియు చిన్నకొడుకు శ్రీ శివుడికీ పార్వతీని ఇచ్చి అంటుంది ఏమనంటే వీరు మీ భార్యలు. వీరిని తీసుకెళ్లండి మరియు మీ-మీ ఇంటిని నిర్మించుకోండి. ముగ్గురు వారి-వారి భార్యలని తీసుకొని తమ-తమ లోకంలోకి వెళ్లిపోయిరి. తరువాత ఈ విశ్వం విస్తరించింది.

సందేహ సమాధానం: కొంతమంది అంటారు పార్వతీదేవి చనిపోయి ఉండింది అని. ఆ దేవి పునర్జన్మ రాజా దక్షుడి ఇంటిలో అయి ఉండెను. యవతి అయిన దేవి సతీ(పార్వతీ) నారదుడు చెప్పిన పిదప శ్రీ శివుడిని భర్తగా పొందాలని దృడ సంకల్పం చేసుకుంది మరియు తన తల్లి ద్వారా తన కోరికను తండ్రి దక్షుడికీ తెలియజేయగా రాజా దక్షుదు అంటాడు ఏమనంటే ఆ శివుడు నా అల్లుడు అగుటకు యోగ్యుడు కాదు ఎందుకంటే అతడు నగ్నంగా ఉంటాడు. కేవలం ఒక పులిచర్మంను కట్టుకుంటాడు. శరీరానికి బుడిద పూసుకొని మత్తులో ఉంటాడు. పాములని తనతో ఉంచుకుంటాడు. ఇలాంటి వ్యక్తితో నేను నా కూతురు వివాహం చేసితే జగత్తులో అందరూ నవ్వుకునేట్లు అవుతాను. కానీ దేవి పార్వతీ కూడ మొండి పట్టుదల కలది. ఆమె తన కోరికని శ్రీ శివుడికి చేరవేసింది మరియు అనింది ఏమనంటే నేను మీతో వివాహం చేయదల్చుకున్నాను . రాజా దక్షుడు పార్వతీ వివాహం వేరే వారితో నిశ్చయించి ఉంచిరి. ఆ దినమే శ్రీ శివుడు తన తోటి వేల సంఖ్యలో భూత-ప్రేతాలనీ, భైరవుడు మరియు తన గణములనీ తీసుకుని వివాహ మండపానికీ చేరుకుంటారు. రాజా దక్షుడి సైనికులు అడ్డుకుంటారు. శివుడి సైన్యానికీ మరియు దక్షుడి సైన్యానికీ మధ్య యుద్ధం జరుగుతుంది. పార్వతీదేవి శివుడి మెడలో వరుడిమాల వేస్తుంది. పార్వతీదేవిని బలపూర్వకముగా తీసుకుని శ్రీ శివుడు కైలాస పర్వతంపై తన ఇంటికి తీసుకుపోయిరి. కొంత మంది అంటారు ఏమనంటే చూడండి! శ్రీ శివుడు కూడ భవ్య బరాతు తీసుకుని పార్వతీదేవిని చేసుకోవడానికి వచ్చియుండిరి అని. ఇందువలనే బరాతు ఆచారం పురాతనమైనది. ఇందువలనే బరాతు లేకుండా వివాహంలో శోభ(కళ) ఉండదు. దీనికి

సమాధానం ఏమిటంటే ఇది వివాహం కాకుండేను, ఇది ప్రేమ వ్యవహారమై ఉండెను. శ్రీ శివుడుగారు బరాతు కాదు సైన్యం తెచ్చియుండిరి పార్వతీని బలపూర్వకముగా తీసుకొని పోవడానికి. వివాహం యొక్క పురాతన ఆచారంను, నడవడిని శ్రీదేవి మహాపురాణంలోని మూడవ స్కంధంలో ఉంది, అది ప్రారంభంలో చెప్పబడినది. కూతుళ్లు మరియు కొడుకులు చేయవలిసింది ఏమిటంటే తమ తల్లి-తండ్రుల ఇష్టానుసారం వివాహం చేసుకోవాలి. ప్రేమ వివాహం పెద్దగొడవకీ కారణం అవుతుంది. ఏదో విషయమై భగవాన్ శివుడు మరియు పార్వతీదేవి మధ్యన మనస్పర్ధ వచ్చినది. శివుడు పార్వతీదేవితో భార్య వ్యవహారమును ఆపివేశినారు మరియు మాట్లాడడం కూడ మానేశారు. పార్వతీ ఆలోచించింది ఇక ఈ ఇల్లు నాకు నరకంలా అయింది. ఇందువలన కొన్ని రోజులు నా తల్లి దగ్గరకు వెళ్లిపోతాను. పార్వతీ తన తండ్రి దక్షుడి ఇంటికి అమ్మగారింటికి వెళ్లిపోయింది. ఆ రోజు రాజా దక్షుడు ఒక హవన యజ్ఞంను చేస్తుండేను. దక్షుడు తన కూతురిని సత్కరించలేదు మరియు అనినాడు ఏమనంటే ఈ రోజు ఏమి తీసుకుపోవడానికి వచ్చినావు? చూశావా వాడి ప్రేమని, వెళ్లిపో ఇంటినుండి. పార్వతీ తన తల్లితో శ్రీశివుడి నారాజు అయిన కథ చెప్పి ఉండింది. తల్లి తన భర్త దక్షుడితో అంత చెప్పియుండేను. పార్వతీదేవికి ఇప్పుడు అమ్మగారింట్లో స్థానం లేకుండేను, అత్తగారింట్లోను లేకుండేను. ప్రేమ వివాహం ఎటువంటి గంభీర పరిస్థితిని ఉత్పన్నం చేసినదంటే దక్ష పుత్రికకు ఆత్మహత్య తప్ప వేరే మార్గము కనిపించలేదు మరియు రాజా దక్షుడి విశాల హవన కుండలో దూకి, కాలిపోయి చనిపోయింది. ధార్మిక అనుష్టానం(యజ్ఞంను)ను నాశనం చేసింది. తన అమూల్యమైన మానవ జీవనాన్ని కోల్పోయింది. తండ్రిని నాశనం చేసింది ఎందుకంటే శ్రీ శివుడికి ఈ విషయం తెలియగానే తన సేనని తీసుకొని అక్కడికి చేరుకొనిరి మరియు తన మామ దక్షుడి మెడను కోసిరి. తరువాత మేక మెడని తగిలించి జీవింపచేసిరి. ఆ ప్రేమవివాహం ఎంత పెద్ద ఉపద్రవంను తెచ్చింది. శివ సైన్యంను బరాతుగా చెప్పి చెడునడవడికకు జన్మనిచ్చియున్నారు మరియు ఈ ప్రసంగం ప్రేమవివాహం రూపి దురాచారంకు జన్మనిచ్చింది, అది సమాజపు నాశనం అగుటకు కారణమై ఉంది.

వివాహం ఏదైతే సదాచారంతో జరిగినదో, వారు నేటికి సుఖమైన జీవనాన్ని జీవిస్తున్నారు. ఎలాఐతే శ్రీ బ్రహ్మగారు మరయు శ్రీ విష్ణువుగారు.

*వివాహం చేయు ఉద్దేశ్యం:-* వివాహం యొక్క ఉద్దేశ్యం కేవలం సంతానోత్పత్తియే. తరువాత భార్య-భర్తలు కలిసి పరిశ్రమ చేసి పిల్లలని పోషిస్తారు. వారి వివాహం చేసేస్తారు. మరల వారుకూడ తమ ఇంటిని నిర్మించుకుంటారు. ఇదికాకుండా ప్రేమవివాహం సమాజంలో అశాంతి అను బీజంను నాటటమే అవుతుంది. సమాజం చెడిపోవడానికి/నాశంనంచేయు అగ్గిపుల్లలాంటిది.

## " ప్రేమ ప్రసంగం ఎలా ఉంటుంది? "

సమాధానం:- అనైతికతకల అమ్మాయిలు-అబ్బాయిలు ఎవరైతే ఉంటారో, వాళ్లు నడుస్తున్న సమయంలో వింతైన నటన చేస్తుంటారు. ఆ సిగ్గులేనివారి దృష్టి కూడ తేడాగా ఉంటుంది. ఒకసారి వెకలి నవ్వులు. వెనక్కి-వెనక్కి తిరుగుతూ ముందు-వెనుకకు చూడడం. స్టైలుగా టింగు-టింగుమంటూ నడవడం ఆ పాపాత్ముల అభిరుచిగా ఉంటుంది, అది చివరకు ప్రేమ వివాహంకు దారితీస్తుంది. తరువాత తెలుస్తుంది వారికి ఏమనంటే ఇద్దరికీ వేరే కూడ

ప్రేమి-ప్రేమికులు ఉండినారని. తరువాత వారి స్థితి పార్వతీ-శివులది(వారు వేరుపడదానికి కారణం వేరే ఉంది) అయిన్నట్టు అవుతుంది. ఇంటికి అక్కెరకు రారు, శ్మశానికీ పనికిరారు. వివాహం చేసుకును ఉద్దేశ్యం పైన చెప్పబడినది. ఇది కాకుండా ఏ అడుగైనా యువకులు వేసినా, అది వారి జీవన ప్రయాణంను నరకం చేసేదిగా ఉంటుంది. ఒకవేళ ఎవరిదైన ప్రేమ వివాహం జరిగినా కూడ ఈ విషయాన్ని తప్పకుండా గుర్తుంచుకోవాలి ఏమనంటే మన సమాజం మర్యాద(ఎలాఅంటే గోత్రం, గ్రామం మరియు వివాహ క్షేత్రం) ఆటంకం కలగకూడదు మరియు కులం మరియు తల్లి-తండ్రుల గౌరవానికీ మచ్చతెకూడదు. తప్పిదం వలన ఇలా జరిగినా కూడ మరియు తరువాత తెలిసినా అమ్మాయి-అబ్బాయి కూడ ఏం చేయాలంటే త్వరగా ఆ ప్రేమని తెగతేంపులు చేసుకోవాలి. అంతర్జాతీయ వివాహం వర్తమానంలో చేసుకోవడంలో ఏలాంటి హాని లేదు, కానీ పైన తెల్పిన మర్యాదలని తప్పకుండ గుర్తుంచుకోవాలి. భగవాన్ శివుడు కూడ దేవి పార్వతీని ఈ కారణంచేతనే త్యాగం చేసిఉండిరి. కథ ఈవిధంగా ఉంది:-

## " భగవాన్ శివుడు తన భార్యని త్యాగం చేయుట "

ఏ సమయంలోనైతే శ్రీరామచంద్రుడు (తండ్రి దశరథుడు-అయోధ్య రాజు) వనవాసం చేయుచుండిరి. ఆ సమయంలో లంకాధీశుడు రావణాసురుడు సీతాదేవిని అపహరించినాడు. శ్రీరాముడికి తెలియకుండెను. సీతాదేవి వియోగంలో శ్రీరాముడు దు:ఖిస్తు ఉండినాడు. ఆకాశం నుండి శివ-పార్వతీ చూస్తారు. పార్వతీదేవి శివుడిని అడుగుతుంది ఏమనంటే ఈ వ్యక్తి ఇంతలా ఎందుకు ఏడుస్తున్నాడు? ఇతనిపై ఎలాంటి విపత్తు వచ్చినది? శివుడు అంటారు ఈయన సాధారణ వ్యక్తి కాదు. వీరు శ్రీ విష్ణువు అవతారము, దశరుథుడి ఇంటిలో జన్మించినారు. ఇప్పుడు వనవాస సమయంను వెళ్లదీస్తున్నారు. వీరి భార్యకూడ వీరివెంట వచ్చియుండేను. ఆమెను ఏవరో అపహరించినారు. ఇందువలనే దు:ఖితుడిగా ఉండినారు. పార్వతీ అంటుంది ఏమనంటే నేను సీతదేవి రూపంను ధరించి వీరి ఎదుటకీ వెళ్తాను, ఒకవేళ ఆయన నన్ను గుర్తిస్తే నేను భావిస్తాను ఈయన వాస్తవంలో భగవానుడే అని. శివుడు పార్వతీదేవితో అంటారు అలాంటి తప్పుచేయకు అని. ఒకవేళ నీవు సీతా రూపంను ధరిస్తే నాకు పనికి రాకుండా పోతావు. పార్వతీదేవి ఆ సమయంలోనైతే సరే అని అంటుంది నేను పరీక్ష తీసుకోనని. కానీ శివుడు ఇంటినుండి బయటకు వెళ్లగానే సీతరూపంను ధరించి శ్రీరాముడి ఎదుట నిలబడుతుంది. శ్రీ రాముడు అనిరి ఏమనంటే హే దక్ష పుత్రి మాయా! నేడు ఒంటరిగా ఎలా వచ్చితిరి? శ్రీశివుడిగారిని ఎక్కడ విడిచి వచ్చితిరి? అప్పుడు దేవిగారు తలదించుకుంది మరియు అంది ఏమనంటే భగవాన్ శివుడు సత్యమే చెప్పుచుండిరి, మీరు త్రిలోక నాథులని. మీరు నన్ను గుర్తుపట్టినారు. నేను పరీక్ష తీసుకోవడానికి వచ్చియుంటిని. భగవాన్ శివుడికీ కూడ తెలిసిపోయింది ఏమనంటే పార్వతీదేవి సీతా రూపంను ధరించి పరీక్ష తీసుకుందని. పార్వతీదేవి అబద్దం కూడ చెప్పింది ఏమనంటే తను ఎలాంటి పరీక్ష తీసుకోలేదని, కానీ శివుడు పూర్ణ రూపంలో నిరాశ అయిరి మరియు ప్రేమ వివాహం నరకానికి కారణం అయింది, అది పైన చదవియున్నారు.

ఇందువలన యువకులతో నివేదన ఏమిటంటే తమ బలహీనతల కారణంచేత తల్లిదండ్రులు మరియు సమాజంలో విషమును చిమ్మకండి. వివాహం చేసుకోవడం మంచి విషయం. పిచ్చికూతలు కూయడం చెడ్డ విషయం. వివాహంకోసం తల్లిదండ్రులే ఆ సమయంలో స్వయం

చింతితులుగా ఉంటారు మరియు వివాహం చేసే శ్వాస తీసుకుంటారు. అలాంటప్పుడు యువ ఎందుకు తలనొప్పి పెట్టుకుంటారు? ఎప్పటివరకైతే పెళ్లి అవదో, రుచి(కోరిక) పెరిగి ఉంటుంది. వివాహం తరువాత పిల్లలు అవుతారు. ఏడు సంవత్సరాల తరువాత అనుభవం అవుతుంటుంది ఏమనంటే "ఇదేం జరిగింది"? ఎలాఐతే హరియాణి కవి(స్వాంగీ) జాట్ మేహర్ సింహ్‌గారు చెప్పినారు ఏమనంటే:-

వివాహం కరకే దేఖ్ లియో, జిసనే దేఖి జేల్ నహి హై ।

ఎలాయితే కారాగారం(జైల్)లో నాలుగు గోడల లోపల ఉండడం బలహీనతగా ఉంటుంది. అలానే వివాహం తరువాత తల్లి-తండ్రులు తన కుటుంబ పోషణ కోసం, గృహస్థ జీవనం జీవించదానికి సామాజిక మర్యాద రూపి నాలుగు గోడల లోపల ఉండడం అనివార్యము(తప్పకుండా) అవుతుంది. తన ఇష్టాన్ని వెల్లడించలేడు అనగా ఉద్యోగం చేయువాడు ఉద్యోగానికి వెళ్తాడు. శ్రామికుడు శ్రమచేయదానికి మరియు రైతు పొలం పని చేయుటలో బంధించబడుతాడు , అది అవసరమైనది కూడ. ఇందువలన వివాహిత జీవనం మర్యాద రూపి కారాగారంగా చెప్పబడినది. కానీ ఈ కారాగారం లేకుండా సంసారం యొక్క ఉత్పత్తి కాజాలదు. మన తల్లి-తండ్రులు కూడ వివాహం చేసుకున్నారు. మనకీ అమూల్యమైన మనుష్య శరీరం లభించినది. ఈ శరీరంలో భక్తిచేసి మానవుడు మోక్షంను పొందగలడు, అది వివాహం వలన కలిగిన వరమే. ఈ పవిత్ర సంబంధంను అనైతికతకల వ్యక్తులు శృంగారపు(సెక్స) కథలుగా వినిపించి మరియు రాగంతోకూడిన పాటలుగా పాడి యువకులలో వాసనలనీ ఉత్ప్రేరితం అయ్యేట్లు చేస్తారు, దానివలన శాంతి మరియు మర్యాదగా ఉన్న మానవ సమాజంలో అగ్గి రాజుకుంటుంది. దానివలన ఎన్నో కుటుంబాలు విచ్ఛినం అవుతాయి. వార్తపత్రికల్లో కూడ చదువుతాము ఏమనంటే యువకుడు మరియు యువతీ గ్రామంలోనే ప్రేమించుకుని నాశనంచేయు విత్తనాన్ని నాటినారు. అమ్మాయివాళ్లు తమ అమ్మాయికీ చాలా నచ్చజెప్పిరు, కానీ చెడు సినిమాల వలన ప్రేరితురాలైన అమ్మాయి ఒక్కటి కూడ వినలేదు. కుటుంబంవాళ్లు అమ్మాయిని చంపివేసిరి. ఆ కారణంచే అమ్మాయి సోదరుడు-తండ్రి, తల్లి మరియు వదిన కూడ కారాగారానికి వెళ్లిరి. జీవిత ఖైదు శిక్ష పడింది. ఆ ఇద్దరు ప్రేమ ప్రసంగం రూపి అగ్నితో కుటుంబాన్ని కాల్చివేసిరి. చక్కగా కుదురుకున్న కుటుంబాన్ని నాశనం చేసినారు. ఇంకా చాలా ఉదహరణలు కలవు అందులో ఓనర్ కిల్లింగ్ అను కేసులో ఉరిశిక్ష కూడ పడగలదు. హే యువ బాలకులారా! విచారం చేయండి! తల్లి-తండ్రులు మీపై ఏమి-ఏమి ఆశలు పెట్టుకుని జీవిస్తారు. మీముల్ని చదివిస్తారు. పెంచుతారు. మీరు సామాజిక మర్యాదను మరచి చిన్న తప్పిదంవలన మహాతప్పుచేసి జీవనాన్ని నష్టంచేసుకుంటారు. ఇందువలన పిల్లలకీ సత్సంగాన్ని వినిపించుట అనివార్యమైనది(తప్పనిసరియైనది). సమాజపు ఉన్నత-నీచమైనవాటి గూర్చి బోధించడం తప్పనిసరియైనది, నేడు దాని లేనితనం స్పష్టంగా కనిపిస్తోంది.

ప్రశ్న :- బరాతు చలామణిలోకి ఎలా వచ్చినది?

సమాధానము:- రాజుల నుండి ప్రారంభమయింది. వారు పిల్లల వివాహాలకీ సైన్యంను తీసుకెళ్లేవారు. మార్గములో రాజు యొక్క సురక్షా నిమిత్తం సైన్యం వెళ్తుండేది. దానికయ్యే ఖర్చుని ఆడపిల్ల తండ్రి(రాజు) భరించేవాడు.

సేటులు-సాహుకారులు కట్నం కింద ఎక్కువ ఆభరణాలు మరియు ధనము

ఇస్తుండేవారు. వారు గ్రామంలోని వేరే వర్గపు పేద వ్యక్తులని పల్లకీసేవకై తీసుకెళ్ళేవారు వారు సురక్షకోసం ఉండేవారు. వారికీ మొదటిరోజు అబ్బాయివాళ్లుతన ఇంటిలో మిఠాయిలు తినిపించేవారు. అమ్మాయి తరపున ప్రతిఒక్క రక్షకుడికీ ఒక వెండి నాణెం మరియు ఇత్తడి గ్లాస్/చెంబు ఇచ్చెవారు. ఏ పెదవాళ్లయితే తన బండి మరియు ఎద్దులని తీసుకెళ్లినారో, వారికి కొంత అధికంగా రాశి ఇచ్చెడివారు. పూర్వము అడవులు అధికంగా ఉండేవి. ప్రయాణసాధనాలు లేకుండినవి. ఈవిధంగా ఇదోక సాంప్రదాయం అయిపోయింది. ఆ సమయంలో కరవు ఉండేది. ప్రజలు నిర్ధనులుగా ఉండెవారు. ఎవరైన ధనవంతులు ఒంటరిగా దొరికితే వారిని దోచుకోవడం సాధారణ విషయంగా ఉండేది. ఈ కారణంచేతనే బరాతురూపి సేన యొక్క సాంప్రదాయం మొదలైనది. తరువాత ఇది ఒక ప్రజలు కు చూపించుకోను సంప్రదాయమైపోయింది దాని అవసరం ఇప్పుడు అస్సలు లేదు.

ప్రశ్న:- ధనరాశి మరియు కట్నములు ఇచ్చుట ఏలా ప్రారంభమయింది?

సమాధానము:- దాని మూలం కూడ బరాతు రావడం, కట్నం ఇవ్వడమే. బరాతు తీసుకపోవడానికి అబ్బాయివాళ్ల ద్వారా మిఠాయిలు తినిపించుట. అమ్మాయివాళ్లు కూడ బరాతు కోసం మిఠాయి మరియు డబ్బులు-గ్లాసులు మొదలగునవి ఇవ్వడం కారణంగా ధనరాశి మరియు కట్నం ఇచ్చు సంప్రదాయం ప్రారంభం అయింది. కట్నం ఇచ్చు సమూహంలో గ్రామం మరియు చుట్టుపక్కలకల గ్రామంలోని ప్రేమస్వభావపు వ్యక్తులు ఉంటారు. అమ్మాయి లేదా అబ్బాయి పెళ్లి ఉంటే ఒంటరిగా కుటుంబం ఆ ఖర్చుని భరించే స్థితిలో లేకుండేను. దానికోసం సుమారు వంద లేదా అధికంగా సభ్యులు ఆ సమూహంలో ఉండేవారు. ఎవరైన పిల్లల పెళ్లి పెట్టుకున్నట్లయితే అందరూ సభ్యులు తమ ఆర్థిక స్థితినిబట్టి ధనరాశిని వివాహం చేయు తండ్రికి ఇచ్చేవారు. కొందరు 100రూ॥లు, కొందరు 200రూ॥లు, కొందరు తక్కువ, కొందరు ఎక్కువ, అది ఒకరకంగా ఉచితమైన అప్పుగా ఉండేది. దానిపై వడ్డీ ఇవాల్సిన పనిలేకుండేను. అందరూ ఇచ్చిన రాశిని రాసిపెట్టేవారు. ప్రతిఒక్క సభ్యుడి డైరీలో ప్రతిఒక్క వివాహానికి ఇచ్చిన రాశి వ్రాసిఉండేది. ఈవిధంగా వివాహంచేయు కుటుంబానికీ ధనం సమస్య రాకుండేది.

భాత్=సోదరులు చేసే సహాయం :- భాత్ కూడ ఇదే కోవలోకి వస్తుంది. సోదరి పిల్లల వివాహంలో బట్టలు మరియు నగదు ధనమును ఇవ్వడంను(సోదరుడి ద్వారా చేయబడిన సహాయం) భాత్ అని అంటారు. ఆ ధనం సోదరి తిరిగి చెల్లించాల్సిన అవసరం లేదు. ఏ సోదరికైతే అన్నదమ్ములు లేకుండిరో, వారు ఆ రోజున చాలా దు:ఖితులుగా ఉండేవారు. ఏకాంతంలో కూర్చుని ఏడ్చేవారు.

అమ్మగారిఇంటి సారే:- సంతానం కలిగినపుడు అమ్మగారి ఇంటి తరుపున మాతృత్వం కోసం ఇంటిలో చేసిన ఆవు నెయ్యి, కొంత గౌంద్ (నెయ్యి+పిండి+ అజవాయిన్+మిర్చిల మిశ్రమంను గౌంద్ అంటారు) అనగా బలమైన పదార్థం, నవజాత శిశువుకోసం చిన్న-చిన్న బట్టలు కూడ అమ్మగారు మరియు ఆడబిడ్డల ద్వారా తెబడుతాయి. ఇది సంప్రదాయం, ఆ బట్టలు ఒక సంవత్సరం తరువాత వ్యర్థమవుతాయి.

ఇటువంటి సంప్రదాయాల్ని త్యాగం చేయాలి ఎందుకంటే ఇవన్నీ జీవన ప్రయాణంలో వ్యర్థమైన భారం వంటివి. మీరు మీ బిడ్డలకీ సహాయం చేయగలరు. ఎలాఅంటే ఆవులు-బర్రెలు కొనాలనుకుంటే, బిడ్డ ఆర్థిక పరిస్థితి బాగాలేనట్లయితే ఆమెకు నగదు రూపకంగా సహాయం

చేయవచ్చు. అమ్మాయికీ మీ ఆస్తినుండి వాటా ఇవ్వవచ్చు. ఒకవేళ మీ అమ్మాయి కోరుకుంటే. అమ్మాయి కావాలంటే ధనంను తీసుకోవచ్చు, కానీ తరువాత తిరిగి ఇచ్చేయాలి. పరమాత్మపై విశ్వాసం ఉంచండి. మీ గౌరవం నిలిచి ఉంటుంది.

సమాధానము: వీటన్నింటికి సమాధానం ఏమిటంటే వివాహంను సూక్ష్మవేదానుసారం చేయాలి. మీరు నాలుగు వేదాలు విని యున్నారు:- యజుర్వేదం, ఋగ్వేదం, సామవేదం మరియు అథర్వవేదం. కానీ ఐదవ వేదం సూక్ష్మవేదం ఉంది, ఏదైతే పూర్ణ బ్రహ్మాగారు పృథ్విపై ప్రకటితులై తన ముఖ కమలంనుండి అమృతవాణిద్వారా ప్రసాదించిరి.

నా (రామపాల్‌దాస్‌గారి) అనుయాయులు ఆ ఐదవ వేదం ప్రకారంగానే వివాహం చేసుకుంటారు. అందులో పైన చెప్పిన ఎలాంటి సంప్రదాయం యొక్క అవసరం ఉండదు. వివాహంపై మరియు వేరే కార్యములపై అమ్మాయి-అబ్బాయివాళ్లు ఎలాంటి ఖర్చు చేయాల్సి ఉండదు. కేవలం కన్యాదానం అనగా అమ్మాయినిదానం చేయవలిసి ఉంటుంది. అమ్మాయి తను వేసుకోవడానికి కేవలం నాలుగు డ్రెస్సులు తీసుకెళ్లవచ్చు. శాండిల్ వేసుకుని ఉంటుంది. అంతే. ఏ ఇంటికైతే వెళ్తుందో, ఆ కుటుంబం ఆ అమ్మాయిని తన ఇంటి సభ్యులుగా చూసుకుంటుంది. తన ఇంటి ఆర్థిక స్థితి అనుసారంగా మిగతా సభ్యులతో సమానంగా అన్ని అవసరమైన వస్తువులు అందిస్తారు. అమ్మాయి తల్లి-తండ్రి, అన్న-వదినపై ఎలాంటి భారం అవదు. ఎప్పుడైన తన అమ్మగారింటికి వస్తే ఎలాంటి బట్టలు మరియు నగదు తీసుకోదు. అందువలన అన్న-వదినలకు కూడ ప్రేమ ఉంటుంది. వదినెకు ఆడబిడ్డ అంటే ఇష్టముండదు ఎందుకంటే వచ్చింది ఇక నాలుగు-ఐదువేలు ఖర్చుచేసి పోతుంది అని. కానీ మా అమ్మాయి గౌరవంతో వస్తుంది మరియు గౌరవంతో తిరిగి వెళ్లిపోతుంది. తన అమ్మగారినుండి ఎలాంటి వస్తువు తీసుకోదు. అందువలన ఇరువైపుల ఒకరంటే ఒకరికీ ప్రేమలు ఏల్లప్పుడు ఉంటాయి. భక్తి కూడ మంచిగా అవుతుంది. ఈవిధంగా జీవించు యథార్థమైన మార్గముపై నడిచి మనం శీఘ్రంగా గమ్యంను(మోక్షం) చేరుకోగలము.

ప్రశ్న:- ఎవరికైతే సంతానం ఉండదో, ఆ సంతానంలేనివారిని ఉదయం మరియు శుభకర్మ చేయడానికి వెళ్తున్న సమయంలో ముఖం చూడడం కూడ తప్పుగా భావిస్తారు? ఇలా ఎందుకు?

సమాధానం:- ఇది సంపూర్ణ ఆధ్యాత్మిక జ్ఞాన లోపం వలన ఏర్పడిన తప్పుడు అవగాహన. పాఠకజనులారా! ఇదే పుస్తకంలో పేజి== లో చదవండి ఏమనంటే ఒక వ్యక్తికీ నలుగురు కూమారులుండిరి, ఆయనకీ పక్షవాతం అవుతుంది. ఎవరు సేవ చేయరు. అలాంటి వ్యక్తి దర్శనం మంచిది అంటారు ఎందుకంటే ఆయనకీ సంతానం ఉంది. ఆయన దుర్గతిని చూడడం ఎవరికీ మంచిగా అనిపిస్తుంది?

## కృతఘ్నత పుత్రులు

ఒక వ్యక్తికీ ఇద్దరు కుమారులుండిరి. ఆయన సైన్యంలో పనిచేసి విరమణ పొందిరి. పెన్షను వస్తుండేది. కుమారులిద్దరు వేరుపడినారు. చిన్నోడు తన తల్లిని ఇంటిలో ఉంచుకున్నాడు ఎందుకంటే అతని పిల్లలు చిన్నగా ఉండిరి. అమ్మ పిల్లల బాగోగులు చూసుకోవడానికి కావల్సిఉండేను. పంచుకొనగా పెద్దోడికీ తండ్రి వచ్చినాడు. తండ్రి అనినాడు ఏమనంటే నేను ఎవరి

ఇంటిలో తింటానో వారికే పెన్షన్ డబ్బులు ఇస్తాను. చిన్నోడు అనేవాడు ఏమనంటే సగం-సగం పెన్షను పంచి ఇవ్వమని. తండ్రి దీనికి అంగీకరించపోయేసరికి ఒకరోజు తండ్రి తలపై లాఠీతో కొడతాడు. తండ్రి తక్షణమే చనిపోతాడు. కొడుక్కి జీవిత ఖైదు శిక్ష పడుతుంది. వ్యక్తి పుత్రుడు కలగడం అను కారణంచే అతని దర్శనం శుభముగా భావించేవారు అలాంటిది ఆయనకే అశుభం జరిగినది. ఇప్పుడు ఆధ్యాత్మిక త్రాసులో జోకిచూద్దాం సంతానం లేనివారి దర్శనం శుభమైనదా లేదా అశుభమైనదా? ఎలాఐతే ఇదే పుస్తకంలో పైన స్పష్టం చేయబడినది ఏమిటంటే కుటుంబం సంస్కారంతో తయారవుతుంది. ఎదో ఋణంను తీర్చుకోవడానికి తండ్రి-పుత్రుడు, అమ్మ-నాన్న, సోదరి-సోదరుడు మొదలగు రూపంలో జన్మించి కుటుంబ రూపంలో అట్టహాసంగా ఉంటూ కనిపిస్తుంటారు, కానీ కొందరు యువ స్థితిలోనే చనిపోతారు. కొందరు వివాహం కాగానే చనిపోతారు. వీరంతా వారి ఋణం పూర్తి అవగానే శరీరాన్ని త్యాగం చేసి పోతారు. ఎవరికైతే సంతానం కలగదో, వారికి ఎలాంటి ఇచ్చు-పుచ్చుకొను శేషం లేదన్నమాట. ఒకవేళ పూర్ణ గురువునుండి దీక్ష తీసుకొని భక్తి చేసినట్లయితే వారి వంటి సౌభాగ్యవంతులు ఎవరు ఉండరు. ఒకరు పుట్టారని సంతోషం లేదు, ఒకరు చనిపోయారని దు:ఖం లేదు. ఆ సంతానంలేనివారి దర్శనం అయితే అతి శుభమైనది. ఒకవేళ భక్తి చేయనట్లయితే సంతానం ఉన్నవారైనా, సంతానం లేనివారైనా ఇద్దరు కూడ తమ జీవితాన్ని నష్టపర్చుకున్నట్లే. ఒకవేళ భక్తి చేసినట్లయితే ఇద్దరి దర్శనం కూడ శుభమైనదే.

## సంతానంలేనివారు! జాగ్రత్త

ఏ పుణ్యాత్మలకీ సంతానం కలగదో, ఆధ్యాత్మిక జ్ఞాన లేమి వలన వారకి సంతానం పొందాలని దాహం అలానే ఉంటుంది. దానికోసం ప్రతి సాధ్యమైన ప్రయత్నం చేస్తారు. అయినప్పటికీ ఎవరైన ఇచ్చి-పుచ్చుకొనువారు(సంతానం) లభించనట్లయితే జీవితాంతం సంతాన ప్రాప్తి కాకపోవడం అను దు:ఖమును భరిస్తారు. విశేషించి ఆడవాళ్లకే సంతానం ఉత్పన్నం చేయాలని కోరిక ప్రభలంగా ఉంటుంది. ఆమె తనని గోడ్రాలిగా పిలిపించుకోవాలని అనుకోదు. మంచిగా పరీక్షించి డాక్టరుగారు చెబుతారు ఏమనంటే మీలో గోడ్రాలి ఎలాంటి లక్షణాలు లేవు. అంత భగవంతుడి లీల. కానీ తత్వజ్ఞానహీన స్త్రీ ఈ దాహంతోనే చనిపోతుంది. భక్తి చేయకపోవడం వలన ఆమె తర్వాత జన్మ ఆడకుక్కది అవుతుంది. తరువాత గట్టిగా దూతలు అంటారు ఏమనంటే సోదరిగారు! ఇక సంతానం ఉత్పన్నం చేసి అంతా దాహం/లోపంను తీర్చుకో. ఒక కాన్పులో ఎనిమిది-ఎనిమిది కంటావు. తరువాత రాబోవు జన్మ నీది ఆడపంది అవుతుంది. ఒక కాన్పులో పన్నెండు సంతానంకు జన్మనిస్తావు మరియు ఏడు-ఎనిమిది కాన్పులు కంటావు, సంతానం యొక్క పూర్తి దాహంను తీర్చుకోవడానికి.

హే పుణ్యాత్మ పాఠక సోదరి/సోదరులారు! ఆధ్యాత్మిక జ్ఞానంను తెలుసుకోండి. మానవ జీవనం సఫలం చేసుకోండి. జీవించు మార్గమును ఏర్పర్చుకోండి(బాధలు లేకుండా) అనగా పూర్ణ గురువు ద్వారా దీక్షా తీసుకొని భక్తిచేసి కళ్యాణం చేసుకోండి.

## పెళ్లిలో జ్ఞానహీనులే నృత్యం చేస్తారు

ఒకరోజు సమాచార/వార్తా పత్రికలో చదివినాను రోహతక్ గ్రామ అబ్బాయి భీవాని గ్రామంకు వివాహంకోసం కారులో వెళ్లుచుండేను. ఆయనతోపాటు ఇద్దరు సోదరిమణుల భర్తలు

అనగా బావలు అదే కారులో ప్రయాణిస్తుండిరి. మొదటిరోజు కుటుంబం అంతా ( సోదరిమణులు, తల్లి-తండ్రి, అన్న-వదినెలు, కాకా-కాకీలు) డిజే మ్రోగిస్తూ నృత్యం చేస్తుండిరి. హంగామా చేస్తుండిరి. కాలానౌర్ దగ్గర అబ్బాయి వచ్చుకారు పెద్ద లారీని ఢీకొంది. కారులోని అందరూ చనిపోయారు. పెళ్లికొడుకు చనిపోయాడు, ఇద్దరు సోదరిమణులు విధవా అయ్యిరి. ఒక్క పుత్రుడే ఉండే, సర్వనాశనం అయిపోయింది. ఇక ఎగరండి డిజే పెట్టుకోని. పరమాత్మ భక్తి చేయడం వలన ఇటువంటి సంకటములు తొలిగిపోతాయి. ఇందువలనే నా(రామపాల్‌దాస్ గారి) అనుసరులకీ ఖచ్చితమైన ఆదేశం ఉంది ఏమనంటే పరమాత్మకీ భయపడి కార్యము చేయండి. సామాన్య విధానంతో వివాహం చేసుకోవాలి. ఈ మురికిలోకంలో(కాల్‌లోకంలో) ఒక్క క్షణం కూడ విశ్వసించలేము ఎప్పుడు పిడుగు పడుతుందో ఏమో!

## సంత్‌ల శిక్షణ

ఒక గ్రామస్థుడు మొదటిసారి నానక్‌దేవగారి దగ్గరికి వెళ్లాడు. ఆయన చూశాడు ఏమిటంటే సంత్‌గారు మౌనంగా ఏకాంతంలో కూర్చుని ఉండిరి. (స్మరణ చేస్తుండిరి) ఆ వ్యక్తి సత్‌నామ్-వాహేగురు అనినాడు. శ్రీనానక్ గారు కూడ సమాధానం ఇచ్చిరి. భోజనం చేయించిరి. జ్ఞానవిచారములని వినిపించిరి. ఆ వ్యక్తి వెళ్లిపోయాడు. ఒకరోజు మరల ఆ వ్యక్తియే వచ్చినాడు మరియు అనినాడు మహారాజ్‌గారు! మీరు ఎప్పుడు ఆనందంగా కనిపించరు. కారణం ఏమిటి? సంత్ నానక్‌గారు అంటారు ఏమనంటే:-

నా జానే కాల్ కీ కర్ డారే, కిస్ విధి ఢల్ జా పాసా వే ।
జిన్హాతే సిర్ తే మౌత్ ఖుడకదీ, ఉన్హానుం కేహడా హాంసా వే ॥

భావార్థం:- సంత్ నానక్‌గారు అనిరి ఏమనంటే హే సోదరా! ఈ మృత్యువులోకంలో అన్ని నాశనం అయ్యేవే. తెలియదు ఎవరికీ ఎప్పుడు పోవు సమయం వచ్చునో? ఇందువలన ఎవరి తలపైన మరణం ఉరుముచున్నదో, ఆ వ్యక్తికీ పాడడం-ఆడడం, పరిహాసం-నవ్వు ఎలా మంచిగా అనిపించగలదు? మూర్ఖుడు లేదా మత్తు సేవించు వ్యక్తి ఈ మురికిలోకంలో ఆనందాన్ని జరుపుకుంటాడు. ఎలాఅంటే ఒక వ్యక్తి భార్యకీ పది సంవత్సరాల తరువాత పుత్రుడు కలిగినాడు. అతను జన్మించిన ఆనందంలో లడ్డులు తయారుచేసినారు, బైండ్-బాజా మ్రోగించిరి, హంగామా చేసిరి. తర్వాతి సంవత్సరం జన్మదినం రోజునే మరణించినాడు. ఎక్కడైతే జన్మదిన వేడుక తయారిచేయబడినదో, అక్కడే ఏడుపులు ప్రారంభమయినవి. ఇల్లు నరకం అయింది. ఇక చేసుకోండి వేడుకనీ.

ఆ వ్యక్తి ఈ నిజంను విని కంపించి పోయాడు అనినాడు హే ప్రభు! మీ మాటలు సత్యమైనవి. కానీ మీరు ఎప్పుడుకూడ ఆనందాన్ని జరుపుకోనరా? శ్రీనానక్‌గారు సమాధానం ఇచ్చిరి సంతోషాన్ని జరుపుకుంటాను అని.

సాధ్ మిలే సాడే శాదీ హుందీ, బిఛుడదా దిల్ గీరీ వే ।
అఖదే నానక్ సునో జిహానా, ముశ్కిల్ హాల్ ఫకీరీ వే ॥

భావార్థం:- ఎప్పుడైతే నా శిష్యులు సత్సంగం వినడానికి వస్తారో, వారిని చూసి ఆనందం వేస్తుంది ఎందుకంటే అందరూ భక్తి చేస్తున్నారని. ఎవరును విచిలీతం(వేరు) అవలేదు అని. ఎప్పుడైతే వీరు సత్సంగం తరువాత వెళ్లిపోతారో మౌనం ఆవహిస్తుంది ఎందుకంటే ఎవరైన తలతిరిగినోడు వీరిని భ్రమింపజేసి పరమాత్మ నుండి దూరం చేయడుకదా అని. శ్రీ నానక్‌గారు

అంటారు జ్ఞానహీన సంత్‌లు ఫకీరి అనగా భక్తిని కఠినంగా చేసిఉంచినారు. వారికి పూర్ణ మోక్ష మార్గము తెలియదు, భ్రమింపచేయుటకు గురువులైరి, వారు తియ్య-తియ్యని మాటలు చెప్పి నా భక్తులని కాల్ వలలోకి తీసుకొని పోతారు. ఇందువలన ఎప్పటివరకైతే వారు తిరిగి మరల సత్సంగంలోకి అందరూ రారో అప్పటివరకు నాకు చింత ఉంటూ ఉంటుంది. అందరూ వస్తే నాకు ఆనందం అవుతుంది. కానీ మేము ఎగరడం-పాడడం చేయము, హృదయంలో ఆనందాన్ని అనుభవిస్తాము. మరణాన్ని ఎన్నటికి మరిచిపోము. కబీర్‌గారు అనినారు:-

మౌత్ బిసారీ మూర్ఖా, అచరజ కియా కౌన్ ।
తన మిట్టి మేం మిల్ జాయేగా, జ్యోం ఆటే మే లౌన్ ॥

శబ్దార్థం :- హే మూర్ఖమానవుడా! నీవు ఎలాంటి ఆశ్చర్యం చేసియుంటివి, మృత్యువు ను మరిచిపోయావు. నీశరీరం ఒకరోజు మృత్యువుకు ప్రాప్తంచబడి మట్టిలో కలిసిపోతుంది. నీ పేరు,ఊరు,గుర్తులు మరియు చిహ్నాలు ఏమియు కనిపించవు. ఎలాగైతే కళ్ళ లో ఉప్పు పడితే కనిపించదో.భావార్థం ఏమిటంటే మృత్యువు దినమును మర్చిపోయి మానవులు (స్త్రీ-పురుషులు) స్వార్థంతో తప్పులు చేస్తారు మరియు సంసారంలో చింతలేకుండ ఉంటారు. ఒకవేళ మృత్యువు గుర్తుంటే మానవులు ఎప్పటికి పాపాలు మరియు తప్పులు చేయలేరు.

వేరొక ఉదహరణ:- ఒక సేటు ఒకరోజు ఒక సంత్ ఆశ్రమానికీ వెళ్లాడు. సంత్ కృప వలన అతనికి మంచి లాభం జరిగింది. ఆ సేటు సేపు-సంతరాలు, అరటిపండ్లు పెద్ద సంచి నింపుకొని వెళ్లాడు. సంత్‌గారు వాటిని ఫలముల ప్రసాదం ఉంచు ఒక పెట్టెలో వేసిరి. సేటు రెండు రోజుల తరువాత మరలవెళ్లాడు అప్పుడు ఆ పెట్టె పండ్లతో నిండి ఉంటుంది. కొంత ప్రసాదంను సంత్ భక్తులకీ పంచినారు. కొందరు భక్తులు ఫలప్రసాదంను తెచ్చిరి, వాటిని ఆ పెట్టెలో వేసిరి. సేటు సంత్‌ని అడుగుతారు ఏమనంటే హే మహారాజ్! మీరు పండ్లు ఎందుకు తినరు? సంత్ అనినారు ఏమనంటే నాకు చావు కనిపిస్తుంది. అందుకే తినలేకపోతాను. సేటు అడుగుతారు ఏమనంటే మహారాజ్! ఎప్పుడు వెళ్లుచున్నారు సంసారంనుండి? సంత్ అన్నారు, నేటి నుండి నలభై సంవత్సరాల తరువాత నేను మరణిస్తాను. సేటు అంటాడు, హే మహారాజ్! వాస్తవానికి అందరూ చనిపోవల్సిందే, అలాంటప్పుడు ఎందుకు భయపడడం? ఇది కూడ ఒక విషయమా! ఈవిధంగా ఒక సాధారణ వ్యక్తికూడ భయపడడు. మీరు ఏమి మాట్లాడుచున్నారు? సేటు మరల రెండవ-మూడవ రోజు వచ్చినారు మరియు మరల ఇటులనే మాట్లాడినారు. ఆ నగరం యొక్క రాజు కూడ ఆ సంత్‌గారికి భక్తుడు. సంత్‌గారు రాజుకీ చెప్పిరి ఏమనంటే మీ నగరంలో కిరోడిమాల్ సేటు ఉన్నాడు. చందనం అమ్మే దుకాణం కలదు. అతనికి ఉరి శిక్షను వేయండి మరియు ఒక నెల తరువాత పూర్ణిమ రోజున ఉరితీయు రోజుగా నిర్ణయించండి. కారాగారంలో సేటు ఉండు గదిలో పళ్లతో ఒక పెట్టె నింపి ఉంచండి మరియు పాలతో ఒక కిలోగ్రాము పట్టు పాత్రని నింపి ఉంచండి. తినడానికి ఖీర్, హలవా, పెద్ద పూరి మరియు కూర ఇవ్వండి. రాజు అట్టి ఆజ్ఞని పాలిస్తాడు. కారాగారంలో సేటు బంది అయి ఇరవైరోజులు అవుతాయి. బలహీనంగా అవుతాడు. సంత్‌గారు కారాగారానికి వెళ్తారు. ప్రతి ఒక్క బంది అయినవారిని కలుస్తారు. సేటుని చూసి సంత్‌గారు అడుగుతారు ఏమనంటే ఏ ప్రాంతం వారు? మీ పేరు ఏమిటి? సేటు అంటారు హే మహారాజ్! మీరు నన్ను గుర్తుపట్టలేదా, నేను కిరోడిమాల్‌ను,

చందనం అమ్మే దుకాణం కలవాడను. సంత్‌గారు అనిరి, అరే కిరోడిమాల్! నీవు బలహీనుడిగా ఎలా అయ్యావు? ఏమి తినడం-తాగడం లేదా? అరే! పండ్లతో పెట్టె నిండి ఉంది, పాలతో పాత్ర నిండి వుంది. పల్లెంలో హలవా, ఖీర్ ఉంది. సేటుగారు అన్నారు హే మహారాజ్! ఉరి శిక్షను వినిపించి ఉంచినారు. ఒట్టేసి చెబుతాను నేను నిర్దోషిని. కాపాడండి మహారాజ్. నాకు చిన్న చిన్న పిల్లలున్నారు. సంత్‌గారు అనిరి ఏమనంటే సోదరా! మరణించడం అయితే అందరికీ ఉంది, మరి ఎందుకు భయపడడం. తిని-తాగి సంతోషంగా ఉండు. సేటుగారు సలాఖల నుండి చేతులు బయటకు తీసి పాదాలు పట్టుకొనిరి. అనిరి, కాపాడండి మహారాజ్! ఏమి కూడ తినాలి-తాగాలి అని అనిపించదు. పౌర్ణమి గుర్తుకువస్తే. సంత్ అనినారు, సేటు కిరోడిమాల్! ఎలాఐతే నేడు నీకు పౌర్ణమి రోజు నిశ్చయించిన నీ మృత్యువు కనపడుతుందో, అలానే సాధు-సంత్‌లకీ తమ పౌర్ణమి కనిపిస్తుంది, అది నలభై సంవత్సరాల తరువాతది అయినాకూడ.

మీరు ఆధ్యాత్మిక జ్ఞానహీన ప్రాణులు మస్తీ/వేడుక చేసుకుంటారు మరియు అకస్మాత్తుగా మృత్యువు తీసుకెళ్తుంది. ఏమి చేయలేకపోతారు. ఇలానే నాకు నా మృత్యువు దినం కనిపిస్తుంది. ఏదైతే నలభై సంవత్సరాల తరువాత వస్తుంది. ఈ కారణం చేతనే తినడం-తాగడం సరిగ్గానే తీసుకుంటాను. ఆనందం మనస్సులో ఎన్నటికి రాదు. పరమాత్మ జ్ఞాపకం ఎప్పుడు ఉంటుంది. మీ జ్ఞాన నేత్రములపై అజ్ఞానపు పట్టీ కట్టి ఉంది, ఎదైతే సత్సంగంలో ఇప్పబడుతుంది. దానివలన జీవించు మార్గము లభిస్తుంది. మోక్షం ప్రాప్తిస్తుంది. సంత్‌గారు రాజుకు చెప్పి విడిపించిరి. సేటు నామంను తీసుకొని ఆత్మకళ్యాణం చేసుకొనిరి.

## " వివాహం తరువాతి యాత్రా "

వివాహం తరువాత భార్య-భర్తల కర్తవ్యం ఏమిటంటే ఒకరిపై ఒకరు తమ విశ్వాసంను నిలుపుకోవాలి. భావార్థము ఏమిటంటే ఇద్దరును జతగా-సత్యముగా మర్యాదలో ఉంటూ వ్యవహరించాలి. భర్తకీ గట్టి విశ్వాసం ఉండాలి ఏమనంటే తన భార్య వేరే పురుషుడిని ఎన్నటికి కోరుకోదు, కావాలంటే అతడు ఏంత అందంగా ఉన్నా మరియు ధనవంతుడైనా. ఈ విధంగా భార్యకు కూడ గట్టి విశ్వాసం ఉండాలి ఏమనంటే నా భర్త వేరే ఆడదానితో ప్రభావితమై వేరే పెళ్లి చేసుకోదు, కావల్సివస్తే స్వర్గం నుండి దిగివచ్చిన అప్సరస అయినాకూడ.

⇨ కథ:- ఒక సైన్యపు జవాను ఉండేను. అతని భార్య సతీ అనగా పతివ్రత ఉండేను. ఈ విషయం అతను తన సైన్యపు స్నేహితులకీ చెప్పినాడు. ఈ విషయం రాజు యొక్క మంత్రి అయిన శేర్‌ఖాన్ (ముస్లిం) దగ్గరకు వెళ్లింది. మంత్రి రాజుకు చెప్పి ఇది సత్యమా లేక అసత్యమా పరీక్షించండి అని ప్రార్థన చేసినాడు. రాజు సభా పెట్టించినాడు మరియు ఆ జవాను చాప్‌సింహ్ ఛౌహాన్‌ను పిలిపించాడు. సభలో రాజు అడుగుతాడు ఏమనంటే మీరు అనుచున్నారు ఏమనంటే మీ భార్య పతివ్రత అని, ఆమె వేరే పురుషుడి ఎలాంటి ప్రలోభానికి లోంగిపోదు అని. జవాను చాప్‌సింహ్ అనినాడు ఏమనంటే ఇది వంద శాతం సత్యమే. రాజు అంటాడు ఏమనంటే ఒకవేళ ఇది తప్పని తెలితే? జవాను అంటాడు మీరు ఏ శిక్ష విధించిన, స్వీకరిస్తాను.

మంత్రి శేర్‌ఖాన్ అంటాడు ఏమనంటే రాజుగారు! ఈ పరీక్ష నేను స్వయంగా తీసుకుంటాను. రాజు సరే అని అంటాడు. చాప్‌సింహ్ అంటాడు ఏమనంటే నా వివాహ సమయంలో లభించిన పెళ్లి గుర్తయిన ఒక గుడ్డ (రూమాలు లాంటిది) మరియు పెద్ద కత్తి(చాకు)

నా భార్య ఇవ్వలేదు. ఒకవేళ శేర్‌ఖాన్ ఇవి తీసుకువస్తే నేను ఓడిపోయానని ఒప్పుకుంటాను మరియు నా భార్య శరీరంపైకల ఎదైన గుర్తును చెప్పాలి. నేను అంగీకరిస్తాను ఏమనంటే నా భార్య ధర్మంనుండి పడిపోయిందని.

శేర్‌ఖాన్ చాప్‌సింహ్ ఉండు నగరానికి వెళ్లి ఒక అనైతికస్త్రీతో అంటాడు ఏమనంటే ఒక చాప్‌సింహ్ జవాను భార్య ఉంటుంది. ఆమెతో నన్ను జతచేయించు. నీకు చాలా ధనమును ఇస్తాను. ఆ స్త్రీ అంటుంది ఇది ఏంత ఇచ్చిన కూడ సాధ్యము కాదు. మరల శేర్‌ఖాన్ అంటాడు ఏమనంటే ఎలాచేసి అయిన వాళ్ల ఇంటిలో వివాహం సమయంలో ఇచ్చునటువంటి పెళ్లి గుర్తయిన బట్ట మరియు కత్తిని తీసుకురా, కావాలంటే దొంగలించి తీసుకురా మరియు చాప్‌సింహ్ భార్య సోమవతి యొక్క గుప్తాంగం దగ్గర లేదా శరీరంపై ఎదైన గుర్తు/మచ్చ ఉంటే తెలియజేయ్. ఆ స్త్రీ అతిథిగా చాప్‌సింహ్ నకలీ అత్తగా మారి సోమవతి ఇంటికి పోతుంది. సోమవతి పెళ్లి సమయం మరియు తరువాత చాప్‌సింహ్ అత్తమ్మ వాళ్ల ఇంటికి రాకుండింది. ఆరోగ్యం బాగాలేని కారణంగా వివాహంకు కూడ రాలేకపోయింది. కొన్ని రోజులు ఉండింది. సోమవతిని స్నానం చేస్తూ చూసింది, దగ్గరకు వెళ్లి ఆమె సుందరమైన శరీరంను ప్రశంసిస్తూ క్షుణ్ణంగా చూసింది. సోమవతి గుప్తాంగం దగ్గర పెద్ద పుట్టుమచ్చ ఉండింది. తెలిసిన తరువాత ఆ స్త్రీ బట్ట మరియు కత్తి దొంగిలించి శేర్‌ఖాన్‌కు ఇస్తుంది మరియు శేర్‌ఖాన్ రాజుకు చెబుతాడు ఏమనంటే నేను ఆమెతో సంగమించి వచ్చినాను. ఆమె గుప్తాంగం దగ్గర పుట్టుమచ్చ ఉందని. ఈ వివాహ గుర్తులని పతివ్రత ఎవ్వరికీ ఇవ్వదు. నా ప్రేమలో మరియు ధనప్రలోభంలో నాకు ఇచ్చినది.

రాజు సభ ఏర్పాటు చేశాడు. చాప్‌సింహ్‌ను పిలిపించాడు. అడిగాడు ఈ బట్ట మరియు కత్తి ఎవరిది. చాప్‌సింహ్ పరిశీలించి చూశాడు మరియు తనవే అని ఒప్పుకుటాడు. శేర్‌ఖాన్ అంటాడు ఏమనంటే ఇంకా చెప్పాలా, విను! నీ భార్య కుడివైపు తోడపై గుప్తాంగం దగ్గరగా నల్లని మచ్చ ఉంది. చాప్‌సింహ్ అంటాడు ఇదంతా సత్యమే, కానీ నా భార్య తన ధర్మంనుండి దిగజారదు. రాజు అంటాడు ఏమనంటే నీవు ఇప్పటికీ కూడ అదే పట్టుతో ఉన్నావు, నీవు అబద్ధీకుడవు. నీకు నేటి నుండి నెల తరువాత ఉరిశిక్ష విధించబడుతుంది. నీ చివరి కోరిక ఏమిటో, అది చెప్పు. చాప్‌సింహ్ అంటాడు నేను నా భార్యను కలవాలని అనుకుంటున్నాను. రాజు ఆజ్ఞ ఇచ్చేస్తాడు కలవడానికీ. చాప్‌సింహ్ తన భార్య దగ్గరకీ వెళ్తాడు. ఆమె మోసంచేసిన కారణంగా కొంత తిడుతాడు మరియు చెబుతాడు ఏమనంటే నీ వలన నాకు ఆ రోజున ఉరిశిక్షని వేసినారు. సోమవతి చెబుతుంది ఏమనంటే మీ అత్తమ్మ అని చెప్పి ఒక స్త్రీ వచ్చి ఉండింది. ఆమె నా అంగంపై ఉన్న గుర్తును చూసింది మరియు బట్ట మరియు కత్తి దొంగిలించింది. చాప్‌సింహ్ చెబుతాడు ఏమనంటే శేర్‌ఖాన్ వచ్చియుండేను. అతనే ఈ కుట్ర (షఢ్యంత్రము) ను రచించినాడు. చాప్‌సింహ్ తిరిగి వెళ్లిపోతాడు. ఉరివేసే రోజుకంటే ఒక వారం ముందు సోమవతి రాజుగారి నగరంలో నర్తకీగా మారి వెళ్తుంది. రాజుగారికీ నృత్యం చూపించాలి అని చెబుతుంది. రాజు ఆజ్ఞ ఇచ్చేస్తాడు. అందరూ సభాసభ్యులు ఉపస్థితులై ఉండిరి. మంత్రి శేర్‌ఖాన్ కూడ ఉండేను. నర్తకీ నృత్యంతో రాజు అతి ప్రసన్నుడౌతాడు మరియు నర్తకీతో అంటాడు ఏమనంటే అడుగు, ఎమి కావాలనుకుంటున్నావో, నేను అతి ప్రసన్నంగా ఉన్నాను. నర్తకీ అంటుంది ఏమనంటే ముందు వచనబద్ధులు అవ్వండి, అప్పుడు అడుగుతాను. రాజు అంటాడు, రాజ్యం కాకుండా ఏమైనా అడుగు, నేను మాట ఇస్తున్నాను.

నర్తకీ అంటుంది ఏమనంటే మీ సభలో నా దొంగ ఉన్నాడు. నా ఇంటి నుండి దొంగలించి తీసుకువచ్చినాడు. మంత్రి శేర్‌ఖాన్ అతని పేరు. అతనికి ఉరిశిక్ష విధించండి. రాజు శేర్‌ఖాన్‌నీ అడుగుతాడు ఏమనంటే చెప్పు శేర్‌ఖాన్! ఎంత నిజం ఉంది? శేర్‌ఖాన్ అంటాడు ఏమనంటే హే భగవాన్! నేను ఈరోజుకంటే ముందు ఈ స్త్రీ ముఖం కూడ చూడలేదు.

అప్పుడు సోమవతి అంటుంది ఏమనంటే ఒకవేళ మీరు నా ముఖము కూడ చూడనట్లయితే ఈ బట్ట మరియు కత్తి ఎవరి ఇంటినుండి తీసుకువచ్చితిరి? నేను ఆ చాప్‌సింహ్ యొక్క పతివ్రత భార్యను, ఏవరికైతే నీ అబద్ధం వలన ఉరి వేయబడుచున్నది. చాప్‌సింహ్‌ను పిలిపించిరి. రాజు చాప్‌సింహ్‌కు సగం రాజ్యం ఇచ్చేస్తాడు మరియు క్షమిస్తాడు మరియు మంత్రి శేర్‌ఖాన్‌కీ ఉరిశిక్ష విధిస్తాడు. ధన్యులు ఇటువంటి కూతుళ్లు వారిపై భారత్‌కు గర్వంగా ఉంటుంది.

గరీబదాస్‌గారికి పరమేశ్వర్ కబీర్‌గారు చెప్పినారు ఏమనంటే:-

తురా న తీఖా కుదనా, పురుష్ నహిం రణధీర్ ।
నహి పదమనీ నగర్ మే, యా మోటి తకసీర్ ॥

భావార్థం:- కబీర్‌గారు చెప్పియున్నారు ఏమనంటే గరీబదాస్! ఏ నగరంలో లేదా దేశంలో వేగంగా పరుగెత్తే మరియు ఎత్తుగా దునికే గుర్రం లేదో మరియు నాగరవాసులు శూరవీరులు కారో మరియు ఏ దేశంలో లేదా నగరంలో పద్మిని అనగా పతివ్రత స్త్రీ ఉండనట్లయితే ఇది చాలా పెద్ద లోపము అనగా అతి పెద్ద తప్పు. ఈవిధమైన నైతికతకల స్త్రీ-పురుషులు ఉ ండడం తప్పనిసరి.

★ వివాహం తరువాత అత్తగారింట్లో కొంత మంది అమ్మాయిలు చాలా అలంకరించుకుంటారు. తయారై(సింగారించుకుని) గల్లీలో నడుస్తారు. వింతగా ప్రవర్తిస్తారు. అసహజంగా అనిపించే కొట్టోచ్చే మెరుపుకల వస్త్రములని ధరించి బజారు లేదా పొలానికి లేదా నీళ్లు తీసుకురావడానికి నల్ల లేదా బావి దగ్గరికి వెళ్తారు. వారి ఉద్దేశ్యం ఏమి ఉంటుంది? తన భర్త కాకుండా వేరే పురుషులని తన వైపు ఆకర్షితులుగా చేయడమే అని స్పష్టమవుతుంది. తన అందంను మరియు వైభవాన్ని ప్రదర్శించడం, ఒక మంచి కూతురి-కోడలి లక్షణం కాదు. ఒకవేళ తన భర్తని ప్రసన్నం చేయడం కోసమే ఇలా చేస్తాను అని అంటే అది ఇంటి వరకే పరిమితమైతే మంచిది. కానీ ఇలాంటి లక్షణాలు మనస్సులో దోషాలకీ ప్రతీక అవుతాయి.

సాధారణ వస్త్రములనే ధరించాలి, అవి పిరమైన, అగ్గువైన. సోదరి-కూతురు-కోడలి చూపు ఎదుట **12** ఫిట్‌ల వరకు ఉండాలి. నడుస్తు-కూర్చున్నపుడు, లేస్తున్నప్పుడు గుర్తుంచుకోవాలి ఏమనంటే మనం చేసే పని ఏదైనా,ఏవరికైన ఉత్ప్రేరకంకాకుండా చూసుకోవాలి. ఆడవాళ్ల తప్పుడు విధానాల వలనే లోఫర్ మనుషుల ధైర్యం పెరుగుతుంది. వాళ్లు పరేశాన్ చేస్తారు. మహిళలు నవ్వుతూ-తుల్లుతూ మాట్లాడడం ఉత్ప్రేరకంగా మరియు అసభ్యంగా ఉంటుంది, అది సామజిక చెడు అవుతుంది. ఎలాయితే సోదరి-కూతుళ్లు, కోడలు అనగా యువతులు తమ కుటుంబ సభ్యులతో ఉంటుందో అలాంటి ఆచరణా ఇంటి బయట కూడ ఉండాలి. వారి ప్రశంస సభ్యసమాజం కూడ చేస్తుంది. వేరే యువకులకీ దాని ఉదహరణ చెప్పుచున్నారు. ఒకవేళ పెట్రోలుకీ నిప్పు లభించినట్లయితే అది విస్ఫోటకంగా మారదు.

★ దీనికి వ్యతిరేకంగా పైన చెప్పిన (చెడు)పనులు చేయడం అనేది సమాజాన్ని తగలబెట్టడం లాంటిదే. ఈ విషయం యువతులు-యవకులు ఇద్దరికీ వర్తిస్తుంది.

యవ్వనం బారుదు(పటాకలోని పొడి) లాగా ఉంటుంది. ఒకవేళ ఏదైనా నిప్పురవ్వ అంటినట్లయితే సర్వనాశనం అవుతుంది. ఒకవేళ నిప్పురవ్వ అంటనట్లయితే సంవత్సరాల తరబడి సురక్షితంగా ఉంటుంది.

★ ప్రతిఒక్క పురుషుడు కోరుకుంటాడు ఏమనంటే తన కూతురు–సోదరి–కోడలు మంచి నైతికవిలువలు కలవారిగా ఉండాలని. గ్రామం–నగరంలో ఎవరు అనకూడదు ఏమనంటే వారి వంశం ఇలాంటిదనీ–అలాంటిదనీ.

★ ఎప్పుడైనా మనము ఏవరైన యువతి చూస్తాము మరియు మనస్సులో దోషం ఉత్పన్నం అయితే తక్షణమే ఆలోచన చేయ్యండి ఏమనంటే ఒకవేళ ఏవరైన మన కూతురు, సోదరి, కోడలు విషయంలో తప్పుడు విచారములు చేసి మరియు దుష్కర్మ చేయు ఉద్దేశ్యంతో ఏవో కొన్ని వెకలిచేష్టలు( వ్యంగంగా తన చెడు విచారములను వ్యక్తపరచడం, తప్పుడు సంకేతాలు చేయడం, కళ్లతో సైగలు, వంటి తప్పుడు పనులు) చేస్తే ఎలా అనిపిస్తుంది. సమాధానం స్పష్టమై ఉంది ఏమనంటే కాళ్లు విర్రగోడుతాము. ఏవరైతే బలహీనులో, ఏకాంతంలో కుర్చోని ఏడుస్తారు. ఆ సమయంలో ఆలోచన చేయండి ఏమనంటే:–

జైసా దర్ద అపనే హోవే, ఐసా జాన్ బిరానై ।
జో అపనై సో ఔర్ కై, ఎకై పీడ్ పిఛానై ॥

సమాధానము:– పరమేశ్వర్ కబీర్‌గారు చెప్పినారు ఏమనంటే:–

కబీర్, పరనారీ కో దేఖియే, బహన్–బేటి కే భావ్ ।
కహ్ కబీర్ కామ(సెక్స) నాశ్ కా, యహి సహజ ఉపాయ్ ॥

*యవ్వనస్థులని ఊసిగొలిపే(ప్రేరేపించే) ప్రేరకాలు:–* సినిమాలు, అందులోని నకలీ, తయారుచేయబడిన కథలు మరియు సొగసులు చూపించడం జరుగుతుంది. వాటిని చూసి యువకులు వాటి నకలుచేసి సిగ్గులేనివారిగా అవుతుంటారు. ఏలాంటి పనులు అయితే సినిమాలో చూపించడం జరుగుతుందో, అలాంటి పనులు ఇంటిలో, గల్లీలో లేదా సభ్య సమాజంలో చేయబడవు. అలాంటప్పుడు వాటిని చూసే ఉద్దేశ్యం ఏమి ఉంటుంది? ఏమి ఉండదు. కేవలం సాకు మాత్రమే వినోదమని. ఆ వినోదమే సమాజం నాశనానికి మూల కారణం. నా (లేఖకుడి) అనుసరులు అస్సలు సినిమాలు చూడరు.

అశ్లీల చిత్రాలు, సినిమా పాటలు, నాటకాలు మరియు అశ్లీల చర్చా ఎదైతే పనిపాటలేని యువకులు చేస్తారో, వారి సహవాసంలో మంచి యువకులు కూడ ప్రేరితులై పిచ్చికూతలు కూయడం మొదలేడుతారు. కబీర్ పరమేశ్వరులు చెప్పియున్నారు ఏమనంటే:–

కథా కరో కరతార్ కీ, సునో కథా కరతార్ ।
కామ కథా సునోం నహి, కహ్ కబీర్ విచార్ ॥

భావార్థం:– కబీర్ పరమేశ్వర్‌గారు వివరిస్తునారు ఏమిటంటే వీలుంటే పరమాత్మ మహిమ యొక్క గుణగానం చేయ్యండి లేదా ఎక్కడైన పరమాత్మ చర్చా(కథా) జరుగుతుంటే వెళ్లి వినండి. కామం అనగా అశ్లీల చర్చా ఎప్పటికీ వినకండి. కబీర్‌గారు ఈ విచారములని అనగా అభిప్రాయమును చెప్పిన్నారు.

# " విశేషమైన ఆలోచన"

కామ ప్రక్రియని విశేషమైన వివేకంతో అర్థం చేసుకోండి. భార్య–భర్తల కలయికని సమాజం గౌరవిస్తుంది ఏమనంటే మీరు ఇరువురు కలిసి సంతానం ఉత్పత్తి చేయ్యమని. అందరి తల్లి–తండ్రులు సంతానోత్పత్తి ప్రక్రియా చేసిరి, దానిని సంభోగం అంటారు. దానివలన మీ మరియు మీ సోదరి–సోదరుల జన్మ అయింది. అయితే విచారం చేయండి ఏమనంటే ఈ క్రియా ఏంత పవిత్రమైనది మరియు మంచిది, దానిచే మనకు అమూల్యమైన మానవ శరీరం లభించినది. ఒకరు డాక్టరు అయిరి, ఒకరు సైనికుడు, ఒకరు మంత్రి అయితే ఒకరు ఇంజినీర్ అయిరి. ఒకరు రైతు అయినాడు, అందరికీ అన్నం ఇచ్చినాడు. ఒకరు శ్రామికుడైనాడు, అందరి భవనాలు నిలబెట్టాడు. ఒకరు పనివాడైనాడు. మానవ శరీరంలో మనము భక్తి–దానం–ధర్మం అను కర్మలుచేసి మన జీవాత్మ యొక్క కళ్యాణం చేసుకోగలము. సంభోగ క్రియ అంటే ఇది. దీనిని ఎన్ని పిచ్చికూతలు కూసి, రాగనీ పాడి, సినిమా పాటలు పాడి–వినిపించి మలిన వాసనల రూపం ఇచ్చిన, విషయం మాత్రము ఇంతే. ఇది నాలుగు గోడల మధ్య చేసుకోవడమే సభ్యతా. పశు–పక్షాదులు ప్రత్యుత్పత్తి క్రియ చేస్తాయి, బహిరంగంగా, అది మంచిగా అనిపించదు. మానవుడు సభ్యప్రాణి. అతనికి నాలుగు గోడల మధ్య మరియు మర్యాదలో ఉంటూ సభ్యతని కాపాడుకుంటూ ఉండాలి.

పైన తెలిపిన విచారములు చదివి మీలో ఏవరి సోదరి–కూతురు–కోడలు వైపు చూసిన అశ్లీల భావనలు ఉత్పత్తి కాలేవు. ఈ క్రియనే తాత–నానమ్మ చేసినారు దానివలన మీ తండ్రిగారు జన్మించినారు. తాత–అమ్మమ్మ చేసిరి, దానివలన మీ అమ్మగారు జన్మించారు. ఏ తల్లి–తండ్రులైతే మిముల్ని ఉత్పత్తి చేసినారు, పెంచి–పోషించారు. ఎంత మంచివారు మన తల్లి–తండ్రులు, వారి ఉత్పత్తి కూడ కామ క్రియతో అయినది. అయితే ఇదేమైన అశ్లీలమైనదా? దీనిని సంచార(తిండిదోషంకల)ప్రజలు అశ్లీలంగా ప్రదర్శించి, అశ్లీల రంగు ఇచ్చి సమాజంలో అగ్గిపెడుతారు.

★ దేశ సంవిధానం(రాజ్యాంగం)లో ఒక నియమం ఉంది ఏమనంటే ఒకవేళ ఎవరైన పురుషుడు స్త్రీతో అసభ్యంగా ప్రవర్తిస్తే అతనికి మూడు సంవత్సరాల శిక్ష పడుతుంది. ఒకవేళ ఏదైన మహిళని రేప్(బలత్కారం) చేసినట్లయితే పది సంవత్సరాలు శిక్ష పడుతుంది. చట్టం యొక్క జ్ఞానం ఉండదంవలన మనిషి చెడు–దురాచారములకీ భయపడుతాడు. చట్టం యొక్క జ్ఞానం ఉండడం అనేది ఆవశ్యక్యమైనది కూడ. ఈవిధంగా పాపములు కాల్ బ్రహ్మా చేయిస్తాడు. కాల్ ఎవరు? తెలుసుకోండి సృష్టిరచనా అను అధ్యాయంలో ఇదే పుస్తకంలో === పేజిలో.

★ సినిమాలు చూడవద్దు:– సినిమా అనేది ఒక తయారుచేయబడిన కథ దానిని చూస్తున్న సమయంలో మనం మరిచిపోతాము ఏమిటంటే ఏ పాత్రలైతే కలవో, వారంతా తమ పొట్టకూటికోసం ఈ వ్యాపారం నడిపిస్తున్నారని. కొన్ని కోట్ల రూపాయలు ఒక సినిమాలో పనిచేయడానికీ తీసుకుంటారు. అమాయకపు యువకులు వివేకాన్ని కోల్పోయి వారికి ఫ్యాన్(అభిమానులు) అయిపోతారు. వారు వారి వ్యాపారం నడిపిస్తున్నారు, మీరు మూర్ఖులై సినిమా చూడడంలో డబ్బుని వ్యర్థం చేసుకుంటున్నారు. ఏ హీరో–హీరోయిన్‌కైతే మీరు అభిమానులుగా ఉంటారో, వారింటికి ఒకసారి వెళ్లిచూడండి . వాళ్లు మీకు నీళ్లుకూడ తాగించరు.

ఇక టి-భోజనం అయితే చాలా దూరమైన విషయం. ఆలోచన చేయండి ఏమనంటే నేను లడ్డు తింటూన్నాను మరియు మీరు చూస్తున్నారు. మీరు అంటున్నారు ఏమనంటే వావ్! లడ్డులు చాలా స్టైలుగా తింటున్నాడు. మీకు ఏమి లభించింది? ఈ స్థితియే సినిమా యాక్టరులది మరియు ప్రేక్షకులది.

★ మనం మన ఆలోచనని మార్చుకోవలిసి ఉంది:-

➪ ఎలాఐతే మనం అశ్లీల మూర్తిలు చూస్తామో, అశ్లీలతా ఉత్పన్నం అవుతుంది ఎందుకంటే ఆ ఉత్తేజిత మూర్తి లోపల నిప్పు పెట్టబడినది, పెట్రోలు అంటించబడినది. ఇలాంటి ప్రతిమల్ని నీళ్లలో వేసేయ్యండి.

➪ ఎలాయితే మనం దేశభక్తుల జీవన చరిత్ర చదువుతాము మరియు మూర్తి చూస్తామో, మన లోపల దేశభక్తి ప్రేరణా కలుగుతుంది. అలాంటి ప్రతిమలు ఇంటిలో ఉంటే ఎలాంటి హాని లేదు.

➪ ఒకవేళ మనం సాధు-సంత్-ఫకీరుల మరియు మంచి నైతికతకల నగరవాసుల జీవనాన్ని గురించి చదువుతాము-వింటామో, అన్ని దోషంలు శాంతింపబడి మనం మంచి నాగరీకులగు ఆలోచనలు చేస్తాము. ఇందువలన మనకు సంత్ మరియు సత్సంగం యొక్క అతి ఆవశ్యకత ఉంది, అక్కడైతే మంచి విచారములు/ఆలోచనలు చెప్పబడుతాయి.

➪ మనం మన చిన్నదైన బిడ్డకు స్నానం చేయస్తాము, బట్టలు వేస్తాము. ఈవిధంగా అందరూ చేస్తారు. ఆ అమ్మాయే వివాహం తరువాత అత్తగారింటికీ వెళ్తుంది. వేరేవారి కూతురు మన ఇంటికి కోడలై వస్తుంది. ఇప్పుడు కొత్తగా ఏమి జరిగింది? ఇది పరిశుద్ధమైన ఆలోచనతో ఆలోచించదగిన విషయం. ఈవిధంగా వివేకంతో ఆలోచించడం వలన సంచార (దోషపూరిత) విచారములు తొలగిపోతాయి. సాధు భావంలు ఉత్పన్నం అవుతాయి.

➪ సమాచార/వార్త పత్రికల్లో కూడ ఎలాంటి అశ్లీల ఫోటోలు ప్రచురింపబడుతాయంటే అవి యువకులనీ అసామాన్యంగా చేస్తాయి. లోదుస్తుల ప్రకటనలలో కొందరు అమ్మాయిలైతే అండర్‌వియర్ మరియు జాకీట్‌లు(బ్రా) వేసుకుంటారు, అది చాలా తప్పు. ఈవిధంగానే పురుషులు కూడ అండర్‌వియర్ ప్రకటనలకోసం కేవలం డ్రాయర్ వేసుకొని నిలబడి కనిపిస్తారు, అది మహానీచమైన పని. వీటిని నిలిపివేయాలి. దీనికోసం నాగరిక సంస్థ యొక్క ఆవశ్యకత/అవసరం ఉంది. అది రాజ్యాంగబద్దంగా ఈ ప్రకారమైన అశ్లీలతని నిలిపి వేయడంకోసం పోరాటం చేయాలి మరియు మనిషిని నైతిక, దయా-ధర్మం కలవారిగా తయారుచేయటం కోసం మంచి పుస్తకములు అందుబాటులో ఉంచాలి. సత్సంగం ఏర్పాటు చేయాలి.

➪ మంచి విచారములు విను పిల్లలు సంయమనంతో ఉంటారు. కొందరు అమ్మాయిల భర్తలు వివాహం చేసుకున్న కొన్ని రోజుల తరువాత సైన్యంలో తన డ్యూటీ కోసం వెళ్లిపోతారు. సుమారు 8-9నెలలు వరకు ఇంటికీ రారు. కొందరు ఆడవాళ్ల భర్తలు తమ ఉపాధికోసం విదేశాలకీ వెళ్లిపోతారు మరియు మూడు సంవత్సరాల వరకుకూడ తిరిగి రారు. ఆ బిడ్డలు సంయమనంతో ఉంటారు. వేరే పురుషులని కలలో కూడ చూడరు. వీరు ఉన్నతమైన వంశానికీ చెందిన బిడ్డలు. పురుషులు కూడ ఇన్నిరోజులు సంయమనంతో ఉంటారు. వారు కూడ పెద్ద ఇంటిపిల్లలు. నిజమైన కుటుంబీకులు. ఎవరైతే తిరుగుబోతులు(లోఫర్) ఉంటారో, వాళ్లు ఆడంబరాలు చేస్తునే ఉంటారు. తలపై కొత్త స్టైల్‌తో కటింగు చేయించుకుని నల్లటి అద్దాలు పెట్టుకొని గల్లీలో కుక్కల్లాగా అటు-ఇటు

తిరుగుతూ ఉంటారు. వాళ్లు సంచారులుగా/అనైతికతకలవారిగా ఉంటారు. వాళ్లు ఏదైనా తప్పుచేసి స్థిరపడిన ఇంటిని నాశనం చేస్తారు, ఎందుకంటే వారు ఎవరోఒకరి సోదరి లేదా అమ్మాయిని అది-ఇది అంటారు దానివలన కోట్లాట అవుతుంది. కోట్లాట ఎంత పెద్దదిగా అవుతుందో తెలియదు. ఎవరిదైన హత్య/మరణం కూడ సంభవించవచ్చు. ఆ ఒక్క తిరుగుబోతులు/లోఫర్ రెండు ఇండ్లను నాశనం చేసినాడు. ఇందువలన మీ పిల్లలను బాల్యం నుండియే సత్సంగ వచనాలు వినిపించి ఆలోచనాత్మక మరియు నైతికతకలవారిగా తయారు చేయాలి.

## " నైతికతకలవారి కథ "

సుఖదేవ్ ఋషి ఉండేవారు. వారు శ్రీ వేదవ్యాసుల పుత్రులు. ఒకరోజు వారు దీక్ష తీసుకొని ఉద్దేశ్యంతో రాజా జనకుడి వద్దకు మిథిలా నగరానికీ పోయిరి. రాజా జనకుడు అనిరి ఏమనంటే సుఖదేవ్ రేపు ఉదయం నామం ఇస్తాను. వారు ఉండడానికీ వేరే భవనంలో ఏర్పాటు చేసిరి. ఒక సుందరమైన యువతిని ఋషిగారు సేవలో పరీక్ష తీసుకోను ఉద్దేశ్యంతో పంపించిరి. యువతి సుఖదేవ్‌గారి ఆసనంపై కాళ్లవైపు కూర్చుంది. ఋషిగారు కాళ్లు దగ్గరికీ ముడ్చుకొనిరి. యువతి ఋషిగారికి దగ్గరగా జరగగానే లేచి నిలబడిరి. అనిరి ఏమనంటే హే సోదరి! మీరు మంచి ఇంటి అమ్మాయిగా కనిపిస్తున్నారు. దయతో గదినుండి బయటకు వెళ్లండి, లేదంటే నేనే వెళ్లిపోతాను. అమ్మాయి వెళ్లిపోయింది. రాజా జనకుడుకీ చెప్పింది ఏమనంటే సత్యమైన వ్యక్తి అని. ఇలా-ఇలా జరిగినదని. ఉదయం రాజా జనకుడు ఋషి సుఖదేవ్‌గారిని అడుగుతారు ఏమనంటే మిముల్ని కలవడానికీ స్త్రీ వచ్చియుండేను, మీరు ఆమెను అంగీకరించకుండా మంచి సంయమును ప్రదర్శించారు. మీరు సంయమన వ్యక్తి. ధన్యులు మీ తల్లి-తండ్రి.

⇨ కబీర్ పరమేశ్వరుల విచారములు ఇంతకంటే ఉన్నతమైనవి మరియు శ్రేష్టమైనవి. వారు అంటారు ఋషి సుఖదేవ్‌గారు కూడ ఆత్మజ్ఞాని కాకుండేను, ఎప్పుడైతే యువతి సుఖదేవ్‌గారి మంచంపై/ఆసనంపై కూర్చుండిందో సుఖదేవ్ ఆమెను స్త్రీగా భావించి తన శరీరాన్ని తాకన్నివ్వలేదు మరియు నిలబడి బయటకు వెళ్లడానికి తయారైరి. దీనివలన స్పష్టంగా తెలుస్తున్నదేమిటంటే సుఖదేవ్‌గారికి ఆత్మజ్ఞానం లేకుండేను. ఆలోచన చేయండి ఒకవేళ యువతి స్థానంలో యువకుడు కూర్చుంటే సుఖదేవ్‌గారు ఏమి చేసేవారు? వారు అతనిని క్షేమ సమాచారం అడిగేవారు మరియు అంతేకానీ మంచంను వదిలి నిలబడేవారు కాదు. అనేవారు హే సోదరా! మంచం ఒక్కటే ఉంది, మీరు మంచంపై విశ్రమించండి. నేను కింద నేలపై ఆసీనుడనౌతాను. ఒకవేళ యువకుడు సంస్కారవంతుడైతే అనేవాడు వద్దు ఋషిగారు! మీరు మంచంపై విరాజితులవ్వండి, నేను నేలపై విశ్రమిస్తాను. కానీ యువతి అగు కారణంచేత ఋషి సుఖదేవులకీ కామదోష కారణంచే భయం అనిపించింది.

కబీర్ పరమేశ్వరులు చెప్పినారు ఏమనంటే స్త్రీ మరియు పురుషుడు అనేవి ఆత్మపైన రెండు వస్త్రంల వంటివి. ఎలాయితే గీతా అధ్యాయం 2 శ్లోకం 22లో చెప్పబడినది ఏమనంటే అర్జున్! జీవుడు శరీరాన్ని త్యాగం చేసి, కొత్త శరీరంను ధరిస్తాడు, దీనిని మృత్యువు అంటారు. ఇది ఎలాఅంటే ఎలాయితే మనిషి పాత వస్త్రంను త్యాగంచేసి కొత్తవి వేసుకుంటాడు. ఇందువలనే ఆత్మతత్వాన్ని తెలుసుకో.

ఉదహరణ:- ఒక గ్రామానికీ నాట్యమండలి వచ్చింది. కొన్నిరోజులు నాటకాలు వేసినారు.

పూర్వము నాటకాలలో పురుషులే స్త్రీ వేషం వేసేవారు. ఒక అబ్బాయి తన స్నేహితునితో కలిసి మొదటిసారి నాటకం చూడదానికీ పోయినాడు. నాటకంలో ఒక అబ్బాయికీ అమ్మాయి వస్త్రంలు ధరించి ఉంచిరి. ఛాతీ కూడ యువతిలాగా తయారుచేసి ఉంచిరి. మొదటిసారి వెళ్లిన అబ్బాయి తన మిత్రునితో(అతను చాలా నాటకాలు చూసి ఉండినాడు) అంటాడు ఏమనంటే చూడు! ఎంత అందంగా ఉంది ఆ అమ్మాయి. మిత్రుడన్నాడు అతను అమ్మాయి కాదు అబ్బాయి. కానీ మొదటిసారి వెళ్లిన అబ్బాయి అంగీకరించలేదు. అతనికి మిత్రుని మాటలపై విశ్వాసం కాకుండేను. నాటకం సమాప్తం అయిన తరువాత ఆ నటుడు తను బసచేసే చోటుకీ వెళ్లిపోతాడు. ఇద్దరు అబ్బాయిలు అక్కడికీ వెళ్లుతారు. అమ్మాయి వేశం వేసుకున్న అబ్బాయి తను వేసుకున్న అమ్మాయి వస్త్రంలను తీసి కొక్కెంకు వేస్తాడు. ఛాతీనుండి పెట్టుకున్న దూదిలని తీసి బ్యాగ్‌లో వేసుకుంటాడు. అట్లే స్నానం చేయదానికీ వెళ్లిపోతాడు. ఇది చూచిన తరువాత అబ్బాయికీ విశ్వాసం అవుతుంది వాస్తవంలో అతను అబ్బాయిఅని. తరువాతి రోజున ఆ మొదటి అబ్బాయికీ ఆ అమ్మాయి వేశం వేసుకున్న అబ్బాయిలో అమ్మాయి అను మలినమైన వాసనా హృదయంలో రాలేదు. అతనికీ అబ్బాయే కనిపిస్తుండేను. ఈవిధంగానే ఒకవేళ సుఖదేవ్ ఋషిగారికీ ఆధ్యాత్మ వివేకంతో ఆత్మజ్ఞానం ఉన్నట్లయితే ఆమెను స్త్రీలాగా కాకుండా ఆత్మ రూపంలో పురుషుడిగా భావించి అనేవారు మీరు మంచంపై విరాజీతులవ్వండి, నేను నేలపై విశ్రమిస్తాను. సాధువులు, సంత్, ఫకీర్‌లు ఈ ఆలోచనాత్మక జీవనాన్ని జీవిస్తారు. సాధన చేసి మోక్షంను పొందుతారు.

## "మంచి స్నేహం యొక్క ప్రభావం మరియు ప్రభువు యొక్క విశ్వాసం"

ఒక గ్రామంలో ఒక వ్యక్తి వివాహం అయి పది-పన్నెండు సంవత్సరాలు అయి ఉండేను. సంతానం అవలేదు. అదే గ్రామం బయట సుమారు 2 కి.మీ. దూరంలో ఒక ఆశ్రమం ఉందేను. అందులో ఒక సిద్ధ సంత్ ఉండేవారు. ఆయన గ్రామంనుండి భిక్షని అడుక్కుని తెచ్చుకునేవాడు. దానిని మూడు-నాలుగు లేదా ఎక్కువ రోజులు తినేవాడు. ఒక రోజు సంతానంలేని ఆ వ్యక్తి ఇంటికి సంత్‌గారు భిక్ష తీసుకోవడానికి పోయిరి. భార్యభర్తలిద్దరు ఆ సాధువుగారి చరణాలపై పడి సంతాన ప్రాప్తి కోసం ప్రార్థన చేసిరి. సాధువు అనిరి ఏమనంటే ఒక షరతుపై సంతానం అవగలదు. భార్యభర్తలిద్దరును అనిరి, చెప్పండి అని. సాధువు అనిరి ఏమనంటే మొదటి కాన్పులో పుత్రుడు జన్మిస్తాడు. రెండు సంవత్సరాల తరువాత నాకు ఇవ్వవలిసి ఉంటుంది. అతన్ని నేను ఉత్తరాధికారిగా నియమిస్తాను. మీకు అంగీకారం అయితే చెప్పండి. అతని తరువాత అమ్మాయి పుదుతుంది. తరువాత పుత్రుడు జన్మిస్తాడు. ఇద్దరును ఆ షరతును అంగీకరించిరి. సాధువు ఆశీర్వాదంతో పదవ నెలలోనే కొడుకు జన్మించాడు. రెండు సంవత్సరాలు అయినాకా సాధువుకు అప్పచెప్పుతారు. ఆ సమయంలో మరల స్త్రీ గర్భవతిగా ఉండింది. ఆమె కన్యకీ జన్మనిచ్చింది. తరువాత ఇంకొ పుత్రుడు కూడ జన్మిస్తాడు. ఈ కారణంచేత ఆ సాధువు మహిమా చాలా విస్తరించింది. ఆ ఆశ్రమంలో యువ అమ్మాయిలకీ ప్రవేశం లేకుండేను. ఆ అబ్బాయికీ పదహారు సంవత్సరాల వయస్సు వచ్చాకా ఒకరోజు గురువుగారి ఛాతీలో స్తనం దగ్గర పుందు అవుతుంది. దానివలన సాధువుగారు నొప్పికారణంచే వ్యాకులతతో ఉండసాగిరి. చెట్ల మందులు తయారుచేసుకొని ఆ పుందుపై పెట్టిరి. నాలుగైదు రోజులలో ఆ పుందు పగిలి మంచిగా అయింది. అప్పుడు సాధువు సామాన్యులైరి. కొన్ని రోజుల తరువాత సాధువుకు జ్వరం వచ్చినది. వృద్ధస్థితి

మరియు జ్వరం కారణంగా ఉత్పన్నం అయిన బలహీనత వలన నడిచి తిరగడంలో అసమర్థుడైరి. సాధువు ఆ శిష్యుడినీ ఎప్పుడు ఊరిలోకి భిక్ష తీసుకురావడానికి పంపించ లేకుండిరి. ఎందుకంటే సాధువు ఆలోచించేవారు ఏమనంటే యుక్త వయస్కుడైన అబ్బాయి గ్రామంలోని వేరే అబ్బాయిలతో కలిసి కూర్చొని చెడు సమూహంలో పడి ఎదైన తప్పు చేస్తే ఎలా అని.

వివాహం చేసుకొను ప్రేరణా కలిగితే ఎలా అనుకునేవారు. కానీ ఒక రోజు ఏ దారి లేకపోవడంవలన సాధువు తన శిష్యుడితో అంటారు కుమారా! భీక్షా అడిగి తీసుకురా మరియు గ్రామంలోని మొదటి గల్లీలో నాలుగవ ఇంటినుండి ఏది దొరికితే అది తీసుకురా. ముందుకు వెళ్లకు. అబ్బాయి గురుదేవుల ఆదేశానుసారం ఆ ఇంటి ద్వారం వద్దకు పోయి అంటాడు అలఖ్ నిరంజన్! ఆ ఇంటినుండి ఒక **14**సంవత్సరాల అమ్మాయి భిక్ష వేయడానికి ద్వారం వద్దకు వస్తుంది. ఆ సాధువు అబ్బాయి ఆ అమ్మాయి ఛాతీవైపు చూస్తు ఉండినాడు. అమ్మాయి చూసింది సాధువు దృష్టిలో లోపం ఉందని. అమ్మాయి అంది ఏమనంటే తీసుకోండి భీక్షా బాబా. సాధువు అన్నాడు హే ఒక తల్లికీ కూతురా! నీ ఛాతీపై రెండు పుండ్లు అయినాయి. మీరు ఆశ్రమానికీ రండి. మీ పుండ్లని గురుదేవులు మంచిగా చేస్తారు. హే తల్లికూతురా! మీకు చాలా నొప్పి అవుతుండవచ్చు. మా గురువుగారిని ఒక పుండే చాలా దు:ఖితులుగా చేసి ఉండేను. ఈ విషయం సాధువు అబ్బాయి నుండి విని అమ్మాయి తను అనుకున్నదే నిజమని భావించింది మరియు ఈ సాధువు మంచివాడు కాదని ధృవీకరించుకుంది. అమ్మాయి పెద్ద శబ్దంతో అనసాగింది ఏమనంటే నీ అమ్మ-చెల్లెల పుండ్లు మంచిగా చేసుకో, సిగ్గులేనోడా! నిన్ను చెప్పుతో కొడతాను. ఇలా అని అమ్మాయి తన కాలి చెప్పు తీసుకుంది మరియు అంటుంది వెళ్లిపో ఇక్కడినుండి, మళ్లీ ఎప్పుడు రాకు. గొడవ విని అమ్మాయి తల్లి కూడ తలుపు దగ్గరకు వస్తుంది మరియు అడిగింది అమ్మాయి! ఏమి జరిగిందనీ. అమ్మాయి తల్లితో ఆ సాధువు అన్నదంతా చెబుతుంది. అమ్మ అడిగింది బాబాగారు! ఎక్కడి నుండి వచ్చినారు? సాధువు అబ్బాయి చెబుతాడు ఆ ఆశ్రమం నుండి వచ్చినాను అని. మా గురువుగారు అనారోగ్యంతో ఉన్నారు. నడవలేకుండిరి. ఇందువలనే మొదటిసారి నన్ను భీక్ష తీసుకురావడానికీ పంపించిరి. నేను వారి శిష్యుడను. నేనైతే ఈ సోదరిని అడిగితిని నీ ఛాతీపై రెండు పుండ్లు ఉన్నాయి, చాలా నొప్పిగా ఉండవచ్చు. మా గురువుగారికైతే ఒక్కటే పుండు ఉండేది, రోజంతా నొప్పితో వ్యాకులతతో ఉండేవారు. వారికీ ఔషదులు, మందులు తెలుసు. మీరు గురువుగారి దగ్గరకు వెళ్లి పుండ్లు మంచిగా చేసుకోండి అని. ఆ సాధువు అబ్బాయి ఆ స్త్రీ కుమారుడే, ఎవరినైతే సాధువుకు రెండు సంవత్సరాల వయస్సులో అప్పజెప్పినారు.ఆ అమ్మాయి సాధువు బాబాకీ చెల్లెలవుతుంది. అమ్మ అంటుంది ఏమనంటే ఇతను నీ అన్నయ్య, మేము సాధువుగారికి ఇచ్చి యుంటిమి. ఇతను ఈ జగత్తు యొక్క చెడు విషయాలనుండి కాపాడబడినాడు. ఇతనికీ ఏమియు తెలియదు. ఏ దోషం అయితే నీకు అనిపించిందో, అది నీ సోదరునిలో లేదు. ఇతను స్వచ్ఛమైన ఆత్మభావంతో మాట్లాడినాడు. నీవు ఊరిలోని చంచల యువకుల ఆటపట్టించు విధానంతో ఆలోచన చేసి బెదిరించితివి. అమ్మ అంటుంది ఏమనంటే సాధువుగారు! మా అమ్మాయి ఛాతీపై పుండ్లు లేవు. వాటిని స్తనములు అంటారు. చూడండి! అవే నా ఛాతీ పై కలవు. ఈమెకీ పెళ్లి చేస్తాము. సంతానం అవుతుంది. అప్పుడు వీటి ద్వారా ఈమె పిల్లలు పాలు త్రాగుతారు. సాధువు అబ్బాయి అడుగుతాడు ఏమనంటే హే అమ్మ! ఈమె వివాహం ఎప్పుడు అవుతుంది. ఎప్పుడు ఈమెకు సంతానం కలుగుతుంది. అమ్మ అంటుంది

ఏమనంటే ఇంకా 3–4 సంవత్సరాల తరువాత వివాహం చేస్తాము. తరువాత రెండు–మూడు సంవత్సరాలకీ సంతానం అవుతుంది.

సాధువు అబ్బాయి ఆధ్యాత్మిక దృష్టికోణంతో ఆలోచన చేస్తాడు ఏమనంటే పరమాత్మకీ జన్మించబోవు పిల్లవాని యెడల ఎంత చింత ఉంటుంది. అతను జన్మించుటకు 7–8 సంవత్సరముల పూర్వమే పాలు తాగు వ్యవస్థని చేసి ఉంచినారు. మరి ఆయనే మా తిండి/ఆహారం వ్యవస్థని ఆశ్రమంలో చేయలేదా? మేము గురు–శిష్యులము ఆ పరమాత్మ భరోసతోనే కూర్చుంటాము. నేటి నుండి భిక్ష అడుక్కోవడం బంద్. ఈ ఆలోచన చేస్తునే ఉండినాడు. అమ్మ అడిగింది ఏమనంటే బాబాగారు! ఏమి చింతిస్తున్నారు? సాధువు అన్నాడు ఏమనంటే అమ్మ! చింతా ఇక సమాప్తం. ఇది చెప్పి భీక్షతో పాటు సంచిని విధిలో పారవేసి ఆశ్రమానికీ వట్టి చేతులతో వెళ్తె గురువుగారు అడిగారు భీక్షా ఎందుకు తెలేదని? సంచి ఏవరైనా లాగెసుకున్నారా? అబ్బాయి చెప్పాడు ఏమనంటే గురువుగారు! పరమాత్మ పిల్లవాడు పుట్టుటకు 7–8 సంవత్సరాల పూర్వమే ఆహారపు వ్యవస్థని ఏర్పాటు చేస్తారు అలాంటప్పుడు మన ఆశ్రమంలో చేయదా? తప్పకుండ చేస్తాడు. ఇందువలనే నేను సంచిని విధిలో పడేసి వచ్చితిని. సాధువు అనుకున్నాడు ఏమనంటే వీడు పనిదొంగ, దారిలోనే సంచి పడేసి వచ్చినాడు, ప్రతిరోజు భిక్ష తీసుకురావడానికీ పోవల్సి వస్తుందని. సాధువు ఏమి అనలేదు. ఆలోచించాడు రేపు దు:ఖమో సుఖమో ఎలాగైనా నేనే స్వయంగా వెళ్లి భిక్ష తీసుకువస్తాను.

సాధువు బాలకుడు సంచి మరియు భిక్షని గల్లీలో పడవేసి ఆశ్రమంకు వెళ్లిపోయినాకా పరమాత్మ గ్రామంలోని కొంత వ్యక్తులకు ప్రేరణ ఇచ్చిరి పెద్ద బాబా అనారోగ్యంగా ఉన్నారని. చిన్న బాబానీ ఎవరో ఏమో అన్నారు, ఆయన భిక్ష మరియు సంచి రెండు పడేసి పోయినారు అని. సాధువు ఆకలితో ఉన్నారు, బాలుడు కూడ అన్నంలేక ఉన్నారు. ఈ విచారంచేసి మంచి భోజనం తయారు చేసినారు. ఖీర్ – రొట్టెలు–పప్పు తయారుచేసి మొదట ఒకరు చేరుకొనిరి మరియు సాధువుతో అనిరి ఏమనంటే చిన్నబాబా ఎవరో ఏమో అన్నారని అలిగి భిక్ష తీసుకురాలేదు. సంచి– భిక్ష పడేసి వచ్చినారు. మీరు భోజనం చేయండి. సాధువు అన్నాడు మొదట బాలునికీ తినిపించండి. బాలుడు అంటారు మొదట గురువుగారు తింటారు, తర్వాతే శిష్యుడు. సాధువు భోజనం చేయసాగాడు. ఇంతలో రెండవవాడు హలవా–పూరీ–శనగలకూర తీసుకువచ్చాడు. ఈవిధంగా సుమారు పది మంది ఊరివాళ్లు ఈ విచారమే చేసి భోజనం తీసుకుని ఆశ్రమానికీ వచ్చిరి. శిష్యుడు అన్నాడు ఏమనంటే వాహ్ భగవాన్! మాకు తెలియదు మీరు ఇంత మంచివారని. ఇందువలనే మీ నామం చింత తక్కువ, భోజనం గురించే ఎక్కువ చింత ఉండేది. ఊరివాళ్లు నిర్ణయించుకున్నారు ఏమనంటే ప్రతిరోజు ఒక ఇంటినుండి సాధువుగారికీ భోజనం పంపిచాలని. అలానే చేసిరి.

గుణపాఠం:– ఎలాంటి స్నేహమో, అలాంటి ఫలితము. తన దోషములు ఇతరుల్లో కనిపిస్తాయి. పరమాత్మపై విశ్వాసం లేకుండా భక్తుడు అసంపూర్ణుడు. అడుక్కోని తినడం కూడ శాస్త్రవిరుద్ధమైన పనే ఎందుకంటే ఒకవేళ భక్తుడి శ్రద్ధ మరియు భావనా సత్యమైనదైతే పరమాత్మయే వ్యవస్థ చేసేస్తాడు. కానీ గృహస్థి కర్మ చేస్తూ భోజనం గ్రహించడం సర్వోత్తమమైనది. సాధువు–సంత్‌ల కర్మము సత్సంగం చేయడం, భక్తి చేయడమే. ఒకవేళ సత్యమైన శ్రద్ధతో చేస్తే అతనికి అడుక్కోను అవసరమే రాదు. సంత్ గరీబదాస్‌గారు పరమాత్మ కబీరుగారి ద్వారా ప్రాప్త జ్ఞానంను తన అమృతవాణిలో చెప్పినారు ఏమనంటే :–

" వైరాగ ప్రకరణలోని అంగమునుండి కొన్ని వాణీలు"

గరీబ్, నట పేరణా కాంజర్ సాంశీ మాంగత్ హై భరియారే ।
జాకీ తారీ లాగీ తత్ మేం మోతి దేత్ ఉధారే ॥(3)
గరీబ్, ద్రోపద సూతా కే చీర్ బధాయే బిన్ హి తానే కాతే ।
సకల్ మనోరథ్ పూర్ణ సాహిబ్ తుమ్ క్యోం మాంగన్ జాతే ॥ (2)
గరీబ్, ఆప్ తేం ఆవై రత్న బరాబర్ మాంగ్యా ఆవై లోహా ।
లక్షణ నహి జోగ్ కే జోగి జా బస్యా బన్ ఖోహా ॥(6)
గరీబ్, టుంకా కారణ్ ఫిరై కుకరా (కుత్తా) సతఘర్ ఫిర్ ఆవై ।
యే తో లక్షణ్ నహి జోగ్ కే క్యోం బాణా బిరదల్ జావై ॥(10)
గరీబ్, జినకో ఆత్మజ్ఞాన నహి హై వే మాంగై రే భాయి ।
చావల్ చూన్ ఇకట్టా కరకై బ్యాజ్ బధావైం జాయి ॥(24)
గరీబ్, జో మాంగై సో భడవా కహియే దర్-దర్ ఫిరై అజ్ఞానీ ।
యోగి యోగ్ సంపూర్ణ జిసకా జో మాంగ్ న పీవై పానీ ॥(41)
గరీబ్, కద నారద్ జమాత్ చలాయి వ్యాస్ న టుకడా మాంగ్యా ।
వసీష్ట విశ్వామిత్ర జ్ఞానీ శబ్ద బిహంగమ్ జాగ్యా ॥(50)
గరీబ్, కబీర్ పురుష్ కై బాలద్ ఆయి నౌ లఖ్ బోడి లాహా ।
కేశవ్ సే బణజారే జిస్ కై దేవైం యజ్ఞ జులాహా ॥(55)

**భావార్థం:-** పై వాణీ యొక్క భావార్థం ఏమిటంటే ఎవరైతే సత్యభక్తి శాస్త్రానుకూలంగా చేయరో, వారే సాధువు వేశం ధరించి ఇలా అడుక్కుంటూ తిరుగుతుంటారు. ఎలాయితే కుక్క రొట్టె ముక్కకోసం దెబ్బె ఇండ్లలోకి వెళ్తుంది. ఎలాయితే వేరే జాతులవారు వేరేవేరే ఊళ్లల్లో దేరాలు వేసుకొని రొట్టెకోసం తిరుగుతూ ఉంటారు. ఒకవేళ సాధువు కూడ ఇలానే చేసినట్లయితే అతని సాధనలో లోపం ఉన్నట్టు. పరమేశ్వర్ కబీర్‌గారు తమ రోజువారి నేతపని చేసేవారు మరియు సత్యసాధన కూడ చేసేవారు మరియు సత్సంగం కూడ చేసేవారు. సత్యభక్తి చేయువారికి సహాయం పరమాత్మ ఎలా చేస్తారో, అను ప్రమాణంను స్వయం కబీర్‌గారు ఇచ్చియున్నారు. కథ ఈవిధంగా ఉంది:-

## "కబీర్ పరమేశ్వరుల ద్వారా కాశీ నగరంలో భోజన-భండారా ఇచ్చుట"

**(అనగా ధర్మ యజ్ఞం యొక్క వ్యవస్థని ఏర్పాటు చేయడం)**

శేఖతకీ అందరూ ముస్లింలకీ పెద్దమనిషిగా అనగా పెద్ద ఫీర్‌గా ఉండేను. అతను మొదటినుండి పరమేశ్వర్ కబీర్‌గారి యెడల ఈర్ష్యగా ఉండేవాడు. అందరూ బ్రాహ్మణులు మరియు ముల్లా-ఖాజీలు మరియు శేఖతకీ ఒకచోట కలిసి షడ్యంత్రము(కుట్ర)ను రచించిరి. కబీర్ ధనంలేని వ్యక్తి. ఈయన పేరుపై కాగితాలు పంచండి ఏమనంటే కబీర్‌గారు కాశీలో చాలా పెద్ద సేటు అని. ఆయన పూర్తి చిరునామా కబీర్ స/o నూర్అలీ అంసారీ, నేతపనిచేయువారి కాలనీ, కాశీ నగరం. కబీర్‌గారు మూడు రోజుల ధర్మ భోజన-భండారా చేస్తారు. అందరూ సాధువు సంత్‌లు ఆహ్వానితులే. ప్రతిరోజు ప్రతిసారి భోజనం చేసినవారికి ఒక దుప్పటి(ఆ సమయంలో అన్నింటి కంటే రేటు, మన్నిక ఎక్కువగల), ఒక నాణెము (**10**గ్రాముల బంగారంతో

తయారుచేయబడిన గుండ్రటి నాణెం) దక్షిణగా ఇస్తారు. ప్రతిరోజు ఎవరు ఎన్నిసార్లు భోజనం చేసిన, అన్నిసార్లు కబీర్ వారికి దుప్పటి మరియు నాణెంను దానం చేస్తారు. భోజనంలో లడ్డు, జలేబి, హలవా, ఖీర్, పెరుగుబజ్జీలు, రసగుల్లాలు మొదలగునవి అన్ని ఇష్టపూర్తిగా తినడానికి దొరుకుతాయి. వండనీ పదార్థాలు (పిండి, బియ్యం, పప్పులు మొదలగు వండనివి, నెయ్యి..)కూడ ఇవ్వబడుతాయి. ఒక కాగితమును శేఖతకీ తన పేరుతో మరియు ఢిల్లీ బాద్‌షాహ్ సికందర్‌లోధి పేరుతో కూడ పంపించినాడు. నిర్ణయించబడిన రోజు కంటే ముందు రోజు రాత్రినుండే సాధువు-సంత్‌లు మరియు భక్తులు ఒకటవ్వసాగిరి. తర్వాత రోజున భండారా అయ్యేదుండేను. పరమేశ్వర్ కబీర్‌గారికి సంత్ రవిదాస్‌గారు చెప్పిరి ఏమనంటే మీ పేరుతో పత్రములు తీసుకొని సుమారు **18** లక్షల సాధువు-సంత్ మరియు భక్తులు కాశీ నగరంలోకి వచ్చియున్నారు. భండారా తినడానికి ఆహ్వానీతులుగా ఉన్నారు. కబీర్‌గారు ఇక మీరు కాశీని త్యాగంచేసి వేరే దగ్గరికి వెళ్లాల్సి ఉంటుంది. కబీర్‌గారు అయితే అన్ని తెలిసినవారు. అయినాకూడ అభినయనం చేస్తుండిరి. అనిరి రవిదాస్‌గారు గుడిసేలోపల కూర్చో, గొల్లెం పెట్టెస్కో, వాళ్లకువాళ్లే చూసి వెళ్లిపోతారు. మనం బయటకు రానేరాకూడదు. పరమేశ్వర్ కబీర్‌గారు తన రాజధాని సత్యలోకంలోకి చేరుకొనిరి. అక్కడినుండి తొమ్మిది లక్షల ఎద్దులపై గాడిదలపై పెట్టుమాదిరి పెద్ద సంచిని పెట్టి అందులో వండినటువంటి సామగ్రిని నింపిరి మరియు వండని సామగ్రిని (బియ్యం, పిండి, పప్పు, నెయ్యి... మొదలగునవి) నింపి పృథ్వీపైకి దిగిరి. సత్యలోకం నుండియే సేవాదారులు వచ్చిరి. పరమేశ్వర్ కబీర్‌గారు స్వయంగా బంజారా(వ్యాపారస్థుడి) రూపంను ధరించిరి మరియు తన పేరు కేశవ్ అని చెప్పిరి. ఢిల్లీ రాజైన సికందర్ బాద్‌షాహ్ మరియు అతని ధార్మిక గురు(ఫీర్) శేఖతకీ కూడ వచ్చినాడు. కాశీలో భోజన-భండారా నడుస్తుండేను. అందరికీ ప్రతిఒక్క భోజనం తరువాత ఒక దుప్పటి మరియు ఒక నాణెం(**10**గ్రాముల బంగారం) దక్షిణగా ఇచ్చుచుండిరి. కొందరు మానంతక్కువ సంత్‌లయితే ఒకరోజులో నాలుగు-నాలుగు సార్లు భోజనం చేసి నాలుగుసార్లు దుప్పట్లు మరియు నాణెంలు తీసుకొనసాగిరి. కొంతమంది వండనీ పదార్థాలు కూడ తీసుకుపోసాగిరి.

ఇదంతా చూసి శేఖతకీ అయితే ఏడుపు మోఖం పెట్టుకుంటాడు. సికందర్‌లోధి రాజుతోపాటు ఆ టెంట్‌లోకి, వెళ్లిరి, ఎక్కడైతే కేశవ్ పేరుతో స్వయంగా కబీర్‌గారు వేశంను మార్చుకొని బంజారా( ఆ సమయంలో వ్యాపారస్థులని బంజారా అనేవారు) రూపంలో కూర్చొని ఉండిరి. రాజు సికంధర్‌లోది అడిగాడు ఏమనంటే మీరు ఏవరు? ఏమి పేరు? మీకు కబీర్‌గారికి సంబంధం ఏమిటి? కేశవ రూపంలో కూర్చుండిన పరమాత్మ అనిరి ఏమనంటే నా పేరు కేశవ్. నేను బంజారను. కబీర్‌గారు నాకు ఇరుగుపొరుగు మిత్రులు. నా వద్దకు ఆయన పత్రము వచ్చియుండేను ఏమనంటే ఒక చిన్న భండారా(భోజనం చేయించాల్సిన యోజన) అనగా ధర్మయజ్ఞం చేయవల్సి ఉంది. కొన్ని సామానులు తీసుకురండి. ఆయన ఆదేశంను పాలిస్తూ సేవకుడు హాజరై భండారా నడిపిస్తున్నాడు. శేఖతకీ అయితే గుండేను పట్టుకొని నేలపై కూర్చుండినాడు ఇది విని ఏమనంటే ఒక చిన్న భండారా చేయవలిసి ఉంది, ఎక్కడైతే **18**లక్షల మంది భోజనం చేయడానికి వచ్చిరి. ప్రతిఒక్కరికీ దుప్పటి మరియు నాణెం మరియు పిండి, బియ్యం, పప్పు, నెయ్యి....ఇస్తుండిరి. దీనిని చిన్న భండారా అంటున్నారు. కానీ ఈర్ష్యా అను అగ్నిలో కాలుతూ విశ్రాంతి గృహంలోకి వెళ్లిపోయాడు, ఎక్కడైతే రాజు విశ్రమిస్తారు. సికంధర్‌లోధి కేశవ్‌గారిని అడిగిరి కబీరుగారు ఏందుకు

రాలేదు? కేశవ సమాధానం ఇచ్చిరి ఏమనంటే ఆయన బానిస కూర్చుని ఉన్నాడు, వారికి పనిచేయవల్సిన అవసరం ఏముంది? ఎప్పుడు ఇష్టం కలుగుతుందో, వచ్చెస్తారు. ఈ భండారా అయితే మూడు రోజులు నడవాల్సి ఉంది. సికంధర్‌లోధి ఏనుగుపై కూర్చొని అంగరక్షకులతోపాటు కబీర్‌గారి గుడిసే వద్దకు వెళ్లిరి. ఏనుగు నుండి దిగి రాజు ద్వారం వద్ద నిలబడిరి, అనిరి, హే ప్రభు! దరవాజా తీయండి. మీ కుమారుడు సికంధర్ వచ్చినాడు. కబీర్ పరమేశ్వరులు అనిరి హే రాజన్! కొందరు వ్యక్తులు నా వెనుక పడినారు. ప్రతిరోజు ఎవరో ఒకరు కొత్త షడయంత్రము(కుట్ర) లని రచించి పరేషాన్ చేస్తుండిరి. నేడు అబద్ధపు పత్రములు పంచి లక్షల మందిని పిలిపించిరి. నేను ధనంలేని నేతవాడిని, బట్టలు నేసి కుటుంబాన్ని పోషిస్తున్నాను. నా దగ్గర భోజన-భండారా చేయించడానికి మరియు దక్షిణ ఇచ్చుటకు ధనం లేదు. నేను రాత్రిలో కుటుంబసహితంగా కాశీ నగరంను త్యాగంచేసి దూరంగా ఉండే చోటికి వెళ్లిపోతాను. నేను ద్వారము తెరవను. సికంధర్ సమ్రాట్ అనిరి ఏమనంటే హే సమర్థ పరమాత్మ! నేను మిమ్ముల్ని గుర్తించాను. మీరు నన్ను మోసంచేయలేరు. మీరు మైదానంలోని ఖాళీ ప్రదేశంలో ఏలా భండారా చేస్తున్నారు. మీ మిత్రుడు కేశవ్ వచ్చియున్నారు. అపారమైన ఖాద్య సామాగ్రి తెచ్చియున్నారు. లక్షల ప్రజలు భోజనంచేసి మీ జయ-జయకారాలు చేయుచున్నారు. మీ దర్శనం చేయాలని చూస్తున్నారు. ఒకసారి ద్వారము తెరచి మీ బానిస సికంధర్‌కీ దర్శనం ఇవ్వండి. కబీర్‌గారు సంత్ రవిదాస్‌గారితో అనిరి తెరవండి తలుపులు! తలుపు తెరవగానే సికంధర్ రాజు తన పాదరక్షలు విప్పి మకుటంతోసహా దండవత్ ప్రణామం చేసిరి. తరువాత కాశీలో నడుస్తున్న భోజన భండారాలోకి వెళ్లడానికి ప్రార్థన చేసిరి. ఎప్పుడైతే కబీర్ పరమాత్మ గుడిసేనుండి బయటకు వచ్చినారో, అప్పుడే ఆకాశం నుండి సుందరమైన మకుటం వచ్చింది మరియు పరమాత్మ కబీర్‌గారి శిరస్సుపై సుశోభితమైనది. ఆకాశంనుండి సుగంధిత పుష్పములు కురుస్తుండినవి. రాజు కబీర్ పరమేశ్వరులని ఏనుగుపై ఎక్కుటకు ప్రార్థన చేసిరి. కబీర్‌గారు రవిదాస్‌నీ వెంట తీసుకొనిరి. రాజు, రవిదాస్ మరియు పరమాత్మ కబీర్ ముగ్గురు ఏనుగుపై ఎక్కి భండారా జరుగుతున్న చోటికి వచ్చిరి. అందరికీ కబీర్ సేటును పరిచయం చేసిరి మరియు కేశవ్ రూపంలో స్వయంగా డబల్ రోల్ (ద్విపాత్రాభినయం)చేసి ఉపస్థితులైన సంత్-భక్తులకీ ప్రశ్నోత్తరాలు చేసి సత్సంగం వినిపించిరి, అది ఇరవైనాలుగు గంటలు నడిచింది. ఎంతో లక్షల సంత్‌లు తమ తప్పుడు భక్తిని త్యాగంచేసి కబీర్‌గారినుండి దీక్ష తీసుకొనిరి, తమ ఆత్మకళ్యాణం చెయించుకొనిరి. భండారా అయిపోయినాకా మిగిలినటువంటి సామగ్రి అంతా మరియు టెంట్, ఎద్దులపై వేసి సేవాదారులు నడవసాగిరి, ఆ సమయంలో రాజు సికంధర్‌లోధి మరియు శేఖతకీ, కేశవ్ మరియు కబీర్‌గారు ఒక స్థానంపై నిలబడి ఉండిరి. అన్ని ఎద్దులు మరియు వెంటవచ్చిన సేవకులు, ఎవరైతే వ్యాపారస్థుల వేశంలో ఉండినారో, గంగా నదిని దాటి వెళ్లిపోయిరి. కొంత సమయం తరువాత సికంధర్‌లోధి రాజు కేశవులతో అంటారు ఏమనంటే మీరు వెళ్లండి, మీ ఎద్దులు మరియు మీ తోటివారు వెళ్లుచున్నారు. ఏవైపు అయితే ఎద్దులు మరియు బంజారులు వెళ్లిరో, అటు రాజు చూడగానే ఎవరు లేకుండిరి. ఆశ్చర్యచకితుడై రాజు అడిగినాడు కబీర్‌గారు! ఆ ఎద్దులు మరియు బంజారాలు ఇంత శీఘ్రంగా ఎక్కడికి పోయినారు? ఆ సమయంలో చూస్తు-చూస్తుండగానే కేశవులు కూడ పరమేశ్వర్ కబీర్‌గారి శరీరంలో సమసిపోయిరి. ఒంటరిగా కబీర్‌గారు నిలబడి ఉండినారు. ఇదంతా చూసి రాజు సికంధర్‌లోధి అనినారు ఏమనంటే కబీర్‌గారు! ఇదంతా లీల మీరే చేసితిరి. మీరు స్వయం పరమాత్ములే.

శేఖతకీ శరీరం-మనస్సులో అయితే ఈర్ష్యా అను అగ్ని తగిలింది, అన్నాడు ఏమనంటే ఇలాంటి భండారాలు మేము వంద చేస్తాము. ఇది ఏం భండారా చేసితిరి? మహౌచా(హింది పదం) చేసితిరి.

మహౌచా అని ఆ అనుష్ఠానంను అంటారు, ఏదైతే గురువుద్వారా ఏదైన వృద్ధుడి బాగోగులు చూడడంకోసం చేయబడుతుంది. దానికోసం అన్ని వ్యర్థమైన సామగ్రిని ఉపయోగిస్తారు. జగత్తుకు అంకితం చేయుట అని ఆ అనుష్టానంను అంటారు, ఏదైతే విశేషమైన ఆనంద సందర్భంలో చేయడం జరుగుతుంది, అందులో అనుష్టానంచేయు వ్యక్తి హృదయంతో డబ్బులు ఖర్చుపెడుతాడు. సంత్ గరీబదాస్‌గారు అనినారు ఏమనంటే:-

గరీబ్, కోయి కహ్ జగ జౌనార్ కరి హై, కోయి కహే మహౌఛా ।
బడే బడాయి కియా కరే, గాలీ కాఢే ఔఛా ॥

శబ్దార్థం :- ఆ సభౌజ్ అంటే భోజనం-భండారా ని చూసి చాలా వ్యక్తులు అనియుండిరి ఏమనంటే జగ్ జైనార్ అంటే మనస్పూర్తిగా ధర్మం లో రూపాయలు ఖర్చు చేసి ధర్మకార్యము చేసారు అంటే ధర్మయజ్ఞాం చేసి భోజనం-భండారా తినిపించినారు. ఎవరైతే అహంకారీ దుష్ట వ్యక్తులు ఉ ంటారో, వారు అంటున్నరు ఏమనంటే మహోఛా చేసాడు (ఏదైతే పేద వారితో బలవంతంగా చేసే కార్యక్రమాలు, ఎవరైతే పండితులు, స్వామిజీల ఆదేషానుసారం ) మనస్సు చంపి తక్కువ ఖర్చు చేసి భండరా చేసినారు.

సారాంశం:- కబీర్‌గారు భక్తులకీ ఉదహరణ ఇచ్చియున్నారు ఏమనంటే ఒకవేళ మీరుకూడ నాలాగా సత్యమైన మనస్సుతో భక్తి చేస్తే మరియు నిజాయితీగా మెలిగితే(ప్రవరిస్తే) పరమాత్మ మీకు ఇలాంటి సహాయం చేస్తారు.

భక్తుడే వాస్తవంలో సేటు మరియు ధనవంతుడు. భక్తుడి వద్ద రెండురకాల ధనం ఉ ంటుంది. సంసారంలో ఏదైతే కావాలో ఆ ధనం కూడ భక్తుడి దగ్గర ఉంటుంది మరియు సత్య సాధన రూపి ధనం కూడ భక్తుడి వద్ద ఉంటుంది.

## ఇంకో అద్భుతం ఆ భండారాలో జరిగింది

ఆ ధర్మయజ్ఞం(భండారా) మూడు రోజులు నడిచియుండేను. రోజులో ప్రతిఒక్క వ్యక్తి తక్కువ కాకుండా రెండుసార్లయినా భోజనం చేసేవారు. కొందరైతే మూడు-నాలుగుసార్లు కూడ తినేవారు. ఎందుకంటే ప్రతిఒక్క భోజనం తరువాత దక్షిణగా ఒక దుప్పటి మరియు ఒక నాణెం ఇచ్చేవారు. ఈ ప్రలోభంలో మళ్లీ-మళ్లీ భోజనం చేసేవారు. మూడు రోజులలో 18 లక్షల మంది మలమూత్ర విసర్జన కోసం కాశీ నాలుగువైపుల తెరలు ఏర్పాటు చేసుకొనేవారు. కాశీని మురగబెట్టెవారు. కాశీవాసులు మరియు ఆ 18 లక్షల అతిథులు మరియు ఒక లక్ష సేవాదారులు, ఎవరైతే సతలోకంనుండి వచ్చినారు. ఆ మలమూత్రాల కుప్ప తయారయ్యేది. శ్వాస తీసుకోవడం కూడ దుర్భరం అయ్యేది, కానీ అలా అనిపించలేదు. అందరూ దినంలో రెండు-మూడుసార్లు భోజనం చేసేవారు, కానీ మలవిసర్జనకీ ఒక్కసారి కూడ పోయేవారుకాదు. మూత్రం కూడ చేసేవారుకాదు. ఎంత రుచికరమైన భోజనం అంటే పొట్టనిండ తినుచుండిరి. మొదటికంటే రెట్టింపు భోజనం తినుచుండిరి. వారందరికీ మధ్యరోజు టెన్షన్(చింతా) అవసాగింది, పొట్ట భారీగా లేదు, ఆకలి కూడ సరిగ్గా వేస్తున్నది, రోగగ్రస్థులమైతే కాము కదా! సతలోకం నుండి

వచ్చిన సేవాదారులకీ సమస్య చెప్పితే వారు అనిరి ఏమనంటే ఈ భోజనం ప్రత్యేక ఔషదాలు వేసి తయారుచేసినారు దానివలన ఇది శరీరంలోపే ఇమిడిపోతుంది. మేమైతే ప్రతిరోజు ఇదే భోజనం మా ధర్మయజ్ఞంలో తయారుచేస్తాము, ఇదే తింటాము. మేము ఎప్పుడు మలవిసర్జనకీ వెళ్లము మరియు మూత్రానికీ వెళ్లము, మీరు నిశ్చింతగా ఉండండి. అయినకూడ ఆలోచన చేస్తుండిరి ఏమనంటే అన్నమైతే తింటిమి, కానీ ఎంతోకొంత మలమైతే బయటికి రావాలి కదా అని. వారకీ మలవిసర్జనకీ వెళ్లాలి అని అనిపించింది. అందరూ నగరంనుండి బయటకు వెళ్లిరి. మలవిసర్జనకీ ఏకాంత స్థానంలో కూర్చుండిరి, అప్పుడు గ్యాస్ బయటకు వచ్చింది. పొట్ట తెలికైనది మరియు వాయువు నుండి సుగంధం బయటకు వచ్చినది. ఎలాఅంటే అత్తరు జల్లినట్టు. ఇందంతా చూశాకా అందరికీ సేవాదారులు చెప్పిన మాటపై విశ్వాసం అయింది. అప్పుడు వారి భయం సమాప్తం అయింది, కానీ అయినాకూడ అందరి కళ్లపై అజ్ఞానపు తెరకట్టి ఉండేను. పరమేశ్వరులు కబీర్‌గారిని పరమేశ్వరుడిగా స్వీకరించలేదు.

పురాణాలలో కూడ ప్రస్తావన వస్తుంది అయోధ్య రాజు ఋషభదేవ్‌గారు రాజ్యంను త్యాగంచేసి అడవిలో సాధనా చేసేవారు. వారి భోజనం స్వర్గంనుండి వస్తుండేది. వారి మలం నుండి సుగంధం వస్తుండేది. చుట్టుప్రక్కల ఉన్నటువంటి వ్యక్తులు దీనిని చూసి ఆశ్చర్యచకీతులయ్యేవారు. ఈవిధంగానే సతలోకం యొక్క ఆహారం తినగానే కేవలం సుగంధమే బయటకు వస్తుంది, మలం రాదు. స్వర్గం అయితే సతలోకం యొక్క నకలు మాత్రమే.

ప్రశ్న:- భక్తి చేయడంకోసం ఇల్లు వదిలి వెళ్లడం లేదా ఇంటి వద్దే ఉంటూ భక్తి చేయడం, ఏది శ్రేష్టమైనది?

సమాధానము:- శాస్త్రవిధి ప్రకారం పూర్ణ గురువునుండి దీక్ష తీసుకొని భక్తి మర్యాదతో మెదులుతూ జీవితాంతం సాధన చేస్తే మోక్షం అవుతుంది. ఒకవేళ ఇంటిని త్యాగంచేసి వనంలోకి వెళ్తె భోజనం కోసం మరల గ్రామం లేదా నగరంలోని గృహస్థుల ద్వారం దగ్గరకు వెళ్లవలిసి ఉంటుంది. ఎండ-చలి-వాన నుండి కాపాడుకోవడానికి ఏదో ఒక కుటీరం ఏర్పాటు చేసుకోవలిసి ఉంటుంది. వస్త్రములు కూడ అడుక్కోవలిసి ఉంటుంది. అది మరల ఇల్లు అయిపోయింది. ఇందువలనే ఇంటివద్దే ఉండండి. సత్యసాధనా చేయండి, మోక్షం నిశ్చితమవుతుంది. వివాహం అవచ్చు, అవకపోవచ్చు. ఇద్దరును భక్తిచేసి మోక్షంను పొందగలరు. కొంత మంది అంటారు ఏమనంటే భక్తి బ్రహ్మాచారిగా ఉంటేనే సాధ్యమవుతుంది. దీనికి సమాధానం ఏమిటంటే సత్యసాధనా శాస్త్ర అనుకూలంగా చేసి ఇద్దరును మోక్షప్రాప్తి చేసుకోగలుగుతారు.

ఉదహరణ:- మనం అనుకుంటాం భక్త ధృవుడు మరియు భక్త ప్రహ్లాదుడు ఇద్దరును మోక్షంను పొందినారని. వీరిద్దరు వివాహం చేసుకొనియుండిరి. పిల్లలు కూడ ఉండేను. ప్రహ్లాదుగారి కొడుకు పేరు బైలోచన్ ఉండేను. మనుమడి పేరు రాజు బలి ఉండేను, అతను వంద ధర్మయజ్ఞలు చేసేను. భగవానులు బావనా రూపం ధరించి మూడు అడుగుల భూమిని దక్షిణగా అడిగి ఉండేను. ఎవరైతే అంటారో ఏమనంటే బ్రహ్మాచారి పురుషుడే మోక్షం యొక్క అధికారి అవగలడు, అయితే ఆలోచన చేయండి హిజ్రాలు, నపంసుకుల ఎల్లప్పుడు బ్రహ్మాచారులుగా ఉంటారు, వారైతే ఇంకా ఎక్కువగా అధికారులౌతారు.

సత్యసాధనా చేసి హిజ్రాలు, బ్రహ్మాచారి, గృహస్థులు మరియు స్త్రీలు అందరూ మోక్షంను పొందుతారు. సంత్ గరీబదాస్‌గారు కబీర్‌గారు ఇచ్చిన జ్ఞానంను చెప్పినారు ఏమనంటే:-

గరీబ్, డేరే డాండై ఖుష్ రహెూ, ఖుసరే లంహే నా మోక్ష ।
ధృవ-ప్రహలాద్ పార్ హువే, ఫిర్ డేరే (ఘర్) మేం క్యా దోష్ ॥1
గరీబ్, కేలే కీ కోపీన్ హై, ఫుల్-పాత్-ఫల్ ఖాంయి ।
నర కా ముఖ నహి దేఖతే, బస్తీ నికట్ నహి జాంయి ॥2
గరీబ్, వే జంగల్ కే రోఝ్ హై, జో మనుష్యోం బిదకే జాంహి ।
నిశ్ దిన్ ఫిరో ఉజాడ్ మేం, యుం సాంయి పావై నాహిం ॥3
గరీబ్, గాడి బాహెూ ఘర్ రహెూ, ఖేతి కరో ఖుషహాల్ ।
సాంయి సిర్ పర్ రాఖియే, సహి భక్త హరలాల్ ॥4

**భావార్థం:- వాణీ సంఖ్యా 1 యొక్క భావం పైన చెప్పబడినది.**

**వాణి సంఖ్యా 2-3 యొక్క భావార్థము :- కొంతమంది చెప్పుచుండిరి ఏమనంటే మేము సంత్‌లని వెదకడానికి పర్వతాలలో, అడవుల్లోకీ వెళ్లితిమి. అడవిలో ఒక చోట సాధువు ఉండేవాడు. ఆయన గురించి అక్కడి చుట్టుప్రక్కల ఊరివాళ్లు చెప్పుచుండిరి ఏమనంటే ఆ సాధువు ఒంటిపై అరటిఆకులని గోసి(లంగోటి)రూపంలో కట్టుకుంటాడు మరియు అడవిలోని ఆకులు-ఫలములు-పువ్వులు తింటాడు. గ్రామం దగ్గరగా కూడ రాడు. మనిషి ముఖం కూడ చూడడు. చూడగానే వేగంగా పరుగెత్తి అడవిలోకి వెళ్లిపోతాడు. ప్రజలు అనుచుండిరి ఏమనంటే ఎవరికైన వారి దర్శనం అయితే, అతను ధనవంతుడయ్యేవాడు. మేము కొన్నిరోజులు దర్శనార్థం ఆ అడవిలో పొద్దున వెళ్లేవారము మరియు సాయంత్రం వరకు ఉండేవారము. ఒకరోజు పరుగెత్తగా వీపు-వీపు కనిపించింది. దర్శనం అయ్యేదుంటే ధన్యమయ్యేది. విచారం చేయండి ఇలాంటి వ్యక్తి అపరాధి అవుతాడు, ఎవరైతే పోలీసులనుండి తప్పించుకోవడానికి నాటకం చేస్తునట్టు. సంత్ గరీబదాస్‌గారు ఇలాంటి వ్యక్తికీ నీలపు ఆవు ఉపమానం ఇచ్చిరి, ఏదైతే మనుషులని భయపెడుతూ అటు-ఇటు తిరుగుతూ ఉంటుంది. ఇలాంటి వ్యక్తి కావలిసివస్తే ఉదయం-రాత్రి అడవి-వెలుతురులో తిరిగిన, పరమాత్మ ప్రాప్తి కాజాలదు.**

**వాణి సంఖ్యా 4 యొక్క భావార్థము :-**

గరీబ్, గాడి బాహెూ ఘర్ రహెూ, ఖేతి కరో ఖుషహాల్ ।
సాంయి సిర్ పర్ రాఖియే, సహి భక్త హరలాల్ ॥4

**భావార్థము:-**

## హరలాల్ జాట్ యొక్క కథ

**గ్రామం-బేరి(జిలా-ఇజ్జర్, హరియాణా రాజ్యం) లో ఒక హరలాల్ పేరుగల జాట్(జాట్ అనేది కులం) రైతు ఉండేవాడు. ఆయన ధార్మిక ప్రవృత్తి కలిగి ఉండేవారు. ఆయన కుటుంబ అంతా కూడ ధార్మిక విచారములు చేసేవారిగా ఉండేవారు. భగవాన్ వేశంలో ఒక వ్యక్తి గ్రామంచేరి ధర్మశాలలో ఆగినారు. ఆయన కొన్ని రోజులు సత్సంగం చేసినారు. భక్త హర్‌లాల్ వారి పరిచయం చేసుకొనగా వారికి ఇంటివద్ద ఎవరులేరని తెలిసింది. అమ్మ-నాన్న బాల్యంలోనే మరణించిరి. కీర్తా కోసం ఇల్లు త్యాగం చేసిరి. భక్త హరలాల్‌గారు వారికి నివేదించిరి ఏమనంటే మీరు మా ఇంటి మేడపై ఉండండి. మాకు సంత్ సేవా చేయడానికి దొరుకుతుంది. మీకు భక్తి చేసుకోవడానికీ పూర్తి సమయం దొరుకుతుంది. భగవా వేశధారి సరే అని అనినారు. భక్త హరలాల్‌గారికి**

రెండు ఇండ్లు ఉండేను. ఒకదానిలో ఆడవాళ్లు ఉండేవారు. రెండవది కొంత దూరంలో ఉండేది, అందులో పశువులు కట్టేవారు మరియు పురుషులు ఉండేవారు. దానిని సాయవాను అంటారు. దీనిపైన ఒక చెత్తు(మేడ) ఉండేది. అందులో ఉండటానికీ సాధువును ఆహ్వానించిరి. కుటుంబం మొత్తం ఆయనకు సేవ చేసేవారు. రెండు-మూడు సమయాలు భోజనం పెట్టేవారు. కొన్ని సంవత్సరాల తరువాత ఆ సంత్ శరీరంను త్యాగం చేసి వెళ్లిపోయారు అంటే చనిపోయాడు. ఆయన అంతిమ సంస్కారము చేపించి ఆయన జ్ఞాపికను తన పొలంలో చేపించిరి.

శ్రీ హర్‌లాల్ జాట్‌గారు ఎడ్లబండి ద్వారా వ్యాపారస్థుల సామాను ఒక బజారు(మండి) నుండి వేరే బజారుకు కిరాయికీ జారగొట్టేవారు(పంపిణీ). ఎలాఐతే వర్తమానంలో ట్రక్ లేదా కంటైనర్ మొదలగు వాటితో కిరాయిపై సామానుని ఒక బజారు నుండి వేరే బజారుకు తీసుకువచ్చి-తీసుకుపోతారు. సంవత్సరం **1750** దగ్గరి సమయం ఉండింది. అప్పుడు ఎడ్లబండి ద్వారా చక్కెర, బియ్యం, పిండి, గోధుమలు, జొన్నలు, బెల్లం-బాజరా,, మొదలగు వాటిని కిరాయిపై జారగొట్టేవారు. బేరి నుండి నజఫ్‌గడ్ బజారుకీ వెళ్లు మార్గము గ్రామం ఛూడానీ నుండి వెళు ుండేను. శ్రీ హర్‌లాల్ గారికి ఒక ఎద్దు తెల్లని రంగులో ఉండేది, అది పనిదొంగది. బండికీ కట్టాకా కొంతదూరం నడిచాకా కూర్చుండేది. దానిని కట్టెతో కొట్టి లేపేవాళ్లు. కొంతదూరం నడిచాకా మళ్లీ కూర్చుండేది. ఇది ఇలా జరుగుతూనే ఉంది. ఒకరోజు వేసవికాలంలో ప్రొద్దున సుమారు **4**గంటలకీ శ్రీ హర్‌లాల్‌గారు నజఫ్‌గడ్ బజారులో బండి నింపుకొని తిరిగి వస్తుండిరి. ఛూడానీ గ్రామం దగ్గర ఒక బావికీ కొంత దూరంలో ఆ ఎద్దు కూర్చుండింది. హర్‌లాల్‌గారు దానిని కట్టెతో కొట్టనారంభించిరి, ఆ బావిపై గ్రామం ఛూడానీలోని సంత్ గరీబ్‌దాస్‌గారు స్నానం చేస్తుండిరి. వారు అనిరి ఏమనంటే హే హర్‌లాల్! కొట్టకు, గోధుమలు చాలా ఉన్నవి. సంత్ గరీబదాస్‌గారు కూడ జాట్ రైతులే. సాధారమైన (వేశ-భూష) హరియాణది ఉండేను, ధోతి-కుర్తా ధరించేవారు. హర్‌లాల్‌గారు అనిరి ఏమనంటే సోదరా! ఇది నా రక్తం తాగి ఉంది. సగం మైల్ నడుస్తుంది, కూర్చుంటుంది. సంత్ గరీబదాస్‌గారు ఆ ఎద్దు దగ్గరికీ వెళ్లిరి మరియు దాని చెవిలో ఏదో చెప్పిరి. ఆ సమయంలోనే ఆ తెల్లటి ఎద్దు తక్షణమే నిలబడినది. సంత్ గరీబదాస్‌గారు అనినారు ఏమనంటే ఇక పై ఈ ఎద్దు సక్రమంగా నడుస్తుంది. శ్రీ హర్‌లాల్‌గారికి విశ్వాసం అవలేదు. బండి తీసుకొని బయలుదేరినారు. ఆ తెల్లటి ఎద్దు వేరే ఎడ్లకంటే వేగంగా నడవసాగింది. ఛూడానీ గ్రామం నుండి బేరి వరకు కూడ కూర్చుండకపోయేసరికీ శ్రీ హర్‌లాల్‌గారికి ఆశ్చర్యం మరియు ఆనందం యొక్క అవధులు లేకుండ పోయింది. ఆయన తన ఇంటివారికి ఈ విషయం చెప్పిన వారికి కూడ నమ్మబుద్ధి కాలేదు. దానితరువాత హర్‌లాల్ జాట్ గ్రామం ఛూడానీకి వెళ్లారు. ఆయన ఏమి తప్పుచేసినారంటే ఆ రోజు స్నానం చేసేటప్పుడు పేరు అడగడం మరిచిపోయారు. తిరిగి మరల ఛూడానీ గ్రామానికీ బయలుదేరారు. ఆలోచన చేసిరి బహుశా ప్రతిరోజు అదే సమయానికీ స్నానం చేయడానికి వస్తారు కావచ్చు. ఇందువలనే ఉదయమే **4**గంటలకీ బావి దగ్గరికీ చేరుకునిరి. సంత్‌గరీబదాస్ గారు అడిగిరి ఏమనంటే హే హర్‌లాల్ సోదరా! ఆ ఎద్దు గురించి తెలుసుకోవడానికి వచ్చినావా? హర్‌లాల్‌గారు అనిరి ఏమనంటే మీతో ఏమి దాయబడలేదు. నేను మీద్వారా ఇది తెసుకోవడానికి వచ్చితిని ఏమనంటే మీరు ఏమి మంత్రం చేసినారు? ఆ ఎద్దు మిగతా ఎద్దులకంటే వేగంగా నడుస్తోంది. సంత్ గరీబదాస్‌గారు అడిగిరి ఏమనంటే ఇది చెప్పు, మీ మేడపై ఒక సాధువు ఉండేవాడు, అతని పరిస్థితి ఏమిటి?

నేను ఒకరోజు ఆయన్ని కలిసి వచ్చితిని. ఆ దినం మీరు బండి తీసుకుని ఎక్కడికో పోయి ఉంటిరి. హర్‌లాల్‌గారు అనినారు ఏమనంటే ఆయన నాలుగు సంవత్సరాల క్రితమే శరీరం విడిచి వెళ్లిరి. ఆయన జ్ఞాపికకూడ చేసి ఉంచితిని. సంత్ గరీబదాస్‌గారు అనిరి ఈ తెల్లని ఎద్దుయే ఆ బాబా. నేను ఆయనతో జ్ఞానచర్చా చేసియుటిని. ఆయనకీ వివరించితిని ఏమనంటే మీరు చేసే భక్తి తప్పుఅని. మీరు భక్తి కూడ చేయరు, తింటారు మరియు పడుకుంటారు. పరమాత్మ దర్బారులో ఎప్పుడు లెక్క చూడబడుతుందో, అప్పుడు మీకు తెలుస్తుంది. ఏదైతే తింటున్నారో, అది తిరిగి ఇవ్వాల్సి ఉంటుంది.

గరీబ్, నర సే ఫిర్ పశువా కిజై, గధా–బైల్ బనాయ్ ।
ఛప్పన్ భోగ్ కంహా మన బోరే, కురడి చరనే జాయ్ ॥
గరీబ్, తుమనే ఉస్ దరగాహ్ కా మహల్ న దేఖా । ధర్మరాజ కై తిల్–తిల్ కా లేఖా ॥

కానీ అతను నారాజు అయినాడు మరియు అనినాడు, నీవు గృహస్థుదవు, నేను బాలబ్రహ్మాచారిని. మీరు వెళ్లండి. ఒక సాధువుకు శిక్షణ ఇవ్వడానికీ వచ్చినాడు.

కబీర్, రామ నామ సే ఖిజ్ మరైం, కుష్టి హెూ గల్ జాయ్ ।
శుకర్ హెూకర్ జన్మ లే, నాక్ డుబతా ఖాయ్ ॥

భావార్థము:– కబీర్‌గారు చెప్పినారు ఏమనంటే అభిమాని వ్యక్తి రామ నామ చర్చతో విసిగిపోతాడు. తరువాత కుష్టతాకీ, అనుభవించి చనిపోతాడు. తర్వాతి జన్మ పందిది పొంది మలం తింటాడు. పంది ముక్కు కూడ మలంలో మునిగి ఉంటుంది. ఈవిధమైన కష్టాన్ని ప్రాణి అనుభవిస్తుంది, ఏదైతే భక్తి చేయదో లేదా నకలీ సంత్ అయి ప్రజలలో నకలీ మహిమని తయారుచేస్తారు.

హే హర్‌లాల్! నేను దాని చెవిలో చెప్పితిని ఏమనంటే ఆ రోజు గుర్తుతెచ్చుకో, నేను ఏమి అన్నానో, మీరు అంగీకరించలేదు. హే జీవుడా! మీకు ఈ రైతు యొక్క ఋణంను తీర్చవలిసి ఉంటుంది. దెబ్బలు తిని తీర్చు, లేదా రాజీతో–ఆనందంతో తీర్చు, ఈ భారం నిన్ను విడిచిపెట్టదు. ఆ ఎద్దు శరీరంను ధరించిన నకలీ బాబాకీ విషయం అర్థం అయింది. ఇతను మొదట ఏదో జన్మలో పరమేశ్వరుడి శిష్యుడయ్యి ఉండేను. కానీ తరువాత గిరి పంథలోకి(మార్గము) వెళ్లిఉండేను. ఆ కారణంచే ఇతను సుమార్గమును త్యాగం చేసి జన్మ–మరణ కష్టాన్ని అనుభవిస్తున్నాడు. ఇక ఇతను ఎన్నటికీ కూర్చోడు. హర్‌లాల్‌గారు గరీబదాస్‌గారి చరణాలపై పడిరి మరియు అనిరి హే సంత్ మహారాజ్! నన్ను కూడ మీ శిష్యునిగా చేసుకోండి. నేనైతే ఇంటిని అన్నిటిని త్యాగం చేసి మీతోపాటు ఉంటాను. నా కళ్లు తెరుచుకున్నవి. భక్తి లేకుండా జీవుడు ఎంతో కష్టంను అనుభవిస్తాడు. సంత్‌గరీబదాస్‌గారు ఈ వాణి అనిరి ఏమనంటే:–

గరీబ్, గాడి బాహెూ ఘర్ రహెూ, ఖేతీ కరో ఖుషహాల్ ।
సాంయి సిర్ పర్ రాఖియే, సహి భగత్ హర్‌లాల్ ॥

భావార్థము:– పరమాత్మని పొందడం కోసం ఇంటిని త్యాగం చేయవలిసిన అవసరం లేదు. మీ పొలం పనులు మరియు బండ్లు కిరాయికీ నడుపు పనులు ఆనందంతో చేయ్యండి. ఇంటిలో ఉండండి. పరమాత్మ భక్తి నేను చెబుతానో, అది చేస్తూండండి. మీరు సరియైన భక్తుడు అనిపించుకుంటారు.

గరీబ్, నామ ఉఠత్ నామ బైఠత్, నామ సేవత్ జాగ్ రే ।

నామ ఖాతే నామ పీతే, నామ సేతీ లాగ్ రే ॥

ఈ ప్రమాణమే యజుర్వేదం అధ్యాయం 40 మంత్రం 15లో ఉంది ఏమనంటే:-

వాయు అనిలమ్ అథఇదమ్ అమృతమ్ భస్మన్తమ్ శరీరం ।
ఓం కృతూ స్మర్ కిలవే స్మర్ కృతమ్ స్మర్ ॥

భావార్థము:- సంత్ గరీబదాస్‌గారు చెప్పినారు ఏమనంటే సత్యసాధన యొక్క సత్య మంత్రములను నేను మీకు ఇస్తాను, వాటి జపం తింటూ-తాగుతూ-మెలకువతోఉన్నపుడు అనగా పడుకొని లేవండి, కొంత సమయం జపం చేయండి. పడుకోవడానికీ ముందు కొంత సమయం జపం చేయండి. కూర్చున్నపుడు, తరువాత లేస్తూ పరమాత్మ నామ జపం చేయండి. ఈవిధంగా ఇంటి పని కూడ అవుతుంది, స్మరణ కూడ. గ్రామంలో చూస్తాము ప్రజలు పూర్తిదినము పత్తాలాడుతారు. హుక్కా త్రాగడానికీ సమయానికీ వెళ్తారు. రాజనీతి విషయాలు లేదా ఏదైన వ్యక్తిని నిందా(అవమానించి)చేయు చర్చలో లేదా నాటకం-సినిమా చూడడంలో సమయాన్ని నష్టపరుస్తారు. ఆ సమయాన్ని పరమాత్మ భక్తి మరియు సత్సంగం చర్చా వినుటలో సదూపయోగం చేస్తే మోక్షం సంభవం అవుతుంది.

శ్రీ హర్‌లాల్ జాట్‌గారు దీక్ష తీసుకొని ఇంటికీ వచ్చినారు. ఇంటివాళ్లకీ అంత విషయం చెప్పిరి. ఆ నకలీ బాబా సమాధిని పగులగొట్టి పారేసిరి మరియు కుటుంబం మొత్తాన్ని ఛూడానీకి తీసుకుపోయిరి. సంత్ గరీబదాస్‌గారి నుండి దీక్ష ఇప్పించిరి. తన మరియు తన కుటుంబం యొక్క ఆత్మ కళ్యాణం చేసిరి. సంత్ గరీబదాస్‌గారి ఆదేశంతో ఆ తెల్లని ఎద్దుకీ ఎప్పుడు నాగలి లేదా బండి కట్టలేదు. దానిని అన్ని పశువుల నుండి వేరుగా గదిలో కట్టి మంచి మేత తినిపించిరి. సంత్ గరీబదాస్‌గారు అనినారు ఏమనంటే ఇతను భక్తుడై ఉండేను. కర్మ చెడిపోవడం వలన పశువు అయినాడు. ఇతనిని పని చేయించకండి. ఆ ఎద్దు ఐదు సంవత్సరాలు బతికింది. భక్తుడు హర్‌లాల్‌గారు దానిని భక్తుడిగా భావించి సేవ చేసిరి. పరమాత్మ కబీర్‌గారు తనను మరిచి-తిరిగినా భక్తుడికి పశు జీవనంలో సహాయం చేసిరి. దానికి మళ్లీ ఎప్పుడు మానవ జన్మ దొరుకుతుందో మరియు ఇంకా అతని భాగ్యంలో పూర్ణ గురువు లభిస్తే ముక్తి, లేదంటే మరల 84 లక్షల యోనిల కష్టం తయారుగా ఉంటుంది.

భక్తుడు హర్‌లాల్‌గారి సంతానం బేరిలో నేటికి కూడ ఈ ఘటనకీ సాక్షిగా ఉంది.

## " తంబాకు (పొగ) సేవించుట మహాపాపమైనది "

సంత్ గరీబదాస్‌గారు భక్త హర్‌లాల్‌గారితో అనినారు ఏమనంటే మీరు (ఎవరైతే దీక్ష తీసుకుంటారో) పొగాకుని (హుక్కా, బీడి, సిగరెట్, చీలం మొదలగు వాటిలో వేసి) ఎప్పుడు సేవించకండి మరియు మిగత మత్తు వస్తువుల ప్రయోగం చేయకూడదు. భక్తుడు అనినాడు ఏమనంటే హే మహారాజ్‌గారు! పొగాకు అయితే సుమారు అందరు రైతులు త్రాగుతారు. ఇందులో ఏమి హాని ఉంది?

సమాధానము:- సంత్ గరీబదాస్ గారు చెప్పినారు ఏమనంటే మీరు రామాయణం మరియు మహాభారత్ కథ అయితే విని ఉన్నారు. అందులో హూక్కా సేవనం యొక్క వర్ణన ఎక్కడ లేదు. పొగాకు ఉత్పత్తి ఎలా అయ్యిందో, చెబుతాను విను!

## " పొగాకు ఉత్పత్తి యొక్క కథ "

ఒక ఋషి మరియు ఒక రాజు సడ్డకులు ఉండేవారు. ఒక రోజు రాజుగారి భార్య తన సోదరి అనగా ఋషిగారి భార్య దగ్గరకు సందేశం పంపించింది ఏమనంటే మా ఇంటిలో భోజనానికి రండి. నేను మిమ్ముల్ని కలవాలని అనుకుంటున్నాను, చాలా జ్ఞాపకం వస్తున్నారు. తన సోదరి సందేశాన్ని ఋషిగారి భార్య తన భర్తకీ చెబుతుంది. ఋషిగారు అనిరి సాధుతో స్నేహం అంత మంచిది కాదు. నీ సోదరి వైభవంగా జీవిస్తూ ఉంది. రాజుకీ ధనం మరియు రాజ్యం శక్తి యొక్క అహంకారం ఉంటుంది. వారు మనల్ని అగౌరవపరచడానకీ పిలుస్తున్నారు. ఎందుకంటే తరువాత మనం కూడ అనాల్సి ఉంటుంది ఏమనంటే మీరు కూడ మా ఇంటికీ భోజనానికి రండి అని. మనం వారిలాంటి భోజన–వ్యవస్థని అడవిలో చేయలేము. ఇదంతా రాజుగారి షడయంత్రం. నీ ఎదుట ఆయన గొప్పవాడు మరియు నన్ను పేదవానిగా చిత్రీకరించాలనీ చూస్తున్నాడు. నీవు ఈ ఆలోచనని త్యాగం చేయ్. మనం వెళ్లకపోవడమే హితమైనది. కానీ ఋషిగారి భార్య అంగీకరించలేదు. ఋషి కుటుంబం సమేతంగా అతిథులై రాజుగారి ఇంటికి వెళ్లిరి. రాణి చాలా విలువైన ఆభరణములను వేసుకొని ఉండింది. విలువైన వస్త్రములు ధరించి ఉండేను. ఋషిగారి భార్య మెడలో రామనామ జపం చేయు మాలా మరియు సామాన్య వస్త్రంలు సాధ్వీలాంటివి. వాటిని చూసి దర్బారులోని పనివాళ్లు–అధికారులు నవ్వుచుండిరి. ఇతను రాజు యొక్క సడ్డకుడు. ఎక్కడ రాజుగిరి, ఎక్కడ ఋషిగిరి. ఈ చర్చా ఋషి కుటుంబం వింటూ ఉండేను. భోజనం చేసిన తరువాత ఋషిగారి భార్య కూడ అంది ఏమనంటే మీరు కూడ ఒకరోజున మా ఇంటికీ సపరివారముగా భోజనం చేయడానికి రండి అని.

నిశ్చయించిన రోజున రాజు వేల సైనికులనీ తీసుకొని సపరివారముగా ఋషిగారి కుటీరానికి చేరుకుంటాడు. ఋషిగారు స్వర్గం యొక్క రాజైన ఇంద్రుడిని నివేదించి ఒక కామధేనువును(అన్ని కోరికలు అనగా ఇష్టాలని పూర్తిచేయు ఆవు, దాని హయాంలో(ఎదుట) తిను ఎలాంటి పదార్థము కోరిన లభిస్తుంది, ఇది పురాతన/పౌరాణీక విశ్వాసం) అడిగిరి. దానికీ బదులుగా ఋషిగారు తన పుణ్య కర్మలని సంకల్పం చేసిరి. ఇంద్రుడు ఒక కామధేనువు మరియు ఒక పెద్దదైన టెంట్‌ని పంపించిరి మరియు కొంత మంది సేవదారులనీ కూడ పంపించిరి. టెంట్ లోపలికి ఆవుని విడిచిపెట్టిరి. ఋషి కుటుంబం ఆవుకీ ఆరతీ చేసిరి. తమ కోరికను చెప్పిరి. ఆ సమయంలోనే యాభైఆరు రకాల భోగములు వెండి పెద్ద పల్లెంలలో, పాత్రల్లో స్వర్గంనుండి వచ్చి టెంట్‌లో ఉండసాగినవి. లడ్డు, జిలేబి, కచౌరీ, దహిబజ్జీ, హలవా, ఖీర్, పప్పు, రొట్టెలు మరియు పూరీలు, బొంది, బర్ఫీ, రసగుల్లాలు మొదలగు వాటితో సగం ఎకరం టెంట్ కింద నిండిపోయింది. ఋషిగారు రాజుతో అనిరి ఏమనంటే భోజనం చేయండి. రాజు అగౌరవపరచడానికీ అన్నారు ఏమనంటే నాతోపాటు నా సైన్యం కూడ భోజనం చేస్తుంది. గుర్రానికీ కూడ మేత తినిపించాలి. ఋషిగారు అనిరి ఏమనంటే ప్రభువు కృపతో అన్నింటి వ్యవస్థ అవుతుంది. మొదట మీరు మరియు సేనా భోజనం చేయ్యండి. రాజు లేచి భోజనం చేయు చోటికీ వెళ్లాడు. అక్కడ కూడ సుందరమైన బట్టలు పరిచి ఉండేను. రాజు చూసి ఆశ్చర్యచకీతుడైనాడు. తరువాత వెండి పల్లెములో వివిధ రకాల భోజనాలని తేస్తూ సేవాదారులు ఉంచసాగిరి. అన్నదేవుడిని స్తూతించి ఋషిగారు భోజనం చేయడానికీ ప్రార్థన చేసిరి. రాజు అనుకున్నారు ఏమిటంటే ఇతని ముందు నా భోజన

భండారా ఏమియు లేకుండేను. నేనైతే కేవలం ఋషికుటుంబానికీ మాత్రమే భోజనం చేయించితిని. అదికూడ నాలుగు-ఐదు పదార్థములు తయారు చేయించితిని. రాజు సిగ్గుతో నీళ్లు-నీళ్లు అయిపోయాడు. అన్నంతినేటప్పుడు చాలా ఆందోళనగా(పరేషాన్) ఉండినాడు. ఈర్ష్యా అను అగ్ని రాజుకోసాగింది, అగౌరవంగా భావించిరి. అందరూ సైనికులు తినిరి మరియు విశ్రాంతితీసుకునిరి. రాజు రక్తం మరుగుచుండేను. తన టెంట్‌లోకి వెళ్లి ఋషిని పిలిపించిరి మరియు అడిగిరి ఏమనంటే ఈ భోజనం అడవిలో ఎలా తయారుచేసినారు? ఎలాంటి పొయ్యి మండడంలేదు, ఎలాంటి పాత్రలో వండడం లేదు. ఋషిగారు చెప్పిరి ఏమనంటే నేను నా పుణ్య మరియు భక్తికి బదులుగా స్వర్గం నుండి ఒక ఆవు (అరవుగా)ఉద్దెరకు అడిగితిని. ఆ ఆవు విశేషత ఏమిటంటే మేము ఎంత భోజనం కావాలని అంటే, తక్షణమే ప్రసాదిస్తుంది. రాజు అనిరి ఏమనంటే నా ఎదుట ప్రసాదింపచేయండి అప్పుడు నమ్ముతాను. ఋషి మరియు రాజు టెంట్ ద్వారముపై నిలబడిరి. లోపల కేవలం ఆవు నిలబడి ఉండేను. ద్వారం వైపు ముఖం ఉంది. టెంట్ ఖాళీగా ఉండేను ఎందుకంటే అందరు అన్నం తిని ఉండిరి. మిగిలిన సామానును సేవకులు తీసుకుపోయి ఉండిరి. ఆవుకి ఋషిగారి అనుమతి అవసరం ఉండేను. రాజు అనినాడు ఏమనంటే ఋషిగారు! ఈ ఆవుని నాకు ఇచ్చేయండి. నా దగ్గర చాలా పెద్ద సైన్యం ఉంది. వారి భోజనాన్ని దీనితో తయారుచేయిస్తాను. నీకేం పనికీ వస్తుంది ఇది? ఋషి అనిరి, రాజన్! నేను ఈ ఆవుని అరువుగా తెచ్చుకుంటిని. స్వర్గం నుండి తెప్పించితిని. నేను దీని యజమానిని కాను. నేను మీకు ఇవ్వలేను. రాజు దూరంగా ఉన్న సైనికులతో అనినాడు ఏమనంటే ఈ ఆవును బంధించి తీసుకురండి. ఋషిగారు చూసినారు సద్దకుడి నీతిలో లోపంఉందని. అదే సమయంలో ఋషి ఆవుమాతతో అన్నాడు ఏమనంటే గోమాత! మీరు మీ లోకం, మీ ధని స్వర్గరాజు ఇంద్రుడి వద్దకీ శీఘ్రంగా వెళ్లిపోండి. అదే సమయంలో కామధేనువు టెంట్‌నీ చింపి సక్కగా పైకి ఎగిరింది. రాజు ఆవుని కింద పడగొట్టడానికీ ఆవు కాలిన బాణంతో సంధిస్తాడు. ఆవు కాలునుండి రక్తం రాసాగింది మరియు పృథ్విపై పడింది. ఆవు గాయమైన స్థితిలోనే స్వర్గానికీ వెళ్లిపోయింది. ఎక్కడెక్కడ ఆవు రక్తం పడిందో, అక్కడక్కడ తంబాకు(పొగాకు) ఉద్భవించింది/మొలచింది. తరువాత గింజలు తయారై అనేకమైన మొక్కలు తయారైనవి. సంత్ గరీబదాస్‌గారు అనిరి:-

తమా + ఖు = తమాఖు (తంబాఖు)

ఖు నామ్ ఖున్ కా తమా నామ్ గాయ్ । సౌ బార్ సౌగంధ్ ఇసే న పీంయే-ఖాయ్ ॥

భావార్థము ఏమిటంటే ఫారసీ భాషలో "తమా" అని ఆవుని అంటారు. ఖు = ఖున్ అనగా రక్తంను అంటారు. ఈ తమా(బా)ఖు ఆవు రక్తం నుండి ఉత్పత్తి అయింది. దీనిపైన ఆవు యొక్క వెంట్రుకల మాదిరి రోమాలలాగా ఉంటాయి. హే మానవుడా! నీకు వందసార్లు ఒట్టు, ఈ తమాఖు(తంబాకు=పొగాకు) సేవనం ఏ రూపంలోను చేయకు. తమాఖు సేవనం ఆవు యొక్క రక్తం త్రాగడంతో సమానమైన పాపంను కలిగిస్తుంది. ముస్లిం ధర్మస్థులకీ హిందువులనుండి తెలిసింది ఏమిటంటే తమాఖు ఉత్పత్తి ఇలా జరిగినదని. వారు ఆవు యొక్క రక్తంగా భావించి అన్నం మరియు హుక్కాలో వేసుకొని తాగడం ఆరంభించిరి, ఎందుకంటే తప్పుడు జ్ఞానాధారముగా ముస్లిం సోదరులు ఆవు మాంసంను తినడం ధర్మ ప్రసాదంగా భావిస్తారు. వాస్తవంలో హజరత్ ముహమ్మద్, ఎవరినైతే ముస్లిం ధర్మ మహాత్మగా భావిస్తారో, వారు ఎన్నడు కూడ జీవి మాంసంను తినలేదు.

గరీబ్, నబీ ముహమ్మద్ నమస్కార్ హై, రామ రసూల్ కహాయా ।
ఎక్ లాఖ్ అస్సీ కు సౌగంధ్, జిన్ నహి కరద చలాయా ॥
గరీబ్, అర్స కుర్స పర్ అల్లాహ్ తఖ్త హై, ఖాలిక్ బిన్ నహి ఖాలీ ।
వై పైగంబర్ పాక్ పురుష్ థే, సాహెబ్ కే అబదాలీ ॥

**భావార్థము:- నబీ ముహమ్మద్‌గారైతే ఆదరణీయ మహాపురుషులుండిరి, ఎవరైతే పరమాత్మ సందేశవాహకులుగా ఉండిరి. ఇలాంటి ఒక లక్ష ఎనభైవేల సందేశవాహకులు ముస్లిం ధర్మంలో (బాబా ఆదమ్ నుండి ముహమ్మద్ వరకు) భావింపబడుతారు. వారు అందరు పవిత్ర వ్యక్తులుగా ఉండిరి, వారు పరమాత్మకీ భయపడేవారు. పరమాత్మ కృపాపాత్రులుగా ఉండిరి. తరువాత కొందరు ముల్లా-ఖాజీలు మాంసం తిను సంప్రదాయంను ప్రారంభించిరి. అదే మునుముందు ధార్మికత యొక్క చెడురూపం అయింది. దాని ఆధారంగానే అందరు ముస్లిం సోదరులు పాపంను తింటున్నారు. తరువాత భ్రమిత ముస్లింలు పొగాకు సేవనం(తినడం, హుక్కా తయారుచేసుకొని తాగడం) ప్రారంభంచేసిరి. అమాయకపు హిందూ ధర్మ వ్యక్తులు వారి పాచీకను అర్థం చేసుకోలేదు. వారు చెప్పడం వలన తమాఖు సేవనం వేగంగా ఆరంభించిరి. వర్తమానంలో ఇదైతే పంచాయతీ పాత్రగా తయారైంది, అది చాలా పెద్ద తప్పు. అజ్ఞానపు తెర. దీనిని మరచి కూడ సేవించకూడదు. సంత్ గరీబదాస్‌గారు మరల చెప్పినారు ఏమనంటే హే భక్త హర్‌లాల్‌గారు! ఇంకా విను**

**తమాఖు సేవనం యొక్క పాపములు:-**

గరీబ్, పరద్వారా స్త్రీ కా ఖోలై । సత్తర్ జన్మ అంధా హెూ డోలై ॥1
మదిరా పివై కడవా పానీ । సత్తర్ జన్మ శ్వాన్ కే జానీ ॥2
మాంస ఆహారీ మానవా, ప్రత్యక్ష రాక్షస్ జాన్ । ముఖ దేఖో న తాస్ కా, వో ఫిరై చౌరాసీ ఖాన్ ॥3
సూరాపాన్ మధ్య మాంసాహారీ । గమన్ కరై భోగై పర నారీ ॥4
సత్తర్ జన్మ కటత్ హై శీశం । సాక్షి సాహెబ్ హై జగదీశం ॥5
సౌ నారీ జారీ కరై, సురాపాన్ సౌ బార్ । ఎక్ చిలమ్ హుక్కా భరై, డుబై కాలీ ధార్ ॥6
హుక్కా హరదమ్ పీవతే, లాల్ మిలాంవే ధుర్ । ఇసమేం సంశయ్ హై నహిం, జన్మ పీఛలే సుఅర్ ॥7

**పై వాణుల భావార్థము:-**

**వాణి సంఖ్య 1లో చెప్పబడినది ఏమిటంటే ఏ వ్యక్తి అయితే వేరే స్త్రీతో అక్రమ సంబంధం పెట్టుకుంటాడో, ఆ పాప కారణంచే అతను డెభై జన్మలు గుడ్డివాడిగా పొందుతాడు. గుడ్డి గాడిదగా, గుడ్డి ఎద్దుగా, గుడ్డి మనిషిగా లేదా గుడ్డి స్త్రీగా వెనువెంటనే డెభై జన్మలలో కష్టాన్ని అనుభవిస్తాడు.**

**వాణి సంఖ్య 2:- చేదు మద్యం రూపంలోగల నీటిని ఎవరైతే తాగుతారో, అతను ఆ పాపకారణంచే డెభై జన్మల వరకు కుక్క జన్మని పొంది కష్టాలనీ అనుభవిస్తాడు. మురికి మోరీల్లలోని మురికి నీరు త్రాగుతాడు. రొట్టె దొరక్కపోవడం వలన మలం తింటాడు.**

**వాణి సంఖ్య 3 :- ఏ వ్యక్తులైతే మాంసం తింటారో, వారు స్పష్టమైన రాక్షసులే. వారి ముఖం కూడ చూడకూడదు. అనగా వారితోపాటు ఉండడం వలన మిగతావారికీ కూడ మాంసం తినే అలవాటు అవగలదు. ఇందువలన వారినుండి కాపాడుకోండి. అతనైతే 84 లక్షల యోనిలయందు తిరుగుతాడు.**

**వాణి సంఖ్య 4-5 :- (సురా) మద్యం (పాన్) తాగువారు మరియు పరస్త్రీని**

అనుభవించేవారు, మాంసం తినేవారికి వేరే పాపకర్మలు కూడ అనుభవించాల్సి ఉంటుంది. వారి డెభ్భై జన్మల వరకు మానవుడు లేదా మేక, దున్నపోతు లేదా కోడి మొదలగు జీవనాలలో తల కోసేస్తారు. ఈ విషయాన్ని నేను పరమాత్మనీ సాక్షిగా ఉంచుకొని చెబుతున్నాను, సత్యముగా భావించండి.

వాణి సంఖ్య **6** :- ఒక చీలమును నింపి హుక్కా పీల్చేవానికి ఇవ్వడం వలన ఇచ్చేవారికి కలుగు పాపముల గురించి వినండి. ఒకసారి పరస్త్రీతో కలిసేవారు, ఒకసారి మద్యం తాగెవారు, ఒకసారి మాంసం తినేవారు పాపం వలన పై కష్టాలని అనుభవిస్తాడు. వంద స్త్రీలను అనుభవించి మరియు వందసార్లు మద్యం త్రాగే, అతనికి ఏ పాపం అయితే తాకుతుందో, ఆ పాపమే ఒక చీలము నింపి హుక్కా తాగేవానికి, ఇచ్చేవానికి తగులుతుంది. ఆలోచన చేయండి పొగాకు సేవనం (హుక్కాలో, బీడి, సిగరేట్‌లో తాగేవారికి, తినేవారు) చేయువారికి ఎంతపాపం తగులుతుంది? ఇందువలన పైన తెలిపిన అన్ని పదార్థముల సేవనం ఎన్నటికి చేయకండి.

వాణి సంఖ్య **7** :- సమాజంలోని వ్యక్తులని చూసి కొంతమంది హుక్కా లేదా వేరే మత్తు పదార్థలు సేవించడం జరుగుతుంది. ఒకవేళ సత్సంగం విని చెడును త్యాగం చేస్తారో,ఆ జీవులు గత జన్మలో కూడ మనుషులుగా ఉండిరి. వారిలో మత్తు యొక్క తీవ్రమైన అలవాటు ఉండదు. కానీ ఏవరైతే మాటి-మాటికీ సత్సంగం విని కూడ తంబాకు మొదలగు మత్తు త్యాగం చేయలేరో, వారు గత జన్మలో పంది శరీరంలో ఉండిరి. పంది శరీరంలో చెడువాసన పీల్చడం(సేవనం) వలన తంబాకు చెడువాసన త్రాగుట-పీల్చుట యొక్క తీవ్రమైన అలవాటు అవుతుంది. వారు శీఘ్రంగా హుక్కా లేదా వేరే మత్తు చేయలేకపోతారు. వారు తమ అమూల్యమైన మానవ శరీర రూపి జీవితాన్ని మట్టిలో కలుపుచుండిరి. వారికి అధికంగా సత్సంగం వినమని సలహా ఇవ్వబడుచున్నది. నిరాశ చెందకండి. సత్యమైన మనస్సుతో పరమాత్మ కబీర్‌గారితో మత్తు విడిచిపెట్టుటకు ప్రార్థన చేయడం వలన అన్ని మత్తులు విడిచిపోతాయి.

## " పొగాకు(తంబాకు) విషయంలో వేరే విచారములు "

**తంబాకు అనగా హుక్కా త్రాగువారి స్థితి చెప్పబడినది ఏమనంటే :-**
**(సంత్ గరీబదాస్‌గారి గ్రంథంలో 'అథ తమాఖు కీ బైంత్ ' పేరుకల అధ్యాయంలో)**

పిత్‌భాయి ఖాంసీ నిబాసీ నీబాస్ । కఫ్ దల్ కలేజా లియా హై గిరాస్ ॥
కాలా తమాఖు అరూ గోరా పివాక్ । దస్ బీస్ లంగర్ జహాం బైఠే గుటాక్ ॥
బాజే నై గుడ్ గుడ్ అరూ హుక్కే హజుమ్ । కోరే కుబుద్ధి బీసా హై న సుమ్ ॥
బాంకీ పగడి అరూ బాంకీ హి నై ఖుద్ దుబై అరూ దుబోఏ హై కై ॥
గుటాకడ్ అటాకడ్ మటాకడ్ లహూర్ । ఎక్ బేరైగా అడకర్ ఎక్ బేరైగా దూర్ ॥
పీవై తమాఖు పడై కర్మ మార్ । అమలీ కే ముఖ మేం ముత్ర కీ ధార్ ॥
కడవా హి కడవా తు కరతా హమేశా । కడవా హీ లే ప్యారే కడవా హి పేశ్ ॥
కామి క్రోధి తుం లోభి లబుట్ । బచన్ మాన్ మేరా ధుంమా న ఘుంట్ ॥
హుక్కా హరామీ గులామీ గులామ్ । ధనీ కే సరే మేం న పహుంచే అలామ్ ॥
పామర్ పరమ ధామ్ జాతే న కోయి । ఝురే అమల్ పర్ దయి జాన్ ఖోయి ॥
మురదా మజావర్ హరామీ హరామ్ । పివైం తమాఖు సో ఇంద్రి కే గులామ్ ॥

అజ్ఞాన నింద్ న సో ఉర్ జాగ్, పివైం తమాఖు గఎ ఫుటి భాగ్ ॥
భాంగ్ తమాఖు పివైం హి, సురాపాన్ సే హేత్ । గోసత్ మిట్టి ఖాయకర్ జంగలీ బనై ప్రేత్ ॥
గరీబ్, పాన్ తమాఖు చాబహిం, సాంస్ నాక్ మే దేత్ । సో తో అకార్థ గఎ, జ్యోం భడభుజే కా రేత్ ॥
భాంగ్ తమాఖు పివహి, గోసత్ గలా ఖబాబ్ । మోర్ మృగ్ కుం భఖత్ హై, దేంగే కంహా జవాబ్ ॥
భాంగ్ తమాఖు పివతే, చిసమ్యో నాలి తమామ్ । సాహిబ్ తేరి సాహిబి, జానేం కహాం గులామ్ ॥
గవు ఆపనీ అమ్మా హై, ఇస్ పర ఛురీ నా బాహయ్ । గరీబదాస్ ఘీ దుధ్ కో, సబ్ హి ఆత్మ ఖాయ్ ॥

భావార్థము:- పై లిఖిత వాణిల భావార్థము ఏమనగా మానవ శరీరానికీ ఆక్సిజన్ ఆవశ్యకత ఉంటుంది. దాని స్థానంలో తంబాకు పొగ(కార్బన్‌డయాక్సైడ్) ప్రవేశిస్తుంది. దానివలన దగ్గరోగం అవుతుంది. పిత్తాశయం మరియు ఊపిరితిత్తుల రోగం వస్తుంది. హుక్కా త్రాగు వారు కూర్చునే విధానం చెప్పబడినది ఏమిటంటే హుక్కా త్రాగు ఒకరిద్దరైతే హుక్కా దగ్గర కూర్చుంటారు. ఒకడు కొంత దూరంలో కూర్చుంటాడు మరియు అంటాడు ఏమనంటే జరుపు కొంచెం. రెండవవాడు అతని వైపు హుక్కానిస్తాడు. తరువాత నల్లీ (నల్లీ అంటే దీని ద్వారా పొగ పీల్చుతారు) గురడ్-గురడ్ అని శబ్దం చేస్తుంది. మీరైతే హుక్కా తాగి మునిగి ఉన్నారు మరియు చిన్న పిల్లలు కూడ వారిని చూసి అదే పాపం చేసి నరకం యొక్క నల్లటి దరిలో మునిగెదరు, ఎవరైతే తంబాకు సేవిస్తారో, వారి భాగ్యం పగిలే ఉంది. వేరేవారికి పొగాకు త్రాగడానికి ఉ త్ప్రేరణని ఇచ్చి ముంచుతారు. పై చెడు చేయువారైతే తమ జీవనాన్ని ఇలానే వ్యర్థం చేసుకుంటారు ఎలాఐతే (బాలు) ఇసుకనీ అగ్నిలో చాలా వేడిచేసి శనగలు వేయించుకుంటాడు. తరువాత పనిఅంత చేసుకొని ఆ ఇసుకని మోరిలో పడేస్తాడు. ఈ ప్రకారం ఏ మానవుడైతే పై తెలిపిన చెడు చేస్తాడో, అతడుకూడ తన మానవ జీవనాన్ని ఈ విధంగానే వ్యర్థం చేసుకొని వెళ్లిపోతాడు. ఆ జీవున్ని నరకం మరియు వేరే ప్రాణుల జీవన రూపి గల్లీలో పారవేయబడుతాడు. ఏ వ్యక్తులైతే పై పాపములు చేస్తారో, వారు భగవంతుని దర్బారులో ఏం సమాధానం ఇస్తారు అనగా మాట్లాడే యోగ్యత కోల్పోతారు.

మరల చెప్పబడినది ఏమిటంటే ఆవు మనకి తల్లితో సమానం, అన్ని ధర్మాల-జాతుల వారు దాని పాలు-నెయ్యి తింటారు-తాగుతారు. ఇందువలన ఆవుని చంపకండి. విషయం తంబాకుది నడుస్తున్నది:-

భక్తి మార్గములో పొగాకు అన్నింటికంటే అధికంగా అడ్డంకీని కలిగిస్తుంది. ఎలాఅంటే మన రెండు ముక్కు రంధ్రాల మధ్యలో ఒక మూడవ మార్గం ఉంది అది చిన్న సుదిలో దారం పట్టెంత ఉంటుంది. పొగాకు పొగనీ ముక్కులో విడిచిపెడతారు, అది ఆ మార్గమును మూసివేస్తుంది. ఆ మార్గము పైన త్రికుటి వైపు వెళ్తుంది, అక్కడే పరమాత్మా నివాసం ఉంటుంది. ఏ మార్గము ద్వారా మనం పరమాత్మనీ చేరుకుంటామో, దానినే పొగాకు పొగ మూసివేస్తుంది. హుక్కా త్రాగేవారిని చూడండి, ప్రతిరోజు హుక్కా యొక్క నల్లీలో ఇనుము ముక్కని పెట్టి తిప్పుతారు దాని నుండి పొగ తో జమ అయిన మలినం బయటకు తీయబడుతుంది. ఆ నల్లీ ఆగిపోతుంది. మానవ జీవనం పరమాత్మ ప్రాప్తికోసం లభించినది. పరమాత్మని పొందు మార్గము పొగాకు పొగ మూసివేస్తుంది. ఇందువలనే పొగాకు మహాశత్రువు వంటిది. హుక్కా త్రాగువారుకూడ అంగీకరిస్తారు పొగాకు మంచి పదార్థం కాదు అని. తమ తాత, తండ్రి-బాబాయిలు హుక్కా తాగుచుండగా చిన్న పిల్లవాడు చూస్తాడు, అతడు కూడ నకలు చేస్తాడు. హుక్కా త్రాగుతున్నట్టు చేయగానే పెద్దవారు, ఏవరైతే

స్వయంగా హుక్కా తాగుతారో, వారు ఆ పిల్లవాన్ని బెదిరిస్తారు ఏమంనటే జాగ్రత్త! ఇంకెపుడైన హుక్కా తాగితే. ఇది మంచిది కాదు. ఒకవేళ మీరు దీనిని మంచి పదార్థముగా భావిస్తే పిల్లవాండ్లని కూడ తాగనివ్వండి. మీరు వద్దంటారు అంటే అది మంచిది కాదనీ అంగీకరిస్తున్నట్టే కదా, హానికారకమైనదని. చలికాలంలో ఒక ఇంటిలో చిన్నపిల్లలు కూడ పడుకుని ఉంటారు. అందులోనే హుక్కా తాగువాడు హుక్కా తాగుతూ ఉంటాడు. అతను స్వయంగా పాపమైతే చేస్తుండినాడు, తన కుటుంబానికి పొగని త్రాగించి వారిని పాపంలో భాగస్థులుగా చేస్తుండినాడు. చిన్న పిల్లలకీ వారి తాత-తండ్రి తన భాగంలోని పాలని త్రాగించు ప్రయత్నం చేస్తారు ఏమనంటే తీసుకో, ఇంకా కొంచెం త్రాగు, చూడు నీ పొట్ట పెరుగుచున్నది, ఇంకా త్రాగు. ఈవిధంగా అతనికి గ్లాసు పాలు తాగించే శ్వాస తీసుకుంటాడు ఎందుకంటే పాలు పిల్లలకీ లాభదాయకమైనవి. హుక్కా-బీడి త్రాగడానికి అంగీకరించడు, హృదయం అయితే చెబుతుంది పొగాకు సేవనం మంచిది కాదనీ, కానీ సమాజంలో ఈ చెడు సామాన్యమై ఉంది. ఇందువలనే పాపం తగలదు. ఎలాఐతే ఎందరో గుడెం వాళ్లు మాంసం తింటారు, వారి పిల్లలకోసం ఆ పాపం సాధారణ విషయం.

ఈవిధంగా పొగాకు తాగడం కూడ మహాపాపమైనది, కానీ ఆచారం అయ్యింది, పాపము తగలదు. దీని త్యాగం చేయాలి. భక్త హర్‌లాల్‌గారు అదే రోజు హుక్కా, చీలము పగులగొట్టిరి. కుటుంబం సభ్యులందరికీ అన్ని విషయాలు వినిపించిరి. నామ-దీక్షా ఇప్పించిరి. కొన్ని తరాలవరకు బేరిలోని ఆ కుటుంబాలలో హుక్కా తాగడం లేకుండేను. తరువాత సత్సంగం యొక్క లేమివలన(లేకపోవడం) కొంత-కొంత మంది త్రాగుచుండిరి.

## " పొగాకుని గాడిదలు-గుర్రాలు కూడ ద్వేషిస్తాయి "

ఒక సంత్ గరీబదాస్‌గారు (గ్రామం ఛూడానీ, జిల్లా ఇజ్జర్) ఏదో పనిమీద గుర్రము ఎక్కి జింద్ జిల్లాలోని ఏదో ఊరికీ పోవుచుండిరి. మార్గములో మాలఖేడి గ్రామం పొలంలు ఉండినవి. ఆ పొలాలనుండి గుర్రముపై కూర్చుని వెళ్లుచుండిరి. పొలంలలో గోధుమ పంట వేయబడి ఉండేను. గుర్రం మార్గము విడిచి గోధుమ పొలం మధ్యలో నడవసాగింది. పొలంలో పంటను కాపాడేవారుండిరి. వారు కట్టెలు తీసుకొని పరుగెత్తిరి మరియు సంత్ గరీబదాస్‌గారినీ కొట్టనారంభించిరి అనుకుంటూ ఏమనంటే నీ దిమాగ్(బుద్ధి) చెడిపోయిదా ఏంది? మా పంటనీ నాశనం చేసినావు. గుర్రాన్ని సరిగ్గా నడపలేవు. వారు సంత్ గరీబదాస్‌గారిని లాఠీతో కొట్టడానికీ ప్రయత్నించగానే వారి చేతులు పైకే ఉండి ఆగిపోయినవి. అందరూ వారి-వారి స్థానంలో బండ మూర్తిలాగా నిలబడిపోయారు. ఐదు నిమిషాల వరకు అలానే ఉండినారు. తరువాత సంత్ గరీబదాస్‌గారు తన చేతితో ఆశీర్వదించగానే వారి స్థంభన స్థితి విరిగిపోయింది మరియు అందరూ కిందపడిపోయిరి. లాఠీలు చేతినుండి పడిపోయినవి. ఏలా అయ్యారంటే పక్షవాతం వచ్చినట్టు. రక్షకులకు అర్థంచేసుకొనుటకు ఆలస్యం అవలేదు ఏమనంటే ఆయన సామాన్య వ్యక్తి కాదని. అందరూ ఏడుస్తూ క్షమని యాచించిరి. అప్పుడు సంత్‌గరీబదాస్‌గారు అనిరి ఏమనంటే భలే పురుషులారా! మార్గముపై నడుస్తున్న వ్యక్తితో ఇలానే ప్రవర్తిస్తారా ఎక్కడైనా? కొట్టడానికి పరుగెత్తారు. మొదట తెలుసుకోవాలి కదా ఏ కారణంచేత గుర్రం పంటమధ్యలోకి తీసుకువచ్చినారనీ? ఆ రైతులు అనిరి, ఇప్పుడు చెప్పండి, గుర్రం ఏ కారణంచే పంటలోకి వెళ్లింది? సంత్ గరీబదాస్‌గారు అడిగిరి ఏమనంటే ఈ పొలంలో ఈ పంటకి పూర్వము ఏ పంట వేసినారు. వారనిరి జొన్నపంట

వేసితిమి. దానికంటే ముందు ఏమి వేసితిరి? వారు అనిరి పొగాకు వేసితిమి. సంత్ గరీబదాస్‌గారు చెప్పిరి ఏమనంటే ఆ పొగాకు వాసన ఇప్పటికీ కూడ ఈ పొలంలో వస్తున్నది. ఆ చెడు వాసన వలన ఇబ్బందిపడిన నా గుర్రం దారిని త్యాగం చేసి దూరంగా పోవడం జరిగింది. ఆ పొగాకుని మీరు త్రాగుతారు, మీరైతే పశువుల కంటే కూడ హీనులు. వినండి శ్రద్ధగా! దీని తరువాత ఈ గ్రామంలో ఏ వ్యక్తికూడ హుక్కా త్రాగకూడదు, పొగాకు సేవన చేయకూడదు. ఒకవేళ ఆజ్ఞని పాలించనట్టయితే గ్రామానికీ చాలా హాని జరుగుతుంది. అందరూ సరే అని అనిరి. సంత్‌గారు వెళ్లిపోయినాకా అనిరి ఏమనంటే నింపరా హుక్కనీ(సుట్టని)! ఎప్పుడైతే హుక్కాని(చిన్న హుక్కా) నింపుచుండిరో అప్పుడు చేతినుండి చీలము కిందపడి పగిలిపోయింది. రెండవ హుక్కాది చీలము తీసుకువచ్చిరి, అది కూడ చేతిలోనే పిండి-పిండి అయిపోయింది. పొలంలో ఎన్ని హుక్కాలు ఉ ండేనో అన్ని పగలిపోయినవి. గ్రామంలోని అన్ని హుక్కాలు పగిలిపోయినవి, చీలములు పగిలిపోయినవి. పూర్తి గ్రామంలో భూకంపంలాగా అయ్యింది, భయభీత వాతావరణం అయ్యింది. రక్షకులు ఊళ్లోకీ వచ్చినాకా కారణం తెలిసింది. ఆ రోజు తరువాత గ్రామంలో వర్తమానం వరకు హుక్కా (పొగాకు సేవనం) ఎవరు త్రాగరు. గ్రామం పేరు "మాలభేడి" (జిల్లా జింద్-హరియాణ).

★ హుక్కా తాగేవారు అంటారు ఏమనంటే నా దగ్గర ఘాటైన పొగాకు ఉందని, ఇది నింపుకో చిలములో. రెండవవాడు అంటాడు ఏమనంటే నా దగ్గర ఉన్నది ఇంకా ఎక్కువ ఘాటైనది. సంత్ గరీబదాస్‌గారు చెప్పిరి మృత్యువు తరువాత యమదూతలు ఆ ఘాటైన పొగాకు త్రాగేవారి ముఖంలో మూత్రం పోస్తారు. అంటారు నీవు ఎక్కువ ఘాటైన పొగాకు తాగాలి అనుకునేవాడివి, తీసుకో ప్రేమికుడా! ఘాటైన మూత్రము త్రాగు. వాడి నోటిని తెరచి ముఖంలో మూత్రపు ధారనీ పెట్టి పోస్తారు.

సంత్ గరీబదాస్‌గారు ఇది ఒక లీల చేసి చెడునుండి విడిపించిరి. జ్ఞానంతో ఏ ప్రభావం పడుతుందో, అది ఎల్లప్పటికీ చెడు వదిలేసేలా(విడిచిపెట్టెలా) చేస్తుంది. జ్ఞానం సత్సంగం వలన అవుతుంది. సత్సంగం వినాలనే రుచిని పెంచుకోండి. సత్సంగం వినండి.

నివేదన:- పైన చెప్పబడిన చెడునంతా సర్వదా(ఎల్లవేళలా) త్యాగం చేయండి. దీనివలన జీవన మార్గము సుగమం(తేలిక) అవుతుంది.

## " మత్తు చేస్తుంది చిత్తు "

మత్తు సేవనం, మద్యం, సూల్ఫా, అఫీమ్, హిరాయిన్ మొదలగు రూపాలలో చేసిన అది మీ సర్వనాశనానికీ కారణం అవుతుంది. మత్తు మొట్టమొదట మనిషిని రాక్షసునిగా చేస్తుంది. తరువాత శరీరాన్ని నాశనం చేస్తుంది. శరీరంలో నాలుగు ముఖ్యమైన అంగములు కలవు. అవి **1.** ఊపిరితిత్తులు, **2.** లివర్, **3.** కిడ్నీ, **4.** హృదయం. మద్యం అన్నింటికంటే ముందు ఈ నాలుగు అంగాలు చెడిపోయేలా చేస్తుంది. సూల్ఫా (చరస్) మైండ్‌ని పూర్తిగా నాశనం చేస్తుంది. హిరాయిన్ మద్యం కంటే అధికంగా శరీరాన్ని దెబ్బతీస్తుంది. అఫీమ్ వలన శరీరం బలహీనమవుతుంది. తన కార్యశైలీని విడిచిపెడతాడు. అఫీమ్‌తోనే ఛార్జయై నడుస్తాడు. రక్తం దూషితమవుతుంది. ఇందువలన వీటిని గ్రామం-నగరంలో కూడ ఉంచకండి, ఇక ఇంటి విషయం చెప్పాలా!. సేవించుట అను ఆలోచన కూడ ఆలోచించవద్దు.

★ ఒక వ్యక్తి ఢిల్లీలో పాలం హవాయి(ఎయిర్-విమానాయాన) అడ్డమీద ఉద్యోగం

చేస్తుండేవాడు. సం॥ 1997 నాటి విషయం. ఆ సమయంలో అతని జీతం పన్నెండువేలు ప్రతినెల ఉండింది. ఢిల్లీలోని గ్రామంలో ఈ దాసుడు(రామపాల్ దాస్) సత్సంగం చేయదానికి వెళ్లిఉండేను. అక్కడ ఒక వృద్ధురాలు తన ముగ్గురు మనుమరాల్లని తీసుకుని సత్సంగం చేయువారింటికి వచ్చినది, వాళ్లకీ వరుసకీ చిన్నమ్మ అవుతుంది. ఆమె గ్రామం శివారులోని క్షేత్రములో ప్లాట్‌లో ఇల్లు కట్టుకొని నివసించుచుండేను. ఆ వ్యక్తికూడ ఆమె కూమారుడే, ఎవరైతే హవాయి అడ్డమీద ఉద్యోగం చేస్తుండేను. చాలా త్రాగుచుండేను. ఇంటిని వల్లకాడు చేసిఉంచేను. భార్య పిల్లల్ని కొట్టేవాడు ఎందుకంటే ప్రతిరోజు మద్యం తాగేవాడు, భార్యనీ కొట్టడం-తిట్టడం ప్రతిరోజు (టి.వి.లో) వచ్చే మహాభారతంలాగా ఉండేది. భార్య పిల్లలని వదిలేసి తన అమ్మ ఇంటికి వెళ్లిపోయింది. నానమ్మ పిల్లల్ని చూసుకుంటూ ఉండేను. తరువాత స్వయంగా వెళ్లి తన కోడలిని నచ్చజెప్పి తెచ్చుకున్నది. ఆ రాత్రిలో ఆ వృద్ధురాలు తన కోడలు మరియు మనుమరాళ్లతో వచ్చింది ఎందుకంటే తన సొంత బంధువుల ఇంటిలో సత్సంగం ఉండింది. ఇందువలనే రావల్సి వచ్చింది. సత్సంగంలో ప్రత్యేక విషయంపై వాఖ్యానించాల్సి ఉంటుంది. మొదట పరమాత్మా భక్తి చేయడం వలన కలిగే లాభం మరియు చేయకపోవడం వలన కలిగే హాని గురించి తెలిపిరి విస్తారముగా. ఆ రోజు ఆ త్రాగుబోతు మొదట ఇంటికి వెళ్లాడు. ఇంటి వద్ద ఎవరు ఉండకపోయేసరికి కొంతసేపు ఇంటివద్దనే కూర్చుండినాడు. తరువాత ఇంటి ప్రక్కవాడు చెప్పినాడు ఏమనంటే మీ అమ్మ మీ అత్తమ్మ ఇంటికీ పూర్తి కటుంబాన్ని తీసుకొని పోయింది. వారింట్లో సత్సంగం జరుగుచున్నది. అక్కడే అందరి భోజనం ఉంది. పరమాత్మ దయ చూపాడు, అతను సత్సంగానికి వెళ్లిపోయాడు. అందరికంటే వెనుక కూర్చుండినాడు ఎందుకంటే మద్యం తాగి ఉన్నాడు కదా.

సత్సంగ వచనాలు:- సత్సంగంలో చెప్పడం జరిగింది ఏమిటంటే మానవ జన్మని పొంది ఏ వ్యక్తి శుభ కర్మలు చేయడో, అతడి భవిష్యత్తు నరకం అవుతుంది. ఏవరైతే మత్తును సేవిస్తారో, వారి వర్తమానం మరియు భవిష్యత్తు రెండును నరకమే అవుతాయి. మత్తు మనుషులకోసం లేదు. ఇదైతే మనుషులనీ రాక్షసులుగా చేస్తుంది. ఏ వ్యక్తి పూర్వజన్మలో ఏ పుణ్యకర్మ చేసినారో, వారికి ఈ జన్మలో ఆ శుభకర్మల ప్రతిఫలముగా మంచి ఉద్యోగం దొరికింది లేదా మంచి వ్యాపారం ఉంది. ఒకవేళ వర్తమానంలో శుభకర్మ, భక్తి మరియు దాన-ధర్మాదులు చేయకపోతే భవిష్యత్తు జన్మలో గాడిద-కుక్క, పంది-ఎద్దులై దెబ్బలు మరియు మలమును తింటారు.

మానవ(స్త్రీ/పురుషుడు) జీవనంలో పూర్వపు శుభ కర్మానుసారం మంచి భోజనం లభించినది. మంచి మానవ శరీరం లభించినది. ఎప్పుడు అనిపిస్తే, అన్నం తినోచ్చు. దాహం వేస్తే, నీళ్లు త్రాగండి. ఇష్టం అయితే ఛాయ్-పాలు త్రాగండి. ఫలములు మరియు మిఠాయి తినండి, ఒకవేళ పూర్ణ గురువుని చేసుకొని సత్యహృదయంతో భక్తి మరియు సత్సంగం సేవా, దాన-ధర్మాదులు చేయకపోతే వచ్చు జన్మల్లో గాడిద- ఎద్దు- కుక్క అయి దుర్భర దశనీ పొందుతారు. సమయానికి నీళ్లు దొరకవు, తిండి దొరకదు. ఎండ-చలినుండి, ఈగ-దోమలనుండి కాపాడుకొను సాధనాలు లభించవు. మానవ జీవనంలో దోమతెర, కాయిల్స్, ఆల్అవుట్ ద్వారా కాపాడుకోవచ్చును. ఎండ వేడి నుండి రక్షించుకొనుటకు ఉపాయములు కనిపెట్టబడినవి, కానీ ఎప్పుడైతే పశువు అవుతారో, అప్పుడు ఏమి లభిస్తుంది! సంత్ గరీబదాస్‌గారు పరమేశ్వర్ కబీర్‌గారి నుండి ప్రాప్తించిన జ్ఞానంను ఈ విధంగా చెప్పినారు:-

గరీబ్, నర సేతీ తు పశువా కిజై, గధా బైల్ బనాయి ।

ఛప్పన్ భోగ్ కహా మన్ బోరే, కురడి చరనే జాయి ॥

భావార్థము:- మానవ శరీరంను వదిలివెళ్లిన తరువాత భక్తిహీనుడై మరియు శు భకర్మహీనుడై జీవుడు గాడిద-ఎద్దు మొదలగు యోని(శరీరంలను)లనీ పొందుతాడు. తరువాత మానవ శరీరమపుడు లభించిన ఆహారం లభించదు. గాడిదై చెత్తకుప్పపైకల మలము తింటాడు. ఎద్దై ముక్కులో తాడు కట్టబడుతుంది. తాడుతోనే కట్టబడి ఉంటాడు. దాహం అయినపుడు నీళు తాగలేదు, ఆకలి అయినపుడు అన్నం తినలేదు. ఈగ-దోమలనుండి కాపాడుకోవడానికీ ఒక తోక ఉంటుంది. దానినే కూలర్‌గా, ఫ్యాన్‌గా, దోమతెరగా భావించాలి. ఏ ప్రాణులవి అధికమైన పాపకర్మలు ఉంటాయో, పశుజీవనంలో వాటి తోక కూడ కత్తిరించబడి ఉంటుంది. ఒక అడుగున్నర తోక ఉంటుంది, దాన్ని తింపుతూ ఉంటాడు.

ఒక ఎద్దుకీ వెనుక కాలి పాదంలో మధ్యభాగంలో సుమారు ఒకటిన్నర ఇంచు పెద్ద మొల గుచ్చుకుంది. నడవడం వలన ఇంకా లోపలికి పోయింది. ఎద్దు కాలితో కుంటసాగింది. రైతుకీ దెబ్బతగిలిందెమో అని అనిపించింది. నరంపై నరం ఎక్కింది కావచ్చు, నడిస్తే సరైపోతుందనుకున్నాడు. ఎన్నోమార్లు ఇలానే అవుతుంది నరంపై నరం ఎక్కితే. ఎద్దు నడుస్తూ-నడుస్తూ మంచిదౌతుంది, కానీ ఈసారి అలా అవలేదు. రోజంతా ఆ ఎద్దు నాగలికి కట్టబడి నడిచింది. ఇంటి వరకు రాగానే కాలిని కఠినంగా భూమిపై పెట్టుచుండేను. మెల్ల-మెల్లగా నడుస్తుండేను. ఇంటిలోకి రాగానే కూలబడింది. మేత కూడ మేయలేదు. కళ్ల నుండి కన్నీరు వచ్చుచుండేను ఎందుకంటే నొప్పి అధికంగా ఉండేను. పొద్దున ఎద్దు లేవనేలేదు. పడుకునే ఉంది. కాలి సలుపుడు ఎక్కువగా ఉండింది. గ్రామం నుండి పశువుల డాక్టరును పిలిపించిరి. పాతకాలం నాటి విషయం. ఆ సమయంలో ఇలానే చికిత్స చేసేవారు. పశు వైద్యుడు చూసి చెప్పినాడు ఏమనంటే దీని మోకాలులో నొప్పి ఉందని. పాత బెల్లమును దంచి మెత్తగా చేసి కట్టు కట్టండి, మంచిగా అవుతుంది. మొల ఉండేను కాలి కింది పాదం మధ్య భాగంలో, వైద్యం అగుచుండేను మోకాలికీ. సూమారు ఒక నెల ఇలానే గడిచింది. ఒక రోజు ఇంటి మనిషి చూశాడు ఎద్దు కాలి అడుగు నుండి చీము కారుచుండేను. దానిని శుభ్రంచేస్తే తెలిసింది, మొల ఉందనీ. ఏదో పనిముట్టుతో మొల తీసివేసిరి. అప్పుడు ఒక వారంలో ఎద్దు మంచిగా అయ్యింది. పొట్టనిండ మేత మేసింది. నీళ్లు త్రాగింది.

విచారం చేయండి:- ఎప్పుడైతే ఈ ప్రాణి మానవ శరీరంలో ఉండేనో అప్పుడు ఇతనికీ స్వప్నంలో కూడ జ్ఞానం గురించి ఆలోచించలేదు, ఏదో ఒకరోజు తను ఎద్దు అవుతాడని. ఇప్పుడు మాట్లాడి కూడ చెప్పలేకపోవుచుండేను ఏమనంటే నొప్పి ఎక్కడ ఉన్నది? కబీర్‌గారు చెప్పినారు ఏమనంటే:-

కబీర్ జిహ్వా తో వోహే భలీ, జో రటై హరినామ్ ।
నా తో కాట్ కే ఫైంక్ దియో, ముఖ మేం భలో నా చామ్ ॥

భావార్థము:- నాలుక శరీరం యొక్క ముఖ్యమైన అంగం. ఒకవేళ పరమాత్మ గుణగానం మరియు నామ-జపం కోసం ఉపయోగించకపోతే వ్యర్థమైనది ఎందుకంటే ఈ నాలకతో ఎవరో ఒకరినీ చెడుమాటలు అని పాపం చేస్తాము. బలవంతుడైన వ్యక్తి నిర్బలుడిని తప్పుడు మాటలు అంటాడు దానివలన నిర్బలుడి ఆత్మ ఏడుస్తుంది. చెడు ఆశీర్వాదము ఇస్తుంది. మాట్లాడి వినిపించలేదు ఎందుకంటే దెబ్బలు కూడ తగులగలవు. ఇది పాపం అయ్యింది. మరల ఎవరినైనా

నిందించి, ఎవరికో తప్పుడు సాక్ష్యం చెప్పి, ఎవరికో వ్యాపారంలో అబద్ధం చెప్పి, దబాయించి అనేక రకాల పాపములు మానవుడు తన నాలుక ద్వారా చేస్తాడు. పరమేశ్వర్ కబీర్‌గారు చెప్పినారు ఒకవేళ నాలుకనీ సరిగ్గా ఉపయోగించుకోక పోతే అనగా శుభ వచనాలు - అమృతవాణి, పరమాత్మ గుణగానం అనగా చర్చా చేయుట, ధార్మిక సద్గ్రంథాలనీ పఠించడం మరియు భగవంతుడి నామంను జపం-స్మరణ నాలుకతో చేయకపోతే దీనిని కోసి పారేయండి. ఖాళీ పాపంను ముటకట్టుకొనుచున్నాడు.

(నాలుకను కోసి పారేయండి అనడం అనేది వట్టిగనే చెప్పబడినది, అది జాగ్రత్త పరచడానికీ అంతే కానీ నాలుక కోసి పడేయకండి. అది తప్పు అవుతుంది. మీ శుభకర్మలు, శుభవచనాలు ప్రారంభించండి. ఒకవేళ రామనామం మరియు గుణగానం చేయనట్లయితే పవిత్ర ముఖంలో ఈ నాలుక ఉంచడం అంతా మంచిది కాదు.)

★ మానవ శరీరధారి ప్రాణికీ వర్తమానంలో (సం॥ **1970** నుండి) విశేషమైన సౌకర్యాలు ప్రాప్తించి ఉన్నవి. ఆ కారణంచేత రోజు-రోజు పరమాత్మనుండి దూరం అవుచున్నాడు. అంతే వేగంగా మానవునికీ దు:ఖములు దగ్గరగా వస్తున్నవి. ఆర్థిక స్థితిలో మార్పువచ్చినది, కానీ మానసిక శాంతి సమాప్తం అయ్యింది. మత్తు దీనికీ ముఖ్య కారణము. ఒక తండ్రి ఉద్యోగంకు వెళ్లినాడు. పిల్లలకీ ఆశ ఉంటుంది, తండ్రి వస్తాడని, ఏమైనా తెస్తాడని. తండ్రి రాగానే చిన్న-చిన్న పిల్లలు పరుగెత్తి అలుముకుంటారు, ప్రేమ పొందుతారు. ఏ పిల్లల తండ్రి మద్యం సేవిస్తాడో, వారి ఇంటిలో కలహాలు ఉండడం స్వాభావికమైనది. పిల్లలు భయభీతులుగా ఉంటారు. వారి మానసిక వికాసం, శారీరక వికాసం రెండు కూడ కాలేవు. ఆ ఇల్లు నరకంతో సమానమవుతుంది. నేడు మద్యం సేవించి మస్తుగా ఉన్నారో, వారి ఇజ్జత్(గౌరవం) సమాజంలో కూడ ఉండదు.

రాబోవు జన్మలో ఆ వ్యక్తి కుక్క అవుతాడు, మలం తింటాడు. మురికి మోరి నీళ్లు త్రాగుతాడు. తరువాత పశువు-పక్షి అయ్యి కష్టంపై కష్టం అనుభవిస్తాడు. ఇందువలన అన్ని మత్తులు మరియు చెడు త్యాగం చేసి మనిషి జీవనాన్ని జీవించండి. సభ్య సమాజాన్ని కూడ మనశ్శాంతితో జీవించనివ్వండి. ఒక మద్యం త్రాగు తాగుబోతు చాలా వ్యక్తుల ఆత్మనీ దు:ఖింపచేస్తాగు:- భార్య, భార్య యొక్క తల్లి-తండ్రులు, సోదరుడు, సోదరి, తన తల్లి-తండ్రులు, పిల్లలు మొదలగువారిని. కేవలం ఒక గంట మత్తు ధనం నాశనం, గౌరవం నాశనం, ఇంటివాళ్లందరీ శాంతి యొక్క నాశనం చేసింది. ఆ వ్యక్తి భవిష్యత్తులో సుఖి కాగలడా? ఎప్పటికీ కాదు. నరకంలాంటి జీవనం జీవిస్తాడు. ఇందువలన ఆలోచన చేయాలి. చెడును తక్షణమే త్యాగం చేయాలి.

ప్రశ్న:- ఎవరు చూసినారు రాబోవు జన్మలో ఏమి జరుగుతుందని?

సమాధానము:- ఉదహరణకోసం ఒక సమయంలో ఒక గుడ్డి వ్యక్తి అడవి వైపు వెళుచుండేను. ముందు ఒక సజ్జనుడు నిలబడి ఉండేను. ఆయన అనినాడు ఏమనంటే సురదాస్‌గారు! ఇటు వెళ్లకండి, ఈ మార్గము భయంకరమైన అడవిలోకి వెళ్తుంది. కృరమైన సింహాలు-పులులు మొదలగు జంతువులు ఉంటాయి. మీరు తిరిగి వెళ్లిపోండి. ఒకవేళ గుడ్డి వ్యక్తి మద్యం తీసుకొని లేకుంటే తక్షణమే మరలిపోతాడు. ఒకవేళ మత్తులో ఉంటే అనేవాడు ఏమనంటే ఎవడు చూశాడు ఈ అడవిలో భయంకరమైన పులులు, సింహాలు, పాములు మొదలగు జంతువులు ఉన్నాయని మరియు ఇది చెప్పి తన మార్గము వెంట వెళ్లిపోతాడు.

ఆలోచన చేయ్యండి:- గుడ్డివానికీ కనిపించదు మరియు కళ్లు ఉన్నవాడి మాటను

విశ్వసించడు. అలాంటివాడికీ ఎలా, ఏవిధంగా అర్థంచేయించాలి? ఒకవేళ అంగీకరించనట్లయితే అతనిది అదే స్థితి అవుతాది ఏదైతే కళ్లు ఉన్నవాడు చెప్పాడు, సింహాలు చంపేస్తాయని.

ఈవిధంగానే సంత్ జనులు కళ్లు(జ్ఞాన నేత్రములు) ఉన్నవారిగా ఉంటారు. వారు మనకీ చెప్పియున్నారు, ఏదైతే పైన తెలపబడిఉంది. మనము జ్ఞాన నేత్రహీనులము(గుడ్డివారము). ఒకవేళ మనము సంత్‌ల శిక్షణ (జ్ఞానం) విశ్వాసం ఉంచి మార్గము మార్చుకొనక పోతే అదే జరుగుంతుంది, ఏదైతే పైన చెప్పబడినది.

నర్ సే ఫీర్ పిఛే తు పశువా కిజై, గధా బైల్ బనాయి ।
ఛప్పన్ భోగ్ కంహా మన బౌరే, కురడి చరనే జాయి ॥

★ కొంత మందియితే ఈ మాట కూడ అనేస్తారు ఏమనంటే " చూద్దాము ఏమి జరుగుతుందో ". వారితో నివేదన ఏమిటంటే గాడిద అయ్యాకా మీరు చూసేది ఏమి ఉండదు, తరువాత కుమ్మరివాడు చూసుకుంటాడు. ఈ విధమైన వచనాలు సత్సంగంలో తప్పక వినిపిస్తాయి.

ఆ తాగుబోతు కూడ సత్సంగంలో వచ్చి కూర్చుండినాడు ఏందుకంటే ఇంటి దగ్గర ఎవరు లేకుండిరి, తాళం వేసి ఉండేను. కొంత సమయం తరువాత మత్తు దిగిపోయింది మరియు సత్సంగం అంత వినాల్సి వచ్చింది. ఆ రోజు తరువాత ఆ వ్యక్తి ఎప్పటికీ మద్యం తాగేలేదు మరియు వేరే మత్తుపదార్థాలు ముట్టలేదు. దీక్ష తీసుకున్నాడు, కుటుంబానికీ దీక్ష ఇప్పించాడు. మేము (లేఖకుదు మరియు సత్సంగంకు వచ్చిన కొందరు భక్తులు) ఉదయం ఊరిబయట తిరగడానికీ వెళ్లితిమి. మార్గంలో ఆ వ్యక్తి (ఎయిర్‌పోర్ట్) యొక్క ఇల్లు ఉండింది. వీధిలో అతని తల్లి నిలబడి ఉండింది. ఆమె అంది మహారాజ్‌గారు! ఛాయ్ తాగి వెళ్లండి. గ్రామంలోని భక్తులు అనిరి ఏమనంటే వీరి ఇంటికి తప్పక వెళ్లండి, కష్టాలతో కుంగి ఉంది ఈ కుటుంబం. సాధువు సంత్‌ల చరణాలు పడగానే ఇల్లు పవిత్రమవుతుంది. మేము అందరము వారి ఇంటికి వెళ్లితిమి. మేము ఐదుగురము ఉంటిమి. మంచం వాకిలలో వేసి ఉండేను. మే మాసం(నెల) అది. వృక్షం యొక్క నీడ ఉండేను. అతని తల్లి తన కోడలితో అన్నది కుమారి! ఛాయ్ పెట్టు. ఆ కుమారి పొయ్యిని ముట్టించి గంజులో నీళ్లు పోసి ఛాయ్ తయారుచేయంనాంభించింది. అరగంట తరువాత మేము అంటిమి ఛాయ్ త్వరగా తెమ్మని. మేము తిరగడానికీ వెళ్లాలి. తరువాత వేరే గ్రామంలో సత్సంగం కోసం వెళ్లాల్సి ఉంది. కానీ అయినాకూడ ఆ కూమారి గిన్నె కింద మంట పెట్టుచునే ఉంది. రెండవసారి అంటే ఆమె ఏడవసాగింది. గ్రామంలోని భక్తుడు భక్తుడు లేచి వెళ్లితే తెలిసింది ఇంటిలో చక్కెర లేదు, టీ పొడి లేదు మరియు పాలు లేవు. ఆ వ్యక్తి తల్లి కూడ ఏడవసాగింది. అన్నది ఏమనంటే వెలిసిపోయి ఉన్నాము మహారాజ్! కాపాడగలిగితే కాపాడండి. ఆ వ్యక్తి దీక్ష తీసుకొని సమయానుసారం తన ఉద్యోగంకు వెళ్లిఉండేను. కొన్నిరోజుల తరువాత ఢిల్లీలోనే పంజాబ్‌ఖోడ్ గ్రామంలో సత్సంగం చేయుచుంటిమి. అక్కడకి ఆ వ్యక్తి తన తల్లి మరియు భార్య మరియు ముగ్గురు కూతుళ్లనీ కారులో కూర్చుండబెట్టుకొని సత్సంగానికీ తీసుకువచ్చాడు, మొదట ఒక విరిగిన మోటారు సైకిలుండేను. పిల్లలందరూ సుందరమైన వస్త్రములు ధరించి ఉండిరి. అనుచుండిరి నాన్న ఇప్పుదు అమ్మతో ఎప్పుదు గొడవ పెట్టుకోరు. జీతం మొత్తం నాన్నమ్మకీ ఇస్తారు. మేము స్వర్గంలో ఉంటున్నాము. నాన్నమ్మ అన్నది ఏమనంటే ఆ రోజు మీది ఎలాంటి దర్శనం అయిందేంటే వెలసిపోయిన మేము మంచిగా అయినాము. నేను అన్నాను ఏమనంటే అమ్మ! నీ కొడుకు చెడ్డవాడు కాకుండేను. ఇతను ఈ మంచి విచారములు ఏన్నదు వినలేకుండేను. ఒకవేళ మొదట

ఈ విచారములు వినుటకు లభిస్తే ఇతను చెడు చేసేవాడే కాదు. ఇందంతా పరమేశ్వర్ కబీర్‌గారి కృపతో జరిగినది. ఆ రోజు అతను సత్సంగానికీ వచ్చినాడు మరియు అతని ఆత్మకీ పట్టిన మలినం శుభ్రం అయింది. మీ కుటుంబం నరకం నుండి బయటపడి స్వర్గంలో నివసించుచున్నది. పరమాత్మ మర్యాదలో ఉండండి, ఎన్నటికీ కష్టం రాదు. భక్తి చేస్తు ఉండండి, ఎన్నో తరాల ఉద్ధరణ జరుగుతుంది. ఈవిధంగా సత్సంగంలో మానవుడి ఉద్దరణ జరిగి విశ్వంలో శాంతి, ఒకరియెడల ఒకరికీ ప్రేమ పెరుగుతుంది. సత్సంగం విచారములు తప్పకుండా వింటూ ఉండండి. చదవండి 'భక్తి మర్యాద' పేజి **312** పై

## " తల్లి-తండ్రుల సేవా మరియు ఆదరించుటయే పరమ కర్తవ్యం "

ప్రతిఒక్క తల్లి-తండ్రులకీ ఆశ ఉంటుంది ఏమనంటే నా సంతానం యోగ్యులవ్వాలనీ(ప్రయోజకులు). సమాజంలో చెడ్డపేరు తెచ్చుకోకూడదు. మంచి నైతికత కలిగి ఉందాలి, ఆజ్ఞాకారిగా ఉందాలి, వృద్ధాప్యంలో మా సేవ చేయలి. మా కోడలు మేము చెప్పినట్లు నడిచేదై ఉండాలి. సమాజంలో మా గౌరవం ఉంచాలి. ముసలితనంలో మాకు సేవ చేయాలి. ప్రేమతో వ్యవహారం చేయాలి. సత్యయుగం, త్రేతా, ద్వాపరయుగం వరకు ఈ మర్యాద ఉన్నతస్థితిలో ఉండేది. అందరూ సుఖమైన జీవనాన్ని జీవిస్తుండేవారు. కలియుగంలో కొంత సమయం వరకు మంచిగానే ఉండింది, కానీ వర్తమానంలో స్థితి వ్యతిరేకంగానే ఉంది. దీనిని బాగుచేయు ఉద్దేశ్యమును లేఖకుడు (రామపాల్‌దాస్) ఉంచుతారు. ఆశిస్తాను కూద ఏమనంటే భగవానుడి కృపతో జ్ఞాన ప్రకాశంతో అంత సంభవం అవగలదు, అవుచున్నది కూద మరియు అవుతుంది, ఇది నా ఆత్మ భావిస్తుంది అనగా నమ్ముతుంది.

⇨ సంతానం యెడల తల్లి ప్రేమ:-

ఒక పిల్లవాని తండ్రి మృత్యువు అయింది. ఆ సమయంలో అతని వయస్సు **10-11** సం॥లు ఉండింది. తల్లి తన ఒక్కగానొక్క కొడుకుని పోషించింది. తల్లి మరియు తండ్రి ఇద్దరి ప్రేమని తల్లియే ఇచ్చింది ఎందుకంటే కొడుక్కి తండ్రిలేదు అను కష్టం కలగకూడదని. బాలుదు యువకుడై మద్యంకు బానిసయ్యాడు మరియు వెశ్యలకీ అలవాటు పడినాడు. తల్లి నుండి నిత్యం డబ్బులు అడగడం మరియు తినుడు తాగడంలో ఖర్చుచేయడం. ఒక రోజు తల్లి వద్ద డబ్బులు లేకుండెను. మద్యం మత్తులో అమ్మని కొట్టాదు మరియు వెశ్య దగ్గరికీ పోయినాడు. ఆ రోజు డబ్బులు లేకుండేను అయితే వెశ్య అన్నది ఏమనంటే మీ తల్లి హృదయం తీసుకురా. తిరగి ఇంటికి వచ్చాడు, తల్లి స్పృహలేకుండా ఉండింది. కత్తిని దించి తల్లి హృదయాన్ని బయటకు తీసి నడిచాడు. మత్తులో ఏదో దెబ్బ తగిలింది, కింద పడిపోయాడు. తల్లి హృదయం నుండి శబ్దం అయింది ఏమనంటే కుమారా! నీకు ఏమి దెబ్బ తగలలేదు కదా.

మత్తుతో తయారైన రాక్షసుడు వెశ్య దగ్గరికీ తల్లి హృదయాన్ని తీసుకొని చేరగానే వెశ్య అన్నది ఏమనంటే నీవు నీ తల్లి హితకారివి కావు అలాంటప్పుడు నీవు నన్నేం చేస్తావో? వేరేవారి మాటల్లో పడి నీవు నన్నుకూద చంపగలవు. నాకైతే నీ నుండి తప్పించుకోవాలని ఉండెను ఎందుకంటే నీవు ఇప్పుడు డబ్బులులేనివాడవైనావు, నాకేం పనికస్తావు. ఇందువలనే ఈ షరతు పెట్టితిని ఎందుకంటే నీవు నీ తల్లి హృదయంను తేలేవు ఎందుకంటే ఆమె నీకు ఎన్నదు ఏ వస్తువుకోసము వద్దని చెప్పేదికాదు. హే రాక్షసుదా! వెళ్లిపో నా కనుల ముందు నుంచి. ఇలా అని వెశ్య వాడిని

ఇంటినుండి బయటకు తోసేసీ తలుపులు వేసుకుంది. ఆ రాక్షసుడు ఇంటికి వచ్చినాడు. తల్లి శవంపై పడి విలపించసాగాడు. అనినాడు ఏమనంటే తల్లిగారు! వీలైతే భగవానుడి దర్బారులో కూడ నన్ను కాపాడు. శబ్దం అయింది ఏమనంటే కుమారా! ఏమి కాలేదు, కేవలం నిన్ను సంతోషంగా చూడాలి అనుకుంటున్నాను. అదే సమయంలో నగరంలోని ప్రజలు వచ్చినారు. రక్షకభటులకీ సూచన ఇచ్చిరి. ఆ అపరాధికీ రాజు ఉరిశిక్ష ఇచ్చిరి.

రాజు ఉరితీయడానికీ పూర్వం అతడి అంతిమ కోరిక తెలుసుకోనగా ఆ అబ్బాయి అనినాడు ఏమనంటే కొందరు నగరవాసులనీ పిలిపించండి, నేను చేసినదానిని అందరితో పంచుకోవాలి అనుకుంటున్నాను. నగరంలోని వ్యక్తులు వచ్చిరి. ఆ అబ్బాయి తన నేరాన్ని అంగీకరించాడు మరియు చెప్పినాడు ఏమనంటే నేను తల్లి పై అపరాధము చేసితిని. నా తల్లి ఆత్మ అంతిమ సమయంలో కూడ నేను సుఖంగా ఉండాలని కోరుకుంటూ ఉండింది. నన్ను మత్తు రాక్షసునిగా చేసింది. నేను వెశ్యకు అలవాటు పడి సమాజాన్ని తిట్టినాను. మీరు నా నుండి గుణపాఠం నేర్చుకోండి. ఏ ఘోరమైన పాపం అయితే నేను నా తల్లిని వేదించి చేసినానో, ఎవ్వరు చేయకండి. తల్లిలాంటి బాధలుపంచుకొనునది, భార్య కూడ కాజాలదు, కావాలంటే తను ఎంత ఉత్తమురాలైన. తల్లి తన పిల్లల్ని ఎంత ప్రేమిస్తుందంటే చలికాలంలో పిల్లవాడు మూత్రం చేస్తే తల్లి స్వయంగా అతని మూత్రముతో తడిసిన చల్లని బట్టలతోనే పడుకుంటుంది, కానీ బిడ్డ కింద పొడి బట్ట వేస్తుంది. ఒకవేళ పిల్లవాడు ఆకలితో ఏడుస్తున్నట్లయితే తిండిని మధ్యలోనే వదిలేసి, అతనికీ మొదట తన పాలు త్రాగించి శాంతపరుస్తుంది.

## " తండ్రి పిల్లల ప్రతి సంభవమైన తప్పునీ క్షమిస్తాడు "

పరమాత్మ కబీర్‌గారు చెప్పినారు ఏమిటంటే తండ్రి తన పుత్రిక-పుత్రుడి యొక్క అన్ని అపదాధములని క్షమిస్తాడు.

అవగుణ మేరే బాప్ జీ, బక్శో గరీబ నవాజ్ ।
జో మైం పుత్-కపూత్ హుం, తో భి పితా కో లాజ్ ॥

శబ్దార్థం :- పరమాత్మ అన్ని ప్రాణుల తండ్రి. తండ్రి లో విషేషం ఉంటుంది ఏమిటంటే అతని యొక్క కొడుకు-కూతురు అజ్ఞానంతో తప్పులు చేస్తారు, మరియు తండ్రిని క్షమించమని వేడుకుంటారు, భవిష్యత్తులో ఎప్పుడు తప్పులు చేయమని అంటారు. అప్పుడు వెంటనే తండ్రి క్షమిస్తాడు. ఇందువల్ల భక్తుడు పరమాత్మకు విన్నవించుకుంటారు హే! దీన్ దయాల్! మీరు అందరికి తండ్రి. నా యొక్క అవగునాలను(అపరాదములను) తండ్రి అయినందు వల్ల క్షమించండి.నేను కపూత్ అంటే నీచమైన పుత్రుడను అయిన మీరు తండ్రి యొక్క కర్తవ్యం పాటించి క్షమించండి.

➪ రామభక్తుడి భార్య చనిపోయింది. ఆ సమయంలో అతని పుత్రుడి వయస్సు 3 సంవత్సరాలు ఉండింది. ఆ వ్యక్తి బంధువులలో ఒక సంఘటన జరిగి ఉండేను, అది అతన్ని ప్రభావితం చేసిఉండేను. కథ ఈవిధంగా ఉంది:-

అతని మామగారు తన చెల్లెలీ అనగా రామభక్త తల్లి కంటే పది సంవత్సరాలు పెద్దవారు. మామగారికీ ఇద్దరు కొడుకులుండిరి. రామభక్తుడి అత్తమ్మగారి దేహాంతం అయింది. మామగారు రెండవ వివాహం చేసుకొనిరి. రెండవ భార్యకు కుమారుడు కలిగినాడు. రెండవ భార్య మొదటి

భార్య కొడుకులనీ ఈర్ష్యతో చూడసాగింది. ఈ ఆలోచన చేసేది 15 ఏకరాల భూమి ఉంది. మూడు భాగములు అవుతాయి. ఆ పిల్లలకీ గాజుని పిండి చేసి పాలు మరియు తినే అన్నంలో వేసి తినిపించేది. దానివలన ఇద్దరు మెల్ల-మెల్లగా రోగస్థులై చనిపోయిరి. వైద్యుడు చెప్పినాడు ఏమనంటే పిల్లలు గాజులు తిన్నారు అందువలనే వీరి మృత్యువు జరిగినది. ఒకరోజు ఆమె తన ఇంటి ప్రక్క ఆవిడతో చెప్పింది ఏమనంటే నేను ఇలా-ఇలా చేశాను. నా కొడుక్కీ పదిహేను ఎకరాల భూమి లభించింది. ఆ స్త్రీ ఈ విషయం నా మామాకీ చెప్పింది. మామగారు చిన్న అత్తమ్మని చాలా ప్రేమించేవారు మరియు ఆమెపై విశ్వాసం ఉండేది. ఆయనకీ విశ్వాసం కాకుండేను ఈ మాటలపై. ఒక రోజు చిన్న అత్తమ్మ తన అన్నకు తను ఇలా-ఇలా చేసి, తన కొడుక్కీ 15 ఎకరాలు లభించింది అను విషయం చెప్పుచుండగా మా మామ వింటుఉండినాడు ఎందుకంటే ఆయన కిటికికీ బయట వట్టిగనే నిలబడి ఉండేను. అత్తమ్మ తమ్ముడు అనినాడు సోదరి! నీవు అపరాధము చేసితివి. ఈ పాపంను ఎక్కడ ఉంచుకుంటావు? ఈ రోజు తరువాత నేను నీ ముఖం కూడ చూడదానికీ రాను. మామగారి మెదదు పగిలెట్టు అయ్యింది. ఇంటిని త్యాగం చేసి తన చెల్లెలి దగ్గరకి వచ్చినాడు అనగా మా(రామభక్తుడి) ఇంటిలో జీవనాన్ని గడిపాడు. కొన్ని సంవత్సరాల తరువాత చిన్న అత్తమ్మ కొడుకు కూడ చనిపోయాడు. ఆ చిన్న అత్తమ్మ వేరేవాడితో పారిపోయింది. ఆ వ్యక్తి ఆమె నగలనీ తీసుకొని చంపేసీ బావిలో పడేసినాడు అని తెలిసింది. పోలీస్‌లకు తెలియగానే ఆ వ్యక్తికీ ఉరిశిక్ష విధించిరి. ఈ సర్వనాశనం అయిన మహాభారతంను గుర్తుతెచ్చుకొని రామభక్తుడు రెండవ వివాహం చేసుకోలేదు. అబ్బాయిని తనతోపాటు ఉంచుకొన్నాడు. నాగలి నడిపిస్తే తన కొడుకుని భుజంపై కూర్చొబెట్టుకోనేవాడు. అలసిపోతే చెట్టుకింద పడుకొబెట్టేవాడు. స్వయంగా వండుకునేవాడు, స్వయంగా స్నానం చేసేవాడు, బట్టలు ఉతికేవాడు. అబ్బాయి యువకుడైనాడు. వివాహం చేసినాడు. అయిన అన్ని పనులు చేసేవాడు. అబ్బాయి కూడ పనిలో సహాయం చేసేవాడు, కానీ కఠినమైన పనులు స్వయం చేసుకొనేవాడు. వృద్ధుడైనాడు. ఏమి పని చేయలేకపోతుండేను. కోడలికి వ్యర్థమైన ఖర్చు అనిపించసాగింది. అందువలన తన మామకీ ఎండిన-పాచిన భోజనం పెట్టసాగింది. తరువాత పొట్టనిండా కూడ అన్నం పెట్టెదికాదు. అబ్బాయి అడిగేవాడు ఏమనంటే తండ్రిగారు! సేవ సరిగ్గా జరుగుచున్నదా అని. తండ్రి అనేవాడు ఏమనంటే కుమారా! ఎలాంటి ఫిర్యాదులేదు. చాలా భాగ్యమంతురాలైన కోడలు దొరికింది. నన్ను చక్కగా చూసుకుంటున్నది. ఈ మాటలు కోడలు కూడ వినేది. ఇంకా ఎక్కువగా వేదించేది, ఎందుకంటే తన భర్తకు తెలియదనుకునేది. వృద్దుడుకూడ నా ఆలోచనతో అపరిచితుడిగా ఉండేను. ఒకరోజు చూశాడు తన తండ్రికీ భోజనం సరిగ్గ లభించడంలేదని అతను తన భార్యతో అంటే నటన చేయసాగింది అంటూ ఇల్లుచూసి తినాల్సి ఉంటుంది. మీకు ఇంటి చింత లేదు. ఇల్లు నా వలన నడుస్తున్నది. నాకు తెలుసు ఇల్లు ఎలా నడపాలో. ఒకరోజు వృద్ధుడికీ తల తిరిగింది మరియు కింద పడిపోయాడు. కాలు ఇరిగిపోయింది. వైద్యుడు చెప్పినాడు ఏమనంటే ఆహారం సరిగ్గా లభించకపోపడంచే శరీరం బలహీనమైనది. పాలు రెండు సమయాలలో సగం-సగం లీటరు త్రాగించండి. తాజా భోజనం తినిపించండి. వైద్యుడు వెళ్లిపోయాడు. భార్య అంది ఇలాఅయితే ఇల్లు దివాలా తీస్తుంది. కొడుక్కీ కూడ ఈ భార్య మాటే నచ్చింది. వృద్దుడిని సక్రమంగా చూసుకోలేదు. వృద్దుడి అత్తగారు గాయంమైందని తెలిసి చూడదానికీ వచ్చిరి. వారడిగిరి కొడుకు-కోడలు మంచిగా చూసుకుంటున్నారా అని? రామభక్తుడు అనినాడు ఏమనంటే అడక్కండీ.

ఇలాంటి కొడుకు మరియు కోడలు అందరికీ ఆ భగవంతుడు ఇవ్వాలి. నాకు ఎలాంటి కష్టం అవ్వనివ్వరు. ఇది ఏదో నా కర్మ వలన దెబ్బతగిలింది. అదే గ్రామంలో ఇద్దరు సోదరిల వివాహం అయి ఉండేను. ఒకరిది రామభక్తుడితో, రెండవఆమెది ప్రక్కఇంటివారితో. ఎప్పుడైతే వారు రెండవ కూతురి ఇంటికీ పోతే తెలిసింది రామభక్తుడికీ ఎలాంటి సేవా చేయడంలేదని. అబ్బాయి కూడ వ్యర్థుడే అని. ఈ విషయం అత్తవారి గొంతలో దిగలేదు ఎందుకంటే వారు రామభక్తుడి ముఖం నుండి విని వచ్చిరి ఏమనంటే సేవలో ఎలాంటి లోపంలేదని. వారు కొంత సమయం తరువాత రామభక్తుడి ఇంటికి పోయిరో ఆ సమయంతో రామభక్తుడు ఎండిన రొట్టెలని నీళ్లలో నాన్చి తింటూఉండినాడు. ఇది చూసి వారికి ఏడుపు వచ్చింది. అబ్బాయిని పిలిచిరి మరియు అడగిరి ఏమనంటే నీకు సిగ్గు వేయడంలేదా. నీకు తెలుసా నిన్ను ఎలా పెంచి పెద్దచేసినాడో. అబ్బాయి భార్య కూడ వచ్చినది. ఇద్దరు అనిరి మేమైతే ఇలానే సేవా చేస్తామని. రామభక్తుడు అనినాడు ఏమనంటే మీరు వెళ్లిపోండి, ఇంటిలో గొడవ చేయించకండి. నా భాగ్యంలో ఏదైతే రాసి ఉందో, అదే లభిస్తున్నది. నేను నా కుమారున్ని దు:ఖితునిగా చూడలేను. రామభక్తుడి అత్తయ్య కొడుకు రామనివాస్ సత్సంగి ఉండేను. అతను రామభక్తుడిని తరుచూ ఆనేవాడు ఏమనంటే మీరు కొంత సమయం భగవానుడి భక్తి చేయండి. నాతోపాటు సంత్ చెప్పు సత్సంగం వినడానికీ వస్తుండండి అని అంటే రామభక్తుడు అనేవాడు ఏమనంటే నేనైతే నా కొడుకు పూజిస్తాను, అతను సుఖంగా ఉండాలి, ఇదే నా కోరిక. అత్తమ్మ కొడుకు(రామనివాసీ) అనినాడు ఏమనంటే కొడుకు పూజ పూర్తి అయ్యి ఉంటే ఇకనైనా తయారుచేసుకో కొన్ని కర్మలు. అయినాకూడ ఇదే అనినాడు ఏమనంటే కొడుకు-కోడలును చూసి బ్రతుకుచున్నాను. చాలా చెప్పిన తరువాత రామభక్తుడు తన అత్త కొడుకు రామనివాస్‌తో పాటు సత్సంగానికి వెళ్లినాడు. తరువాత రామనివాస్ తన ఇంటికి తీసుకెళ్లాడు, అతనికీ ఔషధి ఇప్పించాడు. మంచి భోజనం తినిపించాడు. కొన్ని నెలలు తన వద్దే ఉంచుకున్నాడు. రామభక్తుడు భక్తిపై పూర్తి దృఢమైనాడు.ఇంటికెళ్లాకా పిల్లలతో అనినాడు కొడుకు-కోడలా! నేటి వరకు నేను మిముల్ని ఏమి అడగలేదు. ఈ రోజు ఒక భిక్ష అగుడుతున్నాను. మీరు నాతో సత్సంగంలోకి ఒకసారి రండి. వారనిరి పశువులని, పిల్లలను ఎవరు చూసుకుంటారు? రామభక్తుడు అనినాడు ఏమనంటే కొడుకు ఇంటివద్దే ఉంటాడు. కోడలు మరియు మనుమడు-మనుమరాలు నాతో నడవండి. అలానే చేసిరి. కోడలు సత్సంగ వచనాలు విన్నది, అక్కడికి వచ్చు అందరూ భక్తుల సేవా పాత భక్తుడు-భక్తురాలులు ఎలాచేస్తుండిరంటే విశేషమైన అతిథుల సేవ ఇంటికీలో చేస్తారు అలా. వృద్ధులు, రోలస్థులు, అంగ వైకల్యంకలవారి సేవ కూడ చేస్తుండిరి. సత్సంగంలో ఇది చెప్పబడుతుంది ఏమనంటే జీవుడిపై దయ ఉంచడం వలన పరమాత్మ ప్రసన్నుడిగా ఉంటాడు. దు:ఖితులు-అసహాయులకీ సహాయత చేయడం మానవ మాత్రుడి పరమ కర్తవ్యం.

దయా-ధర్మ కా మూల్ హై, పాప్ మూల్ అభిమాన్ ।
కహ్ కబీర్ దయావాన్ కే పాస్ రహే భగ్‌వాన్ ।

శబ్దార్థం:- ధర్మం వారే చేస్తారు ఎవరి హృదయమంలోనైతే దయ ఉంటుందో. దయా ధర్మం యొక్క మూలం, ఎవరిలోనైతే అభిమానం నిండి ఉంటుందో వారు పాపం చేస్తారు. అభిమానం పాపం యొక్క మూలం, కబీర్ పరమాత్మ అనినారు, దయావంతుడి తోడు పరమాత్మ ఉంటారు. అభిమాని వద్ద ఉండరు.

భక్తుడు రామభక్తుడి కోడలు ఏ భక్తురాలి వద్ద కూర్చొని ఉందో, ఆమె అంది ఏమనంటే సోదరి! మీరు కూడ కొంత సేవ చేసుకోండి.

"సత్సంగం వచనాలు" :- గురుదేవులు చెబుతారు ఏమిటంటే ఎవరైతే సేవా-భక్తి చేస్తాడో, అతడికీ ఫలము లభిస్తుంది. నేను భోజనం చేస్తే నా పొట్ట నిండుతుంది. మీరు తింటే మీ పొట్ట నిండుతుంది. అందరూ ప్రాణులు పరమాత్మ పిల్లలే. మీరు ధనవంతుడి పిల్లలుగా భావించి సేవ చేయ్యండి. ఎలాఅంటే ఒక ధనవంతుడికి **8-9** సంllల అమ్మాయి ఉండేను. ఆమె బాగోగులు చూసుకోవడానికీ పనిమనిషి ఉండేను. ఆమె ఆ అమ్మాయినీ వేసవికాలంలో బడికి విడిచిపెట్టడానికీ వెళ్తున్నపుడు ఆ అమ్మాయిపై గొడుగుతో నీడపట్టి నడుస్తుండేది, స్వయం ఎండను సహించేది. దీనివలన ధనవంతుడు ఆనంద పడేవాడు మరియు పనిమనిషికీ జీతం ఇచ్చేవాడు. మీరందరూ ఈ విచారము చేసి మీ-ఇతరుల యెడల శ్రద్ధని ఉంచండి. అత్త-మామల సేవ, చిన్న-పెద్దల సేవా, అందరినీ గౌరవించడం మీ యొక్క పరమ కర్తవ్యం. ఒకవేళ మీరు మీ అత్త మామ, తల్లి-తండ్రి లేదా వేరే ఆశ్రితుల సేవా చేసినట్లయితే పరమాత్మ మీ సేవ యొక్క ఏర్పాటు చేస్తారు. మీరు మీ చిన్న-పెద్ద పిల్లల్ని కూడ సత్సంగంకు తీసుకు రండి. పిల్లవాళ్లలో కూడ చిన్న-పెద్దల సేవచేయు, మంచి వ్యవహారం చేయు సంస్కారములు పడుతాయి. ఆ పిల్లలు పెద్దవారై మీకు (ముసలివారు అయినాకా) కూడ అలానే సేవ చేస్తారు. అమ్మాయి తల్లి-తండ్రిని వదిలి కొత్త తల్లి(అత్తమ్మ)- తండ్రి(మామయ్య) దగ్గరకు వస్తుంది. ఇక జన్మ నిచ్చిన తల్లిదండ్రుల తోడు ఇంతనే ఉండేను. వారు పెంచి-పెద్దచేసి, పెళ్లి చేసి కొత్త తల్లిదండ్రులకీ అప్పజెప్పిరి. అత్త-మామల కర్తవ్యం ఏమిటంటే వచ్చునటువంటి అమ్మాయికీ తమ అమ్మాయిలాగా ప్రేమనివ్వాలి. కలలో కూడ కొత్త కూతురు(కోడలు) మరియు మీకు జన్మించిన అమ్మాయి మధ్య ఎలాంటి భేదభావం చేయకండి, అది గొడకలకీ మూలం. కోడలు చేయవలిసినది ఏమిటంటే తనను తాను ఇంటి పరిస్థితులకీ అనుగుణంగా మార్చుకోవాలి. అమ్మగారి ఇంట్లో ఉన్నట్లు ఉండకూడదు. ఇక కోడలి ఇల్లు-కుటుంబం ఇదే(అత్తవారీల్లు) అవుతుంది.

గుణపాఠం కథ : ఒక కోడలు తన అత్తని చాలా దు:ఖిగా ఉంచేది. ఆమెకీ పగిలిపోయిన మట్టికుండ యొక్క ముక్కలో భోజనం తినిపించేది ఎలాఐతే కుక్కలకీ తినిపిస్తారు. అప్పుడప్పుడు శుభ్రం చేసేది. ఆమె అబ్బాయి పెళ్లి అయింది. కొన్ని రోజులకీ అత్తగారి మృత్యువు అయింది. అప్పుడు ఆమె తన కోడలితో అంది ఏమనంటే ఈ ముక్కని పగులగొట్టి బయట పడేయ్మని. ఆ కోడలు అంది ఏమనంటే అత్తగారు! మీకు కూడ ఇదే ముక్కలో అన్నం ఇచ్చేదను. మీరు చాలా నేరాలు వృద్దురాలితో చేసిరి. అప్పుడు ఆమె తన తప్పులనీ అర్థంచేసుకొని చాలా ఏడ్చింది. కోడలు బుద్ధిమంతురాలు. సాయంత్రం వరకు ఆ ముక్కని పగులగొట్టలేదు. అత్తకీ ఆ ముక్క శత్రువులాగా కనిపించసాగింది. కోడలు అన్నది ఏమిటంటే అత్తగారు! నేను సత్సంగాలు విని ఉన్నాను. నేను నా కర్మలు చెడగొట్టుకోను. ఇది చెప్పి ముక్కని పగులగొట్టింది. పాప కర్మ కారణంచే అత్తకీ క్యాంసర్ రోగం అయింది. పూర్తి దినమంతా అరుస్తుండేది. కోడలు ఆమె సేవ చేస్తుండేది, ఎలాంటి లోటుని రానిచ్చేది కాదు. కానీ అనేది ఏమిటంటే అత్తమ్మ! సేవ అయితే నేను హృదయంతో చేయగలను, కానీ నీ పాపములు నేను పంచుకోలేను. ఈ కష్టం అయితే మీరే అనుభవించాల్సి ఉంటుంది. ఒకవేళ సత్సంగం విని ఉన్నట్లయితే ఈ రోజులు చూసేవారుకాదు. అప్పుడు ఆ దయలేని ఆడది(అత్తమ్మ) అన్నది ఏమిటంటే కూమారీ! నేను మహాపాపినీ. నా ఉద్దరణ కూడ

అవగలుగుతుందా? నేను కూడ దీక్ష తీసుకోవాలి అనుకుంటున్నాను. కోడలు సత్సంగీ ఇంటిలో పెరిగింది. ఆమెకు తెలుసు దీక్ష తీసుకొని భక్తి చేయడం వలన పాపకర్మలు నాశనం అవుతాయని. ఎవరి అధిక పాపములు కలవో, భక్తి చేయడం వలన లాభమే అవుతుంది, పాపములు తక్కువ అవుతాయి మరియు భవిష్యత్తులో మానవ జన్య కూడ లభిస్తుంది ఒకవేళ మర్యాదలో ఉంటూ అంతిమ శ్వాస వరకు సాధన చేస్తుంటే. సత్సంగంలో గురుదేవులు ఉదహరణ ఇచ్చి వివరిస్తుండిరి ఏమిటంటే ఎలాయితే ఎవరి వస్త్రమైన కొంత మైలా(మురికీ) ఉంటే కొన్ని ఉతుకుల్లోనే నిర్మలమవుతుంది. ఒకవేళ అధికంగా మైల ఉంటే రెండు-మూడు సార్లు సబ్బు-నీళ్లతో ఉతికితే నిర్మలమవుతుంది. ఎవరిదైతే అధికంగా మైలపడి ఉందో మరియు వేరే మరకలు కూడ అయి ఉంటే డ్రాయక్లినింగ్‌తో శుభ్రం అవుతుంది. ఒకవేళ శుభ్రం చేయాలి అను ఉద్దేశ్యం దృడంగా ఉంటే మేస్త్రీ యొక్క నల్లని వస్త్రములు కూడ శుభ్రమవుతాయి. అమ్మాయి(కోడలు)కీ తెలుసు ఏమిటంటే అత్తమ్మ మేస్త్రీలాంటి స్థితిని చేసుకుందని. అయినాకూడ పరమాత్మ శరణులో తప్పకుండా లాభము అవుతుందను విశ్వాసంతో తన అత్తమ్మకీ దీక్ష ఇప్పించింది. కొంత సమయం తరువాత కేంసర్‌లో పీడ కొంచెం తక్కువైంది. సత్సంగం విని ఆమెకు ఎడుపు వచ్చింది. తల్లిదండ్రులకీ కోడలు-కొడుకులతో ఏమి ఆకాంక్ష ఉంటుంది? పాపినైన నేను నా అత్తతో ఎలా ప్రవర్తించాను. నాకు ఈ రోగం రావల్సిందే. ఒకవేళ ముందే ఈ జ్ఞానం లభించినట్లయితే నేను ఎందుకు పాపం చేసేదాన్ని? నిర్మలమైన జీవనాన్ని జీవించేదాన్ని. అత్తమ్మ ఆత్మని కూడ ఆనందపరిచేదాన్ని. నా జీవనాన్ని సఫలం చేసుకునేదాన్ని. పై వచనాలు విని రామభక్తుడి కోడలు తన స్నేహితురాలునీ(పాత భక్తురాలు) అలుముకొని వెక్కి-వెక్కి ఏడవసాగింది. అరగంట వరకు తనని తాను ఆపులేకపోయింది. సాంత్వన పొందన తరువాత ఉదయం ఆగింది మరియు తన మామగారితో ప్రవర్తించిన తీరునీ ఎడుస్తూ చెప్పింది. తన మామగారి మానవత్వాన్ని కూడ చెప్పింది. ఎప్పుడు కూడ తన కొడుక్కీ చెప్పేవాడు కాదు ఏమనంటే నీ భార్య నన్ను ఇలా గోసపెట్టుకొనుచున్నది. కొడుకు అడిగినా కూడ ఇదే చెప్పేవాడు సేవలో ఎలాంటి లోపము లేదని. చాలా పెద్దింటి అమ్మాయి, తెలివిమంతురాలు, కోడలు మన ఇంటి సౌభాగ్యము, ఆమె మన ఇంటికి వచ్చింది, మన ఇంటిని ఈ కూతురు నిలబెట్టింది. నేను ఈ మాటలు విని కూడ మెత్తగా అవలేదు. ఎందుకంటే నా ఆత్మపై పాపకర్మల పర్వతం ఎక్కి ఉండేను. అది రెండు-మూడుసార్లు సత్సంగం వినిన తరువాత పాప పర్వతం దిగిపోయింది. ఆత్మలో మంచి సంస్కారము ఉత్పన్నం అయినాయి. మూడు రోజుల సత్సంగం విని రామభక్తుడు మనమడు-మనవరాలు, కోడలు కలిసి ఇంటికీ వచ్చినారు. పిల్లలు కూడ అక్కడ చిన్న పిల్లలకీ అన్నం తినిపించుట, నీళ్ల త్రాగించుట, సేవ చేస్తున్న మిగత పాత సత్సంగీ పిల్లలను చూసియుండిరి. వారుకూడ సేవ చేయనారంభించిరి. ఇంటికీ వచ్చాక తన తాతకోసం నీటి బకెట్‌ను నింపి ఇద్దరు అన్నచెల్లెలు తీసుకువచ్చి అనిరి, తాతగారు! స్నానం చేసుకోండి. రామభక్తుడు అన్నాడు పిల్లలు! మీ పొట్టలో నొప్పి అవుతాది. ఇంత భారం లేబట్టకండి. నాకు నేనుగా తీసుకువస్తాను. పిల్లలు అనిరి తాతగారు! సత్సంగంలో గురువుగారు చెప్పిరి సేవ చేయడం వలన లాభమే లాభం కలుగుతుందని. ఏమి కష్టం కాదు. మేము రొట్టె తింటే మా కడుపు నిండుతుంది. మేము సేవచేస్తే మాకు పుణ్యం దొరుకుతుంది. ఒకవేళ రోగం కూడ ఉన్నట్లయితే భక్తి మరియు సేవతో సమాప్తం అవుతుంది. అక్కడ ఆశ్రమంలో చాలా అమ్మలాంటి భక్తులు చెప్పసాగిరి మేము రోగులుగా ఉండేవాళ్లం. నామం తీసుకున్న తరువాత ఎలాంటి

సేవదొరికితే, అది చేసేవాళ్లం, మేము మంచిగా అయినాము. డాక్టరు చెప్పినారు కావాలంటే చూడండి! మేము వాడే మందుల చిట్టీ, నాలుగు సంవత్సరాలనుండి వైద్యం నడుస్తుందేను. ఇప్పుడు ఏ మందులు తినము. (ఋగ్వేద మండలం 10 సూక్తం 161 మంత్రం 2లో కూడ ప్రమాణం ఉంది ఒకవేళ రోగి మృత్యువుకు దగ్గరగా చేరుకున్న కూడ అనగా అతని అసాధ్యరోగం అయినా కూడ, ఒకవేళ అతను భక్తిపై నిలబడితే పరమాత్మ అతన్ని మృత్యువు ముఖం నుండి బయటకు తీసుకువస్తారు. అతన్ని ఆరోగ్యునిగా చేసి వంద శాతం అనగా పూర్తి ఆయుస్సు జీవనాన్ని ఇచ్చేస్తాడు. –లేఖకుడు)

ఇంతలో కోడలు వచ్చింది మరియు అంది ఏమనంటే తండ్రిగారు! స్నానం చేయండి. ధోతి అక్కడే విడిచిపెట్టండి. నేను ఉతికేస్తాను. రామభక్తుడు అనినాడు ఏమనంటే కోడలా! నీకు ఇంటిలో పని చాలా ఉంటుంది. వంటపని, నీళ్లు పెట్టుట, పశువులని కాపాడుట. నేను ఉతుక్కుంటాను. నా కాలు కూడ మంచిగా అయినది. కొంచెం నొప్పి ఉంటుంది. రామభక్తుడు స్నానం చేసి ధోతి మార్చుకొని ధోతి ఉతకనారంభించాడు. అదే సమయంలో పిల్లలు వచ్చి ధోతి లాక్కొనిరి మరియు తీసుకొని లోపలికీ పరుగెత్తి అమ్మకు ఇచ్చిరి. తరువాత కుర్తా(షర్ట్) కూడ తీసుకుపోయిరి. రెండవ కుర్తా తీసుకువచ్చి ఇచ్చిరి. అబ్బాయి పొలంనుండి మేత తీసుకొని వచ్చినాడు మరియు ఎప్పటిలాగే తండ్రిని చూశాడు మరియు ఏమి మాట్లాడకుండ ఇంటిలోకి వెళ్లినాడు. అతను చూశాడు భార్య నిర్మల హలవా తయారు చేస్తుందేను. అతను ఎదైన పండుగ కావచ్చు అనుకున్నాడు. తరువాత కూర రొట్టెలు చేసింది. మొట్టమొదట గురు భగవానుడికీ రెండు గిన్నెలలో భోగం పెట్టి మొక్కింది మరియు తరువాత ఒక పల్లెంలో రొట్టె, గిన్నెలో హలవా మరియు కూర వేసి తన మామగారి దగ్గరకు తీసుకుపోయి అన్నది, మామగారు! భోజనం చేయ్యండి. ఆకలి వేస్తుండవచ్చు, దూరంనుండి వచ్చారు. రామభక్తుడు అన్నాడు, కూమారి! నాకు ఇవేవి అరగవు. నెయ్యి పూయని రొట్టెలు తీసుకురా, లేదంటే నేను రోగి అవుతాను. రామభక్తుడు ఆలోచించాడు ఏమనంటే భావనలో మునిగి కోడలైతే అన్ని సేవలు చేస్తున్నది, కానీ అబ్బాయి ఈమెని బెదరిస్తాడు, ఎందుకంటే వాడికీ సత్సంగం జ్ఞానం లేదు. ఇంటిలో గొడవ అవగలదు. ఇంతలో అబ్బాయి కూడ వచ్చినాడు. తన భార్యను అన్నాడు ఏమనంటే తండ్రి సరిగ్గానే అంటున్నాడు, లోపలికి తీసుకుపో. తండ్రి గది గల్లీకీ ముందు ఉండేది. పిల్లలది లోపలికి ఉండేది. భార్య అంది, నిశ్శబ్దంగా ఉండండి, నేను చాలా పాపములనీ మూటకట్టుకున్నాను. ఇక మామగారి సేవ నేనే స్వయంగా చేస్తాను. అబ్బాయి ఏమి మాట్లాడలేదు. రామభక్తుడు ఇద్దరు మనుమలకీ కొంచెం కొంచెం హలవా ఇచ్చినాడు. కోడలికి ఇవ్వబోవగా అంది ఏమనంటే మీరేం తింటారు? ఇంటిలో ఇంకా చాలా హలవా ప్రసాదం ఉంది. తండ్రిగారు మీరు తినండి మీరు తినకపోతే నా ఆత్మ ఏడుస్తుంది. భక్తుడు రామభక్తుడు గురుదేవ భగవానులనీ స్మరణ చేసి భోజనం చేసినాడు. ప్రతిరోజు కోడలు మెత్త–మెత్తని రోటిలు వేడి–వేడివి చేసి తన చేత్తో తినిపించేది. ప్రతిరోజు బట్టలు ఉతికేది మరియు అనేది తండ్రిగారు! భజన చేసుకోండి.

ఒకరోజు రామభక్తుడి అత్తమ్మ కొడుకు రామనివాస్ వచ్చినాడు. రామభక్తుడు అతన్ని ఛాతీతో హత్తుకొని అనినాడు రేయ్ సోదరా! నీ కృపతో మా ఇల్లు స్వర్గం అయింది. రామనివాస్ అనినాడు మామ కొడుకైన రామనివాస్ ద్వారా ఏమి అవలేదు. ఇది గురుదేవుల శబ్ద–శక్తి యొక్క అద్భుతం. మీరు మరియు నేను ఇంతకు ముందు సిగ్రా–గోనే ఆడుకునేవాళ్లము. నా వలన

అయ్యేదుంటే అప్పుడే అయ్యేది కదా. గురుదేవులు అనేవారు ఏమనంటే రామభక్తుడు గత జన్మలో భక్తుడిగా ఉండేను. ఇంటి యొక్క మోహంవలన ఇతని మర్యాదలో తప్పు జరిగినది. దానివలన ఇంత కష్టములు పడినాడు. ఇక ఇతను మహాదు:ఖి అయినాడు. అప్పుడు నీతోపాటు వచ్చినాడు. లేకపోతే మీరు రామభక్తుడిని ఎన్నిమార్లు అడిగారు సత్సంగంలోకి రమ్మని, కానీ మోహ-మాయలో గుడ్డివాడై ఉండేను. ఈ కష్టం మరియు పుత్రుడి కోడలి వ్యవహారము అతనికోసం వరమైనవి. కబీర్‌గారు అనినారు:-

కబీర్, సుఖ కే మాథే పత్థర్ పడో, జో నామ్ హృదయ్ సే జాయ్ ।
బలిహారి వా దు:ఖ కే, జో పల్-పల్ రామ రటాయ్ ॥

భావార్థము:- హే పరమాత్మ ఇంత సుఖం కూడ ఇవ్వకండి దానిచే నిన్ను మరచిపోతాము. ఏ దు:ఖంతో పరమాత్మ జ్ఞాపకం క్షణ-క్షణం ఉంటుందో, అలాంటి దు:ఖమును ఎల్లప్పుడు ఇస్తూ ఉండండి. నేను (బలిహారిని)బలి అవుతాను, ఆ దు:ఖమ్మునకు, దాని కారణంగా పరమాత్మ శరణు లభించినది.

భక్తుడు రామభక్తుడు భక్త రామనివాస్‌తో అనినాడు ఏమనంటే ఈసారి సత్సంగానికీ కొడుకు ప్రేమ సింహ్‌ను తీసుకుపో. ఇతని ఉద్ధరణ కూడ జరుగుతుంది. రాబోవు సత్సంగానికీ, ఏదైతే ఒక నెల తరువాత రాబోతుంది. భక్త రామనివాస్ వచ్చినాడు మరియు ప్రేమసింహ్‌ను తన ఇంటికీ వెళ్లాలి అనే నేపంతో తీసుకెళ్లిరి. ఇంటి నుండి సత్సంగానికి తీసుకెళ్లిరి. మూడు రోజుల వరకు ఆశ్రమంలో ఉండిరి. సత్సంగం వినిరి. వేరే పాత భక్తులనుండి వారి ఆపదలు వినగానే సత్సంగంలో లీనమయ్యాడు. రామభక్తుడి కుటుంబం ఒక్కసారే మారిపోయింది. భక్తి-సేవా చేసి ఆత్మకళ్యాణం ను పొందినాడు.

## " సత్సంగం వలన ఇంటి కలహాలు సమాప్తం అవుతాయి "

ఒక అత్త తన కోడలిపై మాటి-మాటికీ కోపం చేస్తుండేది. చిన్న-చిన్న తప్పులని పెద్దచేసి ఎక్కించి చేప్పేది. పుత్రుడు తన భార్యని బెదరించేవాడు. ఈ విధంగా ఇల్లు నరకం అయి ఉండేను. కోడలు తన అత్తమ్మతో అప్పుడప్పుడు చెప్పేది ఏమనంటే మీరు సత్సంగకు వెళ్తు ఉండండి. మన ఇంటి ప్రక్క ఆవిడ కూడ వెళ్తుంది. అత్తమ్మ అంది ఏమనంటే సత్సంగంలోకి చెడ్డపేరుకల ఆడవాళ్లు వెళ్తారు, వారికీ సంసారంలో ఎలాంటి గౌరవం ఉండదు, ఎవరైతే మంచి కులం కలవారు కారు. మనం ఒక వంశస్థులము(కులంవారము). మనకీ ఏమి పని సత్సంగంతో? ఇలా కోడలు చాలాసార్లు ప్రయత్నించింది, కానీ అత్తమ్మ అంగీకరించుటకు సిద్ధంగా లేకుండేను. ఒకరోజు ఊరిలోని ఆడమనిషి ఏదో పనిమీద వారి ఇంటికీ వచ్చింది. అత్తమ్మ తన కోడల్ని తిడుచుండేను, బెదరిస్తూ ఉండింది ఏమనంటే రానీ నీ మొగుణ్ణి, నేడు నీ బలుపు తీస్తాను. అస్సలు విషయం ఏమిటంటే గ్లాసులో ఛాయ్ ఉండేను అది అత్తకోసం పోసి ఉండేను. కోడలు బిడ్డను తీసుకోవడానికి లోపలికి వెళ్లింది. బిడ్డ పడుకుని ఉండేను. తెలివి వచ్చాకా ఏడుస్తూ ఉండేను. ఆ బిడ్డని లేపి తీసుకురావడంలో ఒక్క నిమిషం కూడ కాలేదు. ఇంతలోనే ఒక కుక్క వచ్చింది. ఛాయ్ గ్లాసులో నాలుక పెట్టింది. గ్లాసు కింద పడింది. ఛాయ్ భూమిపై పడిపోయింది. అత్తమ్మ వాకిలిలో ఆ గ్లాసునుండి కేవలం 20 అడుగుల దూరంలో మంచంపై కూర్చొని ఉండింది. బలంగానే ఉంది. పొలాల్లో తిరగడానికీ వచ్చేది, కానీ పనిలో చేయ్యి కలిపేది కాదు.

ఇదే విషయంపై కలహం నడుస్తుండేది. గ్రామంలోని రెండవవాడ నుండి వచ్చిన ఆవిడ సత్సంగానికీ వెళ్తుండేది. అన్ని మాటలు విని ఆమె భతేరి( ఆ అత్తమ్మ పేరు భతేరి ఉండేను) తో అన్నది ఏమనంటే మీరు సత్సంగానికీ వస్తుఉండండి. ఆమె సమాధానం మాత్రము అదే. ఆ సత్సంగం వెళ్లు భక్తురాలు చాలా సమయం సత్సంగంలో వినినటువంటి మాటలు చెప్పింది, కానీ భతేరి అంగీకరించుటకు తయారు లేకుండేను. భతేరి రెండవ సోదరి అదే వాడలో వివాహం చేసుకొని ఉండేను. ఆమెను కలవడానికీ వచ్చిన సత్సంగంకు వెళ్లు ఆవిడ జానకి ఉండేను. భతేరి సోదరి పేరు దయాకౌర్ ఉండేను. జానకి వెళ్లి దయాకౌర్‌కీ చెప్పింది ఏమనంటే నీ సోదరి భతేరి ఇంటిని నరకం చేసుకుంది. విషయం లేకపోయిన గొడవ పెడుతుంది. నేను నిన్న ఏదో పనిమీద పోయాను. ఒక ఛాయ్‌గ్లాస్ కుక్క కింద పడేసింది. దానికే పెద్ద మహాభారతం చేసింది. దయాకౌర్ కూడ జానకీ చెప్పడం వలనే సత్సంగం వినడానికీ పోయి ఉండేను మరియు దీక్ష తీసుకొని ఉండేను. జానికీ అంది ఆమెను ఎలాగైన ఒకసారి సత్సంగంలోకి తీసుకెళ్లు. ఎప్పటివరకు సంత్ యొక్క విచారములు వినడానికి దొరకవో, వ్యక్తి వ్యర్థమైన చింతలో స్వయం ఉంటాడు మరియు ఇంటి సభ్యులను కూడ చింతలో ఉంచుతాడు. దయాకౌర్ తర్వాతి రోజున తన సోదరి ఇంటికి పోయినది. ఏదో ఒక నేపంతో భతేరిని తన ఇంటికి తీసుకుపోయింది. అక్కడ మిగత ఆడవాళ్లు సత్సంగంలో వెళ్లడానికీ జానకీ ఇంటి ముందు నిలబడి ఉండేను. ఆమె దయాకౌర్‌ని సత్సంగంలోకి రమ్మని చెప్పడానికి ఆమె ఇంటికి పోయిఉండేను. అక్కడ ఆమె సోదరి భతేరిని చూసి ఆమెను కూడ చెప్పి-విని తనతో తీసుకెళ్లింది. భతేరి జీవితంలో మొదటిసారి సత్సంగం విన్నది. ఆశ్రమంలో ఎటువంటి స్త్రీ-పురుషులుంటారు, అన్ని కళ్లతో చూసేసరికి మంచిగా అనిపించింది. ఏదైతే చెడుగా వినిఉండిందో, అలా ఆశ్రమంలో ఎక్కడ చూడడానికీ దొరకలేదు. సత్సంగంలో చెప్పబడినది ఏమిటంటే కొందరు వ్యక్తులు తమ సోదరి- కూతుళ్ల మరియు మిగత స్త్రీలని సత్సంగానికీ పంపిచరు మరియు వారు స్వయంగా వెళ్లరు. వారు అంటారు ఏమనంటే మేము సత్సంగంలోకి వెళ్లడం వలన మా గౌరవం నాశనం అవుతుంది. మా కోడలు-కూతుళ్లకీ చెడ్డపేరు వస్తుంది. వారు విచారం చేయాలి సత్సంగంలోకి రాకపోవడం వలన పరమాత్మ విధానం యొక్క జ్ఞానం ఉ ండదు, భక్తి చేయని స్త్రీ పురుషులు వచ్చు జీవనంలో పెద్ద కష్టాలు అనుభవిస్తారు.

★ సూక్ష్మవేదంలో చెప్పబడినది ఏమిటంటే ఏ మనుషులు శరీరంను పొంది భక్తి చేయరో, వారికీ ఎలాంటి హాని జరుగుతుందో?

కబీర్, హరి కే నామ బినా, నారి కుతియా హెూయ్ । గలీ-గలీ భౌకత్ ఫిరై, టుక్ నా డాలై కోయ్ ॥

**సంత్ గరీబ్‌దాస్‌గారి వాణి నుండి:-**

బిబి పడదై రహే థి, డ్యోడి లగతీ బాహర్ । అబ్ గాత్ ఉఘాడై ఫిరతీ హై, బన కుతియా బాజార్ ।
వే పడదే కీ సున్దరి, సునో సందేశా మోర్ । గాత్ ఉఘాడై ఫిరతీ హై కరే సరాంయో శోర్ ॥
నక్ బేసర్ నక్ పర బనీ, పహరేం థి హార్ హమేల్ । సుందరి సే కుతియా బనీ, సున్ సాహెబ్ (ప్రభు) కే ఖేల్ ॥

ఈ కథ విని రామ్‌ప్యారీ(రామో) కళ్లు తెరుచుకున్నవి. తర్వాతి రోజున కస్తూరితో పాటు సత్సంగంకు వెళ్లింది మరియు ఒక సత్సంగం వినగానే దీక్ష తీసుకుంది. తరువాత ఒక రోజు భోజనం ఇచ్చు సేవని అడిగింది. అన్ని కుటుంబాలు అన్నాయి సోదరి! మేము మా సేవని విడిచిపెట్టలేము. గురువుగారు మరల వస్తారు, అప్పుడు నీ వంతు వచ్చేలా చూస్తాము. భక్తురాలు రామోకైతే ఒక్క క్షణం కూడ శాంతి లేకుండేను. ఏడుపు మొఖం పెట్టుకుంది. ఆ సమయంలోనే కస్తూరి అంది సోదరి! మళ్లీ నా వంతు వస్తాది అప్పుడు ఉదయం భోజనం నేను చేస్తాను, రాత్రి నీవు చేయ్. రామో ఆనందానికి హద్దులు లేకుండేను. ఎక్కడిక్కెడో పాదాలు వెళ్లాయి, వంతు రాగానే రాత్రి భోజనం తయారుచేసింది. ఖీర్-హలవా-కూర, సన్నని రొట్టెలు చేసింది. కానీ లీలా సతగురు చేసిరి, రామోకీ తీక్షణమైన జ్వరం వచ్చినది. శరీరం నిప్పులాగా కాలుచుండేను. ఒక్క అడుగు కూడ నడిచే ఓపిక/బలం లేకుండేను. అదే సమయంలో రామో కొడుకు వచ్చినాడు. సోదరి రామో అంది కుమారా! ఈ రోజు నా ఒక్క పని చేయ్, నీ ఋణం జీవితాంతం మరచిపోను. కుమారా! నేను గురువు చేసుకున్నాను. ఈ రోజు రాత్రి ఇచ్చు భండారా(భోజనం) నేను సోదరి కస్తూరి వంతునుండి అడిగిమరి తీసుకున్నాను. కూమారా చూడు నాకు తీవ్రమైన జ్వరం వచ్చింది. శరీరం నిప్పులాగా కాలుచున్నది. నడిచే బలంకూడ లేదు. అబ్బాయి అన్నాడు నాకు సమయం లేదు. నేను వెళ్లి ఆశ్రమంలో భోజనం ఇవ్వలేను. అమ్మ నీవు ఆ ఆశ్రమంలోకి వెళ్తు ఉండకు. నాకు మీ గురించి చాలా వినవల్సి వస్తోంది. ఇది విని భక్తురాలు రామో వెక్కి-వెక్కి ఏడవసాగింది. అబ్బాయికీ దయా కలిగింది. కానీ అసహనంతో అన్నాడు, ఎక్కడ ఉంది భోజనం, ఇచ్చి వస్తాను. రామో సోదరి తక్షణమే లేచింది మరియు భోజనం అంతా ఇచ్చేసింది. అబ్బాయి ఆ భోజనాన్ని ఒక పెద్దగిన్నెల సద్దిలో ఉంచుకొని ఆశ్రమానికీ తీసుకుపోయాడు. రామో గురువుగారికి పలుమార్లు నివేదించెది గురువుగారు! అబ్బాయి మత్తు సేవిస్తాడు. ఇంటిని పికీ పందిరి వేసినట్టు చేశాడు. మాట వినడు. అతన్ని కూడ శరణులోకి తీసుకోండి మహారాజ్. తరువాతి రోజునే అబ్బాయిని

ఆశ్రమంలో చూసి మిగత భక్తులు మరియు భక్తురాల్లు అనిరి గురువుగారు వినినారు రామో దు:ఖితురాలిది. అబ్బాయి స్వయంగా భోజనం తీసుకొని వచ్చినాడు. గురువుగారికీ తెలియగానే హర్షం అయింది కూమారి రామోకీ మంచి జరుగుతుందని. భగవంతుడు వినినారు, అబ్బాయి అనినాడు, మహారాజ్‌గారు! మా తల్లిగారికీ జ్వరము వచ్చినది. నన్ను పంపించింది. భోజనం చేయ్యండి. సంత్‌గారు భోజనం కోసం కూర్చున్నారు మరియు ఆలోచించిరి అబ్బాయి మొదటిసారి వచ్చాడు, కొంత జ్ఞానంను వినిపిస్తాను. సంత్‌గారు చెప్పడం ఆరంభించిరి కూమారా! తల్లి–తండ్రుల సేవా చేయ్యాలి. వారి ఆజ్ఞను పాలించాలి. మోక్షం కోసం గురువు శరణులోకి వెళ్లి భక్తి చేయాలి. మత్తువలన పెద్ద పెద్ద ఇల్లులే నాశనం అయినాయి. అబ్బాయి బలవంతంగా కూర్చుండి ఉండినాడు. అతను క్షణ క్షణం ఆలస్యం అనుభవిస్తుండేను. ఎందుకంటే ఆ రాత్రిలో అతను తన తోటి దొంగలతో కలిసి రాజుగారి ఇంటిలో దొంగతనం చేయదానికీ పోవల్సి ఉండేను. రాత్రి పన్నెండు గంటలకీ నగరంలోని బయటకల గుడిలో కలుసుకొని దొంగలించదానికీ పోవల్సి ఉండేను. రాణులకీ విలువైన హారంలు ఉంటాయి, వాటిని దొంగలించి తెచ్చుకుంటే, మస్తు ధనవంతులు అవచ్చు అని వారి కల్పన ఉండేను. ఇందువలన అబ్బాయి సంత్‌గారితో అన్నాడు బాబాగారు! తొందరగా భోజనం చేయండి. నాకు బోధించాల్సిన అవసరం లేదు. సంత్‌గారికీ మంచిగా అనిపించలేదు. మసస్సులో విచారం చేసినారు రామో వాస్తవంలో దు:ఖిగా ఉంది ఈ రాక్షసుని వలన. తినగానే పాత్రలు కడక్కుందానే పాత్రలు తీసుకొని నగరం వైపు నడవసాగాడు. సగం కంటే ఎక్కువ దూరం నడిచాకా అతని పాదంలో పెద్ద ముల్లు గుచ్చుకుంది. పాదంలో చాలా నొప్పి పెట్టింది. నడవడంలో కూడ చాలా కష్టమైంది. ఎలాగొలాగో ఇంటికి వచ్చాడు. వాకిలిలోనే పాత్రల్ని పడేసి తన తల్లిని అనడం ఆరంభించాడు ఏమనంటే నేడు నీ గురువు దర్శనం చేసుకున్న, నేడే నా భాగ్యం విరిగిపోయింది. నా కాలిలో ముల్లు గుచ్చుకుంది. నేను నడిచే స్థితిలో కూడ లేను నేటినుండి ఆశ్రమం వైపు ముఖం పెట్టుకొని పండుకొనుకూడ. రామోకీ జ్వరం తగ్గి ఉండేను. త్వరగా లేచి ముల్లు గుచ్చుకున్న పాదంను కడిగింది. దానిపై నూనె మడ్డిని (నూనె కింద జమఅయిన మడ్డి) బట్టలో ఉంచి కట్టు కట్టింది మరియు ఉదయం ముల్లు తీయాలి అను యోజన చేసింది. అబ్బాయి తన తల్లితో చాలా కోట్లాడాడు, చెడ్డ మాటలు కూడ అన్నాడు ఎందుకంటే అబ్బాయి కర్మపాల్‌కీ దొంగతనంలో పాల్గొనపోయేసరికీ చాలా పెద్ద హాని జరిగినట్టు అనిపించింది. ఉదయం అయింది. అబ్బాయిపాదం నుండి ముల్లు తీయించింది. తల్లి (రామో) ఇంటి పనిలో మునిగిపోయింది. కొంత సమయంలో ఒక దప్పు చప్పుదు వినబడింది. ఈ విధంగా నగరంలో దప్పు చప్పుడు అయింది అంటే ఎవరో ఒకరికీ మరణ శిక్ష వేయబడినట్టు అని నగరవాసులకీ తెలిసి ఉండేను. ఇందువలన ప్రతిఒక్కరు తమ తమ ఇండ్లనుండి బయటకు వచ్చి ఎవరికీ, ఎందువలన ఈ మరణశిక్ష వేయబడినదో తెలుసుకునేవారు. రాజు సైనికులు ఆ నలుగురు వ్యక్తులతో తమ తప్పుని ప్రజల ఎదుట పలికించుచూండిరి. వారు అనుచుండిరి ఏమనంటే మేము రాజుగారి ఇంటికి దొంగతనం చేయదానికీ పోతిమి. మేము ఘోరమైన అపరాధము చేసితిమి. ఈ రోజు సాయంత్రం మముల్ని ఉరితీసేదరు. ఎవరైన విని ఉంటే ఇలాంటి తప్పును చేయకండి. కర్మపాల్ తన తోటి దొంగలనీ గుర్తుపట్టడంలో ఆలస్యం చేయలేదు మరియు విషయం కూడ అర్థమైపోయింది. రామో అంది మంచిగా అయింది ఇంకా చేయండి దొంగతనం, మీకు ఇదే శిక్ష పడాల్సింది, పని చేసుకొని తినరాదా. రామో తన ఇంటిలోకి వెళ్లిపోయింది. కర్మపాల్

ద్వారంపై భయభీతుడై భయం భయంగా నిలబడి ఉండినాడు. తరువాత ఇంటిలోకి వెళ్లి వెక్కి వెక్కి ఏడవసాగాడు. రామో చూసింది కర్మపాల్ ఎందుకు ఏడుస్తున్నాడు? అడిగింది కర్మపాల్ ఏమి అయింది? ముల్లు కూడ తీయబడినది. ఇప్పుడేమి నొప్పి అవుచున్నది? కర్మపాల్ లేచాడు మరియు తన తల్లిని హత్తుకున్నాడు. అన్నాడు అమ్మ ! ఈ రోజు నీ కొడుకు ఉరి తీయబడేవాడు. అమ్మ నీవు ఎలా జీవించి ఉండేదానివి? రామో అంది నా కొడుకేమైనా దొంగనా? ఎందుకు ఉ రి మెట్టు ఎక్కుతాడు? దొంగలకే శిక్ష పడింది. కర్మపాల్ అన్నాడు, అవునమ్మ! నీ కొడుకు దొంగ ఉండేను. నేడు ఒట్టు వేస్తున్న అమ్మ, నేటి నుండి ఎప్పుడు మత్తును సేవించను. మీతో సత్సంగంకు వస్తాను. మీతో ఇంటి పనిలో చేయుతనిస్తాను. నేను నా జీవితంలో నా తల్లికి ఎప్పటికీ దు:ఖి చేయను. రామో అంది అరే కర్మపాల్! దొంగతనం చేయడం కూడ ఆరంభించావా. అబ్బాయి అన్నాడు అవును అమ్మ! పక్కా దొంగ అయినాను. మీ సతగురు ధన్యులు, ధన్యురాలు నా తల్లి, ఎవరికైతే ఇలాంటి మహాపురుషుడి శరణు లభించింది. అమ్మ నేడే వెళ్దాం, నాకు దీక్ష ఇప్పించు. రామో తక్షణమే అబ్బాయిని భక్తురాలు కస్తూరి వద్దకు తీసుకెళ్లింది. జరిగినదంత చెప్పింది. కస్తూరి కూడ అన్ని పనులు ప్రక్కనపెట్టి వారితోపాటు ఆశ్రమానికీ పోయింది మరియు గురువుగారికీ కృతజ్ఞతలు చెప్పింది. జరిగిన సంఘటన గురించి చెప్పింది, అబ్బాయికీ నామం ఇప్పించింది. వేరొక ఊరిలోని సత్సంగి కుటుంబంలోని అమ్మాయితో కర్మపాల్‌కీ వివాహం జరిగింది. కటుంబం మొత్తం సత్సంగంలోకి రాసాగింది మరియు సేవచేసి సుఖమైన జీవనాన్ని జీవించసాగింది.

రామో అయితే సత్సంగంలోని రంగులో ఎలా మునిగిపోయిందంటే, ఎప్పుడు-ఎప్పుడు సతగురువుగారి మండలి వచ్చి ఆశ్రమంలో ఆగితే, ఆమె ఉదయం వెళ్లెది, ఆలస్యంగా సాయంత్రం వచ్చెది మరియు సేవ చేసేది, పాత్రలు శుభ్రపరిచేది, గురువుగారి వస్త్రంలు ఉతికేది. సత్సంగం యొక్క ఒక శబ్దం కూడ వదిలేదు కాదు. ఒక సమయం చలికాలం ఉండింది. ఉదయం 10 గంటలకీ సత్సంగం ఆరంభమయింది. గురువుగారు రామోతో అనిరి, కుమారీ! నది పై వస్త్రములు ఉతుక్కునిరా. ఎండ కొంత సమయమే ఉంటుంది. సత్సంగం తరువాత వెళ్లితే బట్టలు ఎండవు. రామో సోదరి వస్త్రములని బకెట్‌లో వేసుకొని వెళ్లింది. నది కొంత దూరంలో ఉండింది. బట్టలు బకెట్ నీటిలోవేసి నానబెట్టింది. ఆలోచించింది ఎంతసేపు అయితే బట్టలు నానుతాయో, అప్పటివరకు సత్సంగం విని వస్తాను. ఆశ్రమం బయటివైపు గోడ పై చెవి పెట్టి సత్సంగం వచనాలు వినడం ఆరంభించింది. సత్సంగం సమాపనం(ముగింపు)పై 'సత్‌సాహెబ్' అని వినగానే రామోకీ బట్టలు గుర్తుకు వచ్చాయి. పరుగు పరుగున నది వైపు వెళ్లింది మరియు ఈ రోజు తప్పు జరిగినది అని భయంతో ఉండింది. గురువుగారి మాటల అవహేళన చేసితిని, నాపై మచ్చ పడుతుంది. గురువుగారు నారాజు అయితే నా సేవపై నీళ్లు పడినట్లు అవుతుంది. హే భగవాన్! ఇదేం జరిగింది? ఈ విచారములు చేస్తూనే నదిపై చేరుకోగానే చూసింది, బకెట్ ఖాళీగా ఉంది మరియు వస్త్రములు ఉతకబడి తీగపై ఎండబెట్టబడినవి. అవి ఎండినవి. రామో ఆ సోదరిమణులనీ అడిగింది,ఏవరైతే మొదట నదిపై తమ బట్టలనీ ఉత్తుకోవడానికీ వచ్చిరి, హే అక్కయ్యలు! ఈ బట్టలు మీరు ఎండేసినారా? అందరూ ఆడవాళ్లు రామో వైపు చూసిరి. ఒకరు అనిరి సోదరి! నీ బుర్ర పనిచేస్తోందా లేక పరిహాసం చేస్తున్నావా? నీవే స్వయంగా బట్టలు ఉత్తుకోనుచుంటివి, నిదానంగా. ఉతుకుతుంటే నా పై కూడ నీళ్లు పడుచుండేను. నిన్ను అన్నానుకూడ మెల్లగా ఉ తకమని. నీవే స్వయంగా బట్టలు ఎండేసి పోతేవి. ఇప్పుడు ఏమైనా మందు తాగి వచ్చావాఏంటి?

రామో ఏడవసాగింది మరియు బట్టలన్నింటిని తీసుకొని బకెట్‌లో వేసి ఆశ్రమం వైపు నడవసాగింది. ఆశ్రమంలోని ఒక సేవాదారుడు రామోనీ ఆశ్రమం బయట ఉండి చాలాసేపు సత్సంగం వింటూ ఉండడం చూసి ఉండేను. అతను గురువుగారికీ చెప్పినాడు ఈ రోజు మీ బట్టలు తడిగానే ఉంటాయి, ఎందుకంటే రామో సత్సంగం అయ్యేంతవరకు బయట గోడకు చెవులు పెట్టి సత్సంగం వింటూ ఉండింది అని. ఇప్పుడు వెళ్లింది బట్టలు ఉతకడానికీ. ఇంతలో రామో ఆశ్రమంలోకి ప్రవేశించింది మరియు బట్టలని గురువుగారి దగ్గర ఉంచి వెక్కి-వెక్కి ఏడవసాగింది. సంత్‌గారు బట్టలను ముట్టుకొనగా ఎండి ఉండేను. రామోనీ ఏడవడానికీకల కారణం ఏమిటి అని అడగగా రామో చెప్పింది గురువుగారు! మీరు దు:ఖితులై స్వయంగా బట్టలు ఉతికినారు. నా వలన తప్పు జరిగింది. నేను బట్టలు నానబెట్టి కొంత సమయం సత్సంగం వినినాకా బట్టలు ఉతుకుతాను అని ఆలోచించాను, కానీ ధ్యాస లేకుండాఅయింది. గురువుగారు అన్నారు కుమారీ! పరమాత్మ కబీర్‌గారే రామో అయి బట్టలు ఉతికీ వెళ్లినారు.

జ్యోం బచ్చా గవు కీ నజర్ మే, యుం సాంయి కుం సంత్ ।
భక్తోం కే పిఛే ఫిరే, భక్త వచ్ఛల్ భగవన్త ॥

శబ్దార్థం :- ఎలా అయితే ఆవు తన బిడ్డవైపు ఒక దృష్టి పెట్టుకొని వుంటుంది ఎందుకంటే ఏ పశు పక్షి లేదా మనుషులు తన బిడ్డను చంపకుండా వుండేలా. ఈ విధముగా పరమాత్మ తన భక్తులపై దృషి పెడతాడు ఎలా అయితె ఆవు యొక్క బిడ్డ (దూడా) ఆడుతూ ఎగురుతూ ఎటువైపు పరుగెడుతూ వుంటుంది ఆవు కూడా దాని వెనకాలే దాని సురక్షితం కొరకు పరుగెడుతుంది. ఈ విధముగ పరమాత్మ ఆ భక్తులకి శ్రేయష్కరమై వున్నడు. తన భక్తుల వెనక-వెనక తిరుగుతాడు. వారి సురక్షితము కొరకు వెంట వుంటాడు

పరమాత్మ అబ్రహీమ్ సుల్తాన్ అధమ్‌నీ నరకం నుండి బయట పడేయడం కోసం బాంది రూపంలో స్త్రీగా మారి శరీరంపై కొరడా దెబ్బలు తినిరి. కూమారీ దు:ఖితులుగా అవకు, నీ ఉద్దేశ్యం తప్పుగా లేకుండేను. పరమాత్మ అయితే సత్యమైన బంధమునకు మరియు భావంకు ఆకలిగా ఉంటాడు. రామో శాంతించింది. సత్సంగం వలన రామో బాగుపడింది. మోక్షం కూడ లభించింది.

కబీర్, సతగురు శరణ మేం ఆనే సే, ఆయి టలై బలా ।
జై భాగ్య మేం సులీ లిఖి హెూ, కాంటే మేం టల్ జాయ్ ॥

భావార్థం :- సమర్థ్ కబీర్ పరమేశ్వర్ యొక్క కృపా పాత్రులు సచ్చా గురు (దయగల నిజమైన గురువు) (సత్‌గురు) నుండి దీక్ష తీసుకునేవారు భగత్-భగత్‌మతి (భగత్= భక్తుడు, భగత్‌మతి= భక్తురాలు) ల రక్షణ పరమాత్మ చేస్తారు. ఒక వేళ్ల పూర్వజన్మ యొక్క పాపాల కారణం చేత సాధకుడికి మరణ శిక్ష ఉరిశిక్ష తో మరణించాలని భాగ్యంలో రాసి ఉంటే అది చాలా భాధా కరమైనది, పరమాత్మ సాధకుని కి మృత్యువు గండంను సమాప్తం చేసి చిన్న-చిన్న గడంలాగా ఎలాగైతే కాలికి ముళ్ళుగుచ్చుకోవడం వంటి వాటి పై తప్పిస్తాడు (గొడ్డలి తో ఉన్న సంకటాన్ని గోరు తో తీసేస్తారు). భయంకరమైన శిక్షణు కూడా నామమాత్రపు శిక్షగా మారుస్తాడు ఇది చాలా పెద్ద సమస్యయైవుండెను.

# "దొంగ ఎన్నటికీ ధనవంతుడు కాలేడు"

కబీర్ పరమేశ్వరులు తమ విధానుసారంగా ఒక నగరంలోకి బయట కల అడవిలో ఆశ్రమం నిర్మించుకొని ఉండేవారు. కొన్ని రోజులు ఆశ్రమంలో ఉండేవారు, సత్సంగం చేసేవారు. తరువాత తిరుగుటకు వెళ్లేవారు. వారికి ఒక జాట్ రైతు శిష్యుడిగా ఉండేవాడు. కొన్ని నెలలే అయ్యింది ఆయన శిష్యుడై. రైతు డబ్బులులేని వాడు. అతడి దగ్గర ఒక ఎద్దు ఉండేది. దానితోనే వేరే రైతుతో కలిసి–మెలిసి వ్యవసాయం చేసేవాడు. రెండు రోజులు వేరే వారి ఎద్దుల స్వయంగా తీసుకొని వాటితో నాగలి దున్నేవాడు. తరువాత రెండు రోజులు వేరే రైతు అతని ఎద్దును తీసుకుని తన ఎద్దును నాగలికి కట్టి దున్నేవాడు. రైతు తన గుడిసే ముందు వాకిలిలో ఎద్దును కట్టేసేవాడు. ఒక రాత్రిలో ఒక దొంగ ఆ రైతు ఎద్దుని దొంగిలిస్తాడు. రైతు చూశాడు ఎద్దు దొంగలించడినది అని, అతను ఉదయమే ఆశ్రమానికీ వెళ్లిపోయాడు. గురుదేవులకీ తన దు:ఖమును తెలిపినాడు. గురుదేవులు అనిరి కుమారా! విశ్వాసం ఉంచూ పరమాత్మపై, దానం– ధర్మం– భక్తి చేస్తూ ఉండు, నీకు పరమాత్మ రెండు ఎద్దులు ఇస్తాడు. ఎవరైతే దొంగలించారో, అతడు పాపంలో భాగస్థుడైనాడు. పరమేశ్వరుడి దయవలన వర్షాలు మంచిగా పడ్డాయి. రైతు పంట నాలుగు రెట్లు పండింది. భక్తుడు రైతు రెండు ఎద్దులనీ కొనుక్కున్నాడు మరియు వాటికి మంచి ఆహారం తినిపించాడు. ఎద్దులు దున్నపోతుల్లా చాలా బలంగా తయారైనాయి. గ్రామంలో అతని ఎద్దుల గురించి చర్చించేవారు. ఒక సంవత్సరం తరువాత ఆ దొంగ అదే ప్రాతంలో దొంగతనానికీ వచ్చాడు. ఎక్కడ దొంగలించడానికీ దొరకలేదు. దొంగ ఆలోచించాడు ఎవరి ఎద్దునైతే పోయినసారి దొంగలించానో, అతని ఇంటినీ చూస్తాను, చెప్పలేము వేరే ఎద్దు తెచ్చుకోవచ్చు. చూశాడు రెండు ఎద్దులు దున్నపోతుల్లాంటివి కట్టి ఉండేను. దొంగ రెండిటినీ దొంగలిస్తాడు. రైతు మేల్కొనగా ఎద్దులు దొంగలించబడి ఉండేను. గురువుగారికి చెప్పగా గురువుగారు అనిరి కుమారా! నీ ఇంటిలో నాలుగు ఎద్దులనీ ఇస్తాడు భగవానుడు. దొంగ ఎప్పటికీ సేటు కాలేడు. పాపములనీ మూటకట్టుకుంటాడు. దయ పరమాత్మది, ఆశీర్వాదం గురుదేవులది, వర్షాలు రైతులనీ సంతోషపరచినవి. భక్తుడైన రైతు వద్ద భూమి కొంచమే ఉండింది, కానీ వర్షాలు లేకపోవడం వలన వ్యవసాయం కొంత భూమిలోనే చేసేవాడు. వర్షాలు మంచిగా పడినాయి. రెండు ఎద్దులు కొనుకున్నాడు, రెండు ఋణముగా తీసుకున్నాడు, వ్యవసాయం ఎక్కువ భూమిలోనే చేశాడు. ఒక పాలేరునీ పెట్టుకున్నాడు. ఒక సంవత్సరంలో మొత్తం ఋణం తీరిపోయింది. ఎద్దులు నాలుగు అయినాయి, దున్నపోతుల్లాంటివి, పెద్ద–పెద్దవి, బలమైనవి. మంచి ఇల్లు కట్టుకున్నాడు. దొంగ రెండు సంవత్సరాల తరువాత అటువైపు వచ్చినాడు మరియు మొదట అదే రైతు స్థితిని చూడడానికీ వెళ్లాడు. దొంగ చూశాడు నాలుగు ఎద్దులు దున్నపోతుల్లాంటివి కూర్చుండి ఉండినవి మరియు దొంగ దగ్గర రెండు రోజుల పిండి మిగిలి ఉండేను. డబ్బులు లేకుండా అయినాడు. దొంగ రైతును రాత్రిలో నిద్రనుండి లేపగా, రైతు అడిగినారు, ఎవరు మీరని? దొంగ అంటాడు నేను దొంగనీ మూడు ఎద్దులనీ దొంగలించినవాడను. రైతు అంటాడు, సోదరా! నా నిద్రనీ చెడగొట్టకు, నీవు నీ పని చేసుకో. పరమాత్మ తనది చేస్తున్నారు, నన్ను పడుకోనివ్వు. దొంగ కాళ్లు పట్టుకున్నాడు మరియు అనినాడు, హే దేవతా! నా ద్వారా ఇప్పుడు దొంగలించడం అవడం లేదు. ఒక్క విషయం చెప్పండి, మీ దొంగ మీ ఎదుట నిలబడి ఉన్నాడు, మీరు పట్టుకోవడం కూడ చేస్తలేరు. హే

సోదరా! నీ ఒక ఎద్దును నేను దొంగలించాను, నీ ఇంటిలో తర్వాతి సంవత్సరం రెండు ఎద్దులు దున్నపోతుల్లాంటివి కట్టి ఉండేను, ఆ రెండిటిని కూడ నేనే దొంగలించుకుపోయాను. నేడు రెండు సంవత్సరాలు తరువాత మీ వాకిలిలో నాలుగు ఎద్దులు దున్నపోతుల్లా కట్టి ఉన్నవి. నా ఇల్లు సర్వనాశనమై ఉంది. పిల్లలు ఆకలితో ఉంటారు. నన్ను కొట్టు లేదంటే విడిచిపెట్టు, నాకు మాత్రము నీ వికాసపు(పెరుగుదల) రహస్యం చెప్పు. నేను కూడ జాట్ రైతునే, భూమికూడ ఉంది. నిర్ధనుడను. భక్తుడైన రైతు దొంగతో అనినాడు, మీరు స్నానం చేయండి, అన్నం తినండి. దొంగ అలానే చేశాడు. తరువాత భక్తుడు ఆ దొంగనీ ఆశ్రమంలోకి తీసుకుపోయాడు. గురుదేవులకీ జరిగినదంతా వివరించిరి. గురుదేవులు దొంగకీ జ్ఞానంను వివరించిరి. ఏడు-ఏనిమిది రోజులు భక్త రైతు దొంగనీ తన ఇంటివద్దనే ఉంచుకున్నాడు మరియు ప్రతిరోజు గురువుగారి దగ్గరికీ తీసుకెళ్లి సత్సంగం వినిపించిరి. దొంగకీ దీక్షను ఇప్పించిరి. గురుదేవులు భక్తుడైన రైతుతో అనినాడు, కుమారా! కొత్త భక్తుడికీ ఒక ఎద్దుని అరువుగా ఇవ్వు. వ్యవసాయం చేస్తాడు, నీ డబ్బులు తిరిగి ఇస్తాడు. భక్తుడన్నాడు, గురుదేవులు సరే అని. భక్తుడైన రైతు కొత్త భక్తుడికీ ఒక ఎద్దు ఇచ్చినాడు. కొత్త భక్తుడు ప్రతినెల సత్సంగంకు వచ్చేవాడు. కుటుంబం మొత్తానికీ నామం(దీక్ష) ఇప్పించినాడు. రెండు సంవత్సరాలలో ఆర్థిక స్థితి మంచిగా అయింది. ఒక ఎద్దు+ మూడు మొదట దొంగిలించిన ఎద్దుల రూపాయలు తీసుకొని కొత్త(దొంగ) భక్తుడు ఆ రైతు ఇంటికి వచ్చినాడు. అతని పిల్లలు కూడ వెంట ఉండిరి. భక్తుడైన రైతుకు ఆ కొత్త భక్తుడు డబ్బునీ ఇచ్చి తనను క్షమించమని అడుగుతాడు. ఇంకా అంటాడు ఏమనంటే మీరు చేసిన సహాయం(ఉపకారం) నా ఏడు తరాలవాళ్లు కూడ తీర్చలేరు. పాత భక్తుడు అనినాడు హే సోదరా! ఇదంతా గురుదేవుల కృపయే. వారి వచనం ఫలించినది. మీరు ఈ డబ్బునంతా గురుదేవులకీ దాన రూపంలో ఇచ్చేయండి. నాకైతే వారు ఎప్పుడో మొదటికంటే ఎన్నోరెట్లు ఎద్దుల రాశిని ఇచ్చి ఉండిరి. వీటితో నాకు ఏమి పని. నాకు పనికీ రావు. ఇద్దరు భక్తులు గురుదేవుల వద్దకు వెళ్లిరి మరియు దానం చేయవలిసిన మొత్తాన్ని చరణములలో ఉంచిరి. గురుదేవులు భోజనం-భండారా చేసిరి, సత్సంగం చేసిరి. ఈ విధంగా దొంగలించిన ధనం మురికీ కాల్వలోకి వెళ్తుంది. భక్తుడు ఎల్లప్పుడు వికసిస్తూనే ఉంటాడు.

⇨ సంస్కారములు అంటువ్యాధుల్లా విస్తరిస్తాయి :-

మంచి మరియు చెడు సంస్కారములు అంటు వ్యాధులాగా వ్యాపిస్తాయి, ఎలాఐతే భక్తుడి చేతితో నాటబడిన విత్తనంలో కూడ భక్తి సంస్కారములు ప్రవేశిస్తాయి. ఎవరైతే ఆ అన్నంను తింటారో అందులో కూడ భక్తి యొక్క ప్రేరణ ఉంటుంది.

ఒకవేళ ఎవరైన మత్తు సేవించు మరియు వేరే విచారములను మనస్సులో ఆలోచన చేస్తూన్న నాగలివాడు బీజం(విత్తనాన్ని)ను నాటుతాడో ఆ విత్తనంలో కూడ అతని విచారములు ప్రవేశిస్తాయి, అవి ఆ అన్నంను తినువారినీ ప్రభావితం చేస్తాయి.

ఉదహరణ:- ఒక సోదరి గురువు ద్వారా దీక్ష తీసుకొని ఉండేను. ఆమె ఇంటికీ గురుదేవులు వచ్చిరి మరియు ఆయనతో పాటు ఒక శిష్యుడుకూడ ఉండినాడు. ఆ సోదరి యొక్క సోదరి కూడ ఏదో పనిమీద అదే రోజు వచ్చినది.

ఆమె అల్లుడు చనిపోయి ఉండేను. అమ్మాయికీ చిన్న-చిన్న పిల్లలు ఉండిరి. ఆమె చాలా చింతిస్తూ ఉండేది. ఉండి-ఉండి ఆలోచనలు వస్తు ఉండినవి, అమ్మాయి ఎలా జీవిస్తుందని, బిడ్డ జీవితం నాశనం అయిందని. మరది-బావ ఎవరు అవుతారు? పిల్లలని ఎవరు పెద్ద చేస్తారు?

భగవంతుడా! ఇది ఏమి జరిగింది? ఏ జన్మలోని పాపం అడ్డుతగిలినది?ఉపదేశం తీసుకున్న సోదరి భోజనం తయారు చేయసాగింది. ఆమె సోదరి సహాయం చేస్తుండింది. ఎక్కువ భోజనం అల్లుడు చనిపోయిన ఆ సోదరి చేసింది. సంత్-భక్తుడు అన్నం తిని పడుకున్నారు. ఉదయం భక్తుడు గురుదేవులతో అన్నాడు ఏమనంటే హే గురుదేవ్! రాత్రి నిద్ర యందు మనస్సు చాలా దు:ఖింగా ఉంది. నా అల్లుడే చనిపోయినట్టు. అమ్మాయికీ చిన్న-చిన్న పిల్లలు ఉన్నారు. వారికై అమితంగా చింతిస్తుండినాడు. వీరు ఎలా ఉంటారు? ఎలా జీవిస్తారు? గురుదేవులు భక్తురాలిని అడిగినారు, కూమారి! రాత్రి భోజనం ఎవరు చేసినారు? ఆమె సమాధానం ఇచ్చింది తన చిన్న సోదరి వచ్చియుండే, ఆమె చేసినది అని. సంత్ అడిగారు ఏమనంటే ఆమెకు ఎమైనా కష్టం ఉ ందా? భక్తురాలు సమాధానం ఇచ్చింది, గురుదేవా! కష్టం అయితే చాలానే ఉంది. అమ్మాయికీ చిన్న పిల్లలున్నారు. అల్లుడి మృత్యువు జరిగినది. పూర్తి రోజంతా నా సోదరి ఈ చింతలోనే ఉ ంటుంది. రోజులో ఎన్నోసార్లు అంటూ ఉంటుంది అమ్మాయి జీవితం ఎలా? ఎలా పిల్లల్ని పెద్ద చేస్తుంది?

గురుదేవులు శిష్యునికీ చెప్పిరి ఆ కుమారీ విచారములు భోజనంలో ప్రవేశింపబడినవి మరియు తిన్నవారిని ప్రభావితం చేసినవి. నాకు కూడ ఈ బాధ రాత్రంతా ఉండింది. ఈ విధంగానే ఒకవేళ భక్తి నామ స్మరణ లేదా ఆరతీ లేదా సంత్‌ల వాణిని మననం చేస్తూ-చేస్తూ భోజనం తయారు చేసినట్లయితే తినేవారియందు సుసంస్కారములు మంచి ప్రేరణిస్తాయి. భక్తి యొక్క రుచి కూడ పెరుగుతుంది. దున్నేవాడు పాటలు పాడుతూ విత్తనాన్ని నాటుతాడు లేదా అన్నం చేయువారు పాటలు పాడుతూ భోజనం తయారుచేసినట్లయితే ఆ అన్నంలో ఆ సంస్కారములు ప్రవేశిస్తాయి. దానిని తిను వారి స్వభావం కూడ ఆ విధంగానే వట్టిమాటలు మాట్లాడుట యందు ప్రేరితులుగా ఉంటుంది, దాని పరిణామమే వర్తమానంలో(సం॥ **1997** దగ్గర) కనిపిస్తూన్నది. మంచి యందు తక్కువ చెడు యందు అధిక సంఖ్యలో మనుషులు ప్రవర్తిస్తున్నారు.

ఒకవేళ సంత్‌ల వాణి- పాఠ్- ఆరతీ- స్మరణ చేయువారి సంఖ్య అధికమైతే వాతావరణం భక్తిమయం అవుతుంది. ప్రతిఒక్క వ్యక్తి మనస్సులో భక్తుడిలాంటి భావాలు ఉత్పత్తి అవుతాయి. అటువంటి వాతావరణం తయారుఅగుటకు ఇంటి-ఇంటిలో ఆరతీ, రమైణి మరియు నిత్యనియమము నడిపించాలి. గురుదేవులనుండి దీక్ష తీసుకొని నామ స్మరణ చేయాలి, దానివలన వాతావరణంలో భక్తి విచారపు తత్వములు అధికంగా నిండుతాయి మరియు చెడు సంస్కారపు విచారములు పైకి లేచిపోతాయి. భక్తి సంస్కారములనీ ఆక్సిజన్‌గా భావించండి మరియు చెడు విచారములను కార్బన్‌డయాక్సైడ్‌గా భావించండి. ఆక్సిజన్ రూపి భక్తి సంస్కారపు సిలెండర్ల మీద సిలెండర్లు తెరవబడాలి అనగా సత్‌గ్రంథ సాహిబ్ యొక్క పాఠ్‌లు చేయవలిసి ఉంటుంది మరియు మూడు సమయాలు సంధ్యా(నిత్యకర్మలు/ఆరతీలు) చేయవల్సి ఉంటుంది. స్మరణ చేయాల్సి ఉంటుంది. భక్తి చేయువారి సంఖ్య పెరగడంవలన భక్తి యొక్క విచారములు కూడ పృథ్విపై అధికముగా విస్తరించబడుతాయి దానివలన ప్రతిఒక్కరి మనస్సులో శాంతి యొక్క నివాసం ఉ ంటుంది. సత్సంగం చేయడానికీ ఎవరి ఇంటికైనా వెళ్లితే మొదటిరోజైతే మా మనస్సు కూడ అశాంతిగా అయ్యేది. తరువాత ప్రతిఒక్క భక్తుడు తమ-తమ రమైణి, ఉదయపు నిత్యనియమం, సాయంత్రపు ఆరతీ మరియు స్మరణ చేసేవారు, తరువాత సత్సంగం వినిపించేవారిని, అప్పుడు

ఆ ఇంటినుండి చెడు విచారములు(కుసంస్కారములు) బయటకు పోయేవి. సుసంస్కారములు అధికమవడంవలన మనస్సు శాంతిగా ఉండేది. ఎప్పుడైతే మేము సత్సంగం లేదా పాఠ్ చేసి తరువాతి గ్రామానికీ వెళ్లెవారమో అప్పుడు కుటుంబం మొత్తం ఏడుస్తూ ఉండేది. వారికీ అంత శ్శాంతి సంత్ మరియు భక్తుల సానిత్యంలో లభించేది. ఆ సంస్కారముల ప్రభావం నెలలు ఉండేది. ఒకవేళ నామం తీసుకొని ప్రతిరోజు మూడు(సంధ్యా) ఆరతులు మరియు స్మరణ కుటుంబపు సభ్యులుచేసినట్లయితే ఆ శ్శాంతి ఎల్లప్పుడు ఉంటుంది.

★ ఎవరైతే బీడి-హుక్కా యందు పొగాకు తాగుతాడు మరియు అతను విత్తనాన్ని నాటినట్లయితే ఆ అన్నంలోకూడ పొగాకు వాసనా(సూక్ష్మతత్వం) ప్రవేశిస్తాయి. ఆ అన్నం తినువారిలో కూడ పొగాకు సేవించడానికీ ప్రేరణ అవుతుంది. ఈ కారణంచేతనే మత్తు వేగంగా యువకులలో పెరుగుతూ వస్తున్నది. పిల్లలుగా ఉన్నంతసేపు, తండ్రి-కాకా-పెద్దనాన్నా, తాత వాళ్ల భయంవలన పొగాకు సేవించరు, కానీ యువకులు అవగానే ఆ సంస్కారములు బలముకలవై మరియు మత్తు యొక్క అలవాటు శీఘ్రముగా పడిపోతుంది. నా ఉద్దేశ్యం ఏమిటంటే మానవ సమాజంను మత్తు మరియు అన్ని చెడుమూలాలనుండి సమాప్తం చేసి అవనీపై(భూమిపై) స్వర్గంను స్థాపింపచేయాలి. పరమాత్మ కబీర్‌గారు చెప్పిన వచనాన్ని సాకారం అయ్యేట్లు చూడాలనీ ఉంది. వారి ప్రేరణ మరియు శక్తితోనే ఈ అమూల్యమైన కార్యము సఫలం అవగలదు. ఈ దాసుడు మరియు నా అనుసరులు సత్యమైన నిజాయితీతో ఈ మిషన్‌ను సఫలికరించుటకు ప్రయత్నశీలురిగా ఉన్నారు. సఫలతా యొక్క పూర్తి ఆశ ఉంది.

## " సంసారంలోని ఢీం-ఢూంలోనే భక్తి చేయవలిసి ఉంటుంది "

ఒక పోలీసు గుర్రంపై ఎక్కి తన క్షేత్రంలో ఎదో పనిమీద వెళ్తుండేను. జేష్ఠ్య(జూన్) మాసం, దినంలో ఒంటిగంట యొక్క ఎండ ఉండేను. హరియాణా ప్రాంతం. ఒక రైతు మోట కొడుతూ(ఎద్దులతో) పంటకు నీళ్లు అందిస్తూ ఉండేను. ఎద్దుల ద్వారా మోట కొట్టబడుచుండేను. రెండు ఎద్దులు ఖానీకి కట్టబడి ఉండేను. ఖానీ మధ్యభాగంలో ఒక త్రాడు కట్టబడి వుండి, దాని రెండవ చివర పెద్ద బకెట్ కట్టబడి ఉండును. ఆ త్రాడు గిరకపై వేయబడి ఉంటుంది. ఎద్దులు ఆ నీటితో నిండిన పెద్ద బకెట్‌ను తోడెటివి. ఆ నీళ్లు బయట పొలంలోకి పోవు కాల్వలో పడేటివి. ఆ మోట నడిపిస్తున్నప్పుడు పెద్ద-పెద్దగా ఢీం-ఢుం అని శబ్దం వస్తుండేది. పోలీసు మరియు గుర్రంకు దాహం వేస్తుండేను. పోలీసు దాహం తీర్చుకోవడానికీ మరియు గుర్రంకు నీళ్లు త్రాగించడానికీ మోటవైపు వెళ్లిరి. మోట కొట్టడం వలన వచ్చు ఢీం-ఢూం అను పెద్ద శబ్దంతో గుర్రం భయపడి దూరంగా పారిపోయింది. పోలీసు రైతుతో అంటాడు ఏమనంటే ఈ ఢీం-ఢూంను బంద్‌చేయమని. రైతు ఎద్దులనీ ఆపుతాడు. మోట బంద్అయిపోతుంది. బావి నుండి నీళ్లు రావడం బంద్ అయిపోయింది. ముందు బయటకు వచ్చిన నీళ్లు భూమిలోనే ఇంకి పోయినవి. పోలీసు గుర్రంను దగ్గరగా తీసుకువచ్చాడు చూస్తే కాల్వలో నీళ్లు లేకుండేను. పోలీసు అన్నాడు హే రైతు! నీళ్లు తీయ్. రైతు ఎద్దులని నడిపాడు, మోట నుండి ఢీం-ఢూం శబ్దం మరియు నీళ్లు రెండు వచ్చాయి. గుర్రం మరల బెదిరిపోయింది మరియు ఒక ఎకరం(సుమారు 200ఫిట్) దూరంలో నిలబడింది. పోలీసు గుర్రంపై కూర్చొని ఉండేను. పోలీసు మరల అనినాడు రైతు! లొల్లి బంద్‌చేయ్‌మని. రైతు ఎద్దులని ఆపాడు, నీళ్లు కాలువలో పడగానే భూమిలో ఇంకినవి. గుర్రానికీ దగ్గరగా

తీసుకువచ్చాడు, నీళ్లు లభించలేదు. మరల నీళ్లు తీయమని ఆదేశించాడు. మోట నడవగానే గుర్రం పరిగెత్తింది. రైతు అన్నాడు పోలీసుగారు! ఈ మోట యొక్క ఛీం-ఛూంలోనే నీళ్లు త్రాగాల్సి ఉంటుంది, లేదంటే ఇద్దరు మరణిస్తారు. పోలీసు గుర్రంపై నుండి దిగి, గుర్రంను మెల్ల-మెల్లగా దగ్గరకు తీసుకువచ్చాడు, మోట నడుస్తున్నప్పుడే ఇద్దరు నీళ్లు త్రాగినారు మరియు జీవనాన్ని రక్షించుకున్నారు. ఇందువలన సంసారంలోని కార్యములు చేస్తు-చేస్తూనే భక్తి, దాన-ధర్మం, స్మరణ చేయవల్సి ఉంటుంది, తప్పకుండ చేయండి.

ఇక భక్తివలన ఏమి అవుతుంది? ఆయుష్షు కొంచమే ఉంది

జిల్లా జింద్‌లోని గ్రామం "మనోర్‌పూర్"లో భక్త రామకూమార్‌గారి ఇంటిలో మూడు రోజుల పాఠ్ మరియు సత్సంగం అగుచుండేను. గ్రామంలోని పురుషులు సత్సంగంను తప్పుగా భావించేవారు, ఎందుకంటే పూర్వకాలంలో సత్సంగంను వృద్ద స్త్రీలు జరిపించేవారు. రాత్రిలో సత్సంగం చేసేవారు, దినంలో కోడలిని అన్న-అన్నకోడుకులమీద పెట్టి తీట్లు తిడుతుండేవారు. కొందరైతే వేరేవారి ఇంటినుండి బట్టలు దొంగలించేవారు. ఎప్పుడైనా దొరికితే అవమానం జరిగేది. ఈ విధమైన చర్యల వలన సత్సంగం అంటే ప్రజలలో తప్పుడు భావన ఉండేది. భక్త రామకూమార్‌గారి పూర్తి కుటుంబం దీక్ష తీసుకొని ఉండేను. వారికీ తెలుసు ఈ సత్సంగం మిగతా వాటికి భిన్నంగా ఉంటుందని. ఎప్పుడైతే రామకూమార్‌గారి తండ్రిగారికి వారి ఇంటిలోనే పెద్దకొడుకు సత్సంగం చేయిస్తున్నాడు అని తెలిసిందో వారు చాలా అగౌరవంగా భావించిరి మరియు ఆలోచించిరి ఊరు ఏమి అంటుందని? ఇందువలనే ఆ వృద్ధుడు మూడు రోజుల వరకు తన పెద్దకొడుకు ఇంటికి రాలేదు. చిన్న కొడుకు ఇంటి పైన గదిలో ఉండినాడు. దినంలో పొలంలోకి వెళ్లేవాడు, రాత్రిలో గదిలో హుక్కా త్రాగేవాడు మరియు ఇవి ఎలాంటి రోజులు చూస్తున్నాను అని దు:ఖంగా భావించేవాడు.

రాత్రిలో దాసుడు(లేఖకుడు) సత్సంగం చేసినారు. లౌడ్ స్పీకర్ పెట్టి ఉంచారు. రామకూమార్ కొడుక్కి తెలిసి ఉండేను, తాతగారు పైన మేడపై గదిలో ఉన్నారని. అతను ఒక స్పీకరు యొక్క ముఖంను తాతగారి గదివైపు చేసినాడు. సత్సంగం వచనాలు వినడం వృద్ధుడికీ తప్పనిసరి అయినవి. రెండు రోజులు సత్సంగం విని వృద్ధుడు మూడవ రోజు అనగా పాఠ్ యొక్క భోగం ఇవ్వవలిసిన సందర్భంపై రామకూమార్‌గారి ఇంటికి వచ్చినాడు. రామకూమార్‌గారి భార్య వృద్ధుడు ఏదోఒకటి చెడు చేయడానికి వచ్చినాడనీ అనుకుంది. మహారాజ్‌గారితో తప్పుగా మాట్లాడుతాడు కావచ్చు అని అనుకుంది. భోగం పెట్టిన తరువాత రామకూమార్‌గారి తండ్రిగారు నా ఎదుట కూర్చుండినారు మరియు అనిరి, మహారాజ్‌గారు! నేను అయితే ఈ సత్సంగం యెడల చాలా అయిష్టంగా ఉంటిని, కానీ రెండు రోజులు మీ మాటలు విన్నాను, నన్ను కట్టిపడేశాయి. నేనైతే మనుష్య జీవనాన్ని పూర్తి నాశనం చేసుకున్నాను. నేను ఎనిమిది ఎకరాల భూమిని సంపాదించుకున్న, ఇద్దరు కుమారులని పెంచి పోషించాను, రాత్రింబవళ్లు వ్యవసాయం పనిలోనే ఉండేవాడిని. మీ విచారముల వలన తెలిసింది ఏమిటంటే నేనైతే జీవితాన్ని నాశనం చేసుకున్నాను అని. ఇప్పుడు 75 సం॥లు వయస్సు అయ్యింది. ఇప్పుడు భక్తివలన ఏమి జరుగుతుంది? ఈ మాట చెప్పి ఆ వృద్ధుడు ఏడవసాగాడు. ఎక్కిల్లు వచ్చాయి. నేను ఆయనకీ సాంత్వననిస్తూ అన్నాను, మీరు విశ్వసించండి ఇప్పటికీ ఏమియు చెడిపోలేదు. ఒక ఉదహరణ

అయితే గురువుగారి ద్వారా ఈ దాసుడు(రామపాల్‌దాస్) విని ఉండేను, చెప్పినారు ఏమనంటే బావిలో బకెట్ పడిపోయినది మరియు కట్టబడిన త్రాడుకూడ బావిలో పడుచున్నది. ఒకవేళ పరుగెత్తి ఆ త్రాడునీ పట్టుకొను ప్రయత్నం చేసితే ఆ త్రాడు చివరకూడ చేతికి అందినట్లయితే ఏమియు కూడ పోనట్టే కదా. బకెట్ కూడ దొరికింది మరియు నీళ్లు కూడ లభించాయి. ఒకవేళ బకెట్ ఐతే పోయింది, పోనివ్వండి అని ఆలోచిస్తే అది మూర్ఖత్వం అవుతుంది. ఈ విధంగానే మీ యొక్క ఆయుస్సురూపి త్రాడు యొక్క చివర మిగిలి ఉంది. ఇప్పుడు దీక్ష తీసుకొని అన్ని మత్తులనీ త్యాగం చేసి మర్యాదలో ఉంటూ సాధన చేయండి, మోక్షం లభిస్తుంది. అదే సమయంలో ఆ భక్తాత్మా దీక్ష తీసుకున్నాడు మరియు పూర్తి శ్రద్ధతో భక్తి చేసినారు. ఆయన **85** సంవత్సరాల వయస్సులో శరీరాన్ని త్యాగం చేసిరి. జీవనాన్ని సఫలం చేసుకొనిరి. ఆయన హుక్కా తాగెవాడు. ఆ రోజునే త్యాగం చేసిరి మరియు జీవితాంతం చేతితో కూడ ముట్టలేదు. రామకూమార్ చిన్న తమ్ముడి కుటుంబం కూడ నామం తీసుకుంది. వృద్ధ భక్తుడు వారిని స్వయంగా తీసుకొని సత్సంగంకు వచ్చేవాడు. భక్తి చేయాలి అని చెప్పేవాడు. గ్రామం మనోర్‌పూర్‌లోని ప్రజలు ఆశ్చర్యచకతీలుగా ఉండిరి ఇంత హుక్కా త్రాగేవాడు అలాఏలా హుక్కానీ వదిలాడు?అని. హుక్కా త్రాగువారి దగ్గర కూడ కూర్చుండేవాడు కాదు.

ఎకై చోట్ సిధారియా జిన్ మిలన్ దా చావ్ ।

హరియాణలో నానుడి ఉంది :-

ఘామ్ కా ఔర్ జ్ఞాన కా చమకా-సా లాగ్యా కరై ।

భావార్థం:- భావార్థం ఏమిటంటే మే నెలలోఎండ(ఘామ్) తీవ్రత అధికంగా ఉంటుంది. పొలంలో పనిచేయువారికి ఎండదెబ్బ తగులుతుంది. ( ఘామ్ మారనా = ఎండ/వడ దెబ్బ తగలడం= ఎండ వలన శరీరానికి హాని జరగడం, దానివలన శరీరంలో వేడి పెరుగుతుంది, జ్వరం వస్తుంది. దీనిని అంటారు ఘామ్ మార్ గయా అని). ఆ వ్యక్తి వైద్యుడికి చెబుతుండేను ఏమనంటే నాకైతే తెలియనే తెలియదు ఎప్పుడు ఎండ దెబ్బ తగిలిందో. వైద్యుడు అనేవాడు ఏమనంటే ఎండదెబ్బ(ఘామ్) అయితే మెరుపులాగా తగులుతుంది అనగా అకస్మాత్తుగా ప్రభావం పడిపోతుంది. ఈవిధంగా ఎవరికైతే జ్ఞాన ప్రభావం పడాల్సి ఉందో ఒకటి-రెండు చుక్కల్లోనే(మాటల్లోనే) జ్ఞానం అయిపోతుంది, భక్తి పై నడుస్తాడు.

## "చౌధరి జీతా జాట్‌గారికి జ్ఞానం అగుట"

గ్రామం ఖేఖడా, జిల్లా బాగపత్ (యూ.పి)లో సుమారు రెండువందల డెభైఐదు సంవత్సరాల పూర్వము ఒక జీతా రామ్ జాట్ ఉండేవాడు. తొమ్మిది వందల ఎకరాల భూమి ఉండింది. గ్రామంలో పెద్దమనిషిగా ఉండేను. అందరికంటే ధనవంతుడు మరియు పంచాయితీలు చేసే మనిషిగా ఉండేను. సత్యంవైపు ఉండేవాడు. అబద్దానికీ చేయుతనిచ్చేవాడు కాదు. అదే గ్రామంలో(ఖేఖడా) ఒక సంత్ ఘీసాదాస్‌గారు ఆ సమయంలో సత్సంగం చేసేవారు. వారు చెప్పులు కుట్టు కులస్థులుగా ఉండిరి. ఆ సమయంలో అంటరానితనం అధికంగా ఉండింది. సంత్ ఘీసాదాస్‌గారికి పరమేశ్వర్ కబీర్‌గారు సుమారు ఏడు-ఎనిమిది సంవత్సరాల వయస్సులో అడవిలో కలిసిరి. వారికి యథార్థ జ్ఞానంను మరియు దీక్షను ఇచ్చి అంతర్థ్యానము అయిరి. పెద్దగా అయినాకా శ్రీ ఘీసాదాస్‌గారు సత్సంగం చేయసాగిరి. చుట్టుపక్కల వ్యక్తులు సత్సంగం

విని దీక్ష తీసుకుని(సంకటముక్తులు) ఆపదల నుండి ముక్తులవసాగిరి. దినంలో తాము జీవించడం కోసం పనిచేసేవారు మరియు రాత్రిలో సత్సంగం వినేవారు. నెలలో రెండు రోజులు సత్సంగం చేసేవారు. రాత్రి సత్సంగకు స్త్రీ-పురుషులు ఇద్దరు వెళ్లెవారు. గ్రామంలో చర్చా నడుస్తుందేది ఏమనంటే రాత్రిలో స్త్రీలు వెళ్లడం అనేది సముచితమైనది కాదు అని. ఏదైన చెడు ఘటన జరుగవచ్చు. ఇందువలన సత్సంగంను ఆపుచేయాలి. గ్రామం ఖేఖడాలో పంచాయతీ అయింది. పంచాయితీలో సత్సంగం నిలిపివేయాలి అని నిర్ణయం తీసుకొనిరి మరియు ఈ సందేశం స్వయంగా పంచాయతీ ప్రముఖులైన చౌదరి జీతారామ్‌గారికి అప్పచెప్పిరి. చౌదరి జీతారామ్‌గారు సంత్ ఘీసాదాస్‌గారి ఇంటికి వెళ్లిరి. ఆ రోజు సత్సంగం నడుస్తూ ఉండింది. గ్రామ పంచాయతీ నిర్ణయం యొక్క చర్చా పూర్తి గ్రామంలో అయిఉండేను. ఎప్పుడైతే చౌదరి జీతారామ్‌గారు వెళ్లిరో అప్పుడు సత్సంగం విను శ్రోతలకీ అనిపించింది చౌదరి సాహబ్ జాట్ కులస్థులు. సంత్‌గారితో గొడవ చేస్తారు. జీతారామ్‌గారు ఇంటినుండి కట్టె తీసుకొని బయలుదేరి ఉండిరి. దానిని మార్గములో ఒక చెట్టు వద్ద నిలబెట్టి ముందుకు నడిచిరి. ఎందుకంటే వారు విచారం చేసిరి ఏమనంటే భక్తులు ఎవరు గొడవ పెట్టుకొనరు. మంచి సభయందు కట్టె తీసుకొని వెళ్లడం పంచాయతీకి శోభనివ్వదు. సత్సంగం నడుస్తున్నది. చౌదరి సాహెబ్ విచారం చేసిరి కొంత ఇతని మాటలు వింటాను, తరువాత నేను చెప్పాల్సింది చెబుతాను. సత్సంగంలో అదే జ్ఞానం చెప్పిరి, ఎదైతే మీరు 'హర్‌లాల్ జాట్‌గారి కథ' అను ప్రకరణలో చదివియున్నారు. చౌదరి సాహబ్ అయితే భావుకులైరి/నిమగ్నమయ్యిరి. కళ్లనుండి కన్నీటిధారా ప్రవహించసాగింది. లేచి సంత్ ఘీసాదాస్‌గారి చరణాలలో తల ఉంచిరి మరియు అనిరి హే గురుదేవ్! ఈ అపరాధిని దండించండి లేదా వదిలేయండి, తప్పు అయితే చాలా పెద్దది చేసి యున్నాను. నేను తుచ్ఛ జీవిని, సత్సంగం ఆపు చేయు ఆదేశం తీసుకొని వచ్చి యున్నాను. క్షమించండి ప్రభు! మీరు హృదయాన్ని విస్తరించి సత్సంగం చేయ్యండి, ఎవరు ఆపలేరు. సంత్ ఘీసాదాస్‌గారు అనిరి ఏమనంటే చౌదరి సాహెబ్‌గారు! ఏ పని అయితే చేయడానికి వచ్చినారో, అది చేయ్యండి. జీతా జాట్ మరల ఏడవసాగిరి మరియు అనిరి, క్షమించండి..క్షమించండి, నాకు దీక్షను ఇవ్వండి. చౌదరి జీతారామ్ జాట్‌గారు భక్తులైరి. స్వయంగా కూడ రాత్రిలో సత్సంగం వినసాగిరి. గ్రామం ఖేఖడాలోని ఇంటి-ఇంటిలో చౌదరి సాహెబ్ జీతా రామ్‌గారు సంత్ ఘీసాదాస్‌గారి శరణులోకి వెళ్లుట గురించి నిందా చేయసాగిరి. అనసాగిరి సంత్ ఘీసాదాస్ మంత్రగాడు, మంత్ర-తంత్రం తెలిసినవాడు, గ్రామంలోని చౌదరిగారిపై తాంత్రిక క్రియచేసి తన వశం చేసుకున్నాడు. సమ్మోహన జంత్ర-మంత్రం తెలుసు. చౌదరి జీతారామ్‌గారి ఇంటివారు, పిల్లలు మరియు సోదరులు-కాకలు-చిన్నమ్మలు అందరూ జీతారామ్ జాట్ మరియు ఘీసాదాస్ సంత్ యొక్క వ్యతిరేకులు అయిరి అనగా విరోధిలైరి. గ్రామస్థులు చౌదరి జీతారామ్‌తో అనసాగిరి చౌదరి సాహెబ్‌గారు! వృద్ధావస్థలో (ముసలితనంలో) మీరుకూడ చెడిపోయినారు. చౌదరి జీతారామ్‌గారికి ఆధ్యాత్మిక ఎండదెబ్బ తగిలిఉండేను అనగా జ్ఞానం యొక్క బలమైన ప్రభావం పడిఉండేను. వారు అనేవారు హే గ్రామస్థులారా! నా భాగ్యం తెరవబడినది. నేను భక్తుడిని అయ్యాను మరియు మీ దృష్టిలో చెడిపోయినాను. నాలాగానే మీరందరూ కూడ చెడునట్టు భగవంతుడు చేయుగాక. చెడిపోకుండ పని నడవదు. కొన్ని రోజుల తరువాత గ్రామంలో పంచాయతీ అయ్యింది మరియు సంత్ ఘీసాదాస్‌గారు మరియు భక్తుడు జీతారామ్‌గారిని గ్రామం విడిచిపెట్టాలని తీర్మాణం వినిపించిరి. ఇద్దరు గురు-శిష్యులు తక్షణమే గ్రామం విడిచి దూరంగా ఉన్న ఒక

గ్రామంలో సత్సంగం చేసి ప్రజలకీ తెలియజేయుచుండిరి. చాలా మంది అనుసరించువారు తయారైరి. సంత్‌లు వెళ్లిపోయిన తరువాత గ్రామం ఖేఖడాలో అకాల మృత్యువు అవసాగింది. పంచాయతీదారుల ఇంటిలో పరమాత్మ ప్రకోపం మొదలైనది. ఒకరి పశుగ్రాసంలో అగ్ని తగులుట, ఒకరి పశువులు చనిపోవుట, ఒకరి కుటుంబంలో ప్రేతాలు మాట్లాడసాగినవి, ఒకరి కూతురు విధవా అయ్యింది, ఒకరికి పక్షవాతం అయినది అని ఫిర్యాదు. గ్రామంలోని పశువులలో రోగం వ్యాపించింది. గ్రామంలోని కొంత మంది వ్యక్తులు దేవున్ని చెప్పువాని దగ్గరకు, గ్రామంలో జరుగుచున్న ఉపద్రవం యొక్క కారణం తెలుసుకోవడానికి పోయిరి. దేవున్ని చెప్పువాడు చెప్పిరి ఏమనంటే మీ గ్రామలో ఇద్దరు సంత్-భక్తుదు ఉండేవారు, వారు ఊరినుండి వెళ్లిపోయిరి, వారు తిరిగి వస్తే ఊరు బాగుపడుతుంది లేదంటే నాశనం అవుతుంది. ఆ వ్యక్తులు గ్రామానికీ వచ్చి పంచాయతీ పెట్టించి విషయం అంతా చెప్పిరి. గ్రామంలోని పెద్ద వ్యక్తులంతా సంత్-భక్తుడిని తిరిగి తీసుకురావడానికీ వాళ్లుందు గ్రామానికీ వెల్లిరి. భక్తుడు జీతారామ్‌గారు గురువుగారు ఘీసాదాస్‌గారితో అనిరి ఏమనంటే అనిపిస్తుంది హే గురువుగారు! ఇక్కడి నుండి కూడ పంపించడానికి గ్రామస్థులు వచ్చినట్టు ఉన్నారు. చూడండి! వారు వస్తున్నారు. సంత్ ఘీసాదాస్‌గారు అనిరి, ముల్లే మూట సర్దుకో, నడుస్తూ సరిచేసుకుందాం. ఇంతలోనే గ్రామంలోని చౌదరి దగ్గరకు వచ్చినారు మరియు తమ-తమ తలపైకల తలపాగలనీ తీసి సంత్ ఘీసాదాస్‌గారి మరియు భక్తుదు జీతా గారి చరణములపై ఉంచిరి. అందరూ అనిరి, మహారాజ్‌గారు! తప్పుని క్షమించండి. మీరు వెళ్లిన తరువాత గ్రామం నాశనం అవుచున్నది. రక్షించాలి అనుకుంటే రక్షించండి. లేదంటే మేముకూడ ఇక్కడే మీ దగ్గరే ఉంటాము. ఆ గ్రామంలోని వ్యక్తులు కూడ ఒక్కట్టైరి. జరిగిన ఘటనలు తెలిశాయి. వర్తమాన గ్రామస్థులు అనసాగిరి చౌదరిగారు! మీరు బాగుపడితే మేము నాశనం అవుతాము. ఎప్పటినుండి ఈ ఇద్దరు దేవతలు గ్రామంలో వచ్చినారో, గ్రామంలో ఎలాంటి గొడవలు-కోట్లాటలు లేవు. రెండుసార్లు వర్షాలు పడినాయి. చూడండి! పంటపొలాలు సమృద్ధిగా ఉన్నాయి. ఖేఖడా గ్రామస్థులు విశేషముగా, వినయంగా విన్నవించగా ఇద్దరు మహాపురుషులు తిరిగి రావడానికి సమ్మతిని ఇచ్చిరి మరియు వర్తమాన గ్రామస్థులతో అనిరి, మేము సమయానుసారం వస్తు ఉంటాము. ప్రతి పూర్ణిమ రోజు మీరు ఖేఖడాకి వస్తూ ఉండండి. పరమాత్మ కబీర్‌గారు అంతయు క్షేమంగా ఉంచుతారు. ఇద్దరు మహాపురుషులు రాగానే గ్రామం అంతటా పూర్ణ శాంతి అయ్యింది. పశుసంపద ఆరోగ్యంగా అయింది. తరువాతి రోజున విపరీతమైన వర్షం పడింది. రైతుల సంతోషానికి అవధులు లేకుండా ఉండినవి. **36** కులస్థులు సంతోషంగా ఉండిరి. అన్ని ఉపద్రవాలు ఆగిపోయినవి. ఈ రోజు వరకు ఆ గ్రామంలో సంత్ ఘీసాదాస్‌గారు మరియు భక్త జీతాదాస్‌గారి పేరుమీద ఉత్సవాలు జరుగుతాయి. సంత్ గరీబదాస్‌గారు చెప్పినారు ఏమనంటే :-

గరీబ్, జిస్ మణ్డల్ సాధు నహి, నది నహి గుజార్ ।
తజ్ హంసా వహ్ దేశడా, జమ్ కీ మోటి మార్ ॥

శబ్దార్థం ఏ క్షేత్రములోనైతే మహాత్ములు, గురుజనులు, ఉండరో ఆ ప్రాంతం చుట్టూ నది ప్రవహించడం లేదో ఆ దేశాన్ని వదిలేయ్. అక్కడ కాల్ యొక్క భయంకరమైన ధౌర్జన్యం ఉంది.

ఇందువలన హే పాఠకజనులారా! ఎప్పుడైన ఏ వయస్సులోనైనా కూడ సతగురువు

లభించినట్లయితే, భక్తి ప్రారంభించాలి. సంత్ గరీబదాస్‌గారు అనినారు:-

గరీబ్, చలి గయి సో జాన్ దే, లే రహతీ కుం రాఖ్ ।
ఉతరి లావ్ చడాయియో, కరో అపురి చాక్ ॥

భవార్థం :- హే మానవా! సత్‌గురు లభించక వయస్సు గడిచిపోయింది, అది వ్యర్థమైపోయినది. దీని చింత వదిలేసి పూర్తి శ్రద్ధ తో మిగిలయున్న ఆయువు తో దృడంగా భక్తి చేసి సంక్షేమం పూర్తి చేసుకోండి. భక్తిలో నిమగ్నమైయ్యకా సంసారిక కార్యాలు కూడా సులభమవుతాయి. ఉదహరణకు బావి నుండి నీరు తీసేటప్పుడు బకెట్ కు కట్టిన తాడు చక్రం నుండి క్రిందకు వస్తే బకెట్ ను లాగడం కష్టమయ్యేది. తాడును మళ్లీ చక్రం పై అమర్చాకా బకెట్ ను లాగడం చాల సులభంగా ఉంటుంది. సత్‌గురు శరణులోకి రాక ముందు తాడు చక్రం నుండి క్రిందకు దిగి ఉంది అలాంటప్పుడు నీటిని తీయడం కష్టమయ్యేది,అదే విధంగా అన్ని కార్యాలు కష్టంగా మారాయి. భక్తి ప్రారంభించిన తరువాత కార్యాలు అన్ని సులువుగా మారాయి ఎలా అయితే తాడును చక్రం పై మరళ బిగించిన తరువాత నీళ్ళు సులువుగా వస్తాయి. ఇప్పుడు వయస్సు తక్కువగా వుందని విచారించకూడదు. ఇప్పుడు ఏం భక్తి చేయగలం. ఎప్పుడైతే సంత్ నుండి జ్ఞానం లభించిన తరువాత అదే ఆయష్యు తో భయం మరియు భక్తిలో నిమగ్నమైపోవాలి.

భావార్థము:- ఏ ఆయుష్షు అయితే అయిపోయిందో, దాని చింతా విడిచిపెట్టి శేషంగా ఉన్నదానిని రక్షించుకోండి అనగా భక్తి, దానం-సేవలో నిమగ్నం చేయండి. ఎలాఅంటే పాతకాలంలో వ్యవసాయం చేసేటప్పుడు బావిలోంచి నీళ్లు తీయదానికి తోలుతో చేసిన ఒక పెద్ద బకెట్‌లాంటిది ఉపయోగించేవారు. అందులో రెండు-మూడు క్వింటాళ్ల నీళ్లు నిండెవి. దానిని గిరకపై పెద్ద త్రాడుతో కట్టి, ఎక్కించి నీళ్లు తోడుతారు. ఒకవేళ త్రాడు గిరకనుండి తొలిగితే(జారిపోతే) దానిని ఇగ్గడం(తోడడం) చాలా కఠినమయ్యేది. దానిని ఏదోవిధంగా మరల గిరకపై ఎక్కించేవారు దానివలన పెద్ద బకెట్‌ను బయటకు తీయడం సులభం అయ్యేది, ఇది దానివలన లాభం(నీళ్లు పొందు) తీసుకును యథార్థ విధానం. ఇందువలన హే మానవుడా! ఒకవేళ గురువు శరణం లభించినట్లయితే మీ త్రాడు జారిపడి ఉంది, జీవనం యొక్క ప్రత్యేకమైన కార్యము ఆటంకమై నిలబడి ఉంది. ఆ జీవనం అను త్రాడుని మరల గిరకపై ఎక్కించుకోండి. అప్పుడు నడపండి, తేలికవుతుంది అనగా గురువుగారి శరణునిని తీసుకొని జీవించు మార్గమును సులభతరం చేసుకోండి.

## " వేశ్య యొక్క ఉద్దరణ "

★ సత్సంగం వినడం వలన జీవనం బాగుపడుతుంది :-

పరమేశ్వర్ కబీర్‌గారు రాత్రిళ్లు ఇంటి-ఇంటిలో సత్సంగం చేసేవారు. పగలు తాము జీవించడంకోసం అందరూ శ్రోతలు మరియు కబీర్‌గారు కార్యము చేసేవారు.

ఒకరాత్రి సత్సంగం నడుస్తూ ఉండింది. కొంత దూరంలో కాశీ నగరంలోని ప్రసిద్ధ వేశ్యా చంపాకలి యొక్క విలాసవంతమైన భవనం ఉండింది. ఆ రాత్రి వేశ్యాకీ గ్రాహకులు లేకుండిరి. అందుచే గ్రాహకులకోసం ఎదురుచుస్తూ , మెలుకవగా ఉండింది. ఆమెకీ పరమాత్మ కబీర్‌గారి ముఖకమలములనుండి ప్రియ అమృతవాణి వినిపించింది. సత్సంగంలో చెప్పబడినది ఏమిటంటే మానవ(స్త్రీ/పురుషుడు) జీవనం పెద్ద పుణ్యం వలన ప్రాప్తించబడుతుంది. ఏ

స్త్రీ-పురుషులైతే భక్తి చేయరో, దాన-ధర్మ-సేవ చేయరో, వారు పరమాత్మ యొక్క దొంగలు. (గీతా అధ్యాయం 3 శ్లోకం 12లో కూడ చెప్పబడినది ఏ వ్యక్తి పరమాత్మ నుండి పొందిన ధనం యొక్క కొంత భాగం దాన-ధర్మం చేయకుండ స్వయముగానే పొట్ట నింపుకుంటూ ఉంటాడో, అతడు పరమాత్మ యొక్క దొంగ అవుతాడు). ఏ మనిషి అయితే దొంగతనం, కన్నాలు వేయడం, వేశ్యాగమనం చేస్తాడో, అతడు మహాఅపరాధి అవుతాడు. ఏ స్త్రీలు అయితే వేశ్యా వ్యాపారం చేస్తారో, వారు కూడ మహాఅపరాధులే. పరమాత్మ యొక్క దర్బారులో వారికీ కఠినమైన శిక్ష ఇవ్వబడుతుంది. మానవ జీవనం శుభమైన కర్మలు చేయడానికి మరియు భక్తి చేయడంకోసం ప్రాప్తించబడినది.

కబీర్, చోరీ జారీ వేశ్యా వృత్తి, కబహు నా కరయో కోఏ ।
పుణ్య పాయి నర దేహీ, ఓఛ్చి ఠౌర్ న ఖోఏ ॥

శబ్దార్థం :- హే మానవా! దొంగతనంగా అంటే పరాయి స్త్రీ యొక్క సంభోగము, వేశ్యవృత్తి అంటే పరపురుషులతో ధనం యొక్క లోభములో స్త్రీ నీ ఎవ్వరు సంభోగం చేయవద్దు. ఈ మానవ శరీరం (స్త్రీ-పురుషులు) చాలా పుణ్యం చేసినందుకు లభించింది. దీనితో పాప కర్మలు చేసి, తప్పుడు స్థలాలకు వెళ్లి నాశనం చెయ్యకు. పవిత్ర కార్యం (శుభకర్మ)లు చెయ్యి, గురువును చేసుకొని నీ కళ్యాణం చేసుకో.

మానవ శరీరంను పొందిన ప్రాణికి కావల్సింది ఏమిటంటే మొట్టమొదట పూర్ణ గురువు శరణులోకి వెళ్లి దీక్ష పొందడం. తరువాత జీవితాంతం గురువుగారి మర్యాదలో ఉంటూ సాధనా మరియు సేవ, దాన, ధర్మాదులు చేస్తూ ఉండాలి. తమ దినసరి కార్యములు కూడ చేయాలి, కానీ అన్ని చెడులను త్యాగం చేయాలి. అతని ఆత్మకళ్యాణం తప్పకుండా అవుతుంది. ఆధ్యాత్మిక జ్ఞాన లేమి వలన మానవుడు (స్త్రీ/పురుషుడు) కేవలం ధనం సంపాదించడమే తన ముఖ్య లక్ష్యంగా చేసుకొని జీవన ప్రయాణాన్ని నిర్ణయించుకుంటాడు. ఒకవేళ మీ దగ్గర అరబ్-ఖరబ్ వరకు ధన-సంపత్తి ఉంది, అది మీరు పూర్తి జీవనంలో కపటంతో, మోసం చేసి కూడబెట్టుకున్నదే. అకస్మాత్తుగా మృత్యువు అవుతుంది. జీవితాంతం కూడబెట్టుకున్న ధనం అయితే ఇక్కడే ఉండిపోతుంది, తోడుగా శరీరం కూడ వెళ్లలేదు, తోడుగా వెళ్లినవి ఏమిటంటే పాపాలు, ఏవైతే పూర్తి జీవనంలో మాయలో కూడబెట్టుకున్నవి.

కాయా తేరి హై నహి, మాయా కహా సే హెూయ్ ।
గురు చరణో మే ధ్యాన్ రఖ్, ఇన్ దోనో కో ఖోయ్ ॥
కబీర్, సబ్ జగ్ నిర్ధనా, ధనవంతా నా కోయ్ ।
ధనవాన్ వహ్ జానియే, జాపే రామ నామ్ ధన్ హెూయ్ ॥

భావార్థము:- ఏ కాయం(శరీరాన్ని)ను రోగరహితంగా చేయటం కోసం మానవుడు తన సంపత్తిని అమ్మి వైద్యం చేయిస్తాడు. చెప్పబడినది ఏమిటంటే ఆ (కాయ) శరీరం కూడ నీ వెంట వెళ్లదు, ఇక మాయ యొక్క విషయం ఏం చెప్పాలి. పూర్ణ గురువుద్వారా దీక్ష తీసుకొని పగలు రాత్రి భక్తి చేయ్. గురువుగారు చెప్పిన జ్ఞాన ఆధారం చేసుకొని జీవించు మార్గముపై నడువు. కాయం మరియు మాయ నుండి మోహంను విడిచిపెట్టి భక్తి ధనంను సంగ్రహించుకో.

హే మానవుడా! పూర్వపు చరిత్రను గమనించు.

సర్వ సోనే కీ లంకా థి, రావణ్ సే రణధీరం ।
ఎక్ పలక్ మే రాజ్ నష్ట హుఆ, జమ కే పడే జంజీరం ॥
గరీబ్, భక్తి బినా క్యా హెూత్ హై, భ్రమ రహా సంసార్ ।
రతీ కంచన్ పాయా నంహి, రావణ్ చలీ బార్ ॥

భావార్థము:- సంత్ గరీబదాస్‌గారు కూడ ఈ విషయాన్ని సమర్థించినారు ఏమనంటే భక్తి లేకుండా జీవుడికి ఎటువంటి లాభం అవదు. మాయను కూడబెట్టడానికి జీవితాంతం భ్రమిస్తూ ఉంటాడు. శ్రీలంకా రాజైన రావణాసురుడి వద్ద అనంతమైన ధనం, స్వర్ణం మొ॥ ఉండేవి, కానీ సంసారంను విడిచి వెళ్లునపుడు ఒక గ్రామ్ స్వర్ణం కూడ వెంట తీసుకు పోలేకపోయాడు. సత్యభక్తి సత్య పురుషుడిది చేయకపోవడం వలన యమదూతల ద్వారా సంకెళ్లు వేయబడి పైన యమరాజు దగ్గర తీసుకొని పోబడినాడు. నరకంలో వేయబడినాడు. ఇందువలన హే మానవుడా! అశుభమైన కర్మలకు భయపడకు. సత్యభక్తి గురువుధారణ చేసి చేయ్.

సందేహ సమాధానం చేస్తూ పరమేశ్వరులు కబీర్‌గారు సత్సంగంలో చెప్పినారు ఏమనంటే ఆధ్యాత్మిక జ్ఞానం లేకపోవడం వలన మంచి వ్యకుల ద్వారా కూడ పాపములు జరిగినవి. ఎప్పుడైతే వారు సత్సంగం వినినారో అన్ని అపరాధములు త్యాగం చేసి, భక్తి చేసి తమ ఆత్మ కళ్యాణం చేసుకున్నారు. పరమాత్మ కబీర్‌గారు చెప్పినారు నా దగ్గర సాధన యొక్క యథార్థ మంత్రములు ఉన్నవి, అవి సర్వపాపములను నష్టపరుస్తాయి, పుణ్యాలు మిగులుతాయి. (ఎలాఅంటే వర్తమానంలో శాస్త్రవేత్తలు ఎలాంటి ఔషదాన్ని కనిపెట్టిరంటే దానిని పొలంలో వేయడం వలన గడ్డి మరియు ఇతర కలుపు మొక్కలని నాశనం చేస్తుంది. పొలమును సురక్షితంగా ఉంచుతుంది). ఈ మంత్రములని నేను నా లోకంనుండి తీసుకువచ్చినాను.

సోహం శబ్ద హమ్ జగ మేం లాయే । సార శబ్ద హమ్ గుప్త ఛిపాయే ॥

శబ్దార్థం :- (ఋగ్వేద మండలం **9** సూక్తం **95** మంత్రం **2**లో కూడ ప్రమాణం ఉంది "పరమాత్మ" ఈ సంసారంలో ప్రత్యక్షంగా ప్రకటితులై తమ అమృతవాణి ద్వారా ముక్తి యొక్క సత్యమార్గము గురించి ప్రేరణని ఇస్తారు. ఆ పరమాత్మ అన్ని దేవతల దేవుడు అనగా అంతటికీ యజమాని భక్తి యొక్క రహస్య నామములని ఆవిష్కరిస్తాడు). ఒకవేళ ఎవరైన మహాపాపి అయినకూడ, సత్యసాధన చేయనారంభిస్తే మరియు భక్తిలో ఏలాంటి పాపం చేయడో, అతడి అన్ని పాపములు సమాప్తం అవుతాయి. భక్తి చేసి తన ఆత్మ కళ్యాణం చేయించుకోగలుగుతాడు.

పై అమృత వచనాలు విని ఆ సోదరి వేశ్యా గాఢనిద్ర నుండి మెల్కోనట్లు, కంపించసాగింది. ఇంటికి తాళం వేసి సత్సంగం స్థలానికీ వెళ్లింది. వెనుకనే మహిళల వెనుక కూర్చుండింది. సత్సంగం సమాప్తం అయిన తరువాత శబ్దం చేసిరి, ఏమనంటే ఎవరైతే దీక్ష తీసుకోవాలి అనుకుంటున్నారో, వారు ముందు గురువుగారి దగ్గరికి వెళ్లండి. కొందరు స్త్రీలు మరియు పురుషులు లేచి ముందుకు వచ్చినారు. ఆ వేశ్య కూడ వచ్చింది మరియు తనను పరిచయం చేసుకుంది మరియు చెప్పింది ఏమనంటే నేను అయితే **40** సంవత్సరాల వయస్సులో మొదటిసారి ఈ ఉపకారమైన/ఉపయోగపడు వచనాలు వినడానికీ లభించినవి. హే పరమాత్మ! నాలాంటి పాపాత్మురాలి కళ్యాణం కూడ సంభవం అవుతుందా? అన్ని సమాధానాలు సత్సంగంలోనే చెప్పియున్నారు. కానీ ఎప్పుడైతే నా ద్వేషపూరిత జీవనం వైపు తొంగిచూస్తే అసహ్యం వేస్తుంది.

విశ్వాసం అవడం లేదు నాలాంటి అపరాధికి కూడ క్షమ లభిస్తుంది అని. పరమేశ్వర్ కబీర్‌గారు అనినారు :-

కబీర్, జబ్ హి సత్యనామ్ హృదయ ధరా, భయో పాప్ కో నాశ్ ।
జైసే చినంగి అగ్ని కీ, పడై పురానై ఘాస్ ॥

భావార్థము:- కోట్ల టన్నుల ఎండు గడ్డి యొక్క కుప్పలు ఉన్నవి. ఒకవేళ అందులో ఒక అగ్గిపుల్లని వెలిగించి వేసినట్లయితే, ఆ గడ్డిని బుడిద చేస్తుంది. తరువాత గాలి వీస్తే, అది ఆ బుడిదని ఎత్తుకుపోతుంది. ఈవిధంగా కోట్ల జన్మల పాపములు ఉన్నాకూడ, నా సత్యమైన మంత్ర జపం వాటిని కాల్చి బుడిద చేస్తుంది. భవిష్యత్తులో ఎలాంటి తప్పు చేయకండి, ఆత్మ కళ్యాణం అవుతుంది.

(యజుర్వేదం అధ్యాయం 8 మంత్రం 13లో కూడ ఇదే ప్రమాణం ఉంది ఏమిటంటే పరమాత్మ తన భక్తుల (ఎనస్: ఎనస్:) ఘోరమైన పాపములనీ నాశనం చేస్తారు. జీవుడి కళ్యాణం చేస్తాడు).

ఆ సోదరి పాప కార్యముల(వ్యభిచారం)ను త్యాగం చేసింది. పరమాత్మ కబీర్‌ద్వారా దీక్ష తీసుకుని, మర్యాదని పాటిస్తూ, జీవితాంతం సాధనా చేసి చంపాకలి మోక్షంను పొందింది.

## " రంకా-భంకా గారి కథ "

పరమేశ్వర్ కబీర్‌గారిని చంపాకలి అడుగుతుంది ఏమనంటే హే భగవాన్! ఈ పాపపు సంపత్తి మరియు రూపాయలనీ(డబ్బును) ఏం చేయను? పరమేశ్వర్ కబీర్ అన్నారు కుమారి! ఈ నరకపు ధనమును దానం చేయ్. ఇంటికి వెళ్లి చంపాకలి విచారం చేసింది ఒకవేళ ధనం మొత్తాన్ని దానం చేసితే ఏం తినాలి? వేరే పని కూడ ఏమిలేదు. చంపాకలి సత్సంగానికి ఎక్కువ సమయం వెళ్లనారంభించింది. ఒకరోజు సత్సంగంలో చెప్పబడినది ఏమిటంటే :-

రంకా (పురుషుడు) మరియు బంకా (స్త్రీ) పరమాత్మ యొక్క పరమ భక్తులు. తత్వజ్ఞానమును సరిగ్గా అర్థం చేసుకొనియుండిరి. దాని ఆధారంగానే తమ జీవనాన్ని జీవిస్తూ ఉ ండిరి. వారికి ఒక కూతురు ఉండేది, ఆమె పేరు అంబికా. ఒకరోజు నామదేవ భక్తుడు తన గురువుగారితో అనినాడు ఏమనంటే గురుదేవా! మీ భక్తులు రంకా మరియు బంకా చాలా నిర్ధనులు. మీరు వారికీ కొంత ధనమును ఇచ్చినట్లయితే వారికి అడవినుండి కట్టెలని తెచ్చి నగరంలో అమ్మి జీవించాల్సిన పని ఉండదు. ఇద్దరు అడవిలోకి వెళ్లిరి కట్టెలు కొట్టి తీసుకురావడానికి. ఆహార సంపాదన కూడ కఠినంగా నడుస్తున్నది. గురుదేవులు అన్నారు, సోదరా! నేను చాలాసార్లు ధనం ఇవ్వడానికి ప్రయత్నించాను, కానీ వీరు అంతా దానం చేస్తారు. రెండు-మూడుసార్లు అయితే నేనే స్వయంగా వేశంను మార్చుకొని కట్టెలు కొనివాడిగా మారి వెళ్లితిని. వారి కట్టెల ధర మిగతావారి కంటే వందరెట్లు ఎక్కువగా ఇచ్చితిని. వారి కట్టెలు ప్రతిరోజు రెండు-రెండు అనాలకు అమ్ముడయ్యేటివి. నేను పదిరూపాయలు ఇచ్చి కొంటిని. వారు నాలుగు అనాలు ఉంచుకొని మిగిలిన రూపాయలనీ నాకు సత్సంగంలో దానం చేసినారు. ఇక మీరే చెప్పండి. నేను ధనమును ఎలా ఇవ్వను? భక్త నామదేవుడు మరల వేడుకున్నాడు ఈసారి ధనమును ఇచ్చి చూడండి, తప్పకుండా తీసుకుంటారు. గురువు మరియు నామదేవుడు రంకా-భంకా కట్టెలు తీసుకొని అడవినుండి వచ్చు మార్గముపైకీ వెళ్లిరి. గురువుగారు మార్గములో

చాలా బంగారపు ఆభరణాలనీ వేసిరి, అవి లక్షల విలువచేసేవి. నామదేవుడు మరియు గురుదేవులు ఒక చెట్టు వెనుకకు వెళ్లి దాగి నిలబడిరి. రంకా ముందు-ముందు నడుస్తు ఉండినాడు, తలపై కట్టెల మోపు ఎత్తుకొని మరియు రంకా వెనుకాల కట్టెలు తీసుకొని రెండు వందల అడుగుల అంతరంతో నడుస్తూ ఉండింది. భక్తుడైన రంకా చూసినాడు స్వర్ణాభరణాలు చాలా విలువైనవి మరియు బంకాది స్త్రీ జాతి, ఆభరణాలని చూసి ప్రలోభపడి మరియు తన ధర్మ-కర్మను పాడు చేసుకుంటే ఎలా అని, తన పాదాలతో ఆ ఆభరణాలపై మట్టి వేయసాగాడు. భక్తురాలు బంకాకూడ పూర్తిగా గురువుగారికి ఆజ్ఞాకారిగా ఉండేది. ఆమె చూసింది, పతిదేవుడు ఆభరణాలపై మట్టి వేస్తున్నట్టు, ఉద్దేశ్యమును కూడ తెలుసుకుంది. గట్టిగా అన్నది నడవండి భగత్‌జీ! ఎందుకు మట్టిపై మట్టి వేస్తున్నారు. బంకాగారికి అర్థం అయ్యింది తన ఉద్దేశం పక్కా ఉందని. ఇద్దరు ఆ లక్షల ధనంను నిర్లక్ష్యం చేసి నగరానికీ వెళ్లిపోయిరి. గురుదేవులు అనిరి చూశావా భక్త నామదేవు! భక్తులు అంటే ఇలా ఉండాలి.

ఒకరోజు సాయంత్రం **4**గంటలకీ గురువుగారు సత్సంగం చేస్తుండిరి. సత్సంగం చేయు స్థలం రంకా యొక్క గుడిసేనుండి నాలుగు ఎకరాల దూరంలో ఉండేను. రంకా మరియు బంకా ఇద్దరు సత్సంగం వినడానికీ వెళ్లి ఉండిరి. వారి కూతురు అంబికా (**19** సం॥ వయస్సు) గుడిసే బయట మంచంపై కూర్చుండి ఉండింది. గుడిసేలో నిప్పు అంటుకుంది. సామాను అంతా కాలిపోయినది. అంబికా పరుగెత్తుకొని వచ్చింది మరియు చూసింది సత్సంగం నడుస్తూ ఉండింది. గురువుగారు సత్సంగం వినిపించుచుండిరి. శ్రోతలు విశేషమైన ధ్యానంతో సత్సంగం వినుటలో నిమగ్నమైరి. శాంతి నిండి ఉండింది. అంబికా బిగ్గరగా అంది అమ్మా! గుడిసెలో నిప్పు అంటుకుంది. సామాను అంత కాలిపోయింది. తల్లి బంకా లేచింది మరియు కూతురిని ఒక వైపు తీసుకెళ్లింది మరియు అడిగింది ఏమి మిగిలింది అని? కూతురు అంబికా అంది ఒక మంచం బయట ఉండేను, అదియే మిగిలింది. భక్తుడు రంకా కూడ లేచి వచ్చి ఉండేను. ఇద్దరు అన్నారు కూతుర్ని ఆ మంచం కూడ అగ్నిలో వేసిరా, సత్సంగం విను. గుడిసే లేకుంటే నిప్పు అంటి ఉండేదికాదు, నిప్పు అంటుకోకుంటే సత్సంగం వచనాల ఆనందం భంగం అయ్యేదికాదు. అంబికా వెళ్లింది మరియు మంచంను గుడిసే కాలిన మంటలో వేసి సత్సంగం వినడానికీ వచ్చింది. సత్సంగం తరువాత ఇంటికి వెళ్లిరి. ఆ సమయంలో భోజనం సత్సంగంలోని భండారాలో తిన్నారు. రాత్రిలో కాలిపోయిన గుడిసే దగ్గర ఒక చెట్టుకింద ఏమి వేసుకోకుండా అలానే పడుకుండిరి. భక్తి చేయడంకోసం సమయానికీ లేచేసరికీ వారి పైన సుందరమైన గుడిసే ఉండేను మరియు అన్ని సామానులు మరియు పిండి-పప్పులు మొదలగునవి మట్టి కుండలలో నిండుకొని ఉండేను. ఆ సమయంలో ఆకాశవాణి అయింది ఏమనంటే భక్త కుటుంబం! ఇది పరమాత్మ యొక్క దయా. మీరు ఈ గుడిసేలో ఉండండి, ఇది గురుదేవుల ఆజ్ఞ. ముగ్గురు ప్రాణులు అనిరి గురు ఆజ్ఞ పాటిస్తాము. సూర్యోదయం అయినాకా నగరంలోని వ్యక్తులు చూసి ఆశ్చర్యచకీతులుగా ఉండినారు. ఎందుకంటే గుడిసే రెండవ వృక్షంతో పాటు వేయబడి ఉండేను, పాతదాని బుడిద అక్కడే ఉండేను. కొత్త గుడిసే తయారుచేయుటకు ఒక వారం కంటే ఎక్కువ రోజులు అయ్యేవి. అందరూ అన్నారు ఇదైతే వీరి గురువుగారి చమత్కారమే. నగరంలోని ప్రజలు చూసినారు మరియు గురువుగారి ద్వారా దీక్ష తీసుకొని సంకల్పము చేయసాగిరి. వేల నగరవాసులు దీక్ష తీసుకొనిరి. (ఈ లీల అంతయు పరమేశ్వర్ కబీరులు కాశీ నగరంలో ప్రకటితులు అవక ముందు రెండు వందల సంవత్సరాల

పూర్వముది. ఆ సమయంలో భక్త నామదేవుడిని కూడ శరణులోకి తీసుకొని ఉండిరి)

పై కథా ప్రసంగం విని భక్తురాలు చంపాకలి మనస్సులోని భయం సమాప్తం అయింది మరియు సంపత్తి మరియు ధనం అంతయు పరమాత్మ కబీర్ గురువుగారికీ సమర్పించింది. పరమాత్మ అనినారు కూమారి! ఎప్పుడైతే నీవే నా దానివి అయిపోయినావు, సంపద కూడ తనకు తానుగా నాది అయినట్టే. ఈ నా సంపత్తిలో ఎంతైతే నీకు అవసరమో, అంత ఉంచుకో, మిగిలినదానిని దానం చేస్తు ఉండు. భక్తురాలు చంపాకలి అలానే చేసింది. ఇల్లు ఉంచుకుంది మరియు ఎక్కువగా డబ్బుని గురుదేవుల ఆజ్ఞనుసారంగా భోజనం – భండారాలో దానం చేసింది.

## "కబీర్‌గారి ద్వారా శిష్యుల పరీక్ష తీసుకొనుట"

బందిఛోడ్ కబీర్ పరమేశ్వర్‌గారి ద్వారా చేయబడిన ఎన్నో లీలల వలన ప్రభావితులై అరవైనాలుగు లక్షల శిష్యులు తయారై ఉండిరి. పరమేశ్వరులకీ భూత–భవిష్య మరియు వర్తమానం గురించి తెలుసు. వారికి తెలుసు ఏమిటంటే వీరంతా చమత్కారంలు చూసి మరియు వీరికి నా ఆశీర్వాదముచే అయిన భౌతిక లాభములచే నాకు జయము–జయము అనుచుండిరి. నేను పరమాత్మని అను విశ్వాసం వీరికి నాపై లేదు. కానీ చూడదానికి మాత్రము అంటారు ఏమనంటే మా యొక్క సతగురు కబీరుగారు అయితే స్వయంగా పరమాత్మయే వచ్చియున్నారు. తమకు జరిగిన లాభాల గురించి కూడ చెబుతారు. ఒకరోజు పరమేశ్వర్ కబీరుగారు శిష్యులని పరీక్షించాలని అనుకున్నారు, చూదాలి ఎంత జ్ఞానంను అర్థంచేసుకున్నారు అని తెలుసుకోవదానికీ. ఒకవేళ వీరికి విశ్వాసమే లేనట్లయితే వీరు మోక్షం పొందదానికి అర్హులే కాదు. వీరంతా నా శిరస్సుపై వ్యర్థమైన భారము. ఈ విచారం చేసి ఒక యోజన తయారుచేసిరి. తన పరమ శిష్యుడైన రవిదాస్‌తో అనిరి ఒక ఏనుగును కిరాయికీ తీసుకురమ్మని.

కాశీ నగరంలో ఒక సుందరమైన వేశ్యా ఉండేది. ఆమె ఇంటికి కొంత దూరంలో కబీర్‌గారి ఒక భక్తుడి నివాసం ఉండేది. కబీర్‌గారు అతని వాకిలిలో రాత్రి సమయంలో సత్సంగం చేయుచుండిరి. ఆ రోజు ఆ వేశ్యా దగ్గర కూడ గ్రాహకులు లేకుండిరి. సత్సంగం వచనాలు వినదం కోసం ఆమె తన ఇంటి మేడపై కుర్చి తీసుకొని కూర్చుండింది. రాత్రి మొత్తం సత్సంగం విన్నది మరియు లేచి సత్సంగం స్థలం దగ్గరకు వెళ్లింది మరియు పరమాత్మ కబీర్‌గారికి తనను పరిచయం చేసుకుంది మరియు అన్నది గురుజీ! నాలాంటి పాపి కూడ ఉద్దరించబగుతుందా? నేను నా జీవితంలో మొదటిసారి ఆత్మకళ్యాణం యొక్క విషయాలు వింటిని. ఇప్పుడు నా వద్ద రెండు వికల్పములే ఉన్నవి. ఒకటి నా ఆత్మకళ్యాణం జరగాలి, లేదంటే నేను ఆత్మహత్య చేసుకొని పాపాలని ప్రాయశ్చితము చేసుకోవాలి. పరమాత్మ కబీర్‌గారు అనిరి, కుమారి! ఆత్మహత్య చేసుకోవడం మహాపాపమైనది. భక్తి చేయడం వలన సర్వ పాపములను పరమాత్మ నష్టం చేస్తాడు. మీరు నాద్వారా ఉపదేశం తీసుకొని సాధనా చేయండి మరియు భవిష్యత్తులో పాపముల యెడల జాగ్రత్తగా ఉండండి. ఆ సోదరి ప్రతిజ్ఞ చేసింది మరియు పరమాత్మ కబీర్‌ద్వారా దీక్ష తీసుకొని భక్తి చేయసాగింది మరియు ఎక్కడైన ప్రభువు కబీర్‌గారు సత్సంగం చేసేవారో, అక్కడికే సత్సంగం వినదానికి వెళ్లనారంభించింది. అందుచేత కబీర్‌గారి భక్తులకీ ఆమె సత్సంగంలోకి రావడం అనేది మంచిగా అనిపించేది కాదు. వారు ఆమెని అనేవారు ఏమనంటే నీ వలన గురువుగారి పేరు చెడిపోవుచున్నది, నీవు సత్సంగానికి వస్తుండకు. నీవు అందరికీ కంటే ముందు గురువుగారి

ఎదుట కూర్చుంటావు, అక్కడ అట్లా కూర్చోకు. ఆమె ఈ విషయాన్ని గురువు కబీర్‌గారికి చెప్పింది మరియు వెక్కి-వెక్కి ఏడవసాగింది. పరమేశ్వరులు అనిరి ఏమనంటే కుమారి! నీవు సత్సంగానికీ వస్తుండు. కబీర్‌గారు సత్సంగ వచనాల ద్వారా స్పష్టం చేసిరి ఏమనంటే మురికి అంటిన/మైలా పడిన బట్ట సబ్బు మరియు నీటికి దూరంగా ఉండి ఎలా నిర్మలం/శుభ్రం అవుతుంది? ఈవిధంగానే పాపి వ్యక్తి సత్సంగానికి మరియు గురువు నుండి దూరంగా ఉండి ఆత్మకళ్యాణం ఎలా చేయించుకోగల్గుతాడు? భక్తురాలైన వేశ్యా మరియు రోగులను ద్వేషించవద్దు, ఆదరించండి. వారికి జ్ఞానచర్చా ద్వారా మోక్ష ప్రాప్తి చేసుకొనే ప్రేరణని ఇవ్వాలి. పరమాత్మ కబీర్‌గారు పదే-పదే అర్థం చేయించినా కూడ భక్తుజనులు ఆ అమ్మాయినీ సత్సంగంకూ వచ్చుటను నిరాకరించిరి మరియు నాటకీయంగా అనేవారు ఏమనంటే నీ వలన గురువుగారు కాశీలో చెడ్డపేరు తెచ్చుకున్నారు. కాశీలోని వ్యక్తులు మముల్ని పదే-పదే అంటున్నారు ఏమనంటే మీ గురువుగారి దగ్గరికీ వేశ్యా వెళ్తుంది. ఆయనే ఏమి గురువు అసలు.

ఆ అమ్మాయితో అనిరి, కుమారి! నీవు నాతో ఏనుగుపై కూర్చోని వస్తావా. అమ్మాయి అన్నది, మీ ఆజ్ఞ గురువుగారు! తరువాతి రోజున ఉదయం సుమారు 10 గంటలకీ ఏనుగుపైన ముగ్గురు సవారియై కాశీనగరంలోని ముఖ్యమైన బజారులో తిరగసాగిరి. సంత్ రవిదాస్‌గారు ఏనుగుని నడిపిస్తుండిరి. అమ్మాయి రవిదాస్‌గారి వెనుక కబీర్‌గారి ముందు అనగా ఇద్దరి మధ్యలో కూర్చుండి ఉండింది. కబీర్‌గారు ఒక సీసాలో గంగానది నీళ్లు నింపుకొనిరి. ఆ సీసాని మూతికీ ఆనించి గుట-గుట తాగుచుండిరి. ప్రజలకీ అనిపించింది కబీర్‌గారు మద్యం తాగుచున్నారని. మద్యం మత్తులో వేశ్యని పట్టపగలు బజారులో తీసుకొని తిరుగుచుండిరి. కాశీలోని వ్యక్తులు ఒకరికి-ఒకరు చెప్పుకొనుచుండిరి ఏమనంటే చూడండి! పెద్ద పెద్ద ఉపదేశములు ఇస్తుండేవాడు కబీరు నేతపనివాడు, నేడు ఇతని అసలు సంగతి బయటపడుచున్నది. ఈ ప్రజలంతా సత్సంగం అని ఇలాంటి కర్మలు చేస్తారు. కాశీలోని వ్యక్తులు కబీర్‌గారి శిష్యులనీ పట్టి-పట్టి తీసుకువచ్చి చూపించుచుండిరి చూడండి మీ పరమాత్మ యొక్క పని. మద్యం త్రాగుచుండిరి, వేశ్యని తీసుకొని విచ్చలవిడిగా తిరుగుచుండిరి. ఈ లీల చూసి ఆ అరవైనాలుగు లక్షల నకలీ శిష్యులు కబీర్‌గారిని త్యాగం చేసుకొని వెళ్లిపోయిరి. పూర్వపు సాధన చేయసాగిరి. లోకపు-బూటకంలో ఇరికి గురువుగారికి విముఖులైరి.

పరమాత్మ కబీర్‌గారు విశేషించి ఇటువంటి లీల ఆ సమయంలో చేసేవారు, ఏ సమయంలో అయితే ఢిల్లీ సమ్రాట్ సికందర్‌లోధి కాశీ నగరంలో వచ్చి ఉన్నప్పుడు. ఆ సమయంలో సికందర్‌లోధి రాజు కాశీ నగరంలోకి వచ్చి యుండేను. మతగురువులు-పండితులు రాజుగారికీ ఫిర్యాదు చేసిరి, కబీర్ నేతపనివాడు అపరాధము చేసినాడని. సిగ్గెగ్గు విడిచి విచ్చలవిడిగా వేశ్యతోపాటు ఏనుగుపై తప్పుడు పని చేసినాడు. మద్యం త్రాగుచున్నాడు. రాజు తక్షణమే పట్టుకొని గంగానదిలో ముంచి చంపండి అని ఆదేశం ఇచ్చినాడు. తన చేతులతో రాజా సికందర్‌లోధి కబీరుగారి చేతులకీ బేడిలు మరియు కాళ్లకీ బెడిలు మరియు మేడలో గొలుసులు వేసినాడు. నౌకలో కూర్చుండబెట్టి గంగ నది మధ్యలోకి తీసుకెళ్లి నదిలోకి సిపాయిలు త్రోసి వేసిరి. బేడిలు మరియు గొలుసులు తనకు తానుగా విరిగిపోయి నీటిలో పడిపోయినవి. పరమాత్మ జలముపై పద్మాసనం వేసి కూర్చుండిరి. కిందినుండి గంగాజలము గుండ్రంగా తిరుగుతూ ప్రవహించుచుండేను. పరమాత్మ జలముపై ప్రశాంతంగా కూర్చుండి ఉండిరి. కొంత సమయం

**భావార్థము:-** కబీర్ పరమేశ్వరులు చెప్పినారు ఏమనంటే ఎవరైతే అబద్ధపు(నకలీ) సతగురువుగా మారి పేరు-ప్రఖ్యాతీ వశమై కాల్ ప్రేరణాచే అమాయకపు జీవులని భ్రమింపచేసేవారు. వారికి కూడ దండన లభిస్తుంది. వారిని కూడ నరకంలో వేసి శిక్షలతో వేధించడం జరుగుతుంది. వారి శిష్యులు కూడ నరకంలో పడుతారు. ఎప్పుడైతే నేను ఆ నరకం దగ్గరకు పోయానో, ఎందులోనైతే ఆ పేరు-ప్రఖ్యాతీకీ ప్రాకులాడిన నకలీ (కడిహార్) సతగురువులై మహిమును కూడబెట్టుకున్నవారు, లక్షల జీవుల్ని శిష్యులుగా చేసుకొని నరకంలో తనతో పాటు తీసుకెళ్లిరి. తరువాత పరమేశ్వరుల విధానానుసారం వారు కూడ అపరాధి అవడంవలన నరకంలో పడిపోయిఉండిరి. ఆ నరక క్షేత్రంలో (కుణ్డ) పెద్ద ముకుడులాంటివి ఉన్నవి. ప్రతిఒక్క కుణ్డలో జీవులు పడి ఉన్నవి మరియు యమదూతలు వేదిస్తున్నారు. ఆ ఇరవైఎనిమిది లక్షల నకలీ సతగురువులు నన్ను చూసి విన్నపం/ అర్జీ పెట్టుకొనిరి ఏమనంటే మముల్ని కాపాడండి ప్రభు! అని, కారణం ఇది ఉండే ఏమిటంటే ఏ యమదూతలైతే వారిని నరకంలో వేధించుచుండిరో, వారంతా పరమేశ్వర్ కబీర్‌గారి శక్తి ముందు కంపించసాగిరి. ఈ కారణంచే ఆ నకలీ సతగురువులకీ అనిపించింది వీరెవ్వరో పరమ శక్తికల దేవులే అని. పరమేశ్వర్ కబీర్‌గారు అనిరి ఏమనంటే మీరు అమాయకపు జీవులని భ్రమింపచేసినారు. మిముల్ని మీరు సతగురువుగా సిద్ధింపచేసుకుంటిరి. మీకు తెలిసియుండేను మీ వద్ద నామ దీక్ష ఇచ్చు అధికారం లేదని. మీకు పూర్ణ మోక్షం యొక్క జ్ఞానం లేదు. మీ స్వార్థం కోసం లక్షల మనుషుల అమూల్యమైన జీవనాన్ని నాశనం చేసినారు. వారు కాల్ వలలోనే చిక్కుకొని ఉండిరి. తరువాత నేను(కబీర్‌గారు) ఆ దూతల్ని (కాల్ తయారుచేసిన నకలీ సతగురువులు) మరియు వేరే యమదూతల్ని దండించితిని, జుట్టు పట్టుకొని ఇడ్చుకెళ్లితిని. తరువాత నకిలీ సతగురువులు అనిరి ఏమనంటే మేమైతే మా ధని అనగా యజమాని కాల్ బ్రహ్మ యొక్క ఆజ్ఞని పాలించితిమి. ఇప్పుడు మీరు ఎలా చెబితే, అలానే చేస్తాము. నేను అన్నాను ఏమనంటే ఇక మిముల్ని విడిచిపెట్టడం జరుగదు. ఏ జీవులైతే ఆ నకలీ గురువుల శిష్యులై జీవనాన్ని నష్టం చేసుకొనిరో, వారు కూడ అక్కడే వారితోపాటు నరకంలోనే పడిఉండిరి. ఎప్పటివరకు నేను (కబీర్ పరమేశ్వరులు) అక్కడ ఉండినానో, ఆ జీవులకీ నరకం యొక్క కష్టం అవకుండేను. ఈ విధంగా వారికీ కొంత సమయం సుఖమును ఇచ్చి అక్కడినుండి బయలుదేరి సంసారంలోకి వచ్చితిని. నేను వచ్చినా పిదప ఆ నకలీ గురువులకీ మరియు వారి శిష్యులకీ మరల నరకంలో వేదనలు మొదలైనవి. ఇందువలనే పైన తెల్పిన వాణిలో చెప్పబడినది ఏమనంటే ఒకవేళ ఎవరైన ప్రచారకుడు స్వయం గురువు అయి వుంటే పరమేశ్వరులు విముఖులౌతారు మరియు కాల్ కాన్ ఐంఠేగా అనగా కష్టం ఇస్తాడు.

ఇందువలనే సజ్జన పురుషులారా! ఎప్పుడు ఇలాంటి తప్పును చేయకండి. నా వచనాలని ప్రమాణంగా భావించండి.

**“భక్తుడి స్వభావం ఏలా ఉండాలి?”**

**(అనురాగ్ సాగర్ పేజి 6 నుండి వాణి నం. 7 నుండి 17)**

**ధర్మదాస్ వచనం**

మృతక్ భావ్ ప్రభు కహెూ బుఝాయి । జాతే మనకీ తపనీ నసాయి ॥
కోహి విధి మృతక్ హెూ యహ్ జీవన్ । కహెూ విలోయ్ నాథ్ అమృతధన్ ॥

**కబీర్ వచనం– మృతకుడి దృష్టాంతం (ఉదహరణ)**

**ధర్మదాస్ యహ్ కఠిన్ కహానీ । గురుగమ్ తే కోయి విరలే జానీ ॥**

**భృంగి యొక్క దృష్టాంతం (ఉదహరణ)**

మృతక్ హెూయ్ కే ఖోజంహీ సంతా । శబ్ద విచారి గంహై మగు అన్తా ॥
జైసే భృంగ్ కీట్ కే పాసా । కీట్ గహెూ భృంగ్ శబ్ద కీ ఆశా ॥
శబ్ద ఘాతకర్ తేహి మంహై డారే । భృంగి శబ్ద కీట్ జో ధారే ॥
తబ్ లైగౌ భృంగి నిజ గేహా । స్వాతీ దేహ్ కిన్హో సమదేహా ॥
భృంగి శబ్ద కీట్ జో మానా । వరణ ఫేర్ ఆపన్ కరజానా ॥
బిరలా కీట్ జో హెూయ్ సుఖదాయి । ప్రథమ్ అవాజ్ గహే చితలాయి ॥
కోయి దూజే కోయి తిజే మానై । తన మన్ రహిత్ శబ్ద హిత్ జానై ॥
భృంగి శబ్ద కీట్ నా గహయి । తౌ పుని కీట్ ఆసరే రహయి ॥
ఎక్ దిన్ కీట్ గహేసీ భృంగ భాషా । వరణ బదలై పురవై ఆశా ॥

**“ మృతక్ యొక్క ఇంకా దృష్టాంతంలు(ఉదహరణలు)”**

**(అనురాగ్ సాగర్ పేజి 7నుండి వాణి సంఖ్య 7 నుండి 20)**

సూనహు సంత్ యహ్ మృతక్ సుభాఊ । బిరలా జీవ్ పివ్ మగ్ ధాఊ ॥
ఔరై సునహు మృతక్ కా భేవా । మృతక్ హెూయ్ సతగురు పద సేవా ॥
మృతక్ ఛోహ్ తజై శబ్ద ఉరధారే । ఛోహ్ తజై తో జీవ్ ఉబారే ॥

**పృథ్వి యొక్క ఉదహరణ**

జస్ పృథ్వి కే గంజన్ హెూయి । చిత్ అనుమాన్ గహే గుణ్ సోయి ॥
కోయి చన్దన్ కోయి విష్టా డారే । కోయి కోయి కృషి అనుసారే ॥
గుణ ఔగుణ తిన్ సమకర్ జానా । తజ్ విరోధ్ అధిక్ సుఖమానా ॥

**ఊఖ కా దృష్టాంత్**

ఔరో మృతక్ భావ్ సుని లేహు । నిరఖి పరఖి గురు మగు పగు దేహు ॥
జైసే ఈఖ్ కిసాన్ ఉగావై । రతి గతి కర దేహ్ కటావే ॥
కోల్హు మంహ్ పుని తాహి పిరావై । పుని కడాహ్ మేం ఖుబ్ ఉంటావే ॥
నిజ తను దాహే గుడ తబ హెూయి । బహురి తావ్ దే ఖాండ్ విలోయి ॥
తాహు మాంహి తావ్ పుని దిన్హా । చీనీ తబై కహావన్ లీన్హా ॥
చీనీ హెూయ్ బహురిత్ తన్ జారా । తాతే మిసరీ హ్వై అనుసారా ॥

మిసరీతే జబ్ కంద్ కహావా । కహే కబీర్ సబకే మన్ భావా ॥
యహి విధితే జో శిష్ కరహి । గురు కృపా సహజే భవ్ తరయి ॥

భావార్థము:- అనురాగ్ సాగర్ పేజి **6** పై కల వాక్యము సంఖ్య **7** నుండి **17** వరకు భావార్థము ఏమిటంటే ధని ధర్మదాస్‌గారు పరమేశ్వర్ కబీర్‌గారితో వినయపూర్వకముగా ప్రశ్నించిరి ఏమనంటే హే ప్రభు! నాకు మృతక్ (భక్తుడి) స్వభావంను వివరించండి ఎలా ఉంటుందో? ఏ విధంగా జీవిస్తు మరణించడం ఉంటుంది. హే అమర్ పరమాత్మా! హే స్వామి! సారాంశమును తీసి ఆ అమృత ధనం అనగా అమరుడు అగు మార్గమును చెప్పండి.

"పరమేశ్వర్ కబీర్‌గారి వచనం = మృతకుడి దృష్టాంతం"

పరమేశ్వర్ కబీర్‌గారు చెప్పినారు ఏమనంటే హే ధర్మదాస్! ఈ ప్రశ్న ఏదైతే మీరు అడిగినారో, అది ఒక జటిలమైన కథ ప్రసంగం. సతగురువు శరణులో ఉండి జ్ఞాన ఇష్టతకలిగిన గ్రాహకుడు మాత్రమే దీనిని అర్థంచేసుకొని సరిగ్గా నడవగలడు.

## "భృంగి యొక్క ఉదహరణ"

సంత్-సాధుజనులు జీవిస్తూ మృతకులై పరమాత్మాను అన్వేషిస్తారు. శబ్ద విచారం అనగా యథార్థమైన నామ మంత్రములని తెలుసుకొని ఆ మార్గము అంతము అనగా చివరి మజిలీని చేరుకుంటారు అనగా పూర్ణ మోక్షంను పొందుతారు.

ఎలాఅంటే ఒక భృంగ్ (రెక్కలు కల నీలిరంగు కీటకం) ఉంటుంది, దానిని భంభీరీ అంటారు, ఇంకా ఇఙ్గనహారీ మొదలగు పేర్లతో గుర్తించడం జరుగుతుంది, అది భీం-భీం అను శబ్దం చేస్తూ ఉంటుంది. అది తన కుటుంబాన్ని ఆడ-మగ కలయిక వంటి చర్యచే ఉత్పన్నం చేయదు. అది ఒక కీటకం, విశేషమైన దానివద్దకు వెళ్తుంది. దానివద్ద తన భీం-భీం శబ్దం చేస్తుంది. దాని శబ్దంతో ప్రభావితమైన కీటకాన్ని, మొదట తయారుచేసుకొని ఉంచుకున్న మట్టి ఇంటిలోకి తీసుకెళ్తుంది. ఆ ఇల్లు గుండ్రంగా, రెండు ఇంచుల పరిధితో, ఒకటో-రెండో ముఖంలు కలిగి మట్టితో చేయబడి ఉంటుంది. తరువాత రెండవ-మూడవ కీటకాన్ని తీసుకెళ్తుంది. మరల వాటిపై తన భీం-భీం శబ్దంను చేస్తూ ఉంటుంది. తరువాత ఔషస్సు జలమును తన ముఖమునుండి తెచ్చి ఆ కీటకాల ముఖంలో పడేస్తుంది. ఆ భంభీరీ అనగా భృంగ్ శబ్దమును పదే-పదే వినడం వలన ఆ కీటకాలు భృంగ్‌లాగా నీలి రంగులోకి మరియు దానిలాగే రెక్కలు బయటకువస్తాయి. అవి కూడ శబ్దంను దానిమాదిరిగానే భీం-భీం అని చేస్తాయి. భంభీరీయే తయారౌతుంది. ఈవిధంగానే పూర్ణ సంత్ తన జ్ఞానమును భంభీరీ మాదిరిగా పదే-పదే చెప్పుతూ సామాన్య వ్యక్తులను కూడ భక్తులుగా చేసుకుంటారు. తరువాత ఆ భక్తుడుకూడ సతగురు ద్వారా వినిన జ్ఞానమును వేరే వ్యక్తులకీ వినిపిస్తుంటాడు. సంసారపు ఆచార-వ్యవహారములని త్యాగం చేయడంవలన వేరే వ్యక్తులు అంటారు ఏమనంటే ఇతనీ రంగు-విధానం మారిపోయింది. ఇతనైతే భక్తుడైనాడు. ఎలాఐతే భృంగ్ కీటకాలకీ తన శబ్దమును వినిపిస్తోందో ఒకటి త్వరగా మెల్కొంటుంది, ఒకటి రెండవసారి, మరొకటి మూడవసారి ప్రయత్నం చేయగా అంగీకరిస్తుంది. ఈవిధంగానే ఎప్పుడైతే సతగురు కొందరు వ్యక్తులకీ తమ సత్సంగంను ఏర్పాటుచేసి వినిపిస్తారు, మంచి సంస్కారములుకలవాడు త్వరగా అంగీకరిస్తాడు, ఒకరు రెండు-మూడుసార్లు మరల సత్సంగం విని మార్గమును గ్రహిస్తారు, దీక్ష తీసుకుంటారు. కొన్ని కీటకాలు ఎలాఉంటాయంటే, కొన్ని రోజులకీ తమ స్వభావాన్ని మార్చుకుంటాయి. ఒకవేళ ఆ కీటకం భృంగిగా మారలేదు మరియు

ఆ భృంగ యొక్క శరణులోనే ఉన్నట్లయితే తప్పకుండా ఎదో ఒకరోజు (పరివర్తనం)/మారిపోతుంది. పరమేశ్వర్ కబీర్‌గారు చెప్పినారు ఏమనంటే హే ధర్మదాస్! ఒకవేళ శిష్యుడు ఈవిధంగా గురువుగారి విచారములని వింటూ ఉన్నట్లయితే ఆ భృంగ్ కీటకం మాదిరి ప్రభావితుడై సంసారపు భావాలనీ మార్చుకొని భక్తుడై హంస స్థితిని ప్రాప్తించుకుంటాడు/పొందుతాడు.

పేజి 7 నుండి వాక్యములు 7 నుండి 20 వరకు భావార్థము:-

కబీర్‌గారు చెప్పినారు ఏమనంటే హే సంత్‌జనులారా! వినండి ఈ మృతక్ (భక్తుడి)యొక్క స్వభావము. ఈవిధంగా మంచి జీవుడే అనుసరించగలడు. అతను పరమాత్మ ప్రాప్తింపచేసుకొను మార్గమును పొందుతాడు. పైతెల్పిన అనగా భృంగి ఉదహరణ కాకుండ ఇంకా వినండి భక్తుడి స్వభావం, దానిచే మృతుడై అనగా జీవించి మృతుడై (జీవిత మృతుడు అనగా సంసారంలోని మోహం యెడల మరణించి, పరమాత్మా ప్రాప్తి లేదా మోక్షం కోసం మరల జన్మించి జీవించడం) సతగురువు య్మొ పద్ధతి అనుసారంగ సాధన చేస్తాడు.

## “పృథ్వి యొక్క ఉదహరణ”

ఎలాఐతే భూమికీ ఓపిక/సహనశీలతా ఉంటుంది. అవిధంగానే పృథ్వికీ కల గుణంను ఏవరైతే గ్రహిస్తాడో, అతను జీవించు మృతుడు మరియు అతనే సఫలం అవుతాడు. భూమిపై ఒకరు మలవిసర్జన చేస్తాడు. ఒకరు వ్యవసాయం చేస్తాడైతే దున్నుతాడు. ఒకరొకరు భూమిపూజ చేస్తారు. పృథ్వి మంచిగుణం-చెడుగుణం చూడదు. ఎవరికీ ఎలాంటి భావనా ఉంటుందో, అతను అలానే చేస్తాడు. ఈవిచారంచేసి ధరతి/భూమి విరోధం/వ్యతిరేకించకా సుఖముగా ఉంటుంది.

భావార్థము ఏమిటంటే ఎలాఐతే భూమి సహనంకలదో, అలానే భక్తులు-సంత్‌ల స్వభావం ఉండాలి. కావాలని ఎవరైన తప్పు అంటే ఏమనంటే ఇది ఏమి చేస్తున్నారు అనగా అవమానం చేసినా, ఎవరైన సత్కారం/గౌరవం చేసిన, తమ ఉద్దేశ్యంపై దృఢముగ ఉంటూ భక్తుడు సఫలతను/ఫలితమును పొందుతాడు.

## “ చెరుకు (ఈఖ్ అనగా గన్నా) యొక్క ఉదహరణ”

రైతు చెరుకు నాటుతాడు, చెరకు యొక్క ఒక్క-ఒక్క అడుగు ఉండు ముక్కలను చేసి భూమియందు పూడ్చేస్తాడు. మొక్క చెరకు అయిన తరువాత మెషీన్‌లో వడకట్టబడుతుంది. తరువాత వచ్చిన రసంను పెద్ద గంజులాంటి దానిలో అగ్నిపై ఉంచి మసలబెట్టడం జరుగుతుంది. అప్పుడు బెల్లం తయారౌతుంది. ఒకవేళ ఇంకా చెరకు రసంను వేడిచేస్తే అది ఖాండ్ అవుతుంది, ఏదైతే బెల్లంకంటే రుచిగా ఉంటుంది. మరియు ఇంకా వేడిచేస్తే చక్కెర తయారవుతుంది. ఇంకా ఎక్కువ వేడిచేసినట్లయితే మిశ్రి తయారవుతుంది. తరువాత మిశ్రి నుండి కంద్ తయారవుతుంది. పరమేశ్వర్ కబీర్‌గారు చెప్పినారు ఏమనంటే హే ధర్మదాస్! ఈవిధంగా ఒకవేళ శిష్యుడు భక్తి మార్గములో అవరోధాలను సహనం చేసినట్లయితే అంతయే పరమాత్మాకు ప్రియ బహుమూల్యుడు అవుతూ ఉంటాడు.



అనురాగసాగర్ పేజీ **8** మరియు **9** సారాంశం ఏమిటంటే సాధకుడు అతనే ఏవరైతే సర్వ ఇంద్రియములను సంయమనంలో ఉంచుకుంటాడు. ఏది లభిస్తే, అందులోనే సంతోషంగా ఉంటాడు. రూపాన్ని చూసి దానిపై ఆకర్షితుడు కాడు. కూరూపంను చూసి ద్వేషము చేయకూడదు. రెండింటిని దివ్య జ్ఞానపు చూపుతో చూడాలి ఎలాఅంటే పైనకల చర్మం నల్లగా-తెల్లగా ఉంటుంది, శరీరంలో ఎముకలు-మాంసం అన్ని ఒకరకమైనవే మరియు కొంత రోగం తగలగానే మారిపోతాయి, చెడు వాసన రావడం జరుగుతుంది. ఈవిధంగా వివేకంతో భక్తి చేయండి. ఒకవేళ ఎవరైన సన్మానం చేస్తే, ప్రేమతో మాట్లాడితే ఆనందాన్ని అనుభవించకండి. ఒకవేళ ఎవరైన చెడు వచనాలు అంటే దు:ఖముగా భావించకండి. వారి బుద్ధి స్థాయిని గుర్తించి శాంతంగా ఉండండి. ఒకవేళ ఎవరైన మంచి భోజనం ఖీర్-మిఠాయి, హలవా-పూరి తినిపించితే ఆ కారణంచేత అతనివలన ప్రభావితం కాకూడదు. అతనికీ అతని కర్మఫలం లభిస్తుంది. ఒకవేళ ఎండిన-పాచిన భోజనం తినిపిస్తే దానిని అధిక భావంతో ప్రేమతో తినాలి. కామ వాసనాకు(సెక్సుకు) ప్రాధాన్యత ఇవ్వకండి, ఆ భక్తుడే వాస్తవంలో పరమేశ్వరుడిని పొందగలడు. ఒకవేళ కామవాసనా వేదిస్తే దానిని భక్తి నామస్మరణలో తగిలించి ఆనందంను పొందండి. ఆ సమయంలోనే కామవాసనా ముడుచుకుంటుంది. కామవాసనని నాశనం చేసుకొను విధానం:-

కబీర్, పరనారీ కో దేఖియే, బహన్ బేటి కా భావ్ ।
కహ్ కబీర్ కామ నాశ్ కా, యహి సహజ ఉపాయ్ ॥

**మోక్ష ప్రాప్తి యొక్క ఇంకొ భావన "అనల్ (అలల్) పక్షిలాంటి భావన"**

ఒక అనల్ పక్షి (అలల్ పంఖ) ఆకాశంలో ఉండేది. ఇప్పుడు ఈ పక్షి సమాప్తం అయిఉన్నవి. దీనికి నాలుగు కాళ్లు ఉండేటివి. ముందువి చిన్నగా మరియు వెనుకవి పెద్దగా ఉండేవి. దీని ఆకారం చాలా పెద్దగా ఉండేది. పొడవు-పొడవు రెక్కలు ఉండేటివి. పూర్తి పక్షి అనగా యువా పక్షి

నాలుగు ఏనుగులని ఒకసారే ఎత్తుకొని ఆకాశంలో తన కుటుంబం దగ్గరకు తీసుకుపోయేది.

అనల్ పక్షి పైన వాయువులో(గాలిలో) ఉండేది. అక్కడినుండే అనల్‌పక్షి గుడ్లని ఉత్పన్నం చేసేది. ఆ గుడ్లని ఆ స్థానంలో జారవిడిచేది ఎక్కడైతే అరటి వనం ఉండేది. అరటి ఒకదానిలో ఒకటి ఇరికి దట్టమైన వనంను తయారుచేసేవి. ఏనుగుల సమూహం అనగా వందల ఏనుగులు కూడ అరటి వనంలో ఉండేటివి ఎందుకంటే ఏనుగు అరటి చెట్లను తినేది మరియు అరటి చెట్లపైనే పడుకునేవి. మస్తీ చేస్తు ఉండేటివి. అలల్ పక్షి యొక్క గుడ్డు వాయుమండలం నుండి ప్రయాణిస్తూ కింద పృథ్విపై వచ్చువరకు గాలిలోనే ఘర్షణచే పక్వతచెంది బిడ్డ తయారయ్యేది. ఆ గుడ్డు అరటి చెట్లపై పడేది. అరటి చెట్ల ఆకుల మెత్తతనం వలన ఆ గుడ్డు పగిలేది/గాయపడేది కాదు. కేవలం అరటి చెట్టును చీల్చి భూమిపై పడి పగిలేంత వేగంతో కింద పడేది. గుడ్డు యొక్క ఆకారం పెద్దగా ఉండేది. దాని పైభాగం(తోన) కూడ బలంగా ఉండేది. బిడ్డ రక్షణార్థం గుడ్డు పైనభాగం మరియు బిడ్డ మధ్యన జిగట/రబ్బరులాంటి పదార్థము ఉండేది, అది పృథ్విపై పడిన సమయంలో బిడ్డకి దెబ్బతగలకుండా కాపాడుతుంది. అనల్ పక్షి యొక్క బిడ్డ పృథ్విపై వేరే పక్షుల పిల్లలతోపాటు ఉండేది. వాటితో కలిసి ఎగురుచుండేది, కానీ దాని అంతరాత్మ ఇదే భావించేది ఏమనంటే ఇది నా ఇల్లు-కుటుంబం కాదు, నా కుటుంబం అయితే పైన ఉంది. నేను పైనకల నా కుటుంబాన్ని చేరుకోవాలి. ఇది నా సంసారం కాదు. అది ఎప్పుడైతే యువా అవుతుందో ఏనుగుల సమూహంపై విరుచుకుపడేది. నాలుగు ఏనుగులని నా పంజాలతో ఎత్తుకునేది మరియు ఒక ఏనుగును ముక్కుతో పట్టుకొని ఎగిరిపోయేది. తన కుటుంబం దగ్గరికీ వెళ్లిపోయేది. తోడు వాళ్లకోసం ఆహారం కూడ తీసుకెళ్లెది.

కబీర్ పరమేశ్వరులు సరియైన ఉదహరణ ఇచ్చి భక్తుడికి మార్గదర్శనం చేసినారు ఏమనంటే మీరు ఈ సంసారంలో శాశ్వతవాసి కాదు. మీకు ఇది విడిచివెళ్లవలిసి ఉన్నది. మీ కుటుంబం పైన సత్యలోకంలో ఉంది. మీరు ఈ పృథ్విపై పడిఉన్నారు. తత్వజ్ఞానంను ప్రాప్తించుకున్న ఆ భక్తుడి మనుస్సు స్థితి ఆ అనల్ పక్షి యొక్క బిడ్డ మాదిరిగా ఉండవలేను. ఎప్పటివరకు సతలోకం వెళ్లు సమయం రాదో అప్పటివరకు సంసారిక వ్యక్తులతోపాటు కలిసి పద్దతిగా ఉండండి. నడుస్తున్న సమయంలో వీటిపై ఎలాంటి మోహం ఉంచుకోకూడదు. మీ నామ-స్మరణ యొక్క సంపాదన మరియు పుణ్య ధర్మం యొక్క సంపాదననీ తోడు తీసుకొని ఎగిరిపోవాల్సి ఉంది. మీ కుటుంబం దగ్గరకు మీ నిజ ఇల్లైన సతలోకానికి వెళ్లవలసి ఉంది.

అనురాగ్‌సాగర్ పేజి **152** యొక్క సారాంశం :-

ఈ పేజిపై పరమేశ్వరులు శరీరంలోని లోపలి గుప్త/రహస్య విషయాలు చెప్పినారు. ఈ మానవ శరీరంలో **72** నాడులు కలవు. అందులో మూడు(ఇడా, పింగలా, సూష్మనా) ముఖ్యమైనవి. తరువాత ఒక విశేషమైన నాడి కలదు "బ్రహ్మ రంధ్రం"

పరమేశ్వర్ కబీర్‌గారు చెప్పినారు ఏమనంటే ధర్మదాస్! మనస్సే జ్యోతినిరంజనుడు. ఇతను జీవుడిని ఎలా ఆడిస్తున్నాడంటే ఎలాఐతే కోతులు ఆడించేవాడు కోతులనీ ఆడిస్తాడు. ఈ శరీరంలో **5** తత్వంలు, **25** ప్రకృతులు మరియు మూడు గుణములు కాల్ యొక్క మూడు ఏజెంటులు. జీవుడిని మోసంలో(మాయ) ఉంచుతారు. ఈ శరీరంలో కాల్ నిరంజన్ మరియు జీవుడు ఇద్దరిది ముఖ్య భూమిక ఉంటుంది. కాల్ నిరంజన్ మనస్సు రూపంలో పాపమంతా చేయిస్తాడు. పాపంను జీవుడి శిరస్సుపై ఉంచేస్తాడు.

అనురాగ్‌సాగర్ పేజి **153** యొక్క సారాంశం :-

కాల్ ఎలా మోసంచేసి ఉంచినాడంటే జీవుడు పరమేశ్వరుడిని మరిచిపోయినాడు.

## “మనస్సు ఎలాంటి పాపం-పుణ్యం చేయిస్తుంది”

మనస్సే కాల్-కర్తా. ఇది జీవుడిని ఆడిస్తుంది. అందమైన స్త్రీని చూసి ఆమెతో భోగవిలాసం చేయాలి అను కోరికని మనస్సులో ఉత్పన్నం చేస్తాడు. స్త్రీని అనుభవించి ఆనందం మనస్సు(కాల్) తీసుకుంటుంది, పాపం జీవుడి శిరస్సుపై ఉంటుంది.

( వర్తమానంలో ప్రభుత్వం పక్కా చట్టం చేసి ఉంది. ఒకవేళ ఎవరైన పురుషుడు స్త్రీని బలవంతం/ అత్యాచారం చేస్తే అతనికీ పది సంవత్సరాల శిక్ష పడుతుంది. ఒకవేళ చిన్నపిల్లని బలాత్కారం చేస్తే జీవితాంతం కారాగారంలో ఉండూ శిక్ష పడుతుంది. ఆనందం రెండు నిమిషాలది మనస్సు ప్రేరణతో మరియు దు:ఖం పర్వతంతో సమానం. ఇందువలనే మొదటనే మనస్సునీ జ్ఞానపు త్రాడుతో ఆపడమే హితమైనది.)

అనురాగ్‌సాగర్ పేజి **154** యొక్క సారాంశం :-

ఇతరుల ధనంను చూసి మనస్సు దానిని దొంగిలించాలనీ ప్రేరణా చేస్తుంది. దొంగతనం చేపించి జీవుడికి దండన ఇప్పిస్తుంది. పరులనీ నిందించడం, పరులధనం దొంగలించడం ఇవి పాపములు. కాల్ ఈ విధంగానే జీవులనీ కర్మ బంధనాలలో ఇరికించి ఉంచుతాడు. సంత్‌తో విరోధం మరియు గురుద్రోహం ఈ మనస్సు రూపంలోనే కాల్ చేయిస్తాడు, ఎద్దైతే ఘోరమైన అపరాధము.

### “నిరంజనుడి చరిత్ర = కాల్ యొక్క వల/మోసం”

పరమేశ్వర్ కబీర్‌గారు చెప్పినారు ఏమనంటే ధర్మదాస్! నేను నీకు ధర్మ(ధర్మరాయ్=కాల్)రాయ్ యొక్క మోసంను/వలను వివరిస్తాను. కాల్ నిరంజన్ శ్రీ కృష్ణుడిలో ప్రవేశించి గీతా జ్ఞానంను ఇచ్చినాడు. అతన్ని కర్మయోగమే ఉత్తమం అని చెప్పి యుద్ధం చేయించాడు. జ్ఞాన యోగంతో అతన్ని భ్రమింపచేసినాడు. అర్జునుడు ముందుగానే నైతికతో మాట్లాడుచుండేను తనుకు జ్ఞానం ఉన్నంతలో. అనుచుండేను ఏమనంటే యుద్ధంచేసి నా కులంలోని సోదరులు, బావలు, బావమరదులు, బాబాయిలు-మామలనీ చంపడంకంటే అడుక్కు తిని జీవిస్తాము. నాకు ఇలాంటి రాజ్యం యొక్క అవసరం లేదు, ఎద్దైతే పాపం వలన ప్రాప్తిస్తుందో. అతన్ని భయపెట్టి-బెదరించి యుద్ధం చేయించి నరకంలో భాగస్థుడిగా చేసినాడు. జ్ఞానయోగ నేపంతో కర్మయోగంపై బలమునిచ్చి మహాపాపం చేయించినాడు.

అనురాగ్‌సాగర్ పేజి **155** యొక్క సారాంశము :-

ధర్మదాస్‌గారు ప్రశ్నించినారు ఏమనంటే హే ప్రభు! మీరు కాల్ వలని/మోసాన్ని వివరించినారు, ఇక ఇది చెప్పు కృపని చేయండి ఏమనంటే జీవుడు మిముల్ని పొందదానికీ ఏమి చేయాలి?

**“సతగురు (కబీర్‌గారి) వచనాలు”**

## “భక్తుడి 16 గుణములు(ఆభుషణాలు)”

పరమేశ్వర్ కబీర్‌గారు చెప్పినారు ఏమనంటే హే ధర్మదాస్! భవసాగరం అనగా కాల్ లోకం నుండి బయటపడటం కోసం భక్తి యొక్క శక్తి యొక్క అవసరం/ఆవశ్యకత ఉంటుంది. పరమాత్మా ప్రాప్తికోసం జీవుడిలో పదహారు లక్షణాలు తప్పనిసరి. వీటిని ఆత్మా యొక్క పదహారు సింగారములు(ఆభరణాలు) అంటారు.

1. జ్ఞానము 2. వివేకం 3. సత్యము 4. సంతోషం 5. ప్రేమ భావము 6. ధైర్యము 7. మోసపూరితంకానీ(నిరోదషి) 8. దయా 9. క్షమ 10. శీలం 11. నిష్కర్మా 12. త్యాగం 13. వైరాగ్యం 14. శాంతి (నిజమైన ధర్మం) 15. భక్తి చేసి నిజ జీవుడిని ఉద్దరించడం 16. మిత్రుత్వం

భావార్థము :- పరమాత్మా ప్రాప్తికోసం భక్తుడిలో కొన్ని లక్షణాలు విశేషంగా ఉండాలి. ఈ 16 ఆభూషణములు తప్పనిసరి.

1. తత్వజ్ఞానము 2. వివేకం 3. సత్యం మాట్లాడుట 4. పరమాత్మా ఇచ్చినదానిలో సంతోషంగా ఉండటం మరియు దానిని పరమాత్మ దయగా భావించండి. 5. ప్రేమ భావంతో భక్తి చేయండి మరియు వేరేవాళ్లతో కూడ మృదువుగా మాట్లాడండి 6. ధైర్యం ఉంచండి, సతగురు ఎద్దైతే జ్ఞానము ఇచ్చినారో, దాని సఫలితంకోసం విశ్వాసం ఉంచాలి, ఫలితంకోసం తొందరపడొద్దు 7. ఎవరిని మోసం చేయవద్దు 8. దయా భావము ఉంచండి 9. భక్తుడి మరియు సంత్ యొక్క లక్షణం క్షమించడం. శత్రువును కూడ క్షమించాలి 10. శీలం ఉండాలి 11. నిష్కామ భావంతో భక్తి చేయాలి, సంసారపు లాభంలు పొందు ఉద్దేశ్యంతో చేయకూడదు. 12. త్యాగ భావనా తప్పనిసరి అవసరమైనది 13. వైరాగ్యము ఉండాలి. సంసారమును అసారమైనదిగా మరియు తన జీవనం అశాశ్వతమైనదిగా తెలుసుకొని పరమాత్మా యెడల విశేషమైన ఇష్టత ఉండటం మోక్షంలో అతి ఆవశ్యమైనది 14. భక్తుడు విశేషగుణం శాంతి అవుతుంది, ఇది కూడ తప్పనిసరి. 15. భక్తి చేయుట అనగా భక్తి చేసి తన జీవుడి కళ్యాణం చేయింకోవాలి. 16. ప్రతిఒక్క వ్యక్తితో మిత్రుడిలాంటి వ్యవహారము చేయాలి.

ఈ తెలిపిన గుణములు ఉండడం వలన సత్యలోకంకు వెళ్లబడుతాడు. వీటితోపాటు గురువు సేవా, గురువు పద్దతియందు విశ్వాసం ఉంచండి. పరమాత్మ భక్తి మరియు సంత్ శరణుపొందుట తప్పనిసరియైనది.

అనురాగ్‌సాగర్ పేజి 156 మరియు 157 యొక్క సారాంశము :-

ఈ పేజిలపై కూడ ఇదే జ్ఞానము ఉంది మరియు విషయ-వికారములని త్యాగం చేయాలి, అప్పుదే భక్తి సఫలం అవుతుంది.

అనురాగ్‌సాగర్ పేజి 158-159 యొక్క సారాంశం :-

పరమేశ్వరులు చెప్పినారు ఏమనంటే ఉపదేశం తీసుకున్నవారు చేయాల్సింది ఏమిటంటే 15వ రోజున ఏదైన ధార్మిక అనుష్టానం అనగా పాఠ్ చేయించాలి. ఒకవేళ 15రోజుల్లో చేయలేకపోతే నెలలో తప్పక చేయించండి. నిర్ధనుడికోసం చెప్పబడినది ఏమిటంటే ఒకవేళ పేదవాడైతే సంవత్సరంలో రెండుసార్లు చేయించండి లేదా సంవత్సరంలో ఒకసారి తప్పక చేయించండి. ఒకవేళ సంవత్సరంలో చేయించలేకపోతే ఆ భక్తుడు భక్తిహీనుడని అనబడుతాడు. ఒక సంవత్సరంలోనైన పాఠ్ చేయిస్తే ఆ జీవుడి మోక్షంకు ఎలాంటి ముప్పులేదు.

కబీర్ నామం శ్రద్దతో జపించండి అనగా గర్వంతో కబీర్‌గారి నామంను తీసుకోండి. సిగ్గు పడకండి ఏమనంటే ఇదికూడ పరమాత్మానామమా అని. ఇలా అనేవారికి భయపడకండి, సిగ్గుపడకండి మరియు దీనితో పాటుగా నీ (ధర్మదాస్) నామం కూడ ఆదరణతో అనాలి.

భావార్థము ఏమిటంటే ఆదరణీయ గరీబదాస్‌గారితో పాటు పరమాత్మ ఉండిరి, వారిని సత్యలోకంకు తీసుకుపోయిరి, తన యథార్థ జ్ఞానమును తెలియజేసిరి. ధర్మదాస్‌గారు తను కళ్లతో

చూసినది, చెవులతో వినిన పరమేశ్వరుల ఆధ్యాత్మిక జ్ఞానమును కబీర్ సాగర్, కబీర్ బానీ, కబీర్ బీజక్, కబీర్ శబ్దావలిగా రాసి/లిఖించి మానవ సమాజంకు మహా ఉపకారం చేసిరి. ఇందువలనే ధర్మదాస్‌గారి మహిమకూడ చేయాలి.

భక్తుడు చేయవలిసింది ఏమిటంటే భక్తి-సాధన మరియు మర్యాద యొక్క పాలనా అంతిమ శ్వాసవరకు చేయాలి. ఎలాఅయితే శూరవీరుడు యుద్ధ మైదానంలో చంపుతాడు లేదా స్వయం వీరగతిని పొందుతాడు. అతను వెనుకడుగు వేయడు. సంత్ మరియు భక్తుడి రణక్షేత్రము భక్తి మంత్ర జపం మరియు మర్యాదయే. ఏ శిష్యుడైతే గురువుకి విముఖుడవుతాడు. నామం ఖండించుకుంటే స్వాభావికముగా అతను గురువులో ఎదో దోషంను తీస్తాడు. ఆ కారణంచేత నరకంలోని అగ్ని కుండలో పడుతాడు. ఒకవేళ గురు విముఖుడై భక్తి విడిచిపెడుతాడో అతడికీ కూడ చాలా హాని అవుతుంది.

ఉదహరణ:- ఇన్వర్టర్‌ని ఛార్జింగ్ పెట్టి ఉంచారు, అది ఛార్జింగ్ అవుచున్నది. ఒకవేళ మధ్యలో ఛార్జర్ తీసివేసినారు అప్పుడు ఆ ఇన్వర్టర్ ఎంతైతే ఛార్జ్ అయిందో, అంతసేపు మాత్రమే లాభము ఇస్తుంది. తరువాత అకస్మాత్తుగా అన్ని సౌకర్యాలు బంద్ అవుతాయి. ఈవిధంగానే ఆ భక్తుడి స్థితిగా భావించండి. గురువు శరణులో ఉండి మర్యాదలో ఉంటూ ఎన్ని రోజులు భక్తి చేసినారో ఆ శక్తి ఆత్మయందు జమచేయబడినది, అంతయే ఆత్మ ఛార్జ్ అయ్యింది. ఏ రోజు గురువు విముఖుడు అయ్యాడో, ఆ రోజునుండి భక్తి యొక్క శక్తి వచ్చుట బంద్ అయిపోతుంది/ ఆగిపోతుంది. ఒకవేళ గురువు విముఖుడై(గురువును వ్యతిరేకించి గురువును త్యాగం చేయుట) కూడ అదే గురువుద్వారా చెప్పబడిన సాధనా మంత్రములు మొదలగునవి చేసిన లాభము ఉండదు. ఎలాఅంటే విద్యుత్ కనెక్షన్ తెంచబడిన తరువాత ఫ్యాను, మోటరు, బల్బు స్విచ్‌లు వేస్తుండినా, ఫ్యాను నడవదు, బల్బు వెలుగదు. ఇలాంటి స్థితియే గురువు విముఖుడైన సాధకుడిది అవుతుంది. తరువాత నరకంలో భాగస్థుడవుతాడు. కబీర్ పరమేశ్వరులు చెప్పినారు ఏమనంటే :-

కబీర్, మానుష్ జన్మ పాకర్ ఖోవై, సతగురు విముఖా యుగ-యుగ రోవై ।
కబీర్, గురు విముఖ్ జీవ్ కతహు న బచై । అగ్ని కుణ్డ మేం జర్-బర్ నాచై ॥
కోటి జన్మ విషధర్ కో పావై । విష్ జ్వాలా సహి జన్మ గమావై ॥
బిష్టా (టట్టి) మాంహి క్రమి జన్మ ధరయి । కోటి జన్మ నరక్ హీ పరహీ ॥

భావార్థము:- గురువును త్యాగంచేయు జీవుడు అవశ్యముగా కపాడబడడూ. నరకంలోని అగ్ని గుండంలో జల్-బల్ అనగా వేయించబడి కష్టంను పొందుతాడు. అక్కడ అగ్ని కష్టముచే ఎగురుతాడు అనగా ఎగురుతూ-ఎగురుతూ అగ్నిలో పడుతాడు.

తరువాత కోట్ల జన్మలు పాము(సర్పం=విషధర్) శరీరంను పొందుతాడు. సర్పంను తనలోపలి విషపు వేడి చాలా వేదనకూ గురిచేస్తుంది. ఎండకాలంలో పాము ఆ విషపు వేడి నుండి కాపాడుకోవడం కోసం చల్లదనాన్ని పొందడం కోసం చందనపు వృక్షముపై అతుక్కుని ఉంటాయి. తరువాత ఆ గురువు విముఖుడైన అనగా గురుద్రోహి మలంలో(టట్టి) పురుగులుగా జన్మని పొందుతారు. ఈవిధంగా గురువుకీ దూరంగా వెళ్లిన ప్రాణి మహాకష్టంను అనుభవిస్తాడు. ఒకవేళ గురువు నకలీ అయితే అతన్ని త్యాగం చేసి పూర్ణ గురువు శరణులోకి వెళ్లడం వలన ఎలాంటి పాపము తగలదు.

కబీర్ గురు దయాల్ తో పురుష్ దయాల్ । జేహి గురు వ్రత్ ఛూఏ నంహి కాల్ ॥

భావార్థము :- హే ధర్మదాస్! ఒకవేళ గురువు శిష్యుడి యెడల దయతో ఉంటే అనగా గురువు హృదయంలో శిష్యుడి మంచి భావన ఉంది, మర్యాదలో ఉంటే పరమాత్మా కూడ ఆ భక్తుడి పైన ప్రసన్నుడిగా ఉంటాడు. లేదంటే పై కష్టములు శిష్యుడు అనుభవించాల్సి ఉంటుంది.

పేజి 160 సారాంశము :-

ఈ పేజిపై కొంత గురువు మహిమా ఉంది మరియు కోకిల యొక్క చాణక్య నీతి జ్ఞానము ఉంది.

## "కాల్ యొక్క జీవుడు సతగురువు జ్ఞానమును అంగీకరించడు"

"కోకిల-కాకి" ఉదహరణ :- కోకిల పక్షి ఎన్నడు తన పొదుగులను తయారుచేసుకొని గుడ్లు-పిల్లల్ని ఉత్పత్తి చేయదు. కారణం ఏమిటంటే కోకిల గుడ్లని కాకి తినేస్తుంది. ఇందువలనే కోకిల ఎలాంటి ఉపాయం చేస్తుందంటే దానిచే దాని గుడ్లకి హాని జరగదు. కోకిల ఎప్పుడైతే గుడ్లని ఉత్పన్నం చేస్తుందో ఈ విషయాన్ని ధ్యానంలో ఉంచుకుంటుంది, ఏమిటంటే ఎక్కడ ఆడకాకి తన పొదుగులో గుడ్లని ఉత్పన్నం చేసి ఉంచిదని. ఏ సమయంలో ఆడకాకి భోజనం కోసం దూరంగా వెళ్లిపోతుందో అప్పుడు వెనుక నుండి కోకిల ఆ కాకి పొదుగులో గుడ్లని పెడుతుంది మరియు దూరంగా వేరే వృక్షంపై కూర్చుంటుంది లేదా చుట్టు ప్రక్కల ఉంటుంది. ఆడకాకి పొదుగులోకి రాగానే రెండు గుడ్లకీ బదులుగా నాలుగు గుడ్లు చూస్తుంది. అది గుర్తుపట్టలేదు ఏవి తనవో, ఏవి వేరేవో?అని. ఇందువలన అది నాలుగు గుడ్లని పోషణ చేసి పిల్లల్ని ఉత్పన్నం చేస్తుంది. కోకిల కూడ చుట్టుప్రక్కల ఉంటుంది. కోకిల కూడ తన పిల్లల్ని గుర్తుపట్టలేదు ఎందుకంటే పిల్లలందరి రంగు (నల్లని రంగు) ఒకేలా ఉంటుంది. ఏ సమయంలో ఐతే పిల్లలు ఎగరడం ప్రారంభిస్తాయో, అప్పుడు కోకిల దగ్గరగా వేరే చెట్టుపై కూర్చొని కుహు-కుహు శబ్దం చేస్తుంది. కోకిల శబ్దం కోకిల పిల్లల్ని ప్రభావితం చేస్తుంది, కాకి పిల్లలు అలానే ఉంటాయి. కోకిల శబ్దం విని కోకిల పిల్లలు ఎగిరి కోకిల వైపు వస్తాయి. కోకిల కుహు-కుహు శబ్దం చేస్తూ దూరంగా వెళ్లిపోతుంది, దానితోపాటే కోకిల పిల్లలు శబ్దం ద్వారా ప్రభావితులై కోకిల వెనుక-వెనుక దూరంగా వెళ్లుతాయి. కాకి విచారం చేస్తుంది ఏమనంటే ఇవి అయితే పోయినవో పోయినవి, పొదుగులో మిగిలిన వాటిని కాపాడుకుంటాను, వీటిని ఏదైన పక్షి హానిచేయకుండా. ఈ విచారం చేసి కాకి తిరిగి వస్తుంది. ఈవిధంగా కోకిల పిల్లలు తన పూర్తి కుటుంబంలో కలిసిపోతాయి.

పరమేశ్వర్ కబీర్‌గారు ధర్మదాస్‌గారికీ తెలియజేసినారు ఏమనంటే హే ధర్మదాస్! నీ పుత్రుడు నారాయణదాస్ కాగ్ అనగా కాల్ యొక్క పుత్రుడు. అతని పై నా ప్రవచనాల ప్రభావం పడలేదు. మీరు దయా (కరుణామయ సతపురుష్) అంశములు. మీపై నా ప్రతిఒక్క వాణి ప్రభావం అయింది మరియు మీరు లాగబడి వచ్చినారు. కాల్ అంశం అయిన నారాయణదాసుపై ఎలాంటి ప్రభావం కాలేదు. ఈ కథయే ప్రతిఒక్క కుటుంబంలో జరుగుతుంది. ఏ అంకుర హంసలు అనగా పూర్వ జన్మపు భక్తి సంస్కారులు, ఎవరైతే ఎదో జన్మలో సతగురువు కబీర్‌గారి సత్య కబీర్ మార్గములో దీక్షితులుగా ఉండిరి, కానీ ముక్తి పొందలేకపోయిరో, వారు ఏ కుటుంబంలో జన్మించిన, సతగురువు కబీర్‌గారి వాణి వినగానే తహతహలాడుతారు. ఆకర్షితులై దీక్షని పొంది శిష్యుడై తన కళ్యాణం చేయించుకుంటారు. అదే కుటుంబంలో కొందరు ఉంటారు వారు అస్సలు

అంగీకరించరు. ఇంకా దీక్ష తీసుకున్న కుటుంబ సభ్యులనీ వ్యతిరేకిస్తారు మరియు అవహేళన చేస్తారు. వారు కాల్ యొక్క అంశము. వారుకూడ నారాయణదాస్ మాదిరి కాల్ దూతల ద్వారా ప్రచారిత సాధనయే చేస్తుంటారు.

పేజి **161** అనురాగ్‌సాగర్ యొక్క సారాంశము :-

కబీర్ పరమాత్మా చెప్పుచున్నారు ఏమనంటే హే ధర్మదాస్! ఏవిధంగా శూరవీరులు మరియు కోకిల పిల్లలు నడవడం మొదలెట్టినాకా వెనుక్కి తిరగరో, ఆ విధంగానే ఒకవేళ నా శరణులో ఈవిధంగా ధాయ్ అనగా పరుగెత్తి అన్ని బాధలని తెంపుకొని కుటుంబ మోహంను విడిచి లభించినట్లయితే అతడి నూటొక్క తరాలని (భవసాగరం)దాటిస్తాను.

కబీర్, భక్త బీజ హెూయ్ జో హంసా । తారుం తాస్ కే ఎకోతర్ బంశా ॥
కబీర్, కోయల్ సూత్ జైసే శురా హెూయి । యహీ విధి ధాయ్ మిలై మోహే కోయి ॥
నిజ ఘర్ కీ సురతీ కరై జో హంసా । తాంరో తాస్ కే ఎకోతర్ బంశా ॥

**"హంస (భక్తుడి) లక్షణం"**

కాకిలాంటి చెడు వృత్తిని త్యాగం చేసితేనే అతను హంస అనగా భక్తుడవుతాడు. కాకి తన స్వార్థమును పూర్తి చేసుకోవడానికి ఇతరులనీ వేధిస్తు ఉంటుంది. ఎద్దైన పశువు శరీరంపై గాయమైతే కాకి ఆ గాయంను ఒలిచి-ఒలిచి మాంసం తింటుంది, పశువు కళ్లనుండి కన్నీరు కారుతూ ఉంటుంది. కాకి శబ్దం కూడ అప్రియముగా ఉంటుంది. హంస (భక్తుడు) చేయాలి ఏమిటంటే తన కాకిలాంటి స్వభావంను త్యాగం చేయాలి. తన స్వార్థముకోసం ఎవరికీ కష్టమునివ్వకూడదు. కోకిలలాగా మృదువుగా మాట్లాడాలి. ఈ లక్షణాలు భక్తుడివి ఉంటాయి.

**"జ్ఞాని అనగా సత్సంగీ యొక్క లక్షణాలు"**

సతగురువు యొక్క జ్ఞానము మరియు దీక్షని పొంది ఒకవేళ శిష్యుడు జగత్తు భావంలో నడిస్తే, అతను మూర్ఖుడే. అతడు భక్తి లాభంతో వంచితుడిగా ఉంటాడు. అతడు భక్తిలో ముందుకు వెళ్లలేకపోతాడు. వారు సారశబ్ద ప్రాప్త యోగ్యులుగా అవలేరు. ఒకవేళ గుడ్డివాడి కాలు మలం లేదా పెండలో ఉంటే దానిని ఎవరు అవహేళన చేయరు. ఎవరు దానిని నవ్వులపరిహాసం చేయరు. ఒకవేళ కళ్లుఉన్నా అనగా భక్తుడు కుఠౌర్ (తప్పుడు స్థానంపై) వెళ్లితే (వేశ్యగమనం, దొంగతనం, మర్యాదను తెంచడం, విసర్జక వస్తువు లేదా సాధనను ప్రయోగించడం కుఠౌర్ అని అనబడుతుంది), నిందించుటకు అర్హుడవుతాడు.

అనురాగ్‌సాగర్ పేజి **162** మరియు **163** యొక్క సారాంశము :-

## "భక్తుడు పరమార్థిగా ఉండాలి"

ఆవు స్వయంగా అడవిలో, పొలాలలో గడ్డి తిని వస్తుంది. స్వయంగా నీళ్లు తాగుతుంది. మానవుడికీ అమృతమైన పాలని తాగిస్తుంది. దాని పాలతో నెయ్యి తయారవుతుంది. ఆవు పిల్లవాడు నాగలికీ కట్టి భూమి దున్నుతుంది. మనిషి పోషణ చేస్తుంది. ఆవు పెడ కూడ మనిషి పనికీ వస్తుంది. మృత్యువు తరువాత ఆవు శరీరపు చర్మముతో చెప్పులు లేదా షూలు తయారవుతాయి, అవి మానవుడి కాళ్లకీ ముళ్లు-కంకరానుండి రక్షణనిస్తాయి. మానవ జన్మ ప్రాప్త ప్రాణి పరమార్థము చేయకా భక్తినుండి వంచితుడై పాపం చేయుటలో అమూల్యమైన జీవనాన్ని నష్టపరుచుకుంటాడు. మాంసాహారి నరుడురాక్షసుడి మాదిరి ఆవుని చంపి దాని మాంసంను తింటాడు. మహాపాపంలో భాగస్థుడవుతాడు. దీనికి సంబంధిత పరమేశ్వర్ కబీర్‌గారి వాణిని కింద చదవండి :-

**పరమార్థి గఊ(ఆవు) యొక్క దృష్టాంతం(=ఉదహారణ)"**

గఊకో జాను పరమార్థ ఖానీ । గఊ చాల్ గుణ పరఖహు జ్ఞానీ ॥
ఆపన్ చరే తృణ్ ఉధ్యానా । అంచవే జల్ దే క్షీర్ నిదానా ॥
తాసూ క్షీర్ ఘృత్ దేవ అఘూంహీ । గౌ సూత్ నర్ కే పోషక్ ఆంహీ ॥
విష్ఠా తాసూ కాజ్ నర్ ఆవే । నర్ అఘ్ కర్మీ జన్మ గమావే ॥
టికా పూరే తబ్ గౌ తన్ నాసా । నర్ రాక్షస్ గోతన్ లేత్ గ్రాసా ॥
చామ్ తాసూ తన్ అతి సుఖదాయి । ఎతిక్ గుణ ఇక్ గోతన్ భాయి ॥

**"పరమార్థి సంత్ లక్షణ్"**

గౌ సమ్ సంత్ గహై యహ్ బానీ । తో నహి కాల్ కరై జివహానీ ॥
నరతన్ లహి అస్ బుద్ధి హెూయి । సతగురు మిలే అమర్ హ్వై సోయి ॥
సూని ధర్మని పరమారథ్ బానీ । పరమారథతే హెూయ్ న హానీ ॥
పద్ పరమారథ్ సంత్ అధారా । గురు సమ్ లేయి సో ఉతరే పారా ॥
సత్య శబ్ద కో పరిచయ్ పావై । పరమారథ్ పద్ లోక్ సిధావై ॥
సేవా కరే విసారే ఆపా । ఆపా థాప్ అధిక్ సంతాపా ॥
యహ్ నర్ అస్ చాతుర్ బుద్ధిమానా । గున్ సుభ్ కర్మ కహై హమ్ ఠానా ॥
ఊంచా కర్మ అపనే సిర్ లీన్హా । అవగుణ్ కర్మ పర్ సిర్ దిన్హా ॥
తాత్ హెూయ్ శుభ కర్మ వినాశా । ధర్మదాస్ పద్ గహెూ విశ్వాసా ॥
ఆశా ఎక్ నామకీ రాఖే । నిజ్ శుభకర్మ ప్రగట్ నంహి భాఖే ॥
గురుపద్ రహే సదా లౌ లావే । జైసే జలహి న విసరత్ మీనా ॥
గురు కే శబ్ద సదా లౌ లీనా । సత్యనామ్ నిశదిన్ గుణగావే ॥
జైసే జలహి న విసరే మీనా । ఐసే శబ్ద గహే పరవీనా ॥
పురుష్ నామకో అస్ పరభాఊ । హంసా బహురి న జగ్మంహ్ ఆఊ ॥
నిశ్చయ్ జాయ్ పురుష కే పాసా । కూర్మకలా పరఖహు ధర్మదాసా ॥

**భావార్థము:-** పరమేశ్వర్ కబీర్‌గారు ధర్మదాస్‌గారి ద్వారా మానవ మాత్రుడికీ సందేశం మరియు నిర్దేశం(సూచన) ఇచ్చినారు. అనినారు ఏమనంటే మానవుడికీ ఆవు మాదిరి పరమార్థిగా ఉండవలేను. ఎవరికైతే సతగురువు లభించినారో, వారైతే అమరులు అవుతారు. ఘోరమైన పాపములనుండి కాపాడబడుతారు, సేవా చేస్తే తమ మహిమా(కీర్తి) యొక్క ఆశా చేయకండి. ఒకవేళ తనకు తానుగా గొప్ప(పేరుప్రఖ్యాతీకి తనకు తాను మహిమకలవానిగా భావించిన) అనుకుంటే అతనికీ అధిక కష్టం అవుతుంది. శుభ కర్మలు నష్టం అయిపోతాయి.

ఉపదేశి కేవలం ఒక్క నామం యొక్క ఆశా ఉంచుకోవాలి. పేరు-ప్రఖ్యాతీ కోరిక హృదయంనుండి త్యాగం చేసేయ్యాలి. తమ శుభ కర్మలు (దానం లేదా మిగత సేవలు) ఎవరి ఎదుట కూద చెప్పకూడదు. గురువుగారి పాదలయందు అనగా గురువుగారి శరణులో ఏలా ఉండాలంటే ఎలాఐతే నీటిలో మీనం(చేప) ఉంటుంది. చేప ఒక్క క్షణం కూడ నీళ్లు లేకుండా ఉండలేదు. తక్షణమే చనిపోతుంది. ఇలా గురు శరణుకీ ప్రాధాన్యతనీ ఇవ్వండి. గురువుద్వారా ఇవ్వబడిన శబ్దం అనగా జప మంత్రం, సత్యనామం అనగా వాస్తవిక భక్తి మంత్రంలో సదా లీనమవ్వండి, అది పురుష్(పరమాత్మా) యొక్క భక్తి మంత్రము, దాని ప్రభావం ఎలాంటిదంటే, అందులో ఎంత శక్తి ఉందంటే సాధకుడు మరల సంసారంలోని జన్మ-మరణ చక్రంలోకి రాదు. అతను అక్కడికీ వెళ్లిపోతాదు,

ఎదైతే సనాతన పరమధామము, అక్కడ పరమ శాంతి ఉంటుంది. అక్కడికీ వెళ్లిన పిదప సాధకుడు తిరిగి ఎన్నడు సంసారంలోకి రారు.

ఈ ప్రమాణమే శ్రీమద్ భగవత్‌గీతా అధ్యాయం **18** శ్లోకం **62**లో ఉంది. గీతా జ్ఞానధాతా చెప్పినారు ఏమనంటే హే అర్జున్! నీవు సర్వభావంతో(ఏకైక భావంతో) ఆ పరమేశ్వరుల శరణులోకి వెళ్లు, ఆ పరమేశ్వరుడి కృపతోనే నీవు పరమ శాంతిని మరియు సనాతన పరమధామంనకు(శాశ్వత స్థానంను) ప్రాప్తించబడుతావు. (అధ్యాయం **18** శ్లోకం **62**)

గీతా అధ్యాయం **15** శ్లోకం **4**లో గీతా జ్ఞానధాతా చెప్పినారు ఏమనంటే తత్వజ్ఞాన ప్రాప్తి తరువాత పరమేశ్వరుడి ఆ పరమపదం యొక్క అన్వేషణ చేయాలి, ఎక్కడికైతే వెళ్లిన తరువాత సాధకుడు తిరిగి ఎన్నడు మరల సంసారంలోకి రాడు. ఏ పరమేశ్వరులైతే ఈ సంసారరూపి వృక్షమును రచన చేసిరో, వారి భక్తిని చేయండి. (అధ్యాయం **15** శ్లోకం **4**)

గీతా జ్ఞానధాతా తన నాశనం అగు అనగా జనన మరణ స్థితిని గీతా అధ్యాయం **2** శ్లోకం **12**, అధ్యాయం **4** శ్లోకం **5,9**లో మరియు అధ్యాయం **10** శ్లోకం **2**లో స్పష్టంగా ఉంచినారు ఏమనంటే హే అర్జున్! నీవి మరియు నావి చాలా జన్మలు అయి ఉన్నవి, నీకు తెలియదు, నాకు తెలుసు. పాఠకజనులారా! గీతా ద్వారా స్పష్టం అయ్యింది ఏమిటంటే గీతా జ్ఞానధాతా (కాల్ బ్రహ్మ ఉన్నాడు, ఎవరైతే శ్రీ కృష్ణుడి శరీరంలో ప్రవేశించి మాట్లాడుచుండేను) నాశనం కలవారు, జన్మ-మరణ చక్రంలో ఉంటే అతడి ఉపాసకులది కూడ అదే స్థితి ఉంటుంది. ఇందువలనే గీతా అధ్యాయం **18** శ్లోకం **62**లో మరియు అధ్యాయం **15** శ్లోకం **4**లో చెప్పబడిన లాభము ప్రాప్తించబడదు. రెండవ విషయం ఇది సిద్ధించబడుతుంది ఏమిటంటే గీతా జ్ఞానధాతా వేరే సమర్థ మరియు సర్వ లాభదాయకమైన పరమేశ్వరులు ఉన్నారు వారి శరణులోకి వెళ్లమని గీతా జ్ఞాన ధాతా అనగా కాల్ బ్రహ్మ చెప్పినారు. ఆ పరమేశ్వరులు కబీర్ బంధిని విడిపించువారు. వారు తమ మహిమని స్వయంగా చెప్పినారు ఎదైతే మీరు కబీర్‌సాగర్‌లో చదువుచున్నారు. పరమేశ్వరులు అనురాగ్‌సాగర్ పేజి **13**పై చెప్పినారు ఏమనంటే సత్య పురుషుడి ద్వారా రచించబడిన సృష్టి విషయంలో చెప్పబడిన కథ యొక్క సాక్షిగా ఎవరిని చేద్దును/చూపించను ఎందుకంటే అందరి ఉత్పత్తి తరువాతనే జరిగినది. మొదట ఒక్కరే సతపురుషులుండిరి. ఇక్కడ వివేకంతో ఆలోచించాల్సిన విషయం ఏమిటంటే కబీర్‌గారికీ జ్ఞానం ఎక్కడి నుండి అయ్యింది? ఎప్పుడైతే సృష్టిరచనా చేయు సమయంలో ఎవరు లేకుండిరి. దీనివలన స్వసిద్దిస్తున్నదేమిటంటే స్వయం పూర్ణ పరమాత్మాయే సృష్టిని సృష్టించినారని. ఏ మహాన్(గొప్ప) ఆత్మలకీ పరమేశ్వర్ కబీర్‌గారు కలిసినారో, వారుకూడ సాక్ష్యం ఇచ్చినారు ఏమనంటే :-

గరీబ్, అనన్త కోటి బ్రహ్మాణ్డ కా, ఎక్ రతి నంహి భార్ ।
సతగురు పురుష్ కబీర్ హై, కుల్ కే సిరజనహార్ ॥

భావార్థము ఈ వాణితో స్పష్టంగా ఉంది.

"కూర్మ కలా పరఖో ధర్మదాసా" యొక్క భావార్థము ఏమిటంటే కూర్మం అనగా తాబేలు ఆపద సమయంలో తన ముఖం మరియు కాళ్లనీ తన లోపల దాచుకొని ఏమిచేయకుండ ఉంటుంది. ఆపద తొలిగిన తరువాత తక్షణమే తన మార్గముపై నడుస్తుంది. ఈవిధంగానే భక్తుడు చేయవల్సినదేమిటంటే ఒకవేళ సంసారంలోని వ్యక్తి మీ భక్తి మార్గములో బాధలని ఉత్పన్నం చేసితే తిరిగి సమాధానం ఇవ్వకుండా మీ భక్తిని దాచుకొని సురక్షితంగా ఉంచుకోండి. సామాన్య స్థితి అవగానే తిరిగి అంతే గతితో సాధన చేయండి. ఈవిధంగా చేయడం వలన "నిశ్చయ్ జాయ్ పురుష్ కే పాసా" ఆ సాధకుడు పరమాత్మా దగ్గరకు తప్పకుండా వెళ్లిపోతాడు.

అనురాగ్ సాగర్ పేజి 163(281) పై :-

**సోరఠా :-** హంస తంహా సుఖ బిలసంహి, ఆనన్ద ధామ్ అమోల్ ।
పురుష్ తనూ ఛవి నిరఖంహి, హంస కరేం కిలోల్ ॥

భావార్థము:- పైన తెలిపిన జ్ఞానాధారంతో సాధనచేసి సాధకుడు అమరధామం(లోకం)లోకి వెళ్లిపోతాడు. అక్కడ ఆనందంను అనుభవిస్తాడు. ఆ సతలోకం చాలా అమూల్యమైనది. అక్కడ సత్యపురుషుడి శరీరపు శోభను చూసి ఆనందం/వేడుక జరుపుకుంటారు.

## ⇨ దీక్ష తీసుకొని నామ స్మరణ చేయుట తప్పనిసరియైనది :-

అధ్యాయం "బీర్ సింహ్ బోధ్" పేజి 123 పై :-

రాజా బీర్ సింహ్‌గారి చిన్న రాణి సుందరదేయి ఉండేను. ఆమె కూడ పరమేశ్వర్ కబీర్‌గారి ద్వారా దీక్ష తీసుకుని ఉండేను. ఆమె సత్సంగాలు చాలా విని ఉండింది. విశ్వాసం తక్కువగా ఉండేది, నామ సంపాదన అనగా సాధన చేసేది కాదు. ఎప్పుడైతే రాణి యొక్క అంతిమ సమయం వచ్చినదో యమదూతలు రాజభవనంలో ప్రవేశించిరి. తరువాత యమదూతలు రాణి శరీరంలో ప్రవేశించిరి మరియు అంతిమ శ్వాస కోసం వేచి యుండిరి. ఆ సమయంలో రాణి సుందరదేయి శరీరంలో అసహజంగా అయ్యింది. యమదూతలు కనిపించసాగిరి. రాజు రాణిని అడిగినారు ఏమిటి విషయం? అని. రాణి అంది ఏమనంటే నాకు రాజభవనం, మహల్, ఆభరణాలు, ఏమియును మంచిగా అనిపించడం లేదు. రాణి అంది ఏమనంటే సాధు-సంత్‌లనీ/ భక్తులనీ పిలిపించి పరమాత్మా చర్చా చేయించండి. సాధువులు మరియు భక్తులు వచ్చి పరమాత్మా చర్చా మరియు భక్తి చేయసాగిరి. దానివలన ఏమియు లాభం అవలేదు. రాణి శరీరంలో కష్టం ఇంకా పెరగసాగింది. సగం-సగం అనగా సగం శ్వాసా నడవసాగింది. శ్వాసా మోసపోసుకుంటూ రాసాగింది. హృదయ కమలంను త్యాగంచేసి జీవుడు భయభీతుడై త్రికుటి వైపు పరుగెత్తినాడు. యమదూతలు నాలుగువైపుల నిర్భందించిరి. నలుగురు యమదూతలు జీవుడిని చుట్టుముట్టి అనిరి ఏమనంటే మీరు నడవండి! హరి(ప్రభు) మిమ్ముల్ని పిలిచినారు. అప్పుడు రాణి యొక్క జీవుడికీ సత్సంగ వచనాలు గుర్తుకు వచ్చినాయి. అతను యమదూతలతో అనినాడు హే యమదూతలారా! హే నిర్ధయులారా! మీరు ఇక్కడకు ఏలా వచ్చితిరి? మా సతగురువులే మా దేవుడు. మీరు నన్ను తీసుకొని పోలేరు. నా సతగువులు ధని(యజమాని/దేవుడు) నాకు నామం ఇచ్చియున్నారు. నా గురువులు వస్తేనే నేను వస్తాను. ఈ మాట విని యమదూతలు అనిరి ఏమనంటే ఒకవేళ మీకు ఎవరైన గురువు ఉంటే ఆయన్ని పిల్వండి, లేదంటే మాతోపాటు పరమాత్మా దర్భారులోకి నడవండి. జీవుడు అనినాడు ఏమనంటే :-

ధరనీ (పృథ్వి) ఆకాశ్ సే నగర్ నియారా । తంహా నివాజై ధనీ హమారా ॥
అగమ శబ్ద జబ్ భాఖై నాంఊ । తబ్ యమ్ జీవ్ కే నికట్ నంహి ఆంఊ ॥

భావార్థము :- మొదటైతే రాణికీ విశ్వాసం కాకొనుచుండేను ఏమనంటే ఎద్దైతే సతగురువు సత్సంగంలో వినిపించిరో, అది సత్యమైనది. ఆమె ఆలోచన చేస్తుండేది ఏమనంటే ఇది కేవలం కథయే ఎందుకంటే అందరూ పనివాళ్లు ఆజ్ఞ ఇవ్వగానే పరుగెత్తి వచ్చేవారు. మనస్సుకు నచ్చిన తిండి తినేది, సుందరమైన వస్త్రములు, ఆభరణాలు ధరించేది. ఆమె ఆలోచన ఉండింది ఇలానే ఆనందం ఎప్పుడు ఉంటుందని. ఇద్దైతే పూర్వపు జన్మ యొక్క బ్యాటరీ ఛార్జ్ అయిఉండింది. వర్తమానంలో ఛార్జర్ లభించింది(నామం లభించింది) అయితే నడపించలేదు అనగా సాధన

చేయలేదు. బ్యాటరి యొక్క చార్జింగ్ సమాప్తం అయితే, బ్యాటరీ క్షమత తగ్గిపోతుంది, అన్ని సౌకర్యాలు సమాప్తం అవుతాయి. తరువాత ప్యాన్ నడవదు, బల్బు వెలగదు. స్విచ్ ఒత్తుతూ ఉ ండండి, ఎమియు పని జరుగదు. ఈ విధంగానే జీవుడి పూర్వ జన్మపు భక్తి యొక్క ధనం అనగా ఛార్జింగ్ సమాప్తం అయితే అన్ని సౌకర్యాలు లాక్కొనబడుతాయి. జీవుడు నరకంలో పడేయబడుతాడు, అప్పుడు అతనికీ తెలివి వస్తుంది. ఆ సమయానికీ సమయం చేతినుండి జారిపోయి ఉంటుంది. కేవలం పశ్చాత్తాపం మరియు ఏడుపు శేషంగా(మిగిలి) ఉంటుంది.

రాణి సుందరదేయి సత్సంగం విని ఉండేను. పూర్ణ సతగురువు నుండి దీక్ష తీసుకొని ఉండేను. నామ సంపాదన చేయకుండింది. ఆమె గురుద్రోహి కాకుండేను. గురు నిందా చేసేది కాదు. రాణి సతగురువును గుర్తుకు తెచ్చుకుంది ఏమనంటే హే సతగురు! హే నా ధని! నన్ను యమదూతలు నిర్భందించినారు. ఈ దాసీని విడిపించండి. నేను మీ దీక్ష తీసుకొని యుంటిని. నాకు నేడు తెలిసింది ఏమనంటే ఇలాంటి స్థితిలో/ఆపదలో భర్త, భార్య, కొడుకు-కూతురు, సోదరి-సోదరుడు, రాజా-ప్రజా ఎవ్వరు సహాయకులు కారు. రాణి యొక్క జీవుడు హృదయంతో సతగురువుని పిలిచాడు. తక్షణమే సతగురు కబీర్‌గారు అక్కడ ఉపస్థితులైరి. రాణి పరుగెత్తి సతగురు దేవుల చరణాలు పట్టుకుంది. అదే సమయంలో యమదూతలు పరుగెత్తి హరి అనగా ధర్మరాజు దగ్గరకు వెళ్లిపోయిరి మరియు చెప్పిరి ఏమనంటే అతడి సతగురు రాగానే అక్కడ ప్రకాశం అయిపోయింది. జీవుడు సత్ సుకృత్ నామం జపించిఉండేను. అతడికి ఇంతేయే గుర్తుకు ఉండేను. ఈ కారణంచేతనే అతడిని యమదూతల నుండి విడిపించినారు మరియు పున: జీవనాన్ని పెంచినారు. అప్పుడు రాణి హృదయంతో భక్తి చేసింది. తరువాత సతగురు కబీర్‌గారు మరల సతనామం, సారనామం ఇచ్చిరి, దాని సంపాదన(జపం) చేసినది. సంసారం అసారముగా కనిపించసాగినది. రాజ్, ధనం, కుటుంబం తనదికానట్లు కనిపిస్తూ ఉండినది. వెళ్లిపోవలిసిన సమయం దగ్గర వస్తున్నట్టు అనిపిస్తుండింది. ఈ కారణంచేత రాణి శరీర-మనస్సు-ఆత్మతో సతగురు చరణాలలో సమర్పితురాలై భక్తి చేసి సత్యలోకంలోకి వెళ్లిపోయింది. అక్కడ పరమేశ్వరులు రాణి జీవుడి ఎదుట తన రెండవ రూపమైన సతగురువుతో ప్రశ్నించిరి ఏమనంటే హే తరింపచేయువారు! నా జీవుడిని యమదూతలు ఎలా ఆపినారు? సతగురువు రూపంలో కబీర్‌గారు అనిరి ఏమనంటే హే పరమేశ్వర్! ఇతను దీక్ష తీసుకొని భక్తి చేయలేదు. ఈ కారణంచే ఇతన్ని యమదూతలు చుట్టుముట్టిరి. నేను విడిపించితినీ. పరమేశ్వర్ కబీర్‌గారు జీవుడితో అనిరి ఏమనంటే మీరు భక్తి ఎందుకు చేయలేదు? సత్యలోకంలోకి ఎలా వచ్చితిరి? శిరస్సు కిందకు వంచి జీవుడు అనినాడు ఏమనంటే మొదట నాకు విశ్వాసం కాకుండేను. తరువాత యమదూతల వేధింపు చూసి నాకు మీ జ్ఞాపకము వచ్చినది. మీ జ్ఞానము సత్యము అనిపించింది. మిమ్మల్ని పిలిచాను. మీరు నన్ను రక్షించితిరి. తరువాత నాకు మరల జీవనదానం ఇచ్చితిరి. అప్పుడు నేను హృదయ-ప్రాణంతో సమానంగా మీ భక్తిని చేసితిని. పూర్ణ దీక్ష పొంది మీ కృపతో గురువుగారి సహాయతచే నేను ఇక్కడ మీ చరణములోకి రాగలిగాను. సత్యలోకంలో వెళ్లినాకా భక్తుడు మిగత భక్తుల దగ్గరకు పంపించబడుతాడు. సుందరమైన అమర శరీరం లభిస్తుంది. చాలా పెద్ద భవనం ఉండటానికీ లభిస్తుంది. విమానం వాకిలిలో నిలబడి ఉంటుంది. సిద్ధులు ఆదేశం కోసం వేచి చూస్తుంటాయి. తక్షణమే విద్యుత్ మాదిరిగా పనిచేస్తాయి ఎలాఐతే విద్యుత్ స్విచ్ వేయగానే విద్యుత్ ద్వారా నడిచే యంత్రం పనిచేయడం ఆరంభిస్తుంది.

ఇలా అక్కడ వచనం యొక్క స్విచ్ కలదు. ఏ వస్తువు కావాలంటే అడగండి. వస్తువు-పదార్థము మీ ముందు ఉంటుంది. ఎలాంటి భోజనం తినాలని కోరిక కలుగగానే మీ భోజనాస్థలముపై వంట మొదలవుతుంది, పల్లెం-గ్లాసు పెట్టబడుతుంది.కొంత సమయంలోనే తినాలని అనిపించిన సిద్ధిచే లేపబడి వంటశాలలో ఉంచబడుతాయి. నిమిషం తరువాత కోరిక అయినా కూడ అదే సమయంలో వ్యవస్థ చేయబడుతుంది. తిరగాలి అని అనిపిస్తే విమానంలోని చర్యలు అనుభవమవుతాయి. విమానం దగ్గరకు వెళ్లగానే ద్వారములు తెరవబడుతాయి. విమానం ప్రారంభమవుతుంది. ఏ ద్వీపానికీ వెళ్లాలి అనుకుంటే, విచారం చేయగానే విమానం అటువైపు ప్రయాణీస్తుంది. కోరుకొగానే తాజా-తాజా ఫలములు వృక్షములనుండి తెంపబడి మీ సమక్షంలో ఉంచబడుతాయి. సత్యలోకం యొక్క నకలు ఈ కాల్‌లోకము. ఈ విధముగనే స్త్రీ-పురుష్ కుటుంబం ఉంటుంది. సత్యలోకంలో రెండు విధాలుగా సంతానోత్పత్తి జరుగుతుంది. శబ్దంచే మరియు మైథున ప్రక్రియచే. అది హంసలపై ఆధారపడుతుంది. వచనం వలన సంతానోత్పత్తి చేయు క్షేత్రము సత్‌పురుషుడి సింహాసనంకు నాలుగువైపుల ఉంటుంది. నరుడు-నారీచే ఏర్పడు కుటుంబ క్షేత్రము దాని తరువాత ఉంది. వచనంతో సంతానం ఉత్పన్నం చేయువారు కేవలం నరులనే ఉత్పత్తి చేస్తారు. సత్యలోకంలో వృద్ధావస్థా లేదు. నరుడు-నారీ క్షేత్రములో అబ్బాయిలు మరియు అమ్మాయిలు ఇద్దరిని ఉత్పన్నం చేస్తారు. వివాహం చేస్తారు కేవలం వచనంతో. ఏ పిల్లలైతే ఉత్పత్తి అవుతారో, వారు కాల్ లోకం నుండి ముక్తులై వెళ్లిన జీవులే జన్మిస్తారు. తరువాత ఎన్నడు మరణించరు, ఎన్నడు వృద్ధులవరు. ముక్తులై ఎవరైతే సత్యలోకంకు వెళ్లుతారో, వారికి మొదట సత్యపురుషుడిగారి దర్శనం చేయించడం జరుగుతుంది. ఆ సమయంలో అతడిది అదే స్వరూపం ఉంటుంది, ఎలాఐతే పృథ్వి నుండి వస్తాడు, కానీ వృద్ధుడు కిందినుండి వెళ్లితే అక్కడ సతపురుషుడి ఎదుట అదే స్థితిలో మరియు స్వరూపంలో వెళ్లిపోతాడు. అతని ప్రకాశం పదహారు సూర్యుల ప్రకాశంతో సమానంగా అయిపోతుంది. దాని తరువాత అతడిని ఆ స్థానంకు పంపించడం జరుగుతుంది ఎదైతే భిన్నంగా ఉంటుంది. అక్కడికీ వెళ్లగానే అతడి స్వరూపం అయితే అలానే ఉంటుంది, కానీ అతడి శరీర ప్రకాశం పదహారు సూర్యుల మాదిరి అయిపోతుంది, కానీ ఒకవేళ వృద్ధుడు కింది నుండి పోయినట్లయితే యువా స్థితి అయిపోతుంది. యువకుడైతే యువకుడిగానే ఉంటాడు, బాలుడైతే బాలుడిగానే ఉంటాడు. అక్కడ కొందరికీ సత్య పురుషుడి వచనంతో స్త్రీ-పురుషుల శరీరం లభిస్తుంది. కొన్ని బీజం రూపంలో సతపురుషుడి ద్వారా చేయబడుతాయి, అవి మరల ఒకసారి ఎవరి ఇంటిలోనైన సత్యలోకంలో జన్మిస్తాయి, కుటుంబం తయారవుతుంది. ఆ స్థానముపై ఆ హంసలు ఒకసారి జన్మిస్తాయి, ఎవైతే కాల్ లోకం మరియు అక్షర లోకం నుండి ముక్తులై వెళ్లుతాయి. ఏకాన్త స్థానంలో ఉంచబడుతాయి. అవి రెండు క్షేత్రములలో జన్మిస్తాయి. (వచనంద్వార ఉత్పత్తి అగు మరిము ఆడ-మగ ద్వారా ఉత్పత్తి అగు) స్త్రీ - పుషడిద్వారా అగు ఉత్పత్తి అగు శాతం ఎక్కువగా ఉంటుంది. ఈ శాతం **10/90** ఉంటుంది. ఇది **10%** వచనంతో ఉత్పత్తి, **90%** వివాహరీతితో(వివాహం విధానంతో) ఉత్పత్తి అవుతుంది.

సత్యలోకంలో స్త్రీ మరియు నరుడి శరీర ప్రకాశం పదహారు సూర్యుల ప్రకాశంతో సమానంగా ఉంటుంది. మీని సతలోకం, మానసరోవరం మొదట ఉంటాయి. అక్కడ ఇద్దరి శరీర ప్రకాశం నాలుగు సూర్యులతో సమానంగా ఉంటుంది. తరువాత ముందుకు వెళ్లుతాము. ఎప్పుడైతే పరబ్రహ్మ యొక్క లోకంలో కల అష్ట కమలం దగ్గరకీ చేరుకుంటామో, హంస మరియు హంసీని అనగా నరుడు-నారీ యొక్క శరీర ప్రకాశము **12** సూర్యుల ప్రకాశంతో

సమానమైపోతుంది. తరువాత సత్యలోకంలో కల భవర్‌గుహాలో ప్రతిఒక్క శరీర ప్రకాశం పదహారు సూర్యులతో సమానమైపోతుంది.

ప్రమాణం కబీర్ సాగర్ అధ్యాయం "మోహమ్మద్ బోధ్" పేజి 20, 21 మరియు 22పై దశ్ ముకామీ రేఖతా :-

## "దశ ముకామీ రేఖతా"

**పేజి 21 నుండి కొంత భాగము రాయుచుంటిని :-**

భయా ఆనన్ద ఫన్ద సబ్ ఛోడియా పంహుచా జంహా సత్యలోక్ మేరా ॥
( హంసనీ (నారీ రూప్ పుణ్యాత్మాంయే) హంస్ (నర రూపి పుణ్యాత్మాంఏ)
హంసనీ హంస్ సబ్ గాయ్ బజాయ్ కే సాజి కే కలశ్ మోహే లేన్ ఆఏ ॥
యుగన్ యుగన్ కే బిఛుడే మిలే తుమ్ ఆయ్ కై ప్రేమ కరి అంగ్ సే అంగ్ లాఏ ॥
పురుష్ దర్శ జబ్ దిన్హా హంస్ కో తపత్ బహు జన్మ కీ తబ్ నశాయే ॥
పలిట్ కర్ రూప్ జబ్ ఎక్ సా కిన్హా మానో తబ్ భాను షోడశ(16) ఉగాయే ॥
పహుప కే దీప పయుష్ (అమృత్) భోజన కరేం శబ్ద కీ దేహ్ సబ్ హంస్ పాయి ॥
పుష్ప కా సేహరా హంస్ ఔర్ హంసనీ సచ్చిదానంద సిర్ ఛత్ర్ చాఏ ॥
దిపైం బహు దామినీ దమక్ బహు భాంతి కీ జంహా ఘన్ శబ్ద కో ఘమోడ్ లాయి ॥
లగే జంహా బరసనే ఘన్ ఘోర్ కై ఉఠత్ తంహా శబ్ద ధుని అతి సోహాయి ॥
సూన్న సోంహై హంస-హంసనీ యుథ్థ (జోడే-ఝుణ్డ) హ్వై ఎకహీ నుర్ ఎక్ రంగ్ రాగై ॥
కరత్ బిహార్ (సైర్) మన భావనీ ముక్తి మేం కర్మ ఔర్ భ్రమ సబ్ దూర్ భగే ॥
రంక్ ఔర్ భుప్ (రాజా) కోయి పరఖ ఆవై నంహి కరత్ కోలాహల్ బహుత్ పాగే ॥
కామ్ ఔర్ క్రోధ మదలోభ్ అభిమాన్ సబ్ ఛాడి పాఖణ్డ సత్ శబ్ద లాగే ॥
పురుష్ కే బదన్ (శరీర్) కౌన్ మహిమా కంహు జగత్ మేం ఉపమా కఛు నాంహి పాయి ॥
చన్ద ఔర్ సూర్ (సూర్య) గణ జ్యోతి లాగై నంహి ఎక్ హీ నఖ్ (నాఖున్) ప్రకాశ్ భాయి ॥
పరవానా జిన్ నాద్ వంశ కా పాయియా పంహుచీయా పురుష్ కే లోక్ జాయి ॥
కహ్ కబీర్ యహి భాంతి సో పాయిహెూ సత్య పురుష్ కీ రాహ్ సో ప్రకట గాయి ॥

**భావార్థము:-** ఈ అమృతవాణిలో స్పష్టంగా ఉంది ఏమనంటే పరమేశ్వర్ కబీర్‌గారు సతగురు రూపంలో పృథ్వి నుండి ధర్మదాస్‌గారినీ తీసుకొని సత్యలోకంకు వెళ్లుచుండగా మార్గములో 9 స్థానములు వచ్చినవి నాసూత్, మలకూత్ ఇవి పారసీ భాషలోని శబ్దములు. ఈ ఏడు ఆకాశాల దాటిన తరువాత అచిన్త, విష్ణులోకం మొదలగువాటిని దాటి ఎప్పుడైతే సత్యలోకంకు చేరుకున్నామో ధర్మదాస్‌గారు అనుచుండిరి ఏమనంటే నన్ను సత్కారంతో తీసుకెళ్లడానికీ సత్యలోకంలోని హంస్, హంసనీలు పాడుతూ-నృత్యంచేస్తూ డోలు మొదలగునవి మ్రోగిస్తూ స్త్రీలు తలపై కలశాలు ఉంచి తీసుకుపోవడానికి వచ్చిరి. వారీ శరీర ప్రకాశం పదహారు సూర్యులకీ సమానంగా ఉండింది. నా శరీర ప్రకాశం కూడ వారి శరీర ప్రకాశంతో సమానంగా 16 సూర్యులతో సమానమై పోయింది.

పృథ్విలోకంనుండి మోక్షం పొంది ఏ హంస అయితే వెళ్తుందో, అది పూహప్ ద్వీపంలో తీసుకపోబడుతుంది. అక్కడ సర్వసుఖములు ఉన్నవి, అది సత్యలోకం యొక్క భాగమే. కానీ ప్రప్రథమంగా కింది నుండి వెళ్లిన మోక్ష ప్రాప్తజీవుడు పూహప్ ద్వీపములో ఉంచబడుతాడు.

ఇక్కడ దృశ్యం చెప్పబడుచున్నది. ఇక్కడి నుండి అతడి జన్మ వేరే స్థానాలలో, కుటుంబంలో అవుతుంది. దీని తరువాత ఆ స్థానం యొక్క వర్ణన కలదు, ఎక్కడైతే నరుడు-నారీ ద్వారా ఉత్పత్తి అయి కుటుంబం తయారవుతుంది. ఎక్కడైతే నరుడు-నారీల జతల సమూహంలు సుఖముగా కూర్చుని మాట్లాడుకుంటారు. మేఘాలు గర్జిస్తాయి, పూలలాంటివి పడుతాయి. ఇది భిన్నమైన స్థానము ఉంది, ఎక్కడైతే సతలోక నివాసులు పిక్‌నిక్ కోసం వెళ్తారు. కొన్ని ఎలా ఉన్నవి అంటే అక్కడ మేఘాలు కనిపిస్తాయి, వర్షం పడుచు ఉంటుంది.

⇨ దీక్ష తీసుకున్న తరువాత సాధకుడు ఏమి చేయవలిసి ఉంటుంది? దాని జ్ఞానము పవిత్ర కబీర్ సాగర్ అధ్యాయం "ధర్మ బోధ్"లో కూడ ఉంది.

కృపతో చదవండి అధ్యాయం "ధర్మ బోధ్" యొక్క సారాంశం :-

కబీర్ సాగర్‌లో **33**వ అధ్యాయం "ధర్మ బోధ్" పేజి **177(1521)** పై ఉంది. ఈ అధ్యాయంలో పరమేశ్వర్ కబీర్‌గారు ధర్మం చేయుట గురించి విశేషమైన జ్ఞానము తెలియజేసిరి. ఇది కూడ స్పష్టం చేసినారు ఏమిటంటే కబీర్ పరమేశ్వరుడి సత్య మార్గములో దినంలో మూడు సార్లు సంధ్యా చేయబడుతుంది. సంధ్యా యొక్క అర్థం ఏమిటంటే రెండు సమయాల కలియిక. ఒక సంధ్యా ఉదయం, అప్పుడు దినం మరియు రాత్రి యొక్క కలియిక అవుతుంది, రాత్రి వెళ్లిపోతుంది, దినం యొక్క శుభారంభం అవుతుంది. రెండవ సంధ్యా దినంలో పన్నెండు గంటలకీ అవుతుంది. ఆ సమయంలో పెరుగుచున్న దినం యొక్క మధ్యాహ్నం పూర్తి అవుతుంది, అస్తమయమగు దినం ప్రారంభమవుతుంది, ఇది మధ్య దినపు సంధ్యా అవుతుంది. మూడవ సంధ్యా సాయంత్ర సమయంలో అవుతుంది. ఆ సమయంలో దినం మరియు రాత్రి కలియిక అవుతుంది. వాస్తవానికీ సామాన్య జనులు సాయంత్రంనే సంధ్యా అంటారు. సంధ్యా యొక్క అర్థం పరమాత్మ స్తూతీ చేయుట కూడ అవుతుంది.

వేదాలలో ప్రమాణం ఉంది ఎవరైతే జగత్తు తరిపంచేయువారు ఉంటాడో, అతను మూడుసార్ల సంధ్యా చేస్తాడు మరియు చేయిస్తాడు. ఉదయం మరియు సాయంత్రం పూర్ణ పరమాత్మా యొక్క స్తూతీ-ఆరతీ మరియు మధ్యాహ్నంలో విశ్వపు అన్ని దేవిదేవతల స్తూతీ చేయాలనీ చెబుతాడు. ప్రమాణం :- ఋగ్వేద మండలం సంఖ్య **8** సూక్తం **1** మంత్రం **29**లో మరియు యజుర్వేదం అధ్యాయం **19** మంత్రం **26**లో ఉంది.

కబీర్ సాగర్‌లో ధర్మ బోధ్ అధ్యాయంలో పేజి **177**పై కూడ ఈ ప్రమాణమే ఉంది.

సాంఝ్ సకార్ మధ్యాహ్న సన్ధ్యా తింనో కాల్ ।
ధర్మ కర్మ తత్పర్ సదా కిజై సురతీ సమ్భాల్ ॥

భావార్థము:- భక్తుజనులు మూడు సమయాలు సంధ్యా చేయాలి. సాంఝ్ అనగా సాయంత్రం, సకార్ అనగా ఉదయం మరియు మధ్యాహ్న అనగా పగలు(దినపు మధ్యలో) లో సంధ్యా చేస్తున్న సమయంలో సురతీ అనగా ధ్యానం ఆరతీలో చెప్పబడుచున్న వాణి యందు ఉండాలి మరియు ధర్మ కార్యములో ఎల్లప్పుడు సిద్ధంగా ఉండాలి, అలసత్వం చేయవద్దు.

ధర్మ బోధ్ పేజి **178 (1522)** పై :-

కబీర్ కోటిన్ కంటక్ ఘేరి జ్యోం నిత్య క్రియా నిజ్ కిన్హ ।
సుమిరన్ భజన్ ఏకాంత్ మేం మన్ చంచల్ గహ్ లీన్ ॥

భావార్థము:- భక్తుడిపైన కోట్ల కష్టాలు పడినా, కానీ తన నిత్య క్రియలు(మూడు సమయాల

సంధ్యా) తప్పకుండా చేయాలి మరియు చంచలమైన మనస్సును ఆపుకొని ఏకాంతంలో దీక్షలో ఇచ్చు పరమాత్మ నామంను జపించాలి.

కబీర్ భక్తోం అరు గురు కీ సేవా కర్ శ్రద్ధ ప్రేమ సహిత్ ।
పరమ ప్రభు (సత్యపురుష్) ధ్యావహీ కరి అతిశ్య మన్ ప్రీత్ ॥

**భావార్థము:- తమ గురుదేవుల మరియు సత్సంగంలో లేదా ఇంటికీ వచ్చిన భక్తులకీ ఎల్లప్పుడు ఆదరణతోపాటు సేవా చేయండి. శ్రద్ధ మరియు ప్రేమతో సేవా చేయాలి. పరమ ప్రభు అనగా పరమ అక్షర పురుషుడి భక్తి అత్యధిక ప్రేమతో చేయండి.**

## "భక్తులు జతి మరియు సతిగా ఉండవలెను"

### "జతి యొక్క లక్షణాలు"

పురుష్ యతి (జతి) సో జానియే, నిజ్ త్రియా తక్ విచార్ ।
మాతా బహన్ పుత్రి సకల్ ఔర్ జగ్ కీ నార్ ॥

**భావార్థము:- యతి పురుషుడని అతడిని అంటారు ఎవరైతే తన స్త్రీ(భార్య) కాకుండా వేరే స్త్రీతో భార్య-భర్తల వంటి భావం ఉంచుకోనివాడు. పరస్త్రీని వయస్సు ప్రకారం తల్లి, సోదరి లేదా కూతురి భావంతో చూడాలి.**

### "సతి స్త్రీ యొక్క లక్షణాలు"

స్త్రీ సో జో పతివ్రత ధర్మ ధరై, నిజ పతి సేవత్ జోయ్ ॥
అన్య పురుష్ సబ్ జగత్ మేం పితా భ్రాత్ సూత్ హెూయ్ ॥
అపనే పతి కీ ఆజ్ఞా మే రహై, నిజ్ తన మన్ సే లాగ్ ॥
పియా విపరిత్ న కఛు కరై, తా త్రియా కో బడ్ భాగ్ ॥

**భావార్థము:- సతి స్త్రీ అని ఆమెను అంటారు ఏవరైతే తన భర్తయందే ఇష్టమును కలిగియుంటుంది. తన భర్త కాకుండా సంసారంలోని వేరే పురుషులని వయస్సు ప్రకారం తండ్రి, సోదరుడు మరియు పుత్రుడి భావంతో చూడాలి అనగా వ్యవహరించాలి. తన భర్త ఆజ్ఞలో ఉండాలి. మనస్సు-తనవుతో సేవా చేయాలి, ఎలాంటి కార్యము భర్తకీ వ్యతిరేకంగా చేయకూడదు.**

### "దానం చేయుట ఎంత తప్పనిసరియైనది"

కబీర్, మనోకామనా బిహాయ్ కే హర్ష సహిత్ కరే దాన్ ।
తాకా తన మన్ నిర్మల్ హెూయ్, హెూయ్ పాప కీ హాన్ ॥
కబీర్, యజ్ఞ దాన్ బిన్ గురు కే, నిశ్ దిన్ మాలా ఫేర్ ।
నిష్ఫల్ వహ్ కరనీ సకల్, సతగురు భాఖై టేర్ ॥
ప్రథమ్ గురు సే పుఛిఏ, కిజై కాజ్ బహెూర్ ।
సో సుఖదాయక్ హెూత్ హై, మిటై జీవ్ కా ఖోర్ ॥

**భావార్థము:- కబీర్ పరమేశ్వరులు చెప్పినారు ఏమనంటే ఎలాంటి మనోకామనా(కోరిక) లేకుండా ఏ దానం అయితే చేయబడుతుందో, ఆ దానము రెండు ఫలములని ఇస్తుంది. వర్తమాన జీవనంలో కార్యముయందు సిద్ధి కూడ అవుతుంది మరియు భవిష్యత్తుకోసం పుణ్యం కూడ జమ అవుతుంది మరియు ఏదైతే కోరిక(మనోకోరికతో) పూర్తి చేసుకోవడం కోసం చేయబడుతుందో, అది కార్యము సిద్ధించిన తరువాత సమాప్తం అయిపోతుంది. కోరికలు లేకుండా చేయబడిన దానం ఆత్మని**

నిర్మలం చేస్తుంది, పాప నాశనం చేస్తుంది.

★ మొదట గురువు ధారణ చేసుకోండి, తరువాత గురుదేవుల ఆదేశానుసారం దానం చేయండి. గురువు లేకుండా ఎంతయు దానం చేసిన మరియు ఎంతయు నామ-స్మరణ మాలా తిప్పినా, అన్ని ప్రయత్నములు వ్యర్థమైనవి. ఇది సతగురు అరచి-అరచి చెబుతారు.

★ ప్రథమంగా గురు ఆజ్ఞని తీసుకోండి, అప్పుడు తమ నూతన కార్యమును మొదలుచేయాలి. ఆ కార్యము సుఖదాయకమవుతుంది మరియు మనస్సు యొక్క చింత అంతా మాయముచేస్తారు.

కబీర్, అభ్యాగత్ ఆగమ్ నిరఖి, ఆదర్ మాన్ సమేత్ ।
భోజన్ ఛాజన్, బిత్ యథా, సదా కాల్ జో దేత్ ॥

భావార్థము:- మీ ఇంటికి ఎవరైన అతిథి వస్తే ఆదరిస్తూ భోజనం మరియు సత్కారం, మీ ఆర్థికస్థితి అనుసారం ఎల్లవేళలా చేస్తు ఉండాలి.

సోయి మ్లేచ్ఛ సమ్ జానియే, గృహి జో దాన్ విహిన్ ।
యహి కారణ్ నిత్ దాన్ కరే, జో నర్ చతుర్ ప్రవిన్ ॥

భావార్థము:- ఏ గృహస్థ వ్యక్తి అయితే దానం చేయడో, అతనైతే మ్లేచ్ఛ అనగా దుష్ట వ్యక్తితో సమానమైనవాడు. ఇందువలనే హే బుద్ధిమంతుడా! నిత్(సదా) దానం చేయ్.

పాత్ర కుపాత్ర విచార్ కే తబ్ దిజై తాహి దాన్ । దేతా లేతా సుఖ్ లహ్ అన్త హెూయ్ నంహి హాన్ ॥

భావార్థము:- దానం కుపాత్రుడికీ ఇవ్వకూడదు. సుపాత్రుడికీ దానం హర్షపూర్వకముగా(సంతోషంగా) ఇవ్వాలి. సుపాత్రుల గురించి గురుదేవులు చెప్పినారు. ఎవరైన ఆకలితో ఉంటే, అతడికి భోజనం ఇవ్వాలి. రోగి యొక్క చికిత్స తన ఎదుట ధనంను ఇచ్చి చేయించుట, వరదబాధితులు, భూకంప బాధితులకు సమూహం ఏర్పాటుచేసుకొని భోజనం-దుస్తులు తమ చేతితో ఇవ్వడం సుపాత్రుడికి ఇచ్చిన దానం అని చెప్పబడినది. దీనివలన ఎలాంటి హాని అవదు.

### "ధర్మ బోధ్ పేజి 179 యొక్క సారాంశము"

కబీర్, ఫల్ కారణ సేవా కరై, నిశదిన్ యాచై రామ్ ।
కహ్ కబీర్ సేవా నంహి, జో చాహై చౌగునే దామ్ ॥

భావార్థము:- ఏవరైతే ఏదైనా కార్యము సిద్ధింపచేసుకొనుటకు సేవ (పూజ) చేస్తాడు, పగలు-రాత్రి పరమాత్మను అడుగుతూ ఉంటాడు. పరమేశ్వర్ కబీర్‌గారు అనినారు ఏమనంటే ఆ సేవ సేవయే కాదు, ఎవరైతే నాలుగు రెట్ల ధనం సేవకు బదులుగా ఆశిస్తాడు.

కబీర్, సజ్జన్ సగే కుటుమ్బ హీతు, జో కోయి ద్వార్లై ఆవ్ ।
కబహు నిరాదర్ న కిజిఏ, రాఖై సబ్ కా భావ్ ॥

భావార్థము:- సజ్జన పురుషులు, సగే అనగా బంధువులు, కుటుంబం అనగా కుటుంబ సభ్యులు మరియు హితు అనగా మీ శ్రేయోభిలాషులు మీ ద్వారముపై వచ్చినపుడు ఎన్నడు అగౌరవపరచకండి. అందరి భావం/గౌరవ ఉంచాలి.

కబీర్, కోడి-కోడి జోడి కర్ కినే లాఖ్ కరోర్ ।
పైసా ఎక్ నా సంగ్ చలై, కేతే దామ్ బటోర్ ॥

భావార్థము:- దానం ధర్మముపై పైసా ఖర్చుచేయలేదు, లక్షలు-కోట్లు రూపాయలు జమ చేసుకున్నారు. సంసారం విడిచి వెళ్లు సమయంలో ఒక పైసా కూడ తోడుగా వెళ్లదు కావాలంటే ఎంత ధనమైన సంగ్రహించుకోండి.

జో ధన్ హరికే హేత్, ధర్మ రాహ్ నంహి లగాత్ ।
సో ధన్ చోర్ లబార్ గహ్, ధర్ ఛాతి పర్ లాత్ ॥

**భావార్థము:- ఏ ధనమైతే పరమాత్మా కోసం ఖర్చు అవదో, ఎన్నడు ధర్మ కర్మలో ఉపయోగించబడదో, అతడి ధనమును దొంగలు, దుండగులు, దోచుకెళ్లెవాళ్లు ఛాతీపై తన్నుతన్ని అనగా భయపెట్టి-బెదరించి లాక్కునిపోతాడు.**

సత్ కా సౌదా జో కర్రై, దమ్భ ఛల్ ఛిద్ర త్యాగై । అపనే భాగ్ కా ధన్ లహై, పరధన్ విష్ సమ్ లాగై ॥

**భావార్థము:- తమ జీవనంలో పరమాత్మాకు భయపడి, సత్య ఆధారముగా సర్వ కర్మలు చేయాలి. మన భాగ్యంలో ఎంత ధనం రాసి ఉందో, అందులోనే సంతోషంగా ఉండండి. పరధనమును విషంతో సమానంగా భావించండి.**

భుఖా జమి ఘర్ తే ఫిరై, తాకో లాగై పాప్ । భుంఖో భోజన్ జో దేత్ హై, కటైం కోటి సంతాప్ ॥

**భావార్థము:- ఏ ఇంటినుండి అయితే ఆకలివేస్తున్నవాడు తిరిగి వెళ్లిపోతాడో, ఆ ఇంటివాడికి పాపం తగులుతుంది. ఆకలిగా ఉన్నవాడికి భోజనం ఇచ్చువారి కోట్ల విఘ్నములు తొలిగిపోతాయి.**

ప్రథమ సంత్ కో జిమాఇఏ । పీఛే భోజన్ భోగ్ । ఐసే పాప్ కో టాలియే, కటే నిత్య కా రోగ్ ॥

**భావార్థము:- ఒకవేళ మీ ఇంటికి ఏవరైన సంత్ (భక్త) వచ్చినట్లయితే మొదట అతనికి భోజనం చేయించాలి, తరువాత మీరు భోజనం చేయాలి. ఈవిధంగా మన శిరస్సుపై నిత్యం వచ్చు పాపపు కారణ కష్టములు ప్రారదోలుకోవాలి.**

**ధర్మ బోధ్ పేజి 180 యొక్క సారాంశము :-**

కబీర్, యద్యపి ఉత్తమ కర్మ కరి, రహై రహిత్ అభిమాన్ ।
సాధు దేఖి సిర్ నావతే, కరతే ఆదర్ మాన్ ॥

**భావార్థము:- అభిమానం త్యాగం చేసి శ్రేష్ఠ కర్మలు చేయాలి. సంత్, భక్త వస్తుండగా చూసి శిరస్సు వంచి ప్రమాణం మరియు గౌరవం ఇవ్వాలి.**

కబీర్, బార్-బార్ నిజ శ్రవణంతే, సునే జో ధర్మ పురాణ్ ।
కోమల్ చిత్ ఉదార్ నిత్, హింసా రహిత్ బఖాన్ ॥

**భావార్థము:- భక్తుడు చేయవల్సింది ఏమిటంటే అతను పదే-పదే ధర్మ-కర్మ విషయంలో సత్సంగ జ్ఞాన వినాలి మరియు తమ చిత్తమును కోమలంగా(మెత్తగా) ఉంచుకోవాలి. అహింసా పరమ ధర్మము. అహింసా సంబంధిత ప్రవచనాలు వినాలి.**

కబీర్, న్యాయ్ ధర్మయుక్త కర్మ సబ్ కరైం, న కరనా కబహు అన్యాయ్ ।
జో అన్యాయి పురుష్ హైం, బన్ధే యమపూర్ జాంఏ ॥

**భావార్థము:- ఎల్లప్పుడు న్యాయమైన పనులే చేయవలెను. ఎప్పుడు అన్యాయం చేయకూడదు. ఏవరైతే అన్యాయం చేస్తారో, వారు యమరాజు లోకంలో నరకంలోకి వెళ్లిపోతారు.**

**ధర్మ బోధ్ పేజి 181 యొక్క సారాంశము :-**

కబీర్, గృహ్ కారణ మేం పాప్ బహు, నిత్ లాగై సూన్ లోయ్ ।
తాహితే దాన్ అవశ్య హై, దుర్ తాహితే హెూయ్ ॥
కబీర్, చక్కీ చౌంకై చుల్హా మేం, ఝూడు అరు జలపాన్ ।
గృహ ఆశ్రమీ కో నిత్య యహ్, పాప్ పాంచై విధి జాన్ ॥

భావార్థము:- గృహస్థుడికి ఇసురురౌతుద్వారా పిండి చేయుటలో, భోజనం తయారుచేయుటలో పొయ్యిలో మంట ముట్టించడం జరుగుతుంది. చౌంకా అనగా స్థానం శుభ్రపరుచుటలో(అలకడం) మరియు ఊడ్చుటలో మరియు తినుట మరియు తాగుటలో ఐదు రకాల పాపములు తగులుతాయి. హే సంసారం చేయు ప్రజలారా! వినండి! ఈ కారణంలచేత మీకు నిత్యం పాపం తగులుతుంది. ఇందువలన దానం చేయుట తప్పనిసరి అయినది. ఈ పాపములు దానం చేయుటవలనే నాశనం అవగలవు.

కబీర్, కఛు కంటే సత్సంగ్ తే, కఛు నామ్ కే జాప్। కఛు సంత్ కే దర్శతే, కఛు దాన్ ప్రతాప్ ॥

భావార్థము:- భక్తుడి పాపములు ఎన్నో ధార్మిక క్రియలచే సమాప్తం అవుతాయి. కొన్ని సత్సంగ వచనాలు వినడంవలన జ్ఞాన యజ్ఞ కారణంచేత, కొన్ని నాప జపంతో, కొన్ని సంత్ దర్శనం చేయడంవలన మరియు కొన్ని దానం ప్రభావంచే సమాప్తం అవుతాయి.

వస్త్రములు ధరిస్తాము. మట్టి-దుమ్ము తగలడంచేత మలినమవుతాయి. వాటిని సబ్బు-నీళ్లతో ఉతకడం జరుగుతుంది. ఈవిధంగానే నిత్య కార్యములలో పాపం తగలడం స్వాభావికమైనది(సహజం). ఈ విధంగా వస్త్రము మాదిరి సత్సంగ వచనాలు, నామ స్మరణ, దానం మరియు సంత్ దర్శనం రూపి సబ్బు-నీటితో నిత్యం ఉతకడం వలన ఆత్మా నిర్మలంగా ఉంటుంది. భక్తిలో మనస్సు లీనమై ఉంటుంది.

కబీర్, జో ధన్ పాయ్ న ధర్మ కరత్, నాంహి సద్ వ్యాహార్।
సో ప్రభు కే చోర్ హైం, ఫిరతే మారో మార్ ॥

భావార్థము:- ఏ ధనం పరమాత్మా మానవుడికి ఇచ్చినారో, అందులోంచి ఎవరైతే దానం ఇవ్వరో మరియు మంచి ఆచరణ చేయరో, వారు పరమాత్మా యొక్క దొంగలు, వారైతే మాయని జమచేయుటలో ఆగం-ఆగం తిరుగుతారు. సంత్ గరీబదాస్‌గారు కూడ చెప్పినారు ఏమనంటే :-

జిన్ హర్ కీ చోరి కరీ ఔర్ గఏ రామ్ గుణ భుల్।
తే విధనా బాగుల్ కిఏ, రహే ఊర్ధ ముఖ్ ఝూల్ ॥

ఈ ప్రమాణమే గీతా అధ్యాయం 3 శ్లోకం 10 నుండి 13లో చెప్పబడినది ఏమిటంటే ఏవరైతే ధర్మ-కర్మలు చేయరో, ఏవరైతే పరమాత్మా ద్వారా ఇవ్వబడిన ధనం నుండి దానం మొదలగు కార్యములు చేయరు, వారైతే దొంగలే. వారైతే తమ శరీర పోషణకోసం మాత్రమే అన్నంను ఉత్పత్తి చేస్తారు. ధర్మంలో పాలుపంచుకొనరో, వారైతే పాపమునే తింటారు.

## "పిల్లలకీ విద్యాభాసం తప్పకుండా ఇప్పించాలి"

కబీర్, మాత్ పితా సో శత్రు హైం, బాల్ పఢావైం నాంహి।
హంసన్ మేం బగులా యథా, తథా అన్‌పఢ్ సో పండిత్ మాంహి ॥

భావార్థము:- ఏ తల్లి-తండ్రులైతే తమ పిల్లలనీ చదివించరో, వారు తమ పిల్లలకు శత్రువులు. అశిక్షిత వ్యక్తి శిక్షిత వ్యక్తుల్లో ఏలా ఉంటాడంటే ఎలాఐతే హంస పక్షుల సమూహంలో కొంగలాగా. ఇక్కడ చదవడం యొక్క తాత్పర్యం ధార్మిక జ్ఞానం ఇప్పించుటయే, సత్సంగం మొదలగునవి వినుటయే.

ఒకవేళ వ్యక్తికి ఆధ్యాత్మిక జ్ఞానము లేకుండినచో అతడు శుభ-అశుభ కర్మలనీ తెలుసుకోలేకపోతాడు. ఆ కారణంచేత అతడు పాపము చేస్తునే ఉంటాడు. ఏవరైతే సత్సంగం

వింటారో, వారికీ సంపూర్ణ కర్మల మరియు ఆధ్యాత్మ జ్ఞానము అయిపోతుంది. అతడు ఎన్నడు పాపము చేయలేడు. అతడు హంస పక్షిలాంటివాడు, ఏదైతే సరోవరంనుండి మాత్రమే ముత్యాలనీ తింటుంది, జీవ-జంతు, చేపలు మొదలగునవి తినదు. దీనికి విరుద్ధంగా జ్ఞానహీన వ్యక్తి కొంగ పక్షిలాంటి స్వభావంతో ఉంటాడు. కొంగ చేపలు, కీటకాలు-చీమలు మొదలగు జలపు జంతువులనీ తింటుంది. శరీరపరంగా ఇద్దరును(హంస మరియు కొంగ) ఒకలాగే ఆకారం మరియు తెల్లని రంగుకలిగి ఉంటాయి. వాటిని చూసి గుర్తించలేము. వాటి కర్మలచే గుర్తుపట్టగలము. ఈవిధంగా తత్వజ్ఞాన యుక్త వ్యక్తి శుభ కర్మలచే మరియు తత్వజ్ఞానహీన వ్యక్తి అశుభ కర్మలచే గుర్తించబడుతాడు.

కబీర్, పహలే అపనే ధర్మ కో, భలీ భాంతి సిఖలాయ్ ।
అన్య ధర్మ కీ సిఖ్ సుని, భటకి బాల్ బుద్ధి జాయ్ ॥

భావార్థము:- పిల్లలకీ లేదా కుటుంబపు మిగత సభ్యులకీ మొదట తన ధర్మం యొక్క జ్ఞానమును పూర్ణ రూపముగా చేయించాలి. ఏవరికైతే తమ జ్ఞానము అనగా ధార్మిక క్రియల జ్ఞానము లేదో, అతడు బాలుడులాంటి బుద్ధి కలిగి ఉంటాడు. వారు వేరే ధర్మ మార్గము యొక్క జ్ఞానము విని భ్రమిస్తారు. ఎవరికైతే తన ధర్మం (మార్గము) యొక్క సంపూర్ణ జ్ఞానం ఉందో, అతడు భ్రమితుడవ్వలేడు.

ధర్మ బోధ్ పేజి 182 యొక్క సారాంశము :-

కబీర్, జో కఛు ధన్ కా లాభ్ హెూ, శుద్ధ కమాయి కీన్ ।
తా ధన్ కే దశవేం అంశ్ కో, అపనే గురు కో దీన్ ॥
దసవాం అంశ్ గురు కో దిజై । అపనా జన్మ సఫల్ కర్ లిజై ॥

భావార్థము:- శుద్ధ నైతిక సంపాదనచే ఏ లాభం అయితే అవుతుందో, దాని పదవ భాగమును తమ గురుదేవులకీ దానం చేయాలి.

కబీర్, జై గురు నికట్ నివాస్ కరై, తో సేవా కర్ నిత్య ।
జో కఛు దూర్ బసై, పల్-పల్ ధ్యాన్ సే హిత్ ॥

భావార్థము:- ఒకవేళ గురువుగారి స్థానము మీ నివాసంకు దగ్గరగా ఉంటే ప్రతిరోజు సేవచేయదానికి వెళ్లండి. ఒకవేళ దూరంగా ఉంటే వారి జ్ఞాపకము క్షణ-క్షణం చేయండి. దీనివలన సాధకుడి హితం అవుతుంది అనగా లాభము ప్రాప్తించబడుతుంది.

కబీర్, ఛఠే మాస్ గురు దర్శ కరన్ తే, కబహు నా చుకో హంస్ ।
గురు దర్శ అరు సత్సంగ్, విచార్ సో ఉధరై జాత్ హై వంశ్ ॥
కబీర్, ఛఠే మాస్ నా కరి సకే, వర్ష మేం కరో ధాయ్ ।
వర్ష మేం దర్శ నంహి కరే, సో భక్త సాకిట్ రహరాయ్ ॥
కబీర్, జై గురు పరలోక్ గమన్ కరే, సీఖ్ మానియో శిశ్ ।
హరదమ్ గురు కే సాథ్ జాని, సుమరో నిత్ జగదీశ్ ॥
కబీర్, గురు మరా మత్ జానియో, వస్త్ర త్యాగా స్థూల్ ।
సూక్ష్మ దేహి గమన్ కరి, ఖిలా అమర్ వహ్ ఫుల్ ॥
కబీర్, సతలోక్ మేం బైఠి కర్, గురు నిరఖై తోహే ।
గురు తజ్ నా ఔర్ మానియో, అధ్యాత్మ హాని హెూయ్ ॥
కబీర్, గురు కే శిష్య కీ జగదీశ్ కరై సహాయ్ ।

నామ్ జపై అరు దాన్ ధర్మ మేం కబహు న అలసాయ్ ॥
కబీర్, జైసే రవి ఆకాష్ సే, సబకే సాథ్ రహాయ్ ।
ఉష్ణతా అరు ప్రకాశ కో దురహీ తే పంహుచాయ్ ॥
కబీర్, ఐసే గురు జంహా బసే సబ్ పర్ కరే రజా ।
గురు సమీప జానకర్ సకల్ వికార్ కరత్ లజా ॥

భావార్థము:- గురువుగారి దర్శనం ఆరవ నెలలో తప్పకుండా చేయండి. సత్సంగం మరియు గురు దర్శనంతో పూర్తి వంశం యొక్క ముక్తి అవుతుంది. ఒకవేళ ఆరవ నెలలో దర్శనం చేయలేకపోతే సంవత్సరంలో జాగరుకులై అనగా అతి ఉత్సాహంతో దర్శనం చేయడానికి వెళ్లాలి. ఒకవేళ ఒక సంవత్సరంలో గురు దర్శనం చేయకుంటే ఆ శిష్యుడు భక్తిహీనుడిగా భావింపబడుతాడు.

ఒకవేళ గురువుగారు సతలోకంకు వెళ్లిపోతే వారి శిక్షణని ఆధారంచేసుకొని తమ ధర్మ-కర్మలు చేస్తు ఉండండి. తమ గురుదేవులు క్షణ-క్షణం తనతోపాటే ఉన్నట్లుగా భావించి పరమేశ్వరుడి భజన చేయండి, గురువుగారు ఇచ్చిన మంత్రముల జపం చేస్తు ఉండండి.

గురువుగారిని మృతుడిగా భావించకండి, ఇదైతే స్థూల శరీరం త్యాగం చేసినారు,ఎలాఐతే వస్త్రములు విడవబడుతాయి. శరీరం అయితే సురక్షితంగా ఉంటుంది. ఈవిధంగా స్థూల శరీర రూపి వస్త్రము త్యాగం చేసినారు. సూక్ష్మ శరీరంతో సతలోకంకు వెళ్లిపోయిరి. అక్కడ అమరత్వంను ప్రాప్తింపచేసుకొనిరి. మీకోసం వేచి చూస్తున్నారు. మీకు వెళ్లవలిసి ఉంది. మరణించకుండా (స్థూల శరీరం త్యాగంచేయకుండా) సత్యలోకానికీ వెళ్లలేము. ఇదైతే శిష్యులు కూడ త్యాగం చేయాలి. తరువాత గురువుగారి శరీరం త్యాగంచేయుట గురించి శోకించకా వారి ద్వారా చెప్పబడిన సాధనా చేయ్యండి మరియు మర్యాదను పాలిస్తూ/పాటిస్తూ తమ జీవనాన్ని సఫలం చేసుకోండి.

గురుదేవులు సతలోకంలో కూర్చుని మిముల్ని చూస్తు ఉంటారు. గురువుగారు సంసారం విడిచి వెళ్లిన తరువాత వేరే గురు రూపంలో కూడ చూడకూడదు, లేదంటే భక్తికీ హాని కలుగుతుంది.

గురుదేవుల ఉపదేశి శిష్యులకీ సహాయం పరమేశ్వరుడు చేస్తాడు. శిష్యుడు గురుదేవులు ఇచ్చిన నామజపం మరియు దాన-ధర్మం చేయుటలో కూడ అలసత్వం వహించకూడదు.

ఎలాఐతే సూర్యుడు దూరం ఆకాశంనుండి అందరికీ ఉష్ణంను మరియు ప్రకాశంను ప్రధానం చేస్తాడు, అందకీ తనతోపాటు కనబడుతాడు. ఈవిధంగానే గురుగారు ఎక్కడ కూర్చుండి ఉండిన, అక్కడినుండే తమ భక్తులపై కృపని చూపుతారు. గురువుగారిని సమీపంగా మరియు ద్రష్టాగా తెలుసుకొని అన్ని విషయ-వికారములనీ చేయటలో సిగ్గుపడి విసర్జించండి.

ధర్మ బోధ్ పేజి **183** యొక్క సారాంశము:-

కబీర్, కేతే జనకాదిక్ గృహి జో నిజ్ ధర్మ ప్రమీన్ ।
పాయో శుభగతి అప్ హి ఔరనహు మతి దిన్ ॥

భావార్థము:- రాజా జనకుడులాంటి గృహస్థుడు తన ధర్మపు విద్వానులుగా ఉండిరి అనగా మానవ కర్మల జ్ఞానిగా ఉండిరి. ఆ కారణంచే స్వయం కూడ శుభగతిని ప్రాప్తించుకొనిరి అనగా స్వర్గంను పొందిరి మరియు వేరేవారికీ కూడ స్వర్గ ప్రాప్తి మార్గమును చెప్పిరి.

కబీర్, హరి కే హేత్ న దేత్, ధన్ దేత్ కుమార్గ మాంహి ।
ఐసే అన్యాయి అధమ్, బాందే యమపూర్ జాంహి ॥

భావార్థము:- ఏ వ్యక్తి ధర్మం చేయరో మరియు డబ్బులని తప్పుగా ఉపయోగిస్తారు,

మద్యం సేవించుట, మాంసం తింటారు, ధూమపానం చేస్తారు లేదా వ్యర్థమైన చూపించుకొనుటలో ఖర్చు చేస్తారు, ఇలాంటి అన్యాయి నీచుడు యమలోకం అనగా నరకలోకంలోకి బంధించబడి తీసుకుపోబడుతారు.

## "భక్తుడి వ్యహారం ఎలా ఉండాలి?"

నిజధన్ కే భాగి జేతే సగే బన్ధు పరివార్ । జైసా జాకో భాగ్ హై దిజై ధర్మ సమ్భార్ ॥

**భావార్థము:–** పరమేశ్వర్ కబీర్‌గారు చెప్పినారు ఏమనంటే సంపద యొక్క ఎన్ని భాగములు ఉండినా, ఎందరికైనా చట్టరీత్యా అధికారం ఉన్నా, వారి పూర్తి-పూర్తి భాగం ఇవ్వాలి. తమ ధర్మ-కర్మలని ధ్యానంలో ఉంచుకొని అనగా భక్తుడు చేయవలిసినది ఏమిటంటే ఎవరిది ఎంత భాగమైతే ఉంటుందో, పరమాత్మకీ భయపడి మొత్తం పంచి ఇవ్వాలి.

**ధర్మ బోధ్ పేజి 184 యొక్క సారాంశము :–**

కబీర్, ఖాట్ పడై తబ్ ఝఖయి నయనన్ ఆవై నీర్ ।
యతన్ తబ్ కఛు బనై నంహి, తను వ్యాప్ మృత్యు పీర్ ॥

**భావార్థము:–** వృద్ధుడై లేదా రోగియై ఎప్పుడైతే మానవుడు మంచంపై పడి ఉంటాడు మరియు కళ్లనుండి కన్నీరు కారుతు ఉంటుంది, ఆ సమయంలో ఏ రక్షణ జరుగలేదు, మృత్యువు సమయంలో అగు పీడ అవుతు ఉంటుంది. అంటారు ఏమనంటే ఎవరైతే భక్తి చేయరో, వారి అంతిమ సమయం మహాకష్టదాయకముగా ఉంటుంది. వారి ప్రాణం సరళంగా బయటకు రాదు, అతనికి ఎంత పీడ/ఇబ్బంది/నొప్పి అవుతుందంటే ఒక లక్ష తేల్లు కుట్టినట్టు. ఆ సమయంలో యమదూతలు అతడి మెడని నొక్కుతారు. వ్యక్తి మాట్లాడలేదు, పూర్తి శ్వాసా తీసుకోలేదు. కేవలం కళ్లనుండి కన్నీరు కారుచు ఉంటుంది. ఇందువలన భక్తి మరియు శుభ కర్మలు ఏవైతే పైన చెప్పబడినవో, మానవుడు తప్పకుండా చేయాల్సి ఉంటుంది.

కబీర్, దేఖే యమ్ దూతన్ కో, ఇత్ ఉత్ జీవ్ లుకాయ్ ।
మహా భయంకర్ భేష్ లఖీ, భయభీత్ హెూ జాయ్ ॥

**భావార్థము:–** యమ దూతలది భయంకర రూపం ఉంటుంది. మృత్యువు సమయంలో యమదూతలు ఆ ధర్మ మరియు భక్తిహీన వ్యక్తికే కనిపిస్తుంటారు. వారిని చూసి భయస్థుడై ఆ ప్రాణి శరీరంలోనే అటు-ఇటు దాగుఉండాలని ప్రయత్నం చేస్తాడు.

కబీర్, భక్తి దాన్ కియా నంహి, అబ్ రహా కాస్ కీ ఓట్ ।
మార్ పీట్ ప్రాణ్ నికాలంహీ, జమ్ తోడేంగే హెూర్ ॥

**భావార్థము:–** గురువు చేసుకోలేదు, భక్తి మరియు దాన-ధర్మము చేయలేదు, ఇక ఎవరి ఖాతాలో రక్షించబడుతావు? యమదూతలు తన్ని-కోట్లాడి ప్రాణంను తీస్తాయి మరియు విచారం చేయకుండానే దెబ్బలు కొడుతారు అనగా నిర్దయులై కొట్టి-కొట్టి నీ పెదవులు పగులకొడుతారు. పెదవులు పగలకొట్టుట, నిర్ధయతో దండించుట అనగా దయలేకుండ కొడుతారు.

**ధర్మ బోధ్ పేజి 185-186 పైన సామాన్య జ్ఞానము ఉంది.**

కబీర్, మాన్ అపమాన్ సమ్ కర్ జానై, తజై జగత్ కీ ఆశ్ ।
చాహ్ రహిత్ సంస్య రహిత్, హర్ష శోక్ నంహి తాస్ ॥

**భావార్థము:–** భక్తుడిని ఎవరైన అవమానించినా, అటువైపు ధ్యానం ఉంచకండి. అతడి బుద్ధిపై దయను చూపండి మరియు ఎవరైతే గౌరవిస్తారో, అతడిపై కూడ ధ్యానం ఉంచకండి

అనగా ఎవరి గౌరవానికీ వశమై తన ధర్మాన్ని చెడగోట్టుకోకూడదు. హాని-లాభము పరమాత్మ ప్రసాదముగా తెలుకుకొని సంతోషంగా ఉండండి.

కబీర్, మార్గ చలై అంధో గతి, చార్ హాథ్ మాంహి దేఖ్ ।
పర్ తరియా పర్ ధన్ నా చాహై సమఝ్ ధర్మ కే లేఖ్ ॥

భావార్థము:- భక్తులు మార్గముపై నడుస్తున్నపుడు కింద చూసి నడవండి. భక్తుడి దృష్టి నడుస్తున్న సమయంలో నాలుగు చేతులు అనగా **6** ఫిట్‌ల దూరం ముందు ఉండవలేను. ధర్మ-కర్మ యొక్క విచారం చేసి పరస్త్రీ మరియు పరులధనమును చూసి దృష్టిదోషము తెచ్చుకోకూడదు.

కబీర్, పాత్ర కుపాత్ర విచార్ కర్, భిక్షా దాన్ జో లేత్ ।
నీచ్ అకర్మీ సుమ్ కా, దాన్ మహా దు:ఖ దేత్ ॥

భావార్థము: సంత్ అనగా గురువుకు తన శిష్యులనుండి కాకుండా వేరేవారినుండి దానం-భిక్షా తీసుకోకూడదు. చెడుకర్మలుచేసే(కుకర్మి) మరియు అధర్మి అనగా అధర్మల ధనం చాలా దు:ఖదాయకమైనది.

పేజి **188** పైనకల సామాన్య జ్ఞానము.

ధర్మ బోధ్ పేజి **189**పై :-

కబీర్, ఇన్ద్రి తత్వ ప్రకృతి సే, ఆత్మ జాన్ పార్ ।
జాప్ ఎక్ పల్ నంహి ఛుటై, టూట్ న పావై తార్ ॥

భావార్థము:- ఆత్మని ఐదు తత్వాలకంటే భిన్నముగా భావించండి. శరీరం ఆత్మా కాదు. నిరంతరం సతనామం యొక్క జపం చేయ్యండి.

కబీర్, జబ్ జప్ కరి కే థక్ గయే, హరి యశ్ గావే సంత్ ।
కై జిన్ ధర్మ పురాణ్ పఢే, ఐసో ధర్మ సిద్ధాంత్ ॥

భావార్థము: ఒకవేళ భక్తుడు జపం చేస్తు-చేస్తు అలసిపోతే, పరమాత్మా మహిమ యొక్క వాణిని చదవండి, ఒకవేళ గుర్తుకుంటే పాడడండి లేదా తమ ధర్మ పుస్తకములని చదవండి, ఇది ధార్మిక సిద్ధాంతము.

ధర్మ బోధ్ పేజి **190** యొక్క సారాంశము :-

కబీర్, జ్ఞాని రోగి యథార్థి జిజ్ఞాసు యే చార్ ।
సో సబ్ హి హరి ధ్యావతే జ్ఞాని ఉతరే పార్ ॥

భావార్థము: పరమాత్మా భక్తి నాలుగు రకాలైన వ్యక్తులు చేస్తారు :-

**1.** జ్ఞాని :- జ్ఞాని విశ్వాసం అయిపోతుంది ఏమనంటే మానవ జీవనం కేవలం పరమాత్మా యొక్క భక్తి చేసి జీవుడి కళ్యాణం చేయుటకు ప్రాప్తించబడినదని. వారికి ఇది కూడ తెలిసి ఉంటుంది ఏమనంటే కేవలం ఒక్క పూర్ణ పరమాత్మా యొక్క భక్తితోనే మోక్షం అవుతుంది, వేరే దేవి-దేవతల భక్తి వలన జనన-మరణ బాధలు తప్పవని. పూర్ణ సతగురువు ద్వారా దీక్ష తీసుకుంటేనే పని అవుతుంది. ఇందువలనే జ్ఞాన భక్తులు దాటివేయబడుతారు.

**2.** అర్థార్థి :- ఎవరైతే ధన లాభం కోసమే భక్తి చేస్తారు.

**3.** ఆర్త అనగా సంకటములో ఉన్నవారు :- కేవలం తమ సంకటములని నాశనం/ తొలిగించుకోవడానికి భక్తి చేస్తారు.

**4.** జిజ్ఞాసులు :- జిజ్ఞాసులు పరమాత్మ యొక్క జ్ఞానమును అసంపూర్తిగా అర్థముచేసుకుంటారు మరియు వక్తాగా మారి మహిమ(పేరు-కీర్తి) అను ఆకలిలో జీవనాన్ని నాశనం

చేసుకుంటారు. ఈ ప్రమాణమే గీతా అధ్యాయం 7 శ్లోకం 16-17లోను ఉంది.

ధర్మ బోధ్ పేజి 191 యొక్క సారాంశము :-

కబీర్, క్షమా సమాన్ న తప్, సుఖ్ నంహి సంతోష్ సమాన్ ।
తృష్ణా సమాన్ నంహి బ్యాధి కోయి, ధర్మ న దయా సమాన్ ॥

భావార్థము: పరమేశ్వర్ కబీర్‌గారు చెప్పినారు ఏమనంటే క్షమించుట చాలా పెద్ద తపస్సు. దీనికి సమానమైన తపము లేదు. సంతోషంకు మించి సుఖము లేదు. ఎదైనా వస్తువుని పొందాలి అను కోరికకి సమానంగా ఏ ఆపదలేదు మరియు దయకి సమానమైన ధర్మము లేదు.

కబీర్, యోగ్ (భక్తి) కే అంగ్ పాంచ్ హై, సంయమ్ మనన్ ఎకాన్త ।
విషయ్ త్యాగ్ నామ్ రటన్, హెూయే మోక్ష నిశ్చిన్త ॥

భావార్థము: భక్తి యొక్క నాలుగు ముఖ్యమైన నియమాలు కలవు. సంయమనం అనగా ప్రతిఒక్క కార్యములో సంయమనం పాటించాలి. ధనంను జమచేయుటలో, మాట్లాడుటలో, తినుడు-తాగుటలో, విషయ భోగములలో సంయమనంను ఉంచండి అనగా భక్తుడు తక్కువగా మాట్లాడవలెను, విషయ వికారములని త్యాగం చేయవలెను. పరమాత్మా భజనం మరియు పరమాత్మా యొక్క వాణి ప్రవచనాల్ని మననంచేయుట తప్పనిసరి. ఇలా సాధన మరియు మర్యాద పాలన చేయడంవలన మోక్షం నిశ్చింతగా ప్రాప్తించబడుతుంది.

పూర్ణ పరమాత్మా భక్తుడి ఆయువు కూడ పెంచుతాడు :-

ఋగ్వేద మండలం 10 సూక్తం 161 మంత్రం 2లో చెప్పబడినది ఏమిటంటే పూర్ణ ప్రభు తన భక్తుల రోగములని సమాప్తం చేస్తాడు. ఒకవేళ రోగి యొక్క ఆయువు శేషం లేకపోయినా, అతను మృత్యుదేవతా దగ్గరకు వెళ్లె స్థితిలో ఉన్నా కూడ పరమాత్మా అతడి స్వస్థపరిచి(ఆరోగ్యంఇచ్చి) నూరు సంవత్సరాల వరకు జీవనాన్ని ప్రసాదిస్తారు. అతడి ఆయువును వృద్ధి చేస్తాడు/పెంచుతాడు. చదవండి "కబీర్ సాగర్" అధ్యాయం "గరుడ భోధ్" నుండి ప్రమాణం :-

## అధ్యాయం "గరుడ బోధ్" యొక్క సారాంశము

కబీర్‌సాగర్‌లో 11వ అధ్యాయం "గరుడ బోధ్" పేజి 65(625) పై ఉంది :-

పరమేశ్వర్ కబీర్‌గారు ధర్మదాస్‌గారికి చెప్పినారు ఏమనంటే నేను విష్ణువుగారి వాహనమైన పక్షిరాజైన గరుడుగారికి ఉపదేశమును ఇచ్చితిని, అతడికి సృష్టి రచనా వినిపించితిని. అమరలోకపు కథ సత్యపురుషుడి మహిమా విని గరుడు ఆశ్చర్యచకీతుడైనాడు. తన చెవులపై విశ్వాసం చేయకూండినాడు. లో-లోపలే మనస్సులో విచారం చేయుచుండిరి ఏమనంటే నేను నేడు ఇదేమి వినుచుంటిని? నేను ఎదైన కళ చూస్తలేనుకదా. నేను వేరే దేశానికైతే వెళ్లలేదుకదా. ఏ దేశం మరియు పరమాత్మ గురించి నేను విన్నానో, అది చలనచిత్రంలాగా నా ఎదుట నడుచుచున్నది. ఎప్పుడైతే గరుడదేవుడు ఈ ఆలోచనల్లో మునిగిఉండిరో, అప్పుడు నేను అన్నాను, హే పక్షిరాజ్! నా మాటలనీ మీరు అబద్ధం అనుకుంటున్నారా? నిశబ్దంగా అయిపోయారు. ప్రశ్నించండి, ఒకవేళ ఏదైన సందేహం ఉంటే సమాధానం చేయించుకోండి. ఒకవేళ మీకు నా వాణిచే దు:ఖం కలిగితే క్షమించండి. నా వచనాలు విని గరుడి కళ్లు కనీళ్లతో నిండుకున్నవి మరియు అనినాడు హే దేవ్! మీరు ఎవరు? మీ ఉద్దేశ్యము ఏమిటి? ఇంత చేదైన నిజమును చెప్పినారు, అది అరగడం/ఆకలింపు లేదు/ మిగుండుపడడం లేదు. ఏదైతే మీరు అమరలోకంలో అమర పరమేశ్వరులు చెప్పినారో, ఒకవేళ ఇది సత్యము అయితే మమ్ముల్ని మోసంలో ఉంచినారు. ఒకవేళ ఈ మాట అసత్యము అయితే మీరు నిందించుటకు

ప్రాతులైతారు, అపరాధులు. ఒకవేళ సత్యమైతే గరుడు మీ ప్రత్యేకమైన దాసుడే. పరమేశ్వర్ కబీర్‌గారు ధర్మదాస్‌గారికి చెప్పినారు ఏమనంటే నేను అన్నాను, హే గరుడదేవ్! ఏ సందేహం మీకు కలిగినదో, ఇది సహజమైనది, కానీ మీరు సంయమనంతో కార్యము చేసితిరి. ఇది మీ గొప్పతనమే. కానీ ఎద్దైతే మీకు అమరపురుషుడు మరియు సత్యలోకం యొక్క సమాచారం ఇస్తున్నానో, అది పరమ సత్యము. నా పేరు కబీర్. నేను అట్టి అమరలోకం యొక్క నివాసిని. మిమ్ముల్ని కాల్ బ్రహ్మ భ్రమితుడుగా చేసి ఉంచినాడు. ఈ జ్ఞానము బ్రహ్మ, విష్ణు మరియు శివులకీ కూడ లేదు. మీరు ఆలోచన చేయండి గరుడదేవ్! జీవుడి జన్మ అవుతుంది. ఆనందంతో ఉండనారంభిస్తాడు. కుటుంబం విస్తరిస్తుంది. దాని పాలన-పోషణలో సంసారపు ఆచారవ్యవహారాంలను నిర్వహిస్తు వృద్ధుడౌతాడు. ఏ కుటుంబంను చూసి-చూసి తనని ధన్యుడిగా భావిస్తాడు. అదే కుటుంబంను త్యాగంచేసి సంసారంను విడిచి బలవంతముగా వెళ్లవలిసి ఉంటుంది. స్వయం కూడ ఏడుస్తున్నాడు, అంతిమ శ్వాసలు లెక్కబెడుచున్నాడు. కుటుంబం దు:ఖముగా ఉంది. ఇది ఏమి రీతి/విధానం? ఇది సరియైనదేనా? గరుడదేవ అనిరి, హే కబీర్‌దేవ్! ఇద్దైతే సంసారం యొక్క విధానమే. జన్మించాడు అంటే మరణం ఉన్నట్లే. పరమేశ్వరులు అడిగిరి ఏమనంటే ఎవరైనా చావాలి అని అనుకుంటారా? ఎవ్వరైన ముసలితనంను ఇష్టపడుతారా? గరుడదేవుల సమాధానం= ఇష్టపడరు. పరమేశ్వర్ కబీర్‌గారు అనిరి ఏమనంటే ఒకవేళ ఇలా జరిగితే వృద్ధావస్థ లేకుంటే, మృత్యువు కూడ ఉండకుంటే ఎలా అనిపిస్తుంది? గరుడ దేవులు అనిరి ఏమనంటే చెప్పేది ఏముంది, ఇలా అయితే ఆనందమే ఆనందం అవుతుంది కానీ ఇద్దైతే స్వప్నంలోని విచారంలా ఉంటుంది. హే ధర్మదాస్! నేను అనినాను వేదాలు మరియు పురాణాల్ని మీరు ఏమిగా భావిస్తారు, సత్యమైనవా లేక అసత్యమా? గరుడదేవులు అనిరి, పరమ సత్యము.

దేవి పురాణం మూడవ స్కంధంలో స్వయం విష్ణువు అనినారు హే మాతా! మీరు శుద్ధ స్వరూపురాలవు. ఈ సంపారమంతయు మీనుండియే ఉద్భవించుచున్నది. నేను బ్రాహ్మ మరియు శంకరులము మీ కృపతోనే విధ్యామానమై ఉంటిమి. మాద్దైతే ఆవిర్భావము(జన్మ) మరియు తిరోభావము(మృత్యువు) అవుతూ ఉంటుంది.

పరమేశ్వర్ కబీర్‌గారి ముఖ కమలంనుండి ఇలాంటి సత్య ప్రమాణం (సరియైన ప్రమాణం) విని గరుడదేవుడు చరణాలలో పడిపోయిరి. తన భాగ్యంను సరిచేసుకొని మరియు అనిరి ఏమనంటే ఏ దేవుడు సృష్టిరచనా, బ్రహ్మ-విష్ణువు-మహేశుడు మరియు దుర్గాదేవి మరియు నిరంజనుడి వరకుకల ఉత్పత్తిని తెలిసినవారో, ఆయనే రచనాకర్తా పరమేశ్వరులు. నేటివరకు ఎవరు కూడ ఇలాంటి జ్ఞానమును చెప్పలేదు. ఒకవేళ ఏద్దైన జీవుడికి తెలిసి ఉంటే, కావాలంటే అతడు ఋషి-మహర్షి కూడ అయిన తప్పకుండా కథ ప్రసంగం చేసేవాడు. నేను పెద్ద-పెద్ద మండలేశ్వరుల ప్రవచనాలు విని ఉంటిని. ఎవరివద్దను ఈ జ్ఞానము లేదు. వీరికి వేదాలు మరియు గీతా యొక్క జ్ఞానముకూడ లేదు. మీరు మిమ్ముల్ని (స్వయంను) దాచుకొని ఉన్నారు. నేను మిమ్ముల్ని గుర్తుపట్టినాను. కృపతో నన్ను శరణులోకి తీసుకోండి పరమేశ్వరులు.

పరమేశ్వర్ కబీర్‌గారు గరుడదేవులతో అనిరి ఏమనంటే మొదట మీరు మీ స్వామి శ్రీ విష్ణువుగారితో ఆజ్ఞనను తీసుకోండి ఏమనంటే నేను నా కళ్యాణం చేయించుకోవాలని అనుకుంటున్నాను. ఒక గొప్ప సంత్ నాకు లభించినారు. నేను వారి జ్ఞానమును విని ఉన్నాను. ఒకవేళ మీరు ఆజ్ఞని ఇస్తే నేను నా కళ్యాణం చేయించుకుంటాను. నేను దాసుడని పనివాడను, మీరు నా యజమానులు. మేము అన్ని సమయాలు ఒకటిగా ఉండాలి. ఒకవేళ నేను రహస్యముగా

దీక్ష తీసుకుంటే మీకు దు:ఖం అవగలదు. గరుడు ఇలానే చేసినాడు. విష్ణువుగారికి విషయమంతా చెప్పిరి. శ్రీ విష్ణువుగారు అనిరి నేను మిమ్ముల్ని వద్దని అనను, మీరు స్వతంత్రులు. మీరు మంచియే చేశారు, సత్యమును చెప్పినారు. నాకు ఎలాంటి అభ్యంతరం లేదు.

హే ధర్మదాస్! నేను గరుడికి ప్రథమ మంత్రం దీక్ష ఐదు నామంలది (కమలములను వికసింపచేయు ప్రతిఒక్క దేవ సాధన నామములు) ఇచ్చితిని. గరుడదేవులు అనిరి హే గురుదేవ్! ఈ మంత్రములైతే ఈ దేవతలవే. అమరపురుషుడి మంత్రము అయితే లేదు. పరమేశ్వర్ కబీర్‌గారు అనిరి ఇవి వీరి పూజ యొక్క మంత్రములు కావు. ఇవి ఈ దేవతలను మన అనుకూలంగా చేసుకొని వీరి వలనుండి విడిపించుకొను తాళపుచేవులు. వీరి వశీకరణ మంత్రములు. ఎలాఐతే బర్రెల్ని ఆకర్షించుటకు ఒకవేళ వాటిని బర్రె-బర్రె అని పిలిస్తే అది పిలిచేవారి వైపు చూడ్దంకూడ చూడదు. ఎప్పుడైతే దాని వశీకరణ నామంతో పిలుస్తామో, అంటే హౌ-హౌ అని, తక్షణమే ప్రభావంతో క్రియాశీలమౌతుంది. పిలిచేవారి వైపు పరుగెత్తుకుంటూ వస్తుంది. పిలిచే వ్యక్తి దానిచే తన బర్రెకు గర్భధారణ చేయిస్తాడు. ఈవిధంగా మీరు ఒకవేళ శ్రీ విష్ణువుగారి వేరే ఏదైన నామ జపం చేస్తుఉండినా, వారు ధ్యానం ఇవ్వరు. ఎప్పుడైతే మీరు ఈ మంత్రం యొక్క జపం చేస్తారో విష్ణుదేవులు తక్షణమే ప్రభావితమై సాధకుడి సహాయత చేస్తారు. ఈ దేవతలు మూడు లోకాల(పృథ్వి, స్వర్గం మరియు పాతాళలోకం) యొక్క ప్రధానమైన దేవతలు. వీరు కేవలం సంస్కార కర్మం రాసినదే ఇవ్వగలరు. ఈ మంత్ర జపంతో మన పుణ్యములు అధికం మరియు భక్తి ధనము అధికముగా సంగ్రహితమ(జమ)వుతుంది. దాని ప్రతిఫలముగా ఈ దేవతలు సాధకుడి సహాయం చేస్తాయి. ఈవిధంగా వీరి సాధన మరియు పూజ యందు భేదమును గ్రహించాలి. ఎలాఅంటే మనకీ మామిడి పళ్లు తినాలి అంటే మొదట శ్రమ, పరిశ్రమ, ఉద్యోగం చేయాలి, ధనం లభిస్తే మామిడి పండ్లు తినడానికీ దొరుకుతాయి. ఉద్యోగం పూజ అవదు. ఆ సమయంలో మన పూజ మామిడి పండు అవుతుంది. పూజ్య ప్రాప్తికోసం చేయబడిన ప్రయత్నమే ఉద్యోగం. ఈవిధంగా మన పూజ్యులు కబీర్ పరమేశ్వరులున్నారు మరియు అమర లోకం ఉంది. దానికోసం మనము శ్రీ బ్రహ్మ, శ్రీ విష్ణువు, శ్రీ శివుడు, శ్రీ గణేశుడు మరియు శ్రీ దుర్గాగారి పరిశ్రమ చేస్తాము, సాధన చేస్తాము. పూజ పరమేశ్వరులదే చేస్తాము. గరుడుగారు చాలా ప్రసన్నులైరి మరియు ఈ అమృత జ్ఞాన చర్చా నిమిత్తం శ్రీ బ్రహ్మగారిని కలిసిరి. వారికి చెప్పిరి ఏమనంటే నేను ఒక మహర్షి ద్వారా అద్భుత జ్ఞానమును వినినాను. నాకు వారి జ్ఞానము సత్యమనిపించింది. వారు చెప్పినారు ఏమిటంటే మీరు(బ్రహ్మ), విష్ణువు మరియు శివుడు నాశనం కలవారని, పూర్ణులు కారని. మీరు కేవలం భాగ్యంలో రాసి ఉన్నదే ఇవ్వగలరు. మీరు ఎవరి ఆయుస్సును వృద్ధి చేయలేరు. మీరు ఎవరి కర్మలు తక్కువ-ఎక్కువ చేయలేరు. పూర్ణ పరమాత్మ వేరే ఉన్నారు, అమరలోకంలో ఉంటారు. ఆయన పాపకర్మలు తొలగించగలరు. ఆయన మృత్యువును ఆపగలరు. ఆయుస్సును పెంచగలరు. ప్రమాణం కూడ వేదాలలో చెప్పబడినది. ఋగ్వేద మండల్ 10 సూక్తం 161 మంత్రం 2లో చెప్పబడినది ఏమనంటే రోగి రోగం పెరిగుతూ ఉంది. అతను మృత్యువుకు ప్రాప్తించబడినాడు. అయినకూడ నేను ఆ భక్తుడిని మృత్యుదేవతా నుండి విడిపించి తీసుకువస్తాను, అతడికి నవజీవనాన్ని ప్రసాదిస్తాను. అతనికి పూర్ణ ఆయువుని జీవించుటకు ఇచ్చేస్తాను.

ఋగ్వేద మండలం **10** సూక్తం **161** మంత్రం **5**లో చెప్పబడినది ఏమిటంటే హే పునర్జన్మ ప్రాప్త ప్రాణి! నీవు నా భక్తి చేస్తు ఉండు. ఒకవేళ నీ కళ్లు(చూపు) కూడ సమాప్త అయిన నీ కళ్లు బాగుచేస్తాను, నిన్ను కలుస్తాను కూడ అనగా నేను నీకు ప్రాప్తిస్తాను కూడ.

బ్రహ్మాగారికి వేదమంత్రములు కంఠస్థముగా ఉండినవి. తక్షణమే అర్థం చేసుకొనిరి, కానీ సంసారలోని లోకవేదానుసారం బ్రహ్మాగారు తనని తాను ప్రజాపితాగా అనగా అందరి ఉత్పత్తికర్తాగా భావించుచుండిరి. వేదాలని కంఠస్థము(గుర్తుంచుకోవడం) చేయడం వేరే విషయం. వేద మంత్రములని అర్థంచేసుకోవడం విశేషమైన జ్ఞానము. పేరు-ప్రఖ్యాతీ వశమై బ్రహ్మాగారు అనిరి ఏమనంటే వేదాల జ్ఞానము నేను కాకుండా విశ్వంలో వేరేవ్వరికి లేదు. ఈ మంత్రముల యొక్క అర్థము తప్పుగా చెప్పినారు. కబీర్ పరమేశ్వరులు ఇలాంటి వ్యక్తుల విషయంలో చెప్పినారు ఏమనంటే :-

కబీర్, జాన్ బుఝ్ సాచ్చి తజైం, కరై ఝుఠ్ సే నేహ్।
తాకి సంగత్ హే ప్రభు, స్వపన్ మేం భి నా దేయ్ ॥

శబ్దార్థం :- కబీర్ పరమేశ్వర్ గారు అనినారు ఏ వ్యక్తియైతే ప్రామాణాన్ని కళ్ళతో చూసి కూడా అసత్యాన్ని ఆధారంగా భావిస్తారో ఆ వ్యక్తులకైతే పరమాత్మ కలలో కూడా దొరకవద్దు. అతను ఎంత దుష్టుడు. అతని తో జ్ఞాన చర్చ చేయ్యడం కూడా వ్యర్థమైనది.

బ్రహ్మాగారు గరుడి వచనాలు విని అతి క్రోధితులైరి మరియు అనిరి ఏమనంటే నీది పక్షిలాంటి బుద్ధి ఉంది. నీకు ఎవరైన ఏదైన చెబితే, ఆ మాటలపైన విశ్వాసం చేసేస్తావు. నీకు నీ సొంత తెలివి లేదు. బ్రహ్మాగారు అదే సమయంలో విష్ణు, మహేశ్, ఇన్ద్ర మరియు అన్ని దేవతలని మరియు ఋషులని పిలిపించిరి. సభ ఏర్పాటు చేసిరి. బ్రహ్మాగారు వారికి సభను ఏర్పాటుచేయు కారణంను చెప్పిరి ఏమనంటే గరుడు నేడు కొత్త విషయం చెప్పుచుండేను ఏమనంటే బ్రహ్మా-విష్ణువు-మహేశులు నాశనం కలవారని. పూర్ణ పరమాత్మా వేరే ఉన్నారని. ఆయన అమరలోకంలో ఉంటారు. మీరు కర్తా కాదని. ఈ విషయం విని శ్రీ విష్ణువుగారు మరియు శ్రీ శివుడు చాలా క్రోధితులైరి మరియు గరుడిని బ్రహ్మా సంబంధికులు దోషము బయటపెట్టి మంచి-చెడు అనేవాడా అని అనిరి. తరువాత అందరూ కలిసి నిర్ణయం తీసుకునిరి ఏమనంటే మాతా(దుర్గా)గారి ద్వారా సత్యమును తెలుసుకుందాము. . అందరూ కలిసి మాతా దగ్గరికీ పోయిరి. ఇదే ప్రశ్న అడిగిరి ఏమనంటే మాకంటే ((బ్రహ్మా, విష్ణు, మరియు శివ) వేరే ప్రభువు ఉన్నారా ఏమిటి? ఏమిటి మేము నాశనం కలవారమా? మాతా రెండు శబ్దాల్లో సమాధానం ఇచ్చింది ఏమనంటే మీకు తప్పుడు భావన(భ్రమ) ఎప్పటినుండి కలిగింది మీరు అవినాశులని మరియు జగత్తు కర్తలని. ఒకవేళ ఇలాఐతే మీరు నా కర్తా (తండ్రి) కూడ అవుతారు, కాకపోతే మీ జన్మ నా గర్భమునుండి అయినది. వాస్తవంలో పరమేశ్వరులు వేరే ఉన్నారు, ఆయనే అవినాశులు. ఆయనే అందరి కర్తా. ఈ మాట విని సభా భంగమైనది, అందరూ వెళ్లిపోయిరి. కానీ బ్రహ్మా, విష్ణువు మరియు శివుల గొంతునుండి ఈ సత్యం మింగుడు పడలేదు. వారు గరుడిని పిలిపించిరి. గరుడు వచ్చి ప్రణామం చేసినాడు. ఆదేశంను తీసుకొని కూర్చుండినాడు. ముగ్గురు దేవతలనిరి, హే పక్షిరాజ్! మీకు ఎలా విశ్వాసం అవుతుంది ఏమనంటే మేమే జగత్తు కర్తలమని? మీకు ఏదనిపిస్తే, ఆ పరీక్ష పెట్టండి. గరుడు లేచి, ఎగురుతూ నా వద్దకు(కబీర్‌గారి వద్దకు) వచ్చిరి మరియు జరిగినదంతా చెప్పిరి. అప్పుడు నేను అన్నాను ఏమనంటే బంగ దేశ(వర్తమానంలోని బంగ్లాదేశం)లో ఒక బ్రహ్మాణుడికి పన్నెండు సంవత్సరాల

కొడుకు ఉండినాడు. అతడి ఆయుస్సు సమాప్త అయ్యేది ఉంది. అతడు కొన్ని రోజుల అతిథి. నేను ఆ బాలుడిని శరణులోకి తీసుకోవడానికి బ్రహ్మ, విష్ణు, శివుడి స్థితిని తెలియజేస్తిని, ఎదైతే గరుడ నీకు చెప్పితిని. ఆ బాలుడు చాలా వివాదములు చేసినాడు మరియు నా జ్ఞానమును అంగీకరించలేదు, అప్పుడు నేను ఆ బాలుడితో అనినాను నీ ఆయువు మూడు రోజులే మిగిలి ఉంది. ఒకవేళ నీ బ్రహ్మ-విష్ణువు-శివుడు సమర్థులైతే నీ రక్షణ చేయించుకో. నేను ఇంతయు చెప్పి అంతార్ధ్యానము అయితిని. బాలకుడు చింతితుడిగా ఉన్నాడు. ఆ బాలకుడిని తీసుకొని దేవతల దగ్గరికి వెళ్లు. వారితో ఏమి అవదు. తరువాత మీరు నాతో ధ్యానంతో మాట్లాడండి. నేను మీకు తరువాత ఏమి చేయాలో, అది చెబుతాను. గరుడగారు ఆ బాలుడిని తీసుకొని బ్రహ్మ-విష్ణువు-శివుడు దగ్గరకు వెళ్లిరి. గరుడు బాలకుడికి తెలియజేసినారు ఏమనంటే మీరు ఆ దేవతలతో అనాలి ఏమనంటే మేము మీ భక్తులము. నా తాత-ముత్తాతలు, తండ్రి మరియు నేను ఎల్లప్పుడు మీ పూజయే చేస్తాము. నా జీవినం రెండురోజులే మిగిలి ఉంది. అసలు నా ఆయస్సు కూడ ఏమిటి? కృపతో నా ఆయుస్సును పెంచండి. బాలుడు ఇదే విన్నవించినాడు ముగ్గురు ప్రయత్నం చేసినారు కానీ వ్యర్థము. తరువాత విచారం చేసినారు ఏమనంటే ధర్మరాజు (న్యాయాధీశుడు) దగ్గరకు వెళ్దాము. అందరి లెక్క ధర్మరాజుగారి వద్దనే ఉంది. వారిచే వృద్ధి చేపిద్దాము. ఈ విచారం చేసి అందరూ ధర్మరాజు దగ్గరికి పోయిరి. వారితో ముగ్గురు దేవతలు అనిరి ఏమనంటే మొదటైతే చెప్పండి ఈ బ్రహ్మణ బాలుడి ఆయువు ఎంత ఉంది? ధర్మరాజు రిజిష్టర్ చూసి చెప్పినారు ఏమనంటే రేపు ఇతడి మృత్యువు అవుతుంది. ముగ్గురు దేవతలు అనిరి ఏమనంటే మీరు ఈ బాలుడి ఆయువుని వృద్ధి చేయండి. ధర్మరాజు అనినాడు, ఇది అసంభవం. ముగ్గురు అనిరి ఏమనంటే మేము మీ దగ్గరికి పదే-పదే రాము, నేడు గౌరవం-అగౌరవం యొక్క ప్రశ్న ఉంది. వచ్చిన మా గౌరవమైనా ఉంచండి. ధర్మరాజు అనిరి ఏమనంటే ఒక క్షణం కూడ పెంచబడదు, క్షణం కూడ తగ్గించబడదు. ఒకవేళ మీరు మీ ఆయుస్సును ఇతనికి ఇచ్చినట్లయితే పెంచగలను. ఇది వినగానే అందరి గాలి తీసివేయబడినది. ఆ సమయంలో అనసాగిరి ఏమనంటే ఇదైతే పరమేశ్వరులే చేయగలుగుతారు. అక్కడి నుండి నడవసాగిరి మరియు గరుడుతో అనిరి ఏమనంటే వేరే సమర్థ శక్తి ఉంటే నీవు ఇతని ఆయువుని పెంచి చూపించు. గరుడు ధ్యానం ద్వారా(టెలిఫోన్(లాగా)ద్వారా) కబీర్‌గారితో సంప్రదించాడు. పరమేశ్వర్ కబీర్‌గారు ధ్యానంద్వారా చెప్పిరి ఏమనంటే మీరు దీనికోసం మానసరోవరం నుండి జలమును తీసుకురండి. అక్కడ ఒక శ్రవణ్ అను పేరుకల భక్తుడు కలుస్తాడు. అతడికి నేను అన్ని తెలియజేశాను, మీరు అమృతమును తీసుకురండి. గరుడుగారు ఎలా ఆజ్ఞ లభించిందో, అలానే చేసిరి. అమృతం తెచ్చి ఆ బాలుడికి త్రాగించిరి. ఆ బాలుడు దగ్గరికి నేను పోయాను. గరుడు ఆ బాలుడికి అన్ని తెలియజేసినాడు అమృతం ఒక నేపము మాత్రమే అని. వీరు స్వయం పరమేశ్వరులే. వీరు జలమును మంత్రించి ఇచ్చియుండిరి. బాలుడా నీవు దీక్ష తీసుకో. ఈ అమృతముచే పదిరోజులు జీవించి ఉండేదవు. బాలకుడు నా నుండి నామదీక్ష తీసుకున్నాడు. ఎప్పుడైతే బాలుడు 15 రోజుల వరకు మరణించలేదు. గరుడు ముగ్గురు బ్రహ్మ-విష్ణువు-శివుడు గారికి చెప్పినారు ఏమనంటే ఆ బాలుడు జీవించి ఉన్నాడు. నా గురువుద్వారా దీక్ష తీసుకొని ఉండినారు. వారు ఆ బాలుడికీ పూర్ణ ఆయుష్షు జీవించు ఆశీర్వాదమును ఇచ్చియున్నారు. బ్రహ్మ-విష్ణువు-శివుడు ముగ్గరును మరల ధర్మరాజు వద్దకు వెళ్లిరి, వారితోపాటు గరుడు కూడ వెళ్లినాడు. ముగ్గురు దేవతలు ధర్మరాజుని అడిగిరి ఏమనంటే ఆ బాలుడు ఏలా జీవితుడిగా ఉండినాడు, అతడు చనిపోవల్సి ఉండేకదా. ధర్మరాజు అతడి ఖాతా

చూడగా అతడి ఆయువు పొడువుగా రాసి ఉండింది. ధర్మరాజు అనినాదు ఏమనంటే ఇదంతా పైనుండే అవుతుంది. ఇదైతే అప్పుడప్పుడు అవుతుంది. ఆ పరమేశ్వరుడి లీలని ఎవరు మాత్రము తెలుసుకోగలుగుతారు? ముగ్గురు ఆశ్చర్యం అయింది, కానీ అభిమానం-కీర్తి కారణంచే ప్రత్యక్షంగా చూసి కూడ సత్యమును అంగీకరించలేదు. తమ అహంభావంను త్యాగము చేయలేదు. గరుడి విశ్వాసం ధృడమైనది.

కబీర్, రాజ్ తజనా సహజ్ హై, సహజ్ త్రియా కా నేహ్ ।
మాన్ బడాయి ఈర్ష్యా, దుర్లభ్ తజనా యేహ్ ॥

**శబ్దార్థం :- ఆధ్యాత్మిక జ్ఞానం లేకపోవడం వల్ల మానవుడికి కొన్ని అసాధ్యమైన చెడు అలవాట్లు చుట్టుమట్టాయి అవి ఎలాంటే మాన్ బడాయి అంటే పదవి మరియు ధనం యొక్క అహంకారం యొక్క కారణం చేతా గౌరవించబడే వ్యాక్తి. ఈ రెండు (గౌరవం యొక్క కారణంగా ఉన్న వర్గం యొక్క వ్యక్తులు అంటే మాన్ బడాయి మరియు ఈర్ష) ఎలాంటి చెడ్డవారంటే వీటి యొక్క అభిమానంలో గుడ్డివారై వీటిని వదిలి పెట్టడు. రాజ్యాన్ని త్యాగం చేయ్యవచ్చు, స్త్రీని త్యాగం చెయ్యవచ్చు కాని ఈ రెండింటిని త్యాగం చయ్యడం కటినమైనది.**

**ఈ గరుడ బోధ్ చివరిలో వాసుకీ నాగ కన్యా ప్రకరణము తప్పుగా రాయబడిఉంది. ఇందులో గరుడిని గురు పదంపై చిత్రీకరించి ఉంచినారు. అది అలా లేదు. ఏదైతే చేసినారో, పరమేశ్వర్ కబీర్‌గారే చేసినారు.**

**"ఇక చదవండి కొన్ని అమృతవాణి గరుడ బోధ్‌నుండి"**

**ధర్మదాస్ వచనాలు**

ధర్మదాస్ బీనతీ కరై, సునహు జగత్ ఆధార్ ।
గరుడ బోధ్ భేద్ సబ్, అబ్ కహో తత్వ విచార్ ॥

**శబ్దార్థం :- ధరమ్‌దాస్ గారు పరమేశ్వర్ కబీర్ గారి నుండి గరుడదేవుని గురించి తెలుసుకోవాల్లన్న ఆశతో నివేదించారు ఏమనంటే హే సంసారం యొక్క ధారణ చేసే పరమాత్మ నాకు గరుడ దేవుని పక్షి యొక్క విషయంలో నిజమైన జ్ఞానాన్ని దయచేసి చూపించు.**

సతగురు వచనాలు (కబీర్ వచనాలు)

ప్రథమ్ గరుడ సోం భైంట్ జబ్ భయఊ । సత్ సాహబ్ మైం బోల్ సునాఊ ॥
ధర్మదాస్ సునో కహు బుఝాయి । జేహి విధి గరుడ కో సమఝాయి ॥

**శబ్దార్థం :- కబీర్ పరమేశ్వర్ గారు ధరమ్‌దాస్ గారికి చెప్పినారు. నేను మొదటి సారి గరుడను కలిసినప్పుడు సత్‌సాహెబ్ అని చెప్పాను. హే! ధరమ్‌దాస్ నేను గరుడకు ఏ విధంగా వివరించానో అదే పద్ధతిని మీకు చెప్తాను.**

గరుడ వచనాలు

సునా వచన్ సత్ సాహబ్ జబహీ । గరుడ ప్రణామ్ కియా తబహీ ॥
శిశ్ నివాయ్ తిన్ పుఛా చాహయే । హెూ తుమ్ కౌన్ కంహా సే ఆయే ॥

**శబ్దార్థం :- ఎప్పుడైతే గరుడ పక్షి సత్‌సాహేబ్ అనే వచనాన్ని విన్నవేంటనే ప్రణామం చేసింది. తల వంచి మీరు ఎవరు? ఎవరు ఎక్కడి నుండి వచ్చారు? అని అడిగింది.**

జ్ఞాని (కబీర్) వచనాలు

కహా కబీర్ హై నామ్ హమారా । తత్వజ్ఞాన్ దేనే ఆయే సంసారా ॥
సత్‌పురుష్ హై కుల్ కా దాతా । హమ్ వాకా సబ్ భేద్ బతాయా ।
d V¥yŽ#ă €j ŪöJyŽ#æ&eHŽÈ>·yŪ+ ¢ Ÿ€²j Ūö

**శబ్దార్థం :- కబీర్ గారు అనినారు నేను గరుడకు నా పేరు కబీర్ అని చెప్పాను. విశ్వమంతటికి తత్వజ్ఞానం అంటే యథార్థ ఆధ్యాత్మిక జ్ఞానం ప్రదర్శించడానికి వచ్చాను. నేను సత్యలోకమునుండి అంటే సనాతనాపరంధామము నుండి నడిచివచ్చాను. కాల్ (యముడు) వల నుండి జీవులను విడిపించడానికి జగంలో ప్రకటితుడైనాను. సత్యపురుషుడు వంశం యొక్క యజమాని. అందరి పోషణ చేసేవారు.అందరి దాతా. దాని యొక్క దాని యొక్క పూర్తి వ్యత్యాసాన్ని మీకుచెప్తాను.**

గరుడ వచనాలు

సూనత్ బచన్ అచమ్భో మానా । సత్య పురుష హై కౌన్ భగవానా ॥
ప్రత్యక్షదేవ శ్రీ విష్ణు కహావై । దశ్ ఔతార్ ధరి ధరి జావై ॥

**శబ్దార్థం :- కబీర్ గారు చెప్పారు ఏమనంటే గరుడా సత్‌సాహేబ్ అనే శబ్దాన్ని వినగానే ఆశ్చార్యపర్చారు. ఈ పరమాత్మ ఎవరు? అని అడిగారు. ఆధ్యాతింమక జ్ఞానం ద్వారా స్పష్టమవుతుంది శ్రీ విష్ణువు పరమాత్మ అని. వారే దశవతారాలు ధరించి భూమిపైకి వచ్చారు.**

జ్ఞాని (కబీర్) వచనాలు

తబ్ హమ్ కహయా సునో గరుడ సుజానా । పరమ పురుష్ హై పురుష్ పురానా ॥ (ఆది కా)
వహ్ కబహు నా మరతా భాయి । వహ్ గర్భ సే దేహ్ ధరతా నాంహి ॥
కోటి మరే విష్ణు భగవానా । క్యా గరుడ తుమ్ నంహి జానా ॥
జాకా జ్ఞాన్ బేద్ బతలాంవై । వేద్ జ్ఞాన్ కోయి సమఝ్ న పాంవై ॥
జిసనే కీన్హా సకల్ విస్తారా । బ్రహ్మ, విష్ణువు, మహాదేవ కా సిరజనహారా ॥
జునీ సంకట్ వహ్ నంహి ఆవే । వహ్ తో సాహెబ్ అక్షయ్ కహావై ॥

**శబ్ధర్థం :- కబీర్ గారు అనినారు, ఓ సజ్జన గరుడా! విను ఈ సత్యపురుషుడు అనగా పరమ పురుషుడు ఆది పరమాత్ముడు అంటే ఎల్లప్పుడువుండే పరామాత్ముడు వారు ఎప్పుడు చనిపోరు మరియు తల్లి గర్భంలోనుండి జన్మించరు. ఓ గరుదా! మీకు తెలియద కోటిసార్లు విష్ణువు మరణించిరి. ఈ పరమ అక్షర పురుషుడి జ్ఞానం వేదాలలో తెల్పబడింది ఎవరైతు అన్ని బ్రహాండాల్ని ఏర్పరిచారో, ఎవరైతు బ్రహ, విష్ణు, మరియు శివుడి ఉత్పత్తి చేసారో, ఆ పరమాత్ముడు ఎనభైనాలుగు లక్షల యోనుల సంకటంలో రారు. వారిని నాశనం లేని వారంటారు.**

గరుడ వచనాలు

రామ రూప ధరి విష్ణువు ఆయా । జిన్ లంకా కా మారా రాయా ॥
పూర్ణ బ్రహ్మ హై విష్ణు అవినాశి । హై బన్ది ఛోడ్ సబ్ సుఖ్ రాశి ॥
తేతిస్ కోటి దేవతన్ కీ బన్ద ఛుడాయి । పూర్ణ ప్రభు హైం రామ్ రాయి ॥

**శబ్ధర్థం :- గరుడ అనినారు, విష్ణువు గారు రాముడి అవతారం ధరించి శ్రీలంఖ యొక్క రాజు రావణుడిని చంపియుండెను. శ్రీవిష్ణువు గారే అవినాశి(నాశనం లేని వారు) పూర్ణబ్రహ్.**

ముప్పైమూడు కోట్లదేవతలను, రాజు రావణుడి యొక్కనేరమునుండి విడిపించాడు. అతనే అన్నిసుఖాలు ఇచ్చు బందీ ఛోడ్. శ్రీరామ రజు పూర్ణపరమాత్మ.

జ్ఞాని (కబీర్) వచనాలు

తుమ్ గరుడ కైసే కహెూ అవినాశి । సత్య పురుష బిన్ కటై నా కాల్ కీ ఫాంసీ ॥
జా దిన్ లంక్ మేం కరి చఢాయి । నాగ్ ఫాంస్ మేం బంధే రఘురాయి ॥
సేనా సహిత్ రామ్ బంధాయి । తబ్ తుమ్ నాగ్ జా మారే భాయి ॥
తబ్ తేరే విష్ణు బన్దన్ సే ఛుటే । యాకు పుజై భాగ్ జాకే ఫుటే ॥
కబీర్ ఐసీ మాయా అటపటి, సబ్ ఘట్ ఆన్ అడి ॥
కిస్-కిస్ కుం సమఝూంఊ, కుఐ భాంగ్ పడి ॥

శబ్దర్థం :-కబీర్ గారు అనినారు ఏమనంటే హే గరుడ దేవా! మీరు విష్ణువు గారిని ఎలా n$H¥ nq>\ sÆ సత్యపురుషుడు లేకుండా కాల్ యొక్క ఉరి అనగా కర్మబంధనము సమాప్తం కాజాలదు. ఓగరుడా! గుర్తుచేసుకో, ఏ సమయములోనైతే శ్రీరామ చంద్రుడు శ్రీలంఖను ఆక్రమించియుండెనొ, యుద్ధం తరువాత శ్రీరాముడు మరియు అతని సైనికులు నాగబందనంలో బందించి యుండెను. వీరే శ్రీరాముడిని మరియు సైనికులందరిని నాగబందనమును తెంచి విముక్తి పరిచియుండెను. అప్పుడే నీ విష్ణువు బందనము నుండి విముక్తుడై ఉండెను. శ్రీ రాముడు మరియు సైనికులకోసం మీరు బందీ చోడ్ అయినారు. ఎవరైతే శ్రీవిష్ణువుని ఇష్టరూపంలో పూజిస్తారో వారి భాగ్యం విరిగిపోయినట్టే అంటే చెడు తలరాత వారు. కబీర్ గారు దు:ఖమైన మనస్సుతో అనినారు కాల్ బ్రహ్మ తన మాయాలంలో అన్ని ప్రాణుల హృదాయాల్లో అజ్ఞానాన్ని నింపాడు. ఎవరెవరికి అర్థం చేయించను ఇదైతే ఎలాంటి సమస్య అంటే ఎవరైన ఒక వ్యక్తి బావి జలంలో ఒక క్వింటాల్ భాంగ్(మత్తు) ను నూరి నీళ్ళలో కలిపినట్టు. ఏ వ్యక్తులైతే ఆ బావిలోని నీటిని తాగుతారో, వారికి కూడా మత్తు ఎక్కుతుంది. ఎంత మంది వ్యక్తులు ఆ మత్తును సేవించి మత్తులో ఉంటారో వారందరి మాటా తడబడుతుంది, అస్పష్టంగా ఉంటుంది. ఇదే దశ కాల్ బ్రహ్ ద్వారా బ్రహింపపర్చిన ప్రాణులది. వారందరు ఇదే అంటారు ఇదే అంటారు ఏమనంటే శ్రీవిష్ణువు మరియు శ్రీ శివుడు, మరియు శ్రీ బ్రహ్మ అవినాశి ప్రభువు. అందరి ఉత్పత్తి స్థితి మరియు సంహరించువారు ఈ ముగ్గురిని మించి ఏ పరమాత్మ లేరు.

గరుడ వచనాలు

జ్ఞాని గరుడ హై దాస్ తుమ్హారా । తుమ్ బిన్ నహి జీవ్ నిస్తారా ॥
ఇతనా కహ్ గరుడ చరణ లిపటాయా । శరణ లేంవో అవిగత్ రాయా ॥
కబహు నా ఛోందు తుమ్హారా శరణా । తుమ్ సాహబ్ హెూ తారణ్ తరణా ॥
పత్థర్ బుద్ధి పర్ పడే హై జ్ఞాని । హెూ తుమ్ పూర్ణ బ్రహ్మ లియా హమ్ జానీ ॥

శబ్దార్థం :- గరుడ గారు కబీర్ గారితో అనినారు ఓ విధ్వాంసుడా కబీర్ గారు! నేను గరుడ మీ యొక్క బానిసను. మీరు లేకుండా జీవుల యొక్క కళ్యాణము సంభవము కాదు. కబీర్ గారు ధర్మదాస్ గారికి చెప్పినారు ఏమనంటే ఈ మాటలను చెప్పి గరుడ నా చరణాలను హత్తుకుంది. మరియు అనినారు, ఓ పరమేశ్వర్! నన్ను శరణులోకి తీసుకోండి. నేను కూడా మీ శరణు వదలను. మీరే వాస్తావంగా తరణ-తరణ అంటే పూర్ణమోక్షం చేసే వారు. ఓ జ్ఞాని కబీర్ గారు! మేము జీవుల యొక్క బుద్ధి పై అజ్ఞానం యొక్క బండలు పడ్డాయి. ఇప్పుడు నాకు జ్ఞానమైనది.

ఏమనంటే మీరే పూర్ణబ్రహ్మ.

జ్ఞాని (కబీర్) వచనాలు

తబ్ హమ్ గరుడ కుం పాంచ్ నామ్ సునాయా । తబ్ వాకుం సంశయ్ ఆయా ॥
యహ్ తో పూజా దేవతన్ కీ దాతా । యా సే కైసే మోక్ష విధాతా ॥
తుమతో కహెూ దుసరా అవినాశి । వా సే కటే కాల్ కీ ఫాంసీ ॥
నాయబ్ సే కైసే సాహేబ్ దరహీ । కైసే మైం భవసాగర్ తిరహీ ॥

**శబ్దార్థం :- కబీర్ పరమేశ్వర్ గారు ధర్మ దాస్ గారికి చెప్పరు ఏమనంటే గరుడ ప్రార్తన పై నేను గరుడకు ఐదు నామాల ధీక్ష ఇచ్చాను. అవి శరీరంలో ఉన్న కమలాల్లో ప్రకటితులైన దేవతలు మరుయు దుర్గ దేవి యొక్క సాధన. అప్పుడు గరుడకు అనుమానం వచ్చింది ఏమనంటే ఓ ప్రభు! మీరైతే ఈ మంత్రాలు దేవతల యొక్క పూజ కోసం ఇచ్చిరి. మీరైతే చెప్పారు ఏమనటే వీరికన్న వేరే వాస్తవ అవినాశి సత్యపురుషుడని, వారు కాల్ బందనాన్ని తెంపుతారని. ఈ దేవతల యొక్క పూజతో ఎలా పూర్ణ మోక్షం అవగలదు? వీరైతే నయాబ్ చిన్న దేవుళ్ళు కదా. వీరి యజమాని కాల్ ప్రభువు కదా. నయాబ్ అంటే చిన్న దేవతల నుండి మజమాని కాల్ ఎలా భయపడగలరు. అంటే ఈ దేవతల యొక్క భక్తి తో కాల్ యొక్క వల నుండి ఎలా విముక్తి పొందుతాడు.**

జ్ఞాని (కబీర్) వచనాలు

సాధనా కో పూజా మత్ జానో । సాధనా కుం మజదూరి మానో ॥
జో కోఉ ఆమ్ర ఫల్ ఖానో చాహై । పహలే బహుతే మేహనత్ కరావై ॥
ధన్ హెూవై ఫల్ ఆమ్ర ఖావై । ఆమ్ర ఫల్ ఇష్ట కహావై ॥
పూజా ఇష్ట పూజ్య కీ కహిఏ । ఐసే మేహనత్ సాధనా లహియే ॥
యహ్ సున్ గరుడ భయో ఆనన్దా । సంశయ్ సుల్ కియో నికన్దా ॥

**భావార్థము:- పరమేశ్వర్ కబీర్‌గారుతో గరుడదేవుడు అనిరి ఏమనంటే హే పరమేశ్వర్! మీరైతే ఈ దేవతల నామ మంత్రములే ఇచ్చితిరి. ఇది వీరి పూజ. మీరు చెప్పినారు ఏమనంటే వీరైతే కేవలం 16 కలా యుక్త ప్రభువులని. కాల్ ఒక వెయ్యి కలా యుక్త ప్రభువులని. పూర్ణ బ్రహ్మ అసంఖ్య కలా పరమేశ్వరులని. మీరు సృష్టిరచనాలో ఇదికూడ చెప్పినారు ఏమనంటే కాల్ మిమ్మల్ని ఆపి ఉంచినాడని. కాల్ బ్రహ్మ ఆధీనంలో ముగ్గురు దేవతలు బ్రహ్మా, విష్ణు, శివుడు ఉంటారు. హే పరమేశ్వర్! నాయబ్ (ఉప అనగా చిన్న)కీ సాహెబ్ ఎలా భయపడుతాడు? అనగా బ్రహ్మా, విష్ణు, శివుడు అయితే కేవలం కాల్ బ్రహ్మకు నాయబ్(అధికారులు)లు అవుతారు. ఎలాఅంటే నాయబ్ తహసీల్దార్ అనగ చిన్న తహసీల్దార్ అవుతాడు. చిన్నవాడికీ పెద్దవాడు ఏలా భయపడుతాడు? భావార్థము ఏమిటంటే వీరంతా కాల్ బ్రహ్మ యొక్క నాయబ్‌లు. మీరు వీరి భక్తి చెప్పినారు, వీరి మంత్ర జపం ఇచ్చినారు. ఈ నాయబ్‌లు తన సాహెబ్ (కాల్ బ్రహ్మ) నుండి మమ్ముల్ని ఏలా విడిపించగలుగుతారు? అప్పుడు పరమేశ్వర్ కబీరులు పూజా మరియు సాధనయందు భేదమును వివరించినారు ఏమనంటే ఒకవేళ ఎరికైన మామిడి పండు తినాలని కోరిక అయితే మామిడి ఫలము అతనికి పూజ్యమైనది. ఆ పూజ్య వస్తువు ప్రాప్తించుకొనుటకు చేయబడు ప్రయత్నమే సాధనా అనబడుతుంది. ధనం సంపాదించడానికి పరిశ్రమ చేయవల్సి ఉంటుంది. ఆ ధనంతో మామిడి పండు కొనుక్కొని తినడం జరుగుతుంది. ఈవిధంగానే పూర్ణ పరమాత్మా మన ఇష్ట దేవుడు అనగా పూజ్య దేవుడు. దేవతల**

జపము అనునది పరిశ్రమగా భావించండి. ఏదైతే నామ జపం యొక్క సంపాదన రూపి భక్తి ధనము
\ _ďŸ<Ą<"" " ¿±ýÙ̧ VŸÿËe~ýđ¾TDeTÅŸýÊTq , wŸ¼q>±| ŸÈ«<êÚT¿£s¥êÚ"
ţþÍ| ¾#ãÅ{ ²eTL ‡ eÖ³ $" >sÁ&ƒ>±sÁnÜ ¢ďqTýÊeT]j ãT>TsÁeÚ| ŸsÁ>TsÁe>T
kÍ¿£Œ Å£&ƒ\ _óº +~ @eTq+f ñ| ŸsÁ>TsÁeÚ ñd¥<Û²Ydeÿ Ö<óq+ #jû ãT>\ sÁeT]j ãT
B¿£ŒTţþÍ| ¾#ãţ=" ] . >sÁ&ƒ ţÔÛ j ãT>+ýËXø Á TýË¿ìr dŸ¿=" –+&] . I $wŸÚy V²Ÿq+
n e&ƒ#ÛáeT]j ãT| ¥û| ¥ûy ] eTV²áTqT$q&ƒ#ÛáeT]j ãT¿=" • #áTÔ ØáTT\ Tl
$wŸÚ>±] $ #ãd¾sÁ&ƒ±] € kÍœTsÁeÚ>±]j ã+<ŠÔÅ²Ø n s Tb|s T+~, ¿±ú >TsÁ<Ã¾V
¿±Å+&qT ÔáTy Ôám<ÃÈq ÿËeÖqe XøsÁţþÍ| ¾#ãÅ{ ²&ƒ n| ď&ƒ| ŸÁTK¢Ÿ¿£s¥±sÁ
>sÁ&ƒ±] €ÔãqTXø ÁTýË¿ìr dŸ¿=" eTÅ T>±#kÍïsÁ B¿£ŒáTy Ôá>sÁ&ƒ±sÁç VŸ,
$wŸÚeT]j ãT¥eÚ&ƒ>±] ÔÃC²q #á Ì #jû ãÀ " $# sÁ #đ¼ >sÁ&ƒç VŸ>±] e<Ÿ£
y[ ]¢. y ] ÔÃC²q#á Ì #đ¼

"గరుడ వచనాలు బ్రహ్మాతో"

బ్రహ్మా కహా తుమ్ కైసే ఆయే । కహెూ గరుడ మోహే అర్థాయ్ ॥
తబ్ హమ్ కహా సుంనో నిరంజన్ పుతా । ఆయా తుమ్హేం జగావన్ సుతా ॥
జన్మ-మరణ ఎక్ ఝుంఝుట్ భారీ । పూర్ణ మోక్ష కరాఓ త్రిపురారీ ॥

**శబ్దార్థం :- పరమేశ్వర్ కబీర్ గారి నుండి దీక్ష తీసుకున్న తరువాతా, అలాగే సంసారం లోని ఉత్పత్తి యొక్క కథ విన్న తరువాతా గరుడా గారికి పూర్తి విశ్వసం అయిపోయింది ఏమనంటే ఏ జ్ఞానమైతే పురాణాల్లో మరియు వేదాలల్లో ఉందో, ఆ జ్ఞానం కబీర్ గారి జ్ఞానం తో లబిస్తుంది అది వేరే జ్ఞానం, అది తప్పు కాజాలదు. సృష్టి ఉత్పత్తి యొక్క జ్ఞానం ఉత్పత్తి కర్త అంటే పరమేశ్వరుడు తప్ప ఎవ్వరు చెప్పలేరు. ఈయన ఋషి కాదు, పరమేశ్వరుడు. ఈవిచారం చేసి గరుడ గారు శ్రీబ్రహ్మ గారి యొక్క లోకానికి వెల్లిరి, ఎందుకంటే బ్రహ్మ గారిని వేదాల యొక్క జ్ఞాత గా గుర్తించేవారు.బ్రహ్మ గరుడ రావాడానికి గల కారణం తెలుసుకోవాలనుకున్నరు. చెప్పండి గరుడా ఎలా రావడం జరిగింది? గరుడా కారణం చెప్తు అనినారు ఓ జ్యోతి నిరంజన్ యొక్క ప్రతుడా (బ్రహ్మ)! వినండి నేను రావదానికి కారణం. మీరు అజ్ఞానం యొక్క అంధకారములో నిద్రపోతున్నరు, మిమ్మల్ని తత్వజ్ఞానం ద్వారా మేల్కోల్పడానికి నేను వచ్చును. జన్మ-మరణం యొక్క భారి సంకటం ఉంది. మీరు మీ పూర్ణ మోక్షం చేసుకోండి.**

"బ్రహ్మా వచనాలు"

హమరా కోయి నంహి జన్మ దాతా । కేవల్ ఎక్ హమారీ మాతా ॥
పితా హమారా నిరాకార్ జానీ । హమ్ హై పూర్ణ సారంగపాణీ ॥
హమరా నరణ్ కబహు నంహి హెూవై । కౌన్ అజ్ఞాన్ మేం పక్షి సోవై ॥
తబహీ బ్రహ్మా విమాన్ మంగావా । విష్ణు, బ్రహ్మా కో తురంత్ బులావా ॥
గఏ విమాన్ దోంనో పాసా । పల్ మేం ఆన్ విరాజే పాసా ॥
ఇన్ద్ర కుబేర్ వరుణ్ బులాయే । తేతిస్ కరోడ్ దేవతా ఆయే ॥
ఆయే ఋషి మునీ ఔర్ నాథా । సిద్ధ సాధక్ సబ్ ఆ జాతా ॥
బ్రహ్మా కహా గరుడ్ నిన్ద మైం బోలై । కోరీ ఝుఠ్ కుఫర్ బహు తోలై ॥
కహా కోయి ఔర్ హై సిరజనహారా । జన్మ-మరణ బతావై హమారా ॥

తాతే మైం యహ్ మజలిస్ జోడి । గరుడ కే మన్ క్యా బాతాం దౌడి ॥
ఋషి ముని అనుభవ్ బతాతా । బ్రహ్మా, విష్ణు, శివ విధాతా ॥
నిర్గుణ సరగుణ యేహి బన్ జావై । కబహు నంహి మరణ్ మైం ఆవై ॥

**శబ్దార్థం :- బ్రహ్మ అనినారు ఓ గరుడా! మాకు జన్మ మరణం ఉండనేఉండదు. మాకు తల్లిదండ్రులెవ్వరు లేరు మాకు కేవలం మాతా (తల్లి) మాత్రమే ఉంది. మా తండ్రి నిరాకారుడు. మేము పూర్ణ పరమాత్మ.(సారంగ్ అంటే ధనస్సు, పాణీ అంటే చేతులో ధనస్సు ఉంచే వారిని కాల్ లోకంలోని ప్రాణులు పరమాత్మ అంటారు.) ఓ గరుడ పక్షి! నువ్వు అజ్ఞానం యొక్క నిద్రలో నిద్రపోయావు. విను! మాకు జన్మ, మరణం ఎప్పటికి ఉండదు. అదే సమయంలో బ్రహ్మ విమానం తెప్పించి, విమానం నడిపే వారితో అనినారు విష్ణువు మరియు శివుడిని తీసుకురా అని. వారు క్షణం లో వారిద్దరిని విమానంలో తీసుకువచ్చారు. మరియు వీరితో పాటు 33 కోట్ల దేవతలు, మరియు దేవతల రాజు ఇంద్రుడు, ధన దేవత కుబేరుడు, మరియు జల దేవత వరుణుడినికూడా పిలిపించారు. 88 వేలా ఋషిజనులు, నవ నాథులు, 84 సిద్దులను పిలిపించిరు. అప్పుడు సమావేశం ఏర్పాటు చేసారు. బ్రహ్మ అనినారు గరుడ ఇలాంటి మాటలు మాట్లడుతున్నడు ఎలాగైతే నిద్రలో వాగినట్టు అంతా అబద్దం మాట్లడుతున్నాడు. అంటున్నడు మీరు బ్రహ్మ, విష్ణు, మరియు శివుడు జన్మ మరణం జరుగుతుందని. మీకంటే వేరేవ్వరో సృష్టి రచణ చేసేవారుప పరమాత్మ ఉన్నారని. అందుకని నేను ఈ సభను ఏర్పాటు చేసాను. ఎందుకుంటే గరుడ మనస్సు లో ఈ ఆలోచనలు ఎలా వచ్చింది? బ్రహ్మ గారు అంటున్నారు ఋషులు మరియు మునులు వారి అనుభవాలు చెప్తారు ఏమనంటే బ్రహ్మ, విష్ణు, మరియు శివుడు జగతా యొక్క ఉత్పత్తి కర్త అని. వీరికి ఎప్పుడు మృత్యువు ఉండదని.**

"విష్ణు వచనాలు"

పక్షిరాజ్ యహ్ క్యా మన్ మే ఆయి । పాప లగై బనా ఆలోచక్ భాయి ॥
హమసే ఔర్ కౌన్ బడేరా దాతా । హమహై కర్తా ఔర్ చౌథి మాతా ॥
తుమరీ మతి అజ్ఞాన్ హరలీని । హమ్ హైం పూర్ణ కరతార్ తీని ॥

**శబ్దార్థం :- విష్ణువు అనినారు ఓ పక్షుల యొక్క రాజు గరుడా! నీ మనస్సులో ఈ తప్పుడు విచారం ఎలా వచ్చింది ఏమనంటే మా యొక్క జన్మ-మరణం అవుతుందని. మీరైతే నింద యొక్క పాత్రులైరి. మమ్మల్ని మించిన పరమాత్మ ఎవరు? మేము ముగ్గురం మరియు నాల్గోవది దుర్గనే ఈ సంసార కర్తలు నీ బుద్ది అజ్ఞానాన్ని నిరుపించింది. మాకంటే ఎవరు ఇతరులు సృష్టి యొక్క ఉత్పత్తి కర్త అంటున్నారు. మేము ముగ్గురం పూర్ణ కర్తలము అంటే పూర్ణ పరమాత్మ సృష్టి యొక్క ఉత్పత్తి కర్త.**

"మహాదేవ్ వచనాలు"

కహ్ మహాదేవ్ పక్షి హై భోలా । హృదయ్ జ్ఞాన్ ఇన్ నంహి తోలా ॥
బ్రహ్మ బనావై విష్ణు పాలై । హమ్ సబకా కా కరతే కాలై ॥
ఔర్ బతా గరుడ అజ్ఞాని । ఋషి బతావై తుమ్ నంహి మానీ ॥
చలో మాతా సే పుఛై బాతా । నిర్ణయ్ కరో కౌన్ హై విధాతా ॥
సబనే కహా సహి హై బాని । నిర్ణయ్ కరేగీ మాతా రాని ॥
సబ్ ఉఠ్ గయే మాతా పాసా । ఆపన్ సమస్యా కరీ ప్రకాశా ॥

శబ్దార్థం :- మహాదేవుడు అంటే శవుడు అనినారు ఈ పక్షి మాట్లడుతుంది. ఇది తన జ్ఞానం తెలుసుకోకుండా మాట్లాడుతున్నడు. ఓ అజ్ఞాన గరుడ! నువ్వు చెప్పు, వేరే ఏ సమర్థ ప్రభువు ఉ H•sÁ సభలో ఉపస్థితులుగా ఉన్నా శ్రీశివుడు గారు అన్నారు పదండి మాతా దుర్గ గారి నుండి తెలుసుకుందాం, పూర్ణ పరమాత్మ ఎవరో, నిర్నయించి చెప్పండి. అందరు శివుడి యొక్క సలహా ను ఆమోదించారు. అనినారు మీ అభిప్రాయం సరైనదే. మాతా రాణి నిర్ణయిస్తారు. సభలో ఉ పస్థిలైన వారందరు లేచి మాతా దేవి గారి వద్దకు వచ్చారు మరియు తన సమస్య చెప్పింది.

"మాతా వచనాలు"

కహో మాతా గరుడ బతావో । ఔర్ కర్తా హై కౌన్ సమఝావో ॥

శబ్దార్థం :- మాతా దేవి గరుడని ప్రశ్నించారు ఏమనంటే మీరే చెప్పండి సంసారం యొక్క విధాతా అంటే ఉత్పత్తి చేసేవారు వీరికన్న భిన్నమైన వారు ఎవరు?

"గరుడ వచనాలు"

మాత్ తుమ్ జానత్ హెూ సారీ । సచ్చ బతా కహే న్యాకారీ ॥
సభా మేం ఝుఠీ బాత్ బనావై । వాకా వంశ్ సములా జావై ॥
మైం సునా ఔర్ ఆంఖో దేఖా । కరతా అవిగత్ అలగ్ విశేషా ॥
జంహా సే జన్మ హుఆ తుమ్హారా । వహ్ హై సబకా సరజనహారా ॥
వేద్ జాకా నిత్ గుణ్ గాంవై । కేవల వహి ఎక్ అమర్ బతావై ॥
మరంహే బ్రహ్మ విష్ణు నరేశా । మర్ హైం సబ్ శంకర్ శేషా ॥
అమర్‌పురుష్ సత్ పుర్ రహతా । అపనే ముఖ్ సత్య జ్ఞాన్ వహ్ కహతా ॥
వేద్ కహే వహ్ పృథ్వి పర్ ఆవై । భులే జీవన్ కో జ్ఞాన్ బతలావై ॥
క్యా యే ఝుఠే శాస్త్ర సారే । తుమ్ వ్యర్థ బన్ బఠే సిరజనహారే ॥
మాన్ బడాయి ఛోడో భాయి । తాకి భక్తి కరే అమరాపుర్ జాయి ॥
భాతా కహనా సాచీ బాతా । బతావో దేవి హై కౌన్ విధాతా ॥

శబ్దార్థం :- గరుడ అనినారు హే మాతా! మీకైతే అంతా జ్ఞానము ఉంది. ఎదుటివారు సత్యం మాట్లాడటం న్యాయాదీశానికి కావాలి. ఏ న్యాయవాదైతే సభలో అసత్యం మాట్లాడతారో వారికోసం పరమాత్మ యొక్క విధానం ఏమిటంటే వారి వంశం నష్టమవుతుంది. గరుడ అనినారు హే మాతా! ఏ పరమాత్ముడైతే మీ యొక్క ఉత్పత్తి చేసారో, ఆయనే అందరి ఉత్పత్తికర్త. నేను నా కళ్ళ తో చూసాను మరియు తత్వదర్శి నుండి విన్నాను. ఆయనే కర్త, దివ్యా అవిగత్ విషేశకుడు, ఆయన భిన్నమైన వారు.(అవిగత్ యొక్క అర్థం, ఎవరి భేధం గుప్తంగా ఉంటుందో వారిని అవిగత్ అంటారు). వేదాల్లో వారి మహిమ అధికంగా చెప్పబడింది. వేదాల్లో చెప్పబడింది కేవలం వారు ఒక్కరే అవినాశి అని. బ్రహ్మ, విష్ణు, మరియు శివుడి యొక్క మృత్యువు అవుతుందని. అవినాశి పరమాత్మ అయితే సత్‌లోక్ (ఋతధామం) లో ఉంటారు. వారే పృత్వి పై ప్రకటితులై యధార్థ ఆధ్యాత్మిక జ్ఞానం వారి ముఖకమలం నుండి చెప్పబడిన వాణిలల్లో చెప్పరు. అజ్ఞా నం యొక్క కారణం చేత సత్య భక్తి మార్గం నుండి తప్పిపోయిన మంచి సాధకులకు సత్యమార్గం యొక్క జ్ఞానం బోదిస్తారు. ఇది అన్ని వేదాల్లో ప్రమానం ఉంది. ఏమిటి ఈ శాస్త్రాలన్ని అబద్దమా? హే ముగ్గురు దేవతలారా! మీరు ఉచితంగా సృష్టికర్తలై కూర్చున్నారు. ఓ సోదరుల్లారా! (బ్రహ్మ,

విష్ణు, శివుడు)! గౌరవ ప్రతిష్టలను త్యాగం చేసి మీ జీవి యొక్క కళ్యాణం చేసుకోండి. ఆ పూర్ణ పరమాత్మ యొక్క భక్తి చెయ్యండి. గరుడ మాతా వైపు అభముఖంగా ఉండి ప్రశ్నించారు హే మాతా! సత్యం చెప్పండి, సంసార ఉత్పత్తి కర్త ఎవరు?

"మాతా (దుర్గా) వచనాలు"

మాతా కహ్ సునో రే పుతా । తుమ్ జోగి తింనో అవధుతా ॥
భక్తి కరీ నా మాలిక్ పాయే । అపనే కో తుమ్ అమర్ బతాయే ॥
వహ్ కర్తా హై సబసే న్యారా । హమ్ తుమ్ సబకా సిరజనహారా ॥
గరుడ కహత్ హై సచ్చి బాని । ఐసే వచన్ కహా మాతా రాని ॥
సబ్ ఉఠ్ గయే అపనే అస్థానా । సాచ్ బచన్ కాహు నంహి మానా ॥

**శబ్దార్థం :– మాతా దేవి దుర్గ బ్రహ్మ, విష్ణు, మరియు శివుడి తో అనినారు, హే పుత్రులారా! వినండి మీరు స్వయంగా సాధకులు, సత్య భక్తి చయ్యలేదు. మీకు మీరే అమరులని చెప్పుకుంటున్నారు, ఎందుకంటే మీకు పరమాత్మ లభించనే లేదు. ఆ సృష్టి యొక్క ఉత్పత్తి కర్త అయితే అందరికన్న భిన్నమైనవారు. ఆయనే మీ మరియు మా యొక్క జీవుల యొక్క ఆత్మలను ఉత్పత్తి చేసారు. మాతా ఈ మాట చెప్పిన వెంటనే సభలోని బ్రహ్మ, విష్ణు, శివుడు, మరియు సదస్యులందరు లేచి వార వారి స్థానాలకు వెల్లిపోయారు, కాని మాతా యొక్క మాటలు సత్యంగా భావించలేదు.**

"గరుడ వచనాలు"

బ్రహ్మ విష్ణు మోహే బులాయా । మహాదేవ్ భి వంహా బైఠ్ పాయా ॥
తింనో కహే కోయి దో ప్రమాణా । తబ్ హమ్ తోహే సాచా జానా ॥
మైం కహా గుంగా గుడ్ ఖావై । దుజే కో స్వాద్ క్యా బతలావై ॥
మైం జాత్ హుం సతగురు పాసా । లా ప్రమాణ్ కరు భ్రమ్ వినాశా ॥
త్రిదేవ్ కంహే లో పరీక్ష హమారీ । పూర్ణ కరేం తేరి ఆశా సారీ ॥
హమహి మారేం హమహి బచాంవై । హమ్ రహత్ సదా నిర్దాంవై ॥
గరుడ కహా హమ్ కరేం పరీక్షా । తుమ్ పూర్ణ తో లుం తుమ్హారీ దిక్షా ॥
ఉడా వంహా సే గురు పాసే ఆయా । సబ్ వృన్తాత్ కహ్ సునాయా ॥

**శబ్దార్థం :– గరుడ గారికి శ్రీ బ్రహ్మ గారు, శ్రీ విష్ణువు గారు, శ్రీశివుడు వారి దగ్గరకి అంటే విష్ణు లోకానికి పిలిప్పిఆరు మరియు అనినారు హే గరుడా! మమ్మల్ని మించి ఏదైన సమర్థ శక్తి ఉందనదానికి నువ్వు ఏదైన ప్రమాణం ఇవ్వు, ఏదైన అనుభవం చెప్పు. అప్పుదే మేము నీ మాటల్ని సత్యంగా భావిస్తాం. గరుడ గారు జవాబిచ్చిరి ఏమనంటే మూగ వ్యక్తి బెల్లం తిని దాని రూచి గురించి చెప్పలేదు. అతను దాని ఆనందం స్వయంగా అనుభూతి చేసుకోగలడు. ప్రశ్నార్థకంగా అనిపిస్తుంది కదు. నేను కూడా ఈ విధంగా నేను నా అనుభవాన్ని మీతో చెప్పుకోలేను. నేను సత్‌గురువు నుండి సత్య ఆద్యాత్మిక జ్ఞానం విన్నాను. అలాగే పూర్ణ పరమాత్మను నా కళ్ళతో చూపాను. మీకైతే సద్గురువే పరమాత్మ యొక్క దర్శనం చేయించగలడు. నేను నా సద్గురువు దగ్గరకి వెల్తాను మీకూ విశ్వాసం కల్గించటానికి ఏదైన ప్రమాణం తీసుకుని వస్తాను. దానితో మీ అనుమానం యొక్క సమాదానం తెలుస్తుంది. మీ అనుమానం నివృత్తి అవగలదు. ముగ్గురు దేవతలు అని నువ్వు మా పరిక్ష తీసుకుని చూడు.**

మేము నీ యొక్క అన్ని కోరికలను పూర్తి చేస్తాం. మేమే ఉత్పనం చేస్తాం, మేమే పాలన చెయ్యగలం, మేమే చంపుతాం, మేమే మృత్యువు నుండి కాపాడుతాం. మేము ముగ్గురం పూర్ణ స్వతంత్రులం. మేము ఏది అనుకుంటే అది చెయ్యగలం. గరుడ గారు అనినారు నేను మీ యొక్క పరిక్ష తీసుకుంటాను. ఒక వేల్ల మీరు పూర్ణ పరమాత్ములుగా నిరుపించబడితే నేను మీ శిష్యుదనవుతాను అని చెప్పి గరుడ అక్కడి నుండి ఎగిరి సత్‌గురు కబీర్ గారి వద్దకు వచ్చింది. కబీర్ గారు ఆ సమయంలో జోగ్‌జీత్ పేరుతో ప్రకటితులై ఉండిరి. గరడ జోగ్‌జీత్ గారికి జరిగిందంతా వినిపించాడు.

"సతగురు (కబీర్) వచనాలు"

గరుడ సునో బంగ్ దేశ కో జావో । బాలక్ మరేగా కహో ఉసే బచావో ॥
దిన్ తీన్ కీ ఆయు శేషా । కరో జీవిత్ బ్రహ్మ విష్ణు మహేశా ॥
ఫిర్ హమ్ పాస్ ఆనా భాయి । హమ్ బాలక్ కో దేంవై జివాయి ॥
బంగ్ దేశ్ మేం గరుడ గయో, బాలక్ లియా సాథ్ ।
త్రిదేవా సే అర్జ కరీ, జీవన్ దే బాలక్ కరో సునాథ్ ॥

శబ్దార్థం :- కబీర్ గారు అనినారు హే గరుడా! మీరు బంగా దేశానికి (వర్తమానంలో బంగ్లాదేశ్ ) వెల్లండి అక్కడ ఒక బాలుడి ఆయుష్య మూడుదినములు మిగిలి ఉంది. అతని మృత్యువు అవుతుంది. ఆ బాలుడిని నువ్వు బ్రహ్మ,విష్ణు,మహేశ్వరుల వద్దకు తీసుక వెళ్ళు వారితో ఈ బాలుడిని జీవింపచెయ్యమను. జీవింపచయ్యడం వారితో కాదు. తరువాత బాలుడిని నా వద్దకు తీసుకురా, నేను జీవింపచేస్తాను. గరుడ గారు తన సత్‌గురు ఆదేశానుసారం బంగా దేశం నుండి బాలుడిని వెంట తీసుకుని ముగ్గురు దేవతల దగ్గరికి పోయారు మరియు ప్రార్థించిరి ఈ బాలుడి ఆయుష్య పెంచి జీవనదానం ఇవ్వండి అప్పుదే నేను మిమ్మల్ని పమర్థ పరమాత్మ అని ఒప్పుకుంటాను.

"త్రిదేవ్ వచనాలు"

ధర్మరాజ్ పర్ హై లేఖా సారా । బాసే జానే సబ్ విచారా ॥
గరుడ ఔర్ బాలక్ సారే । గయే ధర్మరాజ్ దరబారే ॥
ధర్మరాజ సే ఆయు జాని । దిన్ తీన్ శేష్ బఖాని ॥
యకీ ఆయు బఢై నాంహి । మృత్యు అతి నియదే ఆయి ॥
త్రిదేవ్ కంహా ఆయే రాఖో లాజా । హమ్ క్యా ముఖ్ దిఖావైం ధర్మరాజా ॥
ధర్మ కహా ఆపన్ ఆయు దే భాయి । తో బాలక్ కీ ఆయు బఢ్ జాయి ॥
చలే తింనో న నంహి పార్ బసాయి । బనే బైఠే థే సమర్థ రాయి ॥
సున్ గరుడ యహ్ సత్య హై భాయి । ఆయి మృత్యు న టాలీ జాయి ॥

శబ్దార్థం :- ముగ్గురు దేవతలు అనిరి ధర్మరాజు యందు అన్ని జీవుల జన్మ-మృత్యువు యొక్క లేక ఉంది. అతని తో మాట్లాడుతాం. గరుడుడు, బాలుడు, మరియు ముగ్గురు దేవుళ్ళు ధర్మరాజు (కాల్ బ్రహ్మ యొక్క న్యాయాస్థానం) యొక్క కార్యాలయానికి వెళ్ళి బాలుడి ఆయుష్య ఎంత మిగిలుంది, ఇది తెలుసుకుంటే మూడు రోజుల ఆయుష్య తేలింది. ధర్మరాజు అనిరి ఇతని మృత్యువు అతి సమీపంలోవుంది. ఆయుష్య పెరగజాలదు. ముగ్గురు దేవుళ్ళు ధర్మరాజు తో అనిరి ఓ ధర్మరాజా! మేము మీ యొక్క కార్యాలయానికి వచ్చాం. మా పరువు కాపాడండి. ఈ u²\ T& €j aTwŸqTe ~| ŸÄ+& (|™+#á&).‡ ¢|Ÿ¥#áýË@y² >šs$+#á&ƒeT?

**ధర్మరాజు అనిరి మీలో ఎవరైనా మీ ఆయుష్యు ఇస్తే బాలుడి ఆయుష్యు పెరుగుతుంది కాని మీ మృత్యువు అవుతుంది. గరుడ చెప్పాడు ఎవరైతే స్వయంబు సమర్థులై ఉండిరో వారు ఈ మాట విని ముగ్గురు లేచి వెళ్లిపోయారు. ముగ్గురు ఇలా అంటూ వెళ్లి పోయారు ఏమనంటే హే గరుడా! ఇది సత్యము ఎవరికైతే మృత్యువు వస్తుందో, దాన్ని వాయిదా (తప్పించలేము) వెయ్యలేము.**

గరుడ వచనాలు

సమర్థ మేం గుణ ఐసా బతాయా । ఆయు బఢావై ఔర్ అమర్ కరవాయా ॥
అబ్ మైం జాంఊ సమర్థ పాసా । బాలక్ బచనే కీ పురీ ఆశా ॥
గయా గరుడ కబీర్ కీ శరణా । దయా కరో హెూ సాహెబ్ జరణా (విశ్వాస్) ॥

**శబ్దార్థం :- గరుడ అనినారు సమర్థుడిలో ఈ శక్తి ఉంటుంది చెప్పబడింది ఏమిటంటే, సాధకుడి ఆయుష్యు వృద్ధి చెయ్యగలడు, మరియు జన్మ-మరణాన్ని శాశ్వతంగా సమాప్తం చేసి అమరులని చేస్తారు. ఇప్పుడు నేను సమర్థ పరమేశ్వరుడి దగ్గరికి వెళ్తాను. బాలుడి మృత్యువు తప్పుతుందని పూర్తి ఆశవుంది. ఇలా చెప్పి గరుడ బాలుడిని ఇంట్లో వదిలి, కబీర్ పరమేశ్వరుల వద్దకి వెళ్లిరి మరియు అనిరి హే పరమాత్మ! బాలుడిని జీవింపచయ్యండానికి దయ చెయ్యండి దానితో ప్రజలకు మీ యొక్క సామర్థ్యం పై విశ్వాసం అవగలదు.**

"కబీర్ సాహబ్ వచనాలు"

సునో గరుడ ఎక్ అమర్ బాని । యహ్ అమృత్ లే బాలక్ పిలాని ॥
జివై బాలక్ ఉమర్ బఢ్ జావై । జగ బిచరే బాలక్ నిర్ధావై ॥
బాలక్ లానా మేరే పాసా । నామ్ దాన్ కర్ కాల్ వినాశా ॥
జైసా కహా గరుడ నే కిన్హా । బాలక్ కుం జా అమృత్ దినా ॥
లే బాలక్ తురంత్ హీ ఆయే । సతగురు సే దీక్షా పాయే ॥
ఆశీర్వాద్ దియా సతగురు స్వామి । దయా కరి ప్రభు అంతర్యామి ॥
బదలా ధర్మరాజ్ కా లేఖా । బ్రహ్మ విష్ణు శివ్ ఆంఖో దేఖా ॥
గయే ఫిర్ ధర్మరాజ దరబారా । లేఖా ఫిర్ దిఖావు తుమ్హారా ॥
ధర్మరాజ్ జబ్ ఖాతా ఖోలా । అచర్జ దేఖ్ ముఖ్ సే బోలా ॥
పరమేశ్వర్ కా యహ్ ఖేల్ నిరాలా । ఉసకా క్యా కరత్ హై కాలా ॥
వో సమర్థ రాఖనహారా । వానే లేఖ్ బదల్ దియా సారా ॥
సౌ వర్ష యహ్ బాలక్ జీవై । భక్తి జ్ఞాన్ సుధా రస్ పివై ॥
యహ్ భి లేఖ్ ఇసీ కే మాంహి । ఆంఖో దేఖో ఝుఠి నాంహి ॥
దేఖా లేఖా తింనో దేవా । అచర్జ హుఆ కంహు క్యా భేవా ॥
బోలే బ్రహ్మ విష్ణు మహేశా । పరమ పురుష్ హై కోయి విశేషా ॥
జో చాహే వహ్ మాలిక్ కరసీ । వాకి శరణ్ ఫిర్ కైసే మరసీ ॥
పక్షిరాజ్ తుమ్ సాచే పాయే । నాహక్ హమ్ మగజ్ పచాయే ॥
కరో తుమ్ జో మాన్ మన్ తేరా । తుమ్హారా గరుడ భాగ్ బడేరా ॥
పూర్ణ బ్రహ్మ అవినాశి దాతా । సచ్చ మేం హై కోయి ఔర్ విధాతా ॥
ఇతనా కహ్ గయే అపనే ధామా । గరుడ ఔర్ బాలక్ కరి ప్రణామా ॥
భక్తి కరీ బాలక్ చిత్ లాయి । గరుడ అరు బాలక్ భయే గురు భాయి ॥
ధర్మదాస్ యహ్ గరుడ కో బోధా । ఎక్-ఎక్ వచన్ కహా మైం సోధా ॥

శబ్దార్థం :- కబీర్ పరమేశ్వరులు తన కార్‌మండలం (చంబు) నుండి కొంత నీటిని గరుడకు ఇచ్చి అనినారు ఇది అమృత జలం. దీనిని బాలుడికి తాగిపించండి. దీనిని త్రాగడంతో వారికి దీక్షతీసుకోవాలని తాపత్రేయం తయారవుతుంది. కాల్ యొక్క ఒత్తిడి వెళ్లిపోతుంది. తరువాత ఆ బాలుడిని నా వద్దకు తీసుకు వచ్చి దీక్ష ఇప్పించు. వారి వచ్చే కాల్ (మృత్యువు) సమాప్తం అవుతుంది. సత్‌గురువు యొక్క ఆదేశాన్ని గరుడ పాలించాడు. బాలుడికి అమృతం తాగిపించాడు. దానితో బాలుడికి దీక్ష తీసుకోవాలని దృఢమైన ఆశ కలిగింది. గరుడ బాలుడిని సత్‌గురువు గారి వద్దకు తీసుకు వచ్చి, దీక్ష ఇప్పించిరి. పరమాత్మ బాలుడికి ఆశీర్వాదం ఇచ్చి చరితార్థము చేసారు. అదే సమయంలో ధర్మరాజు గారి లేఖ మారి పోయింది. దీనిని ముగ్గురు దేవళ్ళు ధర్మరాజు దర్బారులో (సన్నిధి) కి కళ్ళ తో చూసారు. ధర్మరాజు దానిలో రాసింది, చదివి వినిపించారు మరియు చూపించారు ఏమనంటే ఈ మానవ శరీరధారి జీవి ఇప్పుడు వంద సంవత్సరాల వరకు జీవిస్తాడు మరియు భక్తి కూడా చేస్తాడు. ఈ ఆయుష్య పూర్ణ పరమాత్మ తర్పునుండి వృద్ధి చేయబడింది. ధర్మరాజు చదివారు మరియు బ్రహ్మ, విష్ణు, మహేవ్వరుల కళ్ళ కు చూపించారు. ఇది చూసి వారికి ఆశ్చర్యం కలిగింది ఏమనంటే ఇది ఎలా జరిగింది? ధర్మరాజు కూడా దీనిని చూసి ఆశ్చర్యక్తులై అనిరి ఇది పరమేశ్వరుడి అద్భుదలీల అని. దానికి ఈ కాల్ అంటే కాల్ బ్రహ్మ ఏం చేయగలడు? కాల్ బ్రహ్మ ద్వారా నిర్ధరిత మృత్యువు సమయం పరమేశ్వరుడి ఆదేశంతో సమాప్తమవుతుంది. ఆయన మిగిత సమర్థ జీవుల రక్షకుడు. ఆయన నా పస్తకంలో అన్ని పాత లేఖలను మార్చేసారు. ఈ బాలుడు వంద సంవత్సరాల వరకు జీవిస్తాడు మరియు భక్తి కూడా చేస్తాడు. ఇది కూడా దీనితోనే రాసి వుంది. నేను అబద్ధం చెప్పడం లేదు కావాలంటే మీరే స్వయంగా చూడండి. ఇది కళ్ళతో చూసి బ్రహ్మ గారు, విష్ణు గారు మరియు శవుడు అనిరి ఇదైతే ఇశ్చార్యకరమైన మాటే. నిజానికి పరమ పురుషుడు మరొకరు. ఆయన ఏదనుకుంటే అది చెయ్యగలడు. ఎవరైతే వారి శరనులోకి వెళ్లిపోయారో, వారు ఎలా చనిపోగలరు? హే పక్షుల యొక్క రాజా గరుడ! మీ మాట సత్యమైయ్యింది. మేమైతే మీతో వ్యర్థంగా వాద-వివాదం చేసాము. మీ మనస్సు కోరుకున్నది మీరు చేస్తారు. హే గరుడ! మీ భాగ్యం బాగుంది. ఈ మాట చెప్పి ముగ్గురు వారి వారి ధామంకు వెళ్లి పోయారు. గరుడ మరియు బాలుడు వారికి మరియు ధర్మరాజుకి ప్రణామం చేసారు.

కబీర్ గారు ధర్మరాజు గారికి చెప్పరు ఏయనంటే ఈ విధంగా ఆ బాలుడు మరియు గరుడుడు ఇద్దరు గురుసోదరులయ్యిరి. హే ధర్మ్‌దాస్! ఇది గరుడుడుని శరణులోకి తీసుకొను కథ అంటే గరుడ భోధ్ (గరుడ బోధం).

★ శ్రీ హనుమాన్‌గారి గురువుగారు ఎవరుండిరి? మీరు చదవండి “కబీర్ సాగర్” నుండి అధ్యాయం “హనుమాన్ బోధ్” యొక్క సారాంశము :-

## అధ్యాయం “హనుమాన్ బోధ్” యొక్క సారాంశము

★ గీతా అధ్యాయం 8లోని శ్లోకములు 8,9,10లో గీతా జ్ఞానధాతా తనకంటే వేరుగాకల వేరే ఆ తత్ బ్రహ్మ అనగా పరమ అక్షర బ్రహ్మ యొక్క భక్తి చేయమని చెప్పినారు. ఆయన భక్తి యొక్క నామ జపం మంత్రం గీతా అధ్యాయం 17 శ్లోకం 23లో చెప్పబడినది.

ఓం తత్ సత్ ఇతి నిర్దేశ: బ్రహ్మణ: త్రివిధ: స్మరత్: ।
బ్రాహ్మణా: తేన్ వేదా: చ యజ్ఞా చ విహితా: పురా ॥

సరళార్థము :- బ్రాహ్మణ: = సచ్చిదానంద ఘన బ్రహ్మ అనగా పరమ అక్షర బ్రహ్మ భక్తి యొక్క మంత్రము ఓం, తత్, సత్ మంత్ర స్మరణ యొక్క నిర్దేశం/ఆదేశం(నిర్దేశ:) ఉంది. ఏవరైతే (త్రివిధ:) మూడు ప్రకారాల (స్మత్:) స్మరణ కోసం చెప్పబడినది (బ్రాహ్మణా:) విద్వానులు అనగా తత్వదర్శి సంత్ (తేన) ఆ (వేదా:) జ్ఞానాధారంతో భక్తి చేసేవారు (చ) మరియు (యజ్ఞా:) ధార్మిక యజ్ఞముల అనుష్ఠానం (చ) మరియు మిగతా భక్తి కర్మలు (పురా) సృష్టి యొక్క మొదలు అనగా సృష్టి ప్రారంభంలో (విహితా) చేయబడుచుండేవి.

శ్రీమద్ భగవత్ గీతా ద్వారా సిద్ధిస్తున్నదేమిటంటే గీతా జ్ఞానధాతా కాకుండా వేరే పరమాత్మా ఉన్నారు, ఆయన శ్రీ విష్ణువుగారు, శ్రీ బ్రహ్మగారు మరియు శ్రీ శివగారి కంటే భిన్నంగా ఉంటారు. వారి విషయంలో గీతా అధ్యాయం 15 శ్లోకం 1,4, 17లో మరియు గీతా అధ్యాయం 18 శ్లోకం 62లో మరియు ఇంకా చాలా చోట్ల గీతా లో చెప్పబడినది, ఆయనే పూర్ణ పరమాత్మా. గీతా అధ్యాయం 15 శ్లోకం 16లో ఇద్దరు పురుషులు చెప్పబడినారు. ఇద్దరు నాశనం కలవారని చెప్పబడినది. వారి అంతర్గతంగా/లోపల ఏన్ని ప్రాణులైతే కలవో, అవి కూడ నాశనం కలవే. (1) (క్షర పురుషుడు, ఇతను కేవలం 21బ్రహ్మాండాలకీ ప్రభువు, (2) అక్షర పురుషుడు, ఇతను 7 సంఖ బ్రహ్మాండాలకీ ప్రభువు. వీరిద్దురు కూడ పూర్ణ పరమాత్మా కాదు. (గీతా అధ్యాయం 15 శ్లోకం 16)

★ గీతా అధ్యాయం 15 శ్లోకం 17లో గీతా జ్ఞానధాతా చెప్పినారు ఏమనంటే ఉత్తమ: పురుష: తు: అన్య: అనగా పురుషోత్తముడైతే పైన వర్ణిత ఇద్దరు పురుషులు (క్షర పురుషుడు మరియు అక్షర పురుషుడు) కంటే భిన్నంగా ఉన్నారు, వారే (పరమాత్మా ఇతి ఉదాహృత్:) పరమాత్మాగా చెప్పబడినారు. (య: లోకత్రయమ్) ఎవరైతే మూడు లోకాలలో (ఆవిశ్య విభర్తి) ప్రవేశించి పాలన-పోషణ చేస్తారు, (అవ్యయ: ఈశ్వర:) అవినాశి పరమేశ్వరులు. (గీతా అధ్యాయం 15 శ్లోకం 17)

★ పూర్ణ పరమాత్మా పరమ అక్షర బ్రహ్మ అని సిద్ధించింది. ఆయన భక్తి మంత్రం ఓం, తత్, సత్ అని కూడ సిద్ధించింది. ఓం, తత్, సత్, ఏవైతే మూడు మంత్రములు కలవు, ఇవి మూడు ప్రభువులవి (ఓం= క్షర పురుషుడు అనగా క్షర బ్రహ్మ గీతా జ్ఞానధాతా యొక్క, తత్ = ఇది సాంకేతికమైనది, దీని గురించి పుస్తకంలో ముందు వివరణ ఉంది, అక్కడ చదవండి, ఈ తత్నామ జపం = అక్షర పురుషుడిది. సత్ = ఇది కూడ సాంకేతికమైనది, అధిక వివరణ ముందు ఇవ్వబడిన ప్రకరణలో ఇదే పుస్తకంలో చదవండి. ఈ సత్ మంత్రం పరమ అక్షర బ్రహ్మది). శ్రీమద్ భగవత్ గీతాలో ఇవి పూర్ణ మోక్షంను పొందుటకు సాంకేతిక మంత్రములు. ఏవైతే నేటివరకు **(2012సం॥)** ఏవరును స్పష్టం చేయలేదు. మీరు ఏదైతే హరి ఓం, తత్ సత్ జపం చేస్తారు, అది కూడ వ్యర్థమైనది ఎందుకంటే మీకు తత్ మరియు సత్ యొక్క వాస్తవిక మంత్రముల జ్ఞానం లేదు.

ఉదహరణ:- ఒక ధనవంతుడు తన ధనమును ఇంటిలో రంధ్రం చేసి( పొక్క తోడి) దాచిపెట్టినాడు. ఆ స్థానం కేవలం ధనవంతుడికే తెలిసి ఉండేను. ఆ ధని వ్యక్తి ఒక వీలునామాలో సాంకేతిక స్థానము రాసినాడు. ధని వ్యక్తి మృత్యువు అకస్మాత్తుగ అయిపోయింది. తండ్రి దహన సంస్కారములు చేసి కొడుకులు ఆ వీలునామా తీసిరి, అందులో తండ్రిగారు చెప్పినారు ఏమనంటే ఈ కాగితంలో ధనం ఎక్కడ ఉందో, అది రాసి ఉంది. దానిని తండ్రిగారు ఎవరికీ చూపించేవారు కాదు.

ధని వ్యక్తి యొక్క ఇంటి ముందు వాకిలి ఉండేను, ఆ వాకిలి ఒక మూలకు గుడి కట్టి ఉండేను. కాగితంలో రాసి ఉండేను ఏమనంటే పౌర్ణమి రోజున రాత్రి **2** గంటలకీ మొత్తం ధనము మందిరంలోని ధ్వజస్తంభంలో దాచిపెట్టబడింది. కొడుకులు మందిర ధ్వజస్థంబంను రాత్రి **2** గంటలకీ పగులగొట్టి ధనంను వెదికిరి, ఏమియు దొరకలేదు. కొడుకులు చాలా దు:ఖించిరి. ఒకరోజు వారి తండ్రిగారి స్నేహితుడు దు:ఖమును వ్యక్తం చేయదానికి వచ్చినాడు. కొడుకులు సూచించిన స్థానముపై ధనం లభించలేదని చింతను వ్యక్తం చేసిరి. ఆ ధని మిత్రుడు ఆ వీలునామాని తెప్పించాడు మరియు వాఖ్యా చదవాడు, అనినాడు, మందిరం యొక్క ధ్వజస్తంభంను మరల నిర్మించండి. అట్లే నిర్మించండి. నేను మరల ఏదైన రోజు వస్తాను, మీకు ధన ఉండు స్థలం చెబుతాను. ఆ వ్యక్తి పౌర్ణమి రోజున వచ్చినాడు. రాత్రి **2** గంటలకీ ఏ స్థానంపై మందిరం యొక్క ధ్వజస్థంభం నీడ చంద్రుడి ప్రకాశంచే ఉందో, ఆ స్థానంపై తవ్వకం జరిపిరి. పూర్తి ధనం వీలునామలో రాసి ఉండేను, అది లభించినది. కొడుకులు సంతోషపడిరి మరియు ధనవంతులైరి.

మీరు ఏదైతే హరి ఓం తత్ సత్ జపం చేస్తున్నారో, మీరు మందిరపు ధ్వజస్థంభం తవ్వుచున్నారు, ఏమియు చేతికి రాదు. యథాస్థానము వాస్తవిక మంత్రములు నా (సంత్ రామపాల్ దాస్) దగ్గర ఉన్నవి. వాటిని గ్రహించి భక్తి ధని మరియు సుఖి అవ్వండి.

ప్రశ్న :- రాధాగారు గ్రామం-బరసానా (ఉత్తర్‌ప్రదేశ్) దగ్గర బృందావనంలో నివసించేది. అక్కడికి వ్యక్తులు "రాధే-రాధే" నామం జపిస్తారు. పొద్దు-పొద్దున లేదా అప్పుడప్పుడు కలిసినపుడు వారు రామ్-రామ్ అనేవారు కాదు. వారు అనేవారు, కాకా రాధే-రాధే. కాకా అనేవాడు కొడుకా రాధే-రాధే. వాళ్లు ఏమైనా మూర్ఖులా?

సమాధానం :- తత్వజ్ఞాన లేమివలన లోకవేదంను సత్య జ్ఞానంగా భావించి ఈ శాస్త్రవిరుద్ధ మంత్రముల జపం నడుస్తున్నది. మీకు ముందే స్పష్టం చేయబడినది ఏమనంటే గీతా అధ్యాయం **16** శ్లోకం **23-24**లో చెప్పబడినది ఏమనంటే ఎవరైతే శాస్త్రవిధిని త్యాగంచేసి మనస్సునచ్చిన

ఆచరణ చేస్తారో అనగా ఏ నామ జపం శాస్త్రములలో లేదో, వాటి జపం చేస్తారో, వారికీ సుఖం ప్రాప్తించదు, సిద్ధి ప్రాప్తించదు, వారి గతి/మోక్షం కూడ కాదు అనగా వ్యర్థమైన సాధన అవుతుంది. ఇందువలన నీ కోసం అర్జున్ కర్తవ్యం మరియు అకర్తవ్యం యొక్క వ్యవస్థలో శాస్త్రములే ప్రమాణములు. ఇది ముందే తెలిపి ఉన్నాను. ఇపుడు విషయం ఏమిటంటే కాకా-మామ-అల్లుళ్లు రాధే-రాధే శబ్దంను ఎందుకు ఉచ్చారణ చేస్తారు? మీకు తెలుసు రాధగారు ఏవరని? రాధ భగవాన్ శ్రీ కృష్ణుడి ప్రియురాలుండేను. ఆ సమయంలో బరసానా గ్రామంలో వ్యక్తులు రాధగారిని కుల్టా, సిగ్గులేనిదానా మొదలగు విశేషణాలతో సంభోదించేవారు. అనేవారు ఇది రెండవ గ్రామంలోని నంద్ బాబా యొక్క అబ్బాయితో రహస్యముగా కలవడానికి వెళ్తుంది, ఈమెని మన ఇంటికి కూడ రానివద్దు. కూతుళ్లపై తప్పుడు ప్రభావం పడుతుంది. శ్రీమాన్‌గారు! ఇప్పుడు అదే బరసానా వ్యక్తులు రాధగారి కోసం స్వయం (స్త్రీ-పురుష్, యువతులు) అంటారు ఏమనంటే రాధే-రాధే శ్యామ్ మిలాదే(కృష్ణుడిని కలపు), ఎలాఐతే మీరు పూర్వ ప్రశ్నలో చెప్పినారు ఏమనంటే మేము ఈ నామంకూడ జపిస్తాము. ఇప్పుడైతే రాధ లేరు, న కృష్ణుడు. ఇప్పుడు మొత్తుకొనుచున్నారు సనిపాత్(టైపాయిడ్) జ్వరపు రోగిలాగా రాధే-రాధే శ్యామ్ మిలాదే. ఈ స్థితియే అన్య మంత్రములది ఉంది, ఏవైతే మీరు పూర్వ ప్రశ్నలో అడిగినారు. అర్థంచేసుకోండి. అవి కూడ శాస్త్రప్రమాణితం కానందువలన వ్యర్థమైనవి.

★ ఇక మీ ఈ ప్రశ్నకీ సమాధానం ఇస్తాను ఏమనంటేం కాకా కూడ అంటాడు రాధే-రాధే అని, అల్లుడు అంటాడు రాధే-రాధే అని. మీకు కూడ తెలుసు రాధగారు శ్రీ కృష్ణుడి ప్రియురాలని. మీకు ఇది కూడ తెలుసు ఏమనంటే ఎప్పుడైతే రుక్మిణిగారిని శ్రీ కృష్ణుడు ఎత్తుకొని రథంలో కూర్చొపెట్టుకొని తీసుకువస్తుండగా రుక్మిణిగారి సోదరుడు తన సోదరిని విడిపించుటకు గుర్రంపై ఎక్కి వెంబడించినాడు. శ్రీకృష్ణుడైతే మొదట అతన్ని దండించినాడు. తరువాత రథం వెనుక కట్టి ఇడ్చుకెళ్లినాడు. రుక్మిణి కూడ శ్రీ కృష్ణుడి ప్రేమికా ఉండేను. వారి మధ్యలో రుక్మిణి సోదరుడు వచ్చియుండేను. శ్రీ కృష్ణుడు రుక్మిణి ప్రార్థనచే రుక్మిణి సోదరుడి ప్రాణంతో వదిలేసిరి. ఒకవేళ నేడు భగవాన్ కృష్ణులు వర్తమానంలో ఉండి ఉంటే, రాధ కూడ ఉంటే మరియు బరసానావాళ్లు మామ-అల్లుళ్లు ఒకరినొకరు ఇట్లే అనుకుంటే ఏమనంటే 'రాధే-రాధే"అని, దానిని శ్రీకృష్ణుడు ఇష్టపడేవారా? ఎన్నటికి ఇష్టపడరు, మామ-అల్లుళ్లని రథంకు కట్టి ఇడ్చుకెళ్లెవారు. ఒకవేళ మీరు ఎవరిదైన ప్రియురాలి పేరును తీసుకొని పెద్దగా అరచి చూడండి, ప్రేమించిన వారికీ ఏమి అనిపిస్తుంది? ఒకవేళ బలవంతుడైతే మూతి పగులకొడతాడు, బలహీనుడైతే ఏడుస్తాడు. తన ప్రాణంను తీసుకుంటాడు, వాడు ప్రసన్నుడైతాడా? లేదు. ఇందువలన ఈ నామంలు, ఎవైతే శాస్త్రప్రమాణీతమైనవి కావు, వాటి జపం వ్యర్థమైనది. శాస్త్ర ప్రమాణీత నామములు నా వద్ద కలవు. రండి మరియు మీ కళ్యాణం చేయించుకోండి.

ప్రశ్న :- మీరు ఒక ప్రశ్న (పూర్ణ గురువు యొక్క గుర్తింపు ఏమిటి?) సమాధానంలో ఒక చోట రాసినారు ఏమనంటే ప్రమాణితమైనది ఏమిటంటే ఓం నామ జపం శాస్త్ర ప్రమాణితమైనదని. (కాల్ బ్రహ్మ యొక్క పూజ చేయాలా వద్దా?) అను సమాధానంలో చాలా మంది ఋషిజనుల పూజని శాస్త్రవిధిని త్యాగంచేసి మనస్సుకునచ్చిన ఆచరణ అని అంటిరి, వారైతే ఓం నామ జపమే చేస్తుఉండిరి.

సమాధానం :- ఆ ఋషులు ఓం నామ జపంతోపాటు హఠయోగం చేస్తు ఘోర తపస్సు కూడ చేసేవారు. ఆ కారణంచేత వారి సాధనని శాస్త్రవిరుద్ధమని చెప్పితిని. ఓం నామ జపం శాస్త్ర

ప్రమాణీతమైనదే, కానీ మోక్షదాయకమైనది కాదు, దానిచే ఉత్తమంకానీ గతి (మోక్షం) ప్రాప్తించబడుతుంది. ఇందువలన ఆ ఋషుల పూజా విధానం శాస్త్రవిరుద్ధమైనది. వేదాలు మరియు గీతలో ఆ పూర్ణ పరమాత్మా యొక్క భక్తి చేయాలని చెప్పిరి. ఆయన భక్తి చేయకుండా మనస్సుకునచ్చిన పూజా శాస్త్రవిరుద్ధమైనది.

ప్రశ్న :- మహర్షి వాల్మీకిగారైతే సత్యయుగంలో ఉండి ఉంటిరి, వారు కూడ రామ్-రామ్ అని జపించేవారు. ఈ మంత్రములు కూడ శాస్త్ర ప్రమాణీతమైనవి కావా?

సమాధానం :- ముందు చెప్పియున్నాను ఏమనంటే గీతా అధ్యాయం 4 శ్లోకం 1-2లో గీతా జ్ఞానధాతా చెప్పినారు ఏమనంటే ఈ జ్ఞానము నేను సూర్యుడికి వినిపించితిని. ఆయన తన పుత్ర మనుకు వినిపించిరి. తరువాత కొందరు ఋషిజనులకీ ప్రాప్తించింది. సత్యయుగం ప్రారంభంలోనే వీరంతా సూర్య, మను, మరియు రాజర్షిలు ఉండిరి. దాని తరువాత ఈ జ్ఞానము నష్టం అయి పోయింది. మహర్షి వాల్మీకిగారి సప్త ఋషులు కలిసిఉండిరి. వారు తపస్సు చేసి సిద్ధిలని ప్రాప్తించుకొనిరి. ఆ హఠయోగం చేయు తప విధానంను మహర్షి వాల్మీకిగారికి వారు చెప్పిరి. ఆ హఠయోగ తపస్సుని మహర్షి వాల్మీకిగారు తనువు-మనస్సుతో శ్రద్ధతో చేసిరి. కొంత సమయం గడిచాకా శరీరంలోని పై భాగంలో(శిరస్సు) శబ్దం వినిపించి ఉండేను. "రామ్-రామ్"అని. ఆ శబ్ద ఉచ్చారణే మహర్షి వాల్మీకీగారు తపస్సు చేస్తు చేయసాగిరి. వినివారేకి అనిపించేది ఎలాఅంటే మరా, మరా అని అంటూనట్టు, వాస్తవంలో రామ్-రామ్ అనే ఉచ్చరించుచుండిరి. వారికీ తపస్సు ఫలం లభించింది, వారిలో సిద్ధులు ప్రవేశించాయి. వారి దివ్య దృష్టి తెరవబడింది. ఆ కారణంచేతనే వారు శ్రీ రామచంద్రుడి జన్మ కంటే వేల సంవత్సరాల పూర్వమే రామాయణం అనగా శ్రీ రామచంద్రుడి జీవనపు సర్వ సంఘటనల్ని రాసి ఉంచిరి, గ్రంథం పేరు "వాల్మీకీ రామాయణం" ఉండేను అది సంస్కృత భాషలో రాసి ఉండేను. రామ్-రామ్ జపంతో ఎలాంటి ఆధ్యాత్మిక లాభం కాదు. కానీ పరమాత్మాని బోదించు శబ్దం అవడంచే ఉచ్చరించడం వలన పరమాత్మా మరపు రాదు. ఇందువలన రామ్-రామ్ ఉచ్చరణ అనేది హిందూ ధర్మంలో ప్రాచీక కాలంనుండి ఉంది. స్వామి రామానందగారు రామ్-రామ్ శబ్దంతో సంబోధించేవారు. ఆయన శిష్యులు కూడ ఒకరినొకరు రామ్-రామ్ అని సంబోదించేవారు, కానీ జపంచేయు మంత్రం "ఓం" ఉండేను. ఈవిధంగా మేము కబీర్ పంథిలము "సత్ సాహెబ్"అని పిలుస్తాము. మా జప మంత్రము వేరు. ఆ భక్తిచే భగవంతుడి వరకు వెళ్లగలుగుతాము. సూక్ష్మవేదంలో చెప్పబడినది :-

సతగురు మిలే తో ఇచ్ఛా మేటై, పద్ మిలే పదై సమానా ।
చల్ హంసా ఉస్ లోక్ పఠాంఊ, జో అజర్ అమర్ అస్థానా ॥
చార్ ముక్తి జంహా చమ్పీ కరతీ, మాయా హెూ రహీ దాసీ ।
దాస్ గరీబ్ అభయ్ పద పరస్సై, మిలై రామ్ అవినాశి ॥

## "భక్తి ఏ ప్రభువుది చేయాలి" గీతా ప్రకారం

ఇందువలన సూక్ష్మవేదంలో చెప్పబడినది ఏమిటంటే :-

"భజన్ కరో ఉస్ రబ్ కా, జో దాతా హై కుల్ సబ్ కా"

**శ్రీమద్ భగవత్‌గీతా అధ్యాయం 15 శ్లోకం 1 నుండి 4 మరియు 16-17లో చెప్పబడినది** ఏమనంటే ఈ సంసారము ఒక వట/రావి చెట్టు మాదిరిగా ఉంది. ఏ సంత్ ఈ సంసారము రూపి రావి వృక్షము మూలం(వేళ్లు) నుండి మూడు గుణపు రూపి శాఖలు(కొమ్మలు) వరకు సర్వాంగములని

వేరు-వేరుగా చెబుతారు. (స: వేద విత్) ఆయన వేదాల తాత్పర్యము తెలిసినవాడు అనగా ఆయనే తత్వదర్శి సంత్.

తన ద్వారా రచించిన సృష్టి యొక్క జ్ఞానము మరియు వాస్తవిక ఆధ్యాత్మ జ్ఞానం పరమాత్మా స్వయం పృథ్వీపై ప్రకటితులై తన ముఖ కమలం నుండి వినిపిస్తారు. ప్రమాణం కోసం చదవండి కింది వేద మంత్రము. ఈ మంత్రముల ఫోటోకాపీ కృపతో చూడండి పుస్తకం "గీతా నీ జ్ఞాన అమృతం"లో, దాని అనువాదం ఆర్యసమాజపు ప్రవర్తకులు మహర్షి దయానందగారు మరియు అనుసరులు చేసినారు. దాని లోపాలు లేఖకుడు (సంత్ రామపాల్ దాస్) శుద్ధికరించినారు.

ఋగ్వేద మండల్ సంఖ్య. 9 సూక్త 86 మంత్రం 26-27, ఋగ్వేద మండల్ సంఖ్య. 9 సూక్త 82 మంత్రం 1-2, ఋగ్వేద మండల్ సంఖ్య. 9 సూక్త 96 మంత్రం 16 నుండి 20, ఋగ్వేద మండల్ సంఖ్య. 9 సూక్త 94 మంత్రం 1, ఋగ్వేద మండల్ సంఖ్య. 9 సూక్త 95 మంత్రం 2, ఋగ్వేద మండల్ సంఖ్య. 9 సూక్త 54 మంత్రం 3, ఋగ్వేద మండల్ సంఖ్య. 9 సూక్త 20 మంత్రం 1లో ప్రమాణం ఉంది ఏమనంటే ఏవరైతే సర్వ బ్రహ్మాండములను రచించినారో, అందరినీ పాలించు పరమేశ్వరులో, వారు సర్వ భువనాల పైనకల లోకంలో కూర్చొని ఉన్నారు. (ఋగ్వేద మండల్ సంఖ్య. 9 సూక్త 54 మంత్రం 3) ఆ పరమాత్మా అక్కడినుండి గతి చేసి అనగా శశరీరముగా వచ్చి ఇక్కడకు పృథ్వీపైకీ వస్తారు, భక్తుల సంకటములని నాశనం చేస్తారు. ఆయన పేరు కవిర్దేవ్ అనగా కబీర్ పరమేశ్వర్. ఇక్కడ మంచి ఆత్మలకీ లభిస్తారు/కలుస్తారు, వారికీ తత్వజ్ఞానమును తన ముఖ కమలంనుండి పలికి చెబుతారు. ఆ పరమాత్మా పైనలోకంలో కూర్చుని ఉన్నారు. (ఋగ్వేద మండల్ సంఖ్య. 9 సూక్త 86 మంత్రము 26-27, ఋగ్వేద మండల్ సంఖ్య. 9 సూక్త 82 మంత్రం 1-2 మరియు ఋగ్వేద మండల్ సంఖ్య. 9 సూక్త 20 మంత్రం 1)

పరమాత్మా పృథ్వీపై కవుల మాదిరి ఆచరణ చేస్తూ వ్యవహారము చేస్తారు. (ఋగ్వేద మండల్ సంఖ్య. 9 సూక్త 94 మంత్రం 1)

పరమాత్మా తన ముఖం నుండి వాణిని పలికి సాధకులకీ భక్తి చేయుటకు ప్రేరణ ఇస్తారు. పరమాత్మా భక్తి యొక్క గుప్త మంత్రములనీ ఆవిష్కరిస్తారు. (ఋగ్వేద మండల్ సంఖ్య. 9 సూక్త 95 మంత్రము 2)

పరమాత్మా తత్వజ్ఞానమును కవిర్వాణి (కబీర్‌వాణి) ద్వారా లోకోక్తులు, దోహాలు, చౌపాయిలు ద్వారా పలికి వినిపిస్తారు. ఆయన కవిర్దేవులే(కబీర్ పరమేశ్వరులే) ఏవరైతే సంత్ రూపంలో ప్రకటితమవుతారు. ఆ పరమేశ్వర్ ద్వారా ఋషి లేదా సంత్ ద్వారా రచింపబడిన అసంఖ్య వాణులు, ఏవైతే తత్వజ్ఞానమో, అవి వారి అనుసరుల కోసం అమృత తుల్య ఆనందదాయకము అవుతాయి.

ఆ పరమేశ్వరుడు ప్రసిద్ధ కవులలో నుండి ఒక ప్రసిద్ధ కవి పదవిని కూడ పొందుతారు. వారిని కవి అంటారు, కానీ ఆయన పరమాత్మా అవుతారు. ఆ పరమాత్మా మూడవ ముక్తి ధామం (సతలోకంలో) విరాజమానులై ఉండిరి. ఎలాఐతే మనుషులు వేరే వస్త్రములని ధరిస్తారో, అలానే ఆ పరమాత్మా వేరు-వేరు రూపాల్లో పృథ్వీపై ప్రకటితం అవుతారు. పైన తెలిపిన ఋగ్వేదంలోని మంత్రముల ద్వారా స్పష్టంగా ఉంది ఏమిటంటే పరమాత్మా తన అమరధామం నుండి వచ్చి పృథ్వీపై ప్రకటితులౌతారు. ఆయన మంచి ఆత్మలకీ లభిస్తారు. ఆయన తత్వదర్శి సంత్ యొక్క భూమికని పోషించి తత్వజ్ఞానమును దోహా, చౌపాయి, శబ్దములద్వారా తెలుపుతారు. ఆ పరమేశ్వరుడు సం॥ 1398 నుండి 1518 వరకు 120 సంవత్సరాలు పృథ్వీపై భారతదేశపు పావన భూమిపై కాశీ

నగరంలో నేతపనివాని రూపంలో ఉండి తత్వజ్ఞానమును తెలియజేసిరి.

కబీర్, అక్షర పురుష ఎక్ పేడ్ హై, క్షర పురుష వాకీ డార్ ।
తీనో దేవా శాఖా హై, పాత్ రూప సంసార్ ॥

విశేషం :- కబీర్ వాణి పుస్తకంలో ఒక వాణి ఇలా కూడ రాసి ఉంది :-

కబీర్, అక్షర పురుష వృక్ష తనా హై, క్షర పురుష హై డార్ ।
త్రయదేవ్ శాఖా భఏ, పాత్ జానో సంసార్ ॥

సరళార్థము :- వృక్షము యొక్క ఏ భాగం అయితే పృథ్వీ బయట కనిపిస్తుందో, దాని సమాచారం చెప్పబడినది ఏమనంటే వృక్షపు కాండమును "అక్షర పురుషుడు" అని తెలుసుకోండి. కాండం పైన ఎన్నో పెద్ద కొమ్మలు వస్తాయి, అందులోంచి ఒక కొమ్మని "క్షర పురుషుడి"గా తెలుసుకోండి. తరువాత ఆ కొమ్మకి మూడు శాఖలు వచ్చాయనుకుందాం. అవి ముగ్గురు దేవతలు :- (రజగుణ బ్రహ్మగారు, సతగుణ విష్ణువుగారు మరియు తమోగుణ శివగారు) అని తెలుసుకోండి మరియు ఆ శాఖలకీ కల ఆకులనీ జీవ-జంతువుగా భావించండి.

పరమేశ్వర్ కబీర్‌గారు తత్వజ్ఞానంలో అంతా జ్ఞానము చెప్పినారు. గీతా అధ్యాయం 4 శ్లోకం 32లో కూడ చెప్పబడినది ఏమనంటే యజ్ఞ అనగా ధార్మిక అనుష్టానముల సమాచారం (బ్రహ్మణ: ముఖే) సచ్చిదానంద ఘన బ్రహ్మ అనగా పరమ అక్షర బ్రహ్మ తన ముఖ కమలంనుండి పలికిరి, వాణిలో విస్తరించి చెప్పినారు, అది తత్వజ్ఞానము.

గీతా అధ్యాయం 4 శ్లోకం 34లో చెప్పబడినది ఏమనంటే ఏ తత్వజ్ఞానం అయితే పరమాత్మా స్వయంగా చెబుతారో, దానిని ఆయన కృప పాత్రులైన సంత్‌లే అర్థంచేసుకుంటారు. ఆ తత్వజ్ఞానమును నీవు తత్వదర్శి సంత్‌ల దగ్గరకు వెళ్లి తెలుసుకో(అర్థంచేసుకో). వారికీ దండవత్ ప్రణామం(సాష్టాంగ నమస్కారము=భూమిపై పొట్టపై పొడవుగా పడుకొని ప్రణామంచేయుట ) చేసి, నమ్రతాపూర్వకముగా ప్రశ్నించడం వలన ఆ తత్వదర్శి సంత్ తత్వజ్ఞాన ఉపదేశమును ఇస్తారు.

పరమేశ్వరులు ఈ తత్వజ్ఞానమును స్వయంగా పృథ్విపై ప్రకటితులై చెప్పి యండిరి. గీతా అధ్యాయం 15 శ్లోకం 1లో తత్వదర్శి సంత్ యొక్క గుర్తింపు చెప్పినారు ఏమనంటే ఏ సంత్ సంసారరూపి వృక్షమును మూలం నుండి సర్వ అంగములని తెలిసినవారో, ఆయనే తత్వదర్శి సంత్.

★ ఇపుడు తెలుసుకోండి సంసార రూపి వృక్షము యొక్క సర్వాంగములు :-

1. మూలం (వేరు) :- ఇది పరమ అక్షర బ్రహ్మయే, ఆయనే అందరి యజమాని(మాలిక్). అందరి ఉత్పత్తి కర్తా. అందరి పాలన-పోషణ చేయువారు, వారి సమాచారం గీతా అధ్యాయం 8 శ్లోకం 1 లో అడిగిన ప్రశ్నకు సమాధానం గీతా అధ్యాయం 8 లోని శ్లోకములు 3,8,9,10 మరియు 20, 21, 22లో ఇవ్వబడినది. దాని వర్ణనే గీతా అధ్యాయం 15 శ్లోకం 17లో ఉంది. గీతా అధ్యాయం 15 శ్లోకం 16లో ఇద్దరు పురుషులు చెప్పబడినారు :- 1. క్షర పురుషుడు, 2. అక్షర పురుషుడు. వీరిద్దరు మరియు వీరి అంతర్గంతంగా ఎన్ని ప్రాణులైతే ఉన్నవో, అవి అన్ని నాశనం కలవి. జీవాత్మ అయితే ఎవరిది చావదు.

గీతా అధ్యాయం 15 లోని శ్లోకం 17లో చెప్పబడినది ఏమనంటే (ఉత్తమ పురుష:) అనగా పురుషోత్తముడైతే (అన్య:) వేరే ఉన్నారు వారే (పరమాత్మా ఇతి ఉదాహృత్:) పరమాత్మా అనబడుతారు (య: లోక్ త్రయమ్) ఎవరైతే మూడు లోకాల్లో (అవిశ్య విభర్తి) ప్రవేశించి అందరి పాలనా-పోషణ చేస్తారు (అవ్యయ: ఈశ్వర:) అవినాశి పరమాత్ములు, ఈ పరమ అక్షర బ్రహ్మ

సంసార రూపి వృక్షం యొక్క మూలం రూపి పరమేశ్వరులుగా ఉన్నారు. వీరి ఆ పరమాత్ములు , ఎవరి విషయంలో అయితే గరీబదాస్‌గారు చెప్పినారు ఏమనంటే :-

'భజన కరో ఉస్ రబ్ కా, జో దాతా హై కుల్ సబ్ కా"

ఈయన అసంఖ్య బ్రహ్మాండాలకీ యజమాని. ఈయన క్షర పురుషుడు మరియు అక్షర పురుషుడి మాలిక్ కూడ మరియు ఉత్పత్తికర్తా.

**2.** అక్షర పురుషుడు :- ఈయన్ని సంసారరూపి వృక్షము యొక్క కాండముగా భావించండి. ఈయన **7** సంఖ బ్రహ్మాండాలకీ ప్రభువు, నాశనం కలవారు.

**3.** క్షర పురుషుడు :- ఈయనే గీతా జ్ఞానదాతా, వీరిని "క్షర పురుషుడు" అంటారు. వీరు కేవలం **21** బ్రహ్మాండాలకీ ప్రభువు, నాశనం కలవారు.

**4.** ముగ్గురు దేవతలు (రజోగుణ బ్రహ్మా, సతగుణ విష్ణు మరియు తమోగుణ శివుడు) మూడు శాఖలు :- వీరు ఒక బ్రహ్మాండంలోని మూడు లోకాలలో (పృథ్విలోకం, పాతాళలోకం మరియు స్వర్గ లోకం) ఒక్కోక్క విభాగపు మంత్రులు, యజమానులు.

ఎలాఅంటే = రజోగుణ విభాగంకు శ్రీ బ్రహ్మాగారు యజమానులు, దాని ప్రభావంచే సర్వ ప్రాణులు సంతానోత్పత్తి చేస్తాయి. సతగుణ విభాగంకు శ్రీ విష్ణువుగారు యజమానులు, దానిచే ఒరికి ఒకరియందు మమతా ఉంటూ ఉంటుంది, కర్మానుసారంగా అందరికీ చేసిన ఫలమును ఇస్తారు.తమోగుణం విభాగంకు శ్రీ శివుడుగారు యజమానులు, వారిచే సర్వ అంతం అవుతుంది మరియు ఆకుల రూపంలో సంసారంలోని ప్రాణులుగా భావించండి. ఇది సంసారరూపి వృక్షము యొక్క సర్వాంగముల వేరు-వేరు సమాచారము. ఈ జ్ఞానము స్వయం కబీర్ పరమేశ్వరులే తమ ముఖ కమలం నుండి పలికి ఉండిరి. అది కబీర్ వాణి, కబీర్ బీజక్, కబీర్ శబ్దావలీ మరియు కబీర్ సాగర్‌లో శ్రీ ధని ధర్మదాస్ (బాంధవగఢ్ వాస్తవ్యులు) ద్వారా లిఖించబడి ఉండేను. పరమేశ్వరులైతే చెప్పియుండిరి, వారి కృపతోనే వర్తమానంలో ఈ దాసుడు (సంత్ రామపాల్ దాస్) అర్థంచేసుకొని ఉన్నాడు. ఈ కృప పరమేశ్వర్ కబీర్‌గారి దయయే సంపూర్ణ ఆధ్యాత్మిక జ్ఞానము నాకు ప్రాప్తించబడి ఉంది.

గీతా అధ్యాయం **15** శ్లోకం **1** ప్రకారం తత్వదర్శి సంత్ యొక్క గుర్తింపు ద్వారా కూడ ఇది సిద్ధించింది ఏమనంటే ఈ దాసుడు (సంత్ రామ్‌పాల్‌దాస్) ఆ తత్వదర్శి సంత్‌యే.

గీతా అధ్యాయం 15 శ్లోకం 1 నుండి 4 మరియు 16 నుండి 17 యొక్క సారాంశ రూప చిత్రము. (పేజి 219)

మరల ప్రసంగం పైకి వద్దాము ఏమనంటే 'భజన కరో ఉస్ రబ్ కా, జో దాతా హై కుల్ సబ్ కా"

ఇప్పటివరకు అయితే ఇదియే చెప్పబడినది ఏమిటంటే భక్తి చేయాలి కానీ ఇపుడు ఇది స్పష్ట చేస్తాను ఏమనంటే భక్తి ఎవరిది చేయాలి? **1.** శ్రీబ్రహ్మాగారు రజోగుణం లేదా **2.** శ్రీ విష్ణువుగారు సతగుణం లేదా **3.** తమోగుణం శ్రీ శివగారి రూపంలోని మూడు శాఖలది లేదా **4.** క్షర పురుషుడు, గీతా జ్ఞానదాతా కొమ్మది లేదా **5.** అక్షర పురుషుడు కాండంది లేదా **6.** పరమ అక్షర బ్రహ్మది = మూలం(వేరు)ది.

ఉదహరణ :- ఒకవేళ మనము నర్సరీనుండి మామిడి మొక్కని తీసుకొని వస్తాము, దానిని మన పొలంలో లేదా ఇంటిలోని వాకిలిలో నాటుతామైతే ఎలా నాటుతాము?

భూమిలో రంధ్రం తవ్వుతాము, మొక్క మూలం (వేర్లని)ను రంధ్రంలో ఉంచి మట్టిని వేసి పూడ్చుతాము. తరువాత మొక్క వేళ్లకీ(మూలం) నీళ్లు పోసి పోషణ చేస్తాము, ఎరువు వేస్తాము

అనగా మొక్క మూలంకు పూజ చేస్తాము. మూలం(వేర్ల) ద్వారా ఆహారం కాండంలోకి, కాండం తనకు కావల్సిన ఆహారంను ఉంచుకొని మిగిలినదానిని ముందుకు కొమ్మలకీ పంపిస్తుంది. కొమ్మ తనకు అవసరం ఉన్నంత ఉంచుకొని శేషంను శాఖలకీ పంపిస్తుంది. ఈవిధంగా శాఖలు మిగిలిన భోజనంను ఆకుల వరకు పంపిస్తాయి. ఈవిధంగా ఆ మొక్క చెట్టై/వృక్షమై ఫలములనీ ఇస్తుంది.

పాఠకజనులు చాలా బుద్ధిమంతులు. అర్థం చేసుకున్నారనుకుంటా ఏమనంటే మనము ఏ పరమాత్మా పూజ చేయాలో?

సూక్ష్మవేదంలో పరమేశ్వర్ కబీర్‌గారు చెప్పినారు ఏమనంటే :-

కబీర్, ఎకై సాధై సబ్ సధై, సబ్ సాధై సబ్ జాయ్ ।
మాలీ సించై ముల్ కుం, ఫులై ఫలై అఘాయ్ ॥

ఒక మూల పురుషుడి పూజ చేయడం వలన సర్వ దేవతల పూజ అయిపోతుంది, ఏదైతే శాస్త్రానుకూలమైనది. ఎవరైతే మూడు దేవతల్లో నుండి ఒకరి లేదా ఇద్దరి (శ్రీ విష్ణు సతగుణం మరియు శ్రీ శంకర్ తమోగుణం) పూజ చేస్తారు లేదా ముగ్గురు దేవతల పూజ ఇష్టరూపంలో చేసినట్లయితే అది గీతా అధ్యాయం **13** శ్లోకం **10** వర్ణించినట్లు అవ్యభిచారణి భక్తి కాకుండుటచే వ్యర్థమైనది. ఎలాఅంటే ఏ స్త్రీ అయితే తన భర్త కాకుండా వేరే పురుషుడితో శారీరిక సంబంధం ఉంచుకోనదో, ఆమె అవ్యభిచారణి స్త్రీ అనబడుతుంది. ఏదైతే ఎందరో పురుషుల సంపర్కంలో ఉంటుందో, ఆమె వ్యభిచారణి అగుటచే సమాజంలో నిందిచదగునట్లు ఉంటుంది. ఆమె భర్త హృదయం నుండి దిగిపోతుంది.

శాస్త్రానుకూలమైన సాధనా అనగా సరిగ్గా నాటబడిన భక్తి రూపి మొక్క చిత్రము ఇదే పుస్తకంలో పేజి **220** పై మరియు శాస్త్రవిరుద్ధ సాధనా అనగా వ్యతిరేకంగా నాటబడిన భక్తిరూపి మొక్క యొక్క చిత్రము/పటం పేజి **221**పూ కలదు చూడండి.

పై ప్రమాణాలవలన స్పష్టం అయింది ఏమిటంటే ఒక మూల యజామని(మాలిక్) భక్తి చేయడం వలన సాధకుడి ఆత్మ-కళ్యాణం సంభవం అవుతుంది.

మిగత ప్రమాణాలు :- గీతా అధ్యాయం **3** శ్లోకం **10** నుండి **15**లో ఈ పైన తెలిపిన భక్తి యొక్క సమర్థన చేయబడినది.

★ గీతా అధ్యాయం **3** శ్లోకం **10** = ప్రజాపతి అనగా సమూహపు యజమాని సృష్టి ఆదిలో యజ్ఞ సహితంగా అనగా ధార్మిక అనుష్ఠానముల జ్ఞానం సహితముగా ప్రజలని ఉత్పత్తి చేసి ఆదేశం ఇచ్చి ఉండిరి ఏమనంటే మీరు అంతా ధార్మిక అనుష్ఠానములద్వారా వృద్ధిని పొందండి. ఈ యజ్ఞం అనగా ధార్మిక అనుష్ఠానం ప్రజలైన మీకు కోరుకున్న భోగంను ప్రసాదించును. (గీతా అధ్యాయం **3** శ్లోకం **10**)

★ ఈ శాస్త్రానుకూల ధార్మిక అనుష్ఠానం ద్వారా దేవతల (సంసారరూపి వృక్షపు శాఖల) ని ప్రసన్నం(ఉన్నతముగా) చేసుకోండి అనగా పూర్ణ పరమాత్మా (మూల మాలిక్) ను ఇష్టుడిగా భావించి సాధన చేయడం వలన శాఖలు తనకుతానుగా ఉన్నతమవుతాయి ఎలాఅనేది ముందే తెలిపితిని. తరువాత ఆ దేవతలు (శాఖలు పెద్దవై ఫలములు ఇస్తాయి) మిమ్ముల్ని ఉన్నతులుగా చేస్తాయి అనగా ఎప్పుడైతే మనం శాస్త్రనుకూలమైన సాధన చేస్తామో మన భక్తి కర్మలు తయారవుతాయి, కర్మ ఫలం ఈ ముగ్గురు దేవతలు (శ్రీబ్రహ్మాగారు, శ్రీవిష్ణువుగారు మరియు శ్రీ శివగారి రూపి శాఖలు) ఇస్తారు. ఈవిధంగా ఒకరినొకరు ఉన్నతులుగా చేసుకుంటూ మీ కళ్యాణం అవుతుంది మరియు దీనవలన రెండవ పరమాత్మాకీ ప్రాప్తంచబడుతారు. (ఈ జ్ఞానము గీతా జ్ఞానదాతా

చెప్పుచున్నాడు) (గీతా అధ్యాయం 3 శ్లోకం 11)

★ శాస్త్రానుకూలముగా చేయబడిన యజ్ఞం అనగా అనుష్ఠానముల ద్వారా పెద్దగా అయిన దేవతా అనగా సంసార రూపి మొక్కల శాఖలు/కొమ్మలు ప్రజలైన మీకు అడగకుండానే ఇష్ట భోగములని నిశ్చయముగా ఇస్తు ఉంటాయి. ఎలాఐతే మొక్క వేళ్లని పోషించుట వలన మొక్క చెట్టు అవుతుంది మరియు శాఖలు/కొమ్మలు పండ్లతో నిండి ఉంటాయి. తరువాత ఆ వృక్షపు శాఖలు తనకుతానుగా ప్రతి సంవత్సరం ఫలములు ఇస్తు ఉంటాయి అనగా మీరు చేసిన శాస్త్రానుకులమైన భక్తి కర్మ యొక్క ఫలము ఎర్దైతే జమ అవుతుందో, దానినే ఈ దేవతలు ఇస్తు ఉంటారు, మీరు అడగండి లేదా అడక్కండి. ఒకవేళ ఆ దేవతల ద్వారా ఇవ్వబడిన మీ కర్మ సంస్కారపు ధనం మరల ధర్మకార్యములో ఖర్చుచేయకపోతే ఆ సాధకుడు భక్తి దొంగ అవుతాడు. అతడు భవిష్యత్తులో పుణ్య రహితుడై హానిని అనుభవిస్తాడు. (గీతా అధ్యాయం 3 శ్లోకం 12)

★ యజ్ఞంలో మిగిలిన అన్నంను తిను సంత్‌జనులు అన్ని పాపములనుండి ముక్తులైతారు. భావార్థము ఏమిటంటే తత్వదర్శి సంత్ మొట్టమొదట పరమ అక్షర బ్రహ్మకీ భోగంను పెట్టి తరువాత మిగిలిన భోజనాన్ని అందరూ భక్తులకీ వితరణ/వడ్డింపు చేస్తారు. ఇది గుర్తింపు సత్య సాధనాది అయితే ఆ సంత్ సర్వ భక్తి మంత్రములు కూడ శాస్త్రానుకూలంగా ఇస్తాడు. అందుచేత సాధకుడు సర్వ పాపములనుండి ముక్తుడై సత్యలోకంలోకి వెళ్లిపోతాడు మరియు ఈ పాపులైతే శాస్త్రవిధి అనుసారంగా ధార్మిక క్రియలు చేయరో లేదా ధర్మం చేయరో, కేవలం తమ శరీర పోషణ కోసం అన్నం వండుకుంటారో, వారైతే పాపమునే తింటారు. (గీతా అధ్యాయం 3 శ్లోకం 13)

★ సంపూర్ణ ప్రాణులు అన్నం నుండే ఉత్పత్తి అవుతాయి అనగా అన్నం తినడం వలనే శరీరంలో సంతానోత్పత్తి చేయు పదార్థం తయారవుతుంది, దానిచే సర్వ ప్రాణుల ఉత్పత్తి అవుతుంది. అన్నం యొక్క ఉత్పత్తి వర్షం వలన అవుతుంది. వర్షం శాస్త్రవిధి అనుసారంగా చేసిన యజ్ఞం అనగా ధార్మిక అనుష్ఠానంవలన అవుతుంది. యజ్ఞం అనగా ధార్మిక అనుష్ఠానములు శాస్త్రములలో వర్ణిత విధితో చేయబడుతాయి. కర్మలని బ్రహ్మ అనగా క్షర పురుషుడి నుండి ఉత్పన్నం అయినవిగా భావించు ఎందుకంటే మనము బ్రహ్మ (కాల్) లోకంలోకి వచ్చియున్నామైతే మనకీ కర్మ చేయడం వలనే అన్ని ప్రాప్తించబడుతాయి. ఎప్పుడైతే మనం సత్యలోకంలో ఉంటిమో, అప్పుడు కర్మ చేయకుండానే అన్ని ప్రాప్తించబడేవి. ఇందువలనే చెప్పబడినది ఏమనంటే కర్మలని బ్రహ్మ ఉత్పన్నం అయినవిగా భావించు మరియు బ్రహ్మ(కాల్) యొక్క ఉత్పత్తి అవినాశి పరమాత్మాచే అయింది. (దాని వర్ణన గీతా అధ్యాయం 15 శ్లోకం 17 లో ఉంది మరియు సృష్టి రచనా అధ్యాయంలో చదవండి) దీనివలన సిద్ధిస్తున్నది ఏమిటంటే (సర్వగతమ్ బ్రహ్మ) సర్వవ్యాపి పరమ అక్షర పరమాత్మా అనగా పరమ అక్షర బ్రహ్మ ఎల్లవేళలా/సదా యజ్ఞంలలో అనగా ధార్మిక అనుష్ఠానములలో (ప్రతిష్ఠితమ్) ప్రతిష్ఠించి ఉన్నారు అనగా అన్ని ధార్మిక క్రియల్లో పరమ అక్షర బ్రహ్మ ఇష్టరూపంలో పూజ్యుడు. (గీతా అధ్యాయం 3 శ్లోకం 14-15)

పరమ అక్షర బ్రహ్మ గీతా జ్ఞానదాతా కంటే అన్యుడు(వేరు).

గీతా జ్ఞానదాతా స్వయం గీతా అధ్యాయం 18 శ్లోకం 62లో చెప్పినారు ఏమనంటే హే భారత్! నీవు సర్వభావముతో (అన్యులు కాకుండా ఒక్కరినే అన్నిగా భావించి) ఆ పరమేశ్వరుడి అనగా పరమ అక్షర బ్రహ్మ శరణులోకి వెళ్లు, ఆ పరమేశ్వరుడి కృపతోనే నీవు పరమ శాంతిని మరియు శాశ్వత స్థానము అనగా సనాతన పరమ ధామంను ప్రాప్తించుకుంటావు.


బ్రహ్మ
గీతా అధ్యాయం 15
శివ
విష్ణు
శ్లోకం 1 నుండి 4 ,
శ్లోకం 16-17 యొక్క
వివరణ (చిత్ర పటము)
కొమ్మ (శాఖా)
బ్రహ్మ (క్షర పురుషుడు)
కబీర్, అక్షర పురుష్ ఎక్ పేడ్ హై,
నిరంజన్ వాకి డార్ ।
తీనో దేవా శాఖా హై,
పాత్ రూప సంసార్
అక్షర పురుషుడు
(పరబ్రహ్మ)
కాండము
కబీర్ సాహెబ్
మూలం వేర్లు
శాస్త్రానుకూల
సాధన
అనగా సరిగ్గా నాటబడిన భక్తి రూపి మొక్క

★ గీతా అధ్యాయం 15 శ్లోకం 4లో గీతా జ్ఞానధాతా చెప్పియున్నారు ఏమనంటే తత్వదర్శి సంత్ లభించిన తరువాత తత్వజ్ఞాన రూపి ఆయుధం ద్వారా అజ్ఞానంను కోసివేసి పరమేశ్వరుడి ఆ పరమ పదం యొక్క అన్వేషణ చేయాలి/ వెదకాలి, ఎక్కడికైతే వెళ్లిన తరువాత సాధకుడు తిరిగి మరల ఎన్నడు సంసారంలో జన్మించరు అనగా వారికి సనాతన పరమధామం ప్రాప్తించబడుతుంది, అక్కడ పరమశాంతి ఉంది, ఎలాంటి కష్టం లేదు, అక్కడ మృత్యువు అవదు, అక్కడ వృద్ధావస్థా అనగా ముసలితనం ఉండదు, ఎలాంటి పదార్థముల లేమి(లేకుండుట) లేదు. ఏ పరమేశ్వరుడిచే సంసార రూపి వృక్షము విస్తరణని ప్రాప్తించుకొని ఉందో, అట్టి పరమేశ్వరుల భక్తి చేయాలి.

గీతా అధ్యాయం 13 శ్లోకం 17 లో గీతా జ్ఞానధాతా చెప్పియున్నారు ఏమనంటే ఆ పరబ్రహ్మ అనగా నాకంటే వేరే ప్రభువు ఇంకో శబ్దములో పరమ అక్షర బ్రహ్మ (వారి గురించి గీతా అధ్యాయం 8 శ్లోకం 3లో చెప్పబడినది) జ్యోతులకీ కూడ జ్యోతి, మాయా కంటే గొప్పవారిగా అనబడుతారు, బోదరూప(తెలుసుకొనుటకు యోగ్యుడు) పరమాత్మా తత్వజ్ఞానంతో ప్రాప్తింపచేసుకొనుటకు యోగ్యుడు మరియు అందరి హృదయంలో విశేష రూపంలో స్థితుడై ఉన్నాడు.

(గీతా అధ్యాయం 13 శ్లోకం 17)

విచారం చేయండి:- ఏ తత్వజ్ఞానంచే పరమ అక్షర బ్రహ్మ ప్రాప్తించబడుతారో, దానిని సూక్ష్మవేదం కూడ అంటారు. దాని జ్ఞానము గీతా జ్ఞానధాతకీ లేదు. ఇందువలన గీతా జ్ఞానధాతా గీతా అధ్యాయం 4 శ్లోకం 32 మరియు 34లో చెప్పినారు ఏమనంటే యజ్ఞంలు అనగా ధార్మిక అనుష్టానముల విస్తారమైన జ్ఞానమును స్వయం(బ్రహ్మణ: ముఖే) సచ్చిదానంద ఘన బ్రహ్మ పరమాత్మా అనగా పరమ అక్షర బ్రహ్మ తన ముఖ కమలం నుండి పలికి చెబుతారు, అది సచ్చిదానంద ఘన బ్రహ్మ వాణి అనబడుతుంది, దానిని తత్వజ్ఞానము అంటారు. దానిని తెలుసుకోని సాధకుడు సర్వ పాపములనుండి ముక్తుదవుతాడు. (గీతా అధ్యాయం 4 శ్లోకం 32)

★ పాఠకులతో నివేదన ఏమిటంటే గీతా అధ్యాయం 4 శ్లోకం 32 యొక్క మూల పాఠ్‌లో(ఒరిజినల్ పుస్తకంలో) "బ్రహ్మణ:" శబ్దం ఉంది. గీతా ప్రెస్ గోరఖపూర్ ద్వారా ప్రకాశిత గీతా లేదా మిగతా స్థానాలనుండి ప్రచురిత గీతాలో అనువాదకులు బ్రహ్మణ: యొక్క అర్థం "వేద్" అని రాసినారు అది తప్పు.

గీతా అధ్యాయం 17 శ్లోకం 23లో కూడ "బ్రహ్మణ" శబ్దం ఉంది, అందులో అనువాదకులు అర్థం సరిగ్గా "సచ్చిదానంద ఘన బ్రహ్మ" అని చేసినారు. ఇందువలన గీతా అధ్యాయం 4 శ్లోకం 32లో "బ్రహ్మణ: ముఖే" యొక్క అర్థం సచ్చిదానంద ఘన బ్రహ్మ ముఖ కమలం నుండి ఉచ్చరించబడిన వాణి అనుట సరియైనదే.

గీతా అధ్యాయం 4 శ్లోకం 34లో గీతా జ్ఞానధాతా చెప్పినారు ఏమనంటే ఆ తత్వజ్ఞానము, ఏదైతే పరమేశ్వరుడు తన ముఖ కమలం నుండి చెబుతారు, నీవు తత్వదర్శి సంత్‌ల వద్దకు వెళ్లి తెలుసుకో, వారికీ దండవత్(సాష్టాంగ) ప్రణామం చేయడంవలన, నమ్రత పూర్వకముగా ప్రశ్నలు అడగడంవలన వారు పరమాత్మా తత్వంను బాగుగా తెలిసిన తత్వదర్శి మహాత్మా నీకు తత్వజ్ఞానమును ఉదేశిస్తారు.

ప్రభు ప్రేమి పాఠకజనులారా! దీనివలన సిద్ధిస్తున్నది ఏమిటంటే ఆ తత్వజ్ఞానము, దేనిచేతనైతే పరమాత్మా ప్రాప్తించబడుతాడో, గీతా గ్రంథంలో లేదు. గీతా నాలుగు వేదాల (ఋగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అథర్వణవేదం) సంక్షిప్త రూపము, వాటి సారాంశము. దీనివలన

తెలుస్తున్నది సూక్ష్మవేదపు తత్వజ్ఞానము ఏ ప్రచురిత సద్గ్రంథాలల్లో లేదు అని. ఆ జ్ఞానము నా(సంత్ రామపాల్ దాస్) వద్ద ఉంది, విశ్వంలో ఎవరి వద్ద లేదు.

ప్రశ్న :- ఏమిటి శ్రీ బ్రహ్మగారు రజగుణం, శ్రీ విష్ణువుగారు సతగుణం మరియు శ్రీ శివగారు తమోగుణం కూడ ఇష్ట రూపంలో పూజ్యులు కారా? హిందూ ధర్మంలో ఈ దేవతల పూజయే చేయబడుతుంది. హిందూ ధర్మగురు, శంకరాచార్యులు మరియు వేరేవారు వీరి పూజయే ఇష్ట రూపంలో భావించి చేయండి అని చెప్తారు, వారు స్వయంగా కూడ చేస్తారు. మీ మాట అవిశ్వసనీయంగా అనిపిస్తుంది, మీరు గీతద్వారా ప్రమాణీకరించగలరా ఏమిటి?

సమాధానము :- హిందూ ధర్మపు ధర్మగురువులకీ తమ సద్గ్రంథాలదే జ్ఞానము లేదు. ఎలాఐతే అక్షర జ్ఞానము ఇచ్చు అధ్యాపకునికీ తన పాఠ్యపుస్తకముల విషయం జ్ఞానము లేకుంటే ఆ అధ్యాపకుడు విధ్యార్థులకోసం హానికారకుడు అవుతాడు. ఆ శిక్షకుడు సరియైనవాడు కాదు, ఈ దశయే హిందూ ధర్మపు ధర్మగురువులది ఉంది.

ప్రమాణం :- శ్రీమద్ భగవత్గీతా అధ్యాయం 7 శ్లోకం 12 నుండి 15లో గీతా జ్ఞానధాతా చెప్పినారు ఏమనంటే మూడు గుణాలచే(రజగుణ శ్రీబ్రహ్మగారిచే ఉత్పత్తి, సతగుణ శ్రీవిష్ణువుగారిచే స్థితి మరియు తమోగుణ శ్రీ శివగారిచే సంహారము) ఏదైతే జరుగుచున్నదో, దానిని నియమించినవాడను నేను, కానీ వారిలో నేను మరియు వారు నాలో లేరు. (గీతా అధ్యాయం 7 శ్లోకం 12)

మొదట ఇది ప్రమాణికరిద్దాం ఏమనంటే రజగుణ బ్రహ్మ, సతగుణ విష్ణువు మరియు తమోగుణ శివుడని :-

1. మార్కండేయ పురాణం (గీతా ప్రెస్ గోరఖపూర్ ద్వారా ప్రచురిత కేవలం హిందిలో సచిత్ర మోటా టైప్) లోని పేజి 123 పై రాసి ఉంది ఏమనంటే బ్రహ్మ, విష్ణు మరియు మహేశ్, బ్రహ్మ యొక్క ప్రధాన శక్తులు. ఇవే మూడు గుణములు, వీరే మూడు దేవతలు.

2. శ్రీదేవి పురాణం (శ్రీ ఖేమచన్ద శ్రీ కృష్ణ వేంకటేశ్వర్ ప్రెస్ ముంబయి ద్వారా ప్రచురిత) మూడవ స్కంధం అధ్యాయం 5 శ్లోకం 8లో చెప్పబడినది :-

యదా దయాదర్మనా సదా అమ్బికే కథమ్ అహమం విహిత: తమోగుణ:
కమలజ: రజగుణ: కథమ్ విహిత: చ శ్రీ హరి: సతగుణ: (దేవి పురాణం 3/5/8)

అనువాదం :- భగవాన్ శివుడు తన మాతా దుర్గాగారిని ప్రశ్నిస్తున్నారు ఏమనంటే హే మాత:! ఒకవేళ మీరు మాపై దయాయుక్తులైతే నన్ను తమోగుణుడిగా ఎందుకు ఉత్పత్తి చేసినారు? కమలం నుండి ఉత్పన్న బ్రహ్మగారిని రజోగుణం మరియు శ్రీ విష్ణువుగారిని సతగుణిడిగా ఎందుకు తయారుచేసినారు?

దీనివలన ప్రమాణీకరించింది ఏమిటంటే 1. రజోగుణం అనండి లేదా బ్రహ్మగారు అనండి, 2. సతగుణం అనండి లేదా శ్రీ విష్ణువు అనండి, 3. తమోగుణం అనండి లేదా శివగారు అనండి.

★ గీతా అధ్యాయం 7 శ్లోకం 12 యొక్క భావార్థము :- గీతా జ్ఞానధాతా కాల్ బ్రహ్మయే. ప్రమాణం గీతా అధ్యాయం 11 శ్లోకం 31-32, అధ్యాయం 11 శ్లోకం 31లో అర్జునుడు అడిగినాడు ఏమనంటే హే మహానుభావు! మీరు ఎవరు? వాస్తవానికి శ్రీ కృష్ణుడు అయితే అర్జునుడికి బావమరది అవుతాడు. శ్రీ కృష్ణుడి సోదరి సుభద్రా వివాహం అర్జునుడితో అయి ఉండేను. విచారం చేయండి ఒకవేళ గీతా జ్ఞానధాతా శ్రీకృష్ణుడైతే అర్జునుడికీ ఇది తెసుకోవాలని పరిస్థితి రాకుండేది

ఏమనంటే మీరు ఏవరు? అని. బావ తన బామర్దిని గుర్తుపట్టదా ఏమిటి? వాస్తవంలో శ్రీ కృష్ణుడి శరీరరంలో ప్రేతంగా ప్రవేశించి కాల్ బ్రహ్మ గీతా జ్ఞానమును చెప్పుచుండేను. ("అధిక ప్రమాణంకోసం చదవండి పుస్తకములు "గీతా తేరా జ్ఞాన అమృతం", "గహరి నజర్ గీతా మేం", "జ్ఞాన గంగా" ఆధ్యాత్మిక జ్ఞానగంగా మరియు చూడండి సత్సంగముల D.V.D. శ్రీమద్ భగవత్ గీతాజ్ఞానమును ఎవరు చెప్పినారు. ఇదంతా మా WebSite= www.jagatgururampalji.org పై ఉంది, ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. YouTube పై కూడ Search చేయవచ్చు. (Satsang Barwala Ashram or Sant Rampalji Ji). గీతా జ్ఞానధాతా కాల్ బ్రహ్మయే. గీతా అధ్యాయం **11** శ్లోకం **32**లో స్వయం అనుచున్నాడు ఏమనంటే నేను కాల్‌ను, ఇప్పుడు ప్రవృత్ అనగా ప్రకటితుడనైనాను. ఒకవేళ శ్రీకృష్ణుడు గీతా జ్ఞానం చెబుతున్నట్లయితే ఇలా అనేవారు కాదు ఏమనంటే నేను ఇప్పుడు వచ్చినానని ఎందుకంటే శ్రీకృష్ణుడు మొదటినుండియే విద్యామానులై ఉండిరి. శ్రీకృష్ణుడు మొదటేప్పుడు అనలేదు నేను(తను) కాల్‌ను అని, తరువాత కూడ ఎన్నడు అనలేదు ఏమనంటే అందరిని నాశనం చేయుటకు పెద్దగా అయిన కాల్‌ను అని. కౌరవుల సభలో తన విరాట రూపం చూపించి ఉంటిరి. విరాట్‌రూపం భక్తి యుక్త ప్రత్యేక ఆత్మకీ ఉంటుంది. కొందరే దీనిని ప్రకటించగలరు. ఇది భక్తి శక్తి అనుసారంగా అవుతుంది.

గీతా జ్ఞానధాతా గీతా అధ్యాయం **11** శ్లోకం **47**లో చెప్పినారు ఏమనంటే అర్జున్! నా ఈ విరాటరూపం నీవు కాకుండా ఇంతకీ పూర్వము ఏవరు చూడలేదు. "పాఠకులకీ నివేదన ఏమిటంటే శ్రీ కృష్ణుడుగారు అయితే తన విరాట్ రూపంను మొదట కౌరవుల సభాయందు చూపించి ఉండిరి. దానిని ఉపస్థితులైన వందల కౌరవులతోపాటు వేలమంది చూసి ఉండిరి. ఒకవేళ శ్రీ కృష్ణుడుగారు గీతా జ్ఞానంను చెబుతున్నట్లయితే/పలుకుచున్నట్లయితే ఇలా ఎన్నటికి అనేవారు కాదు ఏమనంటే ఇది నా విరాట రూపం నీవు కాకుండా ఇంతకీ ముందు ఎవ్వరును చూడలేదు అని. దీనివలన స్పష్టంగా ఉంది ఏమనంటే గీతా జ్ఞానధాతా "కాల్ బ్రహ్మ"యే, ఎవరినైతే గీతా అధ్యాయం **15** శ్లోకం **16**లో క్షర పురుషుడు అని చెప్పబడినది. ఆయన అధ్యాయం **8** శ్లోకం **13**లో చెప్పినారు ఏమనంటే :-

"ఓం ఇతి ఎకాక్షరమ్ బ్రహ్మ వ్యవహారన్ మామ్ అనుస్మరన్
య: ప్రయాతి త్యజన్ దేహమ్ స: యాతి పరమామ్ గతిమ్"

సరళార్థము :- గీతా జ్ఞానధాతా చెప్పుచున్నారు ఏమిటంటే (మామ్ బ్రహ్మ) బ్రహ్మ అయిన నా (ఓం ఇతి ఎకాక్షరమ్) ఇది ఒక్క ఓం అక్షరం ఉంది. (వ్యవహారన్) ఉచ్చరణ చేస్తు (అనుస్మరన్) స్మరణచేస్తు (య: ప్రయాతి త్యజన్ దేహమ్) ఏ సాధకుడు శరీరం త్యాగంచేసి వెళ్తాడో, (స: యాతి పరమామ్ గతిమ్) అతను ఓం నామం ద్వారా అగు పరమగతికీ ప్రాప్తించబడుతాడు. దీనిని ఇంకా స్పష్టం చేస్తాను.

శ్రీదేవి పురాణం (సచిత్ర మోటా టైప్ కేవలం హింది, గీతా ప్రెస్ గోరఖపూర్ ద్వారా ప్రచురిత) యొక్క ఏడవ స్కందంలో పేజి **562-563**పై ప్రకరణ ఉంది ఈవిధంగా :-

శ్రీదేవిగారు రాజా హిమాలయగారికీ బ్రహ్మ జ్ఞానోపదేశం ఇస్తుంది. అనింది ఏమనంటే హే రాజన్! నీవు ఓం నామం యొక్క జపం చేయ్ దానిచే బ్రహ్మ యొక్క ప్రాప్తి అవుతుంది. ఈ ఓం నామం బ్రహ్మ జప మంత్రము మరియు అన్ని విషయాల్ని, పూజలని త్యాగంచేసి కేవలం ఒక్క ఓం నామ యొక్క జపం చేయ్, బ్రహ్మ ప్రాప్తి ఉద్దేశ్యంను ఉంచుకో, నీ కళ్యాణం అగుగాక. దీనివలన బ్రహ్మకీ ప్రాప్తించబడుతావు, ఆ బ్రహ్మ దివ్య ఆకాశ రూపి బ్రహ్మలోకంలో ఉంటాడు. ఈ

దేవి మహాపురాణంచే స్పష్టం అయింది ఏమనంటే ఓం నామ జపం బ్రహ్మగారిదని.

మిగత ప్రమాణం :- శ్రీ శివ మహాపురాణం ( గీతా ప్రెస్ గోరఖపూర్ ద్వారా ప్రచురిత సచిత్ర మోటా టైప్) లోని విద్యేశ్వర్ సంహిత పేజి **23** నుండి **25** పేజి పై ప్రకరణ ఈవిధంగా :-

ఒక సమయం శ్రీ బ్రహ్మగారు రజగుణం మరియు శ్రీ విష్ణువుగారు సతగుణం మధ్య యుద్ధం అయిపోయింది. కారణం ఉండేను ఏమనంటే శ్రీ బ్రహ్మగారు శ్రీవిష్ణు నివాసంకు వెళ్లి అనిరి ఏమనంటే హే అభిమానీ! నీవు నేను వచ్చిన లేచి సత్కారం చేయలేదు, నీవు పుత్రుడవై కూడ తండ్రి యొక్క సత్కారం చేయవు. నేను సర్వ జగత్తుని ఉత్పత్తి చేయు అందరి తండ్రిని. ఈ వచనాలు విని శ్రీ విష్ణువుగారి లోపల చాలా క్రోధం అయింది కానీ పైకి నవ్వుతూ అనిరి ఏమనంటే రా కుమారా, నేను నీ తండ్రినీ. నీ ఉత్పత్తి నా నాభి కమలంనుండి అయింది. ఈ విషయంపై ఇద్దరును ఆయుధాలు ఎత్తిరి, వారిలోవారే యుద్ధం చేయసాగిరి. అదే సమయంలో కాల్ బ్రహ్మ వీరిద్దరి మధ్యలో ఒక తేజోమయ స్థంభంను నిలబెట్టిరి. దానివలన ఇద్దరు యుద్ధం చేయుటను ఆపేసినారు. అదే సమయంలో కాల్ బ్రహ్మ తన పుత్రుడైన శివుడి రూపం ధరించిరి మరియు తన భార్య దుర్గాని పార్వతీగా చేసి వారి యెదుట ప్రకటితులైరి. వారిద్దరితో అనిరి ఏమనంటే మీఇద్దరికీ జ్ఞానములేదు ఏమనంటే ఇక్కడ ఇషుడు ఎవరు? నేను బ్రహ్మను. ఈ సంసారము నాది, హే విష్ణు మరియు బ్రహ్మ! మీరిద్దరు తపస్సు చేసి నానుండి ఒక్కోక్క విభాగంను పొంది ఉన్నారు. బ్రహ్మకీ సృష్టి ఉత్పత్తి మరియు విష్ణువుకీ స్థితి. కుమారులారా వినండి! నేను ఈవిధంగానే మహేశ్ మరియు రుద్రుడికీ కూడ ఒక్కోక్క విభాగం సంహారం మరియు తిరోభావం ఇచ్చినాను. తరువాత చెప్పినారు ఏమనంటే నాది ఒక్క అక్షరం ఓం మంత్రం జపం చేయుటకు ఉంది. ఇది ఐదు అవయముల (అ, ఉ, య, నాద్ మరియు బిన్దు) సంగ్రహం ఒక "ఓం" అక్షరం అయింది.పాఠకజనులకీ స్పష్టం అయింది ఏమనంటే "ఓం" ఒక అక్షరం బ్రహ్మ జప మంత్రము ఉంది. ఇది కూడ స్పష్టం అయింది శ్రీబ్రహ్మ, శ్రీవిష్ణువు మరియు శ్రీ మహేశ్ కంటే వేరుగా కాల్ బ్రహ్మ ఉన్నారని మరియు బ్రహ్మగారు, విష్ణువుగారు మరియు శివగారు ముగ్గురు కాల్ బ్రహ్మ యొక్క పుత్రులు.

మిగతా ప్రమాణము :- శ్రీ శివ మహాపురాణం (గీతా ప్రెస్ గోరఖపూర్ ద్వారా ప్రచురిత సచిత్ర మోటా టైప్)

లో రుద్ర సంహితా పేజి **110** పై రాసి ఉంది ఏమనంటే రజగుణ బ్రహ్మ, సతగుణ విష్ణువు మరియు తమోగుణ శివ ముగ్గురు దేవతల్లో గుణములు కలవు. నేను వీరికంటే భిన్నమైనవాడను.

ఈ అన్ని ప్రమాణాల ద్వారా స్పష్టం అయింది ఏమిటంటే గీతా జ్ఞానధాతా కాల్ బ్రహ్మయే, ఇతడికి శాపం తగిలి ఉంది ఏమనంటే ఇతడు ప్రతిరోజు ఒక లక్ష మానవ శరీరధారి ప్రాణులని తింటాడు మరియు లక్షన్నర ప్రతిరోజు ఉత్పన్నం చేస్తాడు.

ఈ కారణంచేత ఇతడు తన ముగ్గురు పుత్రులని ఒక్కొక గుణయుక్తంగా తయారుచేసి ఉంచినాడు. వీరి శరీరంనుండి బయటకువచ్చు గుణముల సూక్ష్మ ప్రభావం ప్రతిఒక్క ప్రాణిని వివశుడిగా చేసి కార్యము చేయిస్తుంది. ఎలాఅయితే వంటగదిలో మిరపకాయలు పోసుకు పెడితే, తుమ్ము వస్తుంది. ఆ తుమ్ములనీ ఎవరు ఆపలేరు. స్థూల రూపంలో మిర్చి వంటగదిలో ఉంటుంది, దాని నుండి వెలువడు గుణం దూరంగా గదిలో కూర్చున్న వ్యక్తులను ప్రభావితం చేసేస్తుంది.

ఈవిధంగానే ముగ్గురు దేవతలు (శ్రీబ్రహ్మగారు, శ్రీ విష్ణువుగారు మరియు శ్రీ శివగారు) తమ-తమ లోకంలో ఉంటారు, కానీ వారి శరీరంనుండి వెలువడు గుణముల సూక్ష్మ ప్రభావం

మూడు లోకాల(స్వర్గలోకం, పాతాళలోకం, పృథ్విలోకం) లోని ప్రాణులనీ ప్రభావితం చేస్తు ఉంటాయి. దానిచే కాల్ బ్రహ్మ కోసం ఒక లక్ష మానవుల ఆహారం తయారు అవుతుంది. ఇందువలనే గీతా అధ్యాయం 7 శ్లోకం 12 లో గీతా జ్ఞానధాతా బ్రహ్మ చెప్పినారు ఏమనంటే :-

★ మూడు గుణములచే ఏదైతే అవుచున్నదో, దాని నియమిత కారణంను నే నై ఉన్నాను. ఎలాఐతే రజగుణ బ్రహ్మద్వారా ఉత్పత్తి, సతగుణ విష్ణువుద్వారా స్థితి మరియు తమోగుణం శివుడిద్వారా సంహారము అవుచున్నది. ఇదంతా నా కోసమే వీరి ద్వారా జరుగుచున్నట్టుగా తెలుసుకో, కానీ వారు నాలో మరియు నేను వారిలో లేను ఎందుకంటే కాల్ బ్రహ్మ ఈ ముగ్గురు దేవతలకంటే వేరే ఉంటారు. (గీతా అధ్యాయం 7 శ్లోకం 12)

★ సంసారం అంతయు ఈ మూడు గుణముల (రజగుణ బ్రహ్మ, సతగుణ విష్ణువు మరియు తమోగుణ శివుడు) పై మోహితమై ఉంది. వీరి వరకే జ్ఞానం ఉంచుతుంది. ఈ ముగ్గురు దేవతలకంటే వేరుగాకల నన్ను (అవ్యయం) మరియు ఆ అవినాశి పరమాత్మనీ తెలుసుకోరు. (గీతా అధ్యాయం 7 శ్లోకం 13)

★ ఎందుకంటే ఈ అలౌకిక త్రిగుణమయి నా మాయ (అనగా నా పుత్రుల ద్వారా విస్తరింపబడిన మాయాజాలము) దాటుటకు వీలులేనిది. ఏ సాధకులైతే కేవలం నన్ను (కాల్ బ్రహ్మ) భజిస్తారో, వారు ఈ మాయా (బ్రహ్మ, విష్ణువు, మహేశ్‌ల భక్తితో అగునటువంటి లాభముకంటే అధిక లాభము బ్రహ్మ భక్తిలో ఉంది. ఇందువలనే చెప్పబడినది ఏమనంటే ఏవరైతే ఈ ముగ్గురిచే లభించు లాభంను త్యాగంచేసి కాల్ బ్రహ్మ సాధన చేస్తారో, వారు వీరిని ఉల్లఘించి అనగా వారి సాధనని త్యాగం చేస్తారు) యొక్క ఉల్లంఘన చేసి పోతారు. (గీతా అధ్యాయం 7 శ్లోకం 14)

★ గీతా అధ్యాయం 7 శ్లోకం 15 లో చెప్పబడినది ఏమిటంటే :- మూడు గుణముల (రజగుణ బ్రహ్మ, సతగుణ విష్ణువు మరియు తమోగుణ శివుడు) రూపి మాయాజాలము ద్వారా ఏవరి జ్ఞానము హరింపబడి ఉంది అనగా ఏ సాధకుడైతే ఈ ముగ్గురు దేవతలకంటే భిన్నమైన ప్రభువును తెలుసుకోనరు. వీరి ద్వారా లభించు నామమాత్ర లాభంతోనే మోక్షముగా భావించి వీరితోనే అంటి ఉంటారు, వీరి పూజయే చేస్తు ఉంటారు. ఇలాంటి వ్యక్తులు అసూర స్వభావమును ధారణ చేసి ఉన్నారు, మనుషులల్లో నీచులు, దూషించు కర్మలు చేయు మూర్ఖ జనులు నేనైన కాల బ్రహ్మను భజించరు (గీతా అధ్యాయం 7 శ్లోకం 15)

గీతా అధ్యాయం 14 శ్లోకం 19లో గీతా జ్ఞానధాతా చెప్పినారు ఏమనంటే ద్రష్టా అనగా తత్వజ్ఞానం వినువాడు మరియు ఎవరైతే మూడు గుణములని (రజగుణ బ్రహ్మ, సతగుణ విష్ణువు మరియు తమోగుణ శివుడు) ఇష్టరూపంలో పూజచేయువాడు తన పాత ధారణని మార్చుకొనడో అనగా ఈ ముగ్గురిని కాకుండా వేరేవ్వరినీ కర్తాగా భావించరు మరియు ఈ ముగ్గురికంటే పెద్దఐన పూర్ణ పరమాత్మా జ్ఞానమును కూడ పొందిన, అతను నాయొక్క వలలోనే ఉండిపోతాడు. (గీతా అధ్యాయం 14 శ్లోకం 19)

గీతా అధ్యాయం 14 శ్లోకం 20లో గీతా జ్ఞానధాతా చెప్పినారు ఏమనంటే దేహధారి మానవుడు ఈ ముగ్గురిని ఉల్లంఘించి అనగా ఈ ముగ్గురి పూజని త్యాగంచేసి జన్మ-మరణ మరియు వృద్ధావస్థా మరియు మిగత అన్ని దు:ఖములనుండి ముక్తుడై పరమానంద అనగా గీతా అధ్యాయం 18 శ్లోకం 62 మరియు అధ్యాయం 15 శ్లోకం 4లో వర్ణిత పరమ శాంతి మరియు సనాతన పరమధామంకు ప్రాప్తించబడుతాడు.

సారాంశము :- ముగ్గురు దేవతల (రజగుణ బ్రహ్మ, సతగుణ విష్ణువు మరియు తమోగుణ శివుడు) పూజ చేయువారు రాక్షస స్వభావమును ధరించినవారై మనుషులలో నీచులై, దూషిత కర్మలు చేయు మూర్ఖులుగా అనబడినారు. భావార్థము ఏమిటంటే వీరి పూజ చేయకూడదు.

కారణం:- **1.** శ్రీ బ్రహ్మగారు రజగుణం యొక్క పూజ హిరణ్యకశ్యపుడు చేసి ఉండిరి, తన పుత్రుడు ప్రహల్లాదుడి శత్రువు అయిపోయినాడు, రాక్షసుడు అనబడినాడు, చీల్చబడి చనిపోయాడు.

**2.** శ్రీ శివుడు తమోగుణం యొక్క పూజ రావణాసురుడు చేసి ఉండిరి, జగత్‌జనని సీతాదేవిని అపహరించిరి, భార్యగా చేసుకొను కుచేష్టా చేసిరి, రాక్షసుడు అనబడినాడు, కుక్క చావు చచ్చాడు. భస్మాసురుడు కూడ శివుడిని పూజ చేసి ఉండిరి, రాక్షసుడు అనబడినాడు, చంపబడ్డాడు.

**3.** శ్రీ విష్ణువుగారు సతగుణం పూజ చేయువారు వైష్ణవులు అనబడుతారు. ఒక సమయం హరిద్వార్‌లో ఒక కుంభపర్వం అయిఉండేను. ఆ పర్వంలో/మేలాలో స్నానం చేయడం కోసం సర్వ సంత్‌లు (గిరి, పురి, నాథ్, నాగా) చేరుకొనిరి. నాగా శ్రీ శివుడి తమోగుణంను పూజించేవారిగా ఉంటారు మరియు వైష్ణవ్ శ్రీ విష్ణువు సతగుణంను పూజించేవారిగా ఉంటారు. అందరూ హరిద్వార్‌లోని స్నానఘట్టాలపై స్నానం చేయదానికీ తయారీ చేయసాగిరి, లెక్కిస్తే సుమారు **20** వేలు ఉండిరి. కొంత సమయం తరువాత ఇంతే సంఖ్యలో వైష్ణవ సాధువులు స్నానఘట్టాలపైకి చేరుకొనిరి. వైష్ణవ సాధువులు నాగాలతో అనిరి ఏమనంటే మేము శ్రేష్ఠులము, మేము మొదట స్నానం చేస్తాము. ఇదే విషయమై గొడవ అయ్యింది. ఖడ్గం, కత్తులు, మొదలగు వాటితో గొడవపడసాగిరి, సుమారు **25**వేలు రెండు పక్షముల సాధువులు మూడు గుణముల ఉపాసకులు కోసుకొని చనిపోయిరి.

ఇందువలనే గీతా అధ్యాయం **7** శ్లోకం **12** నుండి **15**లో మూడు గుణముల (రజగుణ బ్రహ్మ, సతగుణ విష్ణువు మరియు తమోగుణ శివుడు) ఉపసకులని రాక్షస స్వభావంను ధారణ చేసిన మనుషుల్లో నీచులు, దూషిత కర్మలుచేసే మూర్ఖులని అనినారు.

దీనివలన సిద్ధిస్తున్నది ఏమిటంటే రజగుణ బ్రహ్మ, సతగుణ విష్ణువు మరియు తమోగుణ శివుడు భక్తి చేయువారు మూర్ఖులు, రాక్షషులు, మనుష్యులల్లో నీచులు మరియు వ్యర్థ కర్మలు చేయు మూర్ఖ వ్యక్తులు అవుతారు అనగా వీరి పూజ చేయుట శ్రీమద్ భగవత్ గీతాలో వద్దని చెప్పబడినది, వీరి ఇష్ట రూపంలో పూజ చేయుట వ్యర్థమైనది.

## "పూజ మరియు సాధనలో భేదము"

ప్రశ్న :- కాల్ బ్రహ్మ యొక్క పూజ చేయాలా వద్దా? గీతలో ప్రమాణం చూపించండి?

సమాధానం :- చేయకూడదు. మొదట మీకు పూజ మరియు సాధనలో భేదమును చెబుతాను.

భక్తి అనగా పూజా :- మనందరికీ తెలుసు ఏమనంటే పృథ్వి లోపల తియ్యని శీతల జలము ఉంది. దానిని ఎలా పొంగలుగుతాము? దానికోసం బోర్‌వెల్ ద్వారా భూమిలో రంధ్రము చేయబడుతుంది, ఆ రంధ్రములో(బోర్) ఇనుప పైపులు వేయబడుతాయి, తరువాత హ్యాండ్‌పంప్(నల్లా) మెషిన్ బిగించబడుతుంది, అప్పుడు ఆ చల్లని జీవనదాయని జలము ప్రాప్తించబడుతుంది.

మనకీ పూజ్యం జలమే, దానిని ప్రాప్తింపచేసుకొనుటకు ప్రయోగించిన ఉపకరణములు మరియు ప్రయత్నం సాధనగా భావించండి. ఒకవేళ మనము ఉపకరణముల పూజ చేయుటలోనే

నిమగ్నమైతే జలమును పొందలేము, ఉపకరణముల ద్వారా పూజ్య వస్తువు ప్రాప్తించబడుతుంది.

వేరే ఉదహరణ :- ఏలాఐతే పతివ్రతా స్త్రీ కుటుంబ సర్వ సభ్యుల సత్కారం చేస్తుంది, అత్త-మామలను తల్లి-తండ్రులతో సమానంగా, ఆడబిడ్డను పెద్ద-చిన్న సోదరితో సమానంగా, బావ-మరిదిని పెద్ద-చిన్న సోదరుడితో సమానంగా, యారాండ్లని పెద్ద-చిన్న సోదరిలలో సమానంగా, కానీ ఆమె పూజ మాత్రము తన భర్తదే చేస్తుంది. ఎప్పుడైతే వారు వేరుపడుతారో, తన భాగపు సర్వ వస్తువులనీ తీసుకొని తన భర్తకు వచ్చిన ఇంటిలోకి తీసుకెళ్లుతుంది.

ఇంకో ఉదహరణ :- ఎలాఐతే మన కోరిక మామిడి పండు తినాలని ఉంటుంది, మనకోసం మామిడి పండు పూజ్యమైనది. దానిని పొందుటకు ధనం యొక్క అవసరం పడుతుంది. ధనంను సంపాదించుటకు పరిశ్రమ/ఉదోగ్యం/వ్యవసాయం చేయవలిసి ఉంటుంది, అప్పుడు మామిడి పండు ప్రాప్తించబడుతుంది. ఇందువలన మామిడి పూజ్యమైనది మరియు మిగత క్రియలు సాధనా అవుతాయి. సాధ్యమగు వస్తువును పొందుటకు కోసం సాధన చేయవలిసి ఉంటుంది, సాధన భిన్నమైనది, పూజా అనగా భక్తి భిన్నమైనది. స్పష్టం అయింది.

ప్రశ్న నడుస్తున్నది ఏమనంటే బ్రహ్మ పూజ చేయవలసినదేనా? సమాధానం చెప్పబడినది ఏమనంటే చేయకూడదని. ఇప్పుడు శ్రీమద్ భగవత్ గీతాలోని ప్రమాణం చూపిస్తాను.

గీతా అధ్యాయం 7 శ్లోకం 12 నుండి 15 లోనైతే గీతా జ్ఞానధాతా చెప్పినారు ఏమనంటే మూడు గుణముల(రజగుణ బ్రహ్మ, సతగుణ విష్ణువు మరియు తమోగుణ శివుదు) భక్తి వ్యర్థమైనది. తరువాత గీతా అధ్యాయం 7 శ్లోకం 16-17-18 లో గీతా జ్ఞానధాతా బ్రహ్మ తన భక్తి వలన అగునట్టి గతి అనగా మోక్షంను "అనుత్తమం" అనగా ఉత్తమంకానిది అనగా వ్యర్థమైనదిగా చెప్పినారు. చెప్పినారు ఏమనంటే నా భక్తి నాలుగు విధాలైన వ్యక్తులు చేస్తారు.

1. అర్థార్థి :- ధన లాభంకోసం వేదాల ప్రకారం అనుష్ఠానములు(యజ్ఞంలు) చేయువారు.
2. ఆర్త :- సంకటముల నివారణకోసం వేదాల ప్రకారం యజ్ఞంలు చేయువారు.
3. జిజ్ఞాసులు :- పరమాత్మా విషయంలో తెలుసుకోవాలి అను కోరికకలవారు.
(జ్ఞానంను గ్రహించి స్వయం వక్తాగా తయారవ్వాలి అనుకునేవారు)

ఈ మూడు విధాలైన బ్రహ్మ పూజారీలను వ్యర్థులు అని చెప్పినారు.

4. జ్ఞాని :- జ్ఞానికీ తెలిసి ఉంటుంది ఏమనంటే మానవ జన్మ చాలా దుర్లభమైనది. మానవ జీవనాన్ని ప్రాప్తించుకొని ఆత్మ-కళ్యాణం చేయించుకోవాలి. వారికీ ఈ జ్ఞానముకూడ అయిపోతుంది ఏమనంటే అన్య దేవతల పూజతో మోక్షం లభించదని. ఇందువలన ఒక పరమాత్మా భక్తి అనన్య మనస్సుతో చేయడం వలన పూర్ణ మోక్షం సంభవం అవుతుంది. వారికీ తత్వదర్శి సంత్ లభించకపోవడంచే వారు ఏలాఐతే వేదాలని తెలుసుకున్నారో, అదే ఆధారంగా బ్రహ్మని ఒక సమర్థ ప్రభువుగా భావించి యజుర్వేదం అధ్యాయం 40 మంత్రం 15 నుండి ఓమ్ నామంను తీసుకొని భక్తి చేసిరి, కానీ పూర్ణ మోక్షం లభించలేదు. ఓం నామం బ్రహ్మ సాధనది, దానిచే బ్రహ్మలోకం ప్రాప్తించబడుతుంది దానిగురించి ముందు పేజిల్లో ప్రమాణీకరించబడింది. గీతా అధ్యాయం 8 శ్లోకం 16లో చెప్పబడినది ఏమనంటే బ్రహ్మలోక్ ప్రయత్న సబ్ లోక్ పునరావర్తి మే హై అనగా బ్రహ్మ లోకంలోకి వెళ్లిన సాధకులు కూడ మరల తిరిగి సంసారంలోని జన్మ-మృత్యువు చక్రంలో పడిపోతారు.

కాల్ బ్రహ్మ యొక్క సాధనతో అ(పూర్ణ) మోక్షం ప్రాప్తించదు ఎదైతే గీతా అధ్యాయం

15 శ్లోకం 4లో చెప్పబడినది ఏమనంటే "తత్వజ్ఞానంతో అజ్ఞానంను నరికేసి పరమేశ్వరుడి ఆ పరమపదంను అన్వేషించాలి. ఎక్కడికైతే వెళ్లిన తరువాత సాధకులు తిరిగి మరల సంసారంలోకి ఎన్నటికీ తిరిగి రారు".

★ గీతా అధ్యాయం 7 శ్లోకం 18లో గీతా జ్ఞానధాతా చెప్పినారు ఏమనంటే ఈ జ్ఞాని ఆత్మలు (నాలుగవ నంబర్‌లోని బ్రహ్మ సాధకులు) అయితే ఉదారమైన అనగా నైతికతకలవారు, కానీ వీరు తత్వజ్ఞాన లేమివలన నా ఉత్తమంకానీ గతిలోనే ఉండిపోయిరి. గీతా జ్ఞానధాతా తన సాధనవలన అగునట్టి గతిని కూడ అనుత్తమం అనగా వ్యర్థమైనదిగా చెప్పినారు, ఇందువలన బ్రహ్మ పూజ చేయుట కూడ సరియైనది/ఉచితమైనది కాదు.

కారణం :– ఒక చుణక్ పేరుకల ఋషి జ్ఞాని ఆత్మ ఉండేను. ఆయన ఓమ్ నామ జపం మరియు హఠయోగం వేల సంవత్సరాలు చేసిరి. దానిచే వారిలో సిద్ధిలు వచ్చినాయి. బ్రహ్మ యొక్క సాధన చేయడంచే జన్మ–మృత్యువు, స్వర్గ–నరకం యొక్క చక్రం ఎల్లవేళలా/సదా అలానే ఉంటుంది ఎందుకంటే గీతా అధ్యాయం 2 శ్లోకం 12, గీతా అధ్యాయం 4 శ్లోకం 5, గీతా అధ్యాయం 10 శ్లోకం 2లో గీతా జ్ఞానధాతా బ్రహ్మ చెప్పినారు ఏమనంటే అర్జున్! నీవి మరియు నావి అనేక జన్మలు అయి ఉన్నవి, నీకు తెలియదు, నాకు తెలుసు. నీవు, నేను మరియు ఈ సర్వ రాజులు ఇంతకుముందు(పూర్వం) కూడ జన్మించి ఉండిరి, ఇకముందు కూడ జన్మిస్తారు. మనమంతా ఇప్పుడే జన్మించామని ఆలోచించకు. నా ఉత్పత్తిని మహర్షిజనులు మరియు ఈ దేవతలకు తెలియదు ఎందుకంటే వీరంతా నానుండియే ఉత్పన్నం అయిరి.

దీనివలన స్వసిద్ధమవుతుంది ఎప్పుడైతే గీతా జ్ఞానధాతా బ్రహ్మ కూడ జన్మిస్తూ–మరణిస్తూ ఉంటే ఈయన్ని పూజించువారు అమరులు ఎలా అవగలుగుతారు? ఇందువలన ఇది సిద్ధిస్తున్నది ఏమనంటే బ్రహ్మ ఉపాసనచే ఆ మోక్షం అవలేదు ఎదైతే గీతా అధ్యాయం 18 శ్లోకం 62లో మరియు అధ్యాయం 15 శ్లోకం 4లో చెప్పబడినది. ఈ శ్లోకములలో గీతా జ్ఞానధాతా స్పష్టమైన నిర్దేశం ఇచ్చినారు ఏమనంటే హే భారత్! నీవు సర్వభావంతో ఆ పరమేశ్వర్ పరమ అక్షర బ్రహ్మగారి శరణులోకి వెళ్లు. ఆ పరమేశ్వరుడి కృపతోనే నీవు పరమశాంతిని మరియు సనాతన పరమధామం అనగా సత్యలోకంకు ప్రాప్తించబడుతాడు. తత్వజ్ఞానంను అర్థం చేసుకొని దాని తరువాత పరమాత్మా యొక్క ఆ పరమ పదంను అన్వేషించాలి ఎక్కడికైతే వెళ్లిన తరువాత సాధకులు తిరిగి సంసారంలోకి ఎన్నటికీ రారు. విచారం చేయండి ఏమనంటే గీతా జ్ఞానధాతా అయితే స్వయంగా జన్మిస్తూ–మరణిస్తూ ఉంటాడు. ఇందువలన బ్రహ్మ పూజచే అగునట్టి గతి అనుత్తమం/ఉత్తమంకానిదని చెప్పబడినది.

ఇక చుణక ఋషి ప్రసంగం వినిపిస్తాను :– చుణక ఋషిగారు ఓం నామజపం మరియు హఠయోగం చేసిరి. వేదాలలో (ఋగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అథర్వణవేదం) లో చెప్పబడిన భక్తితో పరమాత్మా ప్రాప్తిఅవదు. దీని ప్రమాణమే గీతా అధ్యాయం 11 శ్లోకం 47–48లో ఉంది. గీతా జ్ఞానధాతా బ్రహ్మ చెప్పినారు ఏమనంటే హే అర్జున్! కాల్ బ్రహ్మ అయిన నా విరాట రూపం ఇది. నా ఈ రూప దర్శనం నీవు కాకుండా ముందేవ్వరకీ అవలేదు, నేను నిన్ను అనుగ్రహించి ఈ రూపంను చూపించితిని. నా రూప దర్శనం అనగా బ్రహ్మ ప్రాప్తి అయితే వేదాలలో వర్ణిత విధితో అనగా ఓం నామ జపంతో, తపస్సుతో, హవనంతో మొదలగు యజ్ఞములతో కాదు అనగా వేదాలలో వర్ణిత విధానంతో బ్రహ్మ ప్రాప్తి కాదు. ఇది కారణం ఉండింది చుణకలాంటి ఋషులు

కూడ బ్రహ్మని నిరాకారుడని అంటూ ఉండిరి. చుణక ఋషిలో సిద్దులు వచ్చినాయి. ఆ కారణంచేత సంసారంలో ప్రసిద్ధులైరి. సిద్ధి ప్రాప్త సాధకుడు తన సంవత్సరాల సాధనచే ఛార్జ్ అయిన బ్యాటరీ నుండి ఎవరికైన శాపం ఇచ్చి తన భక్తిని నాశనం చేసుకుంటారు, ఎవరికైన ఆశీర్వాదము ఇచ్చి తన భక్తి శక్తిని నాశనం చేసుకుంటారు. ఎవరిపైన సిద్ధితో జంత్ర-మంత్రం చేసి తమ భక్తిని నాశనం చేసుకునేవారు మరియు సంసారంలో ప్రశంసా ప్రాతులై స్వయం ప్రభువు అయి కూర్చుంటారు.

ఒక మానధాతా చక్రవర్తి రాజా ఉండేవాడు. పూర్తి పృథ్విపై అతని రాజ్యం ఉండింది. ఆయన తన రాజ్యంలో ఇది పరిశీంచాలని అనుకొనేరి ఏమిటంటే పృథ్విపై మిగత రాజ్యపు రాజులు, ఎవరైతే నా ఆధీనంలో ఉన్నారు, వారినుండి ఎవరైన స్వతంత్రం అవ్వాలని అనుకుంటున్నారా? ఇందువలన రాజా తన గుర్రపు మెడలో ఒక బిల్ల/పత్రమును రాసి వేసిరి ఏమనంటే ఏ రాజుకైతే మానధాతా రాజుగారి పరాధీనతను స్వీకరించుటకు ఇష్టపడరో, వారు ఈ గుర్రంను పట్టుకోండి మరియు యుద్ధంకోసం తయారుగా ఉండండి, రాజు దగ్గర **72** కోట్ల సేనా ఉండేను. ఆ గుర్రంతోపాటు వందల సైనికులు కూడ నడిచిరి. పృథ్వి మొత్తము తిరిగిరి. ఏ రాజు కూడ ఆ గుర్రంను పట్టుకోనలేదు. దీనివలన స్పష్ట ం అయింది ఏమనంటే పూర్తి పృథ్విపైకల చిన్నరాజులు తమ చక్రవర్తి శాసనకర్తా మాన్‌ధాతా ఆధీనంలో ఉన్నారని. సైనికులందరూ ఏవరైతే గుర్రంతోపాటు వెళ్లిరో, ఆనందంతో తిరిగి వచ్చుచుండిరి. మార్గంలో ఋషి చుణకగారి కుటీరం ఉండింది. చుణక ఋషిగారు గుర్రాలపై కూర్చొనిఉన్న సైనికులను అడిగిరి ఏమనంటే హే సైనికులారా! ఎక్కడికి వెళ్లిఉంటిరి? ఈ గుర్రాల సవారీ ఎక్కడికి పోయింది? సైనికులు ఋషిగారికీ విషయమంతా చెప్పిరి. ఋషిగారనిరి ఏమనంటే ఏవరైన రాజా మాన్‌ధాతాతో యుద్ధంను స్వీకరించారా ఏమిటి? సైనికులు అనిరి ఏవరి భుజాల్లో బలం/దమ్ము ఉందా, ఏ తల్లిఅయిన తాగించిందా పాలు, మా రాజుగారితో యుద్ధం చేయదానికీ. రాజు దగ్గర **72** అక్షౌణీ అనగా **72** కోట్ల సేనా ఉండేను. పీకిపదేస్తరు ఒకవేళ ఏవరైన యుద్ధం చేయదానికీ ధైర్యంచేస్తే. చుణక ఋషి కాల్‌బ్రహ్మ యొక్క పుజారి ఉండిరి అనిరి ఏమనంటే హే సైనికులారా! మీ రాజు యొక్క యుద్ధంను నేను స్వీకరిస్తున్నాను, ఈ గుర్రంను నా కుటీరం వద్దకల చెట్టుకు కట్టియండి. సైనికుడు అనినాడు, హే అడుక్కుతినేవాడా! నీ వద్ద గింజలైతే తినదానికీ లేవు, ఏం యుద్ధం చేస్తావు నీవు రాజా మాన్‌ధాతాతో? నీ భక్తి చేసుకో, నీకు అంత ఆపద/సమస్య ఏమి వచ్చింది? ఋషి అనిరి, ఏది జరిగినా అది చూడబడుతుంది. వెళ్లండి, చెప్పండి మీ రాజాతో మీ యుద్ధంను చుణక ఋషి స్వీకరించారని. రాజుకు తెలిసిందైతే ఆలోచించారు ఏమనంటే నేడు ఒక అడుక్కుతినే తలతిరిగిన ఋషికీ ధైర్యం అయింది, రేపు వేరేవాడు ధైర్యం చేస్తాడు. ప్రారంభంలోనే ఇలాంటివాటిని సమాప్తం చేయాలి. జనులనీ భయభీతులుగా చేయడంకోసం ఒక వ్యక్తిని చంపడంకోసం రాజు **72** కోట్ల సేనని నాలుగు భాగాలు చేసిరి. ఒక భాగపు **18** కోట్ల సైనికులనీ మొదట పంపించిరి ఋషిగారితో యుద్ధం చేయదానికీ. కాల్ బ్రహ్మని పూజించు ఋషి చుణకుడు తన సిద్ధితో నాలుగు ముద్దలని తయారుచేసిరి అనగా నాలుగు పరమాణు బాంబ్‌లు తయారుచేసిరి. ఒక ముద్ద విడిచిరి, అది **18**కోట్ల సైన్యంను నరికివేసింది. రాజు రెండవ భాగంను పంపించాడు. ఋషిగారు రెండవ ముద్దని విడిచిరి. ఈవిధంగా రాజు మాన్‌ధాతా యొక్క **72**కోట్ల సైన్యం యొక్క వినాశనం కాల్ బ్రహ్మ పూజారియైన చుణక ఋషిగారు చేసిరి.

విచారం చేయండి:- ఋషి-మహర్షులు రాజులమధ్య వ్యవహారల్లో వేలు పెట్టకూడదు. కారణం ఏమిటంటే ఋషిజనులు వేల సంవత్సరాలు ఓం నామజపం చేసిరి పరమాత్మా ప్రాప్తికోసం. పరమాత్మా లభించలేదు ఎందుకంటే గీతా అధ్యాయం **11** శ్లోకం **47-48**లో రాసి ఉంది ఏమనంటే వేదాల్లో (ఋగ్వేదం, యజుర్వేదం, సామవేదం మరియు అథర్వణవేదం) వర్ణిత భక్తి విధానంతో బ్రహ్మ ప్రాప్తి కాదు. ఇందువలన దీనిచే ఋషులల్లో సిద్ధులు ప్రకటితమవుతాయి. అజ్ఞానంతో ఆ సిద్ధులనే వీరు భక్తి ఫలముగా భావించి ఉండిరి. ఆ కారణంచేత భక్తి చేసి కూడ ఆ పరమ పదంను ప్రాప్తించుకోనలేకపోయిరి, ఎక్కడికైతే వెళ్లిన తరువాత జన్మ అవదు, ఎందుకంటే వీరికీ తత్వదర్శి సంత్ లభించలేదు. సూక్ష్మ వేదంలో చెప్పబడినది ఏమనంటే :-

కబీర్, గురు బిన్ కాహు న పాయా జ్ఞానా, జ్యోం థోథా భుస్ ఛడే ముఢ్ కిసానా ।

గురు బిన్ వేద్ పఢే జో ప్రాణి, సమఝే న సార్ రహే అజ్ఞాని ॥

గరీబ్, బహతర్ క్షౌణి ఖా గయా, చుణక్ ఋషిశ్వర్ ఎక్ ।

దేహ్ ధారేం జౌరా ఫిరేం, సబహీ కాల్ కే భేష్ ॥

భావార్థము :- తత్వదర్శి సంత్ గురువు లభించకపోవుటచే ఏ సాధనా అయితే సాధకులు చేస్తారు, అది శాస్త్రవిధిని త్యాగంచేసి చేయు మనస్సుకునచ్చిన ఆచరణ అవుతుంది, దానిచే ఎలాంటి లాభము సాధకుడికీ అవదు. గీతా అధ్యాయం **16** శ్లోకం **23-24**లో ప్రమాణం ఉంది ఏమనంటే హే భారత్! ఏ సాధకుదైతే శాస్త్రవిధి(శాస్త్రవిధానంను)ని త్యాగంచేసి మనస్సుకునచ్చిన ఆచరణ చేస్తాడో, అతనికీ సుఖము లభించదు, సిద్ధి ప్రాప్తించదు మరియు అతని గతి అనగా మోక్షం అవదు. ఇందువలన నీ కోసం శాస్త్రములే ప్రమాణలు ఎలాంటి సాధనా చేయాలి మరియు ఎలాంటి సాధన చేయకూడదు అను విషయంలో.

గురువు లేకుండా అనగా తత్వదర్శి సంత్ లేకుండా కావాలంటే నాలుగు వేదాలని చదువుతూ ఉండండి, కావాలంటే వాటిని కంఠస్థం కూడ చేసుకోండి ఎలాఐతే పూర్వం బ్రహ్మణులు వేద మంత్రములనీ గుర్తుంచుకునేవారు. ఏవరైతే నాలుగు వేదాల మంత్రములనీ కంఠస్థం చేసుకుంటాడో, అతను చతుర్వేది అనబడేవాడు. ఏవరైతే మూడు వేదాల్ని కంఠస్థం చేసుకునేవాడో, అతన్ని త్రివేది అనేవారు. కానీ వారికీ వేదాల గూఢ రహస్యముల జ్ఞానం లేకుండుటచే ఆ ఋషిజనులు వేదాలని చదివి-రంగరించి కూడ అజ్ఞానులుగా ఉండిరి. సూక్ష్మవేదంలో చెప్పబడినది ఏమనంటే :-

"పీర్ మనుఖా దాఖ్ లది హై, ఊంట్ ఖాత్ బబూల్ "

భావార్థము ఏమిటంటే పూర్వము ఎడారిలో ఒంటెలపై ఎండుఖర్జురాలు పెట్టి తీసుకుపోయేవారు. ఒంటె వీపుపై మధురమైన ఎండుఖర్జురాలు ఉండేటివి మరియు స్వయం బబూల్ (తుమ్మ) చెట్టు యొక్క ముండ్లల్లో ముఖంను పెట్టి తుమ్మ ఆకులు తింటూ ఉండేవి. జ్ఞానం లేకపోవుటచే అందరూ ఋషులు నాలుగు వేదాల రూపి ఎండుఖర్జురంను ఒంటిపై వేసుకొని తిరుగేవారు మరియు పూజా చేసేవారు కాల్ బ్రహ్మ రూపి తుమ్మచెట్టుది, దానిచే పరమధామం ప్రాప్తించేది కాదు మరియు పరమశాంతి కూడ ప్రాప్తించేది కాదు. తరువాత సూక్ష్మవేదంలో చెప్పబడినది ఏమనంటే :-

బనజారే కే బైల్ జ్యోం, ఫిరా దేశ-విదేశ్ ।

ఖాణ్డ ఛోడ్ భుష్ ఖాత్ హై, బిన్ సతగురు ఉపదేశ్ ॥

భావార్థము ఏమిటంటే పాతకాలంలో ఎద్దులపై గాడిదల మాదిరిగా సంచి ఉంచి అందులో

పటికబెల్లం నింపి బనజారులు అనగా వ్యాపారులు ఒక స్థానం నుండి వేరొక స్థానంకు తీసుకెళ్లేవారు–మరల తీసుకుపోయేవారు. ఎద్దు వీపు పై సంచిలో పటికబెల్లం ఉండేది, స్వయం గడ్డి తింటూ ఉండేది. ఈవిధంగా గురువు ద్వారా తత్వజ్ఞానము లభించకుండుటచే ఋషిజనులు వేదాల రూపి పటికబెల్లం (చక్కెర)ను కంఠస్థం చేసి ఉంచుకునేవారు. వాటిని సరియైన విధంగా అర్థం చేసుకోనకా సాధనా విరుద్ధంగా చేసేడివారు.

ఉదహరణ కోసం :–

శ్రీదేవి పురాణం ( సచిత్ర మోటా టైప్ కేవలం హింది గీతా ప్రెస్ గోరఖపూర్ నుండి ప్రచురిత)లోని **5**వ స్కంధం పేజి **414**లో రాసి ఉంది:– వేదవ్యాసులు అనిరి ఏమనంటే సత్యయుగపు బ్రహ్మణులు వేదంను పూర్ణంగా తెలిసినవారుగా ఉండిరి. వారు దేవి అనగా శ్రీ దుర్గాదేవిగారి పూజా చేసేవారు. ప్రతిఒక్క గ్రామంలో శ్రీ దేవి మందిరాన్ని నిర్మించాలని వారికీ ప్రభలమైన కోరిక ఉండేను.

పాఠకజనులారా విచారం చేయండి :–

నాలుగు వేదాలలో మరియు వీటి సారాంశమైన శ్రీమద్ భగవత్‌గీతా లో ఎక్కడకూడ దేవి పూజ చేయు నిర్దేశం లేదు అలాంటప్పుడు సత్యయుగ బ్రహ్మణులు ఏమి గొప్ప విద్వానులుండిరి వేదాలయొక్క. ఈ శ్రీ దేవి పురాణంలోని **7** వ స్కంధంలోని పేజి **562, 563** పై శ్రీ దేవిగారు రాజా హిమాలయ్‌తో అని ఉండిరి ఏమనంటే నీవు నా పూజనీ త్యాగంచేయ్. ఒకవేళ బ్రహ్మ ప్రాప్తిని కోరుకునట్లయితే అన్ని విషయాల్ని త్యాగం చేసి కేవలం ఓం నామ జపం చేయ్. ఇది బ్రహ్మ మంత్రము. దీనిచే బ్రహ్మకు ప్రాప్తించబడుతావు. ఆ బ్రహ్మ బ్రహ్మలోక రూపి దివ్య ఆకాశంలో ఉంటాడు. పాఠకజనులు తేలికగా తెలుసుకోనగలరు ఏమనంటే ఎప్పుడైతే సత్యయుగంలోని బ్రహ్మణులకీ ఈ జ్ఞానము మరియు సాధన ఉండింది అయితే వర్తమానంలోని బ్రహ్మణులకీ ఏమి జ్ఞానం ఉంటుంది? ఇదే దేవి పురాణంలోని **5**వ స్కంధంలోని పేజి **414** పై ఇది కూడ రాసి ఉంది ఏమనంటే సత్యయుగంలో ఏవరైతే రాక్షసులుగా తెలియబడుతారో, వారు కలియుగంలో బ్రహ్మణులుగా భావింపబడుతారు. బ్రహ్మణ ఎదైన జాతి విశేషం కాదు. ఎవరైతే పరమాత్మా అనగా బ్రహ్మ కోసం(ప్రాప్తికై) ప్రయత్నంచేస్తాడో, అతడు బ్రహ్మణుడు అనబడుతాడు కావాలంటే ఏ జాతివాడైనా అవ్వోచ్చు. వర్తమానంలో సాంప్రదాయ బ్రహ్మణులు తక్కువగా ఉన్నారు. సంత్ రూపంలో బ్రహ్మజ్ఞానం ఇచ్చువారు అధికంగా ఉన్నారు, ఎవరైతే మార్గదర్శక గురువు అనబడుతారు మరియు తత్వజ్ఞానహీనులు. ఇందువలన చెప్పబడినది ఏమనంటే తత్వదర్శి గురువు లేకుండా ఎవరికి వేదాలలోని గూఢ రహస్యముల జ్ఞానము కాలేదు, ఆ కారణంచేత వేదాలని చదివేవారు, కానీ సాధనా వేదాలకీ విరుద్ధంగా చేసేవారు. వేదాలలో మరియు గీతాలో ముగ్గురు దేవతల (శ్రీబ్రహ్మగారు, శ్రీ విష్ణువుగారు మరియు శ్రీశివగారు) పూజచేయుట నిషేదించబడింది. సర్వ హిందూ సమాజం జ్ఞానహీన సంత్‌లద్వారా ఈ ముగ్గురు దేవతల పై కేంద్రీకరించి ఉంది, శ్రీదేవి దుర్గా మరియు విష్ణువుగారు, శివగారు భక్తి చేస్తున్నారు మరియు చేయిస్తున్నారు. మొదటి నుండే ఈ లోకవేదం (కల్పిత జ్ఞానం) యొక్క జ్ఞానము నడుస్తు వస్తున్నది, ఎదైతే నేడు నా ఎదుట గోడ అయి నిలబడి ఉంది. నేను శాస్త్రోక్తమైన జ్ఞానము చెబుతాను, ప్రోజెక్టర్ పై చూపిస్తాను. కానీ పూర్వపు అజ్ఞానమునే సత్యముగా భావించి సత్యమును కళ్లతో చూసి కూడ విశ్వాసం చేయలేకపోతున్నారు. విరోధం చేస్తారు, జైలులోకి పంపిస్తారు.

సూక్ష్మవేదంలో చెప్పబడినది ఏమనంటే :-

గరీబ్, వేద పఢైం పర్ భేద్ న జానేం, బాంచైం పురాణ అఠారహ్ ।
పత్థర్ కీ పూజా కరేం, బిసరే సిరజనహారా ॥

భావార్థము ఏమిటంటే వేదాలు మరియు పద్దెనిమిది పురాణంలు చదువుతారు మరియు మూర్తి పూజ చేస్తారు. వేదోక్త అందరి సృష్టించిన పరమ అక్షర బ్రహ్మని మరిచిపోయినారు. వేరే ప్రభువుల పూజ చేసి ఆ పరమ శక్తి మరియు సనాతన పరమ ధామం అనగా పరమేశ్వరుడి ఆ పరమ పదంనుండి వంచితులుగా ఉండిపోతారు ఏదైతే గీతా అధ్యాయం 18 శ్లోకం 62 మరియు అధ్యాయం 15 శ్లోకం 4లో చెప్పబడినది. సూక్ష్మవేదంలో రాసి ఉంది ఏమనంటే :-

గురుంవా గామ్ బిగాడే సంతో, గురుంవా గామ్ బిగాడే ।
ఐసే కర్మ జీవ్ కే లా దిఏ, ఫిర్ ఝుడైం నంహి ఝూడే ॥

భావార్థము ఏమిటంటే వేద జ్ఞానహీన తత్వజ్ఞానంతో అపరిచితులుగా ఉండిన గురువులు గ్రామ గ్రామంలో శాస్త్రవిరుద్ధ జ్ఞానం మరియు భక్తి యొక్క అజ్ఞానమును వినిపించి వారిని ఏంత భ్రమింపచేసినారంటే ఇప్పుడు అర్థంచేయించినా కూడ శాస్త్ర విరుద్ధ సాధనని త్యాగం చేయడానికీ సిద్ధంగా ఉండరు.

గీతా అధ్యాయం 16 శ్లోకం 23లో రాసి ఉంది ఏమనంటే శాస్త్ర విధానంను త్యాగం చేసి మనస్సుకునచ్చిన ఆచరణ చేయడం వలన సిద్ధి ప్రాప్తించదు, సుఖము ప్రాప్తించదు మరియు గతి(మోక్షం) అవదు అనగా వ్యర్థమైన సాధనా.

రెండవవైపు మీరు చుణక ఋషి కథని చదియున్నారు ఏమనంటే ఋషి చుణక్‌గారికీ సిద్ధులు ప్రాప్తించబడినాయి. పాఠకులు ఇది తెలుసుకోవాలి ఏమనంటే సిద్ధి అనేది భక్తి యొక్క బైప్రోడక్ట అవుతుంది, ఎలాఐతే జొన్నలని వేరు చేసినపుడు/ పట్టించినపుడు మేత కూడ లభిస్తుంది అందులో నాప చాలా ఉంటుంది, పశువు తిన్నట్లయితే ముఖంలో గాయాల్ని చేస్తాయి. ఈ సిద్ధులు ప్రాప్తించబడుతాయి కాల్ బ్రహ్మ యొక్క భక్తిచే, ఎవైతే చుణక ఋషికీ ప్రాప్తించినవి.

ఏదైతే శాస్త్రవిధానానుసారం భక్తి చేయండంవలన సిద్ధులు ప్రాప్తించబడుతాయో, అది గోధుమ పొట్టులాగా భావించండి, ఏదైతే పశువులకోసం ఉపయోగి మరియు తినుటలో సునాయసంగా ఉంటుంది. భావార్థం ఏమిటంటే శాస్త్రవిధి అనుసారం సాధన చేయడంవలన ఏ సిద్ధులైతే ప్రాప్తించబడుతాయో, అవి సాధకుడిని నాశనం చేస్తాయి ఎందుకంటే అజ్ఞానముచే ఋషిజనులు వాటి ప్రయోగం చేసి ఎవరికైన హాని చేసేస్తారు, ఎవరికైన ఆశీర్వాదము ఇచ్చి తమ భక్తి శక్తిని, ఎదైతే ఓం నామజపంతో లభిస్తుందో, దానిని సమాప్తం చేసుకొని తిరిగి ఖాళీ అయిపోతారు.

ఎలాఐతే చుణక ఋషిగారు మాన్‌ధాతా చక్రవర్తి రాజు యొక్క 72 కోట్ల సైన్యంను నాశనం చేసిరి, తన భక్తి సిద్ధినీ కూడ కోల్పోయిరి. సూక్ష్మవేదంలో చెప్పబడినది ఏమనంటే :-

గరీబ్, బహతర్ క్షౌణి క్షయ్ కరీ, చుణక్ ఋషీశ్వర్ ఎక్ ।
దేహ్ ధారేం జౌరా (మృత్యు) ఫింరై, సబ్ హీ కాల్ కే భేష్ ॥

భావార్థము:- ఋషులల్లో సర్వశ్రేష్ఠుడైన ఋషి చుణక్‌గారు 72కోట్ల సైన్యంను నాశనం చేసిరి. వీరు కనిపిస్తారు మహాత్మాలాగా, కానీ ఎప్పుడైతే వీరి మీదకు వస్తుందో వీరు బయటకు వస్తారు పాములాగా, కొంచెం మాటపైనే/కొంత విషయానికే శాపం ఇచ్చుట, ఎవరితోనైనా

సంబంధంలేకుండా గొడవ పెట్టుకొనుట వీరికీ సాధారణ విషయంగా ఉంటుంది.

## "ఋషి దుర్వాసాగారు చేసినపని"

★ ఒక దుర్వాసా పేరుకల కాల్ బ్రహ్మ పూజారులు(బ్రహ్మాసాధకుడు) ఉండిరి. వారు నడుస్తు ఉండిరి. మార్గములో ఒక అప్సరా (స్వర్గపు స్త్రీ) సుందరమైన ముత్యాల మాలా వేసుకొని ఉ ఒడింది. ఋషి దుర్వాసా అనిరి ఏమనంటే ఈ మాలా నాకు ఇవ్వు. దేవకన్య (అప్సర)కు తెలిసియుండెను ఏమనంటే ఈ ఋషి పాములాంటివాడు, ఒకవేళ వద్దని అంటే శాపం ఇస్తారు. ఆ అప్సరా తక్షణమే మాలా తీసింది మరియు ఋషికీ ఆదరిస్తు చేతిలో పెట్టింది. దుర్వాసా ఋషి ఆ మాలని తలపైకల వెంట్రుకల కొప్పులో వేసుకునిరి. వెళ్లుచుండినారు. ముందునుండి స్వర్గపు రాజు ఇంద్రుడు తన ఐరావతం ఏనుగుపై కూర్చుని వస్తుండినాడు. అతని ముందు-ముందు అప్సరసలు మరియు గంధర్వులు పాటలుపాడుతూ-మ్రోగిస్తు నడుస్తుండిరి, ఇంకా కూడ కోట్ల దేవి దేవతలు తోడుగా సమ్మానంతో నడుస్తుండిరి. దుర్వాసా ఋషి మాలా తన శిరస్సునుండి తీసుకొని ఇంద్రుడి వైపు పారేసిరి. ఇంద్రుడు ఆ మాలని ఏనుగు మెడపై ఉంచిరి. ఏనుగు ఆ మాలని తన తొండంతో తీసేసి భూమిపై పడేసింది. ఎలాఅంటే ఇంద్రుడికీ ఎవరైన భక్తుడు లేదా దేవతా ఎదైన పూలమాలా మెడలో వేస్తే దానిని ఇంద్రుడు తరువాత ఏనుడు మెడపై ఉంచేవాడు, ఎప్పుడైతే ఇంద్రుడు ఏనుగుపై కూర్చుని ఉన్నప్పుడు. ఏనుగు వాటిని తీసి కింద పడేసిది. ఏనుగు సాధారణంగా చేసినట్లే ఆ మాలని కూడ కింద పడేసింది.

ఈ విషయమై ఋషి దుర్వాసా కోపితులైరి మరియు అనిరి ఏమనంటే హే ఇంద్ర! నీకు రాజ్యపు అభిమానం ఉంది. నా ద్వారా ఇవ్వబడిన మాలని నీవు ఆదరించలేదు. నేను శాపం ఇస్తున్నాను ఏమనంటే నీ సర్వ రాజ్యం నష్టమగుగాక. దేవరాజ్ ఇంద్రుడు ఒక్కసారిగా కంపించసాగాడు మరియు అనినాడు హే విప్ర! నేను మీ మాలని ఆదరణతో గ్రహించి ఏనుగుపై ఉంచితిని. ఏనుగు తను సామాన్యముగా చేసినట్లే కిందకు పడవేసింది, నన్ను క్షమించండి. పదే-పదే చేతులు జోడించి ఏనుగునుండి కిందకు దిగి సాష్టాంగ నమస్కారంచేసి కూడ క్షమా యాచన ఇంద్రుడు చేసినాడు, కానీ దుర్వాసా ఋషి అంగీకరించలేదు మరియు అనినాడు ఏమనంటే ఎదైతే నేను అన్నానో దానికీ తిరుగు ఉండదు. కొంత సమయంలోనే ఇంద్రుడి సర్వనాశనం అయింది, స్వర్గం వెలిసిపోయింది.

★ ఒకసారి ఋషి దుర్వాసాగారు ద్వారకా నగరి దగ్గర అడవిలో కొంత సమయంకోసం ఆగిరి. ద్వారకావాసులకీ తెలిసింది ఏమనంటే దుర్వాసాగారు తమ నగరానికీ దగ్గరకు వచ్చినారని. వీరు త్రికాలదర్శి మహాత్ములు, సిద్ధియుక్త ఋషిగా ఉండిరి. ద్వారకావాసులు శ్రీ కృష్ణుడికంటే అధిక శక్తిమంతుడిగా ఎవరిని భావించేవారు కాదు. శ్రీ కృష్ణుడి పుత్రుడు ప్రద్యుమ్నుతోపాటు కొందరు యాదవులు యోజన తయారుచేసిరి ఏమనంటే దుర్వాసాగారు త్రికాలదర్శులు, మనస్సులోని విషయంకూడ చెప్పెస్తారు, అంతర్యాములు, వారి పరీక్ష తీసుకుందాం. ఈ విచారం చేసి ప్రద్యుమ్నుని గర్భవతి స్త్రీగా వేషం వేయించి పది-పన్నెండు వ్యక్తులు తోడుగా నడిచిరి. ఒక వ్యక్తిని అతని భర్తగా చేసినారు. దుర్వాసా గారి దగ్గరకు వెళ్లి అనిరి ఏమనంటే హే ఋషిగారు! ఈ స్త్రీ పై పరమాత్మా కృప చాలా రోజుల తరువాత అయ్యింది. ఈమె గర్భవతిగా ఉంది, ఇతను ఈమెకీ భర్త అవుతాడు. వీరిద్దరు పేదవారు ఏమనంటే మాకు తెలియాలి గర్భంలో అబ్బాయి ఉన్నాడా లేదా అమ్మాయి. మీరైతే అంతర్యాములు, కృపతో చెప్పండి? వాళ్లు ప్రద్యుమ్నుని పొట్టపై ఒక చిన్న ముకుదును(గిన్నెను) కట్టి గర్భం తయారుచేసి ఉంచిరి, పైకి స్త్రీ వస్త్రములు ధరించి ఉంచిరి. ఋషి దుర్వాసాగారు దివ్య

దృష్టితో చూసిరి మరియు తెలుసుకొనిరి ఏమనంటే వీరు నా అవహేళన చేయదానికి వచ్చినారని. ఋషి దుర్వాసాగారు అనిరి ఏమనంటే ఈ గర్భముతో యాదవకులం నాశనం అవుతుంది, ఇంత చెప్పి క్రోధితులైరి. సర్వ వ్యక్తులు అక్కడినుండి పారిపోయిరి.

నగరంలో ఈ వార్తా అగ్నిలాగా విస్తరించింది ఏమనంటే ఋషి దుర్వాసాగారు శాపం ఇచ్చినారని ఏమనంటే యాదవుల నాశనం అవుతుందని. వారికీ విశ్వాసం ఉండేను ఏమనంటే మాతో సర్వ శక్తిమాన్ భగవాన్ అఖిల బ్రహ్మాండముల నాయకుడు శ్రీ కృష్ణుడు ఉన్నాడని. ఋషి దుర్వాసాగారి శాప ప్రభావం తమపై కాజాలదు. అయిన కొందరు బుద్ధిమాన్ యాదవులు ఒక్కటై శ్రీ కృష్ణుడుగారి వద్దకు వెళ్లిరి మరియు ఋషి దుర్వాసాతో పిల్లలు చేసిన అపహాస్య పని మరియు ఋషి దుర్వాసాగారి ద్వారా ఇవ్వబడిన శాప వృత్తాంతమును చెప్పిరి. జరిగినదంతా విని శ్రీకృష్ణుడుగారు కొంతసేపు ఆలోచన చేసి అనిరి ఏమనంటే ఆ పిల్లలనీ తీసుకొని ఋషి దుర్వాసాగారి వద్దకు వెళ్లండి మరియు క్షమని యాచించండి. ఋషి దుర్వాసాగారి దగ్గరకు వెళ్లిరి, క్షమని యాచించిరి, కానీ దుర్వాసాగారనిరి ఏమనంటే నేను ఏదైతే అంటానో, దానిని తిరిగి తీసుకోలేను.

సర్వ వ్యక్తులు మరల శ్రీకృష్ణుడి వద్దకు వచ్చిరి మరియు జరిగినదంతా చెప్పిరి. ద్వారకాలో భోజనంకూడ తయారుకాలేదు. నగరమంతా చింతలో మునిగి పోయింది. శ్రీకృష్ణుడు అనినారు ఏమనంటే చింతించుటకు ఏమి ఉంది. ఏ వస్తువు అయితే గర్భరూపంలో ఉపయోగించినారో, వాటితోనే మన వినాశం అవుతుందని చెప్పినారు. ఇలా చేయండి, బట్టలని మరియు త్రాడుని కాల్చి మరియు ఇనుప ముకుడునీ రాయిపై రాకి ప్రభాస క్షేత్రములో (యమూనా నది ఒడ్డుకు ఒక స్థానము పేరు) యమునా నదిలో పడేయండి. అక్కడే కూర్చుని రాకండి, అక్కడే పొడినంతా నదిలో పడేయండి, అక్కడే బుడిదని కూడ నీళ్లల్లో పడేయండి. ఎప్పుడైతే గర్భపు వస్తువులే ఉండవైతే మన నాశనం ఏలా అవుతుంది? ఈ మాట ద్వారకావాసులకీ మంచిగా అనిపించింది మరియు తమని సంకట ముక్తులుగా భావించిరి. శ్రీకృష్ణుడి ఆదేశానుసారం అంతా చేయబడినది. గిన్నె యొక్క కొంత భాగం పూర్తిగా రాకబడలేదు. దానిని అలానే యమునా నదిలో పారేసిరి. దానిని ఒక చేప మెరుస్తున్న ఖాద్య పదార్థముగా అనుకొని తినేసింది. ఆ చేపనీ బాలియా పేరుకల వేటగాదు పట్టుకున్నాదు. చేపని కోయగా అందులోంచి బయటపడిన ధాతువుని పరీక్షించిన తరువాత దానితో బాణం చేసి, దాని ముందు భాగంను విషయుక్తంచేసి ఉంచుకొనినాడు, దానిని సురక్షితంగా దాచుకొనినాడు. ఏదైతే ఇనుప గిన్నె రాకగా వచ్చిన పొడిని నీళ్లలో వేసిరో, అది పదునైన పొడువైన వెదురు లాంటి గడ్డి రూపంలో యమునా నది ఒడ్డు-ఒడ్డుకు మొలిచింది.

కొంతకాలం తరువాత ద్వారికా నగరంలో గంధరగోళం మొదలైంది. చిన్న విషయమై ఒకరినొకరు చంపుకొనసాగిరి. పరస్పరం ద్వేషం-వ్యతిరేకత పెరిగిపోయింది. నగరంలోని ప్రజల ఈ దశని(స్థితిని) చూసి నగరంలోని పెద్దమనుషులు భగవాన్ శ్రీకృష్ణుడి దగ్గరకు వెళ్లిరి మరియు నగరంలో ఏదైతే జరుగుచుండేనో, చెప్పిరి మరియు కారణం మరియు సమాధానం శ్రీకృష్ణుడుగారి ద్వారా తెలుసుకొను ఇచ్ఛని వ్యక్తం చేసిరి ఎందుకంటే శ్రీ కృష్ణుడుగారు యాదవుల మరియు పాండవుల ఆధ్యాత్మిక గురువుగా ఉండిరి. సంకటం యొక్క నివారణ గురుదేవుల్వారానే చేయబడుతుంది. శ్రీ కృష్ణుడుగారు కారణం చెప్పిరి ఏమనంటే దుర్వాసా ఋషిగారి శాపం ఫలిస్తున్నది. సమాధానం ఏమిటంటే సర్వ నర(మగ) యాదవులు నేడు పుట్టిన అబ్బాయి అయిన కూడ, అందరూ ప్రభాస క్షేత్రములో ఎక్కడైతే ఆ గిన్నె చూర్ణమును వేసి ఉండిరి, వెళ్లి యమునాలో స్నానం చేయండి, మీరు శాప ముక్తులౌతారు. అందరూ ద్వారకావాసులు శ్రీకృషణుడి ఆదేశంను పాలించిరి. సర్వ నర

యాదవులు ప్రభాస క్షేత్రములో శాప ముక్తుడగు ఉద్దేశ్యంతో స్నానం చేయడానికీ వెళ్లిరి. ఋషి దుర్వాసా యొక్క శాప కారణంగా సర్వ యాదవ సమూహంగా ఏర్పడి ఒక్కటైరి. మొదట స్నానం చేసిరి ఎందుకంటే శాప విముక్తులయ్యాకా పరస్పరం మోఖం చాటేసుకోవడం, ద్వేషం దూరం అవుతుందని. కానీ అలా ఏమి జరగలేదు. మొదట అందరూ స్నానం చేసిరి, తరువాత పరస్పరం తిట్టుకొనుట–కొట్టుకొనుట ప్రారంభించిరి. తరువాత గడ్డిని పీకి ఒకరినొకరు కొట్టుకొనసాగిరి, ఆ గడ్డి(వెదురు) ఇనుప ముకుదు చూర్ణముతో మొలిచిఉండేను, అది ఖడ్గంలాగా పనిచేయసాగింది. వెదురుతో కొట్టగానే తల మొండెమునుండి వేరై కిందపడింది. ఈవిధంగా సర్వ యాదవ పరస్పరం కొట్లాడుకొని మృత్యువును ప్రాప్తించుకొనిరి. కొంత రెండు వందలు–నాలుగు వందలు శేషంగా ఉండిరి. అదే సమయంలో శ్రీ కృష్ణుడుగారుకూడ అక్కడికి చేరుకొనిరి. వారు కూడ ఆ గడ్డిని పీకిరి. అది ఇనుప చూరలాగా అయిఉండేను. శేషంగా మిగిలన తన కులపు వ్యక్తులకు స్వయంగా శ్రీ కృష్ణుడు గారు మృత్యువును ఇచ్చిరి(చంపిరి).

దీని తరువాత శ్రీకృష్ణుడుగారు ఒక వృక్షముకింద విశ్రాంతి తీసుకొనుచుండిరి. ఇంతలో దేవయోగంతో ఆ బాలియా పేరుకల వేటగాడు, ఎవరైతే ఆ లోహపు ముకుదు ముక్కతో విషయుక్త బాణము చేసి ఉండేను, ఆ బాణంను తీసుకొని వేటగాడు జంతువును వెదుకుతూ ఆ స్థానంకు వచ్చినాడు ఎక్కడైతే శ్రీకృష్ణుడు విశ్రాంతి తీసుకుంటు ఉండినారో అక్కడికీ. శ్రీ కృష్ణుడి కుడికాలు పాదంలో పద్మం తయారై ఉండేను, అందులో వంద వోల్ట్ల బల్బులాంటి ప్రకాశం ఉండింది. వృక్షపు చివరలు కిందివరకు వ్రేలాడి ఉండేను. వాటి మధ్యనుండి పద్మ ప్రకాశం స్పష్టంగా కనిపించకూండేను. బాలియా వేటగాడు ఆలోచించాడు ఏమనంటే ఇది కనిపించేది జింక కన్ను ఉన్నట్లుంది, ఇందువలన బాణంను ప్రయోగించినాడు జింక చంపాలనీ ఉద్దేశ్యంతో. ఎప్పుడైతే బాణం శ్రీకృష్ణుడిగారి కాలుకీ తగిలిందో శ్రీ కృష్ణుడు అనిరి చనిపోయానురో, చనిపోయా. బాలియా వేటగాడికీ అర్థం అయ్యింది బాణం ఏవరికో వ్యక్తికీ తగిలిందని. పరుగెత్తి వెళ్లగా చూసినాడు ద్వారకాధీశుడు తగిలిన నొప్పితో బాధపడుచుండిరి. బాలియా అనినాడు ఏమనంటే హే మహారాజ్! నాచే మోసపూరితముగా బాణం వేయబడినది. మీ కాలి మెరుపు/ప్రకాశంను నేను జింక కన్నుగా భావించి బాణంను వేసితిని, నాచేత తప్పు జరిగినది. క్షమించండి మహారాజ్. శ్రీకృష్ణుడు అనినారు ఏమనంటే నీచే ఏ తప్పు జరగలేదు. నీది మరియు నాది గత జన్మపు ఇచ్చుట–పుచ్చుకొనుట మిగిలి ఉంది, అది నేను ఇచ్చుకుంటిని. నీవు త్రేతాయుగంలో సుగ్రీవుడి సోదరుడి వాలీవి, నేను దశరథ పుత్రుడైన రామచంద్రునిగా ఉంటిని. నేను కూడ నిన్ను వృక్షపు వెనుక ఉండి మోసంతో చంపి ఉంటిని. ఆ లెక్కని (టిట్ పర్ టాట్) సరిచేసినావు.

ఈవిధంగా ఋషి దుర్వాసాగారి శాపంచే సర్వ యాదవ కులం నాశనం అయింది. వర్తమానంలో ఏవరైతే యాదవులు ఉన్నారో వారంతా ఆ సమయంలో తల్లి గర్భంలో ఉండి ఉంటిరి, తరువాత జన్మించిరి.

సూక్ష్మవేదంలో రాసి ఉంది :–

గరీబ్, దుర్వాసా కోపే తంహా, సమఝ్ న ఆయి నీచ్ ।
ఛప్పన్ కరోడ్ యాదవ్ కటే, మచీ రుధిర్ కీ కీచ్ ॥

సరళార్థము :– దుర్వాసాగారు పిల్లల పరిహాసమును ఇంత గంభీరతతో తీసుకొనిరి ఏమనంటే వారి కులం నాశనం అగు శాపం ఇచ్చేసిరి. ఆ నీచుడైన దుర్వాసా ఇది కూడ ఆలోచించలేదు ఏమనంటే ఎంత పెద్ద అనర్థం అవుతుందని. విషయం ఏమి లేకుండేను, దుర్వాసా నీచుడైన ఋషి

ఇంతపెద్ద అపరాధము చేసినాడు, యాభైఆరు కోట్ల యాదవులు నరుక్కొని చనిపోయిరి మరియు రక్తం ప్రవహించడంవలన బురద అయ్యింది.

ఈవిధంగానే చుణక ఋషి సంబంధం లేకుండానే గొడవ పెట్టుకొని మాన్ధాతా రాజుగారి **72** కోట్ల సైన్యంను నాశనం చేసిరి.

★ ఒక కపిల్ పేరుకల ఋషి ఉండిరి,ఎవరైతే భగవాన్ విష్ణువుగారి **24** అవతార్లోనుండి ఒక అవతారంగా భావించబడుతారు, వారు తపస్సు చేయుచుండిరి.

ఒక సగడ్ రాజు ఉండేవాడు. అతనికి **60**వేల కుమారులుండిరి. ఒక ఋషి చెప్పినారు ఏమనంటే ఒకవేళ ఒక చెరువు, ఒక బావి, ఒక తోట నిర్మంచినట్లయితే ఒక అశ్వమేఘ యజ్ఞఫలము అంతా ఫలము లభిస్తుంది. రాజా సగడ్ యొక్క కుమారులు ఈ కార్యమును ప్రారంభించిరి. తెలివికల వ్యక్తులు వారితో అనిరి ఏమనంటే మీరు దొరికిన చోట్లలో ఇలాంటి చెరువులు, బావులు, బృందావనంలు నిర్మిస్తు పోతే భూమిపై అన్నం ఉత్పత్తి చేయడానికీ స్థానమే లేకుండాపోతుంది. ఒక రాజు దీనికి విరోధం/వ్యతిరేకించగా అతనితో జగడం చేసుకొనిరి. ఆ రాజు సగడ్ కుమారులు ఒక గుర్రంను తమతోపాటు తీసుకొనిరి. దాని మెడలో బిళ్లని రాసి కట్టిరి ఏమనంటే ఒకవేళ ఎవరైన మా కార్యములకు అడ్డంకులు కలిగించాలనుకుంటే, అతను ఈ గుర్రంను పట్టుకోవాలి మరియు యుద్ధంకోసం తయారు అయిపోవాలి. ఆ తలతిరుగుడు వాళ్లతో ఎవరు పెట్టుకోవాలి? పృథ్విదేవి భగవాన్ విష్ణువు దగ్గరకు పోయింది. ఒక ఆవు రూపంను ధరించి అన్నది ఏమనంటే హే భగవాన్! పృథ్విపై ఒక సగడ్ రాజు ఉన్నాడు. అతడికి **60**వేల కుమారులున్నారు. వారికి ఎలాంటి తిక్క లేచింది అంటే నన్ను తవ్వేసినారు. అక్కడ మనుషులకీ తినడంకోసం అన్నంకూడ ఉత్పన్నం కాదు. భగవాన్ విష్ణువు అనిరి ఏమనంటే మీరు వెళ్లిపోండి, వారు ఇక అవేమి చేయరు. భగవాన్ విష్ణువు దేవరాజ్ ఇంద్రుడి పిలిపించిరి మరియు తెలియజేసిరి ఏమనంటే రాజా సగడ్ యొక్క **60**వేల కుమారులు యజ్ఞం చేస్తున్నారు. ఒకవేళ వారి **100** యజ్ఞలు పూర్తి అయినచో నీ ఇంద్ర పదవి వారకీ ఇవ్వాల్సి ఉంటుంది, సమయం ఉండగానే ఎదైనా అవగలదు చూసుకోండి. ఇంద్రుడు తన పనిమనుషులని పంపించినాడు, వారికీ అంత తెలియజేసినాడు. రాత్రి సమయంలో రాజా సగడ్ యొక్క కుమారులు పడుకొని ఉండిరి. గుర్రం వృక్షానికి కట్టి ఉండేను. ఆ దేవరాజు యొక్క దూతలు గుర్రంను విడదీసి కపిల్ తపస్వీ గారి తోడకు కట్టెసిరి. కపిల ఋషి సంవత్సరాల నుండి తపస్సు చేస్తుండిరి. అందుచేత వారి శరీరం అస్థిపంజరంలాగా అయ్యి ఉండేను. పద్మాసనం వేసి ఉండిరి, కాళ్లు బక్క-బక్కగా ఉండినవి. ఎలాఐతే వృక్షపు వేర్ల మట్టి వర్షపు నీటిచే కొట్టుకుపోతుంది మరియు వేర్ల మధ్యలో **6-7** ఇంచుల అంతరం(గ్యాప్) అయిపోతుంది, ఋషి కపిల్గారి కాళ్లు అలా ఉండినవి. ఇంద్రుడి దూతలు గుర్రంను కాళ్ల మధ్యనకల ప్రదేశం నుండి తోడకు దగ్గరగా త్రాడుతో కట్టెసిరి.

రాజు కుమారులు ఉదయం లేవగానే గుర్రంను చూసిరి. దాని అన్వేషణలో యుద్ధం చేయాల్సి వస్తుందనుకొని ఒకసారే **60**వేల గుంపుగా నడవసాగిరి. గుర్రపు పాదగుర్తులతో కపిల్ ముని ఆశ్రమంలోకి చేరుకొనిరి. గుర్రం కట్టిఉండటం చూసి సగడ్ రాజు కుమారులు ఋషిగారి కడుపులో గునపంతో కుచ్చిరి. కపిల్ ఋషిగారి కంటి రెప్పలు ఎంత పొడవుగా అయినవి అంటే భూమికీ అంటి ఉండినవి. ఋషిగారికీ పీడ/నొప్పి అయిందయితే క్రోధంతో రెప్పల(వెంట్రుకల్ని)నీ చేతితో ఎత్తిరి, కళ్లనుండి అగ్ని బాణములు వచ్చినవి. **60**వేల సగడ్ పుత్రుల సైన్యం యొక్క శవాలు కాలిపోయిన వాటి కుప్ప తయారైనది.

సూక్ష్మవేదంలో చెప్పబడినది ఏమనంటే :-

60 హజార్ సగడ్ కే హెూతే, కపిల్ మునిశ్వర్ ఖాఏ ।
జై పరమేశ్వర్ కీ కరేం భక్తి, తో అజర్-అమర్ మో జాఏ ॥
72 క్షౌణి ఖా గయా, చుణక్ ఋశీశ్వర్ ఎక్ ।
దేహ్ ధారేం జౌరా ఫిరైం, సభి కాల్ కే భేష్ ॥
దుర్వాసా కోపే తంహా, సమఝ్ న ఆయి నీచ్ ।
56 కరోడ్ యాదవ్ కటే, మచీ రుధిర్ కీ కీచ్ ॥

భావార్థము :- కపిల్ మునిగారు, చుణక మునిగారు మరియు దుర్వాసా మునిగారు సంసారంలో ఎంతో ప్రసిద్ధమైన వారు, వీరంతా కాల్ బ్రహ్మ యొక్క భక్తి చేయు వేషధారి ఋషులు. నడుస్తు-తిరుగుతూన్న మృత్యువు ఉండింది. నడస్తు-తిరుగుతూ మనుష్య రూపంలో (ఘూల్)బాంబుల్లా ఉండిరి. (ఘూల్ = ఒక చిన్న మట్టికుండని తాంత్రిక విధ్యతో ఆకాశంలో ఎగురవేసి శత్రువుపై విడిచిపెడతారు. దానివలన చాలా హాని అవుతుంది.) తప్పుగా అమాయకపు ప్రాణులు వీరిని గొప్ప/మహాన్ ఆత్మలుగా భావిస్తారు.

వీరంతా జ్ఞాని ఆత్మలుండిరి, వీరంతా ఉదారహృదయలుగా ఉండిరి. వీరంతా పరమాత్మా ప్రాప్తికోసం తమ కళ్యాణం చేసుకోవడం కోసం తనువు-మనస్సు-ధనం అర్పించిరి, కానీ తత్వదర్శి సంత్ లభించనికారణంగా వీరు కాల్ బ్రహ్మని ఒక సమర్థ ప్రభువుగా భావించి తప్పు చేసిరి మరియు ఆయన సాధనా ఓం నామ జపంతో పాటు అధికంగా హఠయోగం సమాధి ద్వారా చేసిరి, దానిచే పరమాత్మ ప్రాప్తి అయితే అవనే అవదు, తిరిగి హాని అవుతుంది ఎందుకంటే ఈ సాధన శాస్త్ర విరుద్ధమైనది.

గీతా అధ్యాయం **16** శ్లోకం **23-24**లో చెప్పబడినది ఏమనంటే శాస్త్రవిధిని త్యాగంచేసి మనస్సుకునచ్చిన ఆచరణ చేస్తారు, వారి సాధనా వ్యర్థమైనది. ఆ పుణ్య ఆత్మలు ఈ కారణంచేతనే కాల్ బ్రహ్మ యొక్క అనుత్తమ(ఉత్తమంకానీ) గతిలో స్థితులై ఉన్నారు. (ఇరికి ఉన్నారు)

గీతా అధ్యాయం **17** శ్లోకం **5,6**లో చెప్పబడినది ఏమనంటే :-

★ ఏ మనుష్యుడైతే శాస్త్ర విధి రహితముగా కేవలం మనస్సు కల్పిత ఘోర్ తపస్సును చేస్తారు మరియు దంబము అహంకారము కలవారు, కోరికలు, ఆసక్తి, అభిమానం కలిగినవారు. (గీతా అధ్యాయం **17** శ్లోకం **5**)

★ శరీరంలో కల సర్వ కమలమంలో దైవ శక్తులను మరియు పూర్ణ పరమాత్మా మరియు నన్ను కూడ కృశింపచేయు అనగా కష్టంను ఇచ్చు అజ్ఞానులనీ నీవు అసూర స్వభావంకలవారిగా తెలుసుకో (గీతా అధ్యాయం **17** శ్లోకం **6**)

★ ఈ ప్రమాణమే గీతా అధ్యాయం **16** శ్లోకం **17** నుండి **20**లో ఉంది.

★ తమని తాము శ్రేష్ఠుడిగా భావించునట్టి ఆ గర్వంకల పురుషులు ధనం మరియు దురభిమానంచే, మదంతోకూడినవారై కేవలం నామమాత్రపు యజ్ఞముల ద్వారా ఆడంబరముతో శాస్త్రవిధి రహితముగా పూజని చేస్తారు.(గీతా అధ్యాయం **16** శ్లోకం **17**)

★ అహంకారము, బలము, గర్వము(దర్పము), కోరిక(కామము), క్రోధం మొదలగువాటి వశమైన మరియు ఇతరులనీ నిందించువారైన పురుషులు తన మరియు ఇతరుల శరీరంలో స్థితుడైన నన్ను ద్వేషించుచున్నవారై ఉందురు.(గీతా అధ్యాయం **16** శ్లోకం **18**)

★ అట్లు ద్వేషించు పాపాత్ములను, క్రూరులైన "ఎవరైతే వచనంతో కోట్ల వ్యక్తులని హత్యచేయునట్టి" నరాధములని అనగా నీచ మానవులని నేను సంసారంలో మాటి-మాటికీ అసూర

అనగా రాక్షస యోనిలయుందే పడవేయుదును.(గీతా అధ్యాయం 16 శ్లోకం 19) సూక్ష్మవేదంలో కూడ వీరిని నీచులని అనినారు :-

దుర్వాసా కోపే తంహా, సమఝ్ న ఆయి నీచ్ ।
56 కరోడ్ యాదవ్ కటే, మచీ రుధిర్ కీ కీచ్ ॥

★ హే అర్జున్! ఆ మూర్ఖులు నాకు ప్రాప్తించబడకయే జన్మ-జన్మలో అసూర యోనిలకీ ప్రాప్తించబడుతారు, చివరకు అంతకంటెను హీనమైనగతికీ ప్రాప్తించేదరు అనగా ఘోర నరకంలో పడిపోతారు. (గీతా అధ్యాయం 16 శ్లోకం 20)

పైన తెలిపిన ప్రమాణాల వలన సిద్దిస్తున్నది ఏమిటంటే గీతా అధ్యాయం 7 శ్లోకం 18లో గీతా జ్ఞానధాతా తన సాధనచే అగునట్టి గతిని కూడ ఇందువలనే అనుత్తమమం(ఉత్తమంకానిదిగా)గా అనగ వ్యర్థమైనదిగా చెప్పినారు. చెప్పినారు ఏమనంటే :-

★ గీతా అధ్యాయం 7 శ్లోకం 18 = గీతా జ్ఞానధాతా చెప్పినారు ఏమనంటే ఏ నాలుగు విధాలైన జ్ఞాని సాధకులైతే కలరో, వారు అందరైతే ఉదారులు ఎందుకంటే పరమాత్మా ప్రాప్తి కోసం తన శరీరం నష్టం అవుచున్న కూడ లక్ష్యపెట్టలేదు మరియు వేల సంవత్సరాలు ఆకలితో-దాహంతో సాధనచేసిరి, కానీ తత్వదర్శి సంత్ లభించని కారణంగా వారంతా నా అనుత్తమమైన (ఉత్తమంకానీ) అనగా వ్యర్థమైన గతి అనగా బ్రహ్మ సాధనచే అగునట్టి మోక్షం ఏదైతే పై ఋషులకీ అయింది, అందులోనే స్థితులుగా ఉండిరి అనగా జనన-మరణ, 84లక్షల యోనిలయుందు తిరుగు చక్రం గతిలోనే ఉండిపోయిరి. (గీతా అధ్యాయం 7 శ్లోకం 18)

★ ముగింపు:- చుణక ఋషి, దుర్వాసా ఋషి మరియు కపిల ఋషి ఓం నామ జపం చేసిరి, ఆ భక్తి ఫలస్వరుపముగా వీరు కొంత సమయం బ్రహ్మలోకంలోకి వెళ్లెదరు. అక్కడ భక్తి సమాప్తం చేసి తరువాత పృథ్విపై రాజులవుదురు ఎందుకంటే సూక్ష్మవేదంలో రాసి ఉంది :-

తప్ సే రాజ్, రాజ్ మధ్ మానమ్, జన్మ తిసరే శుకర్ స్వానమ్ ।

తరువాత కుక్క, గాడిద అవుతారు, తరువాత నరకంలోకి వెళ్లెదరు. ఎప్పుడైతే కుక్క అవుతారో, అప్పుడు వీరి తలలో పురుగులు పడుతాయి. వీరి శాపంచే ఏ వ్యక్తులైతే మరణించిరో, వారి పాపము వీరు అనుభవించాల్సి ఉంటుంది, పురుగులు వీరి మాంసమును కొరికి-కొరికి తింటాయి. ఇందువలనే గీతా లో కూడ ఇలాంటి సాధకుల విషయంలో ఏదైతే చెప్పబడినదో, అది మీరు పైన చదివియున్నారు.

★ పై తెలపబడిన కథల సారాంశము :-

1. బ్రహ్మ సాధన అనుత్తమమైనది(= ఉత్తమంకానిది/వ్యర్థమైనది)

2. మూడు తాపములనీ శ్రీ కృష్ణుడుగారు కూడ సమాప్తం చేయలేకపోయిరి. శాపం ఇచ్చుట మూడు తాపం(దైవిక్ తాపం)లోకి వస్తుంది. దుర్వాసా శాపంకు బలి స్వయం శ్రీకృష్ణ సహితముగా సర్వ యాదవులు కూడ అయిరి.

3. శ్రీకృష్ణుడుగారు శాపముక్త అగుటకోసం యమునాలో స్నానం చేయడంకోసం చెప్పిరి, ఈ సమాధానం చెప్పియుండిరి. దానివలన శాప నాశనం అయితే కాలేదు కానీ, యాదవుల నాశనమైతే అయ్యింది. విచారం చేయండి :- వేరే సంత్‌లు లేదా బ్రహ్మణులు ఏవరైతే ఇలానే స్నానం లేదా తీర్థ యాత్రలు చేయడంచేత సంకటములు తొలగించుకును సలహా ఇస్తారు, వారు ఎంత కార్యదక్షులు? అనగ వ్యర్థమైనది ఎందుకంటే ఎప్పుడైతే భగవాన్ త్రిలోకినాథ్ ద్వారా చెప్పబడిన సమాధానము యమునా స్నానంచే ఏమియు లాభము అవలేదైతే వేరే పూజారులు, బ్రహ్మణులు మరియు

గురువులద్వారా చెప్పబడిన స్నానం మొదలగు సమాధానం వలన ఏమియు అయ్యేది లేదు.

**4.** మొదట శ్రీ కృష్ణుడుగారు దుర్వాసా శాపంనుండి కాపాడుకొను ఉపాయము చెప్పియుండిరి. ఆ ముకుదును రాకి చూర్ణం చేసి ప్రభాస క్షేత్రంలో యమునా నదిలో పడేయండి. ఉండదు పిల్లనగ్రోవి, మ్రోగదు పిల్లనగ్రోవి. పిల్లనగ్రోవి కూడ ఉండిపోయింది, **56** కోట్ల యాదవుల పిల్లనగ్రోవి కూడ మ్రోగింది (మృత్యువు సంభవించింది)

సజ్జనులారా!

వర్తమానంలో బుద్ధిమంతులైన మానవులు ఉన్నారు, చదువుకొని(శిక్షితులుగా) ఉన్నారు. నా ద్వారా (సంత్ రామపాల్‌దాస్ ద్వారా) చెప్పబడిన జ్ఞానంను శాస్త్రములతో సరిచూసుకోండి, తరువాత భక్తి చేసి చూడండి, ఏమి అద్భుతం జరుగుతుందో.

÷ ప్రసంగం ముందుకు నడిపిద్దాం :-

**1.** మూడు గుణములు (రజగుణ బ్రహ్మాగారు, సతగుణ విష్ణుగారు మరియు తమోగుణ శివగారు) భక్తి చేయుట వ్యర్థమైనదని సిద్ధించినది.

**2.** గీతా జ్ఞానధాతా బ్రహ్మ యొక్క భక్తి స్వయం గీతా జ్ఞానధాతా గీతా అధ్యాయం **7** శ్లోకం **18**లో అనుత్తమం అని చెప్పినారు. ఆయన గీతా అధ్యాయం **18** శ్లోకం **62**లో ఆ పరమేశ్వరుడి అనగా పరమ అక్షర బ్రహ్మ శరణులోకి వెళ్లమని చెప్పినారు. ఇది కూడ చెప్పినారు ఏమనంటే ఆ పరమేశ్వరుడి కృపతోనే నీవు పరమశాంతి మరియు సనాతన పరమ ధామంనకు ప్రాప్తించబడుతావు.

**3.** గీతా అధ్యాయం **15** శ్లోకం **1** నుండి **4**లో సంసార రూపి వృక్ష వర్ణన ఉంది మరియు తత్వదర్శి సంత్ యొక్క గుర్తింపు కూడ చెప్పినారు. సంసార రూపి వృక్షపు అన్ని భాగాలు, వేర్లు (మూలం) ఏ పరమేశ్వరులు? కాండము ఏ ప్రభువు, కొమ్మలు ఏ ప్రభువులు, శాఖలు ఏ-ఏ దేవతలు? పాత్ రూప సంసారమని చెప్పినారు.

ఈ అధ్యాయం **15** శ్లోకం **16**లో స్పష్టంచేసినారు ఏమనంటే :

**1.** క్షర పురుషుడు (ఈయన **21** బ్రహ్మాండాలకీ ప్రభువు) :- ఈయన్ని బ్రహ్మ, కాల్ బ్రహ్మ, జ్యోతి నిరంజన్ అని కూడ అంటారు. ఈయన నాశనం కలవారు. మనము ఈయన లోకంలోనే ఉంటున్నాము. మనకు ఈయన లోకంనుండి ముక్తి పొందాల్సి ఉంది మరియు మన పరమాత్మా కబీర్‌గారి దగ్గరకు సత్యలోకంకు వెళ్లవలిసి ఉంది.

**2.** అక్షర పురుషుడు :- ఈయన **7** సంఖ బ్రహ్మాండాలకీ ప్రభువు, ఈయన కూడ నాశనం కలవారు. మనకు ఈయన **7** సంఖ బ్రహ్మాండముల క్షేత్రములగుండా సత్యలోకం వెళ్లవలిసి ఉంది. ఇందువలన ఇతని టోల్ టాక్స్ ఇవ్వాల్సి ఉంటుంది. ఇతనితో మనకు ఇంత పనియే ఉంది.

★ గీతా అధ్యాయం **15** శ్లోకం **17**లో చెప్పబడినది ఏమనంటే :-

ఉత్తమ: పురుష: తు అన్య: పరమాత్మా ఇతి ఉదాహృత: ।
య: లోక త్రయమ్ ఆవిశ్య విభర్తి అవ్యయ: ఈశ్వర: ॥

సరళార్థము :- గీతా అధ్యాయం **15** శ్లోకం **16**లో చెప్పబడిన ఇద్దరు పురుషుల్లో, ఒకరు క్షర పురుషుడు, రెండవవాడు అక్షర పురుషుడు. ఈ ఇద్దరికంటే వేరే ఉన్నారు ఉత్తమ పురుషుడు అనగా పురుషోత్తముడు, ఆయన్నే పరమాత్మా అంటారు, ఎవరైతే మూడు లోకాల్లో ప్రవేశించి అందరి ధారణ-పోషణ చేస్తారు. ఆయన వాస్తవంలో అవినాశి పరమేశ్వరులు. (గీతా అధ్యాయం **15** శ్లోకం **17**) గీతా అధ్యాయం **3** శ్లోకం **14-15**లో కూడ స్పష్టం చేసినారు ఏమనంటే సర్వగతమ్ బ్రహ్మ అనగా సర్వవ్యాపి పరమాత్మా, ఏవరైతే సచ్చిదానంద ఘన బ్రహ్మయే, ఆయన్ని వాసుదేవుడు కూడ

అంటారు వారి విషయంలో గీతా అధ్యాయం 7 శ్లోకం 19లో చెప్పబడినది. ఆయనే సదా యజ్ఞములలో అనగా ధార్మిక అనుష్ఠానములలో ప్రతిష్ఠితులై ఉన్నారు అనగా ఇష్ట రూపంలో పూజ్యులుగా ఉన్నారు.

పూర్ణ గురువుద్వారా దీక్షని తీసుకొని మర్యాదలో ఉంటూ భక్తి చేయండి. ఈవిధంగా జీవించు మార్గముపై నడుస్తు సంసారంలో సుఖమైన జీవనాన్ని జీవించండి మరియు మోక్ష రూపి గమ్యమును ప్రాప్తింపచేసుకోండి.

# సృష్టి రచన

(సూక్ష్మవేదం నుండి సంగ్రహించబడిన నిజ సృష్టి రచన)

భగవత్ ప్రియ ఆత్మల్లారా! మొదటిసారి ఈ సృష్టి రచనని చదివినపుడు మీకు ఇదంతా కల్పిత కథగా అనిపించవచ్చును, కానీ అన్ని పవిత్ర సద్గంథాలలో గల ప్రమాణాలను చదివి అర్థం చేసుకున్న పిదప అసలు ఈ నిజమైన అమృత జ్ఞానం ఎక్కడ దాగి ఉండెనో? అని మాత్రమే అనిపిస్తుంది.పవిత్ర హృదయంతో, ధైర్యంతో చదువుతు ఉండండి మరియు ఈ అమృత జ్ఞానాన్ని సురక్షితంగా ఉంచండి. ఇది మీ నూట ఒక్కతరాల వరకి పనికి వస్తుంది. పవిత్ర ఆత్మల్లారా! దయతో సత్యనారాయణ (అవినాశి ప్రభు/ సతపురుష్) ద్వారా రచించిన సృష్టి రచన యొక్క వాస్తవిక జ్ఞానాన్ని చదవండి.

**1. పూర్ణ బ్రహ్మ :-** వీరు కింద తెలుపుతున్న నాలుగు లోకాలకి ప్రభువు. వాస్తవంగా వీరే అవినాశి ప్రభువు. వివిధ రూపాలని ధరించి తన నాలుగు లోకాలలో ఉంటారు. వీరి యందే అనంతమైన బ్రహ్మాండాలు కలవు.

1. సతపురుష్ – సతలోకం
2. అలఖ్ పురుష్ – అలఖ్‌లోకం
3. అగమ్ పురుష్ – అగమ్‌లోకం మరియు
4. అనామి పురుష్ – అనామిలోకం

**2. పరబ్రహ్మ :-** వీరు కేవలం ఏడు సంఖ్ బ్రహ్మాండాలకి ప్రభువు. వీరికి ఇంకో పేరు అక్షర పురుషుడు. కానీ వాస్తవికంగా వీరు మరియు వీరి బ్రహ్మాండాలు కూడ అవినాశి కావు. అనగా నాశనం కలవి.

**3. బ్రహ్మ :-** వీరు కేవలం ఇరవైఒక్క బ్రహ్మాండాలకి ప్రభువు. వీరికి క్షర పురుషుడు, జ్యోతినిరంజన్, కాల్ అను పేర్లు కలవు. వీరు మరియు వీరి బ్రహ్మాండాలు అన్నియు నాశనం కలవి.

(పై ముగ్గురు ప్రభువుల యొక్క ప్రమాణం పవిత్ర శ్రీమద్ భగవత్ గీత యందు అధ్యాయం 15 శ్లోకం 16 – 17లో కూడ ఉంది)

**4. బ్రహ్మ :-** (చతుర్ముఖి) వీరు బ్రహ్మ యొక్క జేష్ఠ పుత్రులు, విష్ణువు మధ్య పుత్రుడు మరియు శివుడు కనిష్ఠ పుత్రుడు. ఈ ముగ్గురు పుత్రులు కూడా ఒక బ్రహ్మాండంలోని ఒక్కో విభాగం (గుణం) యొక్క ప్రభువులు మరియు నాశనం కలవారు.

విస్తృతమైన వివరణ కోసం కృపతో కింద రాయబడిన సృష్టి రచనని చదవండి.

(కవీర్‌దేవ్ (కబీర్ పరమేశ్వర్) సూక్ష్మవేదం అనగా కబీర్‌వాణిలో తన ద్వారా రచింపబడిన సృష్టి జ్ఞానాన్ని స్వయంగా చెప్పియున్నారు)

మొట్టమొదట 'అనామి' (పేరులేని లేదా అనామయ) లోకం ఉండింది. దీనిని అకహ

లోకం అని కూడ అంటారు. పూర్ణ పరమాత్మ ఈ అనామి లోకంలో ఒకరే ఉండెవారు. పూర్ణ పరమాత్మ యొక్క వాస్తవిక నామం కవిర్‌దేవ్ అనగా కబీర్ పరమేశ్వర్. అన్ని ఆత్మలు వీరి శరీరం యందె ఉండెవి. ఈ కబీర్‌దేవ్ యొక్క ఉపమాత్మక (పదవి) నామం అనామి పురుషుడు. (పురుషుడు అనగా ప్రభువు అని అర్థం. ఎందుకంటే ప్రభువు మనిషికి తన స్వరూపాన్నే ఇచ్చియున్నారు. అందుకె మనిషిని పురుషుడు అని కూడ పిలుస్తారు). అనామి పురుషుడి ఒక రోమకూపం యొక్క ప్రకాశం సంఖ (ఒక వంద క్వాడ్రిలియన్ = $10^{17}$) సూర్యుల కంటే అధికంగా ఉంటుంది.

<u>విశేషం :-</u> ఒక దేశం యొక్క ప్రధానమంత్రి శరీరంకు పేరు ఉంటుంది మరియు ఆయన పదవి యొక్క పేరు ప్రధానమంత్రి ఉంటుంది. కొన్నిసార్లు ప్రధానమంత్రిగారు తన వద్ద కొన్ని శాఖలని ఉంచుకుంటారు. ఏప్పుడైతే ఏ విభాగం యొక్క దస్తావేజులపై సంతకం పెడతారో అప్పుడు ఆ శాఖ పదవి గుర్చి కూడ రాస్తారు. ఉదహరణకి గృహ మంత్రాలయ శాఖ యొక్క దస్తావేజులపై సంతకం చేస్తే తనని తాను గృహమంత్రిగా రాస్తారు. అక్కడ ఆ వ్యక్తి యొక్క సంతకం యొక్క శక్తి తగ్గుతుంది (పి.యమ్.సంతకంతో పోల్చితే). ఈ విధంగానే కబీర్ పరమేశ్వర్ (కవిర్దేవ్) గారి ప్రకాశంలో అంతరం వేరు వేరు లోకాలలో అవుతు ఉంటుంది.

సరిగ్గా ఈ విధంగానే పూర్ణ పరమాత్మ కవిర్దేవ్ (కబీర్ పరమేశ్వర్) కిందగల మిగత మూడు లోకాల (అగమలోకం, అలఖలోకం, సతలోకం) రచనని తన శబ్ద (వచన) ంతో చేసిరి. పూర్ణ బ్రహ్మా పరమాత్మా కవిర్దేవ్ (కబీర్ పరమేశ్వర్) యే అగమలోకంలో ప్రకటితులైరి మరియు కవిర్దేవ్ (కబీర్ పరమేశ్వర్) గారు అగమ లోకం యొక్క స్వామి కూడ. అక్కడ వీరి ఉపమాత్మక (పదవి) నామం అగమ పురుష్ అనగా అగమ ప్రభువు. ఈ అగమ ప్రభు యొక్క మానవ సదృశ శరీరం చాలా తేజోమయమై ఉంది. దాని ఒక రోమ కూపం యొక్క ప్రకాశం ఖరబ్ (ఒక వంద బిలియన్ = $10^{11}$) సూర్యులకంటే అధికంగా ఉంటుంది.

ఈ పూర్ణ పరమాత్మా కవిర్దేవ్ (కబిర్ దేవ్ = కబీర్ పరమేశ్వర్) అలఖ లోకంలో ప్రకటితులైరి మరియు స్వయంగా అలఖ్ లోకం యొక్క స్వామి కూడ. ఉపమాత్మక (పదవి) నామం అలఖ్ పురుష్ కూడ ఈ పరమేశ్వరులదే. ఈ పూర్ణ ప్రభు యొక్క మానవ సదృశ శరీరం తేజోమయ (స్వజ్యోతి) స్వయం ప్రకాశితమై ఉంది. ఒక రోమకుపం ప్రకాశం అరబ్ (ఒక బిలియన్ = $10^9$) సూర్యుల వెలుగుకంటే ఎక్కువగా ఉంటుంది.

ఈ పూర్ణ ప్రభు సతలోకంలో ప్రకటితిలైరి మరియు సతలోకం యొక్క అధిపతి కూడ వీరే. ఇందువలనే వీరి ఉపమాత్మక (పదవి) నామం సతపురుష్ (అవినాశి ప్రభు). వీరికి అకాలమూర్తి - శబ్ద స్వరూపి రామ్ - పూర్ణ బ్రహ్మా-పరమ అక్షర బ్రహ్మా మొదలగు నామంలు కలవు. ఈ సతపురుష్ కవిర్దేవ్ (కబీర్ ప్రభు) యొక్క మానవ సదృశ శరీరం తేజోమయమై ఉంది. ఒక రోమకుపం యొక్క ప్రకాశం కోట్లకొలది సూర్యులు మరియు అంతయు చంద్రుల ప్రకాశంకంటే కూడ అధికంగా ఉంది.

ఈ కవిర్దేవ్ (కబీర్ పరమేశ్వర్) సతపురుష్ రూపంలో ప్రకటితులై, సతలోకంలో విరాజితులై, ప్రథమంగా సతలోకంలో మిగత రచన చేసిరి.

ఒక శబ్దం (వచనం) ద్వారా పదహారు ద్వీపాలని రచించిరి. పిదప పదహారు శబ్దాలతో పదహారు పుత్రులని ఉత్పత్తి చేసిరి. ఒక మానసరోవరాన్ని రచించి అందులో అమృత జలం నింపిరి. పదహారు కుమారుల నామంలు:- 1. “కుర్మ”, 2. “జ్ఞాని”, 3. “వివేక”, 4. “తేజం”, 5. “సహజ్ ”, 6. “సన్తోష్”, 7. “సూరతి”, 8. “ఆనన్ద”, 9. “క్షమ”, 10. “నిష్కామ్”, 11. “జలరంగి”, 12. “అచిన్త”, 13. “ప్రేమ”, 14. “దయాలు”, 15. “ధైర్య”, 16. “యోగ సంతాయన్” అనగా

"యోగజీత్". (పటం చూడండి)

సతపురుషుడు కబీర్ ప్రభువు పుత్రుడైన అచింతుడికి సత్యలోకం యందు మిగతా సృష్టిని రచించాల్సిన బాధ్యతను మరియు శక్తిని ప్రధానం చేసిరి. అచిన్తుడు శబ్దంతో అక్షర పురుషుడు (పరబ్రహ్మ) ని ఉత్పత్తి చేసి తనకు సహాయం చేయమని అంటాడు. అక్షర పురుషుడు స్నానం చేయడానికి మానసరోవరానికి వెళ్తాడు, అక్కడ ఆనందం వేసింది మరియు పడుకుంటాడు. చాలా సమయం వరకి బయటకు రాలేదు. అప్పుడు అచింతుడి ప్రార్థన మేరకు అక్షర పురుషుడిని నిద్ర నుండి మేల్కొపడానికి కవిర్దేవ్ (కబీర్ పరమేశ్వర్) అదే మానసరోవరం నుండి కొంత అమృత జలాన్ని తీసుకుని , ఒక గుడ్డుగా తయారుచేసి, అందులో ఒక ఆత్మని ప్రవేశింపజేసి, ఆ గుడ్డుని మానసరోవరంలోని నీటిలోకి వదులుతారు. ఆ గుడ్డు చేసే గడగడ శబ్దానికి అక్షర పురుషుడికి నిద్రా భంగం అవుతుంది. అతడు గుడ్డును క్రోధంతో చూడగానే అది రెండు ముక్కలై అందులోంచి జ్యోతినిరంజన్ (క్షర పురుషుడు) బయట పడతాడు. ఇతడే మునుముందు 'కాల్' అని పిల్వబడ్డాడు. ఇతని వాస్తవిక నామం " కైల్ ". అప్పుడు సతపురుషుడు (కబీర్‌దేవ్) ఆకాశవాణి చేసి ఇద్దరిని నీటినుండి బయటకు వచ్చి అచింతుడి ద్వీపంలో ఉండమంటారు. ఆజ్ఞను శిరసావహించి అక్షర పురుషుడు మరియు క్షర పురుషులిద్దరు అచింత ద్వీపమందు ఉండసాగిరి. (పిల్లల తప్పులు వారికే కనిపించాయి,ఎమనంటే పిల్లలకి తరువాత ప్రభు అవ్వాలి అను తపన కలుగకూడదు, ఎందుకంటే సమర్థుడు లేకుండా కార్యం సఫలం అవదు) తరువాత పూర్ణ ధని కవిర్దేవ్‌గారే రచన అంతయు స్వయంగా చేసిరి. తన శబ్ద శక్తితో ఒక రాజేశ్వరి (రాష్ట్రి) శక్తిని ఉత్పత్తి చేసి, దానిద్వారా అన్ని బ్రహ్మాండాలని స్థాపించారు. ఈ శక్తినే పరాశక్తి పరానందని అని కూడ అంటారు. పూర్ణ బ్రహ్మ అన్ని ఆత్మలని తన లోపలి నుండి, తన వచన శక్తితో, తనలాంటి మానవ శరీర సదృశంగా ఉత్పత్తి చేసిరి. ప్రత్యేక్ హంస ఆత్మా యొక్క శరీరాన్ని పరమాత్ముడిలాగే రచించారు దాని తేజం **16** (పదహారు) సూర్యులలాగా మానవ సదృష్యమై ఉంది. కానీ పరమేశ్వరుడి శరీరం యొక్క ఒక రోమకూపం యొక్క ప్రకాశం కోట్లకొలది సూర్యులకంటే అధికంగా ఉంటుంది. చాలా కాలం తరువాత క్షర పురుషుడికి ఆలోచన వచ్చింది మేము ముగ్గురం (అచింత్ – అక్షర పురుష్– క్షర పురుష్) ఒకే ద్వీపంలో ఉంటున్నాం. మిగిలిన వారంతా ఒక్కొక్క ద్వీపంలో ఒక్కొక్కరిగా ఉంటున్నారు. నేను కూడ సాధన చేసి వేరొక ద్వీపాన్ని పొందుతాను. ఇలా ఆలోచించి ఒక కాలిపై నిలబడి **70** యుగాల వరకి తపస్సు చేస్తాడు.

## ఆత్మలు కాల్ వలలోకి ఏలా చిక్కాయి ?

విశేషం:– ఎప్పుడైతే బ్రహ్మ (జ్యోతి నిరంజన్) తపస్సు చేస్తుండినాడో అప్పుడు మనం అన్ని ఆత్మలము, ఎవైతే నేడు జ్యోతి నిరంజన్ యొక్క ఇరవైఒక్క బ్రహ్మాండాలలో ఉంటున్నాయో, అవన్ని అతని సాధనపై ఆసక్తులైనాయి మరియు అంతరాత్మాతో అతడిని కోరుకొన సాగినవి. తమ సుఖదాయి ప్రభు సత్యపురుషుడికి విముఖులైరి. అందువలన పవిత్రతా అను పదవి నుండి పడిపోయిరి. పూర్ణ ప్రభు పదే పదే హెచ్చరిస్తున్నా కూడ మన ఆసక్తి క్షర పురుషుడి నుండి మరల లేదు. (ఈ ప్రభావమే నేటికి కాల్ లోకంలో విరాజిల్లుతున్నది. యువకులు హీరో, హీరోయిన్స్ అందంపై మరియు వారు డబ్బుల కోసం చేసే నటనపై ఆసక్తి పెంచుకుంటారు. వద్దన్నా వినరు. ఒకవేళ హీరో కానీ హీరోయిన కానీ దగ్గరి నగరంలోకి వస్తున్నారంటే వాళ్లని చూడటానికి ఆ యువకులు వరుస కడుతారు. ' తీసుకోవడం ఒకటి ఐతే, ఇవ్వడం రెండు' అన్నట్లు తమ కడుపుకోసం హీరో సంపాదించుకుంటే, యువకులు మోసగింపబడుతున్నారు. తల్లి తండ్రులు ఏమియు, ఎంతయు చెప్పిన పిల్లలు వినరు.

ఎదో ఒక సమయంలో దొంగతనంగానైన సినిమాకి పోతునే ఉంటారు).

పూర్ణ బ్రహ్మ కవిర్దేవ్ (కబీర్ పరమేశ్వర్) క్షరపురుడితో ఏమి కావాలో కోరుకోమని అంటారు. అతను అంటాడు, తండ్రి ఈ ద్వీపం నాకు చాలా చిన్నదిగా ఉంది, నాకు వేరొక ద్వీపాన్ని ప్రసాదించు కృప చేయండి. హక్కా కబీర్ (సత కబీర్) అతడికి 21 బ్రహ్మాండాలని ప్రసాదిస్తారు. కొంత సమయం పిదప జ్యోతినిరంజన్‌కి ఆలోచన వచ్చింది వీటిలోను కొంత రచన చేయాలి అని. వట్టి బ్రహ్మాండాలు (ప్లాట్) ఎమి పనికి? ఇలా ఆలోచించి 70 యుగాలు తపస్సు చేసి పరమాత్మా కవిర్దేవ (కబీర్ ప్రభు) నుండి రచనా సామగ్రిని యాచించిరి. సతపురుష్ అతడికి మూడు గుణాలు మరియు ఐదు తత్వంలు ప్రసాదించిరి, వాటితో బ్రహ్మ (జ్యోతినిరంజన్) తన బ్రహాండాలలో కొంత రచన చేసిరి. మరల ఆలోచన చేసిరి ఏమనంటే వీటిలో జీవులు కూడ ఉండాలి, ఒంటరిగా ఉండాలనిపించడం లేదు. ఈ ఆలోచన చేసి 64 యుగాల వరకి మరల తపస్సు చేసిరి. కబీర్ పరమాత్మా అడగగా నాకు కొన్ని ఆత్మలు కావాలి, ఒంటరిగా నేను ఉండలేకపోతున్నాను అని అంటాడు. అప్పుడు సతపురుష్ కవిరగ్ని (కబీర్ పరమేశ్వర్) అన్నారు బ్రహ్మ నీ తపస్సుకి ప్రతిఫలంగా నీకు ఇంకొన్ని బ్రహాండాలని ఇవ్వగలను, కానీ నా ఆత్మలని ఏలాంటి జప-తప సాధనలకి ఫల రూపంగా ఇవ్వలేను. అవును, ఒకవేళ ఏవరైన స్వేచ్ఛతో నీతో పాటు వస్తానంటే ఆ ఆత్మలు వెళ్లొచ్చు. యువ కబీర్ (సమర్థ కబీర్) వచనములు విని జ్యోతినిరంజన్ మన దగ్గరికి పస్తాడు. మనమంత హంస ఆత్మలము మొదటినుండి అతడిపై ఆసక్తులై ఉంటిమి. మనం అతడికి నాలుగు వైపుల చేరి నిలబడితిమి. జ్యోతినిరంజన్ అంటాడు– నేను త్రండి నుండి వేరే 21 బ్రహ్మాండాలని పొందితిని. అక్కడ వివిధ రకాలైన రమణీయ, మనోహరమైన స్థలాలు తయారు చేసితిని. మీరు నాతో పాటు వస్తారా? మనం అన్ని ఆత్మలము ఏవైతే నేడు 21 బ్రహాండాలలో పీడింపబడుతున్నవి, అనినాము మేము సిద్దంగా ఉన్నాము ఒకవేళ త్రండిగారు అజ్ఞని ఇస్తే. అప్పుడు క్షర పురుషుడు పూర్ణ బ్రహ్మ మహాన్ కవిర్ (సమర్థ కబీర్ ప్రభు) దగ్గరికి వెళ్తాడు మరియు జరిగింది చెబుతాడు. అప్పుడు కవిరగ్ని (కబీర్ పరమేశ్వర్) అంటారు నా ఎదుట స్వీకృతి ఇచ్చువాళ్లకి అజ్ఞని ఇస్తాను. క్షర పురుష్ మరియు పరమ అక్షర పురుష్ (కవిరమితౌజా) ఇద్దరును హంస ఆత్మలమైన మన దగ్గరికి వచ్చిరి. సత్ కవిర్దేవ్ అన్నారు ఏ హంస ఆత్మ బ్రహ్మతో పాటు వెళ్లాలి అనుకుంటుందో చేయ్యి పైకి లేపి తన స్వీకృతిని ఇవ్వోచ్చు అని. తమ తండ్రి ఎదుట ఎవరికి ధైర్యం చాలలేదు. ఎవరు కూడా స్వీకృతిని ఇవ్వలేదు. చాలా సమయం వరకు నిశబ్దం ఆవహించింది. అటు తరువాత ఒక హంస ఆత్మ సాహసం చేసింది మరియు అంది తండ్రి నేను వెళ్లాలి అనుకుంటున్నాను అని. ఇక ఆ ఆత్మను చూసి (ఎవైతే నేడు 21బ్రహాండాలలో చిక్కి ఉన్నాయి) హంసాత్మలన్నియు స్వీకృతిని ఇచ్చినవి. పరమేశ్వర్ కబీరజీ జ్యోతినిరంజన్‌తో అనినారు నీవు నీ స్థానానికి వెళ్లిపో. ఎవరైతే నీతో పాటు రావడానికి స్వీకృతిని ఇచ్చినాయో నేను ఆ సర్వ హంస ఆత్మలని నీ దగ్గరికి పంపిస్తాను. జ్యోతినిరంజన్ తన 21 బ్రహ్మాండాలలోకి వెళ్లిపోతాడు. ఆ సమయం వరకు ఈ 21 బ్రహ్మాండాలు సతలోకంలోనే ఉండినవి.

అటు తరువాత పూర్ణబ్రహ్మ సర్వ ప్రథమంగా స్వీకృతినిచ్చు హంసకి అమ్మాయి రూపం ఇచ్చిరి కానీ స్త్రీ ఇంద్రి (యోని) రచించలేదు మరియు అన్ని ఆత్మలని (ఏవైతే సమ్మతినిచ్చాయో) ఆ అమ్మాయి శరీరంలో ప్రవేశింపజేసిరి. ఆమె పేరు అష్టా (అది మాయ/ ప్రకృతి దేవి/ దుర్గా) అయింది. సత్యపురుష్ ఆమెతో అంటారు కుమారి! నేను నీకు శబ్ద శక్తిని ప్రసాదించాను. ఎన్ని జీవులని బ్రహ్మ ఉత్పత్తి చేయమంటే అన్ని నీవు ఉత్పత్తి చేయ్. పూర్ణ బ్రహ్మ కవిర్దేవ్ (కబీర్ సాహెబ్) తన పుత్రుడు సహజదాస్ ద్వారా ప్రకృతిని క్షర పురుషుడి వద్దకి పంపిచిరి. సహజదాస్‌జీ జ్యోతినిరంజన్‌తో అంటారు తండ్రిగారు

ఈ సోదరి శరీరంలోకి ఆ అన్ని ఆత్మలని (ఎవైతే సమ్మతిని ఇచ్చినాయో) ప్రవేశింపచేసినారు మరియు ఈమెకి వచన శక్తిని ప్రసాదించినారు, మీరు ఎన్ని జీవులని కోరుకుంటే ప్రకృతి తన శబ్దంతో ఉత్పత్తి చేయగలదు. ఇది చెప్పి సహజదాస్ తిరిగి తన ద్వీపానికి వచ్చేస్తాడు.

యువ అగుట వలన అమ్మాయి రంగు రూపు నిగనిగలాడుతుండింది. బ్రహ్మ లోపల విషయ-వాసనలు ఉత్పన్నం అయినాయి మరియు ప్రకృతి దేవితో అమర్యాదగా ప్రవర్తించడం ప్రారంభిస్తాడు. అప్పుడు దుర్గ అంటుంది జ్యోతినిరంజన్ నా వద్ద తండ్రిగారి ద్వారా ప్రసాదిత శబ్ద శక్తి ఉంది. మీరు ఎన్ని జీవులు అంటే అన్నింటిని నేను వచనంతో ఉత్పత్తి చేయగలను. మీరు మైథున పరంపరని ప్రారంభించకండి. మీరు కూడ ఆ తండ్రి యొక్క శబ్దంతో గుడ్డునుండి ఉత్పన్నం అయినారు మరియు నేను కూడ ఆ పరమపితా యొక్క వచనంతో పిదప ఉత్పన్నం అయితిని. అనగా మీరు నా పెద్ద అన్నయ్య అవుతారు, అన్నా-చెల్లెలి ఈ కలయిక మహాపాపంకు కారణం అవుతుంది. కానీ జ్యోతినిరంజన్ ప్రకృతిదేవి యొక్క ఒక ప్రార్థన కూడ వినలేదు మరియు తన శబ్ద శక్తి ద్వారా గోళ్లతో స్త్రీ ఇంద్రి (యోని) ని ప్రకృతికి తగిలిస్తాడు మరియు అత్యాచారం చేయడానికి చూస్తాడు. ఆ సమయంలోనే దుర్గా తన పరువుని రక్షించుకోవడానికి వేరే మార్గం లేక సూక్ష్మ రూపం ధరించి జ్యోతినిరంజన్ యొక్క తెరిచిన ముఖం ద్వారా కడుపులోకి ప్రవేశించి పూర్ణబ్రహ్మ కవిర్‌దేవ్‌తో తన రక్షణకోసం యాచిస్తుంది. ఆ సమయంలోనే కవిర్దేవ్ (కవిర్ దేవ్) తన పుత్రుడు యోగ సంతాయన్ అనగా యోగజీత్ యొక్క రూపాన్ని ధరించి అక్కడ ప్రకటితులైరి. కన్యని బ్రహ్మ ఉదరం నుండి బయటకు తీసిరి మరియు అనిరి జ్యోతినిరంజన్! నేటి నుండి నీ పేరు 'కాల్' అవుతుంది. నీ జన్మ-మృత్యువు అవుతుంటాయి. ఇందువలనే నీ నామం క్షర పురుషుడౌతుంది మరియు ఒక లక్ష మానవ శరీర ధారి ప్రాణులని ప్రతిదినం తినాలి మరియు లక్ష పావు ఉత్పత్తి చేస్తూ ఉండాలి. మీ ఇద్దరిని 21 బ్రహ్మాండాల సహితంగా బహిష్కరిస్తున్నాను. ఇలా అనగానే ఇరవైఒక్క బ్రహ్మాండాలు విమానంలాగా కదిలిపోయాయి. సహజదాస్ ద్వీపానికి దగ్గరగా వెళ్తు సతలోకంనుండి పదహారు సంఖ కోస్ (ఒక కోస్ అంటే సుమారు 3 కి.మీ.) ల దూరంలో వచ్చి ఆగిపోయాయి.

విశేష్ వివరణ- ఇప్పటి వరకి ముగ్గురు శక్తుల వివరణ వచ్చింది.

1. పూర్ణ బ్రహ్మ. వీరికి గల మిగతా నామములు సతపురుషుడు, అకాల పురుషుడు, శబ్దస్వరూపి రాముడు, పరమ అక్షర బ్రహ్మ/పురుషుడు. ఈ పూర్ణబ్రహ్మ అసంఖ్య/ అనంత బ్రహ్మాండాలకి ప్రభువు మరియు వాస్తవంలో నాశనం లేనివారు అనగా అవినాశి.

2. పరబ్రహ్మ. వీరిని అక్షర పురుషుడు అని కూడ అంటారు. వాస్తవంగా వీరు అవినాశి కాదు అనగా నాశనం కలవారు. ఈయన ఏడు సంఖ బ్రహ్మాండాలకి స్వామి.

3. బ్రహ్మ. వీరికి జ్యోతినిరంజన్, కాల్, కైల్, క్షర పురుషుడు మరియు ధర్మరాయ్ వంటి పేర్లు కలవు. ఈయన 21 బ్రహ్మాండాలకి స్వామి. మందుగా ఈ బ్రహ్మ యొక్క ఒక బ్రహ్మాండం యొక్క సృష్టి ఎలా ఉంటుందో తెలుసుకుందాం. మనకి మరో మూడు పేర్లు పరిచయం అవుతాయి - బ్రహ్మా, విష్ణు మరియు శివుడు.

**బ్రహ్మ మరియు బ్రహ్మా మధ్య భేదం:-** ఒక బ్రహ్మాండంలోని అన్నింటికంటే పైన గల స్థానంలో బ్రహ్మ (క్షర పురుషుడు) స్వయంగా మూడు రహస్య స్థానాలని రచించి బ్రహ్మా, విష్ణు మరియు శివ రూపంలో ఉంటాడు మరియు తన భార్య ప్రకృతి (దుర్గా) యొక్క సహయోగంతో ముగ్గురు పుత్రులని ఉత్పత్తి చేస్తాడు. వారి పేర్లు కూడ బ్రహ్మా, విష్ణు మరియు శివ అనే పెడతాడు. బ్రహ్మ యొక్క కుమారుడైన బ్రహ్మా (చతుర్ముఖి) ఒక బ్రహ్మాండంలోని కేవలం మూడు లోకాలలోని (పృథ్విలోకం,

స్వర్గలోకం మరియు పాతాలలోకం) ఒక్క రజోగుణ విభాగం యొక్క మంత్రి (స్వామి). ఈయన్ని త్రిలోకియ బ్రహ్మ అని అంటారు మరియు బ్రహ్మ ఎవరైతే బ్రహ్మలోకంలో బ్రహ్మ రూపంలో ఉంటారో ఆయన్ని మహాబ్రహ్మ మరియు బ్రహ్మలోకియ బ్రహ్మ అని అంటారు. ఈ బ్రహ్మ (కాల్) ని సదాశివ్, మహాశివ్, మహావిష్ణు అని కూడ అంటారు.

శ్రీ విష్ణు పురాణంలో ప్రమాణము :- చతుర్థ అంశ అధ్యాయం 1 పేజి 230-231లో శ్రీ బ్రహ్మగారు అనినారు:- ఏ అజన్మ, సర్వమయ విధాతా పరమేశ్వరుడి యొక్క ఆది, మధ్యమం, అంతం, స్వరూపం, స్వభావం, మరియు సారం మేము తెలుసుకొనలేము. (శ్లోకం 83)

ఏవరైతే నా రూపాన్ని ధరించి సంసారంని రచిస్తాడు, స్థితి సమయంలో ఏ పురుష్ రూపం ఉందో మరియు ఏవరైతే రుద్ర రూపంలో విశ్వంను గ్రహించి వేస్తాడు, అనంత రూపంతో సంపూర్ణ జగత్తుని ధారణ (పాలన) చేస్తాడు. (శ్లోకం 86).

## "శ్రీ బ్రహ్మ, విష్ణు మరియు శివుల జననం"

21 బ్రహ్మండాలు సతలోకంనుండి దూరం అయినాకా, కాల్ ప్రకృతితో అంటాడు ఇక నన్ను ఎవరు ఎమి చేయగలరు? నాకు ఇష్టం వచ్చినట్టు ప్రవర్తిస్తాను. ప్రకృతి మరల ప్రార్థిస్తుంది కొంచం సిగ్గు పడండి అని. మొదట మీరు నాకు అన్నయ్య అవుతారు, ఎందుకంటే ఆ పూర్ణ పరమాత్మ (కవిర్దేవ్) వచన శక్తితో మీది (బ్రహ్మ) ఉత్పత్తి గుడ్డు నుండి జరిగింది మరియు తరువాత నా ఉత్పత్తి ఆ పరమేశ్వరుడి వచనంతోనే అయింది. రెండవది నేను మీ కడుపు నుండి బయటకు వచ్చితిని, అనగా నేను మీకు కుతూరుని అయ్యాను మరియు మీరు నాకు తండ్రి అయ్యారు. ఈ పవిత్ర సంబంధాలని తెంచడం అనేది మహాపాపం అవుతుంది. నా వద్ద తండ్రి ద్వారా ప్రసాదిత శబ్ద శక్తి ఉంది. ఎన్ని ప్రాణులు మీరు అంటారో అన్నింటని ఉత్పత్తి చేస్తాను. జ్యోతినిరంజన్ దుర్గాదేవి యొక్క ఒక్క మాటని కూడ వినలేదు మరియు అనినాడు నాకు ఏ శిక్ష పదాలో పడింది, నన్ను సతలోకంనుండి బహిష్కరించారు. ఇక మనస్సుకి నచ్చినట్లు చేస్తాను. ఇది చెప్పి కాల్ పురుష్ (క్షర పురుష్) ప్రకృతితో పాటు బలవంతంగా వివాహం చేసుకుంటాడు మరియు ముగ్గురు కుమారుల (రజోగుణ యుక్త-బ్రహ్మగారు, సతగుణ యుక్త- విష్ణువుగారు మరియు తమోగుణ యుక్త- శివ శంకరగారు) ఉత్పత్తి చేసినాడు. యుక్త వయస్సు వచ్చేంతవరకు ముగ్గురిని దుర్గాదేవి ద్వారా అచేతనంగా ఉంచుతాడు, తరువాత యువకులు అయినాకా శ్రీ బ్రహ్మగారిని కమలం పువ్వుపై, శ్రీ విష్ణువుని ఆదిశేషుడిపై మరియు శ్రీ శివుడిని కైలాస పర్వతంపై సచేతనంగా చేసి, ఒకరినొకరు కలిసేలా చేస్తాడు. అటు తరువాత ప్రకృతి ద్వారా ఈ ముగ్గురి వివాహములు చేయిస్తాడు మరియు ఒక బ్రహ్మండంలోని మూడు లోకాలలోని (స్వర్గలోకం, పృథ్విలోకం మరియు పాతాళలోకం) ఒక్కొక్క విభాగం యొక్క మంత్రిగా (ప్రభు) నియమిస్తాడు. ఎలాఅంటే, శ్రీ బ్రహ్మగారికి రజోగుణ విభాగం, శ్రీ విష్ణగారిని సతగుణ విభాగం మరియు శ్రీ శివశంకరగారికి తమోగుణ విభాగం మరియు స్వయం రహస్య (మహాబ్రహ్మ -మహావిష్ణు -మహాశివ) రూపంలో ముఖ్యమంత్రి పదవిని నిర్వర్తిస్తాడు. ఒక బ్రహ్మండంలో ఒక బ్రహ్మలోకాన్ని రచించిరి. అందులోనే మూడు రహస్య స్థానంలు ఏర్పర్చిరి. ఒకటి రజోగుణ ప్రధాన స్థానం ఉంది అక్కడ ఈ బ్రహ్మ (కాల్) స్వయంగా మహాబ్రహ్మ (ముఖ్యమంత్రి) రూపంలో ఉంటాడు మరియు తన భార్య దుర్గని మహాసావిత్రి రూపంలో ఉంచుతాడు. ఈ ఇద్దరి సంయోగంతో ఏ పుత్రుడైతే ఈ స్థానంపై ఉత్పత్తి అవుతాడో అతడు స్వత: రజోగుణి అవుతాడు. రెండవ స్థానం సతగుణ ప్రధానమైనది. అక్కడ ఈ క్షర పురుషుడు స్వయం మహావిష్ణు రూపంను

ధరించి ఉంటాడు మరియు తన భార్య దుర్గను మహాలక్ష్మి రూపంలో ఉంచి ఏ పుత్రుడినైతే ఉత్పన్నం చేస్తాడో అతడి పేరు విష్ణు పెడతాడు, ఆ బాలుడు సతగుణ యుక్తుడుగా ఉంటాడు. మూడవది ఈ కాల్ అక్కడనే ఒక తమోగుణ ప్రధాన క్షేత్రంను తయారుచేసినాడు. అందులో స్వయంగా సదాశివ రూపాన్ని ధరించి. తన భార్య దుర్గాదేవిని మహాపార్వతి రూపంలో ఉంచుతాడు. వీరిద్దరి భార్య-భర్తల వ్యవహారంతో కలిగే పుత్రుడికి శివ అని పేరు పెడతారు మరియు అతడిని తమోగుణ యుక్తుడిగా చేసేస్తారు. (ప్రమాణం కోసం చూడండి పవిత్ర శ్రీ శివ మహాపురాణం, విధ్యవేశ్వర్ సంహిత పేజి **24-26** పై బ్రహ్మ, విష్ణు, రుద్ర మరియు మహేశ్వర్ కంటే అన్య సదాశివుడు ఉన్నారు మరియు రుద్ర సంహిత అధ్యాయ **6** మరియు **7,9** పేజి నం. **100**నుండి, **105** మరయు **110** పై అనువాద కర్త శ్రీ హనుమాన్ ప్రసాద్ పోద్దార్, గీతాప్రెస్ గోరఖపూర్ నుండి ప్రచురిత మరియు పవిత్ర శ్రీమద్ దేవిమహాపురాణం మూడవ స్కందం పేజి నం. **114** నుండి **123** వరకు,గీతాప్రెస్ గోరఖపూర్ నుండి ప్రచురిత, అనువాద కర్త శ్రీ హనుమాన్ ప్రసాద్ పోద్దార్ చిమన్ లాల్ గోస్వామి). తరువాత వీరినే మోసంలో ఉంచి తన ఆహారం కోసం జీవుల ఉత్పత్తి శ్రీ బ్రహ్మగారి ద్వారా మరియు స్థితి (ఒకరి యెడల ఒకరికి మోహ మమతలో ఉంచి కాల్ వలలో ఉంచడం) శ్రీ విష్ణుగారి ద్వారా మరియు సంహారం (ఎందుకంటే కాల్ పురుషుడికి శాపం వలన ఒక లక్ష మానవ శరీర ధారి ప్రాణుల సూక్ష్మ శరీరాలనుండి మురికిని తీసుకుని తినాల్సి ఉంటుంది. దానికోసం **21** బ్రహ్మాండంలో ఒక తప్తశిలా ఉంది అది స్వత: వేడిగా ఉంటుంది, దానిపై సూక్ష్మ శరీరాన్ని వేడి చేసి మురికిని పిండుకుని తింటాడు. జీవులు చనిపోవు కానీ కష్టం సహించరాని విధంగా ఉంటుంది.తరువాత ప్రాణులకి కర్మ ఆధారంపై మిగతా శరీరాలని ప్రసాదిస్తాడు) శ్రీ శివుడు ద్వారా చేయిస్తాడు. ఏలాఅంటే ఒక భవనంలో మూడు గదులు కలవు అనుకుందాం. ఒక గదిలో అశ్లీల చిత్రములు కలవు. ఆ గదిలోకి వెళ్లగానే మనసులో అలాంటి మలిన ఆలోచనలు ఉత్పన్నం అవుతాయి.రెండవ గదిలో సాధు-సంత్‌ల, భక్తుల చిత్రములు తగిలించి ఉంటే మనసులోను మంచి విచారంలు, ప్రభు చింతన ఉంటుంది. మూడవ గదిలో దేశ భక్తుల మరియు అమరుల చిత్రములు ఉంటే మనసులో అలాంటి ఉద్వేదిత విచారములు ఉత్పన్నం అవుతాయి. సరిగ్గా ఈ విధంగానే బ్రహ్మ (కాల్) తన అవసరత-ఆవశ్యకతతో పైన తెల్పిన మూడు గుణ ప్రధాన స్థానముల రచనా చేసియున్నారు.

## "మూడు గుణాలు ఏమిటి? ప్రమాణ సహితంగా"

"మూడు గుణాలలో రజగుణం బ్రహ్మజీ, సతగుణం విష్ణుజీ, తమగుణం శివుడు. ముగ్గురును బ్రహ్మ (కాల్) మరియు ప్రకృతి (దుర్గా) ద్వారా ఉత్పన్నులైరి మరియు ముగ్గురును నాశనం కలవారు". అనగా త్రిమూర్తులకీ కూడ జననం-మరణం కలదు.

ప్రమాణం:- గీతా ప్రెస్ గోరఖ్‌పూర్ నుండి ప్రచురిత శ్రీ శివమహాపురాణం ,సంపాదకులు శ్రీ హనుమాన్ ప్రసాద్ పోద్దార్ పేజి సం.**24** నుండి **26**, విధ్యవేశ్వర్ సంహిత మరియు పేజి **110** అధ్యాయం **9**, రుద్ర సంహిత" ఈ విధంగా బ్రహ్మ-విష్ణు మరియు శివ ముగ్గురు దేవతలలో గుణంలు కలవు, కానీ శివ (బ్రహ్మ-కాల్) ని గుణాతీతుడు అని అనినారు.

రెండవ ప్రమాణం:- గీతా ప్రెస్ గోరఖ్‌పూర్ నుండి ప్రచురిత శ్రీమద్ దేవిభాగవత్ పురాణం , శ్రీ హనుమాన్ ప్రసాద్ పోద్దార్ చిమన్ లాల్ గోస్వామి, మూడవ స్కందం, అధ్యాయం**5** పేజి **123**:- భగవాన్ విష్ణు దుర్గాదేవిని స్తుతిస్తారు ఇలా:- నేను (విష్ణు) , బ్రహ్మ మరియు శంకర్ మీ కృపతోనే విధ్యామానులై ఉంటిమి. మా ఆవిర్భావం (జన్మ) మరియు తిరొభావం (మృత్యువు) అవుతుంది. మేము నిత్యులము (అవినాశి) కాము. నీవే నిత్యం, జగత్‌జననివి, ప్రకృతి మరియు

సనాతన దేవివి.

భగవాన్ శంకర్ అంటారు:-భగవాన్ బ్రహ్మ మరియు భగవాన్ విష్ణు మీ నుండి ఉత్పన్నం అయినపుడు వాళ్ల పిదప ఉత్పన్నమగు నేను తమోగుణ లీల చేయు శంకరుడను నీ సంతానం కానా? అనగా నన్ను కూడ ఉత్పన్నం చేయువారు మీరే. ఈ సంసారం యొక్క సృష్టి-స్థితి-సంహారంలో నీ గుణములు ఎల్లవేళ ఉంటాయి. ఈ మూడు గుణాలతో జన్మించిన మేము, బ్రహ్మ-విష్ణు-శంకరుడు నియమానుసారంగా కార్యముచేయట యందు తత్పరులై ఉంటాము.

పై వివరణ కేవలం హిందిలోకి అనువదించబడిన శ్రీదేవి మహాపురణంలోనిది, అందులో కొన్ని విషయాలు దాచడం జరిగింది. ఇందువలన ఈ ప్రమాణమే చూడండి శ్రీ మద్‌దేవిభాగవత్ మహాపురాణం సభాషటికం సమహాత్యం, ఖేమరాజ్ శ్రీ కృష్ణదాస్ ప్రకాశన్ ముంబయి, ఇందులో సంస్కృత సహితంగా హిందిలో అనువాదం చేయబడింది. మూడవ స్కందం అ. 4. పేజి 10, శ్లోకం 42 :-

బ్రహ్మ-అహమ్ ఈశ్వర: పిలతే ప్రభావాత్సర్వే వయం జని యూతా న యదా తు నిత్యా:, కే అన్యే సురా: శతమఖ్ ప్రముఖా: చ నిత్యా నిత్యా త్వమేవ జనని ప్రకృతి: పురాణా ।

**అనువాదం:-** హే మాతా! బ్రహ్మ, నేను మరియు శివ నీ ప్రభావంచే జన్మితులము, నిత్యులముకాము అనగా మేము వినాశులము(నాశనం కలవారము), ఇక మిగతా ఇంద్రాది దేవతలు ఎటుల నిత్యులు అవగలరు. నీవే అవినాశివి, ప్రకృతి మరియు సనాతన దేవివి. (42)

**పేజి 11-12, అధ్యాయం 5, శ్లోకం 8 :-**

యది దయార్ధమనా న సదాం2బికే కథమహం విహిత: చ తమోగుణ: కమలజశ్చ రజోగుణసంభవ: సూవిహిత: కిమూ సత్యగుణో హరి:।

**అనువాదం:-** భగవాన్ శంకర్ ఇలా అంటారు:- హే మాతా! మాపై నీవు దయాయుక్తురాలువైతే నన్ను తమోగుణుడిగా ఎందుకు చేశావు? కమలం నుండి ఉత్పన్నమైన బ్రహ్మని రజోగుణుడిగా ఎందుకు చేశావు?మరియు విష్ణువుని సతగుణుడిగా ఎందుకు చేశావు? అనగా జీవుల జన్మ-మృత్యువు రూపి చెడు కార్యములయందు మముల్ని ఎందుకు నియమించావు?

**శ్లోకం 12 :-**

రమయసే స్వపతిం పురుషం సదా తవ గతిం న హి విహ్ విద్మ శివే (12)

**అనువాదం:-** తన పతి అనగా కాల్ భగవానుడితో ఎల్లప్పుడూ భోగ విలాసం చేస్తూంటావు. మీ గతి ఎవరికి తెలియదు.

<u>ఫలితం:- పై</u> వచనంల నుండి ప్రమాణికరించబడింది ఏమిటంటే రజోగుణం-బ్రహ్మ, సతగుణం-విష్ణు మరియు తమోగుణం-శివుడు అని. ఈ ముగ్గురు నాశనం కలవారు. దుర్గా యొక్క భర్త బ్రహ్మ (కాల్).ఇతడు ఆమెతో భోగ విలాసం చేస్తాడు.

## "బ్రహ్మ(కాల్)అవ్యక్తంగా ఉండు ప్రతిజ్ఞ"

**(సూక్ష్మవేదం నుండి శేష సృష్టి రచనా........)**

ముగ్గురు కుమారుల జననం తరువాత బ్రహ్మ తన పత్నియగు దూర్గా (ప్రకృతి) తో అంటాడు నేను ప్రతిజ్ఞ చేస్తున్నాను. నేను భవిష్యత్తులో ఎవరికి తన వాస్తవిక రూపంలో దర్శనం ఇవ్వను. అందువలన నేను అవ్యక్తుడిగా అనగా వ్యక్తంకానివాడుగా భావింపబడుతాను. నీవు నా భేదాన్ని ఎవరికి ఇవ్వద్దు. నేను రహస్యంగా ఉంటాను. దుర్గాదేవి అడుగుతుంది మీరు మీ యొక్క పుత్రులకి

కూడ దర్శనం ఇవ్వరా? బ్రహ్మా అంటాడు నేను నా పుత్రులకి మరియు అన్యులకి ఏలాంటి సాధన వలన దర్శనం ఇవ్వను, ఇది నా శాశ్వత నియమం. దుర్గా అంటుంది ఇదైతే అంత ఉత్తమ నియమం కాదు మీరు మీ సంతానం నుండి కూడ దాగి ఉంటారా? అప్పుడు కాల్ అంటాడు దుర్గా ఇది నా వివశతా (విధి=బలహీనత). నాకు ఒక లక్ష మానవ శరీర ధారి ప్రాణులను తిను శాపం ఉంది. ఒకవేళ నా కుమారులకి (బ్రహ్మా, విష్ణు, మహేష్) ఈ విషయం తెలిస్తే ఉత్పత్తి, స్థితి మరియు సంహారం అను కార్యములు చేయరు. ఇందువలన ఈ నా అనుత్తమ నియమం ఎల్లప్పటికి ఉంటుంది. ఎప్పుడైతే వీళ్లు కొంత పెద్ద అవుతారో వీరిని అచేతులుగా చేయ్. నా విషయంలో ఏమియు చెప్పవద్దు, లేదంటే నేను నీకు కూడ దండన విధిస్తాను, దుర్గా ఈ భయంతో వాస్తవికతని చెప్పదు. ఇందువలననే గీతా అధ్యాయ **7** శ్లోకం **24**లో చెప్పబడినది ఈ బుద్ధిహీన జన సముదాయం నా అనుత్తమ నియమంతో అపరిచితులై ఉన్నారు,ఏమనంటే నేను ఎప్పటికిని ఎవరి ఎదుట ప్రకటితము కాను. నా యోగమాయ ద్వారా దాగి ఉంటాను. ఇందువలనే నన్ను అవ్యక్తుడుకానీ మనుష్య రూపంలో వచ్చిన అనగా కృష్ణుడిగా భావిస్తారు.

(అబుద్ధయ:) బుద్ధిహీన (మమ్) నా యొక్క (అనుత్తమమ్) అనుత్తమ(ఉత్తమం కానిది) అనగా వ్యర్థమైన (అవ్యయమ్) అవినాశి (పరమ్ భావమ్) విశేష భావను (అజానన్త:) తెలియనివారై (మామ్ అవ్యక్తమ్) అవ్యక్తం కానీ నన్ను (వ్యక్తిమ్) మనుష్య రూపంలో (ఆపన్నమ) వచ్చినట్లు (మన్యన్తే) భావిస్తారు అనగా నేను కృష్ణుడను కాను. (గీతా అధ్యాయం 7 శ్లోకం 24).

గీతా అ. **11** శ్లోకం **47** మరియు **48**లో చెప్పబడినది ఇది నా వాస్తవిక కాల్ రూపము. దీని దర్శనం అనగా బ్రహ్మ ప్రాప్తి వేదాలలో వర్ణిత విధానాల వలన, జపంతో, తపంతో మరియు ఎటువంటి కార్యములతో కాజాలదు.

ముగ్గురు పిల్లలు యువకులు అవగానే మాతా భవాని (ప్రకృతి, అష్టంగి) అంటుంది మీరు సాగర మథనం చేయండి. మొదటిసారి సాగర మన్తన్ చేస్తే (జ్యోతినిరంజన్ తన శ్వాస ద్వారా నాలుగు వేదాలని ఉత్పన్న చేసిరి.వాటిని రహస్య వాణి ద్వారా ఆజ్ఞాపించిరి సాగరంలో నివసించమని) నాలుగు వేదాలు బయటకు వస్తాయి.వాటిని బ్రహ్మా తీసుకుంటాడు. వస్తువులని తీసుకుని ముగ్గురు బాలురు తల్లి వద్దకి వస్తారు మాతా అంటుంది నాలుగు వేదాలని బ్రహ్మా తీసుకుని చదవాలి అని.

గమనిక:- వాస్తవంలో పూర్ణబ్రహ్మా (కబీర్ పరమేశ్వర్) బ్రహ్మాకి ఐదు వేదాలని ప్రసాదిస్తాడు. కానీ బ్రహ్మా నాలుగు వేదాలని మాత్రమే ప్రకటిస్తాడు. ఐదవ వేదాన్ని దాచిపెడుతాడు. ఆ వేదాన్ని పూర్ణ పరమాత్మా స్వయంగా ప్రకటితులై కవిర్గిర్భి: అనగా కబీర్‌వాణి ద్వారా లోకోక్తులు మరియు దోహాల మాధ్యమంతో తెలియజేశారు.

వర్ణన చేస్తారు. ఆ కబీర్‌దేవ్ బ్రహ్మ యొక్క ధామం మరియు పరబ్రహ్మ యొక్క ధామంకంటే భిన్నంగా ఏ పూర్ణ బ్రహ్మ (పరమ అక్షర పురుష్) యొక్క మూడవ ఋత(నిజ)ధామం (సతలోకం) ఉందో, అక్కడ మనుష్య ఆకారంలో విరాజితమై ఉన్నారు మరియు సతలోకం తరువాత నాలుగవది అనామిలోకం, అందులోను ఈ కబీర్‌దేవ (కబీర్ పరమేశ్వర్) అనామి పురుషుడు రూపంలో మనుష్య సదృశ ఆకారంలో విరాజితమై ఉన్నారు.

## "పవిత్ర శ్రీమద్ దేవి మహాపురాణంలో సృష్టి రచనా యొక్క ప్రమాణం"

"బ్రహ్మ, విష్ణు మరియు శివ యొక్క తల్లి-తండ్రి"

**(దుర్గా మరియు బ్రహ్మ సంయోగంతో బ్రహ్మ, విష్ణు మరియు శివ యొక్క జననం)**

పవిత్ర శ్రీ మద్‌దేవి మహాపురణం మూడవ స్కందం అధ్యాయం**1-3** (గీతాప్రెస్ గోరఖపుర్ ప్రచురిత, అనువాద కర్తా శ్రీ హనుమాన్ ప్రసాద్ పొద్దార్ మరియు చిమన్‌లాల్ గోస్వామి, పేజి సంఖ్య **114** నుండి).

పేజి సం. **114-118** వరకు వివరణ ఉంది. ఏమనంటే ఎంతో మంది ఆచార్యులు భవానిని సంపూర్ణ కోరికలని పూర్తి చేస్తుంది అని చెబుతారు. ఆమె ప్రకృతిగా పిలవబడుతుంది మరియు బ్రహ్మతో పాటు అభేదమైన సంబంధం ఉంది ఎలాఅంటే భార్యని అర్ధాంగి అని కూడ అంటారు అనగా దుర్గ బ్రహ్మ (కాల్) కి భార్య. ఒక బ్రహ్మాండం యొక్క సృష్టి రచన విషయంలో రాజా శ్రీ పరిక్షిత్ అడగడంతో శ్రీ వ్యాసుడు ఇలా చెప్పాడు- నేను ఈ ప్రశ్న శ్రీ నారదురుడిని అడిగితిని హే దేవర్షి! ఈ బ్రహ్మాండం రచన ఏలా జరిగింది? నా ప్రశ్నకి సమాధానంగా శ్రీ నారదుడు ఇలా చెప్పారు నేను నా తండ్రి శ్రీ బ్రహ్మని అడిగాను ఏమనంటే తండ్రి! ఈ బ్రహ్మాండం యొక్క రచన మీరు చేశారా? లేక శ్రీ విష్ణువు దీన్ని రచించారా?లేదా శ్రీ శివుడు రచించారా? సత్యం చెప్పవల్సిందిగా ప్రార్థిస్తున్నాను. అప్పుడు నా పూజ్య తండ్రి చెప్పారు కుమారు నారదా! నన్ను నేను కమలంపై ఉండగా చూసి ఉంటిని, నాకు తెలియలేదు ఈ అగాదమైన జలంలో నేను ఎక్కడినుండి ఉత్పత్తి అయ్యానో. ఒక వెయ్యి సంవత్సరాల వరకి పృథ్వి యొక్క అన్వేషణ చేసితిని, ఎక్కడ జలం యొక్క అంతము కనబడలేదు.తరువాత ఆకాశవాణి అయింది తపం చేయమని. ఒక వెయ్యి సంవత్సరాల వరకి తపస్సు చేసితిని. పిదప సృష్టి చేయమని ఆకాశవాణి అయింది. ఇంతలో మధు మరియు కైటభ అను రాక్షసులు వచ్చారు. వారి భయంతో కమలం యొక్క కాండం పట్టుకుని కిందకు దిగాను.అక్కడ భగవాన్ శ్రీ విష్ణువు శేషశయ్యపై అచేతనస్థితిలో ఉండెను, అందులోంచి ఒక స్త్రీ (పేతవత్ ప్రవిష్ట దుర్గా) వచ్చింది. ఆమె ఆకాశంలో ఆభరణాలు ధరించినట్టు కన్పించింది. అప్పుడు భగవాన్ శ్రీ విష్ణువు స్పృహలోకి వచ్చాడు.. అప్పుడు నేను విష్ణు ఇద్దరం ఉంటిమి. ఇంతలో భగవాన్ శంకురుడు కూడ వచ్చారు. దేవి మముల్ని విమానంలో కుర్చొబెట్టి బ్రహ్మలోకంలోకి తీసుకెళ్లింది. అక్కడ ఇంకో ఒక బ్రహ్మ, ఒక విష్ణు మరియు ఒక శివుడిని చూసితిమి. తరువాత ఒక దేవిని చూశాము, ఆమెను చూడగానే విష్ణువు వివేకంతో కింద తెలిపినట్లు వర్ణన చేశాడు (బ్రహ్మ/కాల్ భగవాన్ విష్ణువుకి చేతనని ప్రధానం చేస్తాడు, అతనికి తన బాల్యం గుర్తుకు వస్తుంది. అప్పుడు చిన్ననాటి కథ చెబుతాడు.)

పేజి **114-120**లో భగవాన్ విష్ణువు , శ్రీ బ్రహ్మ మరియు శ్రీ శివుడితో ఇలా అంటారు ఈమె మన ముగ్గురికి తల్లి. ఈమె జగత జనని, ప్రకృతిదేవి. నేను ఈ దేవిని చూసి ఉంటిని, ఎప్పుడైతే నేను చిన్న బాలుడిగా ఉన్నానో అప్పుడు, ఈమె నన్ను ఉయ్యాలలో పడుకొబెడుచుండెను.

మూడవ స్కందం పేజి **123**పై శ్రీ విష్ణు శ్రీ దుర్గాదేవిని స్తుతి చేస్తూ అంటారు- మీరు శుద్ధ

స్వరూపురాలు, ఈ సకల సంసారం మీ నుండే ఉద్భవించింది. నేను (విష్ణు) , బ్రహ్మా మరియు శంకర్ మేమంత మీ యొక్క కృపతోనే విద్యామానమై ఉన్నాం. మా ఆవిర్భావం (జననం) మరియు తిరోభావం (మరణం) అవుతుంటుంది. అనగా మేము ముగ్గురం నాశనం కలవారము. మీరు మాత్రమే నిత్యం (అవినాశి) , జగత్ జనని, ప్రకృతిదేవి అయి ఉన్నారు.

భగవాన్ శంకరుడు అంటాడు– దేవి ఒకవేళ మహాభాగం విష్ణువు మీ నుండే ప్రకటితం (ఉత్పన్నం) అయినారు అనగా దీని తరువాత ఉత్పన్నం అయిన బ్రహ్మా కూడ మీ బాలుడు అయినాడు. మరి ఇక తమోగుణి లీలాచేయు శంకరుడు మీ సంతానమే (కదా) అవుతాను. అనగా నన్ను కూడ ఉత్పన్నం చేసినవారు మీరే.

విచారం చేయండి:– పై వివరణ వలన సిద్ధించబడినది ఏమిటంటే శ్రీ బ్రహ్మాగారు, శ్రీ విష్ణువుగారు మరియు శ్రీ శివగారు నాశనం కలవారు. మృత్యుంజయులు మరియు సర్వేశ్వరులు కారు మరియు దుర్గా (ప్రకృతి) యొక్క పుత్రులు మరియు బ్రహ్మ (కాల్) వీరికి తండ్రి.

మూడవ స్కందం పేజి **125**పై బ్రహ్మా తల్లితో హే మాతా! వేదాలలో ఏ బ్రహ్మా గురించి చెప్పబడిందో అది మీరెనా? లేక వేరే ప్రభువు ఉన్నారా? దీనికి సమాధానంగా దుర్గామాతా అంటున్నది–నేను మరియు బ్రహ్మా ఒక్కరమే. తరువాత ఇదే స్కందం పేజి **129** పై చెప్పబడింది ఏమిటంటే ఇప్పుడు నా కార్యాన్ని సిద్ధంపజేయదానికి విమానంపై కుర్చొని మీరు వెంటనే వెళ్లండి.ఎద్దైన కఠిన కార్యం ఎదురైనపుడు మీరు నన్ను గుర్తుతెచ్చుకోండి, అప్పుడు నేను మీ ముందుకి వస్తాను. దేవతలారా నా (దుర్గాదేవి యొక్క) మరియు బ్రహ్మా యొక్క ధ్యానం నిరంతరం చేస్తుండాలి. మా ఇద్దరిని స్మరిస్తూ ఉన్నచో మీ కార్య సిద్దం కాకుండుటలో కించిత్ సందేహం లేదు.

పై వాక్యంతో స్వసిద్ధమవుతుంది దుర్గా (ప్రకృతి) మరియు బ్రహ్మా (కాల్) ముగ్గురు దేవతల యొక్క మాతా–పితలు మరియు బ్రహ్మా–విష్ణు మరియు శివుడు నాశనం కలవారు మరియు వారు పూర్ణ శక్తిమంతులుకారు.

ముగ్గురు దేవతల (బ్రహ్మా–విష్ణు మరియు శివుడు) పెళ్లి దుర్గాదేవి చేసింది. పేజి నం. **128–129**పైన, మూడవ స్కందంలో ఉంది.

**గీతా అధ్యాయం 7 శ్లోకం 12**

యే, చ, ఎవ, సాత్వికా:, భావా:, రాజసా:, తామసా:, చ, యే,

మత:, ఎవ, ఇతి, తాన్, విద్ధి, న, తు, అహం, తేషు, తే, మయి ॥12॥

అనువాదం:– (చ) ఇంకా (ఎవ) కూడ (యే) ఎద్దైతే (సాత్విక:) సత్వగుణ విష్ణుగారిచే స్థితి (భావా:) భావం ఉంది మరియు (యే) ఎద్దైతే (రాజసా:) రజోగుణం బ్రహ్మాగారిచే ఉత్పత్తి (చ) మరియు (తామసా:) తమోగుణ శివచే సంహారం ఉంది (తాన్) ఆ అన్నింటిని నువు (మత:, ఎవ) నా ద్వారా చక్కగా రచించిన, నియమానుసారంగా అగు (ఇతి) విధంగా (విద్ధి) తెలుసుకో (తు) కానీ వాస్తవంలో (తేషు) వారిలో (అహం) నేను మరియు (తే) వారు (మయి) నాలో (న) లేరు.

## "పవిత్ర శివ మహాపురాణంలో సృష్టి రచన యొక్క ప్రమాణం"

**(కాల్ బ్రహ్మా మరియు దుర్గా ద్వారా బ్రహ్మా–విష్ణు మరియు శివుల ఉత్పత్తి)**

ఈ ప్రమణమే పవిత్ర శ్రీ శివ మహాపురణం, (గీతాప్రెస్ గోరఖపుర్ ప్రచరిత, అనువాద కర్తా శ్రీ హనుమాన్ ప్రసాద్ పొద్దార్ , అధ్యాయం 6 రుద్ర సంహితా, పేజి సం. **100** పై చెప్పబడినది, ఏమిటంటే ఎవరైతే మూర్తి రహిత పరబ్రహ్మా ఉన్నారో, వారి మూర్తియే భగవాన్ సదాశివుడు. వీరి

శరీరం నుండి ఒక శక్తి వచ్చింది, ఆ శక్తియే అంబికా, ప్రకృతి (దుర్గా) , త్రిదేవ జనని (బ్రహ్మా-విష్ణు-శివులని ఉత్పన్నం చేయు మాతా) అని అనబడినది. ఆమెకి ఎనిమిది భుజములు కలవు. ఎవరైతే సదాశివుడు ఉండినారో వారిని శివ, శంభు మరియు మహేశ్వర్ అని కూడ అంటారు. (పేజి సం. 101పై) వారు తన అన్ని అంగాలలో భస్మంను పూసుకుని ఉంటారు. ఆ కాల్ రూపి బ్రహ్మ ఒక శివలోకం అను నామంగల క్షేత్రాన్ని నిర్మించినాడు. తరువాత ఇద్దరు భార్య-భర్తల వ్యవహారం చేశారు. అందువలన ఒక పుత్రుడు ఉత్పన్నం అయ్యాడు అతని పేరు విష్ణు పెట్టబడింది (పేజి సం. 102)

తరువాత రుద్ర సంహిత అధ్యాయం 7 పేజి సం. 103పై బ్రహ్మ ఇలా అంటారు-నా ఉత్పత్తి శ్రీ భగవాన్ సదాశివ (కాల్) మరియు ప్రకృతి (దుర్గాదేవి) సంయోగంతో అనగా భార్య భర్తల వ్యవహారంతో అయింది. పిదప నన్ను అచేతనంగా చేశారు.

తరువాత రుద్ర సంహిత అధ్యాయం 9 పేజి సం.110పై చెప్పబడింది ఈ విధంగా బ్రహ్మ, విష్ణు మరియు రుద్ర ఈ ముగ్గురు దేవతలలో గుణంలు కలవు, కానీ శివ (కాల్) గుణాతీతుడుగా భావింపబడినారు.

ఇక్కడ నాలుగు సిద్ధించాయి అనగా సదశివుడు (కాల్-బ్రహ్మ) మరియు ప్రకృతి (దుర్గా) ద్వారానే బ్రహ్మ, విష్ణు మరియు శివ ఉత్పన్నం అయినారు. ముగ్గురు భగవానుల మాతా శ్రీ దుర్గాదేవి మరియు తండ్రి శ్రీ జ్యోతినిరంజన్ (బ్రహ్మ). ఈ ముగ్గురు ప్రభువులలో రజోగుణం-బ్రహ్మజీ, సతగుణం-విష్ణుజీ, తమోగుణం-శివజీ అవుతారు.

## "పవిత్ర శ్రీ మద్ భగవత్‌గీత యందు సృష్టి రచనా యొక్క ప్రమాణము"

ఈ ప్రమాణమే పవిత్ర గీతా అధ్యాయం 14 శ్లోకం 3-5 వరకు ఉంది. బ్రహ్మ (కాల్) అంటున్నాడు ప్రకృతి (దుర్గా) నా యొక్క భార్య, నేను బ్రహ్మ ఈమె భర్తను. మా ఇద్దరి సంయోగంతో సర్వ ప్రాణులతో పాటు మూడు గుణాలు (రజగుణం-బ్రహ్మ, సతగుణం -విష్ణు మరియు తమోగుణం-శివుడు) ఉత్పత్తి అయినారు. నేను (బ్రహ్మ) అన్ని ప్రాణుల యొక్క తండ్రిని మరియు ప్రకృతి వీటన్నింటికి తల్లి. నేను ఈమె ఉదరం యందు బీజాన్ని స్థాపిస్తాను దానివలన అన్ని ప్రాణుల యొక్క ఉత్పత్తి అవుతుంది. ప్రకృతి ద్వారా ఉత్పన్నమైన మూడు గుణాలు (రజగుణం-బ్రహ్మ, సతగుణం -విష్ణు మరియు తమోగుణం-శివుడు) జీవుడిని కర్మాధారంపై శరీరంలో బందిస్తాయి.
ఈ ప్రమాణమే అధ్యాయం 15 శ్లోకం 1 నుండి 4 మరయు 16, 17 లో కూడ ఉంది.

గీతా అ. 15 శ్లోకం 1.

ఊర్ధ్వమూలమ్, అధ:శాఖమ్, అశ్వత్థమ్, ప్రాహు:, అవ్యయమ్,
ఛన్దాంసి, యస్య, పర్ణాని, య:, తమ్, వేద, స:, వేదవిత్ ॥

అనువాదం:- (ఊర్ధ్వమూలమ్) పైన పూర్ణ పరమాత్మా మొదలగు పురుష పరమేశ్వర రూపి వేర్లుకల (అధ:శాఖమ్) కిందికి కొమ్మలు కల (అవ్యయమ్) అవినాశి (అశ్వత్థమ్) విస్తరించబడిన రావి వృక్షం ఉంది, గుర్రంలాగా బలంగా (యస్య) ఎవరి (ఛన్దాంసి) చిన్న-చిన్న భాగాలు లేదా రెమ్మలు (పర్ణాని) పత్రములు (ప్రాహు:) గా అనబడినవి (తమ్) ఆ సంసారరూప వృక్షాన్ని (య:) ఎవరైతే (వేద) సర్వఅంగాల సహితంగా తెలుసుకుంటాడు (స:) అతడు (వేదవిత్) పూర్ణ జ్ఞాని అనగా తత్వదర్శి అవుతాడు.

గీతా అధ్యాయం 15 శ్లోకం 2.

అధ:, చ, ఊర్ధ్వమ్, ప్రసృతా:, తస్య, శాఖా:, గుణప్రవృద్ధా:,
విషయప్రవాలా:, అధ:, చ, మూలాని, అనుసన్తతాని, కర్మానుబన్ధీని, మనుష్యలోకే॥ 2॥

అనువాదం:- (తస్య) ఆ వృక్షం యొక్క (అధ:) కింద (చ) మరియు (ఊర్ధ్వమ్) పైన (గుణప్రవృద్ధా:) మూడు గుణాలు (రజగుణం-బ్రహ్మ, సతగుణం -విష్ణు మరియు తమోగుణం-శివుడు) రూపంలో విస్తరించి ఉన్నాయి. (విషయప్రవాలా:) వికార- కామం, క్రోధం, మోహం, లోభం, అహంకారం రూపి రెమ్మలు (శాఖా:) కొమ్మలు బ్రహ్మ, విష్ణు,శివ (కర్మానుబన్ధిని) జీవుల్ని కర్మలలో బంధించు (మూలాని) వేర్లు అనగా ముఖ్య కారణం అయి ఉన్నారు. (చ) మరియు (మనుష్యలోకె) మనుష్యలోకం-అనగా పృథ్విలోకంలో (అధ:) కింద-నరకం, 84లక్షల యోనిలయందు (ఊర్ధ్వమ్) పైన స్వర్గలోకం మొదలగు వాటిలో (అనూసన్తతాని) వ్యవస్థితం చేసి ఉన్నవి.

**గీతా అ. 15 శ్లోకం 3.**

న, రూపమ్, అస్య, ఇహ, తథా, ఉపలభ్యతే, న, అన్త:, న, చ, ఆది:, న, చ,
సంప్రతిష్ఠా, అశ్వత్థమ్, ఎనమ్, సువిరుఢమూలమ్, అసంగశస్త్రేణ, దృడేన, ఛిత్వా ॥

అనువాదం:- (అస్య) ఈ రచనా యొక్క (న) లేదు (ఆది:) ఆరంభం (చ) మరియు (న) లేదు (అన్త:) అంతం (న) లేదు (తథా) ఆ విధమైన (రూపం) స్వరూపం (ఉపలభ్యతే) పొందబడుతుంది (చ) మరియు (ఇహ) ఇక్కడ విచార కాలంలో నా ద్వారా ఇవ్వబడుతున్న గీతా జ్ఞానంలో పూర్తి విషయం నాకు కూడ (న) తెలియదు (ఎనమ్) ఈ (సూవిరుఢమూలమ్) మంచిగా స్థిరమైన స్థితిలోగల (అశ్వత్థమ్) బలమైన స్వరూపంకల సంసార రూపి వృక్ష జ్ఞానాన్ని (అసంగశస్త్రేణ) పూర్ణ జ్ఞాన రూపి (దృడెన్) దృడమైన సూక్ష్మవేదం అనగా తత్వజ్ఞానం ద్వారా తెలుసుకుని (ఛీత్వా) కోసి అనగా నిరంజన్ యొక్క భక్తిని క్షణ భంగురం అని తెలుసుకుని బ్రహ్మ, విష్ణు, శివ, బ్రహ్మా మరియు పరబ్రహ్మా కంటే ముందుకల పూర్ణ బ్రహ్మా యొక్క అన్వేషణ చేయాలి.

**గీతా అ. 15 శ్లోకం 4.**

తత:, పదమ్, తత్, పరిమార్గతవ్యమ్, యస్మిన్, గతా:, న, నివర్తన్తి, భూయ:,
తమ్, ఎవ, చ, ఆధ్యమ్, పురుషమ్, ప్రపద్యే, యత:, ప్రవృతి:, ప్రసృతా, పురాణి ॥

అనువాదం:- ఎప్పుడైతే తత్వదర్శి సంత్ దొరుకుతాడో (తత:) దాని తరువాత (తత్) ఆ పరమాత్మ యొక్క (పదమ్) పద స్థానంను అనగా సతలోకాన్ని (పరిమార్గితవ్యమ్) చాలా మంచిగా (నిశ్చితంగా) వెదకాలి (యస్మిన్) దేనిలోకి (గతా:) వెళ్లిన సాధకులు (భుయ:) మరల (న, నివర్తన్తి) తిరిగి సంసారంలోకి రారు (చ) మరియు (యత:) ఏ పరమాత్మా పరమ అక్షర బ్రహ్మా ద్వారా (పురాణి) ఆది (ప్రవృతి:) రచనా-సృష్టి (ప్రసృతా) ఉత్పన్నం అయింది (తమ్) అజ్ఞాత (ఆద్యమ్) ఆది యముడు అనగా నేను కాల్ నిరంజన్ (పురుషమ్) పూర్ణ పరమాత్మా (ఎవ) యొక్క (ప్రపద్యే) శరణులో నేను ఉన్నాను మరియు ఆయన పూజ యే చేస్తాను.

**గీతా అ. 15 శ్లోకం 16**

ద్వౌ, ఇమౌ, పురుషౌ, లోకే, క్షర:, చ, అక్షర:, ఎవ, చ,
క్షర:, సర్వాణి, భూతాని, కుటస్థ:, అక్షర:, ఉచ్యతే ॥

అనువాదం:- (లోకే) ఈ సంసారంలో (ద్వౌ) రెండు విధాలైన (క్షర:) నాశనం కల (చ) మరియు (అక్షర:) అవినాశి (పురుషౌ) భగవానులున్నారు (ఎవ) ఈ విధంగా (ఇమౌ) ఈ రెండు ప్రభువుల లోకాలలో (సర్వాణి) సంపూర్ణ (భూతాని) ప్రాణుల యొక్క శరీరాలైతే (క్షర:) నాశనం కలవి (చ) మరియు (కుటస్థ:) జీవాత్మ (అక్షర:) అవినాశి (ఉచ్యతే) అని చెప్పబడినది.

**గీతా అ. 15 శ్లోకం 17**

ఉత్తమ:, పురుష:, తు, అన్య:, పరమాత్మా, ఇతి, ఉదాహృత:,

యః, లోకత్రయం ఆవిశ్య, బిభర్తి, అవ్యయః, ఈశ్వరః ॥

అనువాదం:- (ఉత్తమః) ఉత్తమ (పురుషః) ప్రభు (తు) ఐతే (అన్యః) మిగతా ఇద్దరు ప్రభువులు క్షర పురుషుడు మరియు అక్షర పురుషుడు కంటే వేరుగా ఉన్నారు (ఇతి) ఈయన వాస్తవంలో (పరమాత్మా) పరమాత్మా (ఉదాహృతః) అని చెప్పబడినారు (యః) ఎవరైతే (లోకత్రయమ్) మూడు లోకాలలో (ఆవిశ్య) ప్రవేశించి (బిభర్తి) అందరిని ధరించి పోషణ చేస్తాడు కేవలం (అవ్యయః) అవినాశి (ఈశ్వరః) ఈశ్వరుడే. (ప్రభువులలో శ్రేష్టమైనవాడు అనగా సమర్థ ప్రభువు).

**భావార్థం:- గీతా జ్ఞానధాతా ప్రభువు కేవలం ఇంతయే చెప్పినారు, ఏమనంటే ఈ సంసారం తిరోగమనంగా (వ్యతిరేకంగా) వ్రేలాడదీయబడినా వృక్ష తుల్యంగా భావించండి. పైన కల వేర్లని పూర్ణ పరమాత్మాగా తెలుసుకోండి. కిందకల కొమ్మలు, రెమ్మలు మొదలగు వాటిని మిగతా భాగాలుగా భావించండి. ఈ సంసార రూపి వృక్షం యొక్క ప్రత్యేక భాగం యొక్క భిన్న-భిన్న వివరణని ఏ సంత్‌కైతే తెలుసునో ఆయనే తత్వదర్శి సంత్. ఆయన విషయంలో గీతా అధ్యాయం 4 శ్లోకం 34లో చెప్పబడినది. గీతా అధ్యాయం 15 శ్లోకం 2-3 లో కేవలం మూడు గుణ రూపి శాఖలు కలవు అని చెప్పబడినది. ఇక్కడ విచారకాలంలో అనగా గీతలో మీకు నేను (గీతా జ్ఞానదాత) పూర్తి సమాచారాన్ని ఇవ్వలేను, ఎందుకంటే నాకు ఈ సంసార రచనా యొక్క ఆది మరియు అంతం యొక్క జ్ఞానం లేదు. దాని కోసం గీతా అధ్యాయం 4 శ్లోకం 34లో చెప్పినట్లు తత్వదర్శి సంత్ ద్వారా ఆ పూర్ణ పరమాత్మా యొక్క జ్ఞానంను తెలుసుకోండి. ఈ గీతా అధ్యాయం 15 శ్లోకం 1 లో ఆ తత్వదర్శి సంత్ యొక్క పరిచయం ఇవ్వబడినది, ఏమనంటే అతడు సంసార రూపి వృక్షం యొక్క ప్రత్యేక భాగం యొక్క జ్ఞానంను కలిగిస్తాడు.ఆయన్ని అడగండి. గీతా అధ్యాయం 15 శ్లోకం 4 లో ఆ తత్వదర్శి సంత్ దొరకగానే ఆ పరమపద పరమేశ్వరుడిని వెదకాలి అనగా ఆ తత్వదర్శి సంత చెప్పిన సాధన చేయాలి దానివలన పూర్ణ మోక్షం (అనాది మోక్షం) ప్రాప్తిస్తుంది.గీతా అధ్యాయం 15 శ్లోకం 16-17లో స్పష్టం అయింది ఏమిటంటే ముగ్గురు పురుషులు ఉన్నారు. ఒకరు క్షర పురుషుడు (బ్రహ్మ) , రెండవది అక్షర పురుషుడు (పరబ్రహ్మ) మరియు మూడవది పరమ అక్షర పురుషుడు (పూర్ణ బ్రహ్మ). క్షర మరియు అక్షర పురుషులిద్దరు అవినాశిలు కారు. ఆ అవినాశి పరమాత్మా వీరిద్దరికంటే వేరుగా ఉన్నారు. ఆయనే మూడు లోకాలలో ప్రవేశించి అందరి పాలన పోషణ చేస్తాడు.**

**పై శ్రీ మద్ భగవత్ గీతా అధ్యాయం 15 శ్లోకం 1 నుండి 4 మరియు 16-17లో ఇది ప్రమాణితం అయింది ఏమిటంటే తలక్రిందులుగా వ్రేలాడదీయబడిన సంసార రూపి వృక్షం యొక్క మూలం అనగా వేర్లు పరమ అక్షర బ్రహ్మ అనగా పూర్ణ బ్రహ్మ యే, వారిచే పూర్ణ వృక్షం యొక్క పాలన-పోషణ జరుగుతుంది. మరియు చెట్టు యొక్క ఏ భాగమైతే భూమి నుండి వెంటనే బయట భూమితో పాటు కనిపిస్తుందో అది కాండం అవుతుంది దానిని అక్షర పురుషుడు అనగా పరబ్రహ్మ అని తెలుసుకోండి. ఆ కాండం నుండి పైకి వెళ్తుంటే వేరొక పెద్ద కొమ్మ ద్వారా మిగిలిన మూడు శాఖలు వస్తాయి. వాటిని బ్రహ్మ, విష్ణు మరియు శివుడిగా భావించండి మరియు శాఖలకు కల ఆకులని సంసారంలో కల ప్రాణులుగా భావించండి. పై గీతా అధ్యాయం 15 శ్లోకం 16-17లో స్పష్టం అయింది, ఏమిటంటే క్షర పురుష్ మరియు అక్షర పురుష్ మరియు వీరిద్దరి లోకంలో ఎన్ని ప్రాణులైతే ఉన్నాయో వారి స్థూల శరీరాలు నాశనం కలవి మరియు జీవాత్మా అవినాశి అనగా ఇద్దరు ప్రభువులు మరియు వీరియందు కల సర్వప్రాణులు నాశనం కలవి. అక్షర పురుషుడు అవినాశి అని చెప్పబడినది కానీ వాస్తవంలో అవినాశి ప్రభువు వీరిద్దరికంటే వేరుగా ఉన్నారు. వారు మూడు లోకాల యందు ప్రవేశించి అందరి పాలన-పోషణ చేస్తారు. పై వివరణలో ముగ్గురు ప్రభువుల వేరు-వేరు వివరణ ఇవ్వబడినది.**

## "పవిత్ర బైబిల్ మరియు పవిత్ర ఖురాన్ షరీఫ్ లో సృష్టి రచనా యొక్క ప్రమాణము"

**దీని ప్రమాణమే పవిత్ర బైబిల్ మరియు పవిత్ర ఖురాన్ షరీఫ్‌లో కూడ ఉంది.**

**ఖురాన్ షరీఫ్ లో పవిత్ర బైబిల్ యొక్క జ్ఞానం కలదు, ఇందువలన ఈ రెండు పవిత్ర సద్‌గ్రంథాలు కలిసి-మెలిసి ప్రమాణికరించాయి, ఏమనంటే సర్వ సృష్టిని రచించిన వారు ఏవరు మరియు ఎలా రచించారు మరియు ఆయన వాస్తవిక నామం ఏమిటి?**

**పవిత్ర బైబిల్ (ఉత్పత్తి గ్రంథ్ పేజి సం. 2 పైన, అ. 1:20 - 2:5 పైన)**

**<u>ఆరవ దినం:-</u> ప్రాణి మరియు మనుష్యుడు:**

మిగిలిన ప్రాణుల రచనా చేసి 26, పిదప పరమేశ్వరుడు అనినారు, మన మనుషులని తన స్వరూపానుసారంగా తనతో సమానంగా తయారుచేసినారు, ఎవరైతే సర్వ ప్రాణులని వశంలో ఉంచుకుంటాడు 27. అప్పుడు పరమేశ్వరుడు మనిషిని తన స్వరూపానుసారంగా ఉత్పన్నం చేసినాడు, తన స్వరూప అనుసారంగా పరమేశ్వరుడు అతడిని ఉత్పన్నం చేసినారు, నరుడు మరియు నారీలుగా చేసి మనుషుల సృష్టి చేసిరి.

29. ప్రభువు మనుషులు తినడానికి ఎన్ని బీజాలుకల చిన్న చెట్లు మరియు ఎన్ని చెట్లలో బీజం కల ఫలాలు ఉంటాయో వాటని భోజనం కోసం ప్రసాదించిరి. (మాంసం తినమని చెప్పలేదు)

<u>ఏడవ దినం:- విశ్రాంతి దినం:</u> పరమేశ్వరుడు ఆరు రోజులలో సర్వ సృష్టిని ఉత్పత్తి చేసిరి మరియు ఏడవ రోజున విశ్రాంతి తీసుకునిరి.

**పవిత్ర బైబిల్ సిద్ధికరింపజేసింది,ఏమనంటే, పరమాత్మా మానవ సదృశ శరీరంలో ఉన్నారు, ఎవరైతే ఆరు రోజులలో సృష్టిని రచించిరి మరియు పిదప విశ్రాంతి తీసుకొనిరి.**

**పవిత్ర ఖురాన్ షరీఫ్ (సూరత్ ఫుర్కాని 25, ఆయత్ సం. 52, 58, 59)**

ఆయత 52 :- ఫలా తూతిఅల్ - కాఫిరన్ వ జహిద్‌హూమ బిహీ జిహాదన్ కబీరా (కబీరన్) ॥52॥

దీని భావార్థం ఏమిటంటే హజరత్ మూహమ్మద్‌గారి యొక్క ఖుదా (ప్రభు) అంటున్నాడు హే పైంగబర్ ! మీరు కాఫీరులు (ఎవరైతే ప్రభు భక్తిని త్యాగం చేసి అన్య దేవి దేవతల మరియు మూర్తి మొదలగు వాటి పూజా చేస్తారు) చెప్పింది నమ్మకండి, ఎందుకంటే ఆ మనుషులు కబీరుని పూర్ణ పరమాత్మాగా భావించరు. మీరు నా ద్వారా ఇచ్చిన ఈ ఖురాన్ యొక్క జ్ఞానాధారంపై శాశ్వతంగా ఉండాలి, ఎమనంటే కబీర్ యే పూర్ణ ప్రభువు మరియు కబీర్ అల్లాహ్ కోసం సంఘర్షణ చేయాలి (కోట్లాట వద్దు) అనగా స్థిరంగా ఉండాలి.

ఆయత 58 :- వ తవక్కల్ అలల్ - హరుల్లిజి లా యముతూ వ సబ్బిహ్ బిహమ్‌దిహి వ కఫా బిహీ బిజూనుబి ఇబాదిహి ఖబీరా (కబీరా) ॥58॥

**భావార్థం:- హజరత్ ముహమ్మద్‌గారు ఎవరినైతే తన ప్రభువుగా భావిస్తారో ఆ అల్లాహ్ వేరొక వైపు అనగా పూర్ణ ప్రభువు వైపు సంకేతం చేస్తున్నారు. హే పైగంబర్! ఆ కబీర్ పరమాత్ముడిపై విశ్వాసం ఉంచు ఎవరైతే నీకు జీవంకల మాహాత్మా రూపంలో వచ్చి కలిశాడో, ఆయన ఎప్పటికి మరణం లేనివాడు, అనగా వాస్తవంలో అవినాశి. పొగడ్తలతో పాటు ఆయన పవిత్ర మహిమని గుణగానం చేయండి. ఆ కబీర్ అల్లాహ్ పూజా యోగ్యుడు మరియు తన ఉపాసకుల యొక్క సర్వ పాపాల్ని నాశనం చేయువాడు.**

<u>ఆయత 59:-</u> అల్లజి ఖలకస్సమావల్‌అర్జ వ మా బైనహుమా ఫి సిత్తతి అయ్యామిన్ సూమ్మస్తవా

అలల్అర్షి అర్రహ్మానూ ఫస్అల్ బిహీ ఖబీరన్ (కబీరన్) ॥59॥
**భావార్థం:- హజరత్ మూహమ్మద్‌కి ఖురన్ షరీఫ్ చెప్పు ప్రభువు (అల్లాహ్) అంటున్నాడు ఆయన కబీర్ ప్రభువుయే ఎవరైతే భూమి మరియు ఆకాశంకు మధ్యలో ఎదైతే విధ్యామానమైన సర్వ సృష్టి రచనని ఆరు రోజులలో చేసిరి మరియు ఏడవ రోజున పైన తన సత్యలోకంలో సింహాసనంపై విరాజితులైరి (కూర్చొనిరి). ఆయన విషయం గురించి తెలుసుకోవడానికి (బాఖబర్) తత్వదర్శి సంత్‌ని అడగండి.**

**ఆ పూర్ణ పరమాత్మా ప్రాప్తి ఎలా అవుతుంది? మరియు వాస్తవిక జ్ఞానంను ఎవరైన తత్వదర్శి (బాఖబర్) సంత్‌ని అడగండి,నాకు తెలియదు.**

పై రెండు పవిత్ర ధర్మాల పవిత్ర శాస్త్రంలు కూడ కలిసికట్టుగా ప్రమాణీకరించాయి ఏమిటంటే సర్వ సృష్టి రచయిత, సర్వ పాప వినాశకుడు, సర్వ శక్తిమాన్, అవినాశి పరమాత్మా మానవ సదృశ శరీరంలో ఆకారంలో ఉన్నారు మరియు సత్యలోకంలో ఉంటాడు. ఆయన నామం కబీర్, ఆయన్ని అల్లాహు అకబీరు అని కూడ అంటారు.

ఆదరణీయ ధర్మదాస్‌గారు పూజ్య కబీర్ ప్రభువుని అడిగిరి హే సర్వశక్తిమాన్! నేటి వరకి ఈ తత్వజ్ఞానంను ఎవరు చెప్పలేదు, వేదాల మర్మము తెలిసిన జ్ఞానులు కూడ చెప్పలేదు. దీని వలన సిద్ధిస్తున్నది ఏమిటంటే నాలుగు వేదాలు మరియు నాలుగు పవిత్ర గ్రంథాలు అబద్ధమైనవి అని. పూర్ణ పరమాత్మా అంటారు:-

కబీర్, వేద కతేబ్ ఝుటే నహి భాయి, ఝుటే హై జో సమఝే నాహిం ।

భావార్థం ఏమిటంటే నాలుగు వేదాలు (ఋగ్వేదం, అథర్వణవేదం, యజుర్వేదం, సామవేదం) మరియు పవిత్ర నాలుగు కతేబ్ (ఖురాన్ శరీఫ్, జబుర్,తౌరాత్, ఇంజిల్) అబద్దాలు కావు. కానీ ఎవరైతే వీటిని తెలుసుకోలేకపోయారో వారు అమాయకులు (జ్ఞానంలేనివారు).

## "పూజ్య కబీర్ పరమేశ్వరుడి(కవిర్ దేవ్)అమృతవాణి యందు సృష్టి రచనా"

విశేషం:- ఈ అమృతవాణి క్రీ.శ. **1403** నుండి (ఎప్పుడైతే పూజ్య కవిర్దేవ్ లీలామయ శరీరంలో ఐదు సంవత్సరాల వారు అయినారు) క్రీ.శ. **1518** (ఎప్పుడైతే కవిర్దేవ్ మగహర్ స్థానం నుండి శశరీరంగా సతలోకం పోయినారు.) మధ్యలో సుమారు **600** సంవత్సరాల పూర్వము పరమ పూజ్య కబీర్ పరమేశ్వర్‌గారు తన నిజ సేవకుడైన (దాస్ భక్త) ఆదరణీయ ధర్మదాస్ సాహెబ్‌గారికి వినిపించిరి మరియు ధని ధర్మదాస్ సాహెబ్‌గారు దీనిని లిపిబద్ధం చేసిరి. కానీ ఆ సమయంలో ఉన్న పవిత్ర హిందూవులు మరియు పవిత్ర ముసలమానుల అజ్ఞానపు గురువులు (నీమ్-హకిమో) అనిరి ఈ ధానకుడు (నేయువాడు) కబీర్ అబద్ధికుడు అని. ఏ సద్గ్రంథాలలో శ్రీ బ్రహ్మా, శ్రీ విష్ణు మరియు శ్రీ శివుల తల్లి-తండ్రుల పేర్లు లేవు. ఈ ముగ్గురు ప్రభువులు అవినాశులు, వీరి జన్మ మృత్యువు కాదు. పవిత్ర వేదాలు మరియు పవిత్ర ఖురాన్ షరీఫ్ మొదలగు వాటిలో కబీర్ పరమేశ్వరుడి ప్రమాణం లేదు మరియు పరమాత్మా నిరాకారుడని రాసినారు. మేము ప్రతిరోజు చదువుతాము. అమాయకపు ఆత్మలు ఆ విచక్షణుల (తెలివైన గురువుల) పై విశ్వాసం చేసుకున్నారు, ఏమనంటే ఈ కబీర్ ధాణకుడైతే అశిక్షితుడు మరియు గురుజీ శిక్షితులు, సత్యం చెబుతున్నారు. నేడు ఆ సత్యమే వెలుగులోకి వస్తున్నది మరియు మన సర్వ పవిత్ర ధర్మాల పవిత్ర సద్గ్రంథాలు సాక్షులై ఉన్నవి. దీని వలన సిద్దమవుతుంది పూర్ణ పరమేశ్వర్, సర్వ సృష్టి రచయిత, సమూహ కర్తా మరియు సర్వజ్ఞ కవిర్దేవు (కబీర్ పరమేశ్వర్) యే, ఎవరైతే కాశీ (బనారస్) లో కమలం పువ్వుపై ప్రకటితులైరో

**మరియు 120 సంవత్సరాల వరకి వాస్తవిక తేజోమయ శరీరం పైన మానవ సదృశ తేలికైన తేజంకల దాన్ని తయారు చేసుకుని ఉండిరి మరియు తన ద్వారా రచిత సృష్టి యొక్క సరియైన జ్ఞానంను ఇచ్చి శశరీరంగా సతలోకానికి వెళ్లిపోయిరి. కృపతో ప్రేమి పాఠకులు చదవండి కిందకల అమృతవాణి పరమేశ్వర్ కబీర్ సాహెబ్ ద్వారా తెలుపబడినది :-**

ధర్మదాస యహ్ జగ బౌరానా। కోయి న జానే పద నిరవానా ॥
యహి కారన్ మై కథా పసారా। జగసే కహియో రామ్ నియారా ॥
యహి జ్ఞాన జగ జీవ సునావో । సబ్ జీవోంకా భరమ్ నశావో ॥
అబ్ మై తుమసే కహో చితాయి । త్రయదేవనకి ఉత్పత్తి భాయి ॥
కుఛ్ సంక్షేప కహో గుహరాయి । సబ్ సంశయ్ తుమ్హారే మీట్ జాయి ।
భరమ గయే జగ వేద పురానా । ఆది రామకా కా భేద న జానా ॥
రామ రామ సబ్ జగత్ బఖానే । ఆది రామ కోయి బిరలా జానే ॥
జ్ఞాని సూనే సో హిరదై లగాయి । ముర్ఖ సూనే సో గమ్య నా పాయి ॥
మా అష్టంగి పితా నిరంజన్ । వే జమ్ దారూణ వంశన్ అంజన్ ॥
పహిలే కిన్హ నిరంజన్ రాయి । పిఛేసే మాయా ఉపజాయి ॥
మాయా రూప దేఖ్ అతి శోభా । దేవ నిరంజన్ తన మన్ లోభా ॥
కామదేవ ధర్మరాయ్ సత్తాయే । దేవి కో తూరతహి ధర్ ఖాయే ॥
ఎట్ సే దేవి కరి పుకారా । సాహబ్ మేరా కరో ఉబారా ॥
టేర్ సుని తబ్ హమ్ తహాం ఆయే । అష్టంగి కో బంద్ ఛూడాయే ॥
సతలోక మే కిన్హా దురాచారి, కాల్ నిరంజన్ దిన్హా నికారి ॥
మాయా సమేత్ దియా భగాయి, సోలహ్ సంఖ కోస్ దూరి పర్ ఆయి ॥
అష్టంగి ఔర్ కాల్ అబ్ దోయి, మంద్ కర్మ సే గయే బిగోయి ॥
ధర్మరాయ్ కో హికమత్ కిన్హా। నఖ్ రేఖా సే భగకర్ లిన్హా॥
ధర్మరాయ్ కిన్హా భోగ విలాసా । మాయాకో రహి తబ్ ఆసా ॥
తిన్ పుత్ర అష్టంగి జాయే । బ్రహ్మా విష్ణు శివ నామ ధరాయే ॥
తిన్ దేవ విస్తార్ చలాయే । ఇనమే యహ్ జగ ధోఖా ఖాయే ॥
పురుష గమ్య కైసే కో పావై । కాల్ నిరంజన్ జగ భరమావై ॥
తిన్ లోక అపనే సూత దిన్హా। సూన్న నిరంజన్ బాసా లిన్హా॥
అలఖ నిరంజన్ సూన్న ఠికానా । బ్రహ్మా విష్ణు శివ భేద న జానా ॥
తిన్ దేవ సో ఉనకో ధావేం । నిరంజన్ కా వే పార్ నా పావేం ॥
అలఖ నిరంజన్ బడా బటపారా । తిన్ లోక్ జీవ కిన్హ అహారా ॥
బ్రహ్మా విష్ణు శివ నహి బచాయే । సకల ఖాయ్ పూన ధుర్ ఉడాయే ॥
తినకే సూత హై తినోం దేవా । ఆంధర్ జీవ కరత్ హై సేవా ॥
అకాల్ పురుష కాహు నహి చిన్హా। కాల్ పాయ్ సబహి గహ లిన్హాం ॥
బ్రహ్మ కాల్ సకల్ జగ జానే । ఆది బ్రహ్మకో నా పహిచానే ॥
తినో దేవ ఔర్ ఔతారా । తాకో భజే సకల సంసారా ॥
తినో గుణకా యహ్ విస్తారా । ధర్మదాస్ మై కహో పూకారా ॥
గుణ తినో కి భక్తి మే, భూల్ పరో సంసార్ । కహై కబీర్ నిజ నామ బీన్, కైసే ఉతరై పార్ ॥

పై అమృతవాణిలో పరమేశ్వర్ కబీర్ సాహెబ్ తన నిజ సేవకుడు శ్రీ ధర్మదాస్ సాహెబ్‌తో అంటున్నారు ధర్మదాస్! ఈ సర్వ సంసారం తత్వజ్ఞాన లేమితో విచలితమై ఉంది. ఎవరికీ పూర్ణ మోక్ష మార్గము మరియు పూర్ణ సృష్టి రచనా జ్ఞానం లేదు. ఇందువలన నేను మీకు నా ద్వారా రచిత సృష్టి యొక్క కథని వినిపిస్తాను. బుద్ధిమాన్ వ్యక్తి తొందరగా తెలుసుకుంటాడు. కానీ ఎవరైతే సర్వ ప్రమాణాలని చూసి కూడ అంగీకరించరో ఆ అమాయకపు ప్రాణులు కాల ప్రభావంతో ప్రభావితులైరి, వారు భక్తి యోగ్యులు కారు. ఇక నేను చెబుతాను ముగ్గురు భగవానులు (శ్రీ బ్రహ్మా, శ్రీ విష్ణు మరియు శ్రీ శివ గారి) ఉత్పత్తి ఏలా జరిగిందో? వీరి మాత అష్టంగి మరియు పితా జ్యోతి నిరంజనుడు.మొదట బ్రహ్మ్ యొక్క ఉత్పత్తి గుడ్డు నుండి అయింది. తరువాత దుర్గా ఉత్పత్తి అయింది. దుర్గా రూపంపై ఆసక్తిని పెంచుకుని కాల్ (బ్రహ్మ్) తప్పు (బలవంతం) చేస్తాడు, అప్పుడు దుర్గా అతని పొట్టలో శరణు తీసుకుంది. నేను అక్కడికి పోతిని ఎక్కడైతే జ్యోతి నిరంజన్ కాల్ ఉండినాడు.అప్పుడు భవానిని బ్రహ్మ్ ఉదరం నుండి బయటకు తీసి 21బ్రహ్మాండాల సమేతంగా 16 సంఖ కోస్ దూరం పంపించితిని. జ్యోతి నిరంజన్ (ధర్మరాయ్) ప్రకృతిదేవి (దుర్గా) తో భోగవిలాసం చేసినాడు ఈ ఇద్దరి సంయోగంతో మూడు గుణాల (రజోగుణం- బ్రహ్మా, సతగుణం- విష్ణు మరియు తమోగుణం- శివ) ఉత్పత్తి జరిగింది. ఈ మూడు గుణాల (రజోగుణం- బ్రహ్మా, సతగుణం- విష్ణు మరియు తమోగుణం- శివ) సాధన చేస్తు సర్వ ప్రాణులు కాల్ చెరలో చిక్కి ఉన్నవి. ఎప్పటివరకు వాస్తవిక మంత్రం దొరకదో, పూర్ణ మోక్షం ఎలా అవుతుంది?

విశేషం:- ప్రియ పాఠకులారా విచారం చేయండి శ్రీ బ్రహ్మా, శ్రీ విష్ణు మరియు శ్రీ శివగారి స్థితి అవినాశి అని చెప్పబడి ఉండెను. సర్వ హిందూ సమాజం ఇప్పటివరకు ముగ్గురు పరమాత్మలని చిరంజీవులుగా మరియు జన్మ మృత్యువు రహితంగా భావిస్తుండిరి, వాస్తవంలో ఈ ముగ్గురు నాశనం కలవారే. వీరి తండ్రి కాల రూపి బ్రహ్మ్ మరియు మాతా దుర్గాదేవి. ఈ విషయాన్ని మనం పూర్వ ప్రమాణాలలో చదివాం. ఈ జ్ఞానం మన శాస్త్రాలలో విద్యామానమై ఉంది. కానీ హిందూ సమాజం యొక్క కలియుగ గురువులు, ఋషులు, సంత్‌లకి జ్ఞానం లేదు. ఏ ఉపాధ్యాయుడికి విషయసూచికతో (సెలబస్) పరిచయం లేదో ఆ ఉపాధ్యాయుడు సరియైనవాడు కాదు, విద్యార్థుల భవిష్యత్తుకు శత్రువు. ఇదేవిధంగా ఏ గురువులకి ఇప్పటివరకి తెలియదు శ్రీ బ్రహ్మా, శ్రీ విష్ణు మరియు శ్రీ శివ గారి తల్లి-తండ్రి ఎవరు అని? ఐతే ఆ గురువులు , ఋషులు, సంత్‌లు జ్ఞాన హీనులు. ఈ కారణం వలనే సర్వ భక్త సమాజాన్ని శాస్త్ర విరుద్ధ (లోక వేదం అనగా కల్పిత కథ) జ్ఞానంను వినిపించి అజ్ఞానంతో పరిపూర్ణంచేశారు. శాస్త్రవిధి విరుద్ధమైన భక్తిసాధన చేయించి పరమాత్మా యొక్క వాస్తవిక లాభం (పూర్ణ మోక్షం) నుండి వంచితులుగా ఉంచిరి. అందరి మానవ జన్మని నష్టపరిచారు ఎందుకంటే గీతా అధ్యాయం 16 శ్లోకం 23-24లో ఈ ప్రమాణమే ఉంది ఎవరైతే శాస్త్రవిధిని త్యాగం చేసి మనసుకి నచ్చిన ఆచరణ పూజా చేస్తారో వారికి ఎలాంటి లాభం కలుగదు. పూర్ణ పరమాత్మా క్రీ.శ. 1403 నుండి సర్వ శాస్త్ర యుక్త జ్ఞానంను తన అమృతవాణి (కవిరవాణి) లో చెప్పడం ప్రారంభించి ఉండిరి. కానీ అజ్ఞాని గురువులు ఈ జ్ఞానంను భక్త సమాజం వరకు పోనివ్వలేదు. అది వర్తమానంలో స్పష్టం అవుతున్నది. దీని వలన సిద్ధమౌతుంది కవిర్దేవ (కబీర్ ప్రభు) తత్వదర్శి సంత్ రూపంలో స్వయంగా పూర్ణ పరమాత్మా యే వచ్చి యుండిరి.

## "ఆదరణీయ గరీబదాస్ సాహెబ్ గారి అమృతవాణిలో సృష్టి రచనా ప్రమాణము"

**ఆది రమైణి (సద్ గ్రంథ్ పేజి సంఖ్య 690 నుండి 692 వరకు)**

ఆది రమైణి అదలి సారా । జా దిన్ హెూతే ధుంధుంకారా ॥1॥

సతపురష్ కిన్హా ప్రకాశా । హమ హోతే తఖత కబీర్ ఖవాసా ॥2॥
మన మోహిని సిరజి మాయా । సతపురుష ఏక ఖ్యాల బనాయా ॥3॥
ధర్మరాయ సిరజే దరబాని । చౌసర్ జుగతప సేవా తాంని ॥4॥
పురుష పృథివి జాకుం దిన్హి రాజ్ కరో దేవా ఆధిని ॥5॥
బ్రహ్మాండ ఇకిస్ రాజ్ తుమ్హ దిన్హా। మన్ కి ఇచ్ఛా సబ జుగ్ లిన్హా ॥6॥
మాయా మూల్ రూప ఎక్ ఛాజా । మోహి లియే జనహూం ధర్మరాజా ॥7॥
ధర్మ కా మన చంచల్ చిత్ ధార్యా । మన్ మాయా కా రూప బిచారా ॥8॥
చంచల చేరి చపల చిరాగా । యా కే పరసే సరబస్ జాగా ॥9॥
ధర్మరాయ్ కియా మన్ కా భాగి । విషయ్ వాసనా సంగ సే జాగి ॥10॥
ఆది పురుష అదలి అనరాగి । ధర్మరాయ దియా దిల్ సే త్యాగి ॥11॥
పురుష్ లోక సే దియా ఢహోహి । అగమ దిప చలి ఆయే భాయి ॥12॥
సహజ దాస్ జిస్ దిప రహంతా । కారణ కౌన్ కౌన్ కుల పంథా ॥13॥
ధర్మరాయ బోలే దరబాని । సునో సహజ దాస్ బ్రహ్మజ్ఞాని ॥14॥
చౌసర జుగ హమ సేవా కిన్హి। పురుష పృథివి హమ కుం దిన్హి ॥15॥
చంచల్ రూప భయా మన్ బౌరా। మనమోహిని ఠగియా భౌంరా ॥16॥
సతపురుష నే నా మన్ భాయే । పురుష లోక సే హమ్ చలి ఆయే ॥17॥
అగర దిప సునత్ బడభాగి । సహజ దాస్ మేటో మన పాగి ॥18॥
బోలే సహజదాస దిల్ దాని । హమతో చాకర సత్ సహదాని ॥19॥
సతపురుష సైం అరజ గుజారుం । జబ్ తుమ్హారా బివాణ ఉతారుం ॥20॥
సహజదాస్ కో కియా పియానా । సత్యలోక లియా ప్రవానా ॥21॥
సతపురుష సాహిబ్ సరబంగి । అవిగత్ అదలి అచల్ అభంగి ॥22॥
ధర్మరాయ తుమ్హారా దరబాని । అగర్ దిప చలి గయే ప్రాని ॥23॥
కౌన హుకమ్ కరి అరజ్ అవాజా । కహాం పఠావౌ ఉస్ ధర్మరాజా ॥24॥
భయి అవాజ అదలి ఏక్ సాచా । విషయ్ లోక్ జా తిన్యుం బాచా ॥25॥
సహజ విమాంన చలే అధికాయి । ఛీన్ మేం అగర్ దిప్ చలి ఆయి ॥26॥
హమతో అరజ్ కరి అనరాగి । తుమ్హ విషయ్ లోక జావో బడభాగి ॥27॥
ధర్మరాయ కే చలే విమానా । మనసరోవర్ ఆయే ప్రానా ॥28॥
మనసరోవర రహన్ న పాయే । దరై కబీరా థానా లాయే ॥29॥
బంకనాల్ కి విషమి బాటి । తహాం కబీరా రోకి ఘాటి ॥30॥
ఇన్ పాంచో మిలి జగత్ బంధానా । లఖ చౌరాసి జీవ సంతానా ॥31॥
బ్రహ్మే విష్ణు మహేశ్వర్ మాయా । ధర్మరాయ కా రాజ పఠాయా ॥32॥
యౌహ ఖోఖా పుర ఝుఠి బాజి । భిసతి బైకుంఠ దగాసి సాజి ॥33॥
కృతిమ జీవ భూలాంనే భాయి । నిజ ఘర్ కి తో ఖభరి న పాయి ॥34॥
సవా లాఖ ఉపజేం నిత హంసా । ఏక లాఖ వినశేం నిత్ అంసా ॥35॥
ఉపతి ఖపతి ప్రలయ్ ఫేరి । హర్ష శోక్ జౌంరా జమ జేరి ॥36॥
పాంచో తత్వ హై ప్రలయ మాహి । సత్వగుణ రజగుణ తమగుణ ఝాంయి ॥37॥
ఆఠో అంగ మిలి హై మాయా । పిండ బ్రహ్మాండ సకల్ భరమాయా ॥38॥

యా మే సురతి శబ్ద కి డోరి । పింద బ్రహ్మాండ లగి హై ఖోరి ॥39॥
శ్వాసా పారస్ మన్ గహ రాఖో । ఖోల్హి కపాట్ అమిరస చాఖో ॥40॥
సునాఊ హంస శబ్ద సున్ దాసా । అగమ దిప హై అగ హై బాసా ॥41॥
భవసాగర్ జమ దండ జమానా । ధర్మరాయ కా హై తలబానా ॥42॥
పాంచో ఊపర్ పద కి నగరి । బాట బిహంగమ్ బంకి డగరి ॥43॥
హమరా ధర్మరాయ సోం దావా । భవసాగర్ మే జీవ భరమావా ॥44॥
హమ తో కహై అగమ కి బాని । జహా అవిగత్ అదలి ఆప్ బినాని ॥45॥
బంది ఛోడ్ హమారా నామమ్ । అజర్ అమర్ హై అస్థిర్ఠామం ॥46॥
జుగన జుగన హమ కహతే ఆయే । జమ్ జౌరా సే హంస ఛూటాయే ॥47॥
జో కోయి మానే శబ్ద హమారా । భవసాగర నహి భరమే ధారా ॥48॥
యా మే సురతి శబ్ద కా లేఖా । తన్ అందర్ మన్ కహో కిన్హి దేఖా ॥49॥
దాస్ గరీబ్ అగమ కి బాని । ఖోజా హంసా శబ్ద సహదాని ॥50॥

**పైన గల అమృవాణి యొక్క భావార్థం ఏమిటంటే ఆదరణీయ గరీబ్‌దాస్ సాహెబ్ తెలుపుతున్నారు. మొదట కేవలం అంధకారం ఉండెను మరియు పూర్ణ పరమాత్మా కబీర్ సాహెబ్ సత్యలోకంలో సింహాసనంపై విరాజితులై ఉండిరి. మనం అక్కడ సేకకులై ఉంటిమి. పరమాత్ముడు జ్యోతినిరంజన్ ని ఉత్పత్తి చేసినారు. పిదప అతని తపస్సుకి వరంగా 21 బ్రహ్మాండాలని ప్రసాదించిరి. పిదప మాయ ప్రకృతిని ఉత్పత్తి చేసిరి. యువ దుర్గా యొక్క రూపంపై మోహితుడై జ్యోతినిరంజన్ (బ్రహ్మ) దుర్గాపై బలత్కారం చేయబోయాడు. బ్రహ్మకి దాని శిక్ష పడుతుంది. అతడిని సతలోకం నుండి దూరంగా పంపిస్తారు మరియు ఒక లక్ష మానవ శరీర ధారి ప్రాణులని ప్రతిదినం తినాలి మరియు లక్ష పావు ప్రతి దినం ఉత్పన్నం చేయాలి అను శాపం తగులుతుంది. ఇక్కడ సర్వ ప్రాణులు జన్మ మృత్యువు యొక్క కష్టాన్ని పడుతున్నాయి. ఒకవేళ ఎవరైన పూర్ణ పరమాత్మా యొక్క వాస్తవిక నామాన్ని (నిజనామ జప మంత్రం) మా నుండి పొందుతాడో, అతడిని కాల్ యొక్క బంధనం నుండి విడిపించబడతాడు. మాది బంది విముక్తి నామము. ఆదరణీయ గరీబ్‌దాస్ గారు తన గురు మరియు ప్రభు కబీర్ పరమాత్మా ఆధారంపై అంటున్నారు ఏమనంటే నిజ మంత్రం అనగా సత్యనామం మరియు సార శబ్దాన్ని పొందండి, పూర్ణ మోక్షం అవుతుంది. లేదనంటే నకిలి నామం ఇచ్చు సంత్‌ల మరియు మఠాధిపతుల తియ్య-తియ్యని మాటలను నమ్మి శాస్త్రవిధి రహిత సాధన చేసి కాల్ చెరలోనే ఉండిపోతారు. తరువాత కష్టంపై కష్టం పొందుతారు.**

॥ గరీబ్‌దాస్ జీ మహారాజ్ గారి వాణి ॥

**(సత గ్రంథ సాహిబ్ పేజి సం. 690 నుండి సంగ్రహిత)**

మాయా ఆది నిరంజన భాయి, అపనే జయే ఆపై ఖాయి ।
బ్రహ్మ విష్ణు మహేశ్వర చేలా, ఓం సోహం కా హై ఖేలా ॥
సిఖర్ సూన్న మే ధర్మ అన్యాయి, జిన్ శక్తి డాయన్ మహల్ పఠాయి ।
లాఖ గ్రాస్ నిత్ ఉర్ దుతి, మాయా ఆది తఖ్త కి కుతి ॥
సవా లాఖ ఘడియే నిత భాండె, హంసా ఉతపతి పరలయ్ డాండె ।
యే తినో చేలా బటపారి, సిరజే పురుషా సిరజి నారి ॥
ఖోఖాపుర మే జీవ భూలాయే, స్వపనా బహిస్త వైకుంఠ బనాయే ।
యో హరహట్ కా కుఆ లోయి, యా గల్ బంధ్యా హై సబ్ కోయి ॥

కిడి కుంజర్ ఔర్ అవతారా,హరహట్ డోరి బందే కయి బారా ।
అరబ్ అలిల ఇంద్ర హై భాయి, హరహట్ డోరి బందే సబ్ ఆయి ॥
శేష మహేశ గణేశ్వర్ తాహి, హరహట్ డోరి బందే సబ్ ఆహి ॥
శుక్రాదిక బ్రహ్మాదిక దేవా, హరహట్ డోరి బందే సబ్ ఖేవా ॥
కోటిక కర్తా ఫిరతా దేఖ్యా, హరహట్ డోరి కహు సున్ లేఖా ।
చతుర్భుజి భగవాన్ కహావై, హరహట్ డోరి బందే సబ్ ఆవై ॥
యో హై ఖోఖాపుర కా కుఆ, యా మే పడా సో నిశ్చయ్ మువా ।

**జ్యోతి నిరంజన్ (కాల్ బలి) యొక్క వశంలో ఉండి ఈ ముగ్గురు దేవతలు తమ మహిమని చూపించి జీవులని స్వర్గం, నరకం మరియు భవసాగరంలో (84 లక్షల జీవుల యోనిలలో) భ్రమింపచేస్తుంటారు. జ్యోతి నిరంజన్ తన మాయ ద్వారా జీవులని ఉత్పత్తి చేస్తారు మరియు తరువాత చంపేస్తాడు. ఎవిధంగానైతే ఆడ నాగు పాము తన తోకతో గుడ్డులకి నాలుగు వైపుల కుండలిని చేసుకుంటుంది పిదప ఆ గుడ్డులపై తనే కాటు వేస్తుంది. దానివలన గుడ్డు పగిలిపోతుంది. అందులోంచి బిడ్డ బయటకి రాగానే, దానిని నాగిణి తినేస్తుంది. కాటు వేస్తున్నప్పుడు గుడ్లన్ని పగులుతుంటాయి ఎందుకంటే నాగిణికి చాలా గుడ్లు ఉంటాయి. ఏ గుడ్లయితే పగులుతాయో వాటి నుండి పిల్లలు బయటకు వస్తాయి. ఒకవేళ ఎద్దైన పిల్ల పాము కుండలి నుండి బయటకు వెళ్లిపోతే బ్రతికిపోతుంది. లేదంటే కుండలిలో ఆ నాగిణి విడిచిపెట్టదు. ఎన్ని పిల్లలైతే ఆ కుండలి లోపల ఉంటాయో వాటన్నింటిని తినేస్తుంది.**

మాయా కాలి నాగిని, అపని జాయే ఖాత్ । కుండలి మే ఛోడై నహి, సౌ బాతోం కి బాత్ ॥

**ఈ విధంగా ఇది కాలబలి యొక్క వలయం. నిరంజనుడి భక్తి పూర్తి సంతులనుండి నామం తీసుకుని చేసిన కూడ ఈ నిరంజనుడి కుండలి (21బ్రహ్మాండాలు) నుండి బయటకు పోలేరు. స్వయంగా బ్రహ్మ, విష్ణు, మహేశ, ఆది మాయా శేరావాలి(దుర్గా) కూడ నిరంజనుడి కుండలిలో ఉన్నారు. ఈ అమాయకులు అవతారం ధరించి వస్తారు మరియు జన్మ మృత్యువు యొక్క చక్రంలో పడి తిరుగుతారు. ఇందువలన విచారం చేయండి సోహం జపం ఎద్దైతే ధ్రువ మరియు ప్రహల్లాద్ మరియు సుఖదేవ ఋషి జపించినారు, వారు కూడ దాటలేక పోయారు. ఎందుకంటే శ్రీ విష్ణు పురాణం యొక్క ప్రథమ అంశం అధ్యాయం 12 శ్లోకం 93 లో పేజి సం. 51పై రాసి ఉంది ధ్రువ కేవలం ఒక కల్పం అనగా ఒక వెయ్యి చతుర్యుగ్ వరకి మాత్రమే ముక్తుడు. ఇందువలన కాల లోకంలోనే ఉండిరి. మరియు 'ఓం నమో భగవతే వాసుదేవాయ' మంత్రం జపించు భక్తులు కూడ కృష్ణుడి వరకి భక్తి చేస్తున్నారు, వారు కూడ 84 లక్షల యోనిల యందు తిరుగుతు ఉండటాన్ని తప్పించుకోలేరు. ఇది పరమ పూజ్య కబీర్ సాహెబ్ జీ మరియు ఆదరణీయ గరీబదాస్ సాహెబ్‌జీ మహారాజ్ గారి వాణి ప్రత్యక్ష ప్రమాణం ఇస్తుంది.**

అనన్త కోటి అవతార హై, మాయా కే గోవిన్ద। కర్తా హో హో అవతరే, బహుర్ పడే జగ ఫంధ్॥

**సతపురుష కబీర్ సాహెబ్ గారి భక్తి ద్వారానే జీవుడు ముక్తి అవగలడు.**

**ఎప్పటివరకైతే జీవుడు సతలోకానికి తిరిగి వెళ్లడో అప్పటివరకి కాల్ లోకంలో ఈదే విధంగా కర్మలు చేస్తాడు మరియు నామ మరియు దాన ధర్మాల ద్వారా సంపాదించుకున్న దానిని స్వర్గ రూపి హోటల్‌లో ఖర్చుచేసి తిరిగి కర్మాధారంపై 84 లక్షల యోనిల శరీరంలో కష్టాన్ని అనుభవించు కాల్ లోకంలోని వలయంలో తిరుగుతు ఉంటాడు. మాయ (దుర్గా) నుండి ఉత్పత్తి అయి కోట్లాది గోవిందులు (బ్రహ్మ విష్ణు శివులు) మరిణించినారు. భగవానుడి అవతారం ధరించి వచ్చియుండిరి. పిదప కర్మ**

**బంధనలో బంధింపబడి కర్మలని అనుభవించి 84 లక్షల యోనిల యందు వెళ్లిపోయిరి. ఎలాగైతే భగవాన్ విష్ణువుకి దేవర్షి నారదుడి శాపం తగిలింది. వారు శ్రీ రామచంద్ర రూపంలో అయోధ్యకు వచ్చారు. పిదప శ్రీ రామ రూపంలో వాలిని చంపారు. ఆ కర్మ యొక్క దండన అనుభవించడానికి శ్రీ కృష్ణుడి జన్మ ఎత్తినారు. పిదప వాలి యొక్క ఆత్మ వేటగాడు అయింది మరియు తన పగని తీసుకుంది. శ్రీ కృష్ణుడి కాలియందు విషపూరిత బాణాన్ని ప్రయోగించి వధించినాడు. మహారాజ్ గరీబ్‌దాస్ తన వాణి యందు అంటారు:–**

బ్రహ్మ విష్ణు మహేశ్వర మాయా, ఔర్ ధర్మరాయ కహియే ।
ఇన్ పాంచో మిల్ పరపంచ్ బనాయా, వాణి హమరి లహియే ॥
ఇన్ పాంచో మిల్ జీవ్ అటకాయే, జుగన్ –జుగన్ హమ్ ఆన్ ఛూటాయే।
బంది ఛోడ్ హమారా నామ్, అజర అమర్ హై అస్థిర్ ఠామ్ ॥
పిర్ పైగంబర్ కుతూబ్ ఔలియా, సుర నర మునిజన్ జ్ఞాని ।
యేతా కో తో రాహ్ న పాయా, జమ కే బందే ప్రాణి ॥
ధర్మరాయ కి ధుమా–ధామి, జమ పర జంగ చలాఊ ।
జోరా కో తో జాన్ న దుంగా, బాంధ్ అదల్ ఘర్ ల్యాఊం ॥
కాల్ అకాల్ దోహు కో మోసుం, మహాకాల్ సిర్ ముందు ।
మై తో తఖ్త హజురి హుకమి, చోర్ ఖోజ కుం ధుందు ॥
ములా మాయా మగ్ మే బైంఠి, హంసా చున్–చున్ ఖాయి ।
జ్యోతి స్వరూపి భయా నిరంజన్, మై హి కర్తా భాయి ॥
సంహస అఠాసి దిప మునిశ్వర్ , బంధే మూలా డోరి ।
ఏత్యాం మే జమ్ కా తలబానా, చలియే పురుష్ కిశోరి ॥
మూలా కా తో మాథా దాగుం, సతకి మోహర్ కరుంగా ।
పురుష్ దిప కు హంస చలాఊ, దరా న రోకన్ దుంగా ॥
హమ తో బంది ఛోడ్ కహావా (, ధర్మరాయ హై చకవై ।
సతలోక కి సకల సునావా, వాణి హమరి అఖవై ॥
నౌ లఖ్ పటట్న్ ఊపర్ ఖేలుం, సాహదరే కుం రోకుం ।
ద్వాదస కోటి కటక సబ్ కాటుం, హంస పఠాఊ మోఖుం ॥
చౌదహ భువన్ గమన్ హై మేరా, జల్ థల్ మే సరబంగి ।
ఖాలిక్ ఖలక్ ఖలక్ మే ఖాలిక్, అవిగత్ అచల్ అభంగి ॥
అగర్ అలిల చక్ర హై మేరా, జిత సే హమ్ చల్ ఆయే ।
పాంచో పర్ ప్రవానా మేరా, బంధి ఛూటవన్ ధాయే ॥
జహా ఓంకార్ నిరంజన్ నాహి, బ్రహ్మ విష్ణు వేద నహి జాహి ।
జహా కరతా నహి జాన్ భగవానా, కాయా మాయా పిండ న ప్రాణా ॥
పాంచ తత్వ తినో గుణ నాహి, జోరా కాల్ దిప నహి జాహి ।
అమర్ కరుం సతలోక పఠుఊ, తాతైం బంది ఛోడ్ కహాఊ ॥

**కబీర్ పరమేశ్వరుడి మహిమని తెలుపుచూ ఆదరణీయ గరీబదాస్ సాహెబ్ అంటున్నారు మా ప్రభువు కబీర్ బంద విముక్తులు. బంధి ఛోడ్ యొక్క భావార్థం ఏమిటంటే కాల్ యొక్క కారాగారం నుండి విడిపించువాడు. కాల్ 21 బ్రహ్మాండాలో సర్వ ప్రాణులు పాపాల కారణంచె కాల్ కి బందిలుగా ఉ**

న్నారు. పూర్ణ పరమాత్మా కబీర్ సాహెబ్ పాపం యొక్క వినాశనం చేస్తారు. పాపాల వినాశనం బ్రహ్మ్, పరబ్రహ్మ్, బ్రహ్మ, విష్ణు మరియు శివుడు చేయలేరు. కేవలం ఎలాంటి కర్మ చేస్తామో, అలాంటి ఫలాన్ని ఇస్తారు. అందువలన యజుర్వేదం అధ్యాయం **5** యొక్క మంత్రం **32**లో రాసి ఉంది 'కవిరంఘారిరసి' కవిర్దేవ్ (కబీర్ పరమేశ్వర్) పాపాలకి శత్రువు. 'బమ్భారిరసి' బందనాలకి శత్రువు అనగా బందిని విడిపించువారు.

ఈ ఐదింటి (బ్రహ్మ-విష్ణు-శివ-మాయా మరియు ధర్మరాయ) పైన సతపురుష పరమాత్మా (కవిర్దేవ్) ఉన్నారు. వారు సతలోకానికి యజమాని. మిగిలిన సర్వ పరబ్రహ్మ్-బ్రహ్మ్ మరియు బ్రహ్మ-విష్ణు-శివ మరియు ఆది మాయ నాశనం కల పరమాత్ములు. మహాప్రళయంలో వీరు మరియు వీరి లోకాలన్నియు సమాప్తం అవుతాయి. సాధారణ జీవుని కంటే వెయ్యిరెట్లు పొడవుగా వీరి ఆయుష్షు ఉంటుంది. కానీ ఏ సమయంఐతే నిర్ధారించబడినదో అది ఒకరోజు ఖచ్చితంగా అవుతుంది. ఆదరణీయ గరీబ్‌దాస్ జీ మహారాజ అంటున్నారు :

శివ బ్రహ్మ కా రాజ్, ఇంద్ర గినతి కహా । చార్ ముక్తి వైకుంఠ సమజ్, యేతా లహ్యా ॥
సంఖ జుగన్ కి జుని, ఉమ్ర బడ ధారియా । జా జనని కుర్బాన్, సు కాగజ్ పారియా ॥
యేతి ఉమ్ర బులంద్ మరైగా అంత రే । సతగురు లగే న కాన్, న భైంటే సంత్ రే ॥

సంఖ యుగంతో సమానమైన ఆయుస్సు ఉన్న కూడ అది ఒక రోజు సమాప్తం ఖచ్చితంగా అవుతుంది. ఒకవేళ సతపురుష పరమాత్మా కబీర్ సాహిబ్ ద్వారా నియమించబడిన పూర్ణ సంత్ (గురు) ఎవరైతే మూడు నామాల మంత్రాన్ని (ఓం +తత్+సత్ సాంకేతికం) ఇస్తాడు. మరియు అతనికి పూర్ణ సంత ద్వారా నామదానం చేయడానికి ఆదేశం ఉందో, అతని ద్వారా ఉపదేశం పొంది నామం యొక్క సంపాదన (సాధన) చేసినచో మనం సతలోకంలో అధికారి హంసలం అవగలము. సత్యసాధనా లేకుండా దీర్ఘాయువు ఏమియు పనికి రాదు, ఎందుకంటే నిరంజనుడి లోకంలో దు:ఖమే ఉంది.

కబీర్ , జీవనా తో థోడా హి భలా, జై సత్ సుమరన్ హెూయ్ ।
లాఖ వర్ష కా జీవనా, లేఖై ధరై నా కోయ్ ॥

కబీర్ సాహిబ్ తన (పూర్ణ బ్రహ్మ్) చిరునామాని స్వయంగా చెబుతారు ఏమనంటే ఈ పరమాత్మలకీ పైన అనంత భుజాలు కల పరమాత్మ సతపురుషుడు ఉన్నారు, ఎవరైతే సత్యలోకం (సచ్ఛఖండ, సత్‌ధామం) లో ఉంటారు మరియు ఆయన అంతర్గతంగా సర్వలోకాలు (బ్రహ్మ్ యొక్క **21** బ్రహ్మండాలు, బ్రహ్మ, విష్ణు మరియు శివ శక్తి లోకాలు మరియు పరబ్రహ్మ్ యొక్క ఏడు సంఖ బ్రహ్మ్మండాలు మరియు అన్య సర్వ బ్రహ్మ్మండాలు) వస్తాయి మరియు అక్కడికి సత్యనామం-సారనామం యొక్క జపం ద్వారా వెళ్లవచ్చు, ఎద్దైతే పూర్ణ గురువు ద్వారా ప్రాప్తించబడుతుంది. సచ్ఛఖండ (సతలోకం) లోకి ఏ ఆత్మయితే వెళ్లిపోతుందో, దాని పునర్జన్మ అవదు. సతపురుష్ (పూర్ణబ్రహ్మ్) కబీర్ సాహెబ్ (కవిర్దేవ్) యే అన్య లోకాలలో స్వయంగా వివిధ నామంలతో విరాజమానులై ఉన్నారు. ఎలాఐతే అలఖ లోకంలో అలఖ పురుష్, అగమ లోకంలో అగమ పురుష్ మరియు అనామి లోకంలో అనామి పురుష రూపంలో విరాజితులై ఉన్నారు. ఇవి వారికి కల ఉపమాత్మక నామములు, కానీ వాస్తవిక నామం ఆ పూర్ణ పురుషుడిది కవిర్దేవ్ (భాషా భేదం వలన కబీర్ సాహెబ్) యే.

## "ఆదరణీయ నానక్ సాహెబ్ గారి వాణి యందు సృష్టి రచనా సంకేతం"

**శ్రీ నానక్ సాహెబ్‌జీ గారి అమృతవాణి, మహలా 1, రాగ బిలావలూ, అంశ 1 (గురు గ్రంథం పేజి 839)**

ఆపే సచు కిఆ కర్ జోడి । అండజ్ ఫోడి జోడి విఛోడ్ ॥

ధరతి ఆకాశ్ కియే బైసణ కఉ థాఉ । రాతి దినంతు కిఏ భఉ-భాఉ ॥
జిన్ కిఏ కరి వేఖణహారా । (3)
త్రితిఆ బ్రహ్మా-బిసను-మహెసా । దేవి దేవ ఉపాఏ వేసా ॥ (4)
పఉణ పాణి అగని బిసరాఉ । తాహి నిరంజన్ సాచో నాఉ ॥
తిసు మహి మనుఆ రహిఆ లివ లాయి । ప్రణవతి నానకు కాలు న ఖాయి॥10

**భావార్థం ఏమిటంటే నిజ పరమాత్మా (సతపురుషుడు) స్వయంగానే తన చేతులతో సర్వ సృష్టి రచనా చేశారు. ఆయనే గుడ్డుని తయారుచేసిరి, పిదప పగులకొట్టిరి మరియు అందులోంచి జ్యోతి నిరంజన్ వచ్చినాడు. ఆ పూర్ణ పరమాత్మనే సకల ప్రాణులు ఉండుటకు భూమి,ఆకాశం,గాలి, నీరు మొదలగు ఐదు తత్వంలు రచించిరి. తన ద్వారా రచిత సృష్టికి స్వయం సాక్షియై ఉన్నారు. వేరెవ్వరు ఈ విషయ సమాచారాన్ని ఇవ్వలేరు. గుడ్డు పగలడంవలన బయటకు వచ్చిన నిరంజనుడి తరువాత ముగ్గురి శ్రీ బ్రహ్మాగారి, శ్రీ విష్ణుగారి మరియు శ్రీ శివగారి ఉత్పత్తి జరిగినది మరియు అన్య దేవిదేవతలు ఉత్పన్నం అయినారు మరియు లెక్కించవీలుకానీ జీవుల ఉత్పత్తి జరిగింది. దాని తరువాత మిగతా దేవతల జీవన చరిత్ర మరియు అన్య ఋషుల అనుభవంతో ఆరు శాస్త్రములు మరియు పద్దెనిమిది పురాణములు తయారైనవి. పూర్ణ పరమాత్మా యొక్క నిజనామం (సత్యనామం) యొక్క సాధన శ్రద్ధగల మనసుతో చేయడం వలన మరియు గురు మర్యాదలో ఉండువారిని (ప్రణవతి) కాల్ తినదు అని శ్రీ నానక్ జీ అంటున్నారు.**

**రాగ మారు (అంశ) అమృతవాణి మహలా 1 (గు. గ్ర. పేజి 1037**

సునహు బ్రహ్మా, బిసను, మహెసు ఉపాఏ । సునే వరతే జుగ్ సబాఏ ॥
ఇసూ పద బిచారే సో జను పూరా । తిస్ మిలిఏ భరమూ చూకాఇదా ॥ (3)
సామ వేదు, రుగ జుజరు అథరబణు । బ్రహమే ముఖ మాఇఆ హై త్రైగుణ ॥
తా కి కిమత్ కహి న సకై । కో తిఉ బోలే జిఉ బూలాఈదా ॥ (9)

**సారాంశం:- ఏ సంత్ పూర్ణ సృష్టి రచనని వినిపిస్తాడు మరియు చెబుతాడు,ఏమనంటే గుడ్డు యొక్క రెండు భాగాలై ఎవరు వచ్చారు, ఎవరైతే పిదప బ్రహ్మాలోకం యొక్క శూన్యంలో అనగా గుప్త స్థానం పై బ్రహ్మా-విష్ణు-శివ గారి ఉత్పత్తి చేసిరి మరియు ఆ పరమాత్మా ఎవరు? ఎవరైతే బ్రహ్మా (కాల్) యొక్క ముఖం నుండి నాలుగు వేదాలని (పవిత్ర ఋగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అథర్వవేదం) ఉచ్చరింపచేసినారు, ఆ పూర్ణ పరమాత్మా ఎలా అంటే అలా ప్రతిఒక్క ప్రాణిని పిలుస్తాడు. ఈ సర్వ జ్ఞానంను చెప్పునటువంటి సంత్ దొరికితే ఆయన వద్దకి వెళ్లండి మరియు ఆయనే అన్ని సందేహాలని పూర్తిగా తీర్చగలడు, ఆయనే పూర్ణ సంత్ అనగా తత్వదర్శి సంత్.**

**శ్రీ గురు గ్రంథ సాహెబ్ పేజి 929 అమృతవాణి శ్రీ నానక్ సాహెబ్ జీ గారి రాగ రామకలి మహలా 1 దఖణి ఓఅంకార్**

ఓఅంకారి బ్రహ్మా ఉతపతి । ఓఅంకారు కిఆ జిని చిత్ । ఓఅంకారి సైల్ జుగ భఏ । ఓఅంకారి బేద్ నిరమయే । ఓఅంకారి సబది ఉధరే । ఓఅంకారి గురుముఖి తరే । ఓనమ్ అఖర్ సూణహు బిచారూ ।ఓనమ్ అఖరు త్రిభవణ్ సారు ।

**శ్రీ నానక్ సాహెబ్ చెప్పుచున్నారు ఓంకార్ అనగా జ్యోతినిరంజన్ ద్వారా బ్రహ్మాగారి ఉత్పత్తి జరిగింది. చాలా యుగాలు సంతోషంగా ఉండిన తరువాత ఓంకార్ (బ్రహ్మా) వేదాలను ఉత్పత్తి చేశాడు అవి బ్రహ్మాగారికి ప్రాప్తించాయి. మూడు లోకాల భక్తి యొక్క కేవలం ఒక ఓం మంత్రమే వాస్తవంలో జపం చేయడానికి ఉంది. ఈ ఓం శబ్దాన్ని పూర్ణ సంత్ నుండి ఉపదేశం తీసుకుని అనగా గురు ధారణ**

**చేసి జపం చేయదం వలన ఉద్ధరణ జరుగుతుంది.**

**విశేషం:- శ్రీ నానక్ సాహెబ్ గారు మూడు మంత్రాల (ఓం+తత్+సత్) స్థాన స్థానం పై రహస్యాత్మక వివరణ ఇచ్చియున్నారు. దానిని కేవలం పూర్ణ సంత్‌యే తెలుసుకోగలదు మరియు మూడు మంత్రాల జపంను ఉపదేశీలకు తెలియజేస్తారు.** పేజి 1038

ఉత్తమ్ సతిగురు పురుష్ నిరాలే, సబది రతే హరి రస్ మతవాలే ।
రిధి, బుధి, సిధి, గిఆన్ గురు తే పాఇఏ, పూరే భాగ్ మిలాఈదా ॥ (15)
సతిగురు తే పాఏ బిచారా, సూన్ సమాధి సచే ఘరబారా ।
నానక్ నిరమల్ నాదు సబద్ ధూని, సచూ రామైం నామి సమాఇదా (17) ॥5॥17॥

**భావార్థం:- వాస్తవిక జ్ఞానంను ఇచ్చు సతగురువైతే అపూర్వమైన (నిరాలే) వారు, వారు కేవలం నామ జపాన్ని జపిస్తారు, అన్య హఠయోగం సాధన చెప్పరు. ఒకవేళ మీకు ధనం,సంపద, పదవి, బుద్ధి లేదా భక్తి శక్తి కూడా కావాలంటే ఆ భక్తి మార్గం యొక్క జ్ఞానం పూర్ణ సంతయే ప్రసాదిస్తాడు. అలాంటి పూర్ణ సంత్ పెద్ద భాగ్యంతో లభిస్తాడు. ఆ పూర్ణ సంతయే వివరణగా చెబుతాడు పైన ఆకాశంలో తన వాస్తవిక ఇల్లు (సతలోకం) పరమేశ్వరుడి రచించిన దాని గురించి.**

**అందులో ఒక వాస్తవిక సార నామ శబ్దం అవుచున్నది. ఆ ఆనందంలో అవినాశి పరమేశ్వర్ యొక్క సార శబ్దంతో కలిసిపోతారు అనగా ఆ వాస్తవిక సుఖదాయి స్థానంలో నివాసం అవగలదు, మిగతా నామాలు మరియు అసంపూర్తి గురువుల వలన కాజాలదు.**

**ఆంశిక అమృతవాణి మహలా పహలా (శ్రీ గు.గ్ర. పేజి 359-360)**

సివ నగరి మహి ఆసణి బైసఉ కలప్ త్యాగి వాదం । (1)
సింఙి సబద సదా ధూని సోహై అహినిసి పూరై నాదం । (2)
హరి కిరతి రహ్ రాసి హమారి గురు మూఖ పంథ్ అతీత్ । (3)
సగలి జోతి హమారి సంమిఆ నానా వరణ అనేకం ।
కహ నానక సుణి భరథరి జోగి పారబ్రహ్మ్ లివ ఏకం । (4)

**శ్రీ నానక సాహెబ్ గారు అంటున్నారు హే భరథరి యోగిజీ ! మీ సాధనా భగవాన్ శివుడి వరకె, దాని ద్వారా మీకు శివనగరిలో స్థానం దొరికింది మరియు శరీరంలో ఎదైతే సింగి శబ్దం మొదలగునది అవుతున్నదో అది ఈ కమలంములదే మరియు టెలివిజన్ మాదిరి ప్రత్యేక దేవలోకం నుండి శరీరంలో వినిపిస్తున్నది.**

**మేము మాత్రము ఒక పరమాత్మా పరబ్రహ్మ అనగా అందరికంటే పైన ఏ పూర్ణ పరమాత్మా ఉన్నాడు. ఆ పరమాత్మలో లీనం (అనన్య మనస్సుతో లగ్నం) మవుతాము.**

**మేము బాహ్య ఆడంబరాలు (భస్మం పూసుకునుట, చేతిలో కట్టె పట్టుకునుట) చేయం. నేనైతే అన్ని ప్రాణులని ఒక పూర్ణ పరమాత్మ (సతపురుష్) సంతానంగా భావిస్తాను. అందరు ఆ శక్తితోనే చలించుచున్నారు. మా చిహ్నం ఐతే నామ జపం గురు ద్వారా పొంది చేయుటయే మరియు క్షమించడం మా వేషభుషా (బాణా). నేనైతే పూర్ణ పరమాత్మా యొక్క ఉపాసకుడను మరియు పూర్ణ సతగురు యొక్క భక్తి మార్గం దీనికంటే భిన్నంగా ఉంటుంది.**

**అమృతవాణి రాగ ఆసా మహలా 1 (శ్రీ గురు గ్రంథ సాహిబ్ పేజి 420)**

॥ఆసా మహలా 1॥ జిని నామూ విసారిఆ దుజై భరమి భూలాఈ। ములూ ఛోడి డాలి లగె కిఆ పావహి ఛాయి ॥1॥ సాహిబు మేరా ఏకు హై అవరు నహి భాయి । కిరపా తే సుఖు పాఇఆ సాచే పరథాయి ॥3॥ గురు కి సేవా సో కరే జిసు ఆపి కరాఏ । నానాక్ సిరు దే ఛుటిఐ దరగహ్ పతి పాఏ ॥8॥18॥

శ్రీ నానక సాహెబ్ గారు అంటున్నారు ఎవరైతే పూర్ణ పరమాత్మ వాస్తవిక నామాన్ని మరిచిపోయి మిగతా భగవాను నామ జపంలో భ్రమిస్తున్నారో, వారఐతే ఎలా చేస్తున్నారంటే మూలాన్ని (పూర్ణ పరమాత్మాని) వదిలి కొమ్మల (మూడు గుణాల రూపి రజగుణ–బ్రహ్మా, సతగుణ–విష్ణు, తమగుణ–శివుడు) పోషణ (పూజ) చేస్తున్నారు. ఆ సాధన వలన ఎలాంటి సుఖం కలగదు అనగా మొక్క ఎండిపోతే నీడలో కూర్చొలేరు. భావార్థం ఏమిటంటే శాస్త్రవిధి రహితంగా సాధన చేయడం వ్యర్థమైనది.ఏమియు లాభం కాదు. ఈ ప్రమాణమే పవిత్ర గీతా అధ్యాయం 16 శ్లోకం 23-24 లోను ఉంది. ఆ పూర్ణ పరమాత్మాని పొందటానికి మనసుకి నచ్చిన సాధనని త్యాగం చేసి పూర్ణ గురుదేవులకి సమర్పించి మరియు సత్యనామంను జపించడం వలనే మోక్షం సంభవం, లేదంటే మృత్యువు తరువాత నరకంకు వెళ్లుతారు.

**శ్రీ గురు గ్రంథ సాహెబ్ పేజి సంఖ్య 843-844**

॥ బిలావలూ మహలా 1 ॥ మై మన్ చాహు ఘణా సాచి విగాసి రామ। మోహి ప్రేమ పిరే ప్రభు అబినాశి రామ ॥ అవిగతో హరి నాథు నాథహ్ తిసై భావ సొ థిఐ। కిరపాలూ సదా దఇఆలు దాతా జిఆ అందరి తుం జిఐ। మై ఆధారు తేరా తు ఖసము మేరా మై తాణు తకిఆ తెరఓ। సాచి సుచా సదా నానక్ గురసబది ఝుగరూ నిబెరఓ ॥4॥2॥

శ్రీ నానక సాహెబ్ గారు అంటున్నారు అవినాశి పూర్ణ పరమాత్మా నాథుల యొక్క నాథుడు అనగా దేవతల యొక్క దేవుడు (సర్వ ప్రభువులు శ్రీ బ్రహ్మగారు, శ్రీ విష్ణుగారు, శ్రీ శివగారు మరియు బ్రహ్మా మరియు పరబ్రహ్మా పైన కూడ నాథుడు ఉన్నాడు అనగా స్వామి ఉన్నాడు.) నేనైతే నిజ నామాన్ని హృదయంలో నింపుకుని ఉన్నాను. హే పరమాత్మా ! సకల ప్రాణుల జీవనాధారం కూడ మీరే. నేను మీ యొక్క ఆశ్రయంలో ఉన్నాను. మీరు నాకు యజమాని. మీరే గురు రూపంలో వచ్చి సత్యభక్తి యొక్క నిర్దేశిత / నిర్ణయాత్మక జ్ఞానంను ఇచ్చి కోట్లాట లేకుండా చేసినారు. అనగా అన్ని సందేహాలకి సమాధానం ఇచ్చారు.

**శ్రీ గురు గ్రంథ సాహెబ్ పేజి సంఖ్య 721, రాగ తిలంగ మహలా 1**

యక్ అర్జ గూఫతమ్ పేశ తో దర కున్ కరతార్।
హక్కా కబీర్ కరిమ తు బెఐబ్ పరవరదిగార్।
నానక బూగోయద్ జన తురా తేరే చాకరాం పాఖాక।

హే (హక్కా కబీర్) మీరు సతకబీర్ (కున కరతార్) శబ్ద శక్తితో రచనా చేయునటువంటి శబ్ద స్వరూపి ప్రభు అనగా సర్వ సృష్టి రచనా చేయువారు, మీరే (బేఎబ్ పరవరదిగార్) , అందరి పాలన కర్తా, దయాలు ప్రభువులు, నేను మీ దాసులకి దాసుడను.

**శ్రీ గురు గ్రంథ సాహెబ్ పేజి సంఖ్య 24. రాగ సిరి మహలా 1**

తేరా ఏక్ నామ తారే సంసార్, మై ఇహో ఆస్ ఇహో ఆధార్।
నానక్ నిచ కహై బిచార్, ధాణక రూప రహా కరతార్।

పై అమృతవాణి ప్రమాణికరిస్తుంది ఏమిటంటే కాశీలో ధాణక్ (నేయువాడు–జులాహా) ఉన్నాడో ఆయనే ఈ సమూహం మొత్తం యొక్క సృష్టికర్తా. అతి ఆధీనులై శ్రీ నానక్ సాహెబ్ జీ అంటున్నారు నేను సత్యం చెబుతున్నాను ఈ ధాణక్ అనగా కబీర్ నేయువాడు యే పూర్ణ బ్రహ్మా (సతపురుషుడు).

విశేషం:- పై ప్రమాణాలతో సాంకేతిక జ్ఞానంతో ప్రమాణితమవుతుంది సృష్టి రచనా ఏ విధంగా జరిగింది. ఇక పూర్ణ పరమాత్మాని పొందాలి. ఇది పూర్ణ సంత్ నుండి నామం తీసుకోవడం వలనే సంభవం అవుతుంది.

## "అన్య(వేరే)సంత్‌ల ద్వారా సృష్టి రచనా యొక్క కల్పిత కథలు"

వేరే సంత్‌ల ద్వారా ఏదైతే సృష్టి రచనా జ్ఞానం చెప్పబడినదో అది ఎలా ఉంది? కృపతో చదవండి :- సృష్టి రచనా విషయంలో రాధాస్వామి పంథ సంత్‌ల మరియు ధన్-ధన్ సతగురు పంథ్ యొక్క సంత్‌ల విచారాలు :-

**పవిత్ర పుస్తకం జీవన చరిత్ర పరమ సంత్ బాబా జయమల్ సింహజీ మహారాజ్ పేజి నం. 102-103 నుండి "సృష్టి రచనా" (సావన్ కృపాల్ పబ్లికేషన్, ఢిల్లీ)**

'మొదట సతపురుషుడు నిరాకారుడిగా ఉండెను, పిదప ఆకారంలోకి రావడంతో పైన గల మూడు నిర్మలమైన మండలాలు (సతలోకం, అలఖలోకం అగమలోకం) తయారైనవి మరియు ప్రకాశం మరియు మండలాల యొక్క నాదం తయారైంది.

**పవిత్ర పుస్తకం సారవచన (నసర్) ప్రకాశకులు :- రాధాస్వామి సత్సంగ సభా, దయాల్‌బాగ ఆగరా, "సృష్టి రచనా" పేజి 81**

మొదట అంధకారం ఉండెను. అందులో పురుషుడు శూన్య సమాధిలో ఉండెను.అప్పుడు ఏలాంటి రచనా జరగలేదు.ఎప్పుడైతే ఆనందం (మౌజ్) అయిందో అప్పుడు శబ్దం ప్రకటితమైనది మరియు దాని నుండి సర్వ రచనా జరిగింది, మొదట సతలోకం మరియు పిదప సతపురుషుడి కళతో మూడు లోకాలు మరియు సర్వం విస్తరించబడినది.

**ఈ జ్ఞానం ఎలాఉంది అంటే ఒక సమయంలో ఒక పిల్లవాడు ఉద్యోగం కోసం ఇంటర్వ్యూ ఇవ్వడానికి వెళ్లాడు. అధికారి అడిగాడు నీవు మహాభారతాన్ని చదివావా అని. బాలుడు అంటాడు వేళ్లపై సమాధానం చెప్పగలను అని. అధికారి ప్రశ్నిస్తాడు పంచ పాండవుల పేర్లు చెప్పు? బాలుడు ఉత్తరం ఇస్తాడు ఒకరు భీముడు , ఒకరు అతని పెద్ద అన్నయ్య , ఒకరు అతని కంటే చిన్నవాడు, ఇంకొకరు ఉండెను మరియు ఒకరి పేరు మరిచిపోయాను. పైన కల సృష్టి రచనా జ్ఞానం ఇలానే ఉంది.**

సతపురుష్ మరియు సతలోకం యొక్క మహిమని చెప్పువారు మరియు ఐదు నామాలు (ఓంకార్ - జ్యోతి నిరంజన్ -రరంకార-సోహం-సత్యనామం) ఇచ్చువారు మరియు మూడు నామాలు (అకాల మూర్తి-సతపురుష్-శబ్ద స్వరూపి రామ్) ఇచ్చు సంత్‌ల ద్వారా రచిత పుస్తకముల నుండి కొంత ముగింపు :-

**సంతమత్ ప్రకాష్ భాగ 3 పేజి 76 పై రాసి ఉంది "సచ్ఛఖండ లేదా సతనామ్ నాలుగవ లోకం", ఇక్కడ 'సతనామా'న్ని స్థానం అని చెప్పినారు. తరువాత ఈ పవిత్ర పుస్తకం పేజి నం. 79 రాసి ఉంది. "ఒక రాముడు దశరథుడి కూమారుడు, రెండవ రాముడు 'మనస్సు', మూడవ రాముడు 'బ్రహ్మ', నాలుగవ రాముడు 'సతనామ్', ఈయన నిజ రాముడు". పవిత్ర పుస్తకం సంతమత ప్రకాశ మొదటి భాగం పేజి నం. 17 పై రాసి ఉంది " అది సతలోకం, దానినే సతనామం అని అంటారు". పవిత్ర పుస్తకం సార వచన నసర యాని వార్తిక్ పేజి నం. 3 పై రాసి ఉంది "ఇప్పుడు అర్థం చేసుకోవాలి రాధాస్వామి పదం అందరి కంటే ఉన్నతమైనది, దేనినైతే సంత్‌లు సతలోకం మరియు సచ్ఛఖండ మరియు సార శబ్దం మరియు సత శబ్దం మరియు సతనామం మరియు సతపురుష్ చేసి గానం చేసిరి". పవిత్ర పుస్తకం సారవచన (నసర్) ఆగరా ద్వారా ప్రకాశిత పేజి 4 పై కూడ పైన కల వివరణే ఉంది. పవిత్ర పుస్తకం 'సచ్ఛఖండ కి సడక్' పేజి నం. 226 "సంతుల దేశం సచ్ఛఖండ లేదా సతలోకం, దానినే సతనామ-సతశబ్ద-సారశబ్ద అని అంటారు".**

**విశేషం:- పై వ్యాఖ్యా ఏలా అనిపిస్తుందంటే ఎవరైతే జీవితంలో నగరాన్ని చూడలేదో, కారు చూడలేదో మరియు పెట్రోల్ చూడలేదో, డ్రైవరు గుర్చి తెలియదో అతను తన తోటి వారితో అంటాడు నేను నగరానికి వెళ్తాను, కారులో కూర్చుండి ఆనందం పొందుతాను. తరువాత తన తోటివారు అడిగారు**

# భక్తి మర్యాద

## నామం(దీక్షా)తీసుకును వ్యక్తులు తెలుసుకోవల్సిన ఆవశ్యక విషయాలు

**1. పూర్ణ గురువు యొక్క గుర్తింపు :-**

నేడు కలియుగంలో భక్త సమాజం ఎదుట పూర్ణ గురువుని గుర్తుపట్టుట అనునది మిక్కిలి చిక్కుముడిగల ప్రశ్నగా తయారై ఉంది. కానీ దీనికి చాలా చిన్న మరియు సాధారణమైన జవాబు ఉంది. ఏమిటంటే ఏ గురువు శాస్త్రాల ఆధారంగా భక్తి చేస్తారు మరియు తన అనుచరులు అనగా శిష్యుల ద్వారా చేయిస్తారో ఆయనే పూర్ణ సంత్ అవుతాడు. ఎందుకంటే మన ధార్మిక గ్రంథాలు- కబీర్ సాహెబ్ వాణి, నానక్ సాహెబ్ వాణి, సంత్ గరీబ్‌దాస్‌జీ మహరాజ్ గారి వాణి, సంత్ ధర్మదాస్‌జీ సాహెబ్‌గారి వాణి, వేదాలు, గీతా, పురాణాలు, ఖురాన్, పవిత్ర బైబిల్ మొదలగునవి. భక్తి మార్గం యొక్క సంవిధానమును బోధిస్తాయి. ఏ సంత్ కూడా శాస్త్రాల అనుసారంగా భక్తి సాధనని చెప్పి, భక్త సమాజానికి మార్గ నిర్దేశం చేస్తారో ఆయనే పూర్ణ సంత్ అవుతాడు. లేదంటే అతడు భక్త సమాజం యొక్క చెడ్డ శత్రువు (దుర్మార్గుడు) అవుతాడు. అతడు శాస్త్రాలకి విరుద్ధమైన సాధన చేయిస్తాడు. ఈ అమూల్యమైన మానవ జన్మతో ఆటలు ఆడుచున్నాడు. ఇలాంటి గురువు లేదా సంత్‌ని భగవంతుడి న్యాయాలయంలో, ఘోర నరకంలో తలకిందులుగా (వ్యతిరేకంగా) వ్రేలాడదీయబడుతాడు.

ఉదహరణకి ఎవరైన ఉపాధ్యాయుడు విషయసూచి (సెలబస్) కి అనుగుణంగా కాకుండా వేరే శిక్షణని ఇస్తే అతడు ఆ విద్యార్థులకి శత్రువు అవుతాడు.

**గీతా అధ్యాయం 7 శ్లోకం 15**

న, మామ్, దుష్కృతిన్:, మూఢా:, ప్రపద్యన్తే, నరాధమా:,
మాయయా, అపహృతజ్ఞానా:, ఆసురమ్, భావమ్, ఆశ్రితా:॥

**అనువాదం:-** మాయ ద్వారా ఎవరి జ్ఞానం హరింపబడి ఉందో అలాంటి అసూర స్వభావాన్ని ధారణ చేసియున్న మనుషులలో నీచమైన దూషిత కర్మచేయు మూర్ఖులు నన్ను భజించరు.అనగా వారు మూడు గుణాల (రజోగుణ-బ్రహ్మా, సతగుణ-విష్ణు, తమోగుణ-శివుడు) సాధనయే చేస్తారు.

**యజుర్వేద అధ్యాయం 40 శ్లోకం 10 (సంత రామపాల్‌దాస్‌జీ ద్వారా భాషా-భావం)**

**20** నవంబర్ **2004** రాత్రి కాల్ యొక్క దూతల వలన నా భార్య మృతిచెందిన దానిలాగా అయిపోయింది, పరమేశ్వరుడి అమృత జలం తాగించగానే స్పృహలోకి వచ్చింది. పిదప మేము ఆమెను సతగురుదేవుల వద్దకి తీసుకువచ్చితిమి అపుడు గురుదేవులు అనిరి ఈరోజు ఈమె చనిపోవల్సి ఉండెను. కబీర్ పరమేశ్వరులు ఈమె ఆయుస్సుని పెంచినారు మరియు ఇక ఈమె భక్తి చేయాలి అని.

తరువాత **22** నవంబర్ **2004**లో నా భార్యకి సొనిపత్ సత్సంగం లోనే పక్షపాతం వచ్చింది మరియు దాని వలన ఆమె చేతికి బలం తగ్గిపోయింది మరియు ఆ సమయంలోనే సతగురువుగారి చెయ్యి తన చేతిలో కనిపించసాగింది మరియు సుమారు ఐదు నిమషాలు కనిపిస్తునే ఉండింది. ఎపుడైతే పక్షవాతం యొక్క ప్రభావం సమాప్తం అయినదో అపుడు సతగురువుగారి చెయ్యి అదృష్యమైంది మరియు నేటి వరకి మంచిగానే ఉంది.

సతగురు తత్వదర్శి సంత రామపాల్‌జీ మహారాజ్‌గారు కబీర్ పరమేశ్వరుడి ఉన్నది ఉన్నట్లు కల అవతారంలో వచ్చియున్నారు. వారు సిద్ధం చేసినారు.

గరీబ జమ జౌరా జాసే డరేం, మిటేం కర్మ కే అంక్। కాగజ్ కిరేం దరగహ దయి, చౌధహ్ కోటి న చంప్॥

భక్త సతీష్ దాస్,
ఆర్ ఎల్ ఎఫ్ – 907/17, రాజ్ నగర్ –11, పాలమ్ కాలోని,
న్యూ ఢిల్లీ. సెల్ : 09718184704

**"భక్తిమతి తారా కట్టా పై హద్దులేని కృప అయ్యింది"**

బందిఛోడ్ సతగురు రామపాల్‌జీ మహారాజ్‌గారి చరణమలకి కోటి కోటి సాష్టాంగ ప్రణామములు. నేను తారా కట్టా, జయపూర్ నివాసిని, సంస్కృతంలో యం.ఎ. చేసితిని. రాజస్థాన్ యూనివర్సిటి నుండి బి.ఎ. మరియు సంస్కృతంలో గోల్డ మెడల్ పొందితిని. నేను ఆరు లేఖకుల గీతా, ఉపనిషత్తులు, పురాణములు మరియు అన్ని దర్శన శాస్త్రములు మరియు అన్ని గురువుల ప్రవచనములు విన్నాను కానీ సంతృప్తి కలుగలేదు. ఒకసారి జయపూర్‌లో భాస్కర్ భక్తి చేనల్‌లో సతగురు రామపాల్‌జీ మహారాజ్‌గారి కార్యక్రమమును చూసితిని మరియు 30 నవంబర్ 2003లో నామ ఉపదేశం తీసుకుంటిని. ఆ సమయంలో నేను చాలా రోగాలతో విసుగెత్తి ఉంటిని. మే 1991లో నాకు అల్సరేటివ్ కోలాఇటిస్ పేరుకల రోగం ఉందని తెలిసింది. దీని వలన పెద్ద ప్రేగులో రంధ్రాలు పడుతాయి మరియు మలంలో రక్తం వస్తుంది మరియు దీనికి ఎక్కడ చికిత్స లేదు అని డాక్టరుగారు చెప్పినారు. నాకు 3–6–2002లో పెద్ద పేగులో అల్సర్ 75 సెం.మీ.పెరిగి ఉండెను.10–4–08లో గురుజీ చెప్పడం వలన నేను మందులని మానివేస్తిని. ఇందులో నాలుగు టెబిలెట్స అయితే ఖచ్చితంగా జీవితాంతం వేసుకోవలిసినవి ఉండినవి.23–4–04లో నా ఊపిరితిత్తులలో ఇపెక్షన్ వచ్చింది. అపుడు నేను చికిత్సకి వెళ్లితిని డాక్టరు అనినారు మీకు ఇలాంటి రోగంతో బాదపడుచున్నారు అంటే ఈ సమయంలో మీకు జ్వరం ఉండాల్సింది, బరువు తక్కువగా ఉండాలి మరియు రక్తం కూడ తక్కువగా ఉండాల్సింది కానీ మీరు ఆరోగ్యంగా ఉన్నారు. నేను అన్నాను ఇదంతా మా సతగురు రామపాల్‌జీ మహారాజ్ గారి దయ కర్మఫలం నన్ను బాదించాలని చూస్తుంది కానీ గురుదేవులు దాని ప్రభావంను నాపై పడనివ్వడం లేదు. ఈవిధంగానే భక్తులని పరమాత్మా రక్షిస్తారు. దీనివలన డాక్టరు చాలా ప్రభావితులైనారు. ఒకసారి జనవరి 2009లో ప్రచారం కోసం వెళ్లవల్సి ఉండింది. రాత్రి అంత రక్తం పడింది ఉదయం ఆలోచించాను చనిపోవాలని ఉంటే ప్రచారం చేస్తు చేస్తు చనిపోతాను. మూడవ రోజు ఎలాంటి మందు లేకుండా మంచిగా అయినాను. డా. ఒకసారి అన్నారు కోరటిసూన్ సటిరాయిడ్ ని శరీరం నడవడానికి ప్రతిరోజు తీసుకోవాలి అని అనిరి. కానీ సతగురు రామపాల్‌జీ మహారాజగారు చెప్పడం వలన నేను అన్ని మందులని వదిలివేశాను. నేను ఒక్క మందు కూడ తీసుకోలేదు మరియు ఇపుడు నేను సతగురు రామపాల్‌జీ మహారాజ్‌గారి దయవలన మిక్కిలి ఆరోగ్యంగా ఉంటిని. ఇంత పొడవుగా సాగుతున్న రోగం గురుదేవుల శరణులోకి రాగానే పూర్తిగా మంచిగా అయింది. నేనేం చెబుతున్నానంటే ఇలాంటి సత్యజ్ఞానం మరియు సత్య భక్తి మార్గం పృథ్విపై ఇంక ఎక్కడ లేదు. సతగురు రామపాల్‌జీ మహారాజగారు సాక్షాత్తు పూర్ణ పరమాత్ములే. సత్ సాహెబ్.

సతగురు చరణాలలో సాష్టాంగ ప్రణామం.

భక్తిమతి తారా కట్టా ఫోన్.నం. 09772312335

**" గురు కృప యొక్క మహిమ "**

నేను త్రిలోక దాస్ బైరాగి, ఊరు–డిమరఖేడా, జిల్లా– కటని, యం. పి. యొక్క నివాసిని. నేను తేది 27–6–10లో నామదానంను తీసుకుని ఉంటిని అపుడు నాకు తెలియదు నామదానం కాదు అమృతంను తీసుకుంటున్నానని. నా మాట మీకు అతిశయోక్తిగా అనిపించవచ్చు. కానీ ఒట్టు

గురుదేవుల చరణములది. ఇందులో నేను పొందిన అనుభవం లేదా ఎ ప్రమాణంలు నా ఎదుట జరిగినవో, నేను కల్పన కూడ చేయలేదు. నాతో పాటు ఇలాంటి చమత్కారంలు జరుగుతాయి అని. నామదానం తీసుకొడానికి ఆరు నెలల ముందు నా కూమారుడు రోగగ్రస్థమైనాడు వాడు ఐదుగురు అమ్మాయిలు పుట్టిన తరువాత పుట్టాడు. నేను వాడి చికిత్సని ఒక నెల వరకు యం.బి.బి.ఎస్. డాక్టరతో చేయిస్తునే ఉన్నాను కానీ ఒక నెల వరకి బాలుడు మంచిగా అవలేదు. అకస్మాత్తుగా నా కొడుకు ఒక రోజు పొద్దుననే 9గంటలకి కన్నులు మూసుకున్నాడు, అనగా స్పృహ కోల్పోయాడు. నేను వాడిని తీసుకుని ఉమరియాన్‌కి పరుగెడితిని అక్కడ అందరూ డాక్టర్లు చికిత్స చేయడానికి అంగీకరించలేదు. తరువాత సిహోరా వెళ్లితిని కానీ నా కొడుకు పరిస్థితి చూసి చికిత్స చేయడానికి వెనుకాడారు వాస్తవానికి వారు నా పుత్రుడు చనిపోయాడు అని చెప్పాలని చూశారు. కొడుకు వయసు ఒక సంవత్సరం మాత్రమే ఉండింది, ఒక డాక్టరు ధైర్యం చేసి చెప్పాడు ఒకవేళ ఆక్సిజన్ దొరికితే చెప్పలేం అన్నాడు. నేను త్వరగా నాలుగు చక్రాల బండిని మాట్లాడి జబల్‌పూర్ లో బాలుల రిసెర్చి సెంటరికి పరుగెడితిని. అక్కడి డాక్టర్లు అన్నారు ఇతని శరీరంలో ఏ చలనం లేదు. ఎక్కడ సూది కూచ్చిన ఇతనికి తెలియదం లేదు. భర్తీ చేసుకోవడం చాలా రిస్కుతో కుడుకున్నది అని అన్నారు. నేను అన్నాను భర్తీ చేసుకోని చికిత్స ప్రారంభించండి మిగిలినదంతా పరమాత్మా పై విడిచిపెడదాం.డాక్టరు అన్నారు ఒకవేళ ఇతడు ఆరు గంటలలో స్పృహలోకి వస్తే చెప్పలేం బతకగలడు. లేదంటే చాలా కష్టం అవుతుంది. ఉదయం తొమ్మిది నుండి రాత్రి తొమ్మిది అయి ఉండెను కానీ బాలుడు స్పృహలోకి రాలేదు. వాడి అమ్మ నేను ఏడవడం ప్రారంభించితిమి నా ధ్యానం అకస్మాత్తుగా 'జ్ఞాన గంగా' మరియు ' భక్తి సౌదాగర్ కో సందేశ్ ' లో రాయబడిన చమత్కారముల వైపుకు వెళ్లింది ఎవైతే భక్తులతో జరిగినవి. నన్ను నేనే సముదాయించుకుని మరియు నన్ను నేను గురువు చరణాలలోకి సమర్పించుకుంటిని అంటిని గురువుగారు నా కొడుకుని కాపాడండి మరియు నాకు గురువుల యెడల కల విశ్వాసంను కాపాడండి. సుమారు 12 గంటలకి డాక్టరు గారు రౌండ్సకి వచ్చినారు అనినారు బాలుడి విషయంలో ఏమి ఫలితం ఉంది? నేను ఉదయం ఏది చెప్పానో అలానే ఉన్నాడు. డాక్టరుగారు ఇంజక్షన్ తెమ్మన్నారు మరియు బాలుడి తొడకి ఇచ్చినాడు. ఇంజెక్షన్ కుచ్చగానే బాలుడు ఏడవడం ప్రారంభించాడు ఎలాఅంటే ఆ సూది స్వయం గురుజీ గారే వేసినట్లు పూర్తి స్థితిలో ఆనందం యొక్క తరంగం ఊరికి వచ్చినట్లు. డాక్టరుగారు నా తలపై చేయ్యి పెట్టి అనిరి మీ బాలుడు స్పృహలోకి వచ్చినాడు ఇలాంటి స్థితిలో ఉన్న పిల్లవాళ్లు చాలా తక్కువగా స్పృహలోకి వస్తారు.

విచారించదగిన విషయం ఏమిటంటే సూది ఇచ్చిన పది లేదా ఇరవై నిమిషంల తరువాత పని చేస్తుంది. బాలుడు సూది యొక్క నొప్పితోనే లేచాడు. దీనివలన స్పష్టం అయింది ఇదంతా పరమేశ్వర్ కబీరు గారి దయా ఫలితమే అని–

"సతగురు శరణ మే ఆనే సే ఆయి టలై బలా, జై భాగ్య మేం మృత్యువు హెూ కాంటే మే టల్ జా"

గురుజీ అంటారు పట్టుదలతో, విశ్వాసంతో మంత్ర జపం చేయడం వలన ఈ చమత్కారం అయింది. నేను ఆశ్చర్యపోయాను. నేను ఆసుపత్రిలోనే గురుదేవుల చరణాలకి నమస్కరిస్తిని మరియు ధన్యవాదములు తెలుపుతు ఏడ్చితిని. డాక్టరు అన్నారు ఇతనకి ఏనిమిది రోజుల వరకు చికిత్స యొక్క ఆవశ్యకతా ఉంటుంది ఒకరోజుకి 5వేల రూపాయలు అవుతాయి. నేను అన్నాను ఉదయం డిశ్చార్జి చేయండి. డాక్టరు అన్నారు మీరు ఇతడిని ఇంటికి తీసుకుపోతే చనిపోగలడు అని, ఎందుకంటే ఇప్పుడె స్పృహలోకి వచ్చినాడు. నేను అన్నాను ఏది ఎలా జరగాలో అలా జరుగుతుంది, నాకు సెలవు ఇవ్వండి. నేటికి బాలుడికి ఆరు నెలల కంటే ఎక్కువ అయింది అతడికి జ్వరంలేదు. ఇలాంటి మహిమని చూసి నేను ధన్యుడనైతిని. నాకు సైకిలు కొనే ధైర్యం లేకుండిది. ఎందుకంటే నా కుటుంబ స్థితి

బాగలేకుండెను. అకస్మాత్తుగా స్టేట్ బ్యాంక్ యొక్క మేనేజర్ అన్నారు మీరు బ్యాంక్ నుండి లోను తీసుకోవడానికి ఇష్టపడతారా అని. నేను అన్నాను ఒకవేళ దొరికితే ఇంత కంటే మంచి ఏం ఉంటుంది. నా కుటుంబం ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. బ్యాంక్ మేనజర్ నాకు లక్షన్నర రూపాయలు అప్పుగా ఇచ్చినారు. సైకిలు కొనలేని నేను అకస్మాత్తుగా **55,000** వేలు పెట్టి హీరో హోండా బండి కొన్నాను. ఈరోజు నేను గర్వంతో బండిపై తిరుగుతాను. నేను సరుకారు బడిలో చపరాసిగా పని చేసేవాడిని. ఉద్యోగం చేస్తు నాకు **16** సంవత్సరాలు అయింది. కానీ మా కుటుంబ ఆర్థిక పరిస్థితి మంచిగా లేకుండెను. జబలపూర్ భాగంలో ప్రమోషన్‌లు అయినాయి. నాకు సింగిల్ ప్రమోషన్ లభించింది నేను క్లర్కుని అయ్యాను. వచ్చినవారికి కూర్చి వేసే నేను కుర్చిలో కూర్చుండిపోయాను. నా వేతనం పెరిగింది నేను ఆలోచించనంతగా. నా చిన్న తమ్ముడు బి.ఎడ్ పరీక్ష ఇచ్చి విశ్వాసం లేకుండా ఉండినాడు. ఒకరోజు అకస్మాత్తుగా అతనికి కాంఉసలింగ లేటర్ వచ్చింది. అతనికి విశ్వాసం అవలేదు ఎందుకంటే అతడికి **29** మార్కులే వచ్చాయి మరియు బి.ఎడ్. చేయడానికి **33** మార్కులు మరియు ఆపై కావాలి. కానీ ఈ సారి **28** మార్కులు వచ్చినవారిని తీసుకున్నారు. అందువలనే అతనికి అవకాశం వచ్చింది. అతడు బి.ఎడ్ చేస్తున్నాడు. ఈ నాలుగు చమత్కారములు నా జీవితంలో ఏలా జరిగాయో నేను ఆలోచించనే లేను. కానీ రామయణంలో రాసిన ఆ మాటలు నాకు గుర్తుకు వచ్చినవి. ' మాతా పితా గురు కి వాణి, బినా విచార్ కరో శుభ జానీ '. (తల్లి తండ్రి గురువుల మాటలు, విచారం లేకుండానే శుభంను కలిగిస్తాయి). ఈ అన్ని చమత్కారంలు ఒక సంవత్సరంలోనే జరిగాయి. ప్రమాణం కోసం:-

**1.** భారత హాస్పిటల్ సెంటర్ యొక్క అన్ని పత్రాలు **2.** బండి యొక్క కాగితాలు
**3.** ప్రమోషన్ పొందిన ఆదేశం **4.** బి.ఎడ్‌కా కౌన్సిలింగ్ లేటర్

ఈ అన్ని చమత్కారంలు నామదానం తీసుకున్న ఆరు నెలల తరువాత జరిగినవి. కానీ నామదానం తీసుకోవడం వలన లాభం లేదు. గురువు గారు చెప్పిన మార్గంలో నడవాలిసి ఉంటుంది.

" హరి రూఠై గురు ఠౌర్ హై, గురు రుఠై నహి ఠౌర్ "

గురుదేవుల చరణాలలో శిష్యుడి అనుభవం సాదరంగా సమర్పితం చేస్తున్నాను.

భక్త త్రిలోక దాస్ బైరాగి
సహా.గ్రేడ్ - **3** శాస. ఉచ్చ. మాధ్యమిక విధ్యాలయం,
మూరవారి త: ఢిమర్‌ఖేడా, జిల్లా: కటని (యం.పి.)

## "11000 వోల్టేజి కల తీగ నుండి విడిపించుట"

నేను భక్త సురేష్ దాస్ వల్దు శ్రీ చాంద్ రామ్,ఊరు ధనానా, జిల్లా సోనిపత్ ప్రస్తుతం శాస్త్రినగర్, రోహతక్ నివాసిని. సతగురువు గారినుండి ఉపదేశం తీసుకొనక పూర్వము నా ఇంటి పరిస్థితి దారుణంగా ఉండింది, కుటుంబంలో రోగానికి గురి కానీ సభ్యుదు లేకుండెను, నా భార్యని భూత ప్రేతములు చాలా హింసించేవి. ఇంత కష్టం భరిస్తూ కూడ మేము దేవిదేవతల పూజచేసేవారము. మరియు నేను హనుమంతుడిని చాలా నమ్మేవాడిని. కానీ ఇంటిలో కష్టాలపై కష్టాలు వస్తుండేవి. ఏమి పని చేసిన బరకతి లేకుండింది. పూర్ణ పరమాత్మా సతగురు సంత రామపాల్‌జీ మా కుటుంబ సభ్యులు అవడం వలన వారిని పూర్ణ పరమాత్మాగా భావించలేకపోయాం, దాని ఫలం మేము కొన్ని అనుభవించాలిసి వచ్చింది. అపుడు ఊరు సింహపూరా నివాసి భక్త వికాస్ నాకు చెప్పినాడు మీ ఇంటిలో పూర్ణ పరమాత్మా జగత్ గురు రామపాల్‌జీ మహారాజ వచ్చియున్నారు మరియు మీరు ఎక్కడ పడుకుని ఉన్నారు. నేను అన్నాను కాల్ మాకు కష్టమే ఇంత ఇచ్చాదంటే మాకు అక్కడికి వెళ్లడానికి సమయం దొరకలేదు. పూర్తి సమయం డాక్టర్ల చుట్టూ తిరగడంతోనే సరిపోతుంది. ఇంకా ఆర్థిక ఇబ్బందులు ఉ

ండనే ఉన్నాయి. భక్తుడు నాకు చాలా నచ్చచెప్పాడు, పూర్ణ పరమాత్మా యొక్క ఏలాంటి దయ అయింది అంటే నేను సంత్ రామపాల్‌జీ మహారాజ్‌గారి నుండి ఉపదేశం తీసుకోడానికి అక్టోబరు 2010లో సతలోక ఆశ్రమం బరవాలాయందు వెళ్లితిని. నామ ఉపదేశం తీసుకున్న తరువాత సతగురుగారు తన దయ యొక్క పొట్లం విప్పినారు మరియు నాకు ఆ సుఖం అనుభవం అవసాగింది దాని వివరించుట ఈ నాలుకతో చేయడం చాలా కష్టమైనది.

నా భార్యని భూత ప్రేతంలు హింసిచేవి. సతగురుదేవుల దయవలన ఇపుడు ఆమె పూర్తి ఆరోగ్యంగా ఉంది. 7 సెప్టెంబర్ 2011 నా కొడుకు మోహిత్ వయసు 12 ఏళ్లు, నేను చెప్పడం వలన మేస్త్రీని పిలవడానికి వెళ్లిఉండెను. నా కొడుకు ఆ మేస్త్రీ ఇంటి పైకి ఎక్కినాడు మరియు బాల్కనీలోకి వెళ్లిపోయాడు. బాల్కని తో పాటు పైన 11000 వోల్టేజి కల కరెంటు తీగలు ఉండినవి. బాలుడికి మరియు తీగలకి మధ్య ఒక ఫీట్ దూరం మాత్రమే ఉండింది. ఎప్పుడైతే బాలుడు తీగ దగ్గరికి పోయినాడో అవి అతన్ని లాగాయి మరియు పిల్లవాని తలపై తీగ అంటుకుంది మరియు ఒక ఇంచు లోపలికి వెళ్లింది మరియు మూతి కాలిపోయింది మరియు కరెంటు పూర్తి శరీరంలోకి ప్రవేశించి కాళ్ల యొక్క వేళ్లనుండి ఎముకలని విరిచి బయటకు రాసాగింది. ఆ సమయంలోనే సతగురు రామపాల్‌జీ మహారాజ్ ఆకాశ మార్గంలో వచ్చినారు మరియు నా కొడుకుకి మిక్కిలిగా మెరయుచున్న శరీరం సహితంగా కనిపించిరి ఎలా ఐతే వేల ట్యూబ్‌ల ప్రకాశం అవుచున్నట్లు. వారు పిల్లవాని చేయ్యిని పట్టుకుని కరెంటు నుండి విడిపించి బాల్కనిపై పడుకోబెట్టినారు. తరువాత బాలుడివి సతగురు గారితో చాలా మాటలు అయినాయి మరియు సతగురు వెళ్తుండగా బాలుడు అడిగాడు గురుజీ మీరు ఎక్కడికి వెళ్తున్నారు. గురుజీ అనినారు కుమారా! నేను నీతో పాటుగా ఉన్నాను నీవు ఆందోళన పడకు. ఆ సమయంలో మోహిత్ వాళ్ల అమ్మ కూడ అక్కడే ఉండింది. ఆమె ఈ దృశ్యంను తన కన్నులతో చూసింది మరియు చాలా భయపడింది. ఎందుకంటే బాలుడి శరీరం నుండి కరెంటు యొక్క మెరుపులు బయటకు రాసాగినవి.

దాని తరువాత మేము బాలుడిని పి.జి.ఆయి. రోహతక్ హాస్పిటల్‌కి తీసుకొని పోతిమి. అక్కడ కూడ బాలుడికి గురుజీ కనిపించిరి మరియు నా కొడుకు అన్నాడు గురుజీ నా తోడుగా ఉన్నారు. మీరు ఆందోళన పడకండి అని. ఒకవేళ మేము గురుజీ గారి శరణులో లేకుంటే మా కొడుకు బతికిఉ ండేవాడు కాదు మరియు నా భార్యని కూడ ప్రేతములు చంపివేసేవి, మేమే నాశనం నుండి కాపాడబడితిమి. ఇదంతా సతగురు సంత రామపాల్‌జీ మహారాజ్‌గారి దయ.

సర్వ పాఠకులతో ప్రార్థన ఏమిటంటే నా సత్యకథని చదివి మీరు కూడ సతగురు సంత రామపాల్‌జీ మహారాజ్‌గారి శరణులోకి వచ్చి మీ సమయం ఉండగానే ఆత్మకళ్యాణం చేసుకోండి మరియు ప్రారబ్దంలో రాసిన కర్మల వలన వచ్చు ఆపదలనుండి పూర్ణ రూపంగా కాపాడబడుతారు. సతగురు సంత రామపాల్‌జీ మహారాజ్‌గారి సతసంగ వచనాలలో వింటిని పూర్ణ పరమాత్మా కబీర్‌గారు బంధి ఛోడ్ మన సర్వ పాపాలని నాశనం చేస్తారు. ఈ ప్రమాణమే ఋగ్వేద మండల 10 సూక్తం 161 మంత్రం 2 లో మరియు మండల 9 సూక్తం 80 మంత్రం 2 లో కూడ రాసి ఉంది ఒకవేళ ఏవరైన రోగి యొక్క ప్రాణ శక్తి కూడ క్షీణించి ఉన్నా మరియు అతని ఆయస్సు శేషం లేకపోయిన ఆ ప్రాణిని రక్షిస్తాను. అతనికి వంద ఏళ్లు ప్రధానం చేసి అనగా అతని ఆయస్సు పెంచి సాధకుడికి సర్వ సుఖములు ప్రసాదిస్తాను.

సజ్జనులారా సతగురు సంత రామపాల్‌జీ మహారాజ్‌గారు తన అమృత వచనాలలో ఇది కూడ చెప్పినారు ప్రతిఒక్క ప్రాణి తను చేసిన కర్మల అనుసారంగానే సుఖం మరియు దు:ఖం పొందుతాడు. దు:ఖం అయితే పాప కర్మల ఫలం మరియు సుఖం పుణ్య కర్మల ఫలం అవుతుంది.

ఇప్పటివరకి సర్వ సంత్‌లు, గురువులు ప్రారబ్ధ కర్మలని అనుభవించాలిసిందే, సమాప్తం చేయాల్సిందే. హే సభ్య పాఠకులారా! సతగురు సంత రామపాల్‌జీ మహారాజ్‌గారు అంటారు పాప కర్మల వలన దు:ఖం లభిస్తుంది. ఒకవేళ పాప కర్మలు నాశనం అయితే దు:ఖం స్వతహాగా అంతం అవుతుంది. ఒకవేళ భక్తి చేస్తు-చేస్తు కూడ పాప కర్మ యొక్క ఫలం (దు:ఖం) అనుభవించాలిసి వస్తే భక్తి యొక్క ఆవశ్యకతయే సమాప్తం అవుతుంది. 7 సెప్టెంబర్ 2011 నాడు మా ప్రారబ్ధ కర్మ యొక్క పాపంచే నా కొడుకు మోహిత్ మృత్యువు అవ్వాల్సి ఉండింది. మా సతగురు సంత రామపాల్‌జీ మహారాజ్‌గారి కృపతో పరమ పూజ్య కబీర్ పరమేశ్వరులు మా పాపములని నాశనం చేసిరి మరియు నా కొడుకుని కాపాడి అతడి ఆయువుని పెంచిరి. ఒకవేళ ఆ రోజు మా కొడుకు ప్రారబ్ధ కర్మ యొక్క ఫలంవలన చనిపోతే మా కుటుంబ సభ్యులం అంతా భక్తిని త్యాగం చేసి నాస్తికులుగా మారేవారము. ఎందుకంటే మాకు ఆ సమయానికి పూర్ణ పరమాత్మా యొక్క సరియైన జ్ఞానం లేకుండింది. ఇపుడు భగవానుడిపై అత్యధిక విశ్వాసం అయింది. ఇంక పరమ పూజ్య కబీరుయే పరమేశ్వరులని విశ్వాసం అయింది. వీరు పాపనాశక సర్వ సుఖదాయక మరియు పూర్ణ మోక్షదాయకులు మరియు సతగురు సంత రామపాల్‌జీ మహారాజ్‌గారు వారిద్వారా పంపించబడిన అవతారం అవుతారు. ఇప్పుడు మీతో మరల ప్రార్థన చేస్తున్నాను ఆలస్యం చేయకుండా సతలోక ఆశ్రమం బరవాలాకీ వెళ్లండి మరియు ఉపదేశం తీసుకుని కళ్యాణం చేయించుకోండి. మీతో ప్రార్ధన చేయు ఉద్దేశ్యం ఏమిటంటే నాలాంటి దు:ఖితులు చాలా ఉన్నారు. నా పై ఆత్మకథని చదవండి విచారం చేసి, వారు కూడ నాలాగే సంకటముల నివారణ చేసుకొండి మరియు సుఖి అవగలరు.

యహ్ సంసార్ సమఝదా నాహిం, కహందా శామ దోపహరే నుం ।
గరీబదాస్ యహ్ వక్త జాత్ హై, రోవోగే ఇస్ పహరే (సమయ్) నుం ॥

భక్త సురేష్ దాస్ వల్లు శ్రీ చాంద్ రామ్,
శాస్త్రినగర్, హిసార్ బాయిపాస్ రోడ్,రోహతక్
మొబైల్ నం. 09829588628

## "సోదరి ఈశవంతి యొక్క బాధతో నిండిన ఆత్మకథ "

నేను భక్తిమతి ఈశ్వంతి దేవిని భార్య శ్రీ భక్త సురేష్ దాస్ అహలావత్ వల్దు శ్రీ ప్రతాప్ సింహ అహలావత్, పానా గంజా, గ్రామం -డిఘల్, జిల్లా - ఇజ్జర్ లో ఉంటాము. బంది ఛోడ్ సతగురు రామపాల్‌గారు! నేను మరియు నా కుటుంబం మీ పాదాల ధూళిమి. మీరు మాకు ఆ సుఖంను ఇచ్చారు ఎదైతే మేము మా జీవితంలో ఎన్నడు ఊహించడం కూడ చేయలేదు. నేను ఇవాళ నాకు జరిగింది చెబుతున్నాను ఎదైతే మీరు మాపై దయని కురిపించారు, దానివలన ఈ దు:ఖిత కథని చదివి మా లాంటి కుటుంబాలు కూడ మీ ఆశీర్వాదంతో కళ్యాణం చేసుకుంటారు అని. మా జీవనం పూర్తిగా అంధకారమయమై ఉండింది, మీ చరణాలలోకి రాకుండా ఉంటే నేడు మేము జీవితులుగా ఉండెవాళ్లం కాదు.

నేను చాలా రోగాలతో పీడించబడెదానిని. నా సోదరుడు భాపదౌదా వాస్తవ్యుడు ఓంప్రకాష్ వల్దు శ్రీ దయానంద రాఠి, హరియాణ పోలీస్‌లో ఉద్యోగం చేసేవాడు, కూడ ఈ రోగంతో చనిపోయినాడు. నేను కూడ ఆ స్థితిలోకి చేరుకుని ఉంటిని. నా పరిస్థితి ఎలా ఉండింది అంటే నా కాళ్లు చేతులు పక్షవాతం వచ్చిన దానిలాగా అయినాయి. మాటలు రావడం ఆగిపోయి ఉండెను. చాలా చోట్ల డాక్టరులని, మంత్రగాల్లకి చూపించారు కానీ ఫలితం నిరాశయే మిగిలింది. నా భర్త ఎంత తాగెవాడు అంటే పిల్లలు ఆయన రాగానే మంచం కింద దూరెవారు. ఇంటిలోని బోల్లు కూడ

తాగడానికి అమ్మినారు మరియు అప్పు నేత్తిపై చేసుకున్నారు. చుట్టు పక్కల వాళ్లు కూడ విసుగెత్తి ఉండిరి. ఒకరోజు అయితే నన్ను ఎత్తుకుని దాలన్ పాన్నే బావిలో పడేయ్యడానికి చూశాడు. మహాపాపి పై గాలి అంది ఎవరిది ఏమి నడుస్తుంది నేను ఈ ఇంటిని నాశనం చేసే తిరుతాను. నా సోదరులు నా కోసం చాలా దబ్బులు ఖర్చు చేసిరి కానీ ఫలితం ఏమి అవలేదు. నా భర్త తాగేవాడు మరియు పిల్లలు చిన్నవాళ్లు. అత్తగారి నుండి సహాయం ఏమి లేదు. నా సోదరుడు, డి.టి.సి.లో డ్రైవర్ పని చేసేవాడు, అతను పరమ పూజ్య సంత్ రామపాల్‌జీ గారి నుండి నామ ఉపదేశం తీసుకుని ఉండెను, అతను అన్నాడు సోదరికి నామ ఉపదేశం ఇప్పిదాము, చనిపోవడం అయితే ఎవరు ఆపలేరు కానీ చివరి ప్రయత్నం చేద్దాం, దీని పై మా నాన్న దయానంద రాఠి అన్నారు ఎవరైన నామ ఉపదేశంతో బాగుపడతారా?అని అపుడు అతను నామ ఉపదేశ మహిమని చెప్పినాడు. దీని తరువాత అందరు సరే అన్నారు. నన్ను సంత్ రామపాల్‌జీ గారి చరణాలలోకి తీసుకువచ్చారు. ఆ సమయంలో సతగురుదేవులు గ్రామం పంజాబ్ ఖోడ్, ఢిల్లీలో సత్సంగం చేస్తు ఉండిరి. పూర్తి కుటుంబం నన్ను తీసుకుని రాత్రి **10** గంటలకి మహారాజ్‌గారి చరణాలలోకి వచ్చితిమి. ఈ విషయం **25** డిసెంబర్ **1996** నాటిది.

నా సోదరుడు నా కథని గురువుగారికి చెప్పిరి. గురుజీ గారు రాత్రి **10** గంటల సత్సంగంలోనే నామ ఉపదేశాన్ని ఇచ్చిరి. దాని కంటే ముందు నా గొంతు ఆగిపోయి ఉండింది, నాలుక తిరిగేది కాదు. ఎపుడైతే **26** డిసెంబర్ పొద్దున నేను లేవగానే నన్ను నేనే మాట్లాడుతు చూశాను మరియు నా సోదరుడితో అంటిని ఇన్ని సంవత్సరాల తరువాత నాకు అనిపిస్తుంది నేను నా శరీరంలో ఉన్నాను అని మరియు నా శరీరం నుండి భారం దిగిపోయినట్టు. నేను మాట్లాడటం చూసి నా సోదరుడు సుఖబీర్ ఆశ్చర్యపోయినాడు మరియు అనినాడు మహారాజ రామపాల్‌టారు అయితే సాక్షాత్తు కబీర్‌దేవులే వచ్చినారు. నేను బీడి తాగెదాన్ని, ఆ రోజే విడిచిపెడితిని. ఇంటికి రాగానే నా భర్త అన్నాడు నీవు ఎమి నామంను తీసుకుని వచ్చావు, నేను చూస్తాను, నీ నామంలో అంత శక్తి ఏమి ఉంది? తన తల్లితో అన్నాడు ' వీళ్లు మంచి నామం తీసుకుని వచ్చినారు పొద్దున గుడ్ మార్నింగ్‌కి బదులుగా 'సత సాహెబ్' అంటున్నారు. భక్త సురేష్ ఒక సంవత్సరం వరకి అలానే తాగుతు ఉండినాడు మరియు ఇంటిలో లొల్లీ చేసేవాడు.

ఒకరోజు బందిఛోడ్ కబీర్ సాహెబ్, గరీబదాస్‌జీ సాహెబ్ మరియు సతగురు దేవులు సంత రామపాల్‌జీ గారి చిత్ర పటములని పగులకొట్టాలని నిలబడ్డాడు. అపుడు నేను చేతులు జోడించి ప్రార్థన చేసితిని మీరే ఈయన బుద్ధిని కంట్రోల్ చేయగలరు. అపుడు బంది ఛోడ్ మీరే వీరికి చమత్కారంను చూపించారు నా భర్త పటములను తిరగి పూజ స్థలంపై పెట్టినాడు మరియు తిరిగి వెళ్లి దండవత్ ప్రణామం చేసినాడు. అప్పటినుండి నేటివరకు ఆయన మద్యం , బీడి మొ॥ అన్ని చెడు వ్యవహారాలను త్యాగం చేసిరి. వీటన్నిటికి సాక్ష్యం పానా గంజా మరియు డిఘల్ గ్రామం ఉంది. నేను బాగుపడడం చూసి నా దు:ఖంలో దు:ఖితులైన నా సోదరుడు రాజేంద్ర సింహ రాఠి, డి.యస్.పి. (హరియాణ) మరియు సోదరుడు ప్రేమప్రకాష్ రాఠి, ఎడ్వకేట్ (ఢిల్లీ) సహితంగా పూర్తి కుటుంబంకు కూడ నామదానం తీసుక నామ ఉపదేశం తీసుకున్నాక కబీర్ పరమేశ్వరులు ఎలాంటి సుఖములని ఇచ్చినారంటే దానిని ఊహించను లేను. మా బర్రె పాముని తిన్నది. బర్రె యొక్క పరిస్థితి చాలా చెడ్డగా అయిపోయింది. డాక్టరు అనిరి ఇది విషపు వస్తువుని తిన్నది అని మరియు **10** సూదులు ఇచ్చిరి. తరువాత రోజున దాని కళ్ల నుండి నీలపు నీరు బయటకు వచ్చింది మరియు అది గుడ్డిది అయింది. డాక్టరు కూడ చేతులు ఎత్తేశాడు. అపుడు రాత్రి కలలో నాకు సతగురు దేవ రామపాల్‌జీ మహారాజ్ గారు కనిపించిరి, వారు బర్రె శరీరంను చేతితో

నిమిరిరి. పొద్దున లేవగానే మేము మరియు చుట్టు ఉన్నవాళ్లు మా కళ్లతో పాము బర్రె మూతినుండి బయటకు రావడం చూసితిమి మరియు దానిని తీసివేస్తిమి. బర్రె మంచిగా అయ్యింది మరియు పూర్తి పాలు ఇవ్వసాగింది. ఇలాంటి ఎన్ని సుఖములని మీరు మాకు ఇచ్చియున్నారు. నిన్నటి వరకి మా వద్ద **10** రూపాయలు కూడ లేకుండెను, కానీ నేడు మా పొలంలలో ధనం మొలుస్తున్నది మరియు ఎవరి ఎదుట చేతి చాపే అవసరం లేదు. పక్కవాళ్లు అంటారు మీ గురుదేవులు మీకోసం రాముడే అని. అజ్ఞానుల ద్వారా భ్రమితమైన తెలిసి తెలియని ఈ సమాజంకు ఏమి తెలుస్తుంది మీ మహిమ గురించి? సతగురు దేవ రామపాల్‌జీ మహారాజ్ గారి విరోధులకి కేవలం బురద చల్లడం మాత్రమే తెలుసు. ఎవరితోనైతే సంభవిస్తుందో, వారినే అడగండి ఏమి దొరికింది? అని. మేము మీతో ఈ ప్రార్థన చేస్తున్నాము మముల్ని మీ చరణాలలోనే ఉంచండి మరియు వేల సంవత్సరాలు ఇలానే దు:ఖితులకి సహాయం చేయండి. సతగురు దేవ రామపాల్‌జీ మహారాజ్ పూర్ణ పరమాత్మ అవతారంలో వచ్చియున్నారు.

మీ నామం తీసుకున్న తరువాత మా ఇంటిలో ఎంత సుఖం దొరికిందో దాని వర్ణన నేను చేయలేను పరమేశ్వర్. అయినకూడ వర్ణించుటకు ప్రయత్నం చేస్తున్నాను. నేను మీ నుండి **1996**లో నామ ఉపదేశంను తీసుకుంటిని. దాని తరువాత రెండున్నర సంవత్సరాలకి ఒక సంఘటన తొలిగింది అది ఈ విధంగా ఉంది–

ఒక రాత్రి నాకు ఇది అంతయు కనిపించింది నేను ఊరిలో శ్మశానం ఎక్కడ ఉంది అని? అడుగుతున్నాను. నాకు చెప్పిరి మరియు చూపించిరి నీవు రేపు ఇక్కడికి రావాలి అని. అది ముణ్ణాణ పాన పేరుకల శ్మశానం. ఉదయం అవగానే నాకు తలనొప్పి మొదలయింది ఎంత అంటే దేనికైన గుద్దుకొని చనిపోతే బాగుండు అనేంతగా. మరణం యొక్క అన్ని కారణంలు పూర్తి అయినాయి. డాక్టరు గారు వచ్చారు సూది వేశారు, అనిరి ఈమె చనిపోయింది అని. తరువాత నాకు యమదూతలు కనిపించిరి. వారు అనిరి మముల్ని భగవాన్ పంపిచారు, మీ సమయం అయిపోయింది. నేను అన్నాను నా గురుజీ తీసుకుపోనివ్వరు. వారనిరి మీ గురువు ఏం చేస్తారు? మీ సమయం పూర్తి అయింది. మేము ఇలా చేస్తాము నీ చేతులతోనే నీ మృత్యువు చేయిస్తాము. దాని తరువాత నా రెండు చేతులు నా మేడిని గట్టిగా పట్టుకున్నవి నా ప్రాణం కన్నులలోకి వచ్చింది. నేను ఎవరితో చెప్పలేక పోయాను. బందిఛోడ్ అంటారు ' ఆ జమ తేరే ఘట్ నే ఘరైం, తు రామ కహన్ నహి పావేగా ' ఆ స్థితి నాది అయింది. ఆ పిదప కబీర్ సాహెబ్ కమలం పువ్వు పై నా వద్ద ప్రకటితులైరి. తరువాత నా లోపలినుండి సతగురు రామపాల్‌జీ మహారాజ్ గారి మాట వినిపించింది ఈ అమ్మాయి మీరు ఏలా తీసుకుపోతారు, ఈమేని మేము తీసుకుపోన్విం, ఈమేని మేము ఎపుడు అనుకుంటే అపుడు తీసుకుపోగలము, ఈమే కాలుని మీరు కోసిన కూడ తిరిగి అతకపెట్టెస్తాము, ఇంకా గురుజీ చాలా మాటలు అనిరి నేను వర్ణించలేక పోతున్నాను. ఆ తరువాత యమదూతలు పారిపోయిరి. ఆ పిదప గురుజీ అనిరి భయపడకు బిడ్డ, నీ మృత్యువుని మేము తొలిగించితిమి, ఇక మేము ఎపుడు అనుకుంటే అపుడు తీసుకుపోగలము.

మాకు ఒక బర్రె ఉండింది అది బిడ్డకు జన్మనిచ్చు సమయం దగ్గరలో ఉండింది, ఒక రోజు అది భూతంలా అయిపోయింది. డాక్టరుని తీసుకువచ్చాం ఆయన సమయం కంటే ముందే బిడ్డని బయటకు తీసాడు. కానీ బర్రె తన ప్రేగులని లోపలికి తీసుకోలేదు. ఒకరు చెబితే మేము కొంచం బయటకల పేగులపై ఇటుకని పెట్టి కడితిమి, ఆ పేగు తెగిపోయింది. అలా అయినాకా బర్రె ఆరోగ్యం చెడి పోయింది, అందరూ అన్నారు ఇక బర్రె బతకదు అని. మేము భయపడి ఆ రాత్రి ఐదుగురు డాక్టరుల వద్దకి వెళ్లితిమి. కానీ ఏ డాక్టరు రాలేదు, అన్నారు ఇది మా వల్ల కాదు. ఇక

పరమాత్మాయే కాపాడగలడు. అటు తరువాత నేను చాలా దు:ఖితురాలినై ఆశని వదులుకుంటిని. తరువాత నేను అన్నాను భక్తుల ఆశని తెంచకండి, మా బందిఛోడ్ అన్ని బాగుచేస్తారు, పిదప బందిఛోడ్ ఎదుట ప్రణామం చేసితిని మరియు ప్రార్థన చేసితిని. తరువాత ఉదయం ఒక డాక్టరు దగ్గరికి వెళ్లాము ఆయన చూసి ఇది బతకదు అని చెప్పినాడు. ఇలానే మా బర్రెకు కూడ జరిగింది నేను, పెద్ద డాక్టరు చాలా ప్రయత్నం చేశాను కానీ బతికించలేక పోయాను. ఇంకా అన్నాడు పరమేశ్వరుడి దయ వలన బతికిన పాలు ఇవ్వలేదు. దాని తరువాత ఏడు రోజులకి గురుజీ కనిపించిరి బర్రె యొక్క లోపలినుండి పేగులు తీస్తున్నట్లు. ఉదయం బర్రె పేగులని లోపలికి తీసుకుంది మరియు మంచిగా అయింది మరియు పదిహేను లీటర్ల పాలు ఇవ్వసాగింది. ఇది అంత మా బందిఛోడ్‌గారి కృప. ఎందుకంటే మా చుట్టుపక్కల వాళ్ల బర్రెలు ఈవిధంగానే చనిపోయినవి.

నా చిన్న కుమారుడు వయసు **14** సంవత్సరాలు, పేరు నవనీత్– వీడికి (ఆరు నెలల నుండియే) చిన్నపుడే నిమోనియా అయింది మరియు **5** ఏళ్ల వరకి ఇతని రోగం నయం కాలేదు. సంభవం అగు ప్రతిది చేసితిని మరియు డాక్టరులు వద్దని అనిన కూడ ఓటమిని అంగీకరించలేదు. ఒక రోజు నేను అతడిని సతగురు రామపాల్‌జీ మహారాజ్ నుండి నామ ఉపదేశం ను ఇప్పించితిని, ఆ రోజు నుండె భావించండి నా కొడుకుకి ఏ రోగం కూడ లేకుండెను. ఇపుడు ఆ బాలుడు తన వయసుకల బాలల కంటే ఆరోగ్యంగా ఉన్నాడు. ఈ అంతయు అద్భుతం మా సతగురు రామపాల్‌జీ మహారాజ్ గారి కృప వలనే జరిగింది.

పూర్ణిమ రోజున మేము ఆశ్రమం నుండి సత్సంగ సమాపనం తరువాత మేము పొలంను చూడటానికి పోతిమి మా రెండున్నర ఎకరాల భూమి (ధాన్యం కలది) మోకాలు లోతు నీటితో నిండి ఉండింది. ఇది కలలోకూడ జరగని కార్యమును మా సతగురు రామపాల్‌జీ మహారాజ్ గారి కృప వలన జరిగింది మరియు మిగతా పక్కకి పొలంకల తోటివారు అనిరి ఈ నీరుని మీ సతగురుదేవులు కేవలం మీకోసమే పిలిపించిరి. అందరి దిగుబడి ఒక ఎకరానికి **10** మనులు జరిగితే మా పొలం ధాన్యం దిగుబడి సతగురు దయవలన ఎకరానికి **40** మనులు అయ్యింది.

చాలా చాలా సుఖములని మా బందిఛోడ్ సతగురు రామపాల్‌జీ మహారాజ్ గారు మాకు ఇచ్చినారు. మా ఇద్దరు కుమారులు (భక్త అమిత్ మరియు నలనీత్) మే **2010** లో ఢిల్లీ పోలీస్‌లో ఉద్యోగం పొందిరి. నా యొక్క మరియు నా కుటుంబం నుండి అందరూ పాఠకులకి ప్రార్థన ఏమిటంటే మీరు అతి త్వరగా సతలోక ఆశ్రమం కరౌంథాకు వచ్చి సంత్ రామపాల్ మహారాజ్ గారి నుండి ఉచితంగా నామం ను పొందగలరు. మనుష్య జీవనంను వ్యర్థం చేసుకోకండి. కబీర్ పరమేశ్వరులు అంటారు –

కల్ కరే సో ఆజ్ కర్, ఆజ్ కరే సో అబ్। పల్ మే ప్రళయ హెూఏగి, బహూర కరోగే కబ్॥

**సత్ సాహెబ్ ! జయ బంది ఛోడ్ ! సతగురు రామపాల్‌జీ మహారాజ్ కీ జయ్ !**

## “భక్త దీపక్ దాస్ కుటుంబం యొక్క ఆత్మకథ”

॥ బందిఛోడ్ సతగురు సంత రామపాల్‌జీ మహారాజ్‌గారి దయా ॥

ఈ దాసుడి పేరు దీపక్‌దాస్ వల్దు శ్రీ బలజీత్ సింహ, ఊరు మహలానా, జిల్లా సోనిపత్. మేము మూడు తరాలనుండి రాధాస్వామి పంథ్ దేరా బాబా జైమల్ సింహ్ నుండి నామం ఉపదేశం తీసుకుని ఉంటిమి. అందరికంటే ముందు మా నాన్నమ్మ వాళ్ల అమ్మ అనగా మా నాన్న వాళ్ల నాన్నమ్మ రాధాస్వామి పంథ్ నుండి నామం తీసుకుని ఉండిరి. దాని తరువాత మా తాత–నాన్నమ్మ మరియు మా అమ్మ– నాన్న కూడ రాధాస్వామి పంథ్ యొక్క సంత్ గూరువిన్దర సింహ గారి నుండి నామం తీసుకుని ఉండిరి. మేము కూడ గూరువిన్దజీ మహారాజ్ ని పూర్ణ పురుషులుగా భావించేవారము

మరియు ఈ పంథ్‌లో పూర్ణ శ్రద్ధా ఉంచేవారం, ఎందుకంటే ఈ సంసారంలో ప్రభువు ప్రాప్తికోసం కల శ్రేష్ఠ పంథ్ ఇదియే అని అనుకునే వారము మరియు వారి విశాలమైన టేంట్‌లు మరియు విశాలమైన సంగత్ (సముహము) ను చూసి విశేషంగా ఆకర్షితులయ్యేవారిమి మరియు సేవ చేయదానికి డేరా బాబా జైమల్ సింహ వ్యాస్ (పంజాబ్) మరియు ఛత్తరపూర్ పూసా రోడ్ ఢిల్లీ కూడ వెళ్లేవాళ్లము. కానీ ఈ పంథ్‌లో వయస్సును బట్టి నామం ఇచ్చేవారు ఇందువలన నేను నామం తీసుకును యోగ్యుడను కాకుంటిని.

మా అమ్మ నాన్న ఏ రోజునైతే ఛత్తర్‌పూర్‌కి నామం తీసుకోదానికి పోయివుండినారో అదే రోజు నా చిన్న తమ్ముడు (వయసు 5 ఏళ్లు) యొక్క చేతితో పక్క వారి పిల్లవాడి కంటిలో ఏదో వస్తువు తెలయక తగిలింది. సాయంత్రానికి నామ ఉపదేశం తీసుకుని మా అమ్మ నాన్న తిరిగి వచ్చినారు. ఆ రోజు నుండి మా పక్కవాళ్లతో విరోధం మొదలైంది మీ కొడుకు కావాలనే మా కొడుకు కంటిని కొట్టినాడు అని మరియు ఆ రోజు నుండె మాపై దు:ఖముల పర్వతం తెగి పడింది.

ఆ సమయంలోనే మా తాత యొక్క దేహాంతం అయిపోయింది. మా తాతగారి పార్థివ శరీరం రెండవ గదిలో పెట్టి ఉండెను ఆ సమయంలో మా నాన్నమ్మ, ఆమె చనిపోయి 12 సంవత్సరాలు అయింది, మా నాన్నవాళ్ల అత్త ప్రేమవతిలో ప్రేతంలా ప్రవేశించి అంది. (మా నాన్నమ్మ రాధాస్వామి పంథ్ నుండి పొందిన ఐదు నామంల జపం చాలా చేసి ఉండింది. ఆమె నియమానుసారంగా పొద్దున 3 గంటలకి మరియు దినంలో భజన మరియు సుమిరణ చెయదానికి కూర్చుండెది మరియు గంటల తరబడి నామ జప అభ్యాసం చేసేది). నేడు మీ తాతగారి జీవన సంస్కారం సమాప్తం అయ్యింది ఇందువలనే మిముల్ని కాపాడటానికి వచ్చితిని. మా నాన్నమ్మకి జీవించి ఉన్నపుడు శ్వాస యొక్క రోగం ఉండింది అందువలన దగ్గు వచ్చేది, ఆమె పన్నెండు సంవత్సరాల తరువాత కూడ ఉన్నది ఉన్నట్లుగానే దగ్గుతు ఉండిది. అపుడు మేము అడిగాము ' నాన్నమ్మ మీరు చాలా దు:ఖితులుగా ఉన్నారు, మీరు సతలోకం వెళ్లలేదా?' అపుడు మా నాన్నమ్మ అంది ' కుమారా నేను తప్పుడు సాధనా వలన నా అమూల్యమైన జీవనాన్ని వ్యర్థం చేసుకుంటిని మరియు మృత్యువు తరువాత భూత యోనిలో కష్టంను పడుచుంటిని. నేను సతలోకానికి వెళ్లలేదు'. మా అమ్మ చాలా ఆశ్చర్యంతో అడిగింది ' మా! మిముల్ని మీ గురువుగారు చరణసింహాజీ మహారాజ్ కాపాడలేదా? అపుడు మా నాన్నమ్మ అత్యంత దు:ఖంతో అంది ' వారు నాకు ఏలాంటి సహాయం చేయలేదు మరియు నేను నేటికి కూడ అలానే దు:ఖితురాలిగా ఉన్నాను'.

ఆ సంఘటన తరువాత రెండు ఏళ్లకి ఒక రోజు మా రెండవ నాన్నగారి అత్త కమలా దేవిలోనికి మా తాతగారు ప్రేతంలా ప్రవేశించి అనిరి "నేను చాలా దు:ఖితుడుగా ఉన్నాను మరియు నాకు ఏ గతియు ప్రాప్తించలేదు, నేను స్నానం చేయాలి అనుకుంటున్నాను ". ఇది విని మా అమ్మ దు:ఖం మరియు ఆశ్చర్యంతో అంది "మీరు ఐతే సతలోకంకు పోయినారు, ఎందుకు అక్కడ స్నానం చేయదానికి నీళ్లు కూడ లేవా?" కానీ మా తాత ఏమియు సమాధానం ఇవ్వలేదు. తరువాత మా అమ్మ మా తాత గారికి (అనగా ఏవరైతే మా నాన్నగారి అత్తమ్మ కమలాదేవిలో ప్రేతంలా ప్రవేశించి ఉండినారు) స్నానం చేయిస్తున్నది అపుడు ఆమె అనసాగింది " కుమారి నాకు నేను స్నానం చేస్తాను"అని .మా అమ్మ తాతగారికి మా నాన్నగారి అత్తలో ఉన్నారు కావున, ఆమె బట్టలు తోడగదానికి ఇచ్చింది, అపుడు మా తాత అనినాడు " కుమారి కేవలం నా ధోతి తీసుకుని రా, నేను కట్టుకుంటాను". మా అమ్మ ఒక చద్దరను ఇచ్చింది, దానిని బట్టలపైననే చుట్టుకుంది. తరువాత అనిరి " నా కోసం చాయ్ తయారుచేయండి మరియు త్వర త్వరగా చాయ్ తాగిరి". నేను అడిగాను తాత మీరు సతలోకం వెళ్లలేదా అని, వారు అనిరి 'కుమారా నేను చాలా కష్టాలలో ఉన్నాను'. మా అమ్మ అడగింది మీరుఐతే

రాధాస్వామి హుజుర్ చరణ సింహజీ మహారాజ్‌గారి నామ ఉపదేశం తీసుకుంటిరి, భక్తి కూడ చేసితిరి, ఆయన కూడ మిముల్ని కాపాడలేదా? అపుడు మా తాత అన్నాడు ' వారు నాకు ఏ సంరక్షణ ఇవ్వలేదు, నేను వట్టిగనే దెబ్బలు తింటూ తిరుగుతున్నాను.'

అదే సమయంలో నా కళ్లు కూడ చాలా బలహీనమవసాగినవి నాకు తక్కువ కనిపించడం మొదలైంది మరియు అద్దాలు పదే పదే మార్చాల్సి వచ్చింది. నేను ఒక మిత్రుడితో చదవడానికి అతడి వద్దకి వెళ్లేవాడిని. అక్కడ భక్త సంతరామ్ గారు నాకు పూర్ణ బ్రహ్మ అవతారం సతగురు రామపాల్‌జీ మహారాజ్‌గారి మహిమని వినిపించిరి మరియు అనిరి మీరు కూడ సతగురు రామపాల్‌జీ మహారాజ్‌గారి నుండి నామ ఉపదేశం తీసుకోండి మీ కళ్లు మంచిగా అవుతాయి మరియు అనిరి ఈ కష్టాలనుండి మరియు దు:ఖములనుండి బయటపడేయడానికే పరమేశ్వర్ కబీర్ సాహెబ్ సంత్ రూపంను ధరించి వస్తారు. నేను అన్నాను ' మా అమ్మ నాన్నలు రాధాస్వామి పంథ్ నుండి నామ ఉపదేశం తీసుకుని ఉన్నారు' భక్త సంతరామ్ గారు అనిరి " ఆ పంథ్ పూర్ణమైనది కాదు, వారు భక్తి సాధన వలన సతలోకం ప్రాప్తించదు మరియు జీవితంలో కర్మ యొక్క ఫలంను తొలిగించలేదు, దానిని కేవలం కబీర్ సాహిబ్‌గారు నియమిత పూర్ణ సంతయే తొలిగించగలడు."

మా నాన్నగారికి శ్వాస రోగం ఉండింది, పది అడుగులు నడవగానే అలసిపోయేవారు మరియు శ్వాస రోగం వలన శ్వాసించడానికి కష్టం అయ్యేది, హాయి మరియు లో బ్లడ్ ప్రెషర్ కూడ ఉండింది. మా నాన్నగారికి ఎలక్షన్ డ్యూటి సమయంలో హార్ట్ ఏటాక్ వచ్చింది. కర్మ సంస్కార వశంతో బతికిపోయిరి, కానీ అపుడు మేము ఇదే ఆలోచించితిమి సంత గురువిన్ద సింహజీ మహారాజ్‌గారు హార్ట ఎటాక్ నుండి కాపాడినారు, చాలా కృప చేశారు అని.

కానీ దాని తరువాత మేము చలికాలంలో ప్రతిరాత్రి మా నాన్నగారి ఒక్కొక్క శ్వాస తెగుతుండడం చూశాము, పూర్తిగా చనిపోయేట్టు అయ్యేవారు మరియు కూర్చుని ఏడవడం తప్ప మేము ఏమి చేయలేక పోయేవారము. ఎందుకంటే మందులు కూడ పని చేసేవి కావు, డాక్టర్లు ఏంత డోసు పెంచవచ్చో అంత పెంచినారు కూడ. ఇంతకు మించి వారు డోసు పెంచలేక పోయిరి. మా అమ్మ దేరే బాబా జైమల సింహ నుండి తెచ్చిన ప్రసాదంను తినిపించేది మరియు ఆయన మూర్తి ఎదుట కూర్చోని ప్రార్థన చేసేది మరియు ఏడ్చేది. ఆ సమయంలోనే నా చిన్న తమ్ముడికి ప్రేతం ఆవహించింది. వాడు నడి రాత్రి నిద్ర లేచేవాడు మరియు అనేవాడు ' ఎవరో నా కాల్లు పట్టుకుని లాగుతున్నారు మరియు నన్ను పడుకొనివ్వడం లేదు " అని. వాడు చాలా అనారోగ్యంగా ఉండసాగాడు. పూర్ణ పరమాత్మ కబీర్ సాహిబ్ యొక్క దయ ఈ దాసుడికి **8** అక్టోబరు **1998** రోజున సతగురు రామపాల్‌జీ మహారాజ్‌గారి నుండి నామ ఉపదేశం వలన ప్రాప్తించినది. సతగురు రామపాల్‌జీ మహారాజ్‌గారి అమితమైన కృపతో ఇరవై రోజులలోనే నా కళ్లద్దాలు దిగిపోయినవి మరియు నేను మందులు వేసుకోవడం కూడ ఆపితిని. నాకు సతగురు రామపాల్‌జీ మహారాజ్‌గారిపై పూర్తి విశ్వాసం ఏర్పడింది. భక్త సంతారామ్ గారు మా ఇంటికి వచ్చి మా అమ్మ నాన్నలని కూడ నచ్చచెప్పిరి మీరు పూర్ణ పరమాత్మా కబీర్ సాహిబ్ గారి నియమిత పూర్ణ సంత్ రామపాల్‌జీ మహారాజ్ గారి నుండి నామ ఉపదేశం తీసుకోండి, మీ అన్ని కష్టముల నివారణ జరుగుతుంది.

దాని తరువాత నేను కూడ మా అమ్మ నాన్నకి అర్థం చేయించాను వారు అనిరి " మేము మొదట రాధాస్వాములము, ఇపుడు సంత రామపాల్‌జీ మహారాజ్‌గారి నుండి ఉపదేశం తీసుకుంటే, ప్రపంచం మముల్ని ఏమి అంటుంది?" అని అప్పుడు నేను అన్నాను " నాన్న గారు, ఒకవేళ ఒక డాక్టరు ద్వారా మంచిగా కాకుంటే వేరే డాక్టరుకి మారమా? ఇది కూడ ఇంతే. కానీ వారు దు:ఖితులుగా ఉండినారు, కొంత సమయం తరువాత కబీర్ పరమేశ్వరుడి శరణులోకి వచ్చినారు మరియు రాధాస్వామి యొక్క ఐదు నామంలను త్యాగం చేసి, పూర్ణ సంత సతగురు రామపాల్‌జీ మహారాజ్‌గారి నుండి నామ

ఉపదేశం తీసుకునిరి.

సతగురు కబీర్ సాహెబ్ అంటారు– " శరణ పడే కో గురు సంభాలే జాన్ కే బాలక భోలా రే " పూర్తి కుటుంబం నామం తీసుకోవడంతోనే మాకు మంచి రోజులు ఆరంభమయినాయి. నా తమ్ముడు మంచిగా అయ్యాడు. నాన్నగారి ఆరోగ్యం పూర్తిగా కోలుకుంది, మొదట పది అడుగులు నడిచేవారు కాదు, ఇపుడు ఒక మనిషితో పాటు చక్కెర బస్తాని ఎత్తుతారు. నేడు మా కుటుంబం పూర్ణ పరమాత్మా యొక్క అవతారం సతగురు రామపాల్‌జీ మహారాజ్‌గారి శరణులో ఆయన దయతో పూర్ణ సుఖిగా ఉంది.

కానీ మా తాత–నాన్నమ్మ మరియు నాన్నగారి నాన్నమ్మ యొక్క మనుష్య జీవనం యొక్క నష్టం జరిగిందో దానిని ఏవిధంగాను పూర్తి చేయలేము. ఒకవేళ ఒక మనిషి ప్రాణంను కాపాడటానికి లక్షలు కోట్లు ఖర్చు చేసిన పిదప అతడి ప్రాణం నిలబడితే ఖర్చు అయిన డబ్బు గురించి బాధ ఉండదు, మరియు ఆలోచిస్తాడు ప్రాణం అయితే నిలబడింది. కానీ ఈ రోజు ఎన్ని డబ్బులు ఇచ్చిన కూడ మా తాత–నాన్నమ్మల జీవితం ఏదైతే శాస్త్రవిరుద్ధ సాధనా (రాధాస్వామి పంథ్ ద్వారా చెప్పబడిన ఐదు నామాల సాధనా) చేయడం వలన పూర్తిగా వ్యర్థమైనది (వారు భూత మరియు పితరుల యోనిలయందు కష్టంను అనుభవిస్తున్నారు) , తిరిగి తేలేము. ఏదైతే మోసపూరిత హాస్యం ఈ నకలి సంత్ మరియు పంథ్ సర్వ సమాజంతో చేస్తున్నారు, ఎందుకంటే **84** లక్షల యోనిలని అనుభవించాకా దొరుకునటువంటి అమూల్యమైన మనుష్య జీవితాన్ని, ఏదైతే పూర్ణ పరమాత్మని పొందుటకు ఒకేఒక్క మార్గమై ఉంది, దానిని నాశనం చేస్తున్నారు. ఈ పెద్ద మొత్తం యొక్క పరిహారం ఎన్ని డబ్బులు చెల్లించినా కూడ అవదు.

హే బందిఛోడ్ సతపురుష్ రూప సతగురు రామపాల్‌జీ మహారాజ్‌గారు మీరు చాలా పెద్ద కృపని చేసినారు మాలాంటి తుచ్ఛ జీవులపై, మీరు సత్యజ్ఞానంను ఇచ్చి మీ శరణులోకి పిలిపించుకున్నారు లేదంటే మేము కూడ తరతరాల నుండి ప్రాప్తించిన ఈ శాస్త్రవిరుద్ధ సాధనలో మా మనుష్య జీవనాన్ని సమాప్తం చేసుకుని భూత మరియు పితరుల యోనిలయందు వెళ్లిపోయేవాళ్లము మరియు ఈ శాస్త్రవిదియుక్త సత్‌భక్తి నుండి వంచితులుగా ఉండిపోదుము.

సర్వబుద్ధి జీవి సమాజంతో ప్రార్థన ఏమిటంటే ఇపుడు సమయం ఉంది. ఈ సత్య జ్ఞానంను అర్థం చేసుకోండి మరియు నిష్పక్షపాతంగా నిర్ణయం తీసుకోండి. బందిఛోడ్ సతగురు రామపాల్‌జీ మహారాజ్‌గారి చరణములలోకి వచ్చి సతభక్తిని పొంది మీ మనుష్య జీవనం యొక్క కళ్యాణం చేయించుకోండి.

సతగురు చరణాల దాసుడు
మోబైల్ నం. **08571973093**
భక్త దీపక్ దాస్

⇨ సతలోక ఆశ్రమం యొక్క మిగతా పుస్తకములు (ఆధ్యాత్మిక జ్ఞానగంగా, జ్ఞానగంగా, గహరి నజర్ గీతా మే, గీతా తేరా జ్ఞాన అమృత్, సృష్టిరచనా సంపూర్ణం, మానవతా కా హాస్ తథా వికాస్ మొదలగునవి) మా వేబసాయిట్(www.jagatgururampalji.org) నుండి డౌనలోడ్ చేసుకోగలరు

॥ సత్ సాహెబ్ ॥

❑❑❑

## ప్రాణం కాపాడబడింది, లక్షలు పొందితిమి”

## “వివాహం అయి పద్నాలుగు ఏళ్ల తరువాత పరమాత్మ ఇచ్చినారు సంతానం”

నేను సుఖబీర్ దాస్ పుత్రుడు శ్రీ జగమాల్ సింహ్ గ్రామం - భూరావాస్ (జిలా-జజ్జర్) యొక్క శాశ్వత నివాసిని. ఇప్పుడు నేను గ్రామం-మౌజూఖేదా (తహసీల్- ఐలనాబాద్, జిలా-సిర్సా)లో ఉంటున్నాను. నా పెళ్లి సం॥ **1993**లో అయి ఉండేను. వివాహం తరువాత నేను ఇజ్జర్ చుంగీ, రోహతక్‌లో క్లినిక్ చేసితిని. దాని తరువాత భక్తరాలుకి అనుబంధం ఆధారంతో సం॥ **1999**లో ఎ.ఎన్.ఎమ్. పదవిపై ఉద్యోగం దొరికింది. తరువాత మేము ఐలానబాద్‌లో ఉండుచుంటిమి. మాకు ఎ సంతానం లేకుండేను. తరువాత కొన్ని రోజులకి మేము సంతానం కోసం ఇటు-అటు తిరుగుతూ ఉంటిమి. మహాజ్యోతి కార్యాలయం డి.ఎల్.ఎఫ్, కాలనీలో చూపించితిమి మరియు రోహతక్‌లో మంత్ర-తంత్రగాళ్లకు చూపించిమి. డాక్టర్లకు కూడ చూపించితిమి, కానీ ఏమియు లాభం కాలేదు. తరువాత ఒకరు రామతీర్థ సీతా కుండంలో స్నానం చేయమని పంపించారు. అక్కడ అమృతసర్ గురుద్వారా మరియు దుర్గా మందిరంకు కూడ పోతిమి. హరిద్వార్, అగ్రోహా ధామంపై, శీతలా మాతా మందిరం, గుఢగావ్ కూడ వెళ్లితిమి. ప్రతి పౌర్ణమికి సాలాసర్ మరియు రెండు జాటి ధామంకు కూడ వెళ్లెవారము. నేను హనుమంతుడి పూజా మరియు బాబా హరిదాస్‌గారి పూజ కూడ చేసేవాడిని. మరియు జీవితాంతం మంగళవారం వ్రతం ఉండు ప్రతిజ్ఞ కూడ చేసి ఉంటిని. వీటిచేత కూడ ఏమి లాభం కాకపోతే మేము సిరసాలోని తలవాడ్ నర్సింగ్ హాస్పిటల్‌లో చూపించితిమి. వారు టెస్ట్ ట్యూబ్ బేబి కోసం పంపించిరి. వారు చెప్పినారు ఒకసారిలో ఒకటి-ఒకటిన్నర లక్షల ఖర్చు వస్తుంది, ఒకసారిలోనే ఫలితము కలుగవచ్చు మరియు రెండవసారి కూడ చేయవల్సి ఉంటుంది. మా వద్ద ఇన్ని డబ్బులు లేకుండేను.

తరువాత మేము సంత్ శరణు తీసుకోవాలని చూసితిమి. అదే మౌజూఖేదాలో ఒక బిట్టు సేటు దుకాణం ఉండింది. ఆయన **8** సంవత్సరాల నుండి రాధాస్వామి బ్యాస్ యొక్క సేవకుడు ఉండేను. అతనితో మాట్లాడితిమి మరియు అక్కడ నుండి నామదానం తీసుకొనుటకు తయారు అయితిమి. కానీ భార్య అక్కడకు వెళ్లుటకు నిరాకరించింది. ఆమె అంది సచ్చా సౌధా సిరసా నుండి నామం తీసుకుందాం, పదే-పదే వెళ్తు-వస్తు ఉందాం. రాధాస్వామి యొక్క డేరా(ఆశ్రమం) చాలా దూరం ఉంటుంది. కానీ సచ్చా సౌదా నుండి నామం తీసుకొను ఇచ్ఛా నాకు లేకుండేను. మేము పరస్పరం **3-4** రోజుల నుండి మాటలు మాట్లాడుచునే ఉంటిమి, నాలుగు రోజుల తరువాత సంత్ రామ్‌పాల్ జీ మహారాజ్‌గారు దైనిక భాస్కర్ వార్తపత్రికలో సచ్చా సౌదా విషయంలో రాసిరి ఏమనంటే వీరు శాస్త్రవిరుద్ధ జ్ఞానము ఇచ్చి భక్తుల అమూల్య మానవ జీవనాన్ని వ్యర్థం చేస్తున్నారు. నేను భక్తమతితో అన్నాను ఏమనంటే శాస్త్రానుసారం సాధన చేయకుండుట, మనస్సుకు నచ్చిన ఆచరణ అవుతుంది, సరిగ్గానే రాసినారు కదా. తరువాత నేను సత్‌లోక ఆశ్రమంను సంప్రదించాను మరియు పుస్తకం తెప్పించుకున్నాను. పుస్తకాన్ని శ్రద్ధతో చదివినాను మరియు ఆలోచించాను ఏమనంటే మేము ఇన్ని చోట్లకు వెళ్లాము, తిరిగినాము, ఏమియు లాభం కాలేదు. ఒకవేళ మాకు ఇక్కడినుండి లాభము అయితే సర్వ దేవి-దేవతలని వదిలేస్తాము, మా కోసం అయితే వారే భగవానులు ఎవరైతే మాకు లాభం ఇస్తారు. తరువాత నేను **25-7-2005** నాడు కరౌంథా ఆశ్రమంకు వెళ్లి నామ ఉపదేశం తీసుకున్నాను. నామం తీసుకొనుటకు పూర్వం నేను పాయరియా రోగంతో బాదపడుచుంటిని. పళ్లు-చిగుళ్ళు ఊగుతు ఉండేవి. నొప్పి ఉండేది. నేను ఎప్పుడైతే నామం తీసుకోవడానికి పోయానో

పళ్లు-చిగుళ్ల నొప్పి ఎక్కడకు పోయిందో, ఎలా అయిందంటే నొప్పి ఎన్నడు లేకునట్లు. తరువాత నామం తీసుకున్న తరువాత ఆశ్రమంలో అన్నం తిన్నాను నొప్పి అవలేదు. పళ్లని చేతితో తడిమి చూశాను కదులుతున్నవి కానీ తక్కువ. ఇప్పుడు కదులుతాయి, కానీ నొప్పి ఉండదు. దాని తరువాత దర్శనం కోసం వెళ్లితే సతగురుదేవుల చరణాలు ఎలా అనిపించాయి అంటే ఎలాఐతే సుతీమెత్తని దూదికల తలగడ కంటే మెత్తగా ఉన్నట్లు. నేనైతే ఎలా అయ్యానంటే ఏమనంటే ఎలాంటి చింతా లేదు, ఎలాంటి బాధ కూడ. నేను చాలా సంతోషపడినాను. తనకు తానుగా మనస్సులో వస్తుందేను వీరికంటే పైన ఎ శక్తి లేదని. నామం తీసుకున్న తరువాత నేను ఇంటికి వెళ్లి అన్ని దేవి-దేవతల పోటోలని జలప్రవాహం చేయసాగితిని. అప్పుడు భార్య నారాజు అయ్యింది మరియు అంది ఏమనంటే నేను మంగళవారం హనుమంతుడి జ్యోతి ఎక్కడ వెలుగించను. తరువాత చాలా నచ్చచెప్పగా భార్య మనస్సులో సంకల్పం చేసుకుంది ఏమనంటే నేను రెండు పనులు ఆలోచించాను, వాటిలో ఒక పని అయినా కూడ నేను మీ గురువుని అంగీకరిస్తాను, లేదంటే అంగీకరించను. తరువాత ఐదవ రోజున వాటి నుండి ఒక పని పూర్తి అయింది. తరువాత నామం తీసుకోవడానికి రెండు నెలలు పట్టింది. తరువాత 11వ నెలలో మా ప్రక్కింటి ఆంటీ వచ్చింది. వారి ఎదుట మా కులర్‌లో అగ్ని తగిలింది. మేము అనుకున్నాము ఏమనంటే ఇప్పుడైతే వానాకాలం వచ్చింది, ఎండకాలంలో మంచిగా చేసుకుందాం.తరువాత మార్చి నెలలో దుకాణంలోకి పోయినాను మరియు అనినాను ఏమనంటే సోదరా నాకు కులర్ యొక్క మోటరు తెచ్చి ఇవ్వు. దుకాణదారుడు అనినాడు ఏడవ రోజున తీసుకెళు ్లు. దానితరువాత నాలుగవ రోజున రాత్రిలో పడుకున్న గురువుగారు వచ్చినారు మరియు ప్లాస్కు-తాళం మరియు కటింగ్ ప్లేయర్ చేతిలో తీసుకొని కులర్ మోటరు పెట్టసాగిరి. నేను లేచాను మరియు చూసితే గురుదేవులు కులర్ మోటరు బిగించి ఒక్కసారే అంతర్ధానులయ్యిరి. తరువాత నేను ఫోటో ఎదుట దండవత్ ప్రణామం చేసినాను మరియు ఏడవసాగాను ఏమనంటే గురువుగారు ఇలాంటి పనులు కూడ చేస్తారు. హే పరమాత్మా! మేము ఇప్పటివరకు ఎక్కడ నిద్రిస్తుంటిమి. ఉదయం నా భార్యకు చెప్పుచుంటిని ఇంతలోనే ఆ ఆంటీ కూడ మందు తీసుకోవడానికి ఇంటికి వచ్చింది. అన్నది ఏమి సంగతి? అని. నేను అన్నాను ఆంటీ మీ ఎదుట మా కులర్‌లో అగ్గి తగిలి ఉందేను. ఇప్పుడు మా గురువుగారు మా కులర్‌ను మంచిగా చేసి పోయారు. ఆంటీ అంది ఏమనంటే సోదరా ముందు కులర్ నడిపి చూపించు. తరువాత నేను కులర్ కిటికి తెరిచాను కులరంతా దుమ్ము-ధూళితో నిండి ఉందేను. శుభ్రం చేసి నడిపించితే కొత్తదానికంటే వేగంగా మరియు చల్లని గాలితో నడిచింది మరియు ఇప్పటికి నడుస్తున్నది. తరువాత పరమాత్మా టాటా ఎఐజి ఇన్సురెన్స్ కిస్తిలో తగ్గుదల చేసిరి. మూడు-నాలుగు సార్లు మా ఇంటిలో డబ్బులు తనకు తానుగా పెరిగినవి.

మొదట మాకు పద్నాలుగు సంవత్సరాల వరకు సంతానం లేకుండేను మరియు ఇప్పుడు బంధి ఛోడ్ సతగురు రామ్‌పాల్‌జీ మహారాజ్‌గారి నుండి ఉపదేశం తీసుకున్న తరువాత మూడున్నర ఎళ్లలోనే పరమాత్మా ముగ్గురు సంతానం ఇచ్చిరి. పూర్ణ పరమాత్మ ఏది కావాలంటే అది చేయగలరు. ఇప్పుడు మాకు జ్ఞానము అయినది ఏమనంటే బంధి ఛోడ్ సతగురు రామ్‌పాల్‌జీ మహారాజ్‌గారి రూపంలో పూర్ణ పరమాత్మ కబీర్ సాహెబ్ వచ్చి యున్నారని.

భక్త సుఖబీర్ దాస్

ఫో: 9466590044

వెలిసిపోయిన(అనారోగ్య)కుటుంబం మరల మంచిగా అయ్యింది"

నేను భక్త రమేష్ వల్దు శ్రీ ఉమేద సింహ, ఊరు– పేటవాడ్, తహసీల్– హాంసి, జిల్లా– హిసార్ యొక్క నివాసిని. ఇపుడు ఇమ్పలాయిజ్ కాలనీ, జైలు ఎదుట జింద్ లో సపరివారంగా ఉంటిమి.

నామం తీసుకోదానికి పూర్వము మేము భూతములని పూజించేవారము. మా గ్రామంలో బాబా సరియా ని అనుసరించేవారు, ఆయన చెప్పినట్లు మేము ప్రతి పూర్ణిమకి జ్యోతి వెలిగించడానికి వెళ్లెవాళ్లము. మేము శుక్రవారం, జన్మాష్టమి, శివరాత్రి మొదలగు వ్రతములని చేసేవారము. పితరులకి పిండాలు పెట్టుట, శ్రాద్ధం తీయుట చేసేవారము. అయినకూడ మా ఇల్లు గుల్ల అయి ఉండెను. నేను పన్నెండు ఏళ్ల ఉన్నపుడు మా నాన్నగారు మరణించారు. ఇంటిలో ముగ్గురు సభ్యులము ఉంటిమి, ముగ్గురు ఒకరిలో ఒకరుము కోట్టుకునే వాళ్లము, ముగ్గురుని భూత ప్రేతంలు చాలా దు:ఖించేవి మరియు ముగ్గురము చాలా రోగగ్రస్థులై ఉంటిమి. మొదట డాక్టరులకి చూపించాము ఏమి లాభం కాలేదు, తరువాత మంత్రగాళ్ల దగ్గరికి పోతిమి, ఒకరు అనేవాడు **5000** రూపాయలు ఇవ్వండి నేను మిమిల్ని మంచిగా చేస్తాను, ఒకడు **10000** అడిగేవాడు.

మేము పూర్తిగా శిథిలమై ఉంటిమి. కానీ ఏమి విశ్రాంతి (ఊరట)కలగలేదు. మా బంధువులు భక్త రఘువీర్ సింహ ఊరు కౌంథ్ కలా, వారు పదే పదే అనడంపై మా తల్లిగారు **1996**లో సంత రామపాల్‌జీ మహారాజ నుండి నామం తీసుకుంది. నా భార్యకి ఐదు సంవత్సరాలు అయిన సంతానం ఉత్పన్నం అవలేదు. మా అమ్మ మాటపై తను కూడ నామం తీసుకుంది. నామం తీసుకున్న సంవత్సరంలోపే నా భార్య ఒక బాలుడికి జన్మం ఇచ్చింది. నేను భగవంతుడి పై విశ్వాసం కోల్పోతిని. అందువలనే నేను నామం తీసుకోలేదు మరియు అమ్మని, భార్యని సంత్‌గారి దగ్గరికి వెళ్లవద్దని చెప్పేవాడిని. నా కొడుకు పదహేను రోజుల వాడు, చాలా రోగగ్రస్తుడనయ్యాడు. డాక్టర్లు అనిరి ఇతడు ఉదయం వరకి చనిపోతాడు, ఇతన్ని తీసుకుపోండి అని. సాయంత్రం ఒక భక్తుడు చెప్పినాడు సతగురు రామపాల్‌జీ గారు జింద్ ఆశ్రమానికి వచ్చినారు వారే ఈ పిల్లవాడిని కాపాడగలరు అని. నాకు ఎవరిమీదా నమ్మకం లేకుండెను. నేను అతడిని వద్దు అన్నాను. కానీ రెండసారి విన్నవించాడు వారు స్వయంగా భగవానులే భూమిపైకి వచ్చినారు. ఒకవేళ ఆయన దయ అయితే ఈ బాలుడు మంచిగా అవగలడు. ఆ భక్తుడు ఇంత విశ్వాసంతో చెబుతున్నాడు కావున నేను అమ్మకి అనుమతిని ఇచ్చితిని. మా అమ్మ తీసుకుని పోయి సతగురు చరణాల ముందు ఉంచింది మరియు ఏడుస్తు ప్రార్థన చేసింది మహారాజ్! ఈ పిల్లవాడు చనిపోయాడు. ఇక మీరే ఇతడిని బాగు చేయగలరు. అపుడు బందిఛోడ్ సతగురు రామపాల్‌జీ మహారాజ్ అనిరి కబీర్ పరమేశ్వరుడి దయవలన అతను మంచిగా అవుతాడు అని. రెండవ రోజు పిల్లవాడు మంచిగా అయ్యాడు. బోలో బందిఛోడ్ సతగురు రామపాలజీకి జయ్.

మా శిథిలమైన ఇల్లు బందిఛోడ్ రామపాల్‌జీ మహారాజ్ దయవలన మరల కోలుకుంది. ఇంతయు అద్భుతం జరుగుతున్నది చూసి కూడ పాప కర్మల వలన నేను నామం తీసుకోలేదు మరియు పూర్వపూ పూజలే చేస్తు ఉంటిని. మా ఇంటిలో బందిఛోడ్ గరీబ్‌దాస్‌జీ మహారాజ్ గారి వాణి యొక్క పాఠ్ సంత రామపాల్‌జీ మహారాజ్ చేసేవారు మరియు నేనేమో బయటికి వెళ్లి మద్యం తాగెవాడిని. తరువాత ఒక సంవత్సరం తరువాత మా ఇంటిలో పాఠ అవుతు ఉండింది.బందిఛోడ్ సంత రామపాల్‌జీ మహారాజ్‌గారు సత్సంగం చేస్తుఉండిరి. అపుడు నేను సత్సంగం వింటిని మరియు నామం తీసుకున్నాను. తరువాత మా ఇంటిలో దు:ఖం అను వస్తువు లేకుండా పోయింది. మా అమ్మ ఒకరి ప్రభావంతో నామంను ఖండితం చేసుకుంది. కొంత సమయం తరువాత క్రీ.శ.**2000**లో అకస్మాత్తుగా కాళ్లలో

మంటగా ఉండింది. డాక్టర్లకి చూపించితిమి. వారు అన్నారు ఈమెకు బ్లడ్ కాన్సర్ అయింది. ఈమె పదిహేను ఇరవై రోజులలో చనిపోతుంది. ఒకవేళ పి.జి.ఆయి. చండిఘడ్ తీసుకువెళ్లిన అక్కడ లక్షన్నర రూపాయలు అవుతాయి కానీ ఈమె ఒక సంవత్సరం వరకే బతుకుతుంది. కానీ నొప్పి తగ్గదు. బందిఛోడ్ సంత రామపాల్‌జీ మహారాజ్‌గారికి విన్నవించగా మీ అమ్మ నామం ఖండితం అయింది. ఎలాఐతే విద్యుత్, బిల్లు చెల్లించకుంటే కనెక్షన్ తెంచబది విద్యుత్ యొక్క లాభం ఆగిపోతుంది. దానిని తిరిగి నింపాల్సి ఉంటుంది. అలాగే ఇది కూడ. మా అమ్మకి తను చేసిన తప్పు అర్థం అయ్యింది. తను క్షమని యాచించింది. మహారాజ్‌గారు రెండవసారి నామం ఇచ్చిరి మరియు తల పై చేతిని ఉంచిరి. అలా చెయ్యి పెట్టగానే మంట యొక్క నొప్పి ఆగిపోయింది. తరువాత సుమారు రెండు సంవత్సరాల తరువాత పన్ను పీకించడం వలన, పంటి నుండి రక్తం రాసాగింది. డాక్టరు మందులు ఇచ్చారు మరియు కుట్లు వేశారు, కానీ రక్తం బయటకు రాసాగింది. తరువాత డాక్టరుగారు పరీక్షించిరి అనిరి ఈమెకి బ్లడ్ కాన్సరు ఉంది ఇపుడు అది పగిలింది. ఇక ఆమె మంచిగా అవలేదు. రెండవ రోజు నుండి ఆమె మల మూత్రాల నుండి కూడ రక్తం రావడం మొదలైంది. అపుడు నేను బందిఛోడ్ సంత రామపాల్‌జీ మహారాజ్‌గారికి పోన్ చేసి చెప్పితిని మా అమ్మ రెండు రోజులలో చనిపోతుందని డాక్టర్లు చెప్పినారు అని. అపుడు సతగురు రామపాల్‌జీ మహారాజ్‌గారు అన్నారు బందిఛోడ్ ఎది చేసిన మంచియే చేస్తారు అని. తరువాత రోజు రాత్రి రెండు గంటలకి యమదూతలు ఆమెను తీసుకుపోవడానికి వచ్చిరి. మా అమ్మ అంది మీ నాన్న నన్ను తీసుకుపోవడానికి (ఆయన పది సంవత్సరాల ముందె చనిపోయిరి) వచ్చినారు. ఇంతయు చెబుతు చెబుతు మా అమ్మ లోపలికి ప్రవేశించిరి మరియు అన్నారు నేను ఈమేను తీసుకుపోతాను, ఈమె సమయం ఆసన్నం అయింది. నాకు చాయ్ తాగించండి. అపుడు మేము చాయ్ తయారు చేస్తునే ఉంటిమి, ఇంతలో యమదూత అనసాగాడు మీ ఇంటిలో ఏదో పెద్ద శక్తి ఉంది, అది నన్ను కొట్టుచున్నది, నేను ఇక్కడ ఇంకా ఉండలేను, నాకు తొందరగా చాయ్ తాగించండి, నేను వెళ్లిపోతున్నాను అంటు వేడిగల చాయ్ తాగి పోయాడు. వెళ్తు అన్నాడు మీ ఇంటిలో పూర్ణ పరమాత్మా ఉన్నారు. నేను ఈమెను తీసుకపోలేను, ఇలా అంటు వెళ్లిపోయాడు. ఒక నిమిషం తరువాత రక్తం రావడం ఆగిపోయింది, నల్ల బడిన నాలుక మరియు పళ్లు తెల్లగా అయినాయి మరియు బందిఛోడ్ సంత రామపాల్‌జీ మహారాజ్‌గారి దయవలన తను పూర్తి విధంగా ఆరోగ్యవంతురాలు అయింది. పరమేశ్వర్ కబీర్ గారు మా అమ్మ ఆయస్సుని ఐదు సంవత్సరాలు పెంచినారు. **24** జూలై **2005** రోజున సత్యభక్తి చేసి సతలోకానికి వెళ్లిపోయింది.

భక్తుడు రమేష్‌దాస్

**సత్ సాహెబ్**